# ఆధారాల గురించి....

( 1 ) పీఠిక మరియు అథః సూచికలలో బైబిల్ గ్రంథాలలోని ఆధారాలను ఏవిధంగా అందజేయడం జరిగిందంటే మొదట అధ్యాయం యొక్క సంఖ్య అందజేయబడింది. దాని ఎదుట వాక్యాల సంఖ్యను అందజేయడం జరిగింది.

ఉదాహరణకు ద్వితీయోపదేశకాండము 5 : 13 అనగా ' ద్వితీయోపదేశకాండము' యొక్క 5 వ అధ్యాయపు 13 వ వాక్యం.

అదేవిధంగా 5 / 13 అని పేర్కొన్నా దానిని ఇదేవిధంగా అర్థం చేసుకోవాలి.

( 2 ) అథః సూచికలలో లేదా పీఠికలో ఎక్కడయినా ఈ గ్రంథం యొక్క రెండవ లేదా మూడవ సంపుటికి చెందిన పేజీలకు సంబంధించిన ఆధారం పేర్కొనబడినట్లయితే అవి రెండవ లేదా మూడవ సంపుటిలో పేజీకి పైన వ్రాయబడిన పేజీ నెంబర్లుగా అర్థం చేసుకోవాలి.

( 3 ) మూడవ సంపుటి చివర సమస్త గ్రంథం యొక్క సూచిక పట్టిక ( Index ) చేర్చబడింది. ఇక ఏ పేర్ల పరిచయమయితే అథః సూచికలలో పేర్కొనబడిందో వాటితో పాటు తత్సంబంధిత పేజీ ప్రక్కన _ అనే చిహ్నం ఇవ్వబడింది. కనుక ఒకవేళ గ్రంథంలో ఎక్కడయినా ఏదయినా పేరు యొక్క పరిచయం అథః సూచికలో లభించనట్లయితే సూచిక పట్టికను అధ్యయనం చేయగలరు. దాని పరిచయం మరొకచోట ఎక్కడయినా పేర్కొనబడియుండవచ్చు.

( 4 ) మూడవ సంపుటి చివర ' సూచిక పట్టిక ' మాత్రమే కాకుండా ఏయే సాంకేతిక పదాలకు సంబంధించిన వ్యాఖ్యానమయితే పీఠికలో లేదా అథః సూచికలలో అందజేయబడిందో వాటికి సంబంధించిన పూర్తి జాబితా అందజేయబడింది. కనుక గ్రంథంలో ఉపయోగించబడిన ఏ సాంకేతిక పదం యొకక నిర్వచనాన్ని తెలుసుకోదలచినట్లయితే ఆ జాబితాను పాఠకులు అధ్యయనం చేయగలరు.

( 5 ) బైబిల్ యొక్క ఏయే ప్రతుల యొక్క ఆధారాలయితే పేర్కొనబడ్డాయో వాటికి సంబంధించిన వివరాలను ' తొలి పలుకు ' లో చూడగలరు.



బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

# ముందుమాట

## హజ్రత్ మౌలానా ముఫ్తీ ముహమ్మద్ షఫీ సాహెబ్ (ర.అ), దారులు ఉలూమ్ కరాచీ.

అల్హమ్దులిల్లాహి వ కఫా వ సలాముస్ అలా ఇబాదిల్లజీనస్తఫా.

గత కొన్ని సంవత్సరాలుగా ఇస్లామీయ ప్రపంచం మరొకమారు క్రైస్తవ మిషనరీల లక్ష్యంగా మారియున్నది. ముఖ్యంగా భారతదేశంలో మరియు పాకిస్తాన్ లో వారి కార్యకలాపాలు రోజురోజుకూ పుంజుకుంటున్నాయి. గ్రామాలలో మరియు పట్టణాలలో మార్గభ్రష్టత్వానికి గురిచేసే వారి సాహిత్యం శరవేగంగా వ్యాపిస్తోంది. రోమన్ కేథొలిక్ చర్చి తన క్రీ.శ. 1957 - 58 నాటి నివేదికలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నది :

" ముస్లింలను క్రైస్తవులుగా మార్చడానికి సంబంధించిన కార్యంలో అన్నింటికంటే ఎక్కువగా పాకిస్తాన్ లో విజయం చేకూరింది. ఆ తర్వాత ఇక్కడ క్రైస్తవ మిషనరీ సంస్థల సాహసం ఎక్కడివరకు చేరుకుందంటే అవి కేవలం తమ మతప్రచారంతో సంతృప్తి చెందడం లేదు. చివరకు ఆఖరి దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క అస్తిత్వం, ఖుర్ఆన్ మరియు ఇస్లాంకు వ్యతిరేకంగా అవహేళనతో కూడిన పదాలను ఉపయోగించేందుకు సైతం వెనుకాడడం లేదు...

చర్చిల కంటే కూడా క్రైస్తవ మిషనరీ స్కూళ్ళు మరియు మిషనరీ ఆసుపత్రులు ఈ కార్యం కొరకు అంకితం కావించబడ్డాయి.

ఒకవేళ ముస్లింలు క్రైస్తవ మతం యొక్క వాస్తవికత పట్ల అవగాహనను కలిగియున్న పక్షంలో ఈ పరిస్థితి ఇంతటి స్థాయిలో శోచనీయంగా ఉండేది కాదు. క్రైస్తవులకు అద్దాల మేడలో కూర్చొని ఇతరులపై రాళ్ళు రువ్వితే పర్యవసానం ఏమవుతుందో స్వయంగా తెలుసుకునేవారు. కానీ శోచనీయమైన విషయమేమిటంటే ముస్లింలలో సామాన్యులకు మాత్రమే కాకుండా విద్యావంతులయిన ముస్లింలకు సైతం ఇస్లాం మరియు క్రైస్తవ బోధనల పట్ల చాలా వరకు అవగాహనే లేదు. అలాగే క్రైస్తవుల తరపున వారి ముందు సమర్పించబడే విషయాల పట్ల వారికి

అవగాహన ఎంతమాత్రం ఉండదు.

ఇటువంటి పరిస్థితులలో క్రైస్తవ మతం యొక్క వాస్తవికత పట్ల సంపూర్ణ అవగాహన కల్పించే సాహిత్యాన్ని వీలయినంత ఎక్కువగా ప్రజల వద్దకు చేర్చే ఆవశ్యకత సుదీర్ఘకాలంగా ఉంది. తద్వారా వాస్తవాన్ని ప్రేమించే వ్యక్తి ఇస్లాం మరియు క్రైస్తవాలను న్యాయవంతంగా సమీక్షించి తన ఆచరణామార్గాన్ని తన అంతరాత్మ ప్రబోధం ద్వారా నిర్ణయించుకునే అవకాశం ఏర్పడుతుంది.

“ లి యహ్లిక మన్ హలక అంబయ్యినతిఁ వ్వ యహ్యా మన్ హయ్య అంబయ్యినహ్ ”

నేటికి దాదాపు వంద సంవత్సరాల క్రితం కూడా భారతదేశంపై క్రైస్తవ మిషనరీల తుపాను విరుచుకుపడింది. ఆ కాలంలో ఈ ఉపద్రవం నేటి కంటే తీవ్రస్థాయిలో ఉండేది. అలాగే దానికి ఫిరంగులు మరియు తుపాకుల ప్రోత్సాహం సైతం ఉండేది. ఆ కాలంలో సర్వ సృష్టికర్త అయిన అల్లాహ్ ఆ ఉపద్రవాన్ని ఎదుర్కొనేందుకై సత్యసంధులయిన ఇస్లామీయ పండితులతో కూడిన ఒక బృందాన్ని ఉనికిలోకి తీసుకురావడం జరిగింది. వారు తమ ప్రాణాలకు తెగించి ఆ ఉపద్రవాన్ని ఎదుర్కొన్నారు. ప్రమాణం మరియు ఆధారాలకు సంబంధించిన ప్రతి సంవాదంలోనూ వారు క్రైస్తవాన్ని ఓడించి ఇస్లాం మరియు ఇస్లామీయ పండితులు ప్రతి సవాలునూ ఎదుర్కొనేందుకై అన్నివేళలా సర్వసన్నద్ధులయి ఉంటారనే విషయాన్ని నిరూపించారు.

ఆ ఇస్లామీయ పండితులలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) ( హిజ్రీశకం 1308 లో మరణం ), జనాబ్ డాక్టర్ వజీర్ ఖాన్ సాహెబ్ (ర.అ), మౌలానా సయ్యద్ ఆల్ హసన్ (ర.అ) ( క్రీ.శ. 1846 లో మరణం ), హజ్రత్ హాజీ ఇమ్‌దాదుల్లాహ్ సాహెబ్ ముహాజిర్ మక్కీ (ర.అ) ( హిజ్రీశకం 1317 లో మరణం ), హజ్రత్ మౌలానా ఖాసిమ్ సాహెబ్ నానూత్వీ (ర.అ) ( హిజ్రీ. 1297 లో మరణం ), మౌలానా అష్రఫుల్ హఖ్ సాహెబ్ సిద్దీఖీ (ర.అ) ( హిజ్రీశకం 1354 లో మరణం ), మౌలానా ముహమ్మద్ అలీ సాహెబ్ మూంగీరీ (ర.అ) ( హిజ్రీశకం 1363 లో మరణం ), మౌలానా సయ్యద్ అమీర్ హసన్ (ర.అ), మౌలానా సయ్యద్ అబ్దుల్ బారీ సాహెబ్ (ర.అ) ( హిజ్రీశకం 1303 లో మరణం ), మౌలానా సయ్యద్ అబుల్ మన్సూర్ నాసిర్ అలీ సాహెబ్ (ర.అ) ( హిజ్రీశకం 1320 లో మరణం ) మొదలయినవారి పేర్లు ప్రత్యేకంగా పేర్కొనదగినవి.

ప్రసిద్ధ ఉర్దూ కవి అయిన జనాబ్ సయ్యద్ అల్‌తాఫ్ హుసైన్ సాహెబ్ హాలీ (ర.అ) ఆ పరిస్థితుల గురించి ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ భారతదేశంలో ఇస్లాం ప్రమాదాలబారిన పడియుండేది. ఒకవైపు క్రైస్తవ మిషనరీలు



ఇస్లాంను లక్ష్యంగా చేసుకొని ఉండేవి. వారికి కరువుకాలంలో వేటలో బలహీనమయినది లభించేది. కానీ వారు దానితో సంతృప్తి చెందేవారు కాదు. వారు నిత్యం బలిష్ఠమైనదానిని అన్వేషిస్తూ ఉండేవారు. భారతదేశంలో వారి దంతాలు ఎక్కువగా ముస్లింలపైనే ఉండేవి. అందుకే వారి ప్రకటనలలో, వార్తాపత్రికలలో మరియు సంచికలలో ఎక్కువగా ఇస్లాంపై దుష్ప్రచారమే చోటుచేసుకొనియుండేది. వారు ఇస్లామీయ బోధన పలురకాల చెడుగులను కలిగియున్నట్లుగా వ్యక్తపరచేవారు. అలాగే ఇస్లాం స్థాపకులయిన హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క గుణగణాలు మరియు పవిత్ర అలవాట్ల విషయంలో రకరకాలుగా రంధ్రాన్వేషణకు పూనుకునేవారు. దానితో ఎంతోమంది ముస్లింలు కొంచెం అవగాహనారాహిత్యం మరియు జ్ఞానలేమి కారణంగా మరియు ఎక్కువగా పేదరికం కారణంగా వారి ఉచ్చులో చిక్కుకుపోయారు. ఆ ప్రమాదాన్ని ఇస్లామీయ పండితులు ( అల్లాహ్‌కు వారి విషయంలో కృతజ్ఞతలు ), ఉదాహరణకు మౌలానా ఆల్ హసన్, మౌలానా రహ్మతుల్లాహ్ మర్హూమ్ మరియు డాక్టర్ వజీర్ ఖాన్ వంటివారు పసిగట్టారు. వారు ఈ విషయానికి సంబంధించి వివిధ పుస్తకాలను రచించారు. అలాగే క్రైస్తవ పండితులతో బహిరంగంగా పలు సంవాదాలలో పాల్గొన్నారు. దానివల్ల నిస్సందేహంగా ముస్లింలకు ఎంతో ప్రయోజనం చేకూరింది. ”

( ‘ ఫరంగియోఁ కా హాల్ ’ గ్రంథం యొక్క 122 వ పేజీ ఆధారంగా... )

ఆ ఇస్లామీయ పండితులు ఎటువంటి బాహిర సహకారమూ లేకుండానే ఆ కార్యం కొరకు తమను తాము అంకితం గావించుకున్నారు. వారు ప్రభుత్వానికి కంటకప్రాయులుగా మారినప్పటికీ తమ నిరంతర ప్రయత్నాల ద్వారా విశాల భారతంలో క్రైస్తవ మిషనరీలను ఎదుర్కొనేందుకై ప్రాణాలొడ్డి పోరాడగల ఇస్లామీయ పండితుల ఒక బృందాన్ని రూపొందించారు. వారు ప్రతి ప్రాంతంలోనూ క్రైస్తవ మతబోధకుల మార్గంలో ప్రభావాత్మక రీతిలో అడ్డంకులుగా పరిణమించారు. ఈ విషయాన్ని స్వయంగా క్రైస్తవుల పలు రచనల ద్వారా గ్రహించవచ్చు. ముల్తాన్ జిల్లా ఇన్‌చార్జ్ అయిన పాస్టర్ ఫ్రెంచ్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ముల్తాన్ కు చెందిన ముల్లా, సయ్యద్ మరియు మఖ్దూమ్... వీరందరూ దేవుని వెలుగును ప్రవేశించనీయకుండా చేసేందుకై ప్రయత్నిస్తున్నారు. ఈయన ఇద్దరు ప్రసిద్ధ వ్యక్తులు, అనగా ఇస్లాంకు ప్రాతినిధ్యం వహిస్తూ డాక్టర్ ఫాండర్ తో సంవాదంలో పాల్గొన్న మౌల్వీ రహ్మతుల్లాహ్ మరియు డాక్టర్ వజీర్‌ఖాన్ ల మిత్రుడు. ” ( ‘ సులైబ్ కే అలంబర్‌దార్ ’ గ్రంథం, పేజీ : 53 )

ఢిల్లీ మిషనరీ ఇన్‌చార్జ్ మిస్టర్ లీఫ్రాయ్ యొక్క నివేదికలో క్రిందివిధంగా పేర్కొనబడి ఉంది :

ఒక పర్యాయం సాయంత్రవేళ బజారులో సంవాదం కొరకు వెళ్ళాను. రాత్రి అయిపోయింది. ఎందుకంటే అక్కడ ఒక వాదన చెలరేగింది. ఒక ముస్లిం మౌల్వీ (మౌలానా షర్ఫుల్ హఖ్) బైబిల్ లోని వైరుధ్యాల పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేయసాగారు మరియు అందుకు సంబంధించిన ఆధారాలను వెదకసాగారు. బజారులో ఉన్న దీపం వెలుతురు చాలా తక్కువగా ఉంది. అప్పుడు ఆయన ఈ విధంగా పలికారు: " వెలుతురు తక్కువగా ఉంది. కనుక ఏమీ కనిపించడం లేదు" అప్పుడు లీఫ్రాయః ఇలా పలికారు: " ఒకవేళ ఇక్కడ వెలుతురు తక్కువగా ఉంటే వెలుతురు ఎక్కువగా ఉన్నచోట మీరు ఎందుకు వాదించరు? దానితో మస్జిద్ లోపల చర్చలు కొనసాగాలనే నిర్ణయం తీసుకోబడింది. ఆ విధంగా లీఫ్రాయ్ మసీదులలోకి వెళ్ళి బైబిల్ సువార్తను వినిపించసాగారు. అప్పుడు బజారులో కొనసాగే సంవాదాలలో లీఫ్రాయ్‌కు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో సంవాదం కొనసాగేది. ముఖ్యంగా ఒక అంధుడయిన మౌల్వీ సైతం లీఫ్రాయ్ ను విడచిపెట్టలేదు "

( ' సులైబ్ కే అలమ్‌బర్‌దార్, ' ఫరంగియోఁ కా జాల్ ' ఆధారంగా..., పేజీ : 123 )

పెషావర్ కు చెందిన ఇస్లామీయ పండితుల కృషి గురించి క్రైస్తవ పండితులు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ముస్లిం ముల్లా అన్నివేళలా ఏదో ఒక విధంగా బజారులో సంవాదం కొనసాగకుండా ప్రయత్నించేవారు. ఎక్కడయితే పతీల్ వచ్చేవారో అక్కడ ముల్లా రావడం మొదలుపెట్టారు మరియు ఇస్లాం గురించి ప్రసంగించనారంభించారు. పతీల్ ను ఆవిధంగా సతాయించేవారు "

( ' సులైబ్ కే అలమ్‌బర్‌దార్, పైన పేర్కొనబడినదాని ఆధారంగా...)

అంతేగాకుండా రాంచీ, పాట్నా, బనారస్, హనుమకొండ, గుల్‌బర్గహ్, షోలాపూర్, అహ్మద్ నగర్, హైదరాబాద్ దక్కన్, ఒక్క మాటలో చెప్పాలంటే ఎక్కడెక్కడయితే క్రైస్తవ మిషనరీలు తీవ్రస్థాయిలో కృషిచేస్తూ వేళ్ళూనుకుంటున్నాయో అక్కడ ఇస్లామీయ పండితులతో కూడిన ఈ పవిత్ర సమూహం అన్నిరకాలుగా వాటిని ఎదుర్కొనేది. మౌఖిక ప్రసంగాలు మరియు చర్చలు మాత్రమే కాకుండా రచనా రంగంలోనూ ఈ ఇస్లామీయ పండితులు చిరస్మరణీయ చిహ్నాలను విడచిపెట్టారు. క్రైస్తవ ఖండననే అంశంగా తీసుకొని వారు ఎన్నో పత్రికలను, సంచికలను వెలువరించారు. ఆంగ్లేయులు భారతదేశాన్ని ఆక్రమించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత్త క్రీ.శ. 1843 లో ఢిల్లీ నుంచి వెలువడే "ఉర్దూ అఖ్‌బార్ " అనే వారపత్రిక ఆంగ్లేయులు మరియు క్రైస్తవ మిషనరీల వాస్తవికతను బట్టబయలు చేయాలనే లక్ష్యంతోనే వెలువడుతూ ఉండేది. ఆ విధంగా ఆ పత్రిక కృషి చేయడాన్నే నేరంగా భావించి ఆంగ్లేయులు దాని సంపాదకులయిన మౌలానా



బాఖర్ అలీ గారికి ఉరిశిక్షను విధించడం జరిగింది. అల్లాహ్ ఆయనను కరుణించుగాక ! ఆమీన్ !

ఆ పత్రిక మాత్రమే కాకుండా క్రీ.శ. 1838 లో ఢిల్లీ నుంచి వెలువడే ' సయ్యిదుల్ అఖ్‌బార్ ', క్రీ.శ. 1829 లో ఢిల్లీ నుంచి వెలువడిన ' సిరాజుల్ అఖ్‌బార్ ' అనే పత్రిక, ఆగ్రా నుంచి వెలువడిని ' ఖుత్‌బుల్ అఖ్‌బార్ ' అనే పత్రిక, ' లుధియానా నుంచి వెలువడిన ' నూర్ అలీ నూర్ ' అనే పత్రిక, అలహాబాదు నుంచి వెలువడిన ' అమీనుల్ అఖ్‌బార్ ' అనే పత్రిక, లాహోర్ నుంచి వెలువడిన ' పంజాబీ అఖ్‌బార్ ' అనే పత్రిక, లాహోర్ నుంచి వెలువడిన ' రహ్‌బరె హింద్ ' అనే పత్రిక, ఢిల్లీ నుంచి వెలువడిన ' నాసిరుల్ అఖ్‌బార్ ' అనే పత్రిక, లక్నో నుంచి వెలువడిన 'మహరె దరఖ్షాఁ ' అనే పత్రిక, ఢిల్లీ నుంచి వెలువడిన ' అల్ ముస్‌తన్‌సిర్ ' అనే పత్రిక, ' కోల్‌కతా నుంచి వెలువడిన ' జబలె మతీన్ ' అనే పత్రిక, సియాల్‌కోట్ నుంచి క్రీ.శ. 1900 లో వెలువడిన ' నూరుల్ ఇస్లామ్ ' అనే పత్రిక, బెంగుళూరు నుంచి వెలువడిన ' మన్‌సూర్ ముహమ్మదీ' అనే పత్రిక ముఖ్యంగా ప్రస్తావించదగినట్టివి. అలాగే క్రీ.శ. 1889 లో హైదరాబాద్ దక్కన్ నుంచి వెలువడిన ' హసన్ ' అనే మాసపత్రిక మరియు హిజ్రీశకం 1289 లో ఢిల్లీ నుంచి వెలువడిన 'ఖైరుల్ మవాఇజ్ ' అనే పత్రిక మొదలయిన పత్రికలు సైతం ఈ సేవను అందజేయడంలో ముఖ్యపాత్రను పోషించాయి.

వీరు క్రైస్తవం అనే అంశం మీ తమ రచనల రూపంలో ఏ వైజ్ఞానిక వారసత్వాన్నయితే మన కొరకు విడచిపెట్టడం జరిగిందో అది నిస్సందేహంగా మనకు లభించిన అమూల్యమైన సంపద. ఒకవేళ మనం దానిని సరియైన రీతిలో సురక్షితపరచగలిగినట్లయితే క్రైస్తవ మతాన్ని ఎదుర్కొనడంలో మరి దేని అవసరమూ ఏర్పడదు. కానీ ప్రస్తుత కాలంలో ఆ అమూల్యమైన జ్ఞాన సంపద ద్వారా ప్రయోజనం పొందడమనేది సామాన్య ముస్లిం ప్రజానీకానికి కొన్ని కారణాల రీత్యా కష్టతరమయిపోయింది. మొదటి విషయమేమిటంటే వాటిలో ఎన్నో పుస్తకాలు ఇప్పుడు పూర్తిగా లభ్యమవడం లేదు. అవి ఎట్టిపరిస్థితుల్లోనూ లభ్యమవడం లేదు. అలాగే రెండవ విషయమేమిటంటే వాటిలో ఎన్నో పుస్తకాలు ఫార్సీ భాషలో వ్రాయబడ్డాయి. అవి వ్రాయబడిన కాలంలో ఫార్సీ (పారశీక) భాష అధికార భాషగా విరాజిల్లేది. ఇక కొన్ని పుస్తకాలు అరబీ భాషలో ఉన్నాయి. మూడవ విషయమేమిటంటే ఏ పుస్తకాలయితే ఉర్దూ భాషలో ఉన్నాయో అవి వంద సంవత్సరాల క్రితం వాడుకలో ఉన్న ఉర్దూ భాష శైలిలో వ్రాయబడ్డాయి. ఆ కాలంలో ఉర్దూ బాల్యావస్థలో ఉండినది.

రోజురోజుకూ వృద్ధి చెందుతున్న క్రైస్తవ ఉపద్రవాన్ని దృష్టిలో ఉంచుకొని వాటిలో కొన్ని పుస్తకాలను ఉన్నవి ఉన్నట్లుగా అనువదించి ప్రచురింపజేయాలనే ఆలోచన వచ్చింది. వాటిలో

అత్యుత్తమ పుస్తకాలను ఎంపిక చేసే సందర్భంలో ‘ ఇజ్‌హారుల్ హఖ్ ’ అనే పుస్తకాన్ని మించిన యోగ్యమైన పుస్తకం మరొకటి కనిపించలేదు. హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) రచించిన ఈ అరబీ గ్రంథం ఆయన తన జీవిత పర్యంతం కొనసాగించిన కృషి యొక్క సారాంశం. అది నిస్సందేహంగా క్రైస్తవ మత వాస్తవికతకు సంబంధించి అన్నింటికంటే సమగ్రమైన, పటిష్ఠమైన, ఆధారసహిత మరియు విస్తృతమైన గ్రంథం. ప్రపంచంలోని ఆరు భాషల్లో ఈ గ్రంథం అనువదించబడింది. ఈ గ్రంథం సమస్త వైజ్ఞానిక ప్రపంచంలో ప్రశంసలందుకొన్నది. నేను నా గురువరేణ్యులు సైతం నిత్యం ఈ గ్రంథాన్ని ప్రశంసిస్తూ ఉండడాన్ని గమనించాను.

కనుక అల్లాహ్ పేరుతో నా ‘ దారుల్ ఉలూమ్ ’ కు చెందిన గౌరవనీయ గురువరేణ్యులయిన జనాబ్ మౌలానా అక్బర్ అలీ గారిని ఈ గ్రంథాన్ని అరబీ నుంచి ఉర్దూలోకి అనువదించే బాధ్యతను అప్పగించడం జరిగింది. ఆయన కొద్దికాలంలోనే ఈ గ్రంథాన్ని అనువదించే కార్యాన్ని ముగించారు. అయితే అనువదించబడిన గ్రంథ ప్రతిని పరిశీలించిన తర్వాత ఈ గ్రంథానువాదం ఒక్కటే సరిపోదని, ఈ గ్రంథంలో ఏయే సువార్తలు మరియు క్రైస్తవ మతానికి చెందిన గ్రంథాల ఆధారాలు పేర్కొనబడ్డాయో, ఏయే వ్యక్తుల ప్రస్తావన ఉన్నదో ఆ ఆధారాలను ప్రస్తుత కాలానికి చెందిన సువార్తలు ( బైబిల్స్ ) మరియు గ్రంథాల ద్వారా పరిశోధించవలసిన, సమీక్షించవలసిన ఆవశ్యకత ఉన్నట్లుగా మరియు పేర్కొనబడిన వ్యక్తుల పరిచయమూ అందజేయబడవలసిన ఆవశ్యకత ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. అలా చేయనంతవరకు ఈ గ్రంథం ద్వారా పూర్తి ప్రయోజనం చేకూరదనే విషయం బోధపడింది. ఈ కార్యం కొరకు ఇంగ్లిష్ గ్రంథాల సహకారాన్ని తీసుకోవడం తప్పనిసరి అని భావించబడింది.

మా ‘ దారుల్ ఉలూమ్ ’ కు చెందిన ఇస్లామీయ పండితులలో ‘దారుల్ ఉలూమ్ కరాచీ’ లో అధ్యాపకునిగా బాధ్యతలను నిర్వర్తిస్తున్న మౌల్వీ ముహమ్మద్ తఖీ ఉస్మానీ అల్లాహ్ దయ వలన ఇంగ్లిష్ భాషలోనూ గొప్ప పట్టును కలిగియున్న కారణంగా ఈ కార్యాన్ని ఆయనకు అప్పగించడం జరిగింది. ఆయన ఎంతగానో శ్రమించి క్రైస్తవ సాహిత్యాన్ని లోతుగా అధ్యయనం చేశారు. ఉర్దూ, ఫార్సీ, అరబీ మరియు ఆంగ్ల భాషలలో ఈ అంశానికి సంబంధించి ఏ సాహిత్యమయితే, సమాచారమయితే లభ్యమవగలిగిందో దాని ద్వారా ఈ గ్రంథానికి సంబంధించిన పరిశోధన మరియు సమీక్షకు సంబంధించిన కార్యాన్ని అల్లాహ్ దయవలన ఎంతో గొప్పగా నిర్వహించారు.

ఆయన దాదాపు నాలుగు సంవత్సరాల పాటు తీవ్రస్థాయిలో శ్రమించి కేవలం ఈ గ్రంథాన్ని



క్రోడీకరించడం మరియు పరిష్కరించడం మాత్రమే కాకుండా దానికి సంబంధించి పరిశోధనాత్మక అథః సూచికలను సైతం జోడించి ఈ గ్రంథ ప్రయోజనాన్ని  ఇనుమడింపజేశారు. అలాగే బైబిల్ లో పేర్కొనబడిన విషయాలను వెలికితీసి పలు బైబిల్ ప్రతులలో ఉన్న విభేదాలను మరియు తాజాగా చోటుచేసుకున్న ప్రక్షిప్తాలను ఆయన క్రోడీకరించారు. అలాగే ఆయన క్రైస్తవానికి సంబంధించిన సాంకేతిక పదాల గురించి మరియు ప్రసిద్ధ వ్యక్తుల గురించి పరిచయం చేశారు. అలాగే ఎన్నో మూలాలకు సంబంధించిన ఆధారాలను పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత యుగంలో క్రైస్తవ మతానికి సంబంధించి జరిగిన ఆధునిక పరిశోధనల గురించి సైతం ఆయన సూచించడం జరిగింది.

అంతేగాకుండా ప్రారంభంలో ఆయన ఒక పటిష్ఠమైన పీఠికను సైతం రచించి అందజేశారు. అది క్రైస్తవం అనే అంశానికి సంబంధించి ఒక ఖచ్చితమైన రచన. అందులో క్రైస్తవానికి సంబంధించిన సంపూర్ణ పరిచయంతో పాటు ఆ మత స్థాపకుని గురించి ఏ చర్చ అయితే లేవనెత్తబడిందో అది ఒక నిర్ణయాత్మక స్థాయిని కలిగినట్టిది. ఈ పీఠికను అధ్యయనం చేయడం ద్వారా సైతం క్రైస్తవ మత వాస్తవికత పట్ల పాఠకులు అవగాహనను పొందుతారని ఆశించబడుతోంది. ఈ విధంగా ఈ పుస్తకం నా దృష్టిలో క్రైస్తవ మతానికి సంబంధించి పరిపూర్ణత్వాన్ని సంతరించుకుంది. అల్లాహ్ ఈ గ్రంథాన్ని ప్రయోజనకరమైనదిగా మరియు ప్రజల హితోపదేశం కొరకు మార్గదర్శిగా మలచుగాక! ఆమీన్ !

ఈ గ్రంథంలో క్రైస్తవ మతానికి సంబంధించిన విభిన్న పార్శ్వాలకు సంబంధించి అమూల్యమైన విషయాలను గ్రంథస్థం గావించారు. ఇప్పుడు దాని సహాయంతో చిన్న చిన్న పుస్తకాలను సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే సులభగ్రాహ్యమైన శైలిలో, సామాన్యుల వాడుక భాషలో మరియు ఉత్తమ స్థాయిలో ప్రచురించబడి వ్యాపింపజేయబడాలి. ఎందుకంటే ఏయే వర్గాలనయితే క్రైస్తవ మిషనరీలు లక్ష్యంగా చేసుకున్నాయో ఆ వర్గాలకు చెందినవారు ఈ సమగ్రమైన, బృహత్తరమైన గ్రంథాన్ని అధ్యయనం చేయడం ఎంతో కష్టం. వారి కొరకు ప్రారంభ స్థాయిలో సులభగ్రాహ్యమైన శైలిలో, వాడుక భాషలో రచించబడిన, వారు అతి తక్కువ కాలంలోనే అధ్యయనం చేయగల స్థాయిలో ఉన్న సంక్షిప్త పుస్తకాలు మాత్రమే ప్రయోజనం కాగలవు.

ప్రస్తుతం పాఠకుల దృష్టిలో ఉన్న ఈ గ్రంథం యొక్క లక్ష్యం సామాన్య ప్రజల కంటే ఎక్కువగా జ్ఞానులకు క్రైస్తవానికి సంబంధించి ఖచ్చితమైన సమాచారాన్ని అందజేయడమే. తద్వారా వారు ఎప్పుడయితే క్రైస్తవ ఖండనకు సంబంధించి ఏదయినా కార్యాన్ని నిర్వహిస్తారో అప్పుడు

క్రైస్తవానికి సంబంధించి ఆవశ్యక అవగాహనను కలిగియుండేందుకు అవకాశముంది. కనుక మన జ్ఞానులపై మోపబడే బాధ్యత ఏమిటంటే వారు ప్రస్తుత యుగపు తక్షణ ఆవశ్యకతను గుర్తించి ఈ బాధ్యత నిర్వర్తించేందుకై ముందడుగు వేయాలి మరియు సత్యధర్మానికి సేవ చేసే మహద్భాగ్యాన్ని పొందాలి. వల్లాహుల్ ముస్తఆన్ వ అలైహిత్తకలాన్.

**ముహమ్మద్ షఫీ' (అఫల్లాహ్ అన్హ్)**

**హిజ్రీశకం 1388, ముహర్రమ్ 8 వ తేదీ**



**బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్**

# తొలి పలుకు

అల్హమ్దులిల్లాహ్ ! నేడు నేను ఎంతో గొప్ప బాధ్యత నిర్వహణను ముగిస్తున్నాను. ఈ గ్రంథాన్ని పాఠకుల సేవలో సమర్పిస్తున్న సమయంలో నా ప్రతి రోమమూ అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లుతోంది.

శతాబ్దాల వరకు మానవాళికి మార్గదర్శకత్వాన్ని అందజేసే మరియు జ్ఞానం మరియు పరిశోధనకు సంబంధించిన ప్రపంచంలో సరిక్రొత్త మార్గాలను తెరచే మహత్తర గ్రంథాలలో ఈ 'ఇజ్హారుల్ హఖ్' ( సత్య ప్రకటన ) గ్రంథం కూడా ఒకటి. అల్లాహ్ హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) పై తన అనుగ్రహం మరియు కారుణ్య వర్షాలను కురిపించుగాక ! ఈ గ్రంథాన్ని రచించి ఆయన సమస్త ముస్లిం సమాజానికి ఉన్నత స్థానాన్ని ప్రసాదించారు. అలాగే జీవన పయనంలో దారితప్పిన బృందాలకు సత్య గమ్యానికి సంబంధించిన ఎటువంటి మార్గాన్ని చూపారంటే దానిని కేవలం మార్గభ్రష్టత్వాన్నే కోరుకునేవారు తప్ప మరెవరూ విస్మరించే సాహసానికి పూనుకోరు.

సర్వసాధారణంగా చలామణీలో ఉన్న భావన ఏమిటంటే ధార్మిక జ్ఞానం మరియు విద్యల రంగంలో మన పూర్వీకులు ఎంతగా ఉత్కృష్ట స్థాయికి చేరుకున్నారంటే తర్వాత ప్రభవించినవారు పరిశోధనా రంగంలో వారి ధూళి స్థాయికి సైతం చేరుకోలేకపోయారు. ఈ భావన తన చోట సరి అయినదే అయినప్పటికీ హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర.అ) 'ఇజ్హారుల్ హఖ్' ( సత్య ప్రకటన ) అనే ఈ గ్రంథాన్ని రచించి ఈ సార్వత్రిక భావన విషయంలో మినహాయింపును జనింపజేశారు. 'క్రైస్తవం' అనే అంశంపై ఆయన కంటే ముందు ఎంతోమంది ఇస్లామీయ పండితులు పుస్తకాలు వ్రాయడం జరిగింది. పూర్వకాలానికి చెందిన ఇస్లామీయ పండితులు రచించిన ఎన్నో సమగ్రమైన గ్రంథాలు ఈ అంశానికి సంబంధించి ఉనికిలో ఉన్నాయి. కానీ వాస్తవమేమిటంటే ' ఇజ్హారుల్ హఖ్ ' ( సత్య ప్రకటన ) అనే ఈ గ్రంథం వాటిన్నింటి కంటే సమగ్రమైన, సంపూర్ణమైన గ్రంథం.

ఈ పంక్తులను వ్రాస్తున్న నేను ' క్రైస్తవం ' అనే అంశంపై అల్లామహ్ ఇబ్నె హజమ్ (ర.అ), అల్లామహ్ అబ్దుల్ కరీమ్ షహ్రస్తానీ (ర.అ) మరియు అల్లామహ్ ఇబ్నె ఖయ్యిమ్

జాజియహ్ (ర.అ) లు రచించిన గ్రంథాలను అధ్యయనం చేయడం జరిగింది. ఇమామ్ రాజీ (ర.అ) మరియు అల్లామహ్ ఖుర్తుబీ (ర.అ) ల రచనలను సైతం అధ్యయనం చేసే అవకాశం నాకు లభించింది. కానీ ఇజ్‌హారుల్ హఖ్ ( సత్య ప్రకటన ) అనే ఈ గ్రంథాన్ని చూసినప్పుడు అసంకల్పితంగా నాలుక మీద క్రింది కవిత పలుకులు ఉచ్చరించబడతాయి :

" కమ్ తరకల్ అవ్వలుల్ ఆఖిర్ "

ఈ వివాదాస్పదమయిన గ్రంథం వైజ్ఞానిక ప్రపంచంలో నిస్సందేహంగా ఒక ఉన్నత స్థానాన్ని సాధించింది. టర్కీ, ఫ్రెంచి, ఇంగ్లీష్ మరియు గుజరాతీ భాషలలో ఈ గ్రంథం ఎన్నోమార్లు అనువదించబడి ప్రచురించబడింది. ఆ ప్రతులను హాట్ కేకుల్లా ప్రజలు కొనుగోలు చేశారు. కానీ ఇప్పటివరకు ఉర్దూ భాషలో మాత్రం ఈ అమూల్యమైన వైజ్ఞానిక సంపద అయినటువంటి గ్రంథం అనువదించబడలేదు. ఉర్దూ భాషీయులయిన విద్యావంతులు ఈ లోటును తీవ్రస్థాయిలో గుర్తించేవారు.

నేటికి దాదాపు తొమ్మిది సంవత్సరాల క్రితం అల్లాహ్ దారుల్ ఉలూమ్ కరాచీ మాజీ ఉన్నత నిర్వాహకులయిన మౌలానా నూర్ అహ్మద్ గారి హృదయంలో ఈ గ్రంథాన్ని ఉర్దూ భాషలో అనువదింపజేయాలనే కోరికను తీవ్రస్థాయిలో జనింపజేశాడు. ఆయన నా గురువయిన , దారుల్ ఉలూమ్ కరాచీ లో హదీసు బోధకులయిన గౌరవనీయులు హజ్‌రత్ మౌలానా అక్బర్ అలీ గారిని ఈ గ్రంథాన్ని ఉర్దూ భాషలో అనువదించవలసిందిగా కోరారు. దానితో ఆయన నా తండ్రి గారయిన హజ్‌రత్ మౌలానా ముఫ్తీ షఫీ' గారి ఆదేశం మేరకు మరియు ఆయన ఆధ్వర్యంలో ఈ కార్యాన్ని అల్లాహ్ పేరుతో ప్రారంభించారు. ఈ కార్యంలో సహాయపడే పుస్తకాలు లేని కారణంగా మౌలానా అక్బర్ అలీ గారు ఎంతగానో కష్టపడవలసి వచ్చింది. కానీ దాదాపు ఆరునెలల్లో ఈ కార్యాన్ని ఆయన ముగించారు.

ఏ కాలంలోనయితే నా గురువర్యులయిన హజ్‌రత్ మౌలానా అక్బర్ అలీ గారు ఈ గ్రంథాన్ని అనువదిస్తూ ఉండేవారో నేను ఈ గ్రంథ సేవలో ఎంతోకొంత పాలుపంచుకుంటానని నేను ఎంతమాత్రం ఊహించలేదు. అయితే ఈ గ్రంథానువాద కార్యం ముగిసినప్పుడు నా తండ్రి గారయిన హజ్‌రత్ మౌలానా ముఫ్తీ షఫీ ఉస్మానీ గారు మరియు ఆయన సన్నిహితులు " ఈ గ్రంథం ఒక శతాబ్దకాలం క్రితం వ్రాయబడింది. కనుక ఈ గ్రంథానికి సంబంధించి క్రోడీకరణ మరియు పరిశోధన యొక్క ఆవశ్యకత ఎంతో ఉంది. తద్వారా ఇది ప్రస్తుత కాలపు ధోరణిలో పాఠకుల ముందుకు వచ్చేందుకు అవకాశముంటుంది." అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యం కొరకు



పలువురిని సంప్రదించడం జరిగింది. కానీ ఎటువంటి పరిష్కారమూ లభించలేదు. ఆ విధంగా ఎన్నో సంవత్సరాలు గడచిపోయాయి.

చివరకు ఈ కార్యం కొరకు కొందరి పేర్లు వ్రాసి చీటీలు వేయగా నా పేరు వెలికివచ్చింది. నేటికి మూడున్నర సంవత్సరాల క్రితం నా తండ్రి గారయిన హజ్‌రత్ మౌలానా ముఫ్తీ షఫీ ఉస్మానీ గారు నన్ను ఈ కార్యం కొరకు నియోగించారు. హిజ్రీశకం 1384 రబీఉల్ అవ్వల్ మాసంలో నేను అల్లాహ్ పేరుతో ఈ కార్యాన్ని ఆరంభించాను. ప్రారంభంలో ఈ గ్రంథాన్ని వాడుక ప్రకారం పరిష్కరించాలని, అంశాలను నిర్ణయించాలని, విరామ చిహ్నాలను పరిశీలించాలని, ప్రతులను తులనాత్మకంగా అధ్యయనం చేసి వాటిని సంస్కరించాలని, చివర ఒక విషయసూచిక తయారుచేయాలని భావించాను. అంతే ! కానీ ఈ కార్యాన్ని ఆరంభించినప్పుడు క్రొత్త క్రొత్త పార్శ్వాలు ముందుకొచ్చాయి. ఏయే విషయాలు లేని పక్షంలో ఈ గ్రంథం యొక్క ప్రయోజనం ప్రస్తుత యుగంలో పరిమితమయిపోతుందో వాటి ఆవశ్యకతను తీవ్రస్థాయిలో నేను గుర్తించాను. నేను ఈ కార్యాన్ని పరిచయం చేసేందుకై " ఇజ్‌హారుల్ హఖ్ " ( సత్య ప్రకటన ) గ్రంథం యొక్క కొన్ని అంశాలను నా అథః సూచికలతో సహా పొందుపరచి పలు చిన్న చిన్న పుస్తకాలను ప్రచురించగా దేశం నుంచి మరియు విదేశాల నుంచి ఉత్తరాలు కుప్పలుతెప్పలుగా వచ్చిపడ్డాయి. ఆ ఉత్తరాలలో ఈ కార్యం పట్ల అభినందనలు తెలియజేయబడడంతో పాటు కొన్ని ప్రయోజనకరమైన సలహాలు సైతం ఇవ్వబడియున్నాయి. దానినిబట్టి ప్రజలు ఈ గ్రంథం ఆవశ్యకతను ఏ స్థాయిలో గుర్తిస్తున్నారో బోధపడింది. దానితో నాకు ధైర్యం వచ్చింది. నేను ఈ కార్యం విషయంలో మరింతగా శ్రమించనారంభించాను. ఆ విధంగా ఈ కార్యం సుదీర్ఘమయిపోయింది. ఏ కార్యాన్నయితే కొన్ని నెలల్లో ముగించాలనుకున్నానో దానిని పూర్తి చేసేసరికి మూడున్నర సంవత్సరాలు గడిచాయి.

ఈ గ్రంథం యొక్క మూలానికి సంబంధించి నేను క్రింద పేర్కొనబడిన కార్యాలను నిర్వహించాను :

( 1 ) మూలంలో ఎక్కడెక్కడయితే అరబీ బైబిల్ నుంచి ఆధారాలు పేర్కొనబడ్డాయో (ఈ ఆధారాలు ఈ గ్రంథంలో దాదాపుగా 2/3 వ వంతు భాగాన్ని ఆక్రమిస్తాయి) అక్కడ ఈ గ్రంథ అనువాదకులు అనువాద ప్రతిలో వాటిని స్వయంగా ఉర్దూలో అనువదించారు. అయితే నేను అటువంటి బైబిల్ వాక్యాలన్నింటి స్థానంలో నేరుగా బైబిల్ ఉర్దూ అనువాద గ్రంథం నుంచి వాక్యాలను గ్రహించి వ్రాశాను. తద్వారా వాటిని పాఠకులు పూర్తి స్థాయిలో అర్థం చేసుకునేందుకు మరియు క్రైస్తవుల కొరకు అవి

ఎక్కువ స్థాయిలో విశ్వసనీయమైనవిగానూ ఉండేందుకు అవకాశముంది.

( 2 ) అయితే వివిధ బైబిల్ ఎడిషన్లలో ఎన్నో వైరుధ్యాలు చోటుచేసుకుంటూ ఉంటాయి. కనుక ఏ చోటయితే ' ఇజ్‌హారుల్ హఖ్ ' ( సత్య ప్రకటన ) లో పేర్కొనబడిన బైబిల్ వాక్యాలకు గాను అందజేయబడిన ప్రస్తుత కాలపు బైబిల్ ఉర్దూ అనువాద ప్రతిలోని వాక్యాలు భిన్నంగా ఉన్నాయో అక్కడ వాటిని తొలగించి మూల గ్రంథంలో పేర్కొనబడిన వాక్యాలకు ఉర్దూ అనువాదమే పేర్కొనబడింది. అలాగే వాటిని కుండలీకరణాల ( బ్రాకెట్లు ) ద్వారా ప్రత్యేకపరచి అథః సూచికలో ఆ వైరుధ్యానికి సంబంధించిన సంపూర్ణ వివరణ అందజేయబడింది.

( 3 ) నా గురువర్యులయిన మౌలానా అక్బర్ అలీ గారు మూల గ్రంథమయిన ' ఇజ్‌హారుల్ హఖ్ ' యొక్క ఏ ప్రతి ద్వారానయితే ఉర్దూలో అనువదించారో అందులో పలుచోట్ల, ముఖ్యంగా ఆధారాలలో ఎన్నో తప్పులు చోటుచేసుకున్నాయి. అటువంటి సందర్భాలలో నేను ' ఇజ్‌హారుల్ హఖ్ ' యొక్క వివిధ ప్రతులను తులనాత్మకంగా అధ్యయనం చేశాను. ఎక్కడయితే మూల గ్రంథంలో పేర్కొనబడిన విషయం సరియైనదిగా గ్రహించడం జరిగిందో అక్కడ దానినే యథాతథంగా ఉంచడం జరిగింది. ఇక ఏ పదం విషయంలోనయితే ప్రచురణాపరమైన తప్పు చోటుచేసుకున్నట్లుగా రూఢి అయినదో అక్కడ మూలంలోనే మార్చడం జరిగింది. ఇక ఏయే వాక్యాలు లేదా పదాల విషయంలోనయితే సందేహం ఏర్పడినదో వాటి క్రింద అథః సూచికలలో ఆ విషయం గురించిన వివరణ అందజేయబడింది.

( 4 ) ' ఇజ్‌హారుల్ హఖ్ ' గ్రంథంలో పేర్కొనబడిన ముస్లిమేతరుల పేర్లను అరబీ పదాలుగా మార్చి ఉర్దూ అనువాద గ్రంథంలో పేర్కొనడం జరిగింది. ఏ పేర్ల విషయంలోనయితే పరిశోధన అనంతరం వాటి మూలమేమిటో నిశ్చితంగా నాకు బోధపడిన తర్వాత నేను మూలంలోనే వాటి మూలనామాన్ని పొందుపరిచాను. ఇక ఏయే పేర్ల మూలం విషయంలోనయితే నిశ్చితంగా నాకు బోధపడలేదో వాటిని నేను యథాతథంగా ఉంచివేశాను.

( 5 ) అనువాద గ్రంథంలో ఎక్కడెక్కడయితే క్లిష్టతను గుర్తించడం జరిగిందో అక్కడ అనువాదకుని అనుమతిని గైకొని క్లిష్టతను కలిగియున్న అనువాద భాగానికి సంబంధించిన వివరణను అందజేయడం జరిగింది.



( 6 ) పాఠకుని సౌలభ్యం కొరకు ప్రతిచోటా శీర్షికలను ఏర్పరచడం జరిగింది. పుస్తకం పేరు మరియు అధ్యాయాలకు చెందిన అంశాలు మరియు శీర్షికలకు సంబంధించిన బాధ్యత సైతం నాపైనే మోపబడింది.

( 7 ) విరామ చిహ్నాలను ఏర్పరచడం జరిగింది. అన్ని ఆధారాలను ప్రత్యేకంగా పేర్కొనడం జరిగింది. అలాగే పేరాగ్రాఫులను ఏర్పరచడం జరిగింది.

( 8 ) గ్రంథం చివర విపులమయిన విషయ సూచిక ( ఇండెక్స్ ) ను అందజేయడం జరిగింది.

( 9 ) గ్రంథం ప్రారంభంలో క్రైస్తవ మతానికి చెందిన సిద్ధాంతాలను, చరిత్ర పరిచయాన్ని మరియు దాని వాస్తవికతకు సంబంధించిన పరిశోధనను ఒక సమగ్రమైన పీఠిక ద్వారా సమర్పించడం జరిగింది. అలాగే నా దృష్టిలో ఈ గ్రంథంలో చర్చించబడిన అంశం విషయంలో నిర్ణయాత్మక స్థాయిని, ప్రాముఖ్యతను కలిగియున్న అంశాలను సూచించడం జరిగింది.

పైన పేర్కొనబడిన కార్యాలయితే మూల గ్రంథానికి సంబంధించినవి. అయితే ఇవి కాకుండా నేను ఎన్నోచోట్ల అథః సూచికలను అందజేశాను. వాటిలో క్రింద పేర్కొనబడిన విషయాలు దృష్టిలో ఉంచుకోబడ్డాయి :

( 1 ) బైబిల్ కు చెందిన ప్రతి ఆధారానికి సంబంధించి నా వద్ద ఉన్న ప్రాచీన మరియు ఆధునిక కాలానికి చెందిన బైబిల్ అరబీ, ఉర్దూ మరియు ఆంగ్ల అనువాద ప్రతులను సంప్రదించడం జరిగింది. ఆ అనువాద ప్రతులలో ఎన్నోచోట్ల తీవ్రస్థాయి వైరుధ్యాలు చోటుచేసుకొని ఉన్నాయి. ఏయే వైరుధ్యాల వల్లనయితే పేర్కొనబడిన అంశం యొక్క అర్థం ప్రభావితమయ్యేందుకు అవకాశమున్నదో అక్కడ ఆ విషయం గురించి అథః సూచికలో స్పష్టపరచడం జరిగింది. ఆ విధంగా అథః సూచికలలో బైబిల్ విషయంలో తాజా ప్రతులలో చోటుచేసుకున్న ప్రక్షిప్తాలకు సంబంధించి బృహత్తర సమాచారం క్రోడీకరించబడింది.

( 2 ) ' ఇజ్‌హారుల్ హఖ్ ' కు మాతృకలుగా పేర్కొనబడిన పుస్తకాలలో ఏయే పుస్తకాలయితే నాకు లభ్యమయ్యాయో వాటిని సంప్రదించి అథః సూచికలలో ఆధారాలను నేను పేర్కొన్నాను లేదా వాటిని సంపూర్ణం గావించాను. కానీ వాటిలో ఎక్కువ పుస్తకాలు నేడు లభ్యమవడం లేదు. కనుక అటువంటి పుస్తకాలు ఆధారాలుగా పేర్కొనబడినప్పుడు

అవి లభించని కారణంగా నేటి యుగంలో లభ్యమవుతున్న క్రైస్తవ పండితుల పుస్తకాల ద్వారా సైతం ' ఇజ్‌హారుల్ హఖ్ ' మూల గ్రంథ రచయిత అయిన హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర.అ) పేర్కొన్న విషయాన్ని నిరూపించేందుకు నేను ప్రయత్నించడం జరిగింది.

( 3 ) ' ఇజ్‌హారుల్ హఖ్ ' ( సత్య ప్రకటన ) గ్రంథంలో ఎన్నో క్రైస్తవానికి చెందిన పదాలు లేదా సర్వ సాధారణంగా ఉపయోగించబడే వైజ్ఞానిక సాంకేతిక పదాలు పలుచోట్ల ఉపయోగించబడ్డాయి. నేను అథః సూచికలలో వాటికి సంబంధించిన వివరణలను అందజేశాను.

( 4 ) ఈ గ్రంథంలో ఏయే క్రైస్తవ లేదా ముస్లిం వర్గాల ప్రస్తావన అయితే ఉన్నదో వాటిని ఆధారాలతో సహా క్లుప్తమైన మరియు ఆవశ్యక పరచియాన్ని అందజేయడం జరిగింది. ఏయే సాంకేతిక పదాలు మరియు వర్గాలకు సంబంధించిన పరిచయమయితే అందజేయడం జరిగిందో వాటి జాబితా ఈ గ్రంతం ప్రారంభంలో పొందుపరచబడింది.

( 5 ) ఈ గ్రంథంలో ఏయే మానవుల, పట్టణాల మరియు తెగల పేర్లయితే వచ్చాయో వాటిలో ఎన్నోవాటికి సంబంధించిన పరిచయాన్ని అందజేయడం జరిగింది. అన్ని పేర్లకు సంబంధించిన పరిచయాన్ని అందజేయడమయితే దాదాపు అసాధ్యం. ఈ గ్రంథాన్ని అర్థం చేసుకునేందుకై లేదా క్రైస్తవాన్ని అధ్యయనం చేసే ఒక విద్యార్థి కొరకు ఏయే పేర్లకు సంబంధించి అవగాహనను కలిగియుండడం ఆవశ్యకమో ఆ పేర్లకు సంబంధించిన పరిచయాన్ని నేను అందజేశాను. విషయసూచికలో ఏయే పేర్ల వద్ద _ అనే సంకేతం ఇవ్వబడిందో వాటికి సంబంధించిన పరిచయం అథః సూచికలలో ఇవ్వబడింది.

( 6 ) ఈ గ్రంథంలో పేర్కొనబడిన ఖుర్‌ఆన్ వాక్యాలు అనువదించబడ్డాయి. అలాగే ఇందులో పేర్కొనబడిన హదీసులన్నింటినీ వాటికి సంబంధించిన ఆధారలతో సహా ప్రత్యేకపరచడం జరిగింది. ఏయే చారిత్రక సంఘటనలయితే ఆధారరహితంగా పేర్కొనబడ్డాయో ఎన్నోచోట్ల వాటికి సంబంధించిన ఆధారాలు పేర్కొనబడ్డాయి.

( 7 ) ఎక్కడయితే వివరణ అవసరమని భావించబడిందో అక్కడ ఈ గ్రంథ మూల రచయిత వ్రాసిన విషయాలకు గాను వివరణను అందజేయడం జరిగింది.



( 8 ) ఏ చోటయితే సముచితమని భావించబడిందో అక్కడ ఈ గ్రంథ మూల రచయితకు మద్దతుగా మరిన్ని తాజా ఆధారాలను పొందుపరచడం జరిగింది. అటువంటి సందర్భాలలో అథః సూచికలు ఎంతో సుదీర్ఘమయినవిగా, వివరణాత్మకమయినవిగా మారిపోయాయి.

( 9 ) ఈ గ్రంథ మూల రచయిత ఈ గ్రంథంలో ఈ గ్రంథంలో అంతకుముందు ఒకచోట పేర్కొనబడిన చర్చకు సంబంధించిన లేదా తర్వాత పేర్కొనబడిన చర్చకు సంబంధించిన ఆధారాన్ని ఏ చోట అయితే పేర్కొనడం జరిగిందో అక్కడ నేను ఆ చర్చకు మూలాన్ని సూచించి తత్సంబంధిత పేజీ మరియు సంపుటి సంఖ్యను సూచించాను. తద్వారా పాఠకులు సులభంగా ఆ విషయానికి సంబంధించి సూచించబడిన పేజీను అధ్యయనం చేయగలుగుతారు.

## ఆధార గ్రంథాలు

ఈ గ్రంథానికి సంబంధించిన కార్యాన్ని నిర్వహించే సమయంలో నాకు వందలాది గ్రంథాలను సంప్రదించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. వాటిలో ముఖ్యమైన గ్రంథాల జాబితాను పాఠకులు ఈ గ్రంథం చివర కనుగొనగలరు. అయితే నేను ఇక్కడ ' ఇజ్‌హారుల్ హఖ్ ' ( సత్య ప్రకటన ), బైబిల్ మరియు వాటి సహాయ గ్రంథాలకు సంబంధించి ఏయే ప్రతులనయితే నేను ఎక్కువగా సంప్రదించడం జరిగిందో వాటిని ఇక్కడ సూచించడం ఆవశ్యకమని నేను భావిస్తున్నాను:

( 1 ) ' ఇజ్‌హారుల్ హఖ్ కామిలహ్ ' హిజ్రీశకం 1309 లో ప్రచురితం, ఖైరియహ్ ఈజిప్ట్, బతన్‌హీహ్ షేఖ్ ముహమ్మద్ అస్సుయూతీ.

( 2 ) ' ఇజ్‌హారుల్ హఖ్ కామిలహ్ ' హిజ్రీశకం 1217 లో ప్రచురితం. అల్ మత్‌బఅతుల్ ఆమిరతుల్ మహ్మూదియహ్, అల్ జామిఉల్ అజ్‌హర్, ఈజిప్ట్.

( 3 ) ' ఇజ్‌హారుల్ హఖ్ ' మొదటి సంపుటి, హిజ్రీశకం 1315 లో ప్రచురితం, అల్ మత్‌బఅతుల్ ఇల్మియహ్

( 4 ) ' ఇజ్‌హారుల్ హఖ్ ' గ్రంథాన్ని రాందేరీ (ర.అ) గారి సోదరి కుమారులయిన మౌలానా గులామ్ ముహమ్మద్ గారు గుజరాతీ భాషలో అనువదించిన గ్రంథం ఆధారంగా

' ఇజ్‌హారుల్ హఖ్ ' ఇంగ్లీష్ భాషలో అనువదించబడింది. అయితే దాని టైటిల్ పేజీ కనుమరుగయిపోయింది. అందుకే అనువాదకుని పేరు, ప్రచురణ కర్త పేరు మరియు ప్రచురణ తేదీ తెలియబడలేదు. అందులో మౌలానా గులామ్ ముహమ్మద్ (ర.అ) గారి కొన్ని అథః సూచికలు సైతం చేరియున్నాయి. నేను గుజరాత్ భాషలో అనువదించిన ఆయన యొక్క పదాలను యథాతథంగా పొందుపరచి ఆయన వైపుకే వాటిని ఆపాదించాను.

అలాగే ఈ గ్రంథానికి సంబంధించిన బాధ్యతలను నిర్వహించే సమయంలో క్రింద పేర్కొనబడిన బైబిల్ ప్రతులు నా ముందు ఉన్నాయి :

( 1 ) పరిష్కృత బైబిల్ ఎడిషన్, ఆధారాలతో సహా క్రీ.శ. 1959 లో లెవాయిండ్ బ్రాయిడోన్ ప్రింటర్స్ ఆధ్వర్యంలో లండన్ లో ప్రచురించబడింది. అలాగే పాకిస్తాన్ బైబిల్ సొసైటీ, లాహోర్ నుంచి ప్రచురించబడింది. 'ఇజ్‌హారుల్ హఖ్ ' గ్రంథం యొక్క మూలంలో మరియు నేను వ్రాసిన విషయాలలో అన్ని అంశాలూ ఈ ప్రతి నుంచే ఉల్లేఖించబడ్డాయి. అలాగే ఆధారాన్ని పేర్కొనే సమయంలో నేను దాని కొరకు ' ప్రస్తుతం వాడుకలో ఉన్న ఉర్దూ అనువాద గ్రంథం ఆధారంగా ' అని పేర్కొన్నాను.

( 2 ) క్రీ.శ. 1958 లో బ్రిటన్ నుంచి మరియు పాకిస్తాన్ బైబిల్ సొసైటీ, లాహోర్ నుంచిప్రచురించబడిన ఉర్దూ బైబిల్ ( ఆధారాలు పేర్కొనబడనిది )

( 3 ) క్రీ.శ. 1956 లో కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రచురించిన మరియు ( ఆధారాలు పేర్కొనబడనిది ) మరియు 'జమ్‌ఇయాతుల్ కితాబుల్ ముఖద్దస్ అల్ ముత్తహిదహ్ ' ప్రచురించిన బైబిల్ అరబీ అనువాద గ్రంథం. నేను ఈ గ్రంథంలో ఎక్కడెక్కడయితే ' ఆధునిక అరబీ అనువాద గ్రంథం ' అనే పదాన్ని ఉపయోగించానో అక్కడ ఈ ప్రతి గురించే పేర్కొనడం జరిగినట్లుగా పాఠకులు భావించాలి.

( 4 ) క్రీ.శ. 1865 లో బేరూత్ ప్రచురించిన బైబిల్ అరబీ అనువాద గ్రంథం ( ఆధారాలు పేర్కొనబడినది ) అసంపూర్ణమైనది. ' దినవృత్తాంతములు మొదటి గ్రంథం' ఈ ప్రతి లో లేదు. నేను ఎక్కడయితే ' ప్రాచీన అరబీ అనువాద గ్రంథం' అని పేర్కొన్నానో



అక్కడ ఈ ప్రతి గురించే నేను ప్రస్తావించానని పాఠకులు గ్రహించాలి.

( 5 ) అమెరికన్ బైబిల్ సొసైటీ క్రోడీకరించి ప్రచురింపజేసిన బైబిల్ ఇంగ్లీష్ అనువాద ప్రతి ( ఆధారాలతో కూడుకున్నట్టిది ) ( కింగ్ జేమ్స్ వర్షన్ క్రీ.శ. 1611 ). అలాగే ఇది క్రీ.శ. 1962 లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ ద్వారా ప్రచురించబడింది. నేను ఈ ప్రతిని ' ప్రాచీన ఇంగ్లీష్ అనువాద ప్రతి ' అనే పదాల ద్వారా సూచించాను. ఈ ప్రతి చివర బైబిల్ సొసైటీకి చెందిన పండితులు తమ దృష్టిలో బైబిల్ మూలంలో తప్పనిసరిగా మార్చివేయబడవలసిందిగా భావించబడిన భాగాల జాబితాను పొందుపరిచారు. నేను ' మార్పు చేయబడవలసిన పదాల జాబితా ' పేరుతో ఆ సూచనల గురించే పేర్కొనడం జరిగింది.

( 6 ) బ్రిటిష్ దీవులకు చెందిన ది చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్, ది చర్చ్ ఆఫ్ స్కాట్‌లాండ్, ది మెథరడిస్ట్ చర్చ్, ది కాంగ్రిగేషన్ యూనియన్, ది బాప్టిస్ట్ యూనియన్, ది ప్రెస్‌బీటరీన్ చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్, ది సొసైటీ ఆఫ్ ఫ్రెండస్, ది చర్చెస్ ఇన్ వేల్స్, ది చర్చ్ ఇన్ ఐలాండ్, బ్రిటిష్ అండ్ ఫారిన్ బైబిల్ సొసైటీ మరియు నేషనల్ బైబిల్ సొసైటీ ఆఫ్ స్కాట్‌లాండ్ కు చెందిన ఎంపిక చేయబడిన క్రైస్తవ పండితులు 13 సంవత్సరాల కాలంలో వాడుక భాషలో క్రోడీకరించిన బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథం యొక్క సరిక్రొత్త ఇంగ్లీష్ అనువాద గ్రంథం. ఈ అనువాద ప్రతిని ' ది న్యూ ఇంగ్లీష్ బైబిల్ ' పేరుతో క్రీ.శ. 1961 లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ మరియు కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్ లు ఉమ్మడిగా ప్రచురించాయి.

ఈ ప్రతి యొక్క ప్రచురణకర్తలు ఈ విధంగా ప్రకటించారు: "ఈ అనువాద ప్రతిని ప్రచురించడం వెనుక లక్ష్యం బైబిల్ పునఃసమీక్ష కాదు. దానిని వాడుక భాషలోకి తీసుకురావడమే లక్ష్యం. ప్రచురణకర్తలు ఈ విధంగా ప్రకటించినప్పటికీ వాస్తవానికి ఈ ప్రతిలో పేర్కొనబడిన విషయాలు ఎన్నోచోట్ల పూర్వపు బైబిల్ ఇంగ్లీష్ ప్రతులలో పేర్కొనబడిన విషయాలతో వైరుధ్యాన్ని కలిగియున్నాయి. నేను అథః సూచికలలో అటువంటి వైరుధ్యాల గురించి పేర్కొన్నాను.

ఈ అనువాద ప్రతిని సూచించేందుకై నేను ' బైబిల్ ఆధునిక ఇంగ్లీష్

అనువాద ప్రతి ’ అనే పదాలను ఉపయోగించాను.

( 7 ) సంపూర్ణ బైబిల్ ఇంగ్లీష్ అనువాద ప్రతి ( నాక్స్ వర్షన్ ). ఇది రోమన్ కేథొలిక్ వర్గానికి చెందినవారు అనువదించిన గ్రంథం. దీని అనువాదకుడు మోనిస్‌గజాయె నాకస్. ఈ గ్రంథం విషయంలో ఇంగ్లాండ్, వేల్స్ మరియు స్కాట్‌లాండ్ కు చెందిన చర్చిల ధృవీకరణలు పేర్కొనబడియున్నాయి. దీనిని లండన్ కు చెందిన మైకేల్ కంపెనీ క్రీ.శ. **1962** లో ప్రచురించింది. ఇది కేథొలిక్ వర్గానికి చెందిన అనువాద ప్రతి అయిన కారణంగా ఇందులో ‘ అపాక్రిఫా ’ ( Apocrypha ) పూర్తిగా చేరియున్నది. కనుక మేము ఎక్కడెక్కడయితే అపాక్రిఫా కు చెందిన ఆధారాలను పేర్కొన్నామో అవి ఈ అనువాద ప్రతి నుంచే గ్రహించబడ్డాయి. ఈ విషయానికి సంబంధించి ఎన్నోచోట్ల అనువాదకులు అథః సూచికలను అందజేయడం జరిగింది. నేను ఆ ప్రతి కొరకు ‘ కేథొలిక్ బైబిల్ ’ అనే పదాన్ని ఉపయోగించాను.

బైబిల్ కు సంబంధించిన సహాయక గ్రంథాలలో క్రింద పేర్కొనబడిన గ్రంథాల నుంచి ఆధారాలు పాఠకులకు ఎన్నోచోట్ల లభిస్తాయి :

( 1 ) ‘ ఎన్‌సైక్లోపేడియా బైబిల్ కంకార్‌డెన్స్ ’. ఇది బైబిల్ కు సంబంధించి ఒక ప్రయోజనాత్మకమైన విషయసూచిక. దీనిని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ రూపొందించి ప్రచురింపజేసింది. అయితే అందులో ప్రచురణ తేదీ పేర్కొనబడలేదు. నేను ఎక్కడెక్కడయితే ‘ కంకార్‌డెన్స్ ’ అని పేర్కొన్నానో అది ఈ గ్రంథాన్నే సూచిస్తుంది.

( 2 ) ‘ ఎ న్యూ టెస్టమెంట్ కంట్రీ ’. ఇది బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథానికి వ్యాఖ్యాన గ్రంథం. దీనిని రాండాయ్ నాక్స్ రచించారు.

( 3 ) క్రీ.శ. **1950** లో ప్రచురించబడిన ‘ ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా ’. దీనికి చెందిన ఎన్నో వ్యాసాల ద్వారా సహకారం తీసుకోబడింది.

( 4 ) ‘ హమారీ కుతుబె ముఖద్దసహ్ ’ ( మన పవిత్ర గ్రంథాలు ). ఇది బైబిల్ ను పరిచయం చేసే గ్రంథం. ఇది ‘ న్యూ బైబిల్ హ్యాండ్‌బుక్ ’ అనే ఇంగ్లీష్ పుస్తకానికి ఉర్దూ అనువాద గ్రంథం. అసలు రచన జీ.టీ మేన్లీ ఎమ్. ఏ. మాజీ ఫెలో క్రైస్టిస్ కాలేజ్, కేంబ్రిడ్జ్, జీ.సీ



రాంబసన్, బీ.ఏ., బీ.డీ మరియు ఏ. ఎమ్ సబస్టిస్ లది. దానిని ఉర్దూ భాషలో జే.ఎస్ ఇమాముద్దీన్ మరియు మిసెజ్ కే. ఎల్. నాసిర్ లు ఉమ్మడిగా అనువదించారు. క్రైస్తవ ప్రచురణాలయం, **36**, ఫేరోజ్‌పూర్, లాహోర్ నుంచి దానిని ప్రచురించింది.

ఈ విధంగా నేను ‘ ఇజ్‌హారుల్ హఖ్ ’ ( సత్య ప్రకటన ) అనే ఈ గ్రంథం ద్వారా ప్రయోజనం పొందే పాఠకుల కొరకు వీలయినంతగా సౌలభ్యాలను కలుగజేసేందుకై ప్రయత్నించాను. ఈ లక్ష్యాన్ని సాధించేందుకై నేను ఎంత కష్టాన్నయినా భరించే విషయంలో వెనుకాడలేదు. కొన్ని సందర్భాలలో కేవలం ఒక్క పేజీ గురించి పరిశోధించేందుకై ఒక నెల కాలం పట్టింది. కొన్ని సందర్భాలలో నేను ఆరు గంటలపాటు నిరంతరాయంగా ఈ కృషిలోనే నిమగ్నుడనయ్యాను. పాకిస్తాన్ లో ఉంటూ ‘ క్రైస్తవం ’ అనే అంశం గురించి ఏదయినా పరిశోధనాత్మక కార్యాన్ని నిర్వహించడం ఎంత క్లిష్టతరమైనది ? అనే విషయాన్ని ఈ అంశం విషయంలో ఏదయినా కార్యాన్ని నిర్వహించినవారు మాత్రమే అంచనా వేయగలరు. ఇక్కడ ఈ అంశానికి సంబంధించిన గ్రంథాలు తక్కువగా లభించడం మాత్రమే కాకుండా దాదాపు లభించవనే చెప్పాలి. నేను ఈ విషయంలో కరాచీలోని వివిధ గ్రంథాలయాల ద్వారా సహకారాన్ని తీసుకున్నాను. అలాగే లాహోర్ మరియు రావల్పిండికి వెళ్ళి కొన్ని ముఖ్యమైన గ్రంథాల ద్వారా ప్రయోజనం పొందాను. అలాగే భారతదేశం నుంచి కొన్ని పుస్తకాలను తెప్పించాను. అయినప్పటికీ ఈ కార్యం కొరకు ఏయే పుస్తకాల ఖజానా అయితే ప్రస్తుతం అవసరమో దానిని నేను సిద్ధపరచలేకపోయాను. దారుల్ ఉలూమ్ కరాచీ లో విద్యాబోధనకు సంబంధించిన బాధ్యతలను మరియు గత సంవత్సర కాలంలో కరాచీ నుంచి వెలువడే ‘ అల్ బలాగ్ ’ అనే మాసపత్రికకు సంపాదకత్వ బాధ్యతలను నేను నిర్వహిస్తున్న కారణంగా ఈ గ్రంథానికి సంబంధించిన కార్యాన్ని నిర్వహించడం నా కొరకు మరింత కష్టసాధ్యమయిపోయింది. అయితే ఇది కేవలం అల్లాహ్ యొక్క కరుణ, వరానుగ్రహం మరియు మేలు మాత్రమే. అల్లాహ్ నాకు ఈ కార్యాన్ని ముగించే సద్బుద్ధిని ప్రసాదించాడు. వాస్తవమేమిటంటే గత మూడు సంవత్సరాలుగా ఏదో అదృశ్య శక్తి అడుగడుగునా నాకు మార్గదర్శకత్వాన్ని అందజేస్తున్నట్లుగా నేను అనుభూతి చెందాను. కొన్ని సమస్యలను పరిష్కరించలేక నేను నిరాశ చెందిన తర్వాత నేను అలసిపోయి కూర్చున్నప్పుడు అకస్మాత్తుగా నా మస్తిష్కంలో ఒక క్రొత్త కవాటం తెరుచుకున్నట్లుగా, సంక్లిష్టతలన్నీ తొలగిపోయినట్లుగా నేను అనుభూతి చెందేవాడిని.

ఏదిఏమయినప్పటికీ ఈ కార్యం తన యథాతథ స్థితిలో పాఠకుల ముందు ఉన్నది.

వాస్తవానికి 'ఇజ్‌హారుల్ హఖ్ ' ( సత్య ప్రకటన ) అనే మహత్తర గ్రంథం ఎంతటి హక్కునయితే కలిగియున్నదో దానిని నేను నెరవేర్చలేకపోయాను. నా కార్యాన్ని పట్టువస్త్రానికి పట్టా వస్త్రంతో చిరుగు కుట్టడం వంటిదేనని చెప్పవచ్చు. కానీ ' ఇజ్‌హారుల్ హఖ్ ' ( సత్య ప్రకటన ) అనే మహత్తర గ్రంథ మూల రచయిత అయిన హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) గారి ఈ మహోన్నత ధార్మిక సేవతో పాటు అసంపూర్ణమయినదే అయినా ఒకానొక సంబంధాన్ని నేను సైతం కలిగియున్నానే విషయం పట్ల నేను అసాధారణ రీతిలో ఆనందాన్ని అనుభవించాను.

ఈ సంబంధం కారణంగా నా యొక్క లెక్కలేని పాపాలను అల్లాహ్ క్షమిస్తాడని నేను ఆశిస్తున్నాను. అలాగే పరలోకంలో ధర్మానికి సేవచేసిన వారికి అల్లాహ్ తన వరానుగ్రహాలను ప్రసాదించే సమయంలో నా వంటి పాపాత్ముడు సైతం ఈ సంబంధం కారణంగా ఆ వరానుగ్రహాలను పొందే సేవకులలో చేరియుంటాడని ఆశిస్తున్నాను.

ఈ కారణంగా నేడు ఈ గ్రంథాన్ని పాఠకుల సేవలో సమర్పించే సమయంలో గత మూడున్నర సంవత్సరాల కాలంలో ఈ గ్రంథం తయారీలో నేను గడిపిన సమయమే నా రాత్రింబవళ్ళలో అత్యుత్తమమైన కాలమని నేను భావిస్తున్నాను.

ఈ మహత్తర కార్యంలో నాకు సహకరించినవారి గురించి ఇక్కడ నేను ప్రస్తావించకుంటే అది కృతఘ్నత అవుతుంది. దారుల్ ఉలూమ్ కరాచీ యొక్క మాజీ నిర్వాహకులయిన మౌలానా నూర్ అహ్మద్ గారికి నేను ఎంతగానో ఋణపడియున్నాను. ఎందుకంటే ఈ కార్యం కొరకు ప్రేరేపించింది ఆయనే. అలాగే ఈ కార్యానికి సంబంధించి ప్రారంభ గ్రంథాలను సైతం ఆయనే అందజేశారు. అలాగే హజ్‌రత్ మౌలానా ఇఫ్‌తిఖార్ అహ్మద్ కాంధెల్వీ ( కాంధలహ్, యూపీ, ఇండియా), జనాబ్ ఇబ్రాహీమ్ అహ్మద్ బావానీ (కరాచీ), జనాబ్ హస్‌నుజ్జమా అఖ్‌తర్ ( స్టేట్‌బ్యాంక్ కరాచీ ) మరియు ' మద్‌రసహ్ అరబియహ్ న్యూటౌన్ కరాచీ' లో అధ్యాపకులయిన జనాబ్ మౌలానా ముహమ్మద్ అహ్మద్ ఖాదిరీ గార్లకు నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. వీరు కొన్ని మౌలిక ప్రాధాన్యతను కలిగియున్న గ్రంథాలను నాకు అందజేశారు. అలాగే మౌలానా జమీలుర్రహ్మాన్ ఇక్యాబీ, మౌలానా ముహమ్మద్ తయ్యిబ్, మౌలానా ఇఫ్‌తిఖార్ అహ్మద్ ఆజమీ, మౌలానా అహ్మద్ హుసైన్ , మౌలానా అబ్దుల్ హఖ్ ( దారుల్ ఉలూమ్ కరాచీ ) మరియు జనాబ్ ఇఖ్‌బాల్ రాషిద్ ( జామిఅహ్ పంజాబ్ లాహోర్ ) గార్లకు సైతం నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. వీరు వ్రాతప్రతులను మరియు కాపీలను సంస్కరించడంలో నాకు



సహకారాన్ని అందజేశారు. అలాగే వారు నా కొరకు కొన్ని గ్రంథాల నుంచి స్వీకరించబడిన విషయాలను ఉల్లేఖించారు. మద్‌రస-ఎ-సౌల్‌తియహ్ మక్కహ్ ముకర్రమహ్ నిర్వాహకులయిన హజ్‌రత్ మౌలానా ముహమ్మద్ సలీమ్, జనాబ్ బషీర్ అహ్మద్ జార్, జనాబ్ ముహమ్మద్ అయ్యూబ్ ఖాదిరీ, ఎమ్.ఏ గార్లకు సైతం ఋణపడియున్నాను. ఎందుకంటే వారు తమ ప్రయోజనదాయకమైన సలహాలతో నాకు ప్రయోజనం చేకూర్చారు. జనాబ్ జకరియ్యా కామ్‌దార్ గారు, జనాబ్ ఇబ్రాహీమ్ బాదానీ గారు మరియు వారి సహచరులు సైతం ప్రత్యేకంగా కృతజ్ఞతకు అర్హులు. వారి ఆర్థిక సహాయం వల్ల ఈ గ్రంథం ప్రచురణకు నోచుకున్నది.

పైన పేర్కొనబడినవారు మాత్రమే కాకుండా నాకు అన్నిరకాలుగా సహాయమందించిన మరియు ఈ సత్కార్యంలో ఏదో ఒక రకంగా పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

చివరగా ఈ అల్పమైన కృషిని అల్లాహ్ స్వీకరించుగాక ! అలాగే ఈ గ్రంథం మూల రచయిత కొరకు, అనువాదకుడినయిన నా కొరకు మరియు సహాయకులందరి కొరకు పరలోక సాఫల్యానికి దోహదకారిగా మలచుగాక ! ఆమీన్ !

వమా తౌఫీఖీ ఇల్లాబిల్లాహి అలైహి తవక్కల్‌తు వ ఇలైహి అనీబ్

దారుల్ ఉలూమ్ కరాచీ - 14

**ముహమ్మద్ తఖీ ఉస్మానీ**

27, షాబాన్, హిజ్రీశకం. 1387

## క్రైస్తవం విషయంలో ఒక పరిశోధనాత్మక దృష్టి

# పీఠిక

ముహమ్మద్ తఖీ ఉస్మానీ
దారుల్ ఉలూమ్ కరాచీ అధ్యాపకులు



**అల్‌హమ్‌దులిల్లాహి వ కఫా వ సలామున్ అలా ఇబాదిహిల్లజీనస్తఫా**

హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర.అ) రచించిన " ఇజ్‌హారుల్ హఖ్ " ( సత్య ప్రకటన ) అనే ఈ మహత్తర గ్రంథం తన అంశం దృష్ట్యా ఎంతటి సమగ్రమైన, సంపూర్ణమైన గ్రంథమంటే నా వంటి అసమర్థుడయిన వ్యక్తి ఈ గ్రంథానికి పీఠిక వ్రాయవలసిన అవసరం లేదు. కానీ కొన్ని ముఖ్య కారణాల వల్ల నేను ఈ సాహసానికి పూనుకుంటున్నాను.

మొదటి విషయమేమిటంటే ముందు నుంచే క్రైస్తవ మతానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం పట్ల, ఆ మతానికి చెందిన విశ్వాసాల పట్ల, సిద్ధాంతాల పట్ల, దాని బోధనల పట్ల, క్రైస్తవ మతం గురించి జరుపబడే ప్రతి చర్చలోనూ ఏదో ఒక విధంగా దొర్లే పారిభాషిక పదాల పట్ల అవగాహనను కలిగియున్న వ్యక్తి మాత్రమే " ఇజ్‌హారుల్ హఖ్ " ( సత్య ప్రకటన ) వంటి గ్రంథం ద్వారా నిజమైన రీతిలో ప్రయోజనం పొందగలడు. అంతేగాకుండా ఏ మతానికి చెందిన అధ్యయనంలోనయినా దాని చరిత్ర సైతం ఎంతో ప్రాముఖ్యతను కలిగియుంటుంది. ఏ మతం గురించయినా దాని చరిత్రకు సంబంధించి కనీసం సంక్షిప్త అవగాహననయినా కలిగియుండకుండా ఏ విషయాన్నయినా చెప్పలేము.

రెండవ విషయమేమిటంటే " ఇజ్‌హారుల్ హఖ్ " ( సత్య ప్రకటన ) అనే గ్రంథం ఒక శతాబ్దం పూర్వం నాటి గ్రంథం. వంద సంవత్సరాల సుదీర్ఘకాలంలో క్రైస్తవం పలు మలుపులకు గురయింది. అలాగే దాని సిద్ధాంతాలు సైతం ఏదో ఒకరకంగా మారుతున్నాయి. ఇటీవలే పలు శాస్త్రీయ పరిశోధనలు కొన్ని వాస్తవాలను వెలికితీసింది. అవి క్రైస్తవాన్ని అధ్యయనం చేసే వ్యక్తి కొరకు ఎంతగానో ప్రాధాన్యతను కలిగియున్నాయి. స్వయంగా క్రైస్తవులలోనే ఎటువంటి వ్యక్తులు ప్రభవించారంటే వారు క్రైస్తవ మతాన్ని విమర్శ అనా జల్లెడ ద్వారా జల్లెడ పట్టి క్రొత్త క్రొత్త సిద్ధాంతాలను సమర్పించారు. వారి ప్రయత్నాలకు సంబంధించిన సమాచారం సైతం ఏదో ఒక స్థాయిలో ఈ గ్రంథంలో చేర్చబడవలసిన ఆవశ్యకత ఉండినది.

మూడవ విషయమేమిటంటే గత మూడు సంవత్సరాలుగా " ఇజ్‌హారుల్ హఖ్ " ( సత్య ప్రకటన ) గ్రంథ సేవ కొరకు నేను ఎంతగా క్రైస్తవాన్ని అధ్యయనం చేశానో వాటిలో నా దృష్టిలో నిర్ణయాత్మక ప్రాముఖ్యతను కలిగియున్న విషయాలు ఎన్నో ఉన్నాయి. వాటి వైపుకు బహుశా ఈ రీతిలో దృష్టి కేంద్రీకరించబడలేదు. కనుక ఆ విషయాలు సైతం పరిశీలకులు మరియు పరిశోధకుల ముందుకు రావాలని నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

ఈ కారణాల రీత్యా నేను ఈ గ్రంథానికి గాను ఒక పటిష్ఠమైన, నా సామర్థ్యం మేరకు పైన పేర్కొనబడిన అవసరాలను తీర్చే పీఠికను రచించాలని నిర్ణయించుకున్నాను.

నా సంకల్పం ఏమిటంటే నేను అన్నింటికంటే ముందు ఒక అధ్యాయంలో క్రైస్తవ మతానికి చెందిన మౌలిక చింతనలను, సిద్ధాంతాలను మరియు క్రైస్తవ మతానికి చెందిన సంక్షిప్త చరిత్రను పొందుపరుస్తాను. ఆ తర్వాత రెండవ అధ్యాయంలో ఈ క్రైస్తవ మత స్థాపకుడెవరు? ప్రస్తుతం ఈ మతం దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) బోధించిన విశ్వాసాలనే సమర్పిస్తుందా? ఒకవేళ అది అలా సమర్పించని పక్షంలో మరి దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) బోధనలను మార్చివేసి దానికి ప్రస్తుత రూపాన్ని కల్పించిన వ్యక్తి ఎవరు ? అనే విషయం గురించి పరిశోధించడం జరుగుతుంది. ఈ చర్చ నా దృష్టిలో సూత్రప్రాయంగా నిర్ణయాత్మక ప్రాముఖ్యతను కలిగియుంటుంది. కనుక ఎవరయితే క్రైస్తవ మత వాస్తవికత గురించి తెలుసుకోవాలనుకుంటున్నారో వారికి విజ్ఞప్తి ఏమిటంటే గ్రంథంలోని ఈ భాగాన్ని ప్రత్యేకంగా పరిశీలనాత్మక దృష్టితో అధ్యయనం చేయాలి.

ఆ తర్వాత ‘ క్రైస్తవం మరియు ప్రస్తుత యుగం ’ అనే మకుటంతో ‘ క్రైస్తవ మతం ఎంతవరకు సమాజానికి ఉపయోగపడింది?’ అనే విషయాన్ని మరియు ‘ భారత ఉపఖండంలో క్రైస్తవ మిషనరీల కార్యక్రమాలు మరియు వారి కార్యాచరణ విధానం గురించి విపులంగా వివరించాలనేది నా సంకల్పం. ఈ విషయానికి సంబంధించిన మౌలిక సమాచారాన్ని సైతం నేను సేకరించియున్నాను. కానీ అకస్మాత్తుగా కొన్ని ముఖ్యమైన కార్యాలలో నిమగ్నమవవలసిన ఆవశ్యకత ఏర్పడిన కారణంగా నేను నా సంకల్పాన్ని ఆచరణలో పెట్టలేకపోయాను. కనుక ఆ కార్యం కొరకు మరొక రీతిలో తీరిక లభించాలని ఎదురుచూస్తున్నాను. ఇది కాకుండా మొదటి అంశం మీద అరబీ మరియు ఇంగ్లిష్ భాషలలో ఎంతో వ్రాయబడింది. ఇక రెండవ అంశం మీద మౌలానా ఇమ్దాద్ (ర.అ) గారు ఢిల్లీ ప్రచురణాలయం నుంచి ప్రచురించబడిన ‘ఫరంగియోం కా జాల్’ అనే పుస్తకంలో ఎంతో విషయాన్ని క్రోడీకరించారు. కనుక పీఠికలో నేను మొదటి రెండు అంశాలతోనే సంతృప్తి చెందుతున్నాను. ఆ తర్వాత హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర.అ) గారి జీవిత చరిత్ర సమర్పించబడుతుంది. వల్లాహుల్ ముస్తఆన్.



# మొదటి అధ్యాయం

# క్రైస్తవం అంటే ఏమిటి ?

ఈ అధ్యాయంలో మేము క్లుప్తంగా క్రైస్తవ మతానికి చెందిన మౌలిక సిద్ధాంతాలను మరియు దాని చరిత్రను సమీక్షించకుండానే సమర్పిస్తాము. మా దృష్టిలో ఏదయినా మతాన్ని అర్థం చేసుకోవడానికి సంబంధించిన సరియైన విధానమేమిటంటే దానిని నేరుగా ఆ మతానికి చెందినవారి ద్వారా అర్థం చేసుకోవాలి. అందుకే మేము ఏ విషయాన్నయినా స్వయంగా క్రైస్తవ పండితులకు చెందిన ఆధారాలను పేర్కొనకుండా క్రైస్తవానికి ఆపాదించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాము. ఈ అధ్యాయం యొక్క లక్ష్యం కేవలం క్రైస్తవ మతాన్ని పరిచయం చేయడమే. కనుక ఇందులో క్రైస్తవానికి చెందిన ఏ సిద్ధాంతాన్నయినా సమీక్షించడం జరగదు. ఈ పీఠిక తర్వాత మొదలయ్యే “ సత్య ప్రకటన ” గ్రంథంలో క్రైస్తవ సిద్ధాంతాలలో దాదాపు ప్రతి ఒక్కదాని విషయంలో విపులమైన విమర్శ పేర్కొనబడియున్నది. అయితే “ సత్య ప్రకటన ” అనే గ్రంథంలో ఏ విషయం గురించయితే ఎటువంటి సమీక్షా పేర్కొనబడలేదో దాని విషయంలో అథః సూచికలో సంక్షిప్తంగా విమర్శ పేర్కొనబడుతుంది.

## క్రైస్తవం నిర్వచనం :

‘ ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా ’ లో ‘ క్రైస్తవం ’ ఈ క్రిందివిధంగా నిర్వచించబడింది:

“ ‘క్రైస్తవం అనగా తన మూలాన్ని నజరేతుకు నివాసి అయిన ఏసు వైపుకు ఆపాదించుకునే మరియు ఆయనను దేవునిచే ఎంపిక చేయబడినవాని (మెస్సయ్య) ( మసీహ్ ) గా విశ్వసించే మతం” ( ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా లోని ‘ క్రిస్టియానిటీ ’ అనే వ్యాసం, సంపుటి : 5, పేజీ: 693)

క్రైస్తవానికి చెందిన ఈ నిర్వచనం ఎంతో క్లుప్తమైనది. అల్‌ఫ్రెడ్ ఈ. గార్వే ఈ నిర్వచనాన్నే మరికొంత విస్తృతపరచి మరింత స్పష్టపరిచారు. ‘ ఎన్‌సైక్లోపేడియా ఆఫ్ రిలీజియన్ అండ్ ఎథిక్స్’ లోని ‘ క్రిస్టియానిటీ ’ అనే వ్యాసంలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ క్రైస్తవాన్ని ఈ విధంగా నిర్వచించవచ్చు: ఇది నైతికతను కలిగియున్న, చారిత్రాత్మకమైన, విశ్వజనీనమైన, దేవుని ఏకత్వపు విశ్వాసాన్ని కలిగియున్న, పాపపరిహారం పట్ల విశ్వాసాన్ని కలిగియుండే మతం. ఇందులో దైవం మరియు మానవుని మధ్య గల సంబంధం దేవుడయిన ఏసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వం మరియు నడవడిక ద్వారా పటిష్ఠపరచడం జరిగింది ”

ఈ నిర్వచనాన్ని పేర్కొని మిస్టర్ గార్వే దీనికి సంబంధించిన ఒక్కొక్క భాగానికి గాను వివరణను అందజేశారు. ‘ నైతికతను కలిగియున్న మతం ’ అనగా ఆయన దృష్టిలో అర్థం ఇది : ‘ఆరాధనలు మరియు బలుల ద్వారా ఏదయినా ప్రాపంచిక ప్రయోజనాన్ని ఆర్జించడానికి సంబంధించిన బోధనను అందజేయని, ఆత్మిక సామర్థ్యాన్ని మరియు దేవుని ప్రసన్నతను ఆర్జించడమే పరమ లక్ష్యంగా బోధించిన మతం ’

‘ చారిత్రాత్మక మతం ’ అనగా ఆయన దృష్టిలో అర్థం ఇది : ‘ ఈ మతం యొక్క చింతన మరియు ఆచరణలకు ఇరుసు వంటిది ఒక చారిత్రక వ్యక్తి యొక్క అస్తిత్వం ’, అనగా హజ్రత్ ఈసా (అ) (ఏసు). ఆయన యొక్క వాక్కు మరియు ఆచరణకే ఈ మతంలో ఆఖరి ప్రామాణికత లభ్యమయి ఉన్నది.

‘ విశ్వజనీనమైన మతం ’ అనగా ఆయన దృష్టిలో అర్థం ఇది : ‘ ఈ మతం ఏ ఒక్క ప్రత్యేకమైన వర్ణానికీ, సంతతికీ ప్రత్యేకించబడినది కాదు. దీని సందేశం విశ్వజనీనమైనది ’.

క్రైస్తవ మతాన్ని ‘ దేవుని ఏకత్వపు విశ్వాసాన్ని కలిగియున్న మతం ’ ( Monotheist) గా ఆయన ఎందుకు తీర్మానించారంటే ఈ మతంలో మూడు అస్తిత్వాలు అంగీకరించబడినప్పటికీ దేవుని ఒక్కడుగా పేర్కొనడం జరిగింది. ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ సర్వసాధారణంగా క్రైస్తవానికి చెందిన ‘ త్రిత్వపు విశ్వాసం ’, లేదా మరింత సరియైన పదాలలో పేర్కొనవలసి వస్తే ‘ త్రిత్వంలో ఏకత్వం ’ గురించి ‘ అది ప్రమాదకరమైన స్థాయి వరకు ముగ్గురు దేవుళ్ళ విశ్వాసానికి సమీపంగా చేరుకున్నది ’ అని భావించడం మరియు పేర్కొనడం జరుగుతుంది. కానీ క్రైస్తవం తన ఆత్మ రీత్యా దేవుని ఏకత్వపు విశ్వాసాన్ని కలిగియున్నట్టిది. అలాగే అది దేవుని ఒక చర్చి విశ్వాసం ప్రకారం ఒక్కనిగా భావిస్తుంది ”

పైన పేర్కొనబడిన నిర్వచనంలో క్రైస్తవం యొక్క ఆఖరి ప్రత్యేకత ‘ అది పాపపరిహారం పట్ల విశ్వాసాన్ని కలిగియుంటుంది’ అని పేర్కొనబడింది. ఈ భాగానికి గాను వివరణను అందజేస్తూ గార్వే ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:



“ దేవునికి మరియు మానవునికి మధ్య ఏ సంబంధమయితే ఉండాలో దాని విషయంలో క్రైస్తవం యొక్క అభిప్రాయమేమిటంటే అది పాపం కారణంగా కలుషితమయిపోయింది. కనుక దానిని మరల స్థాపించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. అలాగే ఈ కార్యం కేవలం ఏసుక్రీస్తును నడుమ ఉంచడం వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. [1] ”

ఇదీ క్రైస్తవ మతానికి సంబంధించిన ఒక సంక్షిప్త పరిచయం. కానీ వాస్తవానికి ఒక మతానికి సంబంధించి మౌలిక విశ్వాసాలను పూర్తిగా వివరించనంతవరకు, అర్థం చేసుకోనంతవరకు దాని సరియైన పరిచయం జరగనట్లే. కనుక మేము ఇక్కడి నుంచి ఒక్కొక్కటిగా క్రైస్తవ విశ్వాసాలకు సంబంధించిన వివరణను అందజేస్తాము :

## క్రైస్తవ మతంలో దైవ భావన

దేవుని ఉనికి విషయానికొస్తే క్రైస్తవ మతం ఈ విషయంలో ఇతర మతాలకు భిన్నం కాదు. ఇతర మతాలలో దేవుని ఏయే గుణాలతోనయితే పేర్కొనడం జరుగుతుందో క్రైస్తవ మతం సైతం ఆయనను దాదాపుగా అవే గుణాలతో అంగీకరిస్తుంది. మార్స్ రీల్టన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ దేవుని విషయంలో క్రైస్తవ భావన ఏమిటంటే ఆయన శాశ్వతంగా ఉనికిలో ఉండే అస్తిత్వం. ఆయన అన్నిరకాల విశేష గుణాలను కలిగియున్నాడు. ఆయనను అనుభూతి చెందగలము గానీ పూర్తిగా అర్థం చేసుకోలేము. కనుక ఆయన వాస్తవికతకు సంబంధించిన సరియైన విశ్లేషణ మా మేధోపరిధికి అతీతమైనది. ఆయన అస్తిత్వం ఏమిటి? అనే విషయం మాకు తెలియదు. కేవలం తన దివ్యవాణి ద్వారా మానవజాతికి తెలియజేసిన విషయాలకు సంబంధించిన జ్ఞానం మాత్రమే మాకు ఉన్నది. [2]

**అథః సూచికలు**

**1.** ‘ ఎన్సైక్లోపేడియా ఆఫ్ రిలీజియన్ అండ్ ఎథిక్స్ ’, సంపుటి : 3, పేజీ : 581, ‘ క్రిస్టియానిటీ ’ అనే వ్యాసంలో

**2.** H. Maurice Relton. Studies in Christian Doctrine. Macmillan, London 1960 P. 8

## త్రిత్వపు విశ్వాసం

ఇక్కడి వరకయితే విషయం స్పష్టంగానే ఉంది. కానీ తర్వాతి దశలో క్రైస్తవ మతం దైవ భావనకు సంబంధించి ఏయే వివరణలనయితే అందజేసిందో అవి ఎంతో సంక్లిష్ఠంగా ఉన్నాయి. వాటిని అర్థం చేసుకోవడం సులభం కాదు. క్రైస్తవ మతంలో దేవుడు మూడు వ్యక్తిత్వాల ( Persons ) కలయిక అనే విషయం ప్రతి వ్యక్తికీ తెలుసు. అనగా (1) తండ్రి. (2) కుమారుడు మరియు (3) పరిశుద్ధాత్మ. ఈ విశ్వాసాన్నే ‘ త్రిత్వపు విశ్వాసం ’ ( Trinitarian Doctrine ) అని పేర్కొంటారు. కానీ స్వయంగా ఈ విశ్వాసానికి సంబంధించిన వివరణను అందజేయడంలో క్రైస్తవ పండితుల వ్యాఖ్యానాలు ఎంత భిన్నంగా, పరస్పర విరుద్ధంగా ఉన్నాయంటే నిశ్చయంగా ఒక విషయాన్ని పేర్కొనడం ఎంతో కష్టమవుతుంది. ఏ మూడు అస్తిత్వాల కలయిక వారి దృష్టిలో దేవునిగా పరిగణించబడుతుందో అవి ఏవి ? అనే విషయానికి సంబంధించి స్వయంగా వారి నిర్ణయం మరియు నిర్ధారణలోనూ వైరుధ్యముంది. కొంతమంది ‘ దేవుడు ’ అనగా ‘ తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మల సముచ్ఛయం యొక్క పేరు[3] అని పేర్కొంటారు. మరి కొంతమంది ‘ దేవుడు ’ అనగా ‘ తండ్రి ’, ‘ కుమారుడు’ మరియు ‘ కన్య అయిన మర్యమ్ (అ)’ ల సముచ్ఛయం యొక్క పేరు[4] అని పేర్కొంటారు. ఇక ఈ మూడు అస్తిత్వాలలో ప్రతి ఒక్కదాని వ్యక్తిగత స్థాయి ఏమిటి ? త్రియేక దేవుని ( Trinity )[5] తో అది ఎటువంటి సంబంధాన్ని కలిగియున్నది? ఈ ప్రశ్నకు సమాధానం విషయంలో సైతం గొప్ప వైరుధ్యం వ్యాప్తిలో ఉంది. ఒక వర్గం ఇలా పేర్కొంటుంది : “ఈ మూడింటిలో ప్రతి అస్తిత్వమూ ఏవిధంగానయితే వాటి సముచ్ఛయం దైవంగా[5] పరిగణించబడుతుందో అదేవిధంగా స్వయంగా దేవునిగా పరిగణించబడుతుంది.” మరొక వర్గం ఇలా పేర్కొంటుంది : “ ఈ మూడింటిలో ప్రతి ఒక్కటీ

**అథః సూచికలు**

**3.** సామాన్య క్రైస్తవుల అభిప్రాయం మరియు విశ్వాసం ఇదే. ( చూడండి : బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 479, సంపుటి : 22, 'Trinity ' అనే వ్యాసం.

**4.** అరేబియాలోని ‘ అనీర్‌మదతీస్ ’ అనే క్రైస్తవ వర్గం ఈ విశ్వాసాన్నే కలిగియుండేది. ఇప్పుడు ఈ వర్గం కనుమరుగయిపోయింది. ( చూడండి : జైద్ జావీద్, పేజీ : 356, ‘ పాస్టర్ సైల్’ గారి ఆధారం ద్వారా )



స్వయంగా దేవునిగా పరిగణించబడనప్పటికీ వాటి సముచ్ఛయమైన త్రియేక దైవం కంటే తక్కువ స్థాయిని కలిగియుంటుంది. వాటి విషయంలో “ దేవుడు ” అనే పదం కొంచెం విస్తృత అర్థంలో ఉపయోగించబడింది.[6] ” మూడవ వర్గం ఇలా పేర్కొంటుంది : “ ఈ మూడూ అస్తిత్వాలూ అసలు దేవునిగా పరిగణించబడవు. కేవలం ఆ మూడింటి సముచ్ఛయం[7] మాత్రమే దేవునిగా పరిగణించబడుతుంది.

## త్రిత్వంలో ఏకత్వం

ఒక్కమాటలో చెప్పాలంటే ఇటువంటి వైరుధ్యాలు, భిన్నాభిప్రాయాలు ఎన్నో ఉన్నాయి. వాటి కారణంగా ‘ త్రిత్వపు విశ్వాసం ’ అనేది ఒక సంక్లిష్టమయిన స్వప్నంగా మారి ఉండిపోయింది. మేము ఇక్కడ క్రైస్తవుల దృష్టిలో త్రిత్వపు విశ్వాసానికి సంబంధించి అన్నింటికంటే ఎక్కువగా ఆమోదిత వివరణను అందజేస్తున్నాము. ఈ వివరణ ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా లో పేర్కొనబడింది. దాని పదాలు క్రింద పేర్కొనబడుతున్నాయి :

“ త్రిత్వం అనే క్రైస్తవ సిద్ధాంతాన్ని లేదా విశ్వాసాన్ని ఈ క్రింది పదాల ద్వారా చక్కని రీతిలో స్పష్టపరచవచ్చు : ‘ తండ్రి దేవుడు. కుమారుడు దేవుడు. పరిశుద్ధాత్మ దేవుడు. కానీ ఇవి కలిసి ముగ్గురు దేవుళ్ళు కారు, ఒక్క దేవుడే. ఎందుకంటే క్రైస్తవ విశ్వాసం ప్రకారం మనం ఏవిధంగానయితే ఈ మూడింటిలో ప్రతి ఒక్కదానినీ దేవునిగా, ప్రభువగా భావించే విషయంలో వివశులయి ఉన్నామో అదేవిధంగా కేథొలిక్ మతం మనం వాటిని ముగ్గురు దేవుళ్ళుగా లేదా ముగ్గురు ప్రభువులుగా భావించడాన్ని సైతం వారించింది ”

**అథః సూచికలు**

**5.** Hibbert Journal XXIV No. 1 . as quoted by the Encyclopaedia Britanica 1950 P. 479 V. 22 " TRINITY "

**6.** St. Thomas Aquinas, Basic Writings of : P 327 V I.

Encyclopaedia Britanica P. 479, V. 22.

**7.** ఇది మర్‌ఖూలియహ్ వర్గానికి చెందిన విశ్వాసం. ( అల్ ఖిత్తతుల్ మర్‌ఖీజియహ్, పేజీ : 408, సంపుటి : 3, లెబనాన్, క్రీ.శ. 1959 )

ఇదే విషయాన్ని మరింత విపులంగా వ్యాఖ్యానిస్తూ క్రీస్తుశకం మూడవ శతాబ్దానికి చెందిన ప్రసిద్ధ క్రైస్తవ పండితుడయిన మరియు తత్త్వవేత్త అయిన సెయింట్ ఆగస్టైన్ ( St. Augustine ) తన ప్రసిద్ధ గ్రంథమయిన 'On the Trinity' లో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" బైబిల్ పాతనిబంధన మరియు క్రొత్తనిబంధనకు చెందిన కేథొలిక్ క్రైస్తవ పండితులందరి రచనలు చదివే అవకాశం నాకు లభించింది. వారు నాకంటే పూర్వం త్రిత్వపు విశ్వాసం అనే అంశం గురించి వ్రాసియున్నారు. వారందరూ పరిశుద్ధ గ్రంథాల వెలుగులో బోధించదలుచుకున్న సిద్ధాంతం ఈ విధంగా ఉంది : తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ కలిసి ఒక ' దేవుని ఏకత్వాన్ని' రూపొందిస్తాయి. అవి తమ స్థితి మరియు వాస్తవికత దృష్ట్యా ఏకం మరియు అవిభాజ్యం (విభజించ వీలులేనట్టివి). అందుకే అవి ముగ్గురు దేవుళ్ళుగా పరిగణించబడవు. అవి ఒకే దేవునిగా పరిగణించబడతాయి. తండ్రి కుమారుడిని పుట్టించినప్పటికీ తండ్రి అయినవాడు కుమారుడు కాడు. అదేవిధంగా కుమారుడు తండ్రి నుంచి జనించాడు. కనుక కుమారుడు అయినవాడు తండ్రి కాడు. అలాగే పరిశుద్ధాత్మ సైతం తండ్రిగా పరిగణించబడదు, కుమారునిగానూ పరిగణించబడదు. అది తండ్రి మరియు కుమారుని యొక్క ఆత్మ. అది తండ్రి మరియు కుమారునికి ఉమ్మడిగా ఉంటుంది మరియు మూడు అస్తిత్వాల సమ్మేళనమయిన త్రియేక దేవునిలో భాగమయి ఉంటుంది.

అయితే ఆవిధంగా త్రిత్వంగా ఉండిన ఏకత్వమే కన్య అయిన మర్యమ్ కడుపున పుట్టినట్లుగా దానికి పిలాతు శిలువ వేసినట్లుగా, అది ఖననం చేయబడినట్లుగా, ఆ తర్వాత అది మూడవ రోజున బ్రతికి లేచి స్వర్గంలోకి వెళ్ళిపోయినట్లుగా భావించరాదు. ఎందుకంటే ఆ సంఘటనలు త్రిత్వంగా ఉండిన ఏకత్వం విషయంలో సంభవించలేదు. కేవలం కుమారుని విషయంలో మాత్రమే సంభవించాయి. అదేవిధంగా త్రిత్వంగా ఉండిన ఏకత్వమే ఏసుక్రీస్తు మీద ఆయనకు బాప్తిస్మము ఇవ్వబడుతున్న సమయంలో పావురం రూపంలో వాలినట్లుగా కూడా భావించరాదు [8] .....

....................... వాస్తవానికి ఆ సంఘటన కేవలం పరిశుద్ధాత్మకు సంబంధించినట్టిది. అలాగే అంచనా

**అథః సూచికలు**

**8.** బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని మత్తయి సువార్త 3 : 16 లో పేర్కొనబడిన సంఘటనను ఇది సూచిస్తుంది. మరిన్ని వివరాల కొరకు చూడండి : పాఠకులచే చదవబడుతున్న ' సత్య ప్రకటన' అనే ఈ గ్రంథం యొక్క మొదటి సంపుటిలో 154 వ పేజీలో మరియు 155 వ పేజీలో పేర్కొనబడిన విషయాన్ని అధ్యయనం చేయగలరు.



ద్వారా ' ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు బాప్తిస్మము ఇవ్వబడుతున్న సమయంలో లేదా ఆయన తమ ముగ్గురు శిష్యులతో కలిసి కొండ మీద నిల్చున్నప్పుడు త్రిత్వం రూపంలో ఉండిన ఏకత్వం ( తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మల సమ్మేళనం ) ఆయనతో బిగ్గరగా ' నీవు నా కుమారుడవు ' [9] అని పలికినట్లుగానూ భావించడమూ సముచితం కాదు...... ఈ పదాలు కేవలం తండ్రి తన కుమారుని సంబోధించి పలికినట్టివి. ఏవిధంగానయితే తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ అనేవి అవిభాజ్యమో అదేవిధంగా అవి అవిభాజ్యంగా ఉంటూనే పని చేస్తారు కూడా. ఇదే నా విశ్వాసం. ఎందుకంటే ఇది కేథొలిక్ విశ్వాసం. [10]

## తండ్రి

క్రైస్తవుల దృష్టిలో " తండ్రి " అనగా దేవుని యొక్క కేవల అస్తిత్వం. అందులో ఆయన యొక్క వాక్కు అనే గుణం మరియు జీవమనే గుణం విసర్జించబడ్డాయి. ఆ కేవల అస్తిత్వం కుమారుని ఉనికి కొరకు మూలం ( Principle ) స్థాయిని కలిగియుంటుంది. ప్రసిద్ధ క్రైస్తవ తత్త్వవేత్త అయిన సెయింట్ థామస్ ఎక్వినాస్ వివరణ ప్రకారం " తండ్రి " అనగా ఆయన ఎవరినో కన్నాడని అర్థం కాజాలదు. అలాగే తండ్రి ఉండి కుమారుడు లేని కాలమంటూ ఎన్నడూ కొనసాగలేదు. వాస్తవానికి ఇది దైవానికి సంబంధించిన సాంకేతిక పదం. దీని లక్ష్యం ఏమిటంటే ఏవిధంగానయితే మూల అస్తిత్వం గుణం కొరకు మూలమో అదేవిధంగా తండ్రి కుమారుని కొరకు మూలం. వాస్తవానికి తండ్రి ఎప్పటినుంచయితే అస్తిత్వాన్ని కలిగియున్నాడో అప్పటి నుంచే కుమారుడు సైతం అస్తిత్వాన్ని కలిగియున్నాడు. వారిద్దరిలో ఎవరికీ ఎవరిపైనా కాలపరమైన ప్రాధాన్యత లేదు. [11]

**అథః సూచికలు**

**9.** ఇది బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని మత్తయి సువార్త 17 : 5 లో పేర్కొనబడిన ప్రకాశవంతమైన మేఘానికి సంబంధించిన సంఘటనను సూచిస్తుంది.

**10.** Basic writings of St. Augustine irans by A.W. Haddan and edited by Whitney J-Oals New York. 1948 P. 672 V.2

**11.** Basic writings of St. Thomas Aquinas edited by A.C Pegis P.P.324, 25 V.I New York 1945

దేవుని అస్తిత్వాన్ని ‘ తండ్రి ’ అని ఎందుకు పేర్కొనడం జరిగింది ? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ ఆల్ఫ్రెడ్ గార్వే ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఆ విధంగా పేర్కొనడం ద్వారా ఎన్నో వాస్తవాల వైపుకు దృష్టిని సారింపజేయడమే లక్ష్యం. ఒకటి జీవరాశులన్నీ తమ ఉనికి విషయంలో ఏవిధంగానయితే కుమారుడు తన తండ్రిపై ఆధారపడియుంటాడో అదేవిధంగా దేవునిపై ఆధారపడినట్టివేననే విషయం వైపుకు సూచించడం. రెండవది ఏవిధంగానయితే తండ్రి తన కుమారుని విషయంలో కరుణామయుడయి ఉంటాడో అదేవిధంగా దేవుడు తన దాసుల విషయంలో ఎంతో కరుణామయుడయి ఉంటాడనే విషయాన్ని సూచించడం. ” ( ఎన్సైక్లోపేడియా ఆఫ్ రిలీజియన్ అండ్ ఎథిక్స్, పేజీ : 585, సంపుటి : 3 )

## కుమారుడు

క్రైస్తవుల దృష్టిలో “ కుమారుడు ” అనగా దేవుని యొక్క వాక్కు అనే గుణం ( Word of God ) . కానీ అది మానవుల యొక్క వాక్కు అనే గుణం వంటిది కాదు. మానవుల యొక్క వాక్కు అనే గుణం మరియు దేవుని యొక్క వాక్కు అనే గుణం మధ్య గల వ్యత్యాసం గురించి తెలియజేస్తూ ఎక్వినాస్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ మానవుని ప్రకృతిలో వాక్కు అనే గుణం పదార్థ ఉనికిని కలిగియుండదు. ఆ కారణంగానే దానిని మానవుని కుమారుడు లేదా సంతానం అని పేర్కొనడం జరగదు. కానీ దేవుని యొక్క వాక్కు అనే గుణం అనేది ఒక భౌతిక అస్తిత్వాన్ని కలిగియుంటుంది. అది దేవుని యొక్క అస్తిత్వపు నిర్మాణంలో తనదంటూ ఒక ఉనికిని కలిగియుంటుంది. అందుకే దానిని ఔపచారికంగా కాకుండా వాస్తవంగానే ‘ కుమారుడు ’ అని పేర్కొనడం జరుగుతుంది. అలాగే దాని మూలం పేరు ‘తండ్రి’.[12]

క్రైస్తవ విశ్వాసం ప్రకారం దేవునికి అందే జ్ఞానమంతా ఈ గుణం ద్వారానే అందుతుంది. అలాగే ఈ గుణం ద్వారానే సమస్త వస్తువులూ పుడతాయి. ఈ గుణం తండ్రి వలెనే అనాదిగా ఉన్నట్టిది మరియు శాశ్వతమైనది. [13] దేవుని యొక్క ఈ గుణమే మర్యమ్ కుమారుడయిన

అథః సూచికలు

**12.** Aquinas The Sunma Theologeca Q 33 Ari 3063

**13.** Augustine, The art of God, Book XI ch XXIV



ఏసుక్రీస్తు యొక్క మానవ వ్యక్తిత్వంలో మిళితమయినది. ఈ కారణంగానే ఏసుక్రీస్తును దేవుని కుమారునిగా పేర్కొనడం జరుగుతుంది. మిళితమవడానికి సంబంధించిన ఈ విశ్వాసం ఒక ప్రత్యేక స్థాయిని కలిగియుంటుంది. అందుకే దీనిగురించి ఇన్షా అల్లాహ్ మేము ముమ్మందు మరింత విపులంగా చర్చిస్తాము.

## పరిశుద్ధాత్మ

క్రైస్తవుల దృష్టిలో “ పరిశుద్ధాత్మ ” ( Holy Spirit ) అనగా తండ్రి మరియు కుమారుని జీవమనే గుణం మరియు ప్రేమ అనే గుణం. అనగా ఈ గుణం ద్వారా దేవుని మూల అస్తిత్వం ( తండ్రి ) తన జ్ఞానమనే గుణాన్ని ( కుమారుడిని ) ప్రేమిస్తుంది. అలాగే కుమారుడు తండ్రిని ప్రేమిస్తాడు. ఈ గుణం కూడా వాక్కు అనే గుణం వలెనె ఒక భౌతిక అస్తిత్వాన్ని కలిగియుంటుంది. అలాగే ఇది కూడా తండ్రి మరియు కుమారుని వలె అనాదిగా అస్తిత్వాన్ని కలిగియుంటుంది మరియు శాశ్వతమైన ఉనికిని కలిగియుంటుంది. అందుకే అది ఒక ప్రత్యేకమైన వ్యక్తి ( Person ) స్థాయిని కలిగియుంటుంది.[14] క్రైస్తవుల విశ్వాసమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు బాప్తిస్మం ఇవ్వబడుతున్న సమయంలో ఈ గుణమే ఒక పావురం శరీరంలో మిళితమయి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] పైకి దిగింది. ( చూడండి : మత్తయి సువార్త 3 : 16 మరియు ఇంతకుముందు పేర్కొనబడిన త్రిత్వపు విశ్వాసం విషయంలో సెయింట్ ఆగస్టైన్ అందజేసిన వివరణ ) ఆ తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆకాశం పైకి ఎత్తుకోబడినప్పుడు పెంతెకోస్తు పండుగ దినాన పరిశుద్ధాత్మ అగ్ని నాలుకల రూపంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులపైకి అవతరించింది. ( చూడండి, బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథం, అపొస్తలుల కార్యములు, 2 : 1 నుంచి 22 వరకు మరియు ‘ ఆగస్టైన్, పేజీ : 672, సంపుటి : 2 )

ఇప్పుడు ‘ త్రిత్వంలో ఏకత్వం ’ అనే విశ్వాసం యొక్క సారాంశమేమిటంటే దేవుడు మూడు వ్యక్తిత్వాల సమ్మేళనం. ఒకటి దేవుని మూల అస్తిత్వం. దానిని ‘ తండ్రి ’ అని పేర్కొంటారు. రెండవది దేవుని యొక్క వాక్కు అనే గుణం. దానిని ‘ కుమారుడు ’ అని పేర్కొనడం జరుగుతుంది.

అథః సూచికలు

**14.** The City of God, by Augustine. P : 168. V - 2

మూడవది దేవుని యొక్క జీవం మరియు ప్రేమ అనే గుణం. దానిని ‘ పరిశుద్ధాత్మ’ అని పేర్కొంటారు. ఈ మూడింటిలో ప్రతి ఒక్కటీ దేవునిగా పరిగణించబడుతుంది. కానీ ఈ మూడూ కలిసి ముగ్గురు దేవుళ్ళు కారు, ఒకే దేవునిగా పరిగణించబడతారు.

## మూడు మరియు ఒకటిల సమ్మేళనం

సరిగ్గా ఇక్కడే ఒక ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అదేమిటంటే తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మలలో ప్రతి ఒక్కదానినీ దేవునిగా అంగీకరించినప్పుడు మరి దేవుడు ఒక్కడు ఎలా అయ్యాడు? వారు తప్పనిసరిగా ముగ్గురు దేవుళ్ళు అయ్యారు.

ఈ ప్రశ్నే క్రైస్తవం ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఒక పొడుపుకథగా మిగిలిపోయింది. క్రైస్తవులకు చెందిన గొప్ప గొప్ప చింతనాపరులు క్రొత్త క్రొత్త శైలులతో ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించారు. అలాగే దీనికారణంగానే లెక్కలేనన్ని క్రైస్తవ వర్గాలు ఉనికిలోకి వచ్చాయి. సంవత్సరాల తరబడి ఈ సమస్య విషయంలో చర్చలు కొనసాగాయి. కానీ వాస్తవమేమిటంటే ఈ ప్రశ్నకు గాను సరియైన, సముచితమైన సమాధానమేదీ వెలువడలేదు. ముఖ్యంగా క్రీస్తుశకం రెండవ శతాబ్దాంతంలో మరియు క్రీస్తుశకం మూడవ శతాబ్దం ప్రారంభంలో ఈ సమస్యకు గాను వివిధ క్రైస్తవ వర్గాలు ఏయే పరిష్కారాలనయితే అందజేశారో వాటికి సంబంధించిన ఆసక్తికరమైన సమాచారాన్ని ప్రొఫెసర్ మార్స్ రేల్టన్ తన వైజ్ఞానిక గ్రంథమయిన Studies in Christian Doctrine లో అందజేశారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకై ఎబియొనీటిస్ ( Ebionites ) వర్గం నడుం బిగించినప్పుడు అది తన మొదటి ప్రయత్నంలోనే చేతులెత్తేసి ఈ విధంగా పలికింది: “ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను మనం దేవునిగా భావించి మనం దేవుని ఏకత్వపు విశ్వాసాన్ని సురక్షితపరచలేము. కనుక మనం ఈ విధంగా చెప్పవలసియుంటుంది: ‘ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] పూర్తిగా దేవుడు కారు. ఆయనను దేవుని ఛాయగా భావించండి. దేవుని గుణగణాల ప్రతిబింబంగా తీర్మానించండి. కానీ ‘ఆయన తన వాస్తవికత మరియు స్థితి రీత్యా సరిగ్గా ‘ తండ్రి’ వలెనే దేవుడు’ అని పేర్కొనజాలము. ”

ఈ వర్గం క్రైస్తవ విశ్వాసం యొక్క మూలస్తంభం మీదే దెబ్బకొట్టి ఈ సమస్యను పరిష్కరించడం జరిగింది. అందుకే చర్చి దానిని తీవ్రస్థాయిలో వ్యతిరేకించింది. అటువంటి విశ్వాసాన్ని కలిగియున్నవారిని ‘ధర్మంలో క్రొత్త విషయాన్ని లేవనెత్తిన భ్రష్టులు’ గా మరియు ‘ నాస్తికులు’



( Heretics ) గా చర్చి తీర్మానించింది. ఆ విధంగా ఈ సమస్యకు గాను ఆ వర్గం అందజేసిన పరిష్కారం ఆమోదయోగ్యం కాలేకపోయింది.

ఎబియొనీటిస్ వర్గానికే చెందిన కొంతమంది ఈ విధంగా పలికారు: “ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క దైవత్వాన్ని ఈ విధంగా స్పష్టమైన రీతిలో నిరాకరించకండి. ఆయనను దేవునిగా భావించండి. అయితే ‘ దేవునికి సాటి కల్పించడం’ ( షిర్క్ ) అనే ఆరోపణ నుంచి రక్షించబడేందుకై ఈ విధంగా పలకండి : ‘ ఆయన స్వతస్సిద్ధంగా దేవుడు కారు. ఆయనకు ‘తండ్రి’ దైవత్వాన్ని ప్రసాదించాడు. ’ కనుక ‘ స్వతస్సిద్ధమైన దేవుడు కేవలం ‘తండ్రి’ మాత్రమే’ అనే విషయం రీత్యా దేవుని ఏకత్వపు విశ్వాసం సరియైన స్థితిలోనే ఉన్నది. కానీ త్రిత్వపు విశ్వాసం సైతం సరియైనదే. ఎందుకంటే ‘ తండ్రి ’ దైవత్వానికి సంబంధించిన ఈ గుణాన్ని ‘కుమారునికి’ మరియు ‘ పరిశుద్ధాత్మకు’ సైతం ప్రసాదించాడు.

కానీ ఈ సిద్ధాంతం సైతం చర్చికి చెందిన సర్వసామాన్య సిద్ధాంతాలకు వ్యతిరేకమైనట్టిదే. ఎందుకంటే చర్చి ‘ కుమారుడిని’ పూర్తిగా ‘ తండ్రి ’ వలె స్వతస్సిద్ధ దేవునిగా విశ్వసిస్తుంది. అందుకే ఈ వర్గం సైతం నాస్తిక వర్గంగా తీర్మానించబడింది. ఆ విధంగా ఈ సమస్యకు సంబంధించిన విషయం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నవిధంగా ఉండిపోయింది.

మరొక మూడవ వర్గం ‘ పట్రిప్యాషన్ ’ ( Patripassion ) పేరుతో ఉనికిలోకి వచ్చింది. నైట్స్, ప్రాగ్జియాస్ ( Praxeas ) వర్గం , కానిస్తుస్ ( Canistus ) మరియు జిఫైరినుస్ ( Zephyrinus ) ఈ వర్గానికి చెందిన ప్రసిద్ధ నాయకులుగా కొనసాగారు. వారు ఈ సమస్యను పరిష్కరించేందుకై ఒక క్రొత్త తత్వాన్ని సమర్పిస్తూ ఈ విధంగా పేర్కొన్నారు: “వాస్తవానికి తండ్రి మరియు కుమారుడు ఇద్దరు వేర్వేరు వ్యక్తులు కారు. వారు ఒకే వ్యక్తికి చెందిన రెండు రూపాలు. వాటి కొరకు రెండు వేర్వేరు పేర్లు పెట్టబడ్డాయి. వాస్తవానికి దేవుడు ‘తండ్రి’. ఆయన తన అస్తిత్వం రీత్యా అనాదిగా ఉన్నవాడు మరియు నశించనివాడు. మానవుని చూపులు ఆయనను పొందలేవు. అలాగే మానవ సంబంధిత లోపాలు, బలహీనతలు, జాడ్యాలు ఆయనకు అంటవు. కానీ ఆయన దేవుడు అయిన కారణంగా, దేవుని అభీష్టాన్ని ఎవరూ అడ్డుకోలేని కారణంగా ఒకవేళ ఏ సమయంలోనయినా ఆయన తాను కోరుకుంటే స్వయంగా తనకే మానవ సంబంధిత బలహీనతలను కలుగజేసుకోవాలనుకుంటే కలుగజేసుకోగలడు. ఆయన కోరుకుంటే మానవ రూపంలో ప్రజలకు దర్శనమివ్వగలడు. చివరకు ఆయన కోరుకుంటే ఏ సమయంలోనయినా ప్రజల ముందు మరణించగలడు కూడా. కనుక ఒకానొక సమయంలో దేవుడు మానవుని రూపంలో

మానవుల ముందు వ్యక్తం కావాలని కోరుకున్నాడు. అందుకే ఆయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] రూపాన్ని ధరించి ప్రపంచంలోకి అరుదెంచి ప్రజలకు దర్శనమిచ్చాడు. యూదులు ఆయనకు కష్టాలు కలుగజేశారు. చివరకు ఒకరోజు ఆయనకు శిలువ వేసేసారు...... కనుక వాస్తవానికి "ఏసుక్రీస్తు" లేదా " కుమారుడు" ప్రత్యేకమైన వ్యక్తి ( Person ) కారు. ఆయనే తండ్రి. ఆయనే తన రూపాన్ని మార్చుకొని తన పేరును ' కుమారుడు' అని పెట్టుకున్నాడు.[15]

కానీ విస్పష్టమైన విషయమేమిటంటే ఈ తత్త్వం ఒకవేళ " ఒకటి మరియు మూడింటి సమ్మేళనం" అనే సమస్యను ఏదో ఒక స్థాయిలో పరిష్కరించినట్లుగా భావించినప్పటికీ మరొకవైపు పరిష్కరించబడజాలని సమస్యలెన్నింటినో ఉనికిలోకి తెచ్చింది. రెండవ విషయమేమిటంటే ఈ వర్గం కూడా చర్చి యొక్క సిద్ధాంతానికి, విశ్వాసానికి, అనగా ' తండ్రి ' మరియు ' కుమారుడు' అనేవి రెండు ప్రత్యేకమైన వ్యక్తిత్వాలు అనే తీర్మానించే విశ్వాసానికి మద్దతు ఏమీ తెలుపలేదు. అందుకే ఈ వర్గం సైతం ధర్మంలో క్రొత్త విషయాన్ని ప్రవేశపెట్టిన భ్రష్ట వర్గంగా తీర్మానించబడింది. ఆ విధంగా ఈ సమస్య ఎక్కడ ఉన్నదో అక్కడే ఉండిపోయింది.

ఆ విధంగా ధర్మంలో క్రొత్త విషయాలను వెలికితీసే వర్గాల తరపున ఈ సమస్యను పరిష్కరించేందుకై ఇంకా ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. కానీ అవన్నీ ఏదో ఒక రీతిలో చర్చి యొక్క ఆమోదిత సిద్ధాంతాన్ని ఖండించిన కారణంగా ఆమోదయోగ్యం కాలేకపోయాయి.

ఇక్కడ స్వయంగా రోమన్ కేథొలిక్ చర్చి యొక్క బాధ్యులు ఈ సమస్యను ఏవిధంగా పరిష్కరించారు? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మేము అధ్యయనం చేసినంతవరకు విదితమయిన విషయమేమిటంటే రోమన్ కేథొలిక్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితులలో ఎక్కువమంది అసలు ఈ చిక్కుముడిని విప్పేందుకు, సమస్యను పరిష్కరించేందుకు ఏకంగా నిరాకరించారు. వారు ఈ విధంగా పేర్కొన్నారు: " మూడు ఒకటి అవడం మరియు ఒకటి మూడు అవడం " అనేది ఒక తెలియబడని రహస్యం. దానిని అర్థం చేసుకునే శక్తి మాకు లేదు.[16] కొంతమంది క్రైస్తవ పండితులు ఈ విశ్వాసానికి గాను బుద్ధిపరమైన వివరణను అందజేసేందుకు ప్రయత్నించారు. ------- ఇక

**అథః సూచికలు**

**15.** ఇక్కడ మేము ఈ వర్గాలకు చెందిన విశ్వాసాల సారాంశాన్ని సమర్పించాము. మరిన్ని వివరాల కొరకు చూడండి : మార్స్ రేల్టన్ రచించిన Studies in Christian Doctrine P.P. 61. 74



భారతదేశంలో గత శతాబ్ద కాలంగా భారత ఉపఖండంలో క్రైస్తవ మత ప్రచారంలో నిమగ్నమయి ఉన్న క్రైస్తవ మతబోధకులు పేర్కొనే ఆధారాలను పరిశీలించిన తర్వాత ఏమనిపిస్తుందంటే వారు క్రైస్తవానికి సంబంధించిన అసలయిన మూలాలకు దూరమయిపోయిన కారణంగా క్రైస్తవ మతానికి సంబంధించిన వివరాలను పూర్తి స్థాయిలో అర్థం చేసుకోలేకపోయారు. మేము ఇక్కడ కేవలం ఒక

**అథః సూచికలు**

**16.** ఈ విషయానికే కొంతమంది భారతీయ క్రైస్తవ మతబోధకులు (పాస్టర్లు) ఈ విధంగా వివరణను అందజేశారు : త్రిత్వపు విశ్వాసం అనేది సందిగ్ధ విషయాలకు చెందినది. ఏవిధంగానయితే ఖుర్ఆన్ లో ' ముఖత్తఆత్ ' ( సూరహ్ కు ప్రారంభంలో వచ్చే విడి అక్షరాలు ) మరియు ఖుర్ఆన్ లో ఒకచోట పేర్కొనబడిన " అర్రహ్మాను అలల్ అర్షిస్తవా " వంటి వాక్యాల నిజమైన అర్థం ఏవిధంగా బోధపడదో అదేవిధంగా త్రిత్వపు విశ్వాసం సైతం మా అవగాహనా పరిధికి అతీతమైనది.

## 'ముతషాబిహాత్' (అస్పష్టమైన వాక్యాలు) వాస్తవికత

మన భారతదేశంలోని క్రైస్తవ మతబోధకులు సాధారణంగా ముస్లింలను ఈ విధంగా సందిగ్ధతకు గురిచేస్తూ ఉంటారు. అందుకే ఈ విషయానికి సంబంధించి విపులమైన సమాధానం ఇవ్వడం సముచితమని భావిస్తున్నాము. ఈ అంశానికి సంబంధించి మొదటి విషయమేమిటంటే ఖుర్ఆన్ లో ' ముతషాబిహాత్' (అస్పష్టమైన వాక్యాలు) గా పరిగణించబడే వాక్యాలలో ఏ అర్థమయితే నిగూఢంగా ఉంటుందో, దేనినయితే మనం అర్థం చేసుకోజాలమో అవి ధర్మానికి చెందిన ఏ మౌలిక విశ్వాసాలను అంగీకరించడమయితే ముక్తి కొరకు ప్రాథమిక షరతుగా పరిగణించబడుతుందో వాటిని కలిగియుండవు. ఏ విశ్వాసాలనయితే అంగీకరించడాన్ని అల్లాహ్ మనకు విధి గావించాడో దానిని ఆయన విస్పష్టమైన రీతిలో వివరిస్తాడు. ఆ విశ్వాసాలలో ప్రతి ఒక్కటీ ఎటువంటిదంటే బుద్ధిపరమైన ఏ ఆధారమూ దానిని సవాలు చేయజాలదు. " ముతషాబిహాత్ " ( అస్పష్టమైన వాక్యాలు ) అనగా వేటిని అర్థం చేసుకోలేని కారణంగా ముక్తిని పొందే విషయంలో ఎటువంటి నష్టమూ వాటిల్లదో, వేటిని అర్థం చేసుకోవడం మీదయితే ధర్మానికి చెందిన ఏదయినా మౌలిక విశ్వాసం లేదా ఆచరణాత్మక ఆదేశం ఆధారపడియుంటుందో అటువంటి వాక్యాలు. అయితే ఇందుకు విరుద్ధంగా క్రైస్తవ మతంలో ' త్రిత్వపు విశ్వాసం ' అనేది ఎంతటి మౌలిక విశ్వాసమంటే క్రైస్తవం ప్రకారం దానిని అంగీకరించనంతవరకు మానవుడు ముక్తిని పొందజాలడు. ఒకవేళ ఈ

( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )

ఉదాహరణను పేర్కొంటాము. ఆ ఉదాహరణ ద్వారా వారు క్రైస్తవ మతాన్ని ఏ స్థాయిలో అర్థం చేసుకున్నారో బోధపడుతుంది. పాస్టర్ ఖాయిముద్దీన్ గారు త్రిత్వపు విశ్వాసం గురించి వ్యాఖ్యానాన్ని అందజేస్తూ " తక్‌షీఫుత్తస్‌లీస్ " పేరుతో ఒక చిన్న పుస్తకం రచించారు. అది క్రీ.శ. 1927 లో లాహోర్ నుంచి ప్రచురించబడింది. అందులో ' త్రిత్వంలో ఏకత్వం ' అనే విశ్వాసానికి సంబంధించి

( 16 వ అథఃసూచిక తరువాయి భాగం )

త్రిత్వపు విశ్వాసాన్నే ' ముతషాబిహాత్ ' ( అస్పష్టమైన అంశాలు ) లో ఒకటిగా అంగీకరించిన పక్షంలో అల్లాహ్ మన బుద్ధికి అతీతమైన, ఎంతమాత్రం అర్థం చేసుకోజాలని విషయాన్ని అర్థం చేసుకోవడాన్ని, అంగీకరించడాన్ని మనపై విధి కావించినట్లుగా భావం ఏర్పడుతుంది. మరొకవిధంగా చెప్పాలంటే క్రైస్తవ విశ్వాసం ప్రకారం మానవుడి ముక్తి మరియు అతడి విశ్వాసం అనేది అతడు ఎంతమాత్రం అర్థం చేసుకోజాలని విషయం మీద ఆధారపడియున్నది !!! అయితే అందుకు విరుద్ధంగా ఖుర్‌ఆన్ లో పేర్కొనబడిన ' ముతషాబిహాత్ ' (అస్పష్టమైన వాక్యాలు) ను అర్థం చేసుకోవడంపై ఇస్లాం మరియు ఈమాన్ (విశ్వాసం) అనేవి ఆధారపడి లేవు. ఒకవేళ ఏ వ్యక్తయినా జీవిత పర్యంతం ' ముతషాబిహాత్ ' ను అర్థం చేసుకోలేకపోయినప్పటికీ అతడి విశ్వాసం ఎంతమాత్రం చెక్కుచెదరదు.

రెండవ విషయమేమిటంటే త్రిత్వపు విశ్వాసాన్ని ' ముతషాబిహ్ ' ( అస్పష్టమైన అంశం) గా తీర్మానించడమనేది ' ముతషాబిహాత్ ' యొక్క వాస్తవికత పట్ల లేదా స్వయంగా క్రైస్తవ మతం పట్ల అవగాహన లేకపోవడాన్ని సూచిస్తుంది. ఎందుకంటే ' ముతషాబిహాత్ ' అంటే ' మానవుడు ఎంతమాత్రం అర్థం చేసుకోలేని విషయాలు ' అని అర్థం. అంతేగానీ ' ముతషాబిహాత్ ' అంటే మానవుని బుద్ధికి విరుద్ధమైన విషయాలు కావు. కనుక ముతషాబిహాత్ అనేవి బుద్ధికి అతీతంగానయితే ఉంటాయి గానీ బుద్ధికి విరుద్ధంగా మాత్రం ఉండజాలవు. ఇస్లాంలో ముతషాబిహాత్ రెండు రకాలుగా ఉంటాయి. ఒక రకానికి చెందిన ముతషాబిహాత్ ఎటువంటివంటే అసలు వాటిని ఏమాత్రం అర్థం చేసుకోలేము. ఉదాహరణకు ఖుర్‌ఆన్‌లో కొన్ని సూరహ్‌లకు ముందు వచ్చే విడి అక్షరాలు, ఉదాహరణకు ' అలిఫ్ లామ్ మీమ్ ' మొదలయినవి. ఇటువంటి విడి అక్షరాల నిజమైన అర్థం నిశ్చితంగా ఇంతవరకు పేర్కొనబడలేదు, ఏ ఒక్కరూ పేర్కొనలేరు, అర్థం చేసుకోలేరు. ఇక రెండవ రకానికి చెందిన ముతషాబిహాత్ ( అస్పష్టమైన అంశాలు ) ఎటువంటివంటే వాటి బాహిర అర్థమయితే బోధపడుతుంది. కానీ ఆ బాహిర అర్థం బుద్ధికి విరుద్ధంగా ఉంటుంది. కనుక ' ఇక్కడ బాహిర

( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )



ఒక ఉదాహరణను పేర్కొంటూ ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఒకవేళ మానవుడి శరీర నిర్మాణాన్ని పరిశీలించినట్లయితే అతడి అస్తిత్వం పలు భౌతిక భాగాల సమ్మేళనమనే విషయం బోధపడుతుంది. వాటి సమైక్య స్థితిని భౌతిక నయనాలు చూడగలవు.

( వెనుకటి పేజీ తరువాయి భాగం )

అర్థాన్నయితే నిశ్చితంగా గ్రహించరాదు. ఇక నిజమైన అర్థమేమిటో మాకు తెలియదు' అని పేర్కొనడం జరుగుతుంది. ఉదాహరణకు ఖుర్‌ఆన్ లో ఒకచోట ఈ విధంగా పేర్కొనబడింది:

" అర్రహ్మాను అలల్ అర్‌షిస్తవా " తర్జుమా : " కరుణామయుడు (రహ్మాన్) అర్ష్ మీద నేరుగా అయ్యాడు "

ఈ వాక్యాల బాహిర అర్థం ఒకటి బోధపడుతుంది. అదేమిటంటే ' సర్వ సృష్టికర్త అయిన అల్లాహ్ అర్ష్ ( అల్లాహ్ యొక్క సింహాసనం ) మీద నేరుగా అయ్యాడు'. కానీ ఈ అర్థం బుద్ధికి వ్యతిరేకమైనది. ఎందుకంటే అల్లాహ్ యొక్క అస్తిత్వం అనంతమైనది. అది ఏ ఒక్క స్థలంలోనూ పరిమితమైనదిగా ఇమడజాలదు. కనుక ఇస్లామీయ పండితులందరూ ఇలా పేర్కొంటారు: " ఈ వాక్యానికి గాను బాహిర అర్థాన్ని గ్రహించరాదు. ' అర్ష్ మీద నేరుగా అయ్యాడు ' అనే వాక్యానికి అర్థం వేరే ఏదో అయి ఉంటుంది. దాని గురించి నిశ్చితంగా మనకు తెలియదు "

విస్పష్టమైన విషయమేమిటంటే " త్రిత్వంలో ఏకత్వపు విశ్వాసం " ( త్రిత్వం ) అనేది ముతషాబిహాత్ కు చెందిన మొదటి రకానికి చెందదు. ఎందుకంటే ఈ విశ్వాసం కొరకు ఉపయోగించబడిన పదాలు ఒక బాహిర అర్థాన్ని స్ఫురింపజేస్తాయి. అలాగే ఈ విశ్వాసం ముతషాబిహాత్ కు చెందిన రెండవ రకానికీ చెందదు. ఎందుకంటే ఒకవేళ క్రైస్తవ పండితులు " ఈ విశ్వాసం యొక్క బాహిర అర్థం బుద్ధికి వ్యతిరేకంగా ఉన్నది. కనుక బాహిర అర్థాన్ని గ్రహించరాదు. దీనికి అర్థం వేరే ఏదో అయి ఉంటుంది. దాని గురించి మాకు తెలియదు." అని పేర్కొనే పక్షంలో సముచితంగా ఉండేది. కానీ క్రైస్తవ మతం మాత్రం ఈ త్రిత్వపు విశ్వాసం యొక్క బాహిర అర్థాన్ని గ్రహించవలసిందిగా పేర్కొంటుంది ! ప్రతి క్రైస్తవుడూ దేవుడు ముగ్గురు వ్యక్తిత్వాలుగా ఉన్నాడని, ఆ మూడూ ఒకటేనని విశ్వసించవలసియుంటుంది. ఈ విధంగా అది బుద్ధికి వ్యతిరేకమైన విషయాన్ని విశ్వాసంగా రూపొందిస్తుంది. దానికి సంబంధించిన ఆధారాన్ని

( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )

ఉదాహరణకు ఎముకలు, మాంసం, రక్తం.. ఈ మూడింటి పరస్పర సమైక్యత కారణంగా మానవుని శరీరం ఉనికిని కలిగియుంటుంది. ఒకవేళ ఈ మూడింటిలో ఏ ఒక్కటి లేకపోయినా అతడి శరీరం ఉనికి సంపూర్ణం కాజాలదు. ”

( తకీషేపుత్తస్‌లీస్, పేజీ : 24, లాహోర్, క్రీ.శ. 1927 )

---

**( వెనుకటి పేజీ తరువాయి భాగం )**

మానవుని గ్రహణ పరిధికి అతీతమైనదిగా పేర్కొంటుంది. అయితే దీనికి విరుద్ధంగా ముస్లింలు పైన పేర్కొనబడిన ఖుర్‌ఆన్ వాక్యం విషయంలో ఇలా పేర్కొంటారు : “ ఈ వాక్యం యొక్క బాహిర అర్థాన్ని, అనగా ‘ అల్లాహ్ అర్ష్ మీద కూర్చున్నాడు ’ అనే అర్థాన్ని ఎంతమాత్రం గ్రహించరాదు. ఎందుకంటే అది బుద్ధికి వ్యతిరేకమైనది.” ఈ విధంగా వారు బుద్ధికి వ్యతిరేకమైన విషయాన్ని విశ్వాసంగా రూపొందించరు. పైగా వారు ఈ విధంగా పేర్కొంటారు: “ దీని నిజమైన అర్థమేమిటో మాకు తెలియదు ”

మరొక విధంగా చెప్పాలంటే ముస్లింలు ఖుర్‌ఆన్ లోని ఏయే వాక్యాలనయితే ‘ ముతషాబిహాత్ ’ ( అస్పష్టమైనవి ) గా నిర్ధారిస్తారో వాటి విషయంలో వారి విశ్వాసం ఈ క్రిందివిధంగా ఉంది :

“ అటువంటి వాక్యాలు వాస్తవానికి ఏ విషయాన్ని ప్రకటిస్తున్నాయో వాటిని మేము అర్థం చేసుకోలేకపోయాము. కానీ అవి ఏ విషయాన్నయితే ప్రకటిస్తున్నాయో అది బుద్ధికి అనుగుణమైనది మరియు ఆధారానికి అనుగుణమైనది కూడా ”

అయితే అందుకు విరుద్ధంగా త్రిత్వపు విశ్వాసం విషయంలో క్రైస్తవుల విశ్వాసం ఈ విధంగా ఉంది: “ అందులో ఏ విషయమయితే ప్రకటించబడిందో అది తెలియబడినది మరియు నిశ్చితమైనది. కానీ దాని ఆధారమేమిటో మాకు బోధపడలేదు.”

కనుక త్రిత్వపు విశ్వాసానికి ( Trinity ) కు “ ముతషాబిహాత్ ” ( ఖుర్‌ఆన్ లోని అస్పష్టమైన విషయాలు ) తో ఎటువంటి సంబంధమూ లేదు.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



పైన పేర్కొనబడిన విషయం ద్వారా పాస్టర్ గారు నిరూపించేందుకు ప్రయత్నించిన విషయమేమిటంటే ఏవిధంగానయితే మానవుని ఉనికి మాంసం, ఎముకలు మరియు రక్తం అనే మూడు పదార్థాల సమ్మేళనమో అదేవిధంగా ( అల్లాహ్ క్షమించుగాక ) అల్లాహ్ యొక్క అస్తిత్వం సైతం మూడు వ్యక్తిత్వాల సమ్మేళనం. దీనిద్వారా విస్పష్టమైన రీతిలో విదితమవుతున్న విషయమేమిటంటే పాస్టర్ గారు ఈ విధంగా భావిస్తున్నారు: “ క్రైస్తవ మతంలో “ మూడు అస్తిత్వాంశాలు ” అనగా దేవుని అస్తిత్వానికి చెందిన మూడు భాగాలు. ఏ వస్తువయితే పలు భాగాల సమ్మేళనంగా ఉంటుందో అది సామూహిక స్థాయిలో ఏకైక వస్తువుగానే పరిగణించబడుతుంది. అదేవిధంగా దేవుని అస్తిత్వం మూడు భాగాల సమ్మేళనంగా ఉన్నప్పటికీ అది ఏకైక అస్తిత్వమే. ” వాస్తవానికి క్రైస్తవ మతం మూడు అస్తిత్వాంశాలను ఏకైక అస్తిత్వానికి చెందిన మూడు భాగాలుగా విశ్వసించదు. అది వాటిని మూడు ప్రత్యేక అస్తిత్వాలుగా తీర్మానిస్తుంది.[17]

ఈ కారణంగానే ‘ తండ్రి ’, ‘ కుమారుడు’ మరియు ‘ పరిశుద్ధాత్మ ’ కొరకు ‘ భాగాలు ’ అనే పదాన్ని విడచిపెట్టి అది ‘ వ్యక్తి ’ ( Person ) అనే పదాన్ని అది స్వీకరించింది. మానవుని శరీరం నిస్సందేహంగా మాంసం, ఎముకలు మరియు రక్తం యొక్క సమ్మేళనం. కానీ కేవలం మాంసాన్ని లేదా కేవలం ఎముకలను ఏ వ్యక్తీ ‘ మానవుడు’ అని పిలువరు. దానిని ‘ మానవుని యొక్క ఒక భాగం’ అని పేర్కొంటారు. అందుకు విరుద్ధంగా క్రైస్తవ మతం ‘ తండ్రి ’ , ‘ కుమారుడు ’ మరియు ‘ పరిశుద్ధాత్మ ’ లలో ప్రతి ఒక్కరినీ ‘ దేవుడు ’ అని తీర్మానిస్తుందే గానీ ‘ దేవుని భాగం’ గా అది విశ్వసించదు.[18]

ఈ ఉదాహరణను ఇక్కడ పేర్కొనడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం మన భారతదేశానికి చెందిన క్రైస్తవ మత బోధకులు త్రిత్వపు విశ్వాసాన్ని బుద్ధిపరమైన ఆధారాల ద్వారా

---

**అథః సూచికలు**

**17.** ఆగస్టిన్ మాటల్లో ఈ విషయానికి సంబంధించిన వివరణ ఇంతకుముందే పేర్కొనబడింది.

**18.** ఒకవేళ క్రైస్తవ మతం ఈ మూడింటిని దేవుని యొక్క భాగాలుగా అంగీకరించిన పక్షంలో పాస్టర్ ఖాయిముద్దీన్ గారి ఈ వివరణ సరియైనదిగా భావించబడేది. అయితే దేవుడిని పలు భాగాల సమ్మేళనంగా భావించడం మరియు విశ్వసించడమనేది పలు ఇతర ఆధారాల వెలుగులో బుద్ధికి వ్యతిరేకమైనట్టిది మరియు ఆయన యొక్క నిత్యత్వానికి వ్యతిరేకమైనట్టిది అనేది వేరే విషయం.

నిరూపించాలనుకున్నప్పుడు వారు స్వయంగా తమ మతానికి చెందిన వివరాలను మరచిపోతారు. కనుక మేము వారు పేర్కొన్న ఆధారాలను ఈ వ్యాసంలో పేర్కొనకుండా అసలు ప్రాచీన కాలానికి చెందిన క్రైస్తవ పండితులు ఈ విషయానికి సంబంధించి పేర్కొన్నదేమిటి? అనే విషయం గురించి పరిశోధిస్తాము. మేము పరిశోధించినంత మేరకు ఈ అంశానికి సంబంధించి అన్నింటికంటే వివరణాత్మకమైన, సమగ్రమైన మరియు పటిష్ఠమైన గ్రంథాన్ని క్రీస్తుశకం మూడవ శతాబ్దానికి చెందిన క్రైస్తవ పండితుడు మరియు తత్త్వవేత్త అయిన సెయింట్ ఆగస్టైన్ వ్రాయడం జరిగింది. ఆ తర్వాతి కాలానికి చెందినవారందరూ ఆ గ్రంథం ద్వారానే ప్రభావితులయ్యారు మరియు ప్రయోజనం పొందారు. ఆ గ్రంథాన్ని ఇంగ్లీష్ భాషలో ఏ. డబ్ల్యూ. హేడెన్ అనువదించారు. అది On the Trinity అనే పేరుతో ప్రచురించబడింది. అది క్రీ.శ. 1948 లో డెన్మార్క్ నుంచి ' బేసిక్ రైటింగ్స్ ఆఫ్ సెయింట్ ఆగస్టైన్ ' పేరుతో ప్రచురించబడిన [19] ఆగస్టైన్ యొక్క వ్యాసాల సంపుటిలో ఒక భాగం.

ఈ గ్రంథంలో ఎక్కువభాగం ఉల్లేఖనాపూర్వక చర్చతోనే కూడుకొని ఉన్నప్పటికీ చివరి పుటలలో ఆగస్టైన్ " మూడు మరియు ఒకటి యొక్క సమ్మేళనం " అనే అంశాన్ని బుద్ధిపరంగా సమ్మతమయినదిగా నిరూపించేందుకై కొన్ని ఉదాహరణలను పేర్కొనడం జరిగింది. ఆ ఉదాహరణల సారాంశాన్ని మేము క్రింద పేర్కొంటున్నాము :

## మెదడు యొక్క ఉపమానం ద్వారా త్రిత్వాన్ని నిరూపించే ప్రయత్నం

ఆగస్టైన్ అందజేసిన మొదటి ఉదాహరణ ఇది : మానవుడు కలిగియున్న మెదడు అనేది అతడి వద్ద ఉన్న జ్ఞాన పరికరం. సాధారణంగా తెలుసుకునే వ్యక్తి, తెలియబడే వస్తువు మరియు జ్ఞాన సాధనం మూడూ వేర్వేరు వస్తువులుగా ఉంటాయి. ఒకవేళ మీకు జైద్ అనే వ్యక్తికి సంబంధించిన జ్ఞానం ఉంటే మీరు 'జ్ఞాని' గా పరిగణించబడతారు. జైద్ ' జ్ఞేయం ' (తెలుసుకోబడినవాడు) గా పరిగణించబడతాడు. అలాగే మీ మెదడు జ్ఞాన సాధనంగా పరిగణించబడుతుంది. ఈ విధంగా:

అథః సూచికలు

**19.** మేము ఈ గ్రంథంలో ఎక్కడెక్కడయితే ఆగస్టైన్ యొక్క ఆధారాన్ని పేర్కొంటామో అది ఆయన యొక్క ఈ వ్యాస సంకలనమేనని భావించాలి.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



జ్ఞాని ( తెలుసుకున్న వ్యక్తి ) ------------------------------------------ మీరు

జ్ఞేయం ( తెలియబడిన వస్తువు ) ------------------------------------- జైద్

జ్ఞాన సాధనం ( దేనిద్వారానయితే తెలుసుకోవడం జరిగిందో ఆ వస్తువు) ---- మెదడు

అయితే దానితోపాటే మీ మెదడుకు స్వయంగా తన ఉనికికి సంబంధించిన జ్ఞానం సైతం కలుగుతుంది. ఈ విధంగా జ్ఞాని కూడా మెదడే, జ్ఞేయమూ మెదడే మరియు జ్ఞాన సాధనమూ మెదడే అవుతుంది. ఎందుకంటే మెదడుకు తన గురించిన జ్ఞానం స్వయంగా తన ద్వారానే లభించింది. ఇటువంటి స్థితిలో ఈ విషయాన్ని క్రిందివిధంగా పేర్కొనవచ్చు:

జ్ఞాని ( తెలుసుకున్న వ్యక్తి ) ------------------------------------------ మెదడు

జ్ఞేయం ( తెలియబడిన వస్తువు ) ------------------------------------- మెదడు

జ్ఞాన సాధనం ( దేనిద్వారానయితే తెలుసుకోవడం జరిగిందో ఆ వస్తువు) ---- మెదడు

ఈ ఉదాహరణలో వాస్తవానికి మూడు భిన్న వస్తువులుగా ఉండే జ్ఞాని, జ్ఞేయం మరియు జ్ఞాన సాధనం అనేవి ఏకమయ్యాయి. మొదటి ఉదాహరణలో జ్ఞాని భిన్నమైన అస్తిత్వాన్ని కలిగియున్నది, జ్ఞేయం భిన్నమైన అస్తిత్వాన్ని కలిగియున్నది మరియు జ్ఞాన సాధనమూ భిన్నమైన అస్తిత్వాన్ని కలిగియున్నది. కానీ రెండవ ఉదాహరణలో ఈ మూడూ ఒక్కటిగా మారిపోయాయి. కనుక ఇప్పుడు ఎవరయినా ' జ్ఞాని ఎవరు? ' అని ప్రశ్నించినట్లయితే ' మెదడు ' అని సమాధానం ఇవ్వవలసియుంటుంది. ఒకవేళ ఎవరయినా ' జ్ఞేయం ఎవరు? ' అని ప్రశ్నించినట్లయితే ' మెదడు ' అని సమాధానం ఇవ్వవలసియుంటుంది. అలాగే ఒకవేళ ఎవరయినా ' జ్ఞాన సాధనం ఏమిటి?' అని ప్రశ్నించినట్లయితే కూడా ' మెదడు ' అనియే సమాధానమివ్వవలసియుంటుంది. వాస్తవానికి మెదడు అనేది ఒకే పదార్థం. అసలు విషయమేమిటంటే ఈ మెదడు మూడు గుణాలను కలిగియుంటుంది. ఆ మూడు గుణాలలో ప్రతి ఒక్కదానినీ ' మెదడు ' అని పేర్కొనడం జరుగుతుంది. కానీ ఈ కారణంగా ' మూడు మెదళ్ళు ఉన్నాయి ' అని పేర్కొనజాలము. ఆగస్టైన్ ఈ విధంగా పేర్కొన్నారు: అదేవిధంగా దేవుడు మూడు అస్తిత్వాంశాల సమ్మేళనమయి ఉన్నాడు. ఆ మూడింటిలో ప్రతి ఒక్కటీ దేవుడే. కానీ దానివల్ల ముగ్గురు దేవుళ్ళు ఉండటం తప్పనిసరి కాజాలదు. దేవుడు ఒక్కడే. [20]

అథః సూచికలు

**20.** 'ఆగస్టైన్ ', పేజీ : 792, సంపుటి : 2

ఆగస్టైన్ ఈ ఉదాహరణను పేర్కొనడం ద్వారా గొప్ప మేధస్సును ప్రదర్శించారు. కానీ న్యాయవంతంగా పరిశీలించినట్లయితే ఈ ఉదాహరణ ద్వారా సమస్య పరిష్కరించబడజాలదని విదితమవుతుంది. ఎందుకంటే పేర్కొనబడిన ఉదాహరణలో మెదడు వాస్తవానికి ఒకే వస్తువు. దానిని కేవలం భావాత్మకంగా మాత్రమే మూడు వస్తువులుగా భావించడం జరిగింది. అంతేగానీ అది వాస్తవానికి మూడు వస్తువులు కాదు. అయితే అందుకు విరుద్ధంగా క్రైస్తవ మతం దేవునిలో ఏకత్వాన్నీ విశ్వసిస్తుంది, త్రిత్వాన్నీ విశ్వసిస్తుంది.

దీనిని ఈ విధంగా అర్థం చేసుకోవాలి : పైన పేర్కొనబడిన ఉదాహరణలో మెదడు మూడు స్థాయిలను కలిగియున్నది. ఒక స్థాయి రీత్యా అది జ్ఞాని. రెండవ స్థాయి రీత్యా అది 'జ్ఞేయం' (తెలుసుకోబడేది). ఇక మూడవ స్థాయి రీత్యా అది జ్ఞాన సాధనం. కానీ బాహిర ఉనికి రీత్యా ఈ మూడూ ఒకటే వస్తువు. 'జ్ఞాని' గా పరిగణించబడే వస్తువు యొక్క బాహిర రూపం కూడా జ్ఞేయం ( తెలుసుకోబడేది ) మరియు జ్ఞాన సాధనం యొక్క బాహిర రూపం ఏదయితే ఉన్నదో అదే, అనగా మెదడే. అంతేగానీ 'జ్ఞాని' గా పరిగణించబడే మెదడు ఒక ప్రత్యేకమైన ఉనికిని కలిగియున్నట్లుగా, ' జ్ఞేయం ' ( తెలుసుకోబడేది ) గా పరిగణించబడే మెదడు మరొక ప్రత్యేకమైన ఉనికిని కలిగియున్నట్లుగా, ' జ్ఞాన సాధనం ' గా పరిగణించబడే మెదడు మరొక ప్రత్యేకమైన ఉనికిని కలిగియున్నట్లుగా భావించకూడదు. కానీ క్రైస్తవ మతం తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ లను కేవలం దేవుని యొక్క మూడు భావాత్మక స్థాయిలుగా భావించదు. అది వాటిని మూడు ప్రత్యేకమైన అస్తిత్వాలుగా భావిస్తుంది. అనగా తండ్రి యొక్క బాహిర అస్తిత్వం ప్రత్యేకమైనది, కుమారుని బాహిర అస్తిత్వం ప్రత్యేకమైనది. అలాగే పరిశుద్ధాత్మ యొక్క బాహిర అస్తిత్వం ప్రత్యేకమైనది. ఈ మూడు బాహిర అస్తిత్వాలు తమ ఆచరణలు మరియు ఆదేశాల రీత్యా కూడా పూర్తిగా భిన్నమైన అస్తిత్వాలు. స్వయంగా ఆగస్టైన్ తన గ్రంథం ప్రారంభంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఈ త్రిత్వపు ఏకత్వమే కన్య అయిన మర్యమ్ గర్భంలో జన్మించినట్లుగా, దానికి పిలాతు శిలువ శిక్షను విధించినట్లుగా, అది ఖననం చేయబడినట్లుగా, ఆ తర్వాత అది మూడవ రోజున బ్రతికి లేచి స్వర్గంలోకి ప్రవేశించినట్లుగా భావించరాదు. ఎందుకంటే ఈ సంఘటనలు త్రిత్వపు ఏకత్వం విషయంలో సంభవించలేదు, కేవలం కుమారుని విషయంలో మాత్రమే సంభవించాయి. అదేవిధంగా ఈ త్రిత్వపు ఏకత్వమే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] పై ఆయనకు బాప్తిస్మము ఇవ్వబడుతున్న సమయంలో పావురం రూపంలో వాలినట్లుగా కూడా



భావించరాదు. ఆ సంఘటన కేవలం పరిశుద్ధాత్మ విషయంలో మాత్రమే సంభవించింది. అదేవిధంగా అంచనా ద్వారా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు బాప్తీస్మము ఇవ్వబడుతున్న సమయంలో త్రిత్వంగా ఉండిన ఏకత్వం ఆయనను సంబోధించి ' నీవు నా కుమారుడవు' అని పలికినట్లుగా కూడా భావించకూడదు. వాస్తవానికి ఆ పదాలు కేవలం తండ్రి తన కుమారుని కొరకు పలికినట్టివి"

( ఆగస్టైన్, పేజీ : 672, సంపుటి : 2 )

ఈ అంశం ద్వారా విస్పష్టమైన రీతిలో విదితమవుతున్న విషయమేమిటంటే క్రైస్తవ మతం తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మలలో కేవలం భావాత్మక విశిష్టతను మరియు ప్రత్యేకతను మాత్రమే విశ్వసించదు. వాటిని అది మూడు వేర్వేరు వాస్తవ అస్తిత్వాలుగా తీర్మానిస్తుంది. వాస్తవానికి పైన పేర్కొనబడిన మెదడుకు సంబంధించిన ఉదాహరణలో జ్ఞాని, జ్ఞేయం ( తెలుసుకోబడేది ) మరియు జ్ఞాన సాధనం మూడూ వేర్వేరు వాస్తవిక అస్తిత్వాలు కావు. అవి వాస్తవానికి ఒక వాస్తవిక అస్తిత్వం యొక్క మూడు భావాత్మకమైన ఆపాదించబడిన స్థాయిలు మాత్రమే. తెలివయిన ఏ వ్యక్తీ జ్ఞానిగా పరిగణించబడే మెదడు ఒక ప్రత్యేకమైన అస్తిత్వాన్ని కలిగియుంటుందని, జ్ఞేయం (తెలుసుకోబడేది) గా పరిగణించబడే మెదడు రెండవ ప్రత్యేకమైన అస్తిత్వాన్ని కలిగియుంటుందని, జ్ఞాన సాధనంగా పరిగణించబడే మెదడు మూడవ ప్రత్యేకమైన అస్తిత్వాన్ని కలిగియుంటుందని, అయినప్పటికీ ఆ మూడూ ఒక్కటిగానే పరిగణించబడతాయని ఎంతమాత్రం భావించజాలడు, పేర్కొనజాలడు. వాస్తవానికి త్రిత్వపు విశ్వాసం యొక్క సారాంశమేమిటంటే తండ్రి ఒక ప్రత్యేకమైన అస్తిత్వాన్ని కలిగియుంటాడు. కుమారుడు రెండవ ప్రత్యేక అస్తిత్వాన్ని కలిగియుంటాడు. పరిశుద్ధాత్మ మూడవ ప్రత్యేకమైన అస్తిత్వాన్ని కలిగియుంటుంది. అయినప్పటికీ ఈ మూడూ ఒకటిగానే పరిగణించబడతాయి.

సారాంశమేమిటంటే క్రైస్తవ మతం యొక్క వాదం ఇది : " దేవునిలో ' ఏకత్వం ' సైతం వాస్తవమే. అలాగే బహుళత్వం (త్రిత్వము) సైతం వాస్తవమే." కానీ ఆగస్టైన్ ఏ ఉదాహరణనయితే పేర్కొన్నారో అందులో ఏకత్వమయితే వాస్తవికమైనది. కానీ బహుళత్వం వాస్తవికమైనది కాదు, కేవలం భావాత్మకమైన ఆపాదించబడినట్టిది మాత్రమే. కనుక ఆ ఉదాహరణ ద్వారా మూడు మరియు ఒకటి యొక్క వాస్తవిక సమ్మేళనం నిరూపితం కాజాలదు. ఇక సృష్టికర్త అయిన అల్లాహ్ యొక్క ఏకైక అస్తిత్వంలో గుణాల బహుళత్వం విషయానికొస్తే అది వివాదాస్పదమైన రీతిలో పరిష్కరించబడిన విషయమే కాదు. ఇస్లాంకు చెందిన శాఖలన్నీ ఆ విషయాన్ని అంగీకరిస్తాయి. అల్లాహ్ ఒక్కడే అయినప్పటికీ ఎన్నో గుణాలను కలిగియుంటాడనే విషయాన్ని అందరూ

అంగీకరిస్తారు, విశ్వసిస్తారు. ఆయన కరుణామయుడు మరియు ఆగ్రహం కలవాడు కూడా. అలాగే ఆయన అగోచర విషయాల జ్ఞాని మరియు సర్వశక్తిసమన్వితుడు కూడా. ఈ విధంగా ఆయనకు చెందిన గుణాలు ఎన్నో ఉన్నాయి. అయితే ఆ గుణాల కారణంగా ఆయన యొక్క ఏకత్వానికి ఎటువంటి భంగమూ వాటిల్లదు. ఎందుకంటే ఏ వ్యక్తీ ' కరుణామయుడు' ఒక ప్రత్యేక దైవం అని, ' ఆగ్రహం కలవాడు' ఒక ప్రత్యేక దైవం అని, ' సర్వశక్తి సమన్వితుడు' ఒక ప్రత్యేక దైవం అని పేర్కొనజాలడు. అందుకు విరుద్ధంగా క్రైస్తవ మతం ' తండ్రి ' ఒక ప్రత్యేకమైన దైవం అని, 'కుమారుడు' ఒక ప్రత్యేకమైన దైవం అని, ' పరిశుద్ధాత్మ' అనేది ఒక ప్రత్యేకమైన దైవం అని, అయినప్పటికీ ఇవి ముగ్గురు దేవుళ్ళుగా పరిగణించబడరు, ఒకే దేవునిగా పరిగణించబడతారని పేర్కొంటుంది.

## రెండవ ఉదాహరణ

ఆగస్టైన్ ఇదేవిధంగా మరొక ఉదాహరణను పేర్కొన్నారు. ఆయన ఈ విధంగా పేర్కొన్నారు: ప్రతి మానవుని మెదడు తన 'జ్ఞానం' అనే గుణాన్ని ప్రేమిస్తుంది. ఆ ప్రేమకు సంబంధించి అది జ్ఞానాన్ని కలిగియుంటుంది. కనుక అది తన జ్ఞానం కొరకు 'ప్రేమికురాలు' మరియు ఆ ప్రేమకు సంబంధించి 'జ్ఞాని' గా పరిగణించబడుతుంది. అనగా

మెదడు .......................... తన జ్ఞానానికి సంబంధించి-------------- ప్రేమికురాలు

మెదడు .......................... ఆ ప్రేమకు సంబంధించి-------------- జ్ఞాని

కనుక ఇక్కడ మూడు విషయాలు కనుగొనబడుతున్నాయి. 1. మెదడు. 2. ప్రేమికురాలు. 3. జ్ఞాని. ఈ మూడూ వాస్తవానికి ఒకటే వస్తువు. ఎందుకంటే ప్రేమికురాలు మెదడే. అలాగే జ్ఞాని సైతం మెదడే మరియు మెదడు ఎలాగూ మెదడే. ఇదేవిధంగా దేవుని అస్తిత్వానికి సంబంధించిన మూడు అంశాలు ఇవి : (1) దేవుని మూల అస్తిత్వం ( తండ్రి ), (2) ఆయన యొక్క జ్ఞానమనే గుణం (కుమారుడు) మరియు (3) ఆయన యొక్క ప్రేమ అనే గుణం (పరిశుద్ధాత్మ). ఈ మూడూ కలిసి ఒకే దేవునిగా పరిగణించబడతాయి.

ఈ ఉదాహరణ యొక్క ఆధారం సైతం " మెదడు అనేది మూల అస్తిత్వమయితే 'ప్రేమికురాలు' మరియు ' జ్ఞాని ' అనేవి దానికి చెందిన రెండు గుణాలు. వాటికి చెందిన స్థిరమైన, వాస్తవిక అస్తిత్వమేదీ లేదు. " అనే అపోహ. ఇందుకు విరుద్ధంగా క్రైస్తవ మతంలో 'తండ్రి' మూల అస్తిత్వం గా పరిగణించబడుతుంది. వాక్కు అనే గుణం ( కుమారుడు) మరియు ప్రేమ అనే



గుణం (పరిశుద్ధాత్మ) ఆయనకు చెందిన రెండు గుణాలు. అవి ఎటువంటి గుణాలంటే అవి తమకంటూ స్థిరమైన మరియు వాస్తవిక పదార్థ అస్తిత్వాన్ని కలిగియుంటాయి. కనుక 'మెదడు' కు సంబంధించిన ఉదాహరణలో ఏకత్వం వాస్తవమైనది మరియు బహుళత్వం అనేది భావాత్మకమైనది. ఈ స్థితి బుద్ధిపరంగా పూర్తిగా సాధ్యపడేదే. ఇక త్రిత్వపు విశ్వాసం విషయానికొస్తే అందులో వాస్తవిక బహుళత్వమున్నప్పటికీ వాస్తవిక ఏకత్వమున్నట్లుగా ప్రకటించబడింది. ఈ విషయం బుద్ధిపరంగా అసాధ్యమయినట్టిది.

ఒకవేళ క్రైస్తవ మతం ' దేవుడు మూల అస్తిత్వం. ఆయనకు చెందిన వాక్కు అనే గుణం మరియు ప్రేమ అనే గుణం ఆయనకు భిన్నంగా, ప్రత్యేకంగా, స్థిరంగా పదార్థ అస్తిత్వాన్ని కలిగి లేవు' అని విశ్వసించిన పక్షంలో ఈ ఉదాహరణ సరియైనదిగా భావించబడేది. అటువంటి పరిస్థితిలో ఈ విశ్వాసానికి సంబంధించిన విషయం ఇస్లాం మరియు క్రైస్తవం నడుమ వివాదాస్పద సమస్యగా పరిగణించబడేది కాదు. అసలు సంక్లిష్టత ఏ విషయం వల్ల జనిస్తుందంటే క్రైస్తవ మతం దేవుని యొక్క వాక్కు అనే గుణాన్ని మరియు ప్రేమ అనే గుణాన్ని స్థిరమైన పదార్థ అస్తిత్వాన్ని కలిగియున్నట్లుగా నిర్ధారిస్తుంది. అలాగే వాటిలో ప్రతి ఒక్కదానినీ దేవునిగా పేర్కొంటుంది. అయినప్పటికీ అది ' ఈ మూడూ ముగ్గురు దేవుళ్ళు కాదు' అని పేర్కొంటుంది. ఇది ఏవిధంగా మెదడుకు సంబంధించి పైన పేర్కొనబడిన ఉదాహరణను పోలియుండగలదు? ఎందుకంటే ఈ ఉదాహరణలో 'ప్రేమికురాలు' మరియు ' జ్ఞాని ' అనేవి మెదడుకు భిన్నంగా ప్రత్యేకంగా స్థిరమైన ఉనికిని కలిగి లేవు. అయితే క్రైస్తవ మతంలో కుమారుడు మరియు పరిశుద్ధాత్మ తండ్రికి భిన్నంగా తమకంటూ ప్రత్యేకమైన, స్థిరమైన అస్తిత్వాన్ని కలిగియున్నాయి.

ఆగస్టైన్ తన గ్రంథంలో ఈ రెండు ఉదాహరణలనే తన సమస్త బుద్ధిపరమైన విశ్లేషణకు కేంద్రంగా చేసుకోవడం జరిగింది. కానీ ఈ రెండు ఉదాహరణలూ సరియైనవి కావనే విషయాన్ని మీరు గమనించారు.

## దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) (ఏసు) విషయంలో క్రైస్తవుల విశ్వాసాలు

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] విషయంలో క్రైస్తవ మతం యొక్క విశ్వాసాల సారాంశం క్రింది పేర్కొనబడిన విధంగా ఉంది :

“ దేవుని యొక్క వాక్కు అనే గుణం, అనగా ‘కుమారుడు’ అనే అస్తిత్వాంశం మానవుల సంక్షేమం కొరకు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ అస్తిత్వంలో మిళితమయిపోయింది. ఎప్పటివరకయితే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఈ ప్రపంచంలో కొనసాగారో ఆ దైవత్వపు అస్తిత్వాంశ ఆయన శరీరంలో మిళితమయిన స్థితిలో కొనసాగింది. చివరకు యూదులు ఆయనకు శిలువ శిక్ష విధించారు. ఆ సమయంలో ఆ దైవత్వపు అస్తిత్వాంశ ఆయన శరీరం నుంచి తొలగిపోయింది. ఆ తర్వాత మూడు రోజులు గడచిన పిమ్మట ఆయన తిరిగి బ్రతికిలేచి తన శిష్యులకు దర్శనమివ్వడం జరిగింది మరియు వారికి కొన్ని హితోపదేశాలను అందజేసి ఆకాశం వైపుకు దివ్యారోహణం గావించడం జరిగింది. యూదులు ఆయనకు శిలువ శిక్షను విధించారు. దాని కారణంగా క్రైస్తవ మతాన్ని విశ్వసించేవారికి చెందిన ‘ దైవప్రవక్త హజ్రత్ ఆదమ్ (అ) యొక్క తప్పు కారణంగా వారికి సంక్రమించిన పాపం’ క్షమించివేయబడింది.”

ఈ విశ్వాసం యొక్క నాలుగు ప్రాథమిక ఉప అంశాలు ఉన్నాయి :

( 1 ) దైవత్వం మానవ శరీరంలో మిళితమవడానికి సంబంధించిన విశ్వాసం

( Incarnation )

( 2 ) శిలువ వేయబడడం పట్ల విశ్వాసం

( Crucifixion )

( 3 ) పునరుత్థానానికి సంబధించిన విశ్వాసం

( Resurrection )

( 4 ) పాపపరిహారం పట్ల విశ్వాసం

( Redemption )

మేము ఈ నాల్గింటిలో ప్రతి ఒకదాని గురించి విపులంగా చర్చిస్తాము.

## దైవత్వం మానవ శరీరంలో మిళితమవడానికి సంబంధించిన విశ్వాసం

దైవత్వం మానవ శరీరంలో మిళితమవడానికి సంబంధించిన విశ్వాసం మొట్టమొదట



మనకు యోహాను సువార్తలో కనిపిస్తుంది. ఆ సువార్త రచయిత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క జీవితచరిత్రను క్రింద పేర్కొనబడిన పదాలతో ఆరంభించారు:

**“ ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. ”**

( మత్తయి సువార్త, 1 : 1,2 )

ఆ తర్వాత ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు :

**“ ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి ”** ( మత్తయి సువార్త, 1 : 1,2 )

మేము ఇంతకుముందే క్రైస్తవ మతంలో ‘ వాక్యము’ ( లేదా వాక్కు ) అనగా దేవుని అస్తిత్వాంశమయిన ‘కుమారుడిని’ సూచిస్తుందని, అది స్వయంగా ప్రత్యేకమైన దైవంగా పరిగణించబడుతుందని పేర్కొనియున్నాము. కనుక యోహాను పేర్కొన్న విషయానికి అర్థమేమిటంటే దేవుని యొక్క వాక్కు అనే గుణం, అనగా ‘ కుమారుడు ’ అనే దేవుని యొక్క అస్తిత్వాంశం శరీరధారియై ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] రూపంలో భువి పైకి వచ్చేసింది. మార్స్ రేల్టన్ ఈ విశ్వాసం గురించి వ్యాఖ్యానిస్తూ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ కేథొలిక్ వర్గానికి చెందిన విశ్వాసం యొక్క సారాంశమేమిటంటే దేవునిగా ఉండిన అస్తిత్వం తన దైవత్వపు గుణాలను విడచిపెట్టకుండానే మానవునిగా మారిపోయింది. అనగా అది మన అస్తిత్వం వంటి స్థితులను, అనగా కాలం మరియు స్థలం పరిమితుల్లో ఇమిడియుండే స్థితులను స్వీకరించింది. అలాగే అది కొంతకాలం పాటు మన మధ్య నివసించింది.[21] ”

“ ‘కుమారుడు’ అనే దేవుని అస్తిత్వాంశను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంతో మిళితం చేసే శక్తి క్రైస్తవుల దృష్టిలో పరిశుద్ధాత్మయే. ఇంతకుముందే క్రైస్తవమతంలో ‘ పరిశుద్ధాత్మ ’ అనగా ‘ దేవుని యొక్క ప్రేమ అనే గుణం ’ అని పేర్కొనబడింది.

అథః సూచికలు

21. Studies in Christian Doctrine P. 28

కనుక ఈ విశ్వాసం యొక్క అర్థం ఇది : దేవుడు తన దాసులను ఎంతగానో ప్రేమించాడు. కనుక ఆయన తన ' ప్రేమ ' అనే గుణం ద్వారా ' కుమారుడు ' అనే తన అస్తిత్వ అంశను ప్రపంచం లోకి పంపాడు, తద్వారా అది మానవుల మూల పాపానికి గాను పరిహారంగా రూపొందాలని.[22]

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే క్రైస్తవుల దృష్టిలో ' కుమారుడు' అనే దేవుని యొక్క అస్తిత్వాంశం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంలో మిళితమవడం అనగా ' కుమారుడు ' తన దైవత్వాన్ని కోల్పోయి మానవునిగా మారిపోయాడని భావం కాదు. అసలయిన అర్థమేమిటంటే ' కుమారుడు' మొదట దేవునిగా ఉన్నాడు. అయితే ఇప్పుడు మానవునిగా కూడా మారిపోయాడు. కనుక ఈ విశ్వాసం ప్రకారం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఒకే సమయంలో దేవునిగానూ ఉన్నారు, మానవునిగానూ ఉన్నారు. అల్‌ఫ్రెడ్ గార్వే ఈ విషయాన్నే ఈ క్రింది పదాల ద్వారా వ్యక్తీకరిస్తారు :

" ఆయన ( ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ) వాస్తవానికి దేవునిగానూ ఉండిరి, మానవునిగానూ ఉండిరి. ఆయనకు చెందిన ఈ రెండు స్థాయిలలో ఏదయినా ఒకదానిని నిరాకరించిన కారణంగా లేదా ఆయన యొక్క అస్తిత్వంలో రెండు స్థాయిలూ మిళితమయి ఉండడాన్ని నిరాకరించిన కారణంగా ధర్మంలో పలు క్రొత్త కల్పిత సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి. అత్‌హోనీషీస్ ఆర్యూస్ ను ఎదుర్కొంటూ ఈ సిద్ధాంతానికి ఎంతగానో మద్దతు తెలపడం జరిగింది. కనుక ఆమోదించబడిన ఫార్ములా ఏమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఒకే వ్యక్తిత్వంలో రెండు అస్తిత్వపు స్థితులు ( దైవత్వం మరియు మానవత్వం ) మిళితమయిపోయాయి.[23] "

మానవ స్థాయి దృష్ట్యా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దేవుని కంటే తక్కువ స్థాయిని కలిగియుండేవారు. అందుకే ఆయన ఒక సందర్భంలో ఇలా పేర్కొన్నారు:

" తండ్రి నా కంటే గొప్పవాడు " ( యోహాను సువార్త, 14 : 28 )

**అథః సూచికలు**

**22.** Studies in Christian Doctrine P. 134

**23.** ఎన్‌సైక్లోపేడియా ఆఫ్ రిలీజియన్ అండ్ ఎథిక్స్, పేజీ : 586, సంపుటి : 2, ' క్రిస్టియానిటీ' అనే వ్యాసం.



ఆ స్థాయి కారణంగానే ఆయనలో మానవునికి సంబంధించిన స్థితులన్నీ గోచరించేవి. కానీ దైవత్వపు స్థాయి దృష్ట్యా ఆయన ' తండ్రి ' కి సమానమైన స్థాయిని కలిగియుండిరి. అందుకే యోహాను సువార్తలో ఒకచోట ఆయన యొక్క ఒక వాక్కు క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

" నేనును నా తండ్రియు ఏకమే " ( యోహాను సువార్త, 10 : 3 )

ఆగస్టైన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఈ అంచనా ప్రకారమే మనం ఇలా పేర్కొనవచ్చు: ఆయన దేవుని స్థాయితో మానవుడిని పుట్టించారు మరియు మానవుని స్థాయిలో ఆయన స్వయంగా జన్మించారు.[24] "

ఇంకా చెప్పాలంటే ఆగస్టైన్ ఈ క్రిందివిధంగా పేర్కొనేందుకు సైతం వెనుకాడలేదు:

" దేవుడు తాను తన దైవత్వపు స్థాయి ప్రకారం 'తండ్రి' తో కలిగియున్న సమాన స్థాయిని కోల్పోయే రీతిలో మానవ శరీరధారి కాలేదు...... కనుక ప్రతి వ్యక్తీ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తన దైవత్వపు రూపంలో స్వయంగా తన కంటే శ్రేష్ఠులు. అలాగే తన మానవ స్థాయి ప్రకారం స్వయంగా తన కంటే తక్కువ స్థాయినీ కలిగియున్నారు " ( పేజీ : 678, సంపుటి : 2)

ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే ఒక వ్యక్తి దేవునిగానూ, మానవునిగానూ రెండు స్థాయిలను కలిగియుండడం ఎలా సాధ్యం ? అనగా ఒకే వ్యక్తి సృష్టికర్తగానూ, సృష్టితము గానూ ఉండడం ఎలా సాధ్యం ? అనగా ఒకే వ్యక్తి ఉన్నతునిగానూ, నీచునిగానూ ఉండడం ఎలా సాధ్యం? త్రిత్వపు విశ్వాసం వలె ఈ ప్రశ్న సైతం శతాబ్దాల తరబడి చర్చనీయాంశంగా కొనసాగుతూనే ఉంది. ఈ ప్రశ్నకు సమాధానంగా ఎన్ని పుస్తకాలు రచించబడ్డాయంటే వాటి కారణంగా 'క్రిస్టియాలజీ' ( Christology ) పేరుతో ఒక ప్రత్యేకమైన జ్ఞానశాఖ ఉనికిలోకి వచ్చింది.

ఇక రోమన్ కేథొలిక్ చర్చి విషయానికొస్తే అది ఈ ప్రశ్నకు సమాధానంగా బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని యోహాను సువార్తలో పేర్కొనబడిన పలు విషయాలను ఆధారాలుగా పేర్కొంటుంది. ఈ విధంగా దాని దృష్టిలో ఈ విశ్వాసం ఉల్లేఖనాపూర్వక ఆధారాలతో

**అథః సూచికలు**

**24.** ఆగస్టైన్, పేజీ : 678, సంపుటి : 2

నిరూపించబడేది. [25] ఇక బుద్ధిపూర్వక ఆధారం విషయానికొస్తే దేవుని అస్తిత్వం మానవ శరీరంలో మిళితమవడానికి సంబంధించిన విశ్వాసాన్ని మానవ అవగాహనాపరిధికి సమీపంగా తీసుకొచ్చేందుకై అది కొన్ని ఉదాహరణలను పేర్కొంటుంది :

కొంతమంది ఇలా పేర్కొంటారు: " ' దేవుడు ' మరియు ' మానవుని' యొక్క ఆ ఐక్యత యొక్క ఉపమానం ఏదయినా ఉంగరంలో ఏదయినా విషయం ప్రతిష్ఠించబడడం వంటిది " [26]

కొంతమంది ఇలా పేర్కొంటారు: " ' దేవుడు ' మరియు ' మానవుని' యొక్క ఆ ఐక్యత యొక్క ఉపమానం అద్దంలో ఏ మానవుని ప్రతిబింబమయినా ప్రతిఫలించడం వంటిది. "

ఏవిధంగానయితే ఉంగరంలో ఏదయినా విషయం ప్రతిష్ఠించబడడం వల్ల ఒకే అస్తిత్వంలో రెండు రకాల వస్తువులు, అనగా ఉంగరం మరియు వ్రాయబడిన విషయం అనేవి కనుగొనబడుతున్నాయో, అద్దంలో ఏదయినా రూపం ప్రతిఫలించిన కారణంగా ఒకే అస్తిత్వంలో రెండు రకాల వస్తువులు, అనగా అద్దం మరియు ప్రతిబింబం అనేవి కనుగొనబడుతున్నాయో అదేవిధంగా 'కుమారుడు' అనే దైవత్వం యొక్క అస్తిత్వాంశం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ అస్తిత్వంలో మిళితమయిపోయింది. ఆ కారణంగా ఆయన వ్యక్తిత్వంలో కూడా ఒకే సమయంలో రెండు అస్తిత్వాలు కనుగొనబడతాయి. ఒకటి దేవుని అస్తిత్వమయితే, మరొకటి మానవుని అస్తిత్వం............................ కానీ ఈ ఆధారాన్ని ఎక్కువమంది క్రైస్తవ చింతనాపరులు స్వీకరించలేదు. [27]

ఆ తర్వాత వివిధ క్రైస్తవ చింతనాపరులు ఈ సమస్యను ఏవిధంగా పరిష్కరించారో దాని గురించి మేము క్రింద సంక్షిప్తంగా పేర్కొంటున్నాము :

---

**అధః సూచికలు**

**25.** ఈ ఉల్లేఖనాపూర్వక ఆధారాలకు సంబంధించిన వివరాలు మరియు వాటిపై సంపూర్ణ సమీక్ష పాఠకులచే చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క మూడవ అధ్యాయంలో పేర్కొనబడ్డాయి.

**26.** చూడండి : ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా, పేజీ : 479, సంపుటి : 22, ' ట్రినిటీ ' అనే వ్యాసం, క్రీ.శ. 1950 లో ప్రచురితం.



## ఏసు ( దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) ) ను దేవునిగా విశ్వసించనివారు

వారిలో ఒక వర్గానికి చెందినవారు ఈ ప్రశ్నకు సమాధానమివ్వలేక చేతులెత్తేసి ఈ విధంగా పేర్కొన్నారు: " ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను దేవునిగా విశ్వసించడమే తప్పు. ఆయన కేవలం మానవుడు మాత్రమే. కనుక అసలు ఈ ప్రశ్నే ఉత్పన్నం కాదు "

మిస్టర్ జేమ్స్ మ్యాకినన్ ( James Mackinon ) తన బృహత్తర పాండిత్యంతో కూడిన గ్రంథమయిన ' ఫ్రమ్ క్రైస్ట్ టు కాన్‌స్టంటైన్ ' ( From Christ to Constantine ) లో ఆ చింతనాపరుల గురించి ఎంతో విపులంగా పేర్కొన్నారు. ఆయన వివరణ ప్రకారం ఈ

---

**అధః సూచికలు**

**27.** ఎందుకంటే కొంచెం పరిశీలించినట్లయితే రోమన్ కేథొలిక్ చర్చికి చెందిన ఈ ఆధారం ఏమాత్రం పటిష్ఠమైనది కాదని విదితమవుతుంది. ఎందుకంటే ఉంగరంలో ఏ విషయమయితే చెక్కబడుతుందో అది ఉంగరంతో బాహిర సామీప్యాన్ని కలిగియున్నప్పటికీ అది ఉంగరానికి పూర్తిగా విడిగా ఉన్న ప్రత్యేక వస్తువు. ఈ కారణంగానే ఏ వ్యక్తీ ఉంగరాన్ని ఒక లేఖనంగా పేర్కొనడు, అలాగే లేఖనాన్ని ఉంగరంగా పేర్కొనడు. అయితే అందుకు విరుద్ధంగా క్రైస్తవ మతం 'కుమారుడు' గా పిలువబడే దేవుని అస్తిత్వాంశం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క అస్తిత్వంలో మిళితమయిన తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను ' దేవుడు ' అని పేర్కొంటుంది. అలాగే దేవుడు మానవుడయిపోయాడని పేర్కొంటుంది. అదేవిధంగా ఒక అద్దంలో ఒకవేళ జైద్ అనే వ్యక్తి యొక్క ప్రతిబింబం కనిపిస్తున్నట్లయితే అది అద్దానికి పూర్తిగా భిన్నమైన ఒక వస్తువు. అందుకే ఏ వ్యక్తీ అద్దాన్ని ' జైద్ ' అని పేర్కొనడు. అలాగే జైద్ ను ' అద్దం ' అని పేర్కొనడు. అయితే అందుకు విరుద్ధంగా క్రైస్తవ మతంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను దేవునిగా మరియు దేవుడిని మానవుడిగా పేర్కొనడం జరుగుతుంది. కనుక ఈ ఉదాహరణ ఏవిధంగానూ ' దైవత్వం మానవుని అస్తిత్వంలో మిళితమవడానికి సంబంధించిన విశ్వాసం ' కొరకు ఉపమానంగా సరిపోలదు.

సిద్ధాంతానికి చెందిన మొట్టమొదటి నాయకుడు పాల్ ఆఫ్ సమూటా [28] ( Paul of Samosata ) మరియు లూసియన్ [29] ( Lucian ) లు. మిస్టర్ మ్యాకినన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇద్దరి సిద్ధాంతం ఇది : ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] సృష్టించబడిన జీవి. అయితే ఇద్దరి సిద్ధాంతాలలో వ్యత్యాసం ఏమిటంటే పాల్ దృష్టిలో ఆయన కేవలం ఒక మానవుడు మాత్రమే. ఆయనలో దేవుని యొక్క అభౌతికమైన బుద్ధి వ్యక్తమయింది. ఇక లూసియన్ మరియు ఆయన యొక్క చింతనాధార ప్రకారం ఆయన ఒక దివ్యమైన అస్తిత్వాన్ని కలిగినవారు. ఆయనను దేవుడు నాస్తిత్వం నుంచి ఉనికిలోకి తీసుకురావడం జరిగింది. ఆయనలో దేవుని బుద్ధి తన వ్యక్తిగత రూపంలో వచ్చేసింది. కనుక దివ్యత్వం ఆయన శరీరంలో మిళితమవుతున్న సమయంలో ఆయన మానవ శరీరాన్ని ప్రదర్శిస్తూ ఉన్నారు. కానీ ఆయన ఆత్మ మాత్రం మానవుని ఆత్మ కాదు. ఆయన యొక్క బాధ్యత 'తండ్రి' యొక్క సందేశాన్ని చేరవేయడమే. కానీ ఆయన దేవుడూ కారు. అలాగే ఆయన అనాదిగా మరియు శాశ్వతంగా [30] అస్తిత్వాన్నీ కలిగియుండలేదు "

---

**అధః సూచికలు**

**28.** అల్లామహ్ ఇబ్నె హజమ్ (ర.అ) ఇతడి పేరును ' బోలసుష్మ్‌షాతీ ' అని పేర్కొన్నారు. ( అల్ మలల్ వన్నహ్ల్, పేజీ : 48, సంపుటి : 1 ) . ఈ వ్యక్తి క్రీ.శ. 260 నుంచి క్రీ.శ. 262 వరకు అన్‌తాకియహ్ యొక్క బతరీక్ గా ఉన్నాడు. ( చూడండి : బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 398, సంపుటి : 17 )

**29.** లూసియన్ ( క్రీ.శ. 313 లో మరణం ) క్రైస్తవులకు చెందిన ప్రసిద్ధ పండితుడు. ఇతడు తన జీవితమంతా సన్యాసిగానే జీవించాడు. ఇతడి సిద్ధాంతాలు పాల్ ఆఫ్ సమోస్టా మరియు ఆర్యూస్ ల సిద్ధాంతాలకు మధ్యస్థాయిలో ఉన్నాయి. ఇతడు సమోస్టాలో జన్మించాడు. కానీ తన జీవితంలో ఎక్కువ కాలం అన్‌తాకియహ్ లో గడిపాడు.

( బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 420, సంపుటి: 14, 'లూసియన్ ' అనే వ్యాసం )

**30.** From Christ to Constantine, London, 1936



ఈ విధంగా పాల్ అయితే ఏకంగా దైవత్వం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో మిళితమవడమనే విశ్వాసాన్నే నిరాకరించేశారు. ఆయన ఇలా పేర్కొన్నారు: " ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క అస్తిత్వంలో దైవత్వం మిళితమవడమంటే అర్థం కేవలం ఆయనకు దేవుని తరఫు నుంచి ఒక ప్రత్యేకమైన బుద్ధి ప్రసాదించబడింది." ఇక లూసియన్ దైవత్వం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో మిళితమవడమనే విశ్వాసాన్నయితే నిరాకరించలేదు. ఆయన దేవుని యొక్క జ్ఞానమనే గుణం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంలో మిళితమయిన విషయాన్ని అంగీకరించారు. అయితే ఆ విధంగా మిళితమవడమనేది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను దేవునిగా, సృష్టికర్తగా, అనాదిగా ఉన్నవానిగా మరియు శాశ్వతునిగా మార్చివేసే రీతిలో జరగలేదు. ఆ విధంగా మిళితమయిన తర్వాత కూడా దేవుడు సృష్టికర్తగానే ఉన్నాడు మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆయనచే సృష్టించబడిన జీవిగానే ఉన్నారు.

పాల్ మరియు లూసియన్ ల సిద్ధాంతాల ద్వారానే ప్రభావితుడయి క్రీస్తుశకం నాల్గవ శతాబ్దంలో ప్రసిద్ధ చింతనాపరుడయిన ఆర్యూస్ ( Arius ) తన కాలానికి చెందిన చర్చికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో పోరాడి సమస్త క్రైస్తవ ప్రపంచంలో ఒక భూకంపాన్ని సృష్టించాడు. ఆయన యొక్క సిద్ధాంతాల సారాంశం మ్యాకినన్ మాటల్లో క్రింద పేర్కొనబడింది:

" ఆర్యూస్ అత్యధికంగా ప్రాధాన్యమిచ్చిన విషయమేమిటంటే కేవలం దేవుడు మాత్రమే అనాదిగా ఉన్నవాడు మరియు శాశ్వతుడు. ఆయనకు ఎవరూ సహచరులు లేరు. ఆయనే కుమారుడిని సృష్టించాడు. ఆ కుమారుడు అంతకుముందు లేడు. కనుక కుమారుడు శాశ్వతుడూ కాడు, దేవుడు శాశ్వతంగా 'తండ్రి' గా లేడు. ఎందుకంటే ఒకానొక కాలంలో 'కుమారుడు' లేడు. కుమారుడు తండ్రికి భిన్నంగా ఒక ప్రత్యేకమైన అస్తిత్వాన్ని కలిగియున్నాడు. అతడి విషయంలో మార్పులు సంభవించేందుకు అవకాశముంది. కుమారుడు నిజమైన అర్థంలో 'దేవుడు' కాడు. అయితే కుమారునిలో ' సంపూర్ణుడు' అవడానికి సంబంధించిన సామర్థ్యమున్నది. అలాగే అతడు ఒక సంపూర్ణ జీవి. ఏవిధంగానయితే బుద్ధి అనేది ఒక సజీవ మానవునిలో ఉంటుందో అదేవిధంగా ఆయన దృష్టిలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] రెండవ స్థాయి దైవత్వాన్ని కలిగియున్నారు. ఆయనను ' పాక్షిక దేవుడు ' ( Demi-god ) అని భావించవచ్చు. అనగా ఆయన దైవత్వం మరియు మానవత్వానికి సంబంధించిన గుణాలను కలిగియుంటారు. కానీ అత్యున్నత అర్థంలో

ఆయన దేవుడు కారు [31] ”

ఈ విధంగా ఆయన దృష్టిలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క స్థాయి క్రింద పేర్కొనబడిన విధంగా ఉంది:

“ దేవుని తర్వాతి స్థాయిని కలిగియున్నట్టిది నీవు మాత్రమే. విషయం సంక్షిప్తంగా ఇదే”

ఏ కాలంలోనయితే ఆర్యూస్ ఈ సిద్ధాంతాలను పేర్కొన్నాడు ఆ కాలంలో ముఖ్యంగా ప్రాచ్య ప్రపంచానికి చెందిన చర్చిలలో అతడికి అసాధారణ రీతిలో ప్రసిద్ధి లభించింది. చివరకు అతడు స్వయంగా ఈ విధంగా ప్రకటించాడు: “ అన్ని ప్రాచ్య చర్చిలు నా సహవాసులు”

కానీ అలెగ్జాండ్రియా మరియు అన్‌తాకియహ్ కు చెందిన కేంద్ర చర్చిలపై అలెగ్జాండర్ మరియు అత్‌హానీషీస్ మొదలయినవారు ప్రాబల్యాన్ని కలిగియుండేవారు. వారు ఈ సమస్య ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క దైవత్వానికి లేదా దేవుని అస్తిత్వం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ అస్తిత్వంలో మిళితమవడానికి సంబంధించిన విశ్వాసం యొక్క భావానికి ఏవిధంగానయినా భంగం కలిగించే రీతిలో పరిష్కరించబడడాన్ని ఎంతమాత్రం ఆమోదించేవారు కాదు. కాన్‌స్టంటైన్ రాజు క్రీ.శ. 325 లో నేకియహ్ అనే ప్రాంతంలో ఒక కౌన్సిల్ ను ఏర్పాటు చేసినప్పుడు అందులో ఆర్యూస్ యొక్క విశ్వాసాలు తీవ్రస్థాయిలో ఖండించబడడమే కాకుండా ఆర్యూస్ దేశ బహిష్కరణ శిక్షకు గురయ్యాడు కూడా.

## పాలీసియన్ వర్గం

ఆ తర్వాత క్రీస్తుశకం ఐదవ శతాబ్దంలో పాలీసియన్ వర్గం ( Paulicians ) ఉనికిలోకి వచ్చింది. అది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] విషయంలో ఒక మధ్యస్థ స్థాయి అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ వర్గానికి చెందినవారు ఈ విధంగా పేర్కొన్నారు: “ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దేవుడు కారు, ఒక దైవదూత. ఆయనను దేవుడు భూమండలం మీదికి పంపడం

**అథః సూచికలు**

**31.** From Christ to Constantine, London, 1936



జరిగింది, తద్వారా ప్రపంచాన్ని సంస్కరించేందుకు. అందుకే ఆయన మర్యమ్ (అ) గర్భం ద్వారా ఒక మానవ రూపాన్ని స్వీకరించి పుట్టారు. అయితే దేవుడు ఆయనకు ఒక ప్రత్యేకమైన ఔన్నత్యాన్ని ప్రసాదించిన కారణంగా ‘ దేవుని కుమారుడు’ అని పిలువబడ్డారు.” ఈ వర్గం యొక్క ప్రభావాలు ఎక్కువగా ఆసియా ప్రాంతంలో, ఆర్మేనియా ప్రాంతాలలో కొనసాగాయి. [32] కానీ దానికి జనసామాన్యంలో ఆమోదం లభించలేదు. ఎందుకంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఒక దైవదూత అనేందుకు గాను ఏ ఉల్లేఖనాపరమైన ఆధారమూ లేదు.

## నస్తూరీ వర్గం

ఆ తర్వాత క్రీస్తుశకం ఐదవ శతాబ్దం మధ్యభాగంలో నస్తూరీ వర్గం ఉనికిలోకి వచ్చింది. దానికి నాయకుడు నస్తూరియూస్ ( క్రీ.శ. 451 లో మరణం ). అతడు ఈ సమస్యను పరిష్కరించేందుకై ఒక క్రొత్త తత్వాన్ని పేర్కొన్నాడు. అదేమిటంటే దేవుని అస్తిత్వం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క అస్తిత్వంలో విలీనమవడమనే విశ్వాసానికి సంబంధించిన సంక్లిష్టతలన్నీ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను ఒక మానవునిగా పేర్కొని ఆయన కొరకు రెండు రకాల అస్తిత్వాలను, అనగా ఒకటి ‘మానవత్వం’ మరియు రెండు ‘ దైవత్వం’ అనే వాటిని ఆపాదించడం వల్ల ఏర్పడ్డాయి. నస్తూరియస్ ఈ విధంగా పేర్కొన్నాడు: “ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దేవుడు అనే విషయమూ సరియైనదే, మానవుడు అనే విషయమూ సరియైనదే. కానీ ఆయన యొక్క వ్యక్తిత్వంలో ‘దైవత్వం’ మరియు ‘మానవత్వం’ అనేవి మిళితమయి ఉండేవనే విషయం మాత్రం ఆమోదయోగ్యం కాదు. వాస్తవమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క అస్తిత్వం రెండు వ్యక్తిత్వాల సమ్మేళనం. ఒకటి ‘ కుమారుడు ’ మరియు రెండు ‘క్రీస్తు’. ఒకటి ‘దేవుని కుమారుడు’ అనే వ్యక్తిత్వం మరియు రెండవది ‘ మానవ కుమారుడు’ అనే అస్తిత్వం. ‘ కుమారుడు ’ కేవల దైవం ’ అయితే ‘ క్రీస్తు ’ కేవల మానవుడు’.”

**అథః సూచికలు**

**32.** ఈ వర్గానికి చెందిన మరిన్ని సిద్ధాంతాల కొరకు చూడండి : “ ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా, పేజీ : 397, సంపుటి : 17, ‘ పాలీషినిస్ ’ వ్యాసం.

రోమన్ కేథొలిక్ చర్చి యొక్క ఫార్ములా ఈ విధంగా ఉంది: " ఒక వ్యక్తిత్వంలో రెండు అస్తిత్వాలు ".. అయితే దీనికి విరుద్ధంగా నస్తూరియస్ యొక్క ఫార్ములా ఈ విధంగా ఉంది: "రెండు వ్యక్తిత్వాలు మరియు రెండు అస్తిత్వాలు ". కనుక క్రీ.శ. **431** లో అఫస్ అనే ప్రాంతంలో అన్ని చర్చీలతో కూడిన ఒక కౌన్సిల్ లో అతడి సిద్ధాంతాలు తీవ్రస్థాయిలో ఖండించబడి రద్దు చేయబడ్డాయి, తిరస్కరించబడ్డాయి. అలాగే దాని ఫలితంగానే అతడికి దేశ బహిష్కరణ శిక్ష విధించబడింది. అలాగే అతడి అనుయాయులను ' ధర్మంలో క్రొత్త విషయాలను కల్పించిన భ్రష్టులు' గా ముద్రవేయడం జరిగింది. అయినప్పటికీ ఈ వర్గం ఇప్పటికీ ఉనికిలో ఉంది. దానికి వ్యతిరేకంగా ఏ నేరమయితే మోపడం జరిగిందో దాని సారాంశాన్ని డాక్టర్ బేతూన్ బేకర్ ( Bethune-Baker ) క్రింద పేర్కొనబడిన పదాలలో ఈ విధంగా వివరిస్తారు:

" ఈ వర్గం మన దేవుని యొక్క దైవత్వం మరియు మానవత్వం అనే అస్తిత్వాల మధ్య ఎంతగా వ్యత్యాసాన్ని ఏర్పరచడం జరిగిందంటే దాని కారణంగా ఆయన రెండు ప్రత్యేక అస్తిత్వాలుగా మారిపోవడం జరిగింది.............. అది దేవుని వాక్కును ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు మరియు ' దేవుని కుమారుడిని మానవుని కుమారుడికి భిన్నంగా ఉన్న ప్రత్యేక వ్యక్తిత్వంగా తీర్మానించింది [33] "

## యాఖూబియహ్ వర్గం

ఆ తర్వాత క్రీస్తుశకం ఆరవ శతాబ్దంలో యాఖూబియహ్ వర్గం ( Jacobite church ) ఉనికిలోకి వచ్చింది. దాని ప్రభావాలు ఇప్పటివరకు సిరియా మరియు ఇరాక్‌లలో మిగిలియున్నాయి. దాని నాయకుడు ' యాఖూబ్ బర్‌జఆనీ ( Jacabus Baradaeus ) . ఇతడి సిద్ధాంతం

**అథః సూచికలు**

**33.** చివరి కాలానికి చెందిన కొంతమంది సత్యశోధకులు, ఉదాహరణకు బేతూన్ బేకర్ మొదలయినవార అభిప్రాయమేమిటంటే దాని పట్ల ఈ ఆరోపణ పూర్తిగా నిరాధారమైనది. దాని సిద్ధాంతాలను సరియైన రీతిలో అర్థం చేసుకోవడం జరగలేదు. కానీ ప్రొఫెసర్ మార్స్ రేల్టన్ మొదలయినవారు దానిని ఖండించి అఫస్ కౌన్సిల్ యొక్క నిర్ణయానికి మద్దతు పలికారు. చూడండి : Studies in Christian Doctrine P. 102



ఆర్యూస్ మరియు నస్తూరియస్ వర్గం రెండింటి సిద్ధాంతాలకూ పూర్తిగా విరుద్ధంగా ఉంది. నస్తూరీ వర్గానికి చెందినవారు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఉనికిలో రెండు అస్తిత్వాలతో పాటు 'రెండు వ్యక్తిత్వాలను' పేర్కొన్నారు. యాఖూబియహ్ వర్గానికి చెందినవారు ఇలా పేర్కొన్నారు: " ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఒక వ్యక్తి మాత్రమే కాదు. ఆయనలో ' అస్తిత్వం' సైతం ఒకటి మాత్రమే ఉండేది --- అది దైవత్వం. ఆయన కేవలం దేవుడు మాత్రమే, మనకు ఆయన మానవ రూపంలో కనిపించినప్పటికీ. ఈ విధంగా ది వరల్డ్ ఫ్యామిలీ ఎన్‌సైక్లోపేడియా లో ఈ వర్గానికి చెందిన సిద్ధాంతం ఈ విధంగా పేర్కొనబడింది:

" వారు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] లో దైవత్వం మరియు మానవత్వం అనే అస్తిత్వాలు ఏవిధంగా మిళితమయిపోయాయంటే అవి కేవలం ఒకే ఒక్క సత్తు గా మారిపోయాయి [34] అని పేర్కొంటారు. "

ఈ సిద్ధాంతాన్ని యాఖూబ్ బర్‌జఆనీ మాత్రమే కాకుండా పలు ఇతర వర్గాలు సైతం స్వీకరించాయి. ఇటువంటి వర్గాలను ' మోనోఫిసైట్ వర్గాలు " ( Monophysites ) అని పేర్కొంటారు. క్రీస్తుశకం ఏడవ శతాబ్దం వరకు ఈ వర్గాలు [35] ఎంతగానో ప్రబలియుండేవి.

## ఆఖరి వివరణ

పైన పేర్కొనబడిన చర్చ ద్వారా స్పష్టమవుతున్న విషయమేమిటంటే దేవుని అస్తిత్వం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శరీరంలో విలీనమవడానికి సంబంధించిన విశ్వాసానికి సంబంధించి వివరణను అందజేసేందుకు మరియు దానిని బుద్ధికి ఆమోదయోగ్యమైనదిగా మలిచేందుకై వివిధ క్రైస్తవ చింతనాపరులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ వాటిలో ప్రతి ప్రయత్నమూ కేంద్ర రోమన్ కేథొలిక్ చర్చి యొక్క విశ్వాసాలను వ్యతిరేకిస్తూ చేయబడినదనే విషయాన్ని మీరు గమనించారు. కనుక స్వయంగా కేంద్ర చర్చికి చెందిన బాధ్యులు దానిని ధర్మంలో

**అథః సూచికలు**

**34.** ది వరల్డ్ ఫ్యామిలీ ఎన్‌సైక్లోపేడియా, పేజీ : **2638**, సంపుటి : **10**, క్రీ.శ. **1957** లో న్యూయార్క్ లో ప్రచురితం.

క్రొత్త విషయాన్ని కల్పించే ప్రయత్నంగా తీర్మానించింది. ఇక అసలు ప్రశ్నకు సమాధానం విషయానికొస్తే దాని విషయంలో మత మౌలికవాదులు ఈ విధంగా పేర్కొంటారు: “ వాస్తవానికి దేవుని అస్తిత్వం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శరీరంలో విలీనమవడానికి సంబంధించిన విశ్వాసం అనేది ఒక నిగూఢ రహస్యం. దానిని విశ్వసించడం తప్పనిసరి. కానీ దానిని అర్థం చేసుకోవడం అసాధ్యం ” ( చూడండి : బ్రిటానికా ఎన్సైక్లోపేడియా )

కానీ ఈ విషయం సవ్యమైన బుద్ధిని కలిగియున్న ఏ వ్యక్తికీ ఆమోదయోగ్యం కాదు. అందుకే ఆఖరి కాలంలో దేవుని అస్తిత్వం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంలో విలీనమవడానికి సంబంధించిన విశ్వాసాన్ని బుద్ధికి అనుగుణమైనదిగా నిరూపించేందుకై మరొక వివరణ అందజేయబడింది. ఆ వివరణ యొక్క ప్రత్యేకత ఏమిటంటే అందులో సరిగ్గా రోమన్ కేథొలిక్ విశ్వాసానికి మద్దతు తెలుపబడింది. అలాగే దానిని యథాతథంగా ఉంచేందుకు ప్రయత్నించడం జరిగింది. ఆ వివరణను కొందరు ప్రాచీన చింతనాపరులు సైతం అందజేసినప్పటికీ దానిని ప్రొఫెసర్ మార్స్ రేల్టన్ ఎంతో విపులంగా, స్పష్టంగా పేర్కొన్నారు. ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ దేవుని అస్తిత్వం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంలో విలీనమవడానికి సంబంధించి రోమన్ కేథొలిక్ చర్చి ఏవిధంగానయితే విశ్వసిస్తుందో దానిని చక్కగా

అథః సూచికలు

**35.** అది ఇస్లాం ప్రారంభ కాలం. ఆ కాలంలో ఈ వర్గాలు సమస్త క్రైస్తవ ప్రపంచంలో ప్రధాన చర్చనీయాంశంగా ఉండేవి. వాటి కారణంగా సిరియా మొదలయిన దేశాలలో అలజడులు చోటుచేసుకునేవి. ( చూడండి : బ్రిటానికా, పేజీ : 720, సంపుటి : 15, )

దీనినిబట్టి విదితమయ్యే విషయమేమిటంటే పవిత్ర ఖుర్ఆన్ తన క్రింద పేర్కొనబడిన ఆదేశంలో బహుశా ఈ వర్గాల గురించే సూచించియుంటుంది :

“ లఖద్ కఫరల్లజీన ఖాలూ ఇన్నల్లాహ హువల్ మసీహుబ్న మర్యమ్ ”

తర్జుమా : “ నిస్సందేహంగా ‘మర్యమ్ కుమారుడయిన మసీహ్ యే అల్లాహ్’ అని పలికేవారు అవిశ్వాసులు ”



అర్థం చేసుకోవచ్చు. ఎప్పుడయితే తొలి మానవుడిని ( ఆదమ్ (అ) ) దేవుని పోలినవానిగా జేసి పుట్టించడం జరిగిందో [36] అప్పుడే దీని కొరకు మార్గం సుగమం చేయబడిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. దీనికి స్పష్టమైన అర్థం ఏమిటంటే దేవునిలో అనాదిగా మానవత్వానికి సంబంధించిన ఒక అంశం ఉండినది. ఆ మానవ అంశనే ఆదమ్ సంతతి సృష్టితం యొక్క మూసలో అసంపూర్ణ రీతిలో ప్రతిఫలింపజేయడం జరిగింది. కనుక నిజమైన మానవత్వం దేవుని యొక్క మానవత్వమే. అయితే కేవల మానవత్వం అనేది మానవునిలో ఉంటుందనేది వేరే విషయం. ఎందుకంటే అతడు ఒక జీవి మరియు అసంపూర్ణ మానవత్వాన్ని కలిగియుంటాడు. అది ఎన్నటికీ దేవుని రూపాన్ని పొందజాలదు, అందులో ఎంతకాలం పాటు దైవత్వం నెలకొనియున్నప్పటికీ.

కనుక దేవుడు ఎప్పుడయితే మానవుడిగా మారాడో అప్పుడు ఆయన ఏ మానవత్వాన్నయితే ప్రదర్శించాడో అది సృష్టించబడిన జీవి అయిన కేవల మానవుని మానవత్వం, అనగా మనలో ఉండే మానవత్వం కాదు. అది నిజమైన మానవత్వం, అనగా కేవలం దేవునిలో మాత్రమే ఉండే మానవత్వం. దానిని పోలి మనం పుట్టించబడ్డాము....... ఏదిఏమయినా దీని నుంచి వెలువడే అర్థం ఏమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవత్వం మనం మన అస్తిత్వంలో అనుభూతి చెందే మానవత్వం కాదు. అది దేవుని యొక్క మానవత్వం. అది ఏవిధంగానయితే సృష్టికర్త తనచే సృష్టించబడినవానికి భిన్నంగా ఉంటాడో [37] అదేరీతిలో మనలో ఉండే మానవత్వానికి భిన్నంగా ఉంది.”

సారాంశమేమిటంటే ఈ వివరణ దృష్ట్యా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఒకే వ్యక్తిత్వంలో ‘ దైవత్వం ’ మరియు ‘ మానవత్వం ’ అనే రెండు సత్యాలూ చేరియుండేవి. కానీ ఆయనలో ఉండిన మానవత్వం సైతం దేవునికి చెందిన మానవత్వమే గానీ మానవునికి చెందిన మానవత్వం కాదు. కనుక రెండూ ఒకే సమయంలో ఆయనలో చేరియుండే విషయంలో ఎట్టి

అథః సూచికలు

**36.** ఇక్కడ మార్స్ రేల్టన్ బైబిల్‌లోని ఏ వాక్యంలోనయితే “ దేవుడు మానవుడిని తన స్వరూపమున సృజించెను’ ( ఆదికాండము, 1 : 27 ) అని పేర్కొనబడినదో ఆ వాక్యం వైపుకు సూచిస్తున్నారు.

**37.** Studies in Christian Doctrine PP. 133, 144

సందేహమూ లేదు”

ఇదీ ప్రొఫెసర్ మార్స్ రేల్టన్ దృష్టిలో అన్నిటికంటే సముచితమైన, బుద్ధికి ఆమోదయోగ్యమైన, ఫలితాత్మకమైన మరియు అభ్యంతరాలకు తావివ్వని వివరణ. అలాగే ఈ వివరణ ద్వారా కేథొలిక్ విశ్వాసానికీ ఎటువంటి భంగమూ వాటిల్లదు.

కానీ ఈ వివరణ సైతం ఎంతవరకు సత్యమో పరిశీలకులు అర్థం చేసుకోగలరు.[38]

**అథః సూచికలు**

**38.** ఈ వివరణకు ఆధారం ఒకానొక ఊహాత్మక ప్రతిపాదన. ఆ ఊహాత్మక ప్రతిపాదన ఇది: దేవునిలో అనాదిగా సంపూర్ణ మానవత్వం ఉండినది. అయితే ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే ఈ “ దేవునిలో ఉండే మానవత్వం ” అంటే ఏమిటి? అందులో సైతం ఆకలిదప్పులు, సుఖదుఃఖాలు, మనం కలిగియుండే మానవ సంబంధిత బలహీనతలు సైతం ఉన్నాయా? లేవా?” ఒకవేళ ఈ బలహీనతలు అందులో సైతం ఉండే పక్షంలో దానికి అర్థం ఈ విధంగా ఉంటుంది: (అల్లాహ్ మన్నించుగాక) ‘దేవునికి సైతం ఆకలిదప్పులు ఉంటాయి. ఆయనకు సైతం సుఖదుఃఖాలు అంటుతాయి. ఆయనలో సైతం వినాశనానికి సంబంధించిన బలహీనతలు ఉంటాయి.’ విస్పష్టమైన రీతిలో ఇది పూర్తిగా తప్పుడు విషయం. రోమన్ కేథొలిక్ చర్చి సైతం ఈ విశ్వాసాన్ని కలిగియుండదు. ఒకవేళ “ దేవునిలో ఉండే మానవత్వం ” ఇటువంటి బలహీనతలన్నింటికీ అతీతమయిన పక్షంలో ప్రశ్న ఏమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] లో ఇటువంటి బలహీనతలన్నీ ఎందుకు ఉండేవి? ఆయనకు ఆకలిదప్పులు ఎందుకు కలిగేవి ? ఆయనకు దుఃఖం ఎందుకు కలిగేది? ఆయన ( క్రైస్తవులు భావిస్తున్నట్లుగా ) శిలువ మీద వేలాడుతూ ఎందుకు బాధతో అరిచేవారు? మార్స్ రేల్టన్ ఉవాచ ప్రకారం ఆయనలో ఉండిన మానవత్వం మనలో ఉండే మానవత్వం వంటిది కాదు గదా ! ఆయనలో ‘దేవునిలో ఉండే మానవత్వం’ , అనగా ఇటువంటి అన్నిరకాల బలహీనతలకూ అతీతంగా, పవిత్రంగా ఉండే మానవత్వం ఉండినది కదా!

అలాగే ఈ వివరణలో మానవుడిని దేవుని పోలిన సృష్టితంగా చేసి పుట్టించడానికి సంబంధించి విచిత్రమైన అర్థం ఈ విధంగా చెప్పబడింది: ‘దేవునిలో ముందు నుంచే మానవత్వానికి సంబంధించిన ఒక అంశ ఉండినది. ఆ అంశానికి చెందిన ఒక ఛాయ మానవునిలో చేర్చబడింది.’

**( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )**



# శిలువ విశ్వాసం ( Crucifixion )

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] విషయంలో క్రైస్తవ మతం యొక్క రెండవ విశ్వాసం ఏమిటంటే ఆయనను యూదులు పిలాతు ఆదేశంతో శిలువ పైకి ఎక్కించారు. దానితో ఆయన మరణం సంభవించింది. ఈ విశ్వాసం విషయంలో గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే క్రైస్తవులకు చెందిన అత్యధిక వర్గాల దృష్టిలో శిలువ శిక్ష దేవునిగా పరిగణించబడే, ‘కుమారుడు’ అని పిలువబడే దేవుని అస్తిత్వపు అంశకు విధించబడలేదు. ఆ ‘కుమారుడు’ గా పిలువబడే దేవుని అస్తిత్వపు అంశ యొక్క మానవ వ్యక్తీకరణ, అనగా తన మానవ స్థాయి రీత్యా దేవుడు కానటువంటి, కేవలం సృష్టితము [39] అయిన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు, శిలువ శిక్ష విధించబడింది.

**( 38 వ అథః సూచిక తరువాయి భాగం )**

వాస్తవానికి ‘ఆదికాండము’ లో పేర్కొనబడిన పదాలు దైవం తరపున అవతరించినవే అయిన పక్షంలో అందుకు అర్థం ఏమవుతుందంటే దేవుడు మానవుడికి జ్ఞానాన్నీ, చైతన్యాన్ని ప్రసాదించాడు. అతడికి మంచీచెడులకు సంబంధించిన విచక్షణా జ్ఞానాన్ని ప్రసాదించాడు. స్వయంగా కేథొలిక్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితులు ప్రాచీన కాలం నుంచి ఈ వాక్యానికి ఈ అర్థాన్నే పేర్కొంటూవచ్చారు. సెయింట్ ఆగస్టైన్ తన ప్రసిద్ధ గ్రంథమయిన ‘ ది సిటీ ఆఫ్ గాడ్ ’ లో 12 వ సంపుటిలో 23 వ అధ్యాయంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఆ తర్వాత దేవుడు మానవుడిని తనను పోలి సృష్టించాడు. ఎందుకంటే బుద్ధి మరియు అవగాహన నిబిడీకృతం గావించబడినట్టి ఒక ఆత్మను మానవుని కొరకు సృష్టించాడు, తద్వారా అది భువికి సంబంధించినదయి ఉండాలనేది మరియు ఇవి ప్రసాదించబడని సముద్రంలోని జీవరాశులన్నింటికంటే ఉత్తమమైనదయి ఉండాలనేది ఆయన అభిమతం. ”

( ఆగస్టైన్, పేజీ : 205, సంపుటి : 2 )

**39.** ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు శిలువ శిక్ష విధించబడడానికి సంబంధించిన వృత్తాంతం ప్రస్తుతం వాడుకలో ఉన్న బైబిల్ లోని నాలుగు సువార్తలలోనూ పేర్కొనబడి ఉంది.

**( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )**

ఇంతకు ముందే ‘ దేవుడికి శిలువ శిక్ష విధించబడింది’ అనే విశ్వాసం కేవలం ‘ పేట్రిపషీన్’ వర్గానికి చెందినదనే విషయం పేర్కొనబడింది.

## పవిత్ర శిలువ

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిలువ శిక్ష విధించబడ్డారనే విశ్వాసం కారణంగానే శిలువ గుర్తు ( + ) క్రైస్తవుల దృష్టిలో ఎంతో ప్రాముఖ్యతను కలిగియుంటుంది. కనుక దాని గురించి క్లుప్తంగా ఇక్కడ పేర్కొనడం ఆసక్తికరమైనదని భావిస్తున్నాము. క్రీస్తుశకం నాల్గవ శతాబ్దం వరకు ఈ గుర్తుకు ఎటువంటి సామూహిక ప్రాముఖ్యతా ప్రాప్తం కాలేదు. కాన్స్టంటైన్ రాజు

**( 39 వ అథః సూచిక తరువాయి భాగం )**

కానీ ఖుర్ఆన్ ఈ విషయాన్ని తీవ్రస్థాయిలో ఖండించి ఈ విధంగా పేర్కొన్నది : “ అది వాస్తవానికి ఒక అపోహ మాత్రమే. వాస్తవానికి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] సజీవంగా ఆకాశాల పైకి లేపుకోబడ్డారు.” పవిత్ర ఖుర్ఆన్ ప్రకటన యొక్క సంపూర్ణ ధృవీకరణ గురించి మీరు ఈ పీఠిక యొక్క రెండవ అధ్యాయాన్ని చదివినప్పుడు మాత్రమే అర్థమవుతుంది. అలాగే పాఠకులచే చదవబడుతున్న ‘ సత్య ప్రకటన ’ అనే ఈ గ్రంథం యొక్క మొదటి మరియు రెండవ అధ్యాయాలలో ప్రస్తుతం వాడుకలో ఉన్న సువార్తల వాస్తవికత వెల్లడవుతుంది. ఇక్కడ కేవలం మానవుని జ్ఞానాభివృద్ధితో పాటు ఖుర్ఆన్ యొక్క యాథార్థ్యం స్వయంగా వెల్లడవుతూపోతోంది. కొన్ని శతాబ్దాల క్రితం ‘బర్నాబాస్’ అనే సువార్త కనుగొనబడింది. అందులో బర్నాబాస్ ఎంతో స్పష్టమైన రీతిలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిలువపైకి ఎక్కించబడలేదని, ఆయన స్థానంలో ఇస్కరియోతు యూదా శిలువ శిక్షకు గురవడం జరిగిందని పేర్కొనడం జరిగింది. మేము పాఠకులచే చదవబడుతున్న ‘ సత్య ప్రకటన ’ అనే ఈ గ్రంథం యొక్క ఆఖరి అధ్యాయంలో ‘ శుభవార్త ’ అనే మకుటం క్రింద పేర్కొనబడిన ఒక పటిష్ఠమైన అథఃసూచికలో ఆ ‘బర్నాబాస్’ యొక్క సువార్తకు సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలను పేర్కొని దాని వాస్తవికత గురించి చర్చించడం జరిగింది. ఆ సువార్త గురించి క్రైస్తవులు ‘ అది ఒక ముస్లిం యొక్క రచన’ అని పేర్కొంటూ వచ్చారు. కానీ ఇటీవలే

**( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )**



విషయంలో ప్రసిద్ధమైన ఉల్లేఖనం ఈ విధంగా ఉంది : ‘క్రీ.శ. 312 లో కాన్స్టంటైన్ రాజు ఒకానొక ప్రత్యర్థితో యుద్ధం చేస్తున్న సమయంలో ( బహుశా కలలో) ఆకాశంలో శిలువ గుర్తును చూశాడు. ఆ తర్వాత క్రీ.శ. 326 మే నెలలో అతడి తల్లి సెయింట్ హెలీనా కు ఎక్కడి నుంచో ఒక శిలువ లభించింది. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు ఆ శిలువ మీదే ( క్రైస్తవుల విశ్వాసం ప్రకారం ) ఎక్కించడం జరిగిందని ప్రజలు భావించారు. ( ఆ గాథ స్మరణలో క్రైస్తవులు ప్రతి ఏటా మే 3 వ తేదీన ఒక ఉత్సవాన్ని జరుపుతారు. దాని పేరు ‘ శిలువ ఆవిష్కరణ ’. ఆ తర్వాతి నుంచి శిలువ గుర్తు క్రైస్తవానికి సంబంధించిన చిహ్నంగా ( Symbol ) ఉమారిపోయింది. క్రైస్తవులు తమ ప్రతి సభ ప్రారంభం మరియు ముగింపు సమయంలో ఈ గుర్తును ఉపయోగించసాగారు. ప్రసిద్ధ క్రైస్తవ పండితుడయిన టర్టూలీన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ప్రతి ప్రయాణం సమయంలో, బస చేసిన సమయంలో, రాకపోకల సమయంలో,

**( 39 వ అథః సూచిక తరువాయి భాగం )**

మరొక సువార్త ప్రతి కనుగొనబడింది. అది పేతురు వైపుకు ఆపాదించబడింది. అందులో అతి స్పష్టమైన రీతిలో ఈ విధంగా పేర్కొనబడి ఉంది: “ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు శిలువ శిక్ష విధించబడడానికి కొంచెం ముందు ఆయన ఆకాశాల పైకి లేపుకోబడ్డారు.” ‘పేతురు సువార్త’ యొక్క ఈ వాక్యాన్ని హల్మీన్ స్ట్రీటర్ తన ప్రసిద్ధ గ్రంథమయిన ‘ నాలుగు సువార్తలు’ ( The Four Gospels ) ( పేజీ : 5, క్రీ.శ. 1961 లో మెక్మిలన్ న్యూయార్క్ చే ప్రచురితం) లో ఉల్లేఖించారు. అయితే ఈ వాక్యంలో ‘ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] అనగా ఆయన యొక్క దైవత్వపు అస్తిత్వం’ అని ఆయన వివరణను అందజేశారు. కానీ పేతురు సువార్తలో ఈ విషయానికి సంబంధించి ఆధారమేదీ లేదు. ఇంకా చెప్పాలంటే దానికి విరుద్ధమైన ఆధారం పేర్కొనబడింది. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆకాశం పైకి లేపుకోబడడాన్ని సూచించేందుకై కర్మణి వాక్యం ( Passive Voice ) ఉపయోగించబడింది. స్వయంగా స్ట్రీటర్ “ ఆయన పైకి లేపుకోబడ్డారు ” అని పేర్కొన్నారు. దీనినిబట్టి ఆయనను లేపుకున్నది మరొకరు అనే విషయం విదితమవుతుంది. విస్పష్టమైన విషయమేమిటంటే ఆ విధంగా ఆకాశం పైకి ఆరోహణ గావించినది దేవుడు అయిన పక్షంలో “ ఆయన పైకి వెళ్ళిపోయారు” అని పేర్కొనబడి ఉండేది. ఎందుకంటే దేవుడిని ఎవరూ పైకి లేపజాలరు.

పాదరక్షలు విప్పుతున్న సమయంలో, స్నానం చేసే సమయంలో, అన్నం తినే సమయంలో, దీపాలు వెలిగించే సమయంలో, నిద్రించే సమయంలో, కూర్చునే సమయంలో, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి చలనంలోనూ, నిశ్చలంగా ఉన్న సమయంలోనూ మేము మా కనుబొమలపై శిలువ గుర్తును వేసుకుంటాము.[40]

క్రైస్తవ మతంలో శిలువ పవిత్రమైనదిగా భావించబడడానికి గల కారణమేమిటి? వాస్తవానికి శిలువ అనేది క్రైస్తవుల విశ్వాసం ప్రకారం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కష్టపడడానికి కారణభూతమయినది కదా! ఈ ప్రశ్నకు సమాధానం మాకు ఏ క్రైస్తవ పండితుని రచనలోనూ లభించలేదు. బహుశా శిలువ పవిత్రమైనదిగా భావించబడడానికి కారణం " పాపపరిహారం" అనే విశ్వాసం కావచ్చుననిపిస్తోంది. క్రైస్తవుల విశ్వాసం ప్రకారం శిలువ అనేది మానవుల పాపాలు క్షమించబడడానికి కారణభూతమయినది గనుక వారు దానిని గౌరవిస్తారు.

## పునరుత్థానం పట్ల విశ్వాసం ( Resurrection )

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] విషయంలో క్రైస్తవ మతం యొక్క మూడవ విశ్వాసం ఈ విధంగా ఉంది : ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిలువ మీద చనిపోయిన తర్వాత, సమాధిలో ఖననం చేయబడిన తర్వాత మూడవ రోజున తిరిగి సజీవునిగా లేచారు, తన శిష్యులకు కొన్ని విషయాల గురించి ఉపదేశించిన తర్వాత ఆకాశం పైకి దివ్యారోహణం గావించారు.

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] చనిపోయిన తర్వాత తిరిగి బ్రతికిలేవడానికి సంబంధించిన సంఘటన సైతం ప్రస్తుత సువార్తలలో విపులంగా పేర్కొనబడింది. పాఠకులచే చదవబడుతున్న ' సత్య ప్రకటన ' అనే ఈ గ్రంథం యొక్క మూల రచయిత అయిన హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర.అ) గారు ఈ గ్రంథానికి మాతృక అయిన ' ఇజ్హారుల్ హఖ్' అనే గ్రంథంలో ఈ సంఘటన ప్రామాణికం కాదని, నిరాధారమైనదని, విరుద్ధమైనదని

అథః సూచికలు

**40.** శిలువ కు సంబంధించిన ఈ చరిత్ర ' బ్రిటానికా ఎన్సైక్లోపీడియా, పేజీ : 753, సంపుటి: 6, ' క్రాస్ ' (శిలువ) అనే వ్యాసం నుంచి స్వీకరించబడింది.



ఎక్కడెక్కడయితే నిరూపించారో అక్కడే ఈ విశ్వాసానికి సంబంధించిన వివరాలన్నీ కూడా పేర్కొనబడియున్నాయి. కనుక ఇక్కడ ఈ విశ్వాసం గురించి విపులమైన చర్చ అనవసరం.

## పాపపరిహారం పట్ల విశ్వాసం ( The Atonement )

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] విషయంలో క్రైస్తవ మతం యొక్క నాల్గవ మరియు ఆఖరి విశ్వాసం " పాప పరిహారం ". ఈ విశ్వాసాన్ని పూర్తిగా విపులంగా అర్థం చేసుకోవడం ఎన్నో కారణాల రీత్యా అవసరం. మొదటిది ఏమిటంటే మిస్టర్ డానియల్ విల్సన్ ఉవాచ[41] ప్రకారం ఈ విశ్వాసమే క్రైస్తవ మతానికి ప్రాణం. అలాగే అది అన్నింటికంటే ఎక్కువ ప్రాధాన్యత గలది. ఇంతకుముందు మేము ఎన్ని క్రైస్తవ విశ్వాసాల గురించయితే పేర్కొన్నామో వాటిని వాస్తవానికి ఈ విశ్వాసానికి ఉపోద్ఘాతంగా భావించాలి. రెండవ కారణమేమిటంటే ఈ విశ్వాసమే తన సంక్లిష్టత దృష్ట్యా ముఖ్యంగా క్రైస్తవేతర ప్రపంచంలో చాలా తక్కువగా అర్థం చేసుకోబడింది. మూడవ కారణమేమిటంటే దీనిని పూర్తి స్థాయిలో అర్థం చేసుకోని కారణంగా రెండు చెడుగులు జనించాయి. ఒకటి ఏమిటంటే కనీసం మన దేశంలో క్రైస్తవ మత ప్రచారకులు ఈ విశ్వాసాన్ని తమ ఇష్టానుసారం వివరించారు.[42] దాని పట్ల అవగాహన లేనివారు వాస్తవికతను ఎరుగని కారణంగా పలు అపార్థాలకు లోనయ్యారు. రెండవది ఏమిటంటే ఎవరయితే క్రైస్తవ మత ఖండన కొరకు రచించేందుకు పూనుకున్నారో వారిలో కొంతమంది అసలు ఈ విశ్వాసానికి ఎంతమాత్రం వర్తించని అభ్యంతరాలను వ్యక్తం చేశారు. తత్ఫలితంగా ఆ అభ్యంతరాలు సత్యవాక్కుకు సరయిన రీతిలో ప్రాతినిధ్యం వహించలేకపోయాయి. కనుక మేము క్రింద ఈ విశ్వాసం గురించి విపులంగా పేర్కొంటాము,

అథః సూచికలు

**41.** Danial Wilson, Evidences of Christianity V. II. P. 53 Londan lS3U

**42.** ఉదాహరణ కొరకు పాస్టర్ గోల్డ్ సేక్ గారు రచించిన , పంజాబ్ రీజెన్స్ సొసైటీ లాహోర్ నుంచి క్రీ.శ. 1958 లో ప్రచురించబడిన ' అల్ కఫ్ఫారహ్ ' ( పాప పరిహారం) అనే పుస్తకాన్ని అధ్యయనం చేయగలరు.

తద్వారా విషయాన్ని అర్థం చేసుకోవడంలో ఎటువంటి సందేహానికీ ఆస్కారముండదు.

బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా లో " పాపపరిహారపు విశ్వాసం " గురించి సంక్షిప్త వ్యాఖ్యానం క్రింది పదాల ద్వారా పేర్కొనబడింది:

" క్రైస్తవ విశ్వాస సంబంధిత జ్ఞానంలో " పాప పరిహారం " అనగా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] అర్పించిన బలి. ఆ బలి కారణంగా ఒక పాపాత్ముడు ఒక్కసారిగా దేవుని కారుణ్యానికి దగ్గరయిపోతాడు. ఈ విశ్వాసానికి రెండు ఊహాత్మక ప్రతిపాదనలు ప్రాతిపదికలుగా ఉన్నాయి. ఒకటి ఏమిటంటే ఆదమ్ యొక్క పాపం కారణంగా మానవుడు దేవుని కారుణ్యానికి దూరమయిపోయాడు. రెండవది ఏమిటంటే దేవుని యొక్క వాక్కు అనే గుణం ( కుమారుడు ) మానవుడిని తిరిగి దేవుని కారుణ్యానికి దగ్గర చేసేందుకే [43] మానవుని శరీరంలో మిళితమయింది."

చూసేందుకు ఇది ఒక సంక్షిప్త విషయంగా కనబడుతుంది. కానీ వాస్తవానికి దాని వెనుక చారిత్రక మరియు సైద్ధాంతిక ఊహాత్మక ప్రతిపాదనల ఒక సుదీర్ఘ పరంపర ఉన్నది. దానిని అర్థం చేసుకోకుండా ఈ పాపపరిహారపు విశ్వాసం యొక్క నిజమైన అర్థాన్ని అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. ఆ ఊహాత్మక ప్రతిపాదనలను మేము సంఖ్యలవారీగా క్రింద పేర్కొంటున్నాము.[44]

**1.** ఈ విశ్వాసానికి సంబంధించి మొదటి ఊహాత్మక ప్రతిపాదన ఈ విధంగా ఉంది: ఎప్పుడయితే తొలి మానవుడు, అనగా హజ్‌రత్ ఆదమ్ (అ.స) సృష్టించబడ్డారో అప్పుడు ఆయనకు

---

**అధః సూచికలు**

**43.** బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 651, సంపుటి : 2 , " Atonement " అనే వ్యాసం

**44.** మా దృష్టిలో పాపపరిహారపు విశ్వాసానికి సంబంధించిన నేపథ్యమంతటినీ అన్నింటికంటే ఎక్కువ స్పష్టంగా సెయింట్ ఆగస్టైన్ తన ప్రసిద్ధ గ్రంథమయిన " The Enchiridion" లో పేర్కొన్నారు. మేము ఈ విశ్వాసం గురించి వ్యాఖ్యానించే సమయంలో ఎక్కువగా ఈ పుస్తకం నుంచే ఉల్లేఖిస్తాము. అయితే ఆగస్టైన్ యొక్క వాక్యాలు ఎంతో సుదీర్ఘంగా ఉంటాయి. కనుక మేము ప్రతిచోటా వాటిని ఉల్లేఖించే బదులు ఆధారాలను పేర్కొనడంతో సరిపుచ్చుతాము. ఎక్కడయితే ఇతర గ్రంథాల ద్వారా సహాయం తీసుకోబడిందో అక్కడ దానికి సంబంధించిన ఆధారం వెంటనే పేర్కొనబడింది.



అన్నిరకాల సౌఖ్యాలూ ప్రసాదించబడ్డాయి. ఆయనపై అప్పుడు ఏ ఆంక్షలూ విధించబడలేదు. అయితే ఆయనకు గోధుమ ను తినరాదనే ఆంక్ష విధించబడింది. ఆ సమయంలో ఆయనలో సంకల్పశక్తి పూర్తి స్థాయిలో నిబిడీకృతం గావించబడింది. ఆ సంకల్పశక్తి ద్వారా ఆయన ఒకవేళ తలచుకుంటే దేవుని ఆజ్ఞను పాటించేవారు, లేదా తలచుకుంటే దానికి విరుద్ధంగానూ నడుచుకోగలరు.[45]

**2.** దైవప్రవక్త హజ్‌రత్ ఆదమ్ (అ) (ఆదాము) ఆ సంకల్పశక్తిని తప్పుడు రీతిలో వినియోగించారు. ఆయన నిషిద్ధ వృక్ష ఫలాన్ని తిని ఒక మహా పాపకార్యానికి పాల్పడ్డారు. ఆ పాపం చూసేందుకు మామూలు పాపంగా కనిపించవచ్చు. కానీ వాస్తవానికి వాసి (Quality) మరియు రాసి (Quantity) రీత్యా ఎంతో తీవ్రస్థాయిని కలిగినట్టిది. వాసి రీత్యా ఎందుకంటే మొదటి కారణమేమిటంటే హజ్‌రత్ ఆదమ్ (అ) కొరకు దైవాజ్ఞను పాటించడమనేది ఎంతో సులభతరం. ఆయనకు స్వర్గంలో తినదగిన పదార్థాలలో దేనినయినా తినే స్వేచ్ఛ ప్రసాదించబడింది. ఆయనపై కేవలం ఒకే ఒక ఆంక్ష విధించబడింది. దానిని నెరవేర్చడం ఎంతో సులభం. అంతేగాకుండా ఆ సమయం వరకు మానవుడిని పాపకార్యం వైపుకు ప్రేరేపించే దురాశ, మనోకాంక్ష వంటివి లేవు. అందుకే గోధుమ వృక్షానికి దూరంగా ఉండడం ఆయన కొరకు క్లిష్టతరం కాదు. అలాగే ఆజ్ఞను పాటించడం ఎంత సులభతరంగా ఉంటే దానికి విరుద్ధంగా వ్యవహరించడం అంతటి తీవ్రస్థాయి తప్పుగా పరిగణించబడుతుంది. రెండవ కారణమేమిటంటే అది ' విధేయత ' కు బదులు 'అవిధేయత' కు కారణభూతమయిన మానవుని యొక్క మొట్టమొదటి పాపమది. అంతకు ముందు వరకు మానవుడు ఎటువంటి అవిధేయతకూ పాల్పడడం జరగలేదు. ఏవిధంగానయితే 'విధేయత' అనేది సమస్త పుణ్యాలకూ మూలమో అదేవిధంగా ' అవిధేయత ' అనేది సమస్త పాపాలకూ ప్రాతిపదిక. హజ్‌రత్ ఆదమ్ (అ) యొక్క పాపం ఆ 'ప్రాతిపదిక' ను ఏర్పరచింది.[46]

అంతేగాకుండా ఈ పాపకార్యం పరిమాణం రీత్యానూ ఎంతో తీవ్రమైనది. ఎందుకంటే

---

**అధః సూచికలు**

**45.** ఆగస్టైన్ : ' ది సిటీ ఆఫ్ గాడ్ ' , పుస్తకం సంఖ్య : 14, అధ్యాయం సంఖ్య : 11, పేజీ: 255, సంపుటి : 2

**46.** Augustine, The Enchiridion XLV PP. C84 V. I

ఆ ఒక్క పాపకార్యంలో ఎన్నో పాపకార్యాలు ఇమిడియున్నాయి. దాని కారణంగా అది పాపకార్యాల సముచ్ఛయంగా మారిపోయింది. సెయింట్ ఆగస్టైన్ ఈ విషయం గురించి వ్యాఖ్యానిస్తూ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" మానవుని యొక్క ఆ ఒక్క పాపంలో ఎన్నో పాపాలు చేరియున్నాయి. ఎందుకంటే మొదటి విషయం అందులో అహంకారం ఇమిడియున్నది. ఎందుకంటే మానవుడు దేవుని అధీనంలో ఉండడానికి బదులు స్వయంగా తన స్వీయనిర్ణయాధికారంతో ఉండడాన్ని ఇష్టపడ్డాడు. రెండవది అది అవిశ్వాసం మరియు దేవుని ఔన్నత్యానికి భంగం కలిగించే పాపకార్యం కూడా. ఎందుకంటే మానవుడు దేవుని పట్ల నమ్మకముంచలేదు. మూడవ విషయమేమిటంటే అది హత్య కూడా. ఎందుకంటే ఆ పాపం ద్వారా మానవుడు తనను తాను ' మృత్యువు ' కు యోగ్యునిగా మలచుకున్నాడు. ఇక నాల్గవ విషయమేమిటంటే అది ఆత్మిక వ్యభిచారంగా కూడా పరిగణించబడుతుంది. ఎందుకంటే పాము యొక్క మార్గభ్రష్టత్వానికి గురిచేసే ప్రలోభపరిచే మాటలను (ధృవీకరిస్తూ) నమ్మడం వల్ల మానవుని ఆత్మ యొక్క స్వచ్ఛత మంటగలిసిపోయింది. ఇక ఐదవ విషయమేమిటంటే అది దొంగతనంగా కూడా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఏ ఆహారాన్నయితే తాకడం ఆయన కొరకు నిషిద్ధమో దానిని ఆయన వినియోగించడం జరిగింది. ఆరవ విషయమేమిటంటే అందులో దురాశ కూడా చేరియున్నది. ఎందుకంటే ఎన్ని వస్తువులయితే మానవుని కొరకు సరిపోతాయో వాటికి మించినదానిని మానవుడు కోరుకున్నాడు. సత్యమయిన విషయమేమిటంటే మీరు ఏ పాపం యొక్క వాస్తవికతనయినా ఒకసారి పరిశీలించినట్లయితే దానికి చెందిన ఒక అంశ ఈ పాపంలో సైతం కనబడుతుంది. [47]"

**3.** దైవప్రవక్త హజ్రత్ ఆదమ్ (అ) (ఆదాము) యొక్క పాపకార్యం ఎంతో తీవ్రమైనదయిన కారణంగా దానికి చెందిన రెండు ప్రభావాలు ఏర్పడ్డాయి. ఒకటి ఏమిటంటే ఆ పాపానికి గాను శిక్షగా హజ్రత్ ఆదమ్ (అ) " శాశ్వత మృత్యువు " లేదా " శాశ్వత శిక్ష " కు యోగ్యులుగా మారారు. ఎందుకంటే అల్లాహ్ (దేవుడు) " నిషిద్ధ వృక్షాన్ని" చూపించి ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**అధః సూచికలు**

**47.** Augustine, The Enchiridion XLV PP. C84 V. I



" ఏ రోజయితే నీవు అందులో నుంచి తిన్నావో ఆ రోజునే నీవు మరణించినావు"

( ఆదికాండము, 2 : 17 )

రెండవ ప్రభావమేమిటంటే హజ్రత్ ఆదమ్ (అ) కు ఏ సంకలశక్తి ( Free will) ఏ అయితే ప్రసాదించబడిందో అది ఆయన నుంచి వెనక్కు తీసుకోబడింది. మొదట ఆయనకు తాను తలచుకుంటే మంచి పని చేసే లేదా చెడ్డపని చేసే శక్తి ఆయనకు ప్రసాదించబడింది. కానీ ఆయన ఆ శక్తిని తప్పుడు రీతిలో వినియోగించారు గనుక ఇప్పుడు ఆ శక్తి ఆయన నుంచి వెనక్కు తీసుకోబడింది. ఆగస్టైన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఎప్పుడయితే మానవుడు తన స్వేచ్ఛాయుత సంకల్పశక్తిని ఉపయోగించి పాపానికి పాల్పడడం జరిగిందో అప్పుడు పాపం అతడిపై విజయం సాధించిన కారణంగా అతడి సంకల్పశక్తికి సంబధించిన స్వాతంత్ర్యం అతడిలో అంతరింపజేయబడింది. ఎందుకంటే " ఏ వ్యక్తయితే దేని ప్రాబల్యానికి లోనయ్యాడో అతడు దానికి బానిస. ఇది పేతురు యొక్క నిర్ణయం.[48] .... కనుక మానవుడు పాపం నుంచి విముక్తుడయి పుణ్యానికి బానిస కావడం మొదలుపెట్టనంతవరకు [49] అతడికి మంచిపని చేసే స్వేచ్ఛ ప్రాప్తం కాజాలదు. "

కనుక మానవుడు తన పాపం యొక్క ఖైదు నుంచి విముక్తుడయ్యేంత వరకు అతడి సంకల్ప స్వేచ్ఛ అంతరింపజేయబడింది. ఇప్పుడు అతడు పాపం చేసే విషయంలోనయితే స్వతంత్రుడు. కానీ మంచి పని చేసే విషయంలో స్వతంత్రుడు కాడు.

ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే దేవుడు ఒక్క పాపానికి గాను శిక్షను విధిస్తూ మానవుడిని ఇతర పాపాలలో ఎందుకు నిమగ్నం కావించాడు? ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ సెయింట్

**అధః సూచికలు**

**48.** ఇది పేతురు వ్రాసిన రెండవ పత్రిక లో 2 : 19 వైపుకు సూచన

**49.** The Eacheridion XXX P. 675 V. I ఆగస్టైన్ దాదాపుగా ఇదే విషయాన్ని తన ' ది సిటీ ఆఫ్ గాడ్ ' అనే పుస్తకంలో 2 వ సంపుటి యొక్క 255 వ మరియు 256 వ పేజీలలో పేర్కొన్నారు.

థామస్ ఎక్వినాస్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ వాస్తవానికి పాపానికి గాను నిజమైన శిక్ష ఏమిటంటే దేవుడు తన కారుణ్యాన్ని మానవుని నుంచి వెనక్కు తీసుకున్నాడు. ఆ శిక్ష పూర్తిగా బుద్ధికి ఆమోదయోగ్యమైనది, సముచితమైనది. కానీ దేవుని కారుణ్యం తొలగిపోవడంతో పాటు మానవునిలో మరిన్ని పాపకార్యాలకు పాల్పడే భావనలు ఏర్పడ్డాయి. కనుక ఒక పాపం ద్వారా ఎన్నో పాపకార్యాలలో కూరుకుపోవడమనేది వాస్తవానికి ఆ మొదటి పాపం యొక్క ఆవశ్యక పర్యవసానం. అది వెలువడక తప్పింది కాదు. [50] ”

**4.** పాపకార్యానికి పాల్పడిన తర్వాత హజ్రత్ ఆదమ్ (అ) మరియు హజ్రత్ హవ్వా (అ) ల సంకల్పశక్తికి సంబంధించిన స్వేచ్ఛ అంతరించిపోయింది. దీనికి అర్థమేమిటంటే వారు మంచి పని చేసే విషయంలో స్వతంత్రులు కారు. కానీ పాపం చేసే విషయంలో వారు స్వతంత్రులు. కనుక వారి స్వభావంలో పాపం యొక్క అంశ చేరిపోయింది. మరొకవిధంగా చెప్పాలంటే వారి పాపం వారి స్వభావంగా మారిపోయింది. ఆ పాపాన్ని బైబిల్ పరిభాషలో ‘ మూలపాపం’ ( The Original Sin ) అని పేర్కొంటారు.

**5.** వారిద్దరి తర్వాత ఎంతమంది మానవులయితే పుట్టారో, ఇక ముందు పుడతారో వారందరూ వారి సంతతిగానే పుట్టారు మరియు పుడతారు. కనుక ఆ ‘ మూలపాపం ’ మానవులందరిలోనూ ప్రవేశించింది. సెయింట్ ఆగస్టైన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ విషయమేమిటంటే మూలపాపం ద్వారా కళంకితులయిన మానవులందరూ ఆదాము (హజ్రత్ ఆదమ్ (అ) ) ద్వారా మరియు ఆయనను పాపకార్యంలో నిమగ్నం కావించిన మరియు ఆదాము ( హజ్రత్ ఆదమ్ (అ) ) తో పాటు శిక్షకు పాత్రురాలయిన [51] మహిళ ద్వారా జన్మించారు”

అధః సూచికలు

**50.** Aquinas, The Summa Theologica Q. 87. Art. 2. P. 710 V. II

**51.** Augustine. The Encheridion. XXVI P. 673. V I



కనుక ఇప్పుడు ప్రపంచంలో ఏ మానవుడయితే పుడతాడో అతడు తన తల్లి కడుపు నుంచి పాపాత్ముడిగానే పుడతాడు. ఎందుకంటే అతడి తల్లిదండ్రుల మూలపాపం అతడి ప్రకృతిలో చేరిపోతుంది. ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే తల్లిదండ్రులు పాపం చేస్తే పిల్లలు వారి కారణంగా పాపాత్ములెలా అవగలరు? ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ప్రసిద్ధ నాయకుడు జాన్ కాల్విన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ మనం ఆదాము యొక్క పాపం కారణంగా దేవుని శిక్షకు పాత్రులయ్యామని పేర్కొనబడినప్పుడు దానికి అర్థం మనం స్వయంగా పాపరహితులమని, స్వచ్ఛమైనవారమని, ఆదాము యొక్క నేరం మనపై ఊరికే అలా మోపబడిందని కాదు......... వాస్తవానికి మనం ఆదాము నుంచి కేవలం ‘ శిక్ష ’ ను వారసత్వంగా పొందలేదు. అసలు విషయమేమిటంటే మనలో పాపానికి సంబంధించిన ఒకానొక రుగ్మత ఇమిడియున్నది. అది ఆదాము ద్వారా మనకు సంక్రమించినది. అలాగే ఆ పాపం కారణంగా మనం పూర్తిగా న్యాయమైన రీతిలో శిక్షకు అర్హులము. అదేవిధంగా పాలు త్రాగే పిల్లలు సైతం తమ తల్లి గర్భం నుంచే ఈ శిక్షకు యోగ్యతను కలిగి పుడతారు. ఆ శిక్ష స్వయంగా వారి లోపం మరియు తప్పు కారణంగా విధించబడుతుందే గానీ మరే ఇతర వ్యక్తి యొక్క తప్పు కారణంగా కాదు. [52] ”

ప్రసిద్ధ రోమన్ కేథొలిక్ పండితుడు మరియు తత్త్వవేత్త అయిన థామస్ ఎక్వినాస్ మరొక ఉదాహరణ ద్వారా ఈ విషయాన్ని స్పష్టపరుస్తూ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ మన తల్లిదండ్రుల పాపం కారణంగా ‘మూలపాపం’ వారి సంతతికి సైతం సంక్రమించింది. దానికి సంబంధించిన ఉదాహరణ ఏమిటంటే వాస్తవానికి పాపకార్యానికి ఆత్మ పాల్పడుతుంది. కానీ తర్వాత ఆ పాపం శరీరం యొక్క అవయవాల వైపుకు మళ్ళుతుంది. [53] ”

అధః సూచికలు

**52.** Calvin Instit bk. u. ch. i. See. 8, as quoted by the Britanica, P. 633 V. 4. " CALVIN "

**53.** The Summa Theologica Q. 81. Art. 3. P. 669 V. II

6. మానవ సంతతి సమస్తం " మూలపాపంలో" కూరుకుపోయారు. ఆ మూలపాపమే సమస్త ఇతర పాపాలకు మూలం. కనుక తమ తల్లిదండ్రుల వలె ఈ మానవులు సైతం తన సంకల్పశక్తికి సంబంధించిన స్వాతంత్ర్యానికి దూరమయిపోయారు. ఆ విధంగా వారు ఒకరితర్వాత మరొకరుగా పాపకార్యాలలో నిమగ్నులయిపోయారు. చివరకు వారిపై 'మూలపాపం' మాత్రమే కాకుండా ఆ 'మూలపాపం' కారణంగా వారు స్వయంగా పాల్పడిన [54] ఇతర పాపకార్యాల భారం సైతం వారిపై మోపబడింది.

7. పైన పేర్కొనబడిన పాపాల కారణంగా సమస్త మానవ సంతతి తమ తల్లిదండ్రుల వలె ఒకవైపు శాశ్వతశిక్షకు యోగ్యులుగా మారారు, మరొకవైపు తమ సంకల్పశక్తికి సంబంధించిన స్వాతంత్ర్యాన్ని కోల్పోయారు. కనుక వారు ముక్తిని మరియు మన్నింపును పొందేందుకు మార్గమేదీ లేకుండాపోయింది. ఎందుకంటే ఆ పాపాల నుంచి విముక్తి మంచి పనులు చేయడం వల్ల లభిస్తుంది. కానీ సంకల్పశక్తి యొక్క స్వేచ్ఛను కోల్పోయిన కారణంగా వారిని శిక్ష నుంచి ముక్తిని ప్రసాదించగల [55] మంచి పనులు చేసే శక్తిని కోల్పోయారు.

8. మానవులు ఈ ఆపద నుంచి ముక్తిని పొందేందుకై ఒక మార్గం దేవుడు వారిని కరుణించి వారిని క్షమించివేయడం. కానీ అది కూడా సాధ్యం కాదు. ఎందుకంటే దేవుడు ' న్యాయవంతుడు'. కనుక ఆయన తన ఎప్పటికీ మార్చజాలని నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించడు. ఆదికాండము యొక్క ఆధారం ద్వారా దేవుడు ' మూలపాపానికి' గాను ' మృత్యువు' ను శిక్షగా నిర్ణయించాడు. కనుక ఇప్పుడు ఆయన మృత్యువు అనే శిక్షను విధించకుండా మానవులను క్షమించివేసినట్లయితే అది ఆయన యొక్క న్యాయమనే నియమానికి విరుద్ధమవుతుంది.[56]

**అథః సూచికలు**

**54.** Augustine. The Exchiridion XXVII P. 673 V. I

**55.** పైన పేర్కొనబడిన ఆధారమే. అధ్యాయం : 30, పేజీ : 675, సంపుటి : 1

**56.** చూడండి : ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా, పేజీలు : 561, 562. సంపుటి 12 Atonement 'పాపపరిహారము' అనే వ్యాసం



9. మరొకవైపు అల్లాహ్ (దేవుడు) 'కరుణామయుడు' కూడా. ఆయన తన దాసులను అటువంటి స్థితిలో విడచిపెట్టలేడు కూడా. కనుక ఆయన తన దాసులను కరుణించడానికి మరియు తన న్యాయమనే నియమానికి విరుద్ధమూ కానటువంటి విధానాన్ని అవలంబించాడు. ఆ విధానం ప్రకారం దాసులను న్యాయపరంగా విముక్తిని ప్రసాదించేందుకై మానవుడు ఒక్కమారు శిక్షను అనుభవించి స్వయంగా చనిపోవాలి, ఆ తర్వాత తిరిగి బ్రతికి లేవాలి, తద్వారా మరణించడానికి ముందు మూలపాపం కారణంగా వారిలో అంతరించిపోయిన సంకల్పశక్తి యొక్క స్వేచ్ఛ రెండవ పర్యాయం జీవితంలో అతడికి ప్రాప్తమయి అతడు మూలపాపం యొక్క భారం నుంచి విముక్తిని పొంది స్వేచ్ఛగా మంచిపనులు చేయగలగాలి.[57]

10. కానీ ప్రపంచంలోని మానవులందరికీ ఒకసారి మృత్యువును ప్రసాదించి తిరిగి బ్రతికింపజేయడం కూడా ప్రకృతి నియమానికి విరుద్ధం. కనుక స్వయంగా ఆ మూలపాపానికి అతీతుడయి మానవులందరి పాపభారాన్ని మోసే వ్యక్తి ఒకరు కావాలి. ఆ వ్యక్తికి దేవుడు ఒకసారి మృత్యువు అనే శిక్షను విధించి తిరిగి బ్రతికించి లేపాలి. అలాగే ఆ శిక్ష మానవులందరి కొరకు సరిపోవాలి. ఆ తర్వాత మానవులందరూ మూలపాపం నుంచి విముక్తిని పొందాలి.

ఈ మహోన్నత లక్ష్యం కొరకు దేవుడు స్వయంగా తన ' కుమారుడిని' ఎంపిక చేశాడు. ఆయన తన కుమారునికి మానవ శరీరంలో ప్రపంచంలోకి పంపాడు. ఆ 'కుమారుడు' ఆ బలిని సమర్పించడం జరిగింది, అనగా స్వయంగా శిలువపై ఎక్కించబడి చనిపోయాడు. ఆయన మృత్యువు మానవులందరి కొరకు 'పరిహారం' గా మారిపోయింది.[58] దాని కారణంగా మానవులందరి మూలపాపం క్షమించివేయబడడం మాత్రమే కాకుండా వారు మూలపాపం కారణంగా ఎన్ని పాపకార్యాలకయితే పాల్పడ్డారో అవన్నీ కూడా క్షమించివేయబడ్డాయి.[59] ఆ తర్వాత ఆ కుమారుడే

**అథః సూచికలు**

**57.** ఆగస్టైన్ : ది సిటీ ఆఫ్ గాడ్, పేజీలు 255, 256, సంపుటి : 2, పుస్తకం సంఖ్య : 14, అధ్యాయం సంఖ్య : 11

**58.** ఆగస్టైన్ : ది సిటీ ఆఫ్ గాడ్, పేజీలు 255, 256, సంపుటి : 2, పుస్తకం సంఖ్య : 14, అధ్యాయం సంఖ్య : 11

**59.** The Enchiridion L P. 687 V I

మూడు రోజుల తర్వాత తిరిగి బ్రతికి లేవడం జరిగింది. ఆ కారణంగా మానవులందరికీ సరిక్రొత్త జీవితం లభించింది. ఆ క్రొత్త జీవితంలో వారు సంకల్పశక్తికి సంబంధించిన స్వేచ్ఛను పొందారు. ఒకవేళ వారు తమ సంకల్పశక్తిని పుణ్యకార్యాల కొరకు ఉపయోగించిన పక్షంలో పుణ్యఫలాన్ని పొందుతారు. ఒకవేళ వారు దానిని చెడ్డ కార్యాల కొరకు ఉపయోగించిన పక్షంలో చెడ్డకార్యాల స్థితిని బట్టి శిక్షకు గురవుతారు.[60]

**11.** కానీ ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క ఆ బలి అర్పించడమనేది కేవలం ఆయనను విశ్వసించే మరియు ఆయన బోధనల ప్రకారం ఆచరించే వ్యక్తి కొరకు మాత్రమే. అలాగే ఆ విశ్వాసానికి చిహ్నం ' బాప్తీస్మము '[61] అనే ఆచారాన్ని పాటించడం. బాప్తీస్మము తీసుకోవడానికి భావం కూడా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] మానవులందరి పాపాలకు బదులుగా పరిహారంగా బలి అర్పించారనే విషయాన్ని బాప్తీస్మం తీసుకునే వ్యక్తి విశ్వసించడమే. కనుక ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] మాధ్యమంగా ఆ వ్యక్తి బాప్తీస్మము తీసుకోవడమనేది అతడి మృత్యువు మరియు రెండవ జీవితానికి ప్రతిక్షేపణగా పరిగణించబడుతుంది. కనుక ఏ వ్యక్తయితే బాప్తీస్మము తీసుకుంటాడో అతడి మూలపాపం క్షమించివేయబడుతుంది. అలాగే అతడికి సరిక్రొత్త సంకల్పస్వేచ్ఛ ప్రసాదించబడుతుంది. ఇక ఏ వ్యక్తయితే బాప్తీస్మము తీసుకోడో అతడి మూలపాపం అలాగే నిలచియుంటుంది. దాని కారణంగా అతడు శాశ్వత శిక్షకు పాత్రుడవుతాడు.

ఈ కారణంగానే ఎక్వినాస్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఏ పిల్లలయితే బాప్తీస్మము తీసుకోవడానికి ముందే మరణించారో వారిలో మూలపాపం అలాగే నిలిచియుండే కారణంగా వారు ఎన్నడూ దేవుని రాజ్యాన్ని చూడలేరు[62] "

అథః సూచికలు

**60.** Ibid, 60 ch L P 698, V . I

**61.** ఇన్‌షాఅల్లాహ్ ఈ విషయానికి సంబంధించిన వివరణ మున్ముందు పేర్కొనబడుతుంది.

**62.** Aquinas, The Summa Theologica 87. 5 P. 711 V. II



**12.** ఎవరయితే ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] రాకడకు ముందే మరణించారో వారు సైతం ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ను విశ్వసించారో లేదో చూడడం జరుగుతుంది. ఒకవేళ వారు విశ్వసించియున్న పక్షంలో ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క మృత్యువు వారి కొరకు సైతం పరిహారమవుతుంది మరియు వారు సైతం ముక్తిని పొందుతారు, లేకుంటే లేదు.[63]

**13.** ఇంతకుముందే పేర్కొన్నట్లుగా ఎవరయితే ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ను విశ్వసించి బాప్తీస్మము తీసుకున్నారో వారి కొరకు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] పరిహారమవడమంటే ఇక ఇప్పుడు వారు ఎన్ని పాపాలు చేసినప్పటికీ వారు శిక్షించబడరు అని అర్థం కాదు. దానికి నిజమైన అర్థమేమిటంటే వారిని శాశ్వత శిక్షకు గురిచేసే మూలపాపం వారి విషయంలో క్షమించివేయబడింది. అలాగే ఆ మూలపాపం కారణంగా ఉనికిలోకి వచ్చిన ఇతర పాపాలన్నీ కూడా క్షమించివేయబడ్డాయి. కానీ వారికి ఇప్పుడు ఒక క్రొత్త జీవితం లభించింది. ఆ క్రొత్త జీవితంలో వారు స్వతంత్రమైన సంకల్పశక్తిని పొందారు. ఒకవేళ వారు ఆ సంకల్పశక్తిని తప్పుడు రీతిలో ఉపయోగిస్తే ఎటువంటి పాపానికయితే వారు పాల్పడతారో అటువంటి శిక్షకు వారు పాత్రులవుతారు. ఒకవేళ బాప్తీస్మము తీసుకున్న తర్వాత వారిని విశ్వాసం నుంచి తప్పించివేసే పాపానికి వారు పాల్పడిన పక్షంలో వారు తిరిగి శాశ్వత శిక్షకు పాత్రులవుతాఉ. అలాగే ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క పరిహారం వారి కొరకు ఉపయోగపడదు. కనుక చర్చి ఎవరినయితే 'కాపట్యం' (Schism) లేదా 'కల్పిత ఆచారం' (Heresy) అనే ఆరోపణలతో బహిష్కరిస్తుందో వారు శాశ్వత శిక్షకు పాత్రులవుతారు.[64]

ఒకవేళ వారు ఏదయినా మామూలు పాపానికి పాల్పడియున్న పక్షంలో వారు తాత్కాలికంగా కొంతకాలం వరకు విశ్వాసులను పాపాల నుంచి పరిశుద్ధులు గావించేందుకై ఉద్దేశించబడిన నరకం యొక్క భాగంలోకి వెళ్తారు. ఆ భాగం పేరు ' ముతహ్హర్ ' (Purgatory) . వారు అక్కడ

అథః సూచికలు

**63.** Aquinas, On Original Sin Ch. XXXI P. 611 V. I

**64.** Augustine. The Exchiridion LXVII P. 631 . V. I

కొంతకాలం ఉన్న తర్వాత తిరిగి స్వర్గంలోకి పంపివేయబడతారు.[65]

కొంతమంది క్రైస్తవ పండితులు ఈ విధంగా పేర్కొంటారు: “ కేవలం ‘ అవిశ్వాసం’ మాత్రమే కాదు, పెద్ద పాపాలు సైతం మానవుడిని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పరిహారం నుంచి వేరుచేసివేస్తాయి. దానితో అతడు శాశ్వత శిక్షకు పాత్రుడవుతాడు. సెయింట్ ఆగస్టైన్ ఈ విషయానికి సంబంధించి ఒక పెద్ద గ్రంథాన్ని రచించారు మరియు Enchiridion అనే పుస్తకంలో ఆయన పేర్కొన్న పలు విషయాల ద్వారా ఆయన ఈ అభిప్రాయం వైపుకే మొగ్గు చూపారనే విషయం విదితమవుతుంది.

## ఈ విశ్వాసాన్ని ( పాపపరిహారం అనే విశ్వాసాన్ని) నిరాకరించినవారు

ఇదీ పాపపరిహారం అనే విశ్వాసం యొక్క వాస్తవికత.[66] క్రైస్తవులలో అత్యధికులు ప్రారంభం నుంచే ఈ విశ్వాసాన్ని క్రైస్తవ మతానికి పునాదిగా భావిస్తూవచ్చారు. అయినప్పటికీ చర్చి చరిత్రలో

**అథః సూచికలు**

**65.** The Ench. ch. LXIX P. 699 V. I

**66.** ‘పాపపరిహారం’ అనే విశ్వాసం విషయంలో పాఠకులచే చదవబడుతున్న ఈ ‘ సత్య ప్రకటన’ అనే గ్రంథానికి మాతృక అయిన ‘ ఇజ్‌హారుల్ హఖ్ ’ గ్రంథ రచయిత అయిన హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర.అ) తమ ‘ ఇజ్‌హారుల్ హఖ్ ’ గ్రంథంలో పలుచోట్ల ముఖ్యంగా మూడవ అధ్యాయంలో ఎంతో సమగ్రమైన రీతిలో, అర్థవంతమైన రీతిలో చర్చించారు. అయినప్పటికీ ఈ విశ్వాసం యొక్క ఒక్కొక్క భాగం గురించి చర్చించేందుకై ఒక వివరణాత్మకమైన వ్యాసం అవసరమవుతుంది. మేము ఇక్కడ క్రైస్తవ విశ్వాసాలను కేవలం పేర్కొంటున్నాము గనుక ఇక్కడ సైతం ఏ సుదీర్ఘ సమీక్షకూ అవకాశం లేదు. కానీ క్రింద మేము ఈ విషయానికి సంబంధించిన కొన్ని ప్రాథమిక అంశాల వైపుకు సూచించడం ఆవశ్యకమని భావిస్తున్నాము. అవి ఈ అంశం విషయంలో నిర్ణయాత్మక ప్రాముఖ్యతను కలిగియుంటాయి. అలాగే బహుశా వాటిని దృష్టిలో ఉంచుకున్న తర్వాత ఈ విశ్వాసానికి సంబంధించిన తప్పులు సరియైన రీతిలో వెల్లడవుతాయి. ఆ

**( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )**



ఈ విశ్వాసాన్ని నిరాకరించినవారు సైతం మనకు కనబడతారు. వారిలో బహుశా మొట్టమొదటి వ్యక్తి కోఎలీస్‌షీస్ ( Coelestius ) . ఇతడి సిద్ధాంతాలు ఆగస్టైన్ మాటల్లో క్రింద పేర్కొనబడుతున్నాయి:

“ ఆదాము (అ) యొక్క పాపం ద్వారా కేవలం ఆదాము (అ) కు మాత్రమే నష్టం వాటిల్లింది. మానవ సంతతిపై దాని ప్రభావం ఎంతమాత్రం పడలేదు. ఏవిధంగానయితే ఆదాము (అ) తన పాపానికి ముందు ఎటువంటి స్థితిలో ఉండిరో [67] పసిబిడ్డలు తమ పుట్టుక సమయంలో అదే స్థితిలో ఉంటారు.

కానీ ఈ సిద్ధాంతాలను కార్థేజ్ అనే ప్రాంతంలో బిషప్పులకు చెందిన ఒక కౌన్సిల్ “ ధర్మంలో క్రొత్త విషయాలు ” అని తీర్మానించింది. ఆ తర్వాత కూడా కొంతమంది ఈ విశ్వాసాన్ని నిరాకరించారు. వారి గురించి బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా లోని “ అటాన్‌మెంట్ ” ( పాప పరిహారం) అనే వ్యాసంలో పేర్కొనబడింది.

**( 66 వ అథః సూచిక తరువాయి భాగం )**

అంశాలు క్రింద పేర్కొనబడుతున్నాయి :

( 1 ) అన్నింటికంటే ముందు అసలు దైవప్రవక్త హజ్రత్ ఆదమ్ (అ) యొక్క తప్పు పాపంగా పరిగణించబడుతుందా ? లేదా? అనే విషయం పరిశోధించబడవలసియున్నది.

( 2 ) ఆ తర్వాత ఈ విశ్వాసంలో మూలపాపం రెండు రకాలుగా సంక్రమింపజేయడం జరిగింది. ఒకటి హజ్రత్ ఆదమ్ (అ) నుంచి ఆయన యొక్క సమస్త సంతతి వైపుకు. ఆ తర్వాత ఆ సంతతి నుంచి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] వైపుకు. ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే అసలు న్యాయవ్యవస్థ నియమం ప్రకారం ఒక వ్యక్తి యొక్క పాపం మరొక వ్యక్తిపై మోపేందుకు ఎక్కడ ఆస్కారముంది? తౌరాతు గ్రంథంలోనయితే మనకు ఈ క్రింది విషయం లభిస్తుంది :

“ పాపము చేయువాడే మరణము నొందును; తండ్రి యొక్క దోష శిక్షను కుమారుడు

**( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )**

# ఆరాధనలు మరియు ఆచారాలు

## ఆరాధనల నియమాలు

క్రైస్తవ మతంలో ఏయే ఆరాధనల విధానాలు ఉన్నాయి? ఈ విషయం గురించి తెలుసుకోవడానికి ముందు దాని ఆరాధనల యొక్క మౌలిక నియమాల గురించి తెలుసుకోవడం సముచితం.

మిస్టర్ రేమండ్ అబ్బా ( Raymond Abba ) ప్రకటన ప్రకారం ఈ నియమాలు మొత్తం నాలుగు:

1. ‘ ఆరాధన ’ . వాస్తవానికి ఇది ‘ దేవుని వాక్కు ’ అనగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దాసుల తరపున సమర్పించిన [68] బలి కొరకు చెల్లించే కృతజ్ఞత.

---

**( 66 వ అథః సూచిక తరువాయి భాగం )**

మోయుటలేదని, కుమారుని దోష శిక్షను తండ్రి మోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును. ”

( బైబిల్ పాతనిబంధన గ్రంథము, యెహెజ్కేలు, 18 : 20 )

( 3 ) కాల్విన్ ఆదమ్ (అ) సంతతి వైపుకు మూలపాపం సంక్రమించడానికి సంబంధించి అంటువ్యాధికి సంబంధించిన ఏ ఉదాహరణనయితే పేర్కొన్నారో అది ఎంతమాత్రం సరియైనది కాదు. ఎందుకంటే అసలు ముందు ఒక వ్యక్తి యొక్క వ్యాధి మరొక వ్యక్తికి అంటుతుందా? లేదా? అనే విషయాన్నే ముందు పరిశీలించవలసియున్నది. ఒకవేళ ఆ విధంగా ఒక వ్యక్తి యొక్క వ్యాధి మరొక వ్యక్తికి అంటుకుంటుందనే విషయాన్ని అంగీకరించినప్పటికీ వ్యాధి అనేది మానవుడి అధీనంలో లేని విషయం. దానిని పాపం విషయంలో ఉపమానంగా గ్రహించడం సరికాదు. ఎందుకంటే శిక్షకు మానవుడిని పాత్రుని చేసే పాపానికి మానవుడు స్వయంగా తన నిర్ణయాధికారంతో సంకల్పస్వేచ్ఛతో పాల్పడతాడు. ఒకవేళ ఏ వ్యక్తికయినా అతడి ప్రమేయం లేకుండానే ఏదయినా వ్యాధి సంక్రమించిన పక్షంలో ఆ

**( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )**



2. రెండవ నియమమేమిటంటే నిజమైన ఆరాధన పరిశుద్ధాత్మ యొక్క ఆచరణ ద్వారా సంభవం. అపొస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రికలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యము కాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. ”**

( అపొస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక, 8 : 26 )

---

**( 66 వ అథః సూచిక తరువాయి భాగం )**

కారణంగా అతడిని నిందించడం జరగదు. అలాగే ఆ వ్యక్తిని శిక్షకు యోగ్యునిగా భావించడమూ జరగదు. మరి మానవుడి ప్రమేయం ఎంతమాత్రమూ లేని పాపం విషయంలో మానవుడిని శిక్షకు యోగ్యునిగా భావించడం సమంజసమెలా అవుతుంది?

( 4 ) అదేవిధంగా ఎక్వినాస్ పేర్కొన్న ఉదాహరణ సైతం సరియైనది కాదు. ఎందుకంటే వాస్తవానికి మానవుడు పాపాత్ముడు. కానీ మానవుడంటే శరీరం మరియు ఆత్మల కలయిక. కనుక వాటిలో ప్రతి ఒక్కటీ పాపాత్మురాలిగానే పరిగణించబడుతుంది. అయితే అందుకు విరుద్ధంగా హజ్రత్ ఆదమ్ (అ) యొక్క అస్తిత్వం ఆయన యొక్క సమస్త సంతతితో మిళితమయి లేదు. అనగా హజ్రత్ ఆదమ్ (అ) యొక్క సంతతి అయిన మానవులందరినీ పాపాత్ములుగా పేర్కొననంతవరకు హజ్రత్ ఆదమ్ (అ) ను పాపాత్ములుగా పేర్కొనడం జరగదనే విషయం సత్యదూరం.

( 5 ) ఒకవేళ హజ్రత్ ఆదమ్ (అ) యొక్క సంతతికి చెందిన ప్రతి వ్యక్తికీ మూలపాపం పుట్టుకతోనే సంక్రమించియున్నట్లయితే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ అస్తిత్వానికి అది ఎందుకు సంక్రమించలేదు? వాస్తవానికి ఆయన కూడా మానవులందరి వలె హజ్రత్ మర్యమ్ (అ) కడుపున జన్మించారు. అలాగే ‘ క్రైస్తవ విశ్వాసాల ప్రకారం’ ఆయన దేవుడు అవడం మాత్రమే

**( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )**

( 3 ) మూడవ నియయమేమిటంటే ‘ ఆరాధన ’ అనేది వాస్తవానికి ఒక సామూహిక ఆచరణ. దానిని చర్చి నెరవేర్చగలదు. ఒకవేళ ఏ వ్యక్తయినా వ్యక్తిగతంగా ఏదయినా ఆరాధనను నెరవేర్చాలని భావించినట్లయితే అతడు చర్చి యొక్క కార్యకర్త అయినప్పుడు మాత్రమే సాధ్యం.

( 4 ) నాల్గవ నియమమేమిటంటే ‘ ఆరాధన ’ అనేది చర్చి యొక్క మౌలిక కార్యం. దాని ద్వారానే అది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరం రూపంలో ప్రపంచం ముందు వ్యక్తమవుతుంది.

**( 66 వ అథః సూచిక తరువాయి భాగం )**

కాకుండా ఒక మానవుడు కూడా. అలాగే ఆయన మానవ అస్తిత్వ స్థాయి రీత్యా శిలువపైకి ఎక్కించబడి మరణశిక్షకు గురయ్యారు కూడా.

( 6 ) మానవులందరి పాపాల కారణంగా ఒక పాపరహితుడిని ( ఆయన అంగీకారంతోనే అయినప్పటికీ) శిలువ శిక్షకు గురిచేయడమనేది ఎంతవరకు న్యాయవంతమవుతుంది? ఒకవేళ ఏ వ్యక్తయినా ఏదయినా న్యాయస్థానంలో ఫలానా దొంగ అనుభవించవలసియున్న శిక్షను తాను అనుభవిస్తానని పలికిన పక్షంలో ఆ దొంగను విడచిపెట్టడం జరుగుతుందా? యెహెజ్కేలు యొక్క పైన పేర్కొనబడిన వాక్యం సైతం ఈ విషయాన్ని ఖండిస్తుంది.

( 7 ) దేవుడు న్యాయవంతుడని పేర్కొనడం జరుగుతుంది. కనుక ఆయన శిక్షను విధించకుండా పాపాన్ని క్షమించడం జరగదు. కానీ మానవుడి ప్రమేయమేమీ లేకుండానే అతడిపై మోపబడిన ఒక పాపం కారణంగా మానవుడిని శాశ్వత శిక్షకు గురిచేయడం మాత్రమే కాకుండా అతడి నుంచి సంకల్పశక్తిని సైతం వెనక్కు తీసుకోవడమనేది ఎటువంటి న్యాయం ?

( 8 ) కేవలం పశ్చాత్తాపం చెందడం వల్ల దేవుడు మానవుడి పాపాలను క్షమించడని పేర్కొనడం జరుగుతుంది. వాస్తవానికి తౌరాతు లో ఈ క్రిందివిధంగా పేర్కొనబడి ఉంది:

“ అయితే దుష్టుడు తాను చేసిన పాపములన్నిటిని విడిచి, నా కట్టడలన్నిటిని అనుసరించి నీతిని అనుసరించి న్యాయము జరిగించిన యెడల అతడు మరణమునొందడు, అవశ్యముగా అతడు బ్రదుకును. ” ( బైబిల్ పాతనిబంధన గ్రంథము, యెహెజ్కేలు, 18 : 21 )

**( మిగిలిన భాగం తరువాతి పేజీ లో )**



# స్తోత్రము

క్రైస్తవ మతంలో ఆరాధనల విధానాలయితే ఎన్నో ఉన్నాయి. కానీ మేము ఈ సంక్షిప్త వ్యాసంలో కేవలం క్రైస్తవ మతంలో అత్యధిక స్థాయిలో అవలంబించబడే మరియు క్రైస్తవ మతం విషయంలో జరుపబడే అత్యధిక చర్చలలో ఏయే ఆరాధనల విధానాలయితే మాటిమాటికీ ప్రస్తావించబడుతూ ఉంటాయో ఆ ఆరాధనల విధానాలను మాత్రమే ప్రస్తావించగలము. వాటిలో ఒకటి ‘ స్తోత్రం ’ అనే ఆరాధన. దీనిని ముస్లింలకు తెలియజేసేందుకై పాస్టర్లు ‘ నమాజ్ ’ అని కూడా పేర్కొంటారు.

మిస్టర్ ఎఫ్. సి. బర్కిట్ ( F.C. Burkitt ) ప్రకటన ప్రకారం ఈ ఆరాధన యొక్క విధానమేమిటంటే ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం ప్రజలు చర్చిలో సమావేశమవుతారు. వారిలో ఒక వ్యక్తి బైబిల్ లోని ఏదయినా భాగాన్ని పఠిస్తాడు. ఆ భాగం సర్వసాధారణంగా ‘కీర్తనలు’ గ్రంథంలోని ఒక భాగమయి ఉంటుంది. కీర్తనల గ్రంథంలోని భాగం చదవబడుతున్న సమయంలో చర్చిలో సమావేశమయి ఉన్నవారందరూ లేచి నిలబడియుంటారు. కీర్తనల గ్రంథంలోని ప్రతి కీర్తన పఠనం ముగిసినప్పుడు వారు మోకాళ్ళ మీదుగా వంగి ప్రార్థిస్తారు. ఆ విధంగా ప్రార్థిస్తున్న సమయంలో పాపాలను అంగీకరిస్తూ కన్నీరు చిందించడమూ ఒక ప్రియమైన

**( 66 వ అథః సూచిక తరువాయి భాగం )**

( 9 ) ఒకవేళ ఈ విశ్వాసం ( మానవులందరి పాపాలకు పరిహారంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిలువ మరణం పొందారనే ‘ పాపపరిహారపు విశ్వాసం ) సరియైన పక్షంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దాని గురించి అతిస్పష్టమైన రీతిలో ఎందుకు బోధించలేదు? బైబిల్ లోని ఏ సువార్తలోనూ ఈ విశ్వాసానికి మద్దతు పలికే వాక్యం ఒక్కటి కూడా లేదు. పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ఈ పీఠిక యొక్క రెండవ అధ్యాయంలో మేము ఈ విషయాన్ని విపులంగా ప్రస్తావిస్తాము.

**67.** Augustine, On Original Sin Ch. II P. 621 V I

**68.** Raymond Abba, Principles of Christian Worship, Oxford 1960, P. 3

ఆచరణగా పరిగణించబడుతుంది. ఈ విధానం క్రీస్తుశకం మూడవ శతాబ్దంలో నుంచి నిరంతరాయంగా కొనసాగుతూవస్తోంది. అతహానీషీస్ యొక్క పలు రచనలు ఇప్పటికీ నిలిచియున్నాయి. వాటిలో ఈ ఆరాధనా విధానం గురించి ఉపదేశించబడియున్నది.[69]

## బాప్తీస్మము

బాప్తీస్మము ( Baptism ) అనేది క్రైస్తవమతంలో మొట్టమొదటి ఆచారం. ఇది ఒక విధమైన స్నానం. క్రైస్తవ మతంలోకి ప్రవేశించే వ్యక్తికి ఇది ఇవ్వబడుతుంది. బాప్తీస్మము తీసుకోని ఏ వ్యక్తినీ క్రైస్తవునిగా పరిగణించడం జరగదు. ఈ ఆచారానికి వెనుక సైతం పాపపరిహారపు విశ్వాసమే ప్రాతిపదికగా ఉన్నది. క్రైస్తవుల విశ్వాసమేమిటంటే బాప్తీస్మము తీసుకోవడం వల్ల మానవుడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] మాధ్యమంగా ఒక పర్యాయం మరణించి తిరిగి బ్రతుకుతాడు. మృత్యువు ద్వారా అతడికి ' మూలపాపం ' యొక్క శిక్ష లభిస్తుంది. అలాగే క్రొత్త జీవితం ద్వారా అతడికి స్వతంత్రమైన సంకల్పశక్తి లభిస్తుంది.[70]

ఎవరయితే క్రైస్తవ మతంలోకి ప్రవేశించాలనుకుంటారో వారు ప్రారంభంలో వారు ఒక అధ్యయన పరంపర వైపుగా పయనించవలసి ఉంటుంది. అందులో వారు క్రైస్తవ మతానికి చెందిన మౌలిక బోధనలను ఆర్జిస్తారు. ఆ కాలంలో వారు " క్రైస్తవులు " గా పరిగణించబడరు. వారు "కేట్చమెనన్స్ " ( Catechminions ) గా పిలువబడతారు. అయితే వారికి ' ప్రభువు భోజనం' అనే ఆచారంలో పాల్గొనేందుకు అనుమతి లభించదు. ఆ తర్వాత ఈస్టర్ పండుగకు కొంచెం ముందుగా లేదా పెంతెకోస్టు పండుకు కొంచెం ముందు వారికి బాప్తీస్మము ఇవ్వబడుతుంది. [71]

అధః సూచికలు

**69.** F.C. Burkitt, The Christian Relition PP 152, 153 V. C Cambridge

**70.** Augustine, The Exchiridion XI II P. 683 V. I

**71.** The Christian Religion PP. 150, 152 V. 3



'బాప్తీస్మము' అనే ఆచరణ కొరకు చర్చిలో ఒక ప్రత్యేకమైన గది కేటాయించబడి ఉంటుంది. అలాగే ఈ ఆచరణ కొరకు ప్రత్యేకంగా కొందరు వ్యక్తులు నియుక్తులయి ఉంటారు. జెరూసలేముకు చెందిన ప్రసిద్ధ క్రైస్తవ పండితుడయిన సైరిల్ ( Cyril ) ఈ ఆచారం నెరవేర్చబడే విధానం గురించి ఈ విధంగా పేర్కొన్నారు: బాప్తీస్మము తీసుకోవాలని అభిలషించిన వ్యక్తిని బాప్తీస్మము కొరకు ఉద్దేశించబడిన గది ( Baptistry) లో పడమర దిశగా అభిముఖునిగా చేసి పడుకోబెట్టడం జరుగుతుంది. ఆ తర్వాత బాప్తీస్మము తీసుకోదలచిన వ్యక్తి తన చేతులను పడమటి దిశగా చాచి ఈ క్రిందివిధంగా పలుకుతాడు:

" ఓ షైతాన్ (సాతాను) ! నేను నీ నుంచి మరియు నీ యొక్క ప్రతి ఆచరణ నుంచి విముక్తిని పొందుతున్నాను "

ఆ తర్వాత అతడు తూర్పు దిశగా అభిముఖుడయి క్రైస్తవ విశ్వాసాలను ప్రకటిస్తాడు. ఆ తర్వాత అతడిని ఒక లోపలి గదిలోనికి తీసుకువెళ్ళడం జరుగుతుంది. అక్కడ అతడి దుస్తులన్నింటినీ తొలగించడం జరుగుతుంది. ఆ తర్వాత మంత్రించబడిన నూనెతో అతడికి తల నుంచి కాళ్ళ వరకు మర్దనా చేయడం జరుగుతుంది. ఆ తర్వాత అతడిని బాప్తీస్మము కొరకు ఉద్దేశించబడిన కొలనులోకి పడవేయడం జరుగుతుంది. ఆ సమయంలో బాప్తీస్మము ఇచ్చేవారు అతడిని మూడు ప్రశ్నలు అడుగుతారు. అనగా " నీవు ' తండ్రి ', ' కుమారుడు' మరియు ' పరిశుద్ధాత్మ' లను నిర్ణయించబడిన వివరాలన్నింటితో సహా విశ్వసిస్తున్నావా? " అని ప్రశ్నించడం జరుగుతుంది. ప్రతి ప్రశ్నకు సమాధానంగా బాప్తీస్మము పొందదలచిన వ్యక్తి ఇలా పలుకుతాడు : " అవును. నేను విశ్వసిస్తున్నాను" ఆ విధంగా ప్రశ్నలు మరియు సమాధానాల పరంపర ముగిసిన తర్వాత అతడిని బాప్తీస్మము కొరకు ఉద్దేశించబడిన కొలను నుంచి బయటకు తీయడం జరుగుతుంది. ఆ తర్వాత అతడి నుదుటి మీద, చెవుల మీద, ముక్కు మీద మరియు ఛాతీ మీద మంత్రించబడిన నూనెతో మరల మర్దనా చేయడం జరుగుతుంది. ఆ తర్వాత అతడికి తెల్లటి వస్త్రాలు ధరింపజేయడం జరుగుతుంది. అవి బాప్తీస్మము ద్వారా ఆ వ్యక్తి తన పూర్వపాపాలన్నింటి నుంచి విముక్తుడయి పవిత్రునిగా, పరిశుద్ధునిగా రూపొందాడనే విషయాన్ని వెల్లడిస్తాయి.

ఆ తర్వాత బాప్తీస్మము పొందేవారి ఊరేగింపు ఒక్కసారిగా చర్చిలోకి ప్రవేశిస్తుంది. అలాగే వారు మొట్టమొదటిసారిగా 'ప్రభువు భోజనము' అనే ఆచారంలో పాల్గొంటారు.[72]

## ప్రభువు భోజనము

ఒక వ్యక్తి క్రైస్తవ మతాన్ని స్వీకరించిన తర్వాత ‘ ప్రభువు భోజనము’ అనేది ఒక అతిప్రధాన ఆచారం. ఇది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పాపపరిహారార్థ బలికి స్మరణగా పాటించబడుతుంది. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] అంచనా వేయబడిన విధంగా తాను పట్టుబడడానికి ఒకరోజు ముందు తన శిష్యులతో కలిసి రాత్రివేళ భుజించడం జరిగింది. ఆ రాత్రిపూట భోజనం కొరకు జరిగిన సమావేశం గురించి మత్తయి సువార్తలో క్రిందివిధంగా పేర్కొనబడింది:

**“ వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకొని, దానినాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి - మీరు తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి - దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము. ”**

( మత్తయి సువార్త, 8 : 26, 27 )

లూకా ఈ సంఘటన విషయంలో మరికొంత విషయాన్ని జోడించారు. అదేమిటంటే ఆ తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తన శిష్యులతో ఈ క్రిందివిధంగా పలికారు:

**“ నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను ”**

( లూకా సువార్త, 22 : 19 )

‘ ప్రభువు భోజనము’ అనే ఆచారం ఈ ఆదేశపాలనం కొరకే పాటించబడుతుంది. క్రైస్తవులకు చెందిన ప్రసిద్ధ పండితుడయిన జస్టిన్ మార్టర్ తన కాలంలో ఈ ఆచారం పాటించబడే

**అథః సూచికలు**

**72.** ఈ విషయానికి సంబంధించిన పూర్తి వివరాలు ‘ ఎన్సైక్లోపేడియా బ్రిటానికా, పేజీ : 83, సంపుటి : 3, ‘ Baptism ' అనే వ్యాసంలో సైరిల్ అందజేసిన ఆధారాల ద్వారా పొందుపరచబడియున్నాయి.



విధానం గురించి ఈ విధంగా పేర్కొన్నారు: ప్రతి ఆదివారం చర్చిలో ఒక సమావేశం నిర్వహించబడుతుంది. ప్రారంభంలో కొన్ని ప్రార్థనలు చేయబడతాయి మరియు కొన్ని గీతాలు ఆలపించబడతాయి. ఆ తర్వాత అక్కడ హాజరయినవారు పరస్పరం ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. ఆ తర్వాత రొట్టె మరియు మద్యం తీసుకురాబడతాయి. ఆ సభాధ్యక్షులు దానిని తీసుకొని ‘ తండ్రి ’ , ‘కుమారుడు’ మరియు ‘ పరిశుద్ధాత్మ ’ పేరుతో శుభం కొరకు ప్రార్థిస్తాడు. ఆ ప్రార్థనపై అక్కడ హాజరయివారందరూ ‘ ఆమీన్ ’ అని పలుకుతారు. ఆ తర్వాత చర్చి సేవకులు రొట్టె మరియు మద్యాన్ని అక్కడ హాజరయినవారందరికీ పంచుతారు. ఆ ఆచరణ కారణంగా వెనువెంటనే రొట్టె ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంగా మారిపోతుంది. అలాగే మద్యం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క రక్తంగా మారిపోతుంది. అక్కడ హాజరయినవారందరూ వాటిని తిని, త్రాగి తమ పాపపరిహారపు విశ్వాసాన్ని తాజా గావించుకుంటారు.[73]

జస్టిన్ తర్వాత ఈ ఆచారానికి సంబంధించిన విధానాలలో మరియు అందులో ఉపయోగించబడే పదాలలో ఎన్నో మార్పులు చేసుకోసాగాయి. ఏదిఏమయినా ఈ ఆచారం యొక్క మౌలిక విషయమేమిటంటే సభాధ్యక్షుడు రొట్టెను మరియు మద్యాన్ని హాజరయినవారికి అందజేసినప్పుడు అవి క్రైస్తవ విశ్వాసం ప్రకారం వెనువెంటనే తమ స్వరూపాన్ని మార్చుకొని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంగా మరియు రక్తంగా మారిపోతాయి, బయటికి అవి ఎలా కనిపించినప్పటికీ. సైరిల్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఎప్పుడయితే సభాధ్యక్షుడు ప్రార్థించడాన్ని ముగుస్తాడో అప్పుడు దేవుని యొక్క సజీవమయిన అస్తిత్వాంశ అయిన పరిశుద్ధాత్మ రొట్టె మరియు మద్యంపై అవతరించడం జరుగుతుంది. అది వాటిని శరీరంగా మరియు రక్తంగా మార్చివేస్తుంది.[74]

**అథః సూచికలు**

**73.** Justin Martyr, Apol. 7, 65 - 67 : quoted by F.C. Burkitt, The Christian Religion P. 149, V. IIII

**74.** Cyril Cal. Myst. K. quoted by the Britannica P. 995, V. 8 " EUCHARIST "

రొట్టె మరియు మద్యం చూస్తుండగానే శరీరం మరియు రక్తంగా ఎలా మారిపోతాయి? అనే విషయం సుదీర్ఘకాలంగా చర్చనీయాంశంగా కొనసాగింది. చివరకు క్రీస్తుశకం పదహారవ శతాబ్దంలో ప్రొటెస్టెంట్ వర్గం ఉనికిలోకి వచ్చినప్పుడు అది ఈ విశ్వాసాన్ని ఏకంగా తిరస్కరించివేసింది. దాని దృష్టిలో ఇది కేవలం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఆత్మ బలిదానానికి సంబంధించిన ఒక సంస్మరణ. కానీ రొట్టె శరీరంగా మారిపోవడాన్ని మరియు మద్యం రక్తంగా మారిపోవడాన్ని మాత్రం అది అంగీకరించదు.

ప్రభువు భోజనము ( Lord's Supper ) కాకుండా ఈ ఆచారానికి క్రింద పేర్కొనబడిన మరికొన్ని పేర్లు కూడా ఉన్నాయి:

కృతజ్ఞతా చెల్లింపు ( Eucharist ), పవిత్ర భోజనము ( Sacred Meal ), దివ్య సమావేశము ( Holy Communion )

బాప్తీస్మము మరియు ప్రభువు భోజనము కాకుండా రోమన్ కేథొలిక్ వర్గం దృష్టిలో ఐదు మతాచారాలు ( Sacraments ) ఇంకా ఉన్నాయి. కానీ ప్రొటెస్టెంట్ వర్గం వాటిని అంగీకరించదు. కాల్విన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఈ మతాచారాలలో కేవలం రెండింటిని మాత్రమే మన శుభవార్తాహరుడు నిర్ణయించడం జరిగింది. అవి : బాప్తీస్మము మరియు ప్రభువు భోజనం. ఎందుకంటే పోప్ పాలనలో ఏర్పరచబడిన ఏడు మతాచారాలను మేము కల్పితమైనవిగా, అసత్యమయినవిగా భావిస్తాము. [75] ”

ఆ ఐదు మతాచారాలు అందరిచే ఆమోదించబడినట్టివి కావు. అలాగే వాటి పట్ల అవగాహనను కలిగియుండడమూ ఆవశ్యకం కాదు. కనుక మేము క్లుప్తత దృష్ట్యా వాటిని విస్మరిస్తున్నాము.

**అథః సూచికలు**

**75.** Calvin, Cemoon confession 6, translated by J.K.S. Reid



# చరిత్ర

## ఇశ్రాయేలీయుల చరిత్ర యొక్క నమూనా [76]

‘ఇస్రాయీల్ ’ అనేది దైవప్రవక్త హజ్రత్ యాఖూబ్ (అ) యొక్క పేరు. ఆయనకు ఏడుగురు కుమారులు. వారి సంతతే ‘బనీ ఇస్రాయీల్’ (ఇశ్రాయేలీయులు) గా పిలువబడుతుంది. బైబిల్ పాతనిబంధన గ్రంథంలో అల్లాహ్ ఈ సంతతినే దైవప్రవక్త పదవిని అందజేసేందుకై ఎంపిక చేయడం జరిగింది. వారిలో ఎంతోమంది దైవప్రవక్తలు ప్రభవించారు. ఇంకా చెప్పాలంటే ఇశ్రాయేలీయుల (బనీ ఇస్రాయీల్) స్వస్థలం పాలస్తీనాలోని ప్రాంతాలు. కానీ అమాలఖహ్ ఆ భూభాగాన్ని దౌర్జన్యంగా ఆక్రమించి ఇశ్రాయేలీయులను ఈజిప్టు ఫిర్ఔన్ రాజులకు బానిసలుగా మార్చివేశాడు. దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) (మోషే) కాలంలో వారికి ఆ బానిసత్వం నుంచి విముక్తి లభించింది. కానీ వారు తిరిగి పాలస్తీనాను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ముందే దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) (మోషే) పరమపదించారు. ఆయన తర్వాత హజ్రత్ యోషి‘ మరియు ఆయన తర్వాత హజ్రత్ కాలిబ్ (అ) లు దైవప్రవక్తలయ్యారు. హజ్రత్ యోషి‘ (అ) (యోషియ) తమ కాలంలో అమాలఖహ్ కు వ్యతిరేకంగా ధర్మయుద్ధం చేసి పాలస్తీనాకు చెందిన పెద్ద భూభాగాన్ని జయించారు. కానీ వారిద్దరి తర్వాత ఇశ్రాయేలీయులు నలువైపుల నుంచి పలు కష్టాలను ఎదుర్కోవలసివచ్చింది. ఆ కాలం వరకు ఇశ్రాయేలీయులు అరబ్బుల వలె పాక్షిక దేశదిమ్మరులుగా గడిపారు. అలాగే వారి జీవితం నాగరికం కాకుండా తెగలకు చెందిన జీవితాన్ని పోలియుండేది. అయినప్పటికీ ఏ వ్యక్తయితే ఆ తెగలకు చెందిన నియమాలు మరియు చట్టాల కారణంగా తెగల మధ్య పరస్పరం కొనసాగుతున్న కలహాలను చక్కని రీతిలో పరిష్కరిస్తాడో అతడిని ఇశ్రాయేలీయులు గొప్ప ఆదరభావంతో చూసేవారు. అలాగే ఒకవేళ ఆ వ్యక్తిలో యుద్ధ సామర్థ్యాలు ఏవయినా గోచరించిన పక్షంలో వారు బహిర్గత దాడులను ఎదుర్కొనేందుకై అతడినే తమ సర్వసైన్యాధ్యక్షునిగా కూడా చేసుకోవడం జరిగేది. అటువంటి నేతలను ఇశ్రాయేలీయులు

**అథః సూచికలు**

**76.** ఈ నమూనా బైబిల్ పాతనిబంధన గ్రంథం నుండి, అపాక్రిఫా మరియు బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా నుంచి స్వీకరించబడింది.

'ఖాజీ' అని పిలిచేవారు. బైబిల్ లోని ' న్యాయాధిపతులు ' (Judges) అనే గ్రంథం అటువంటి నేతల ఘనకార్యాలను పేర్కొనే గ్రంథమే. ఆ కాలాన్ని ఈ కారణంగానే ' న్యాయాధిపతుల కాలం' అని పేర్కొంటారు.

న్యాయాధిపతుల కాలంలో ఇశ్రాయేలీయులు బహిర్గత దాడులను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. కానీ వారు క్రీస్తుశకం పదకొండవ శతాబ్దానికి ముందు కనానీయులచే ఓడించబడ్డారు కూడా. దానితో పాలస్తీనాలోని పెద్ద భూభాగం కనానీయుల పాలన క్రిందికి వచ్చింది. అది దైవప్రవక్త హజ్రత్ దావూద్ (అ) (దావీదు) కాలం వరకు స్థిరంగా కొనసాగింది.

చివరకు హజ్రత్ సమూయేల్ (అ) (సమూయేలు) దైవప్రవక్తగా ప్రభవింపజేసి పంపబడినప్పుడు ఇశ్రాయేలీయులు ఆయనకు ఈ విధంగా మొరపెట్టుకున్నారు: " మేము ఈ దేశదిమ్మరి జీవితం పట్ల విరక్తి చెందియున్నాము. కనుక మీరు మా కొరకు ఒక రాజును నిర్ణయించవలసిందిగా అల్లాహ్‌ను అభ్యర్థించండి. తద్వారా మేము ఆ రాజు ఆజ్ఞకు బద్ధులయి పాలస్తీనావాసులను ఎదుర్కొంటాము." అప్పుడు వారి అభ్యర్థన మేరకు వారిలోనే ఒక వ్యక్తి రాజుగా నిర్ణయించబడ్డాడు. ఆ వ్యక్తి పేరు ఖుర్ఆన్‌లో పేర్కొనబడినదాని ప్రకారం ' తాలూత్ '. అయితే బైబిల్ లో పేర్కొనబడిన ఉల్లేఖనం ప్రకారం ఆ రాజు పేరు ' సౌలు ' ( సమూయేలు - 1, 13 : 1) తాలూత్ పాలస్తీనావాసులను ఎదుర్కొనడం జరిగింది. దైవప్రవక్త హజ్రత్ దావూద్ (అ) (దావీదు) ఆ కాలంలో యువకునిగా ఉన్నారు. ఆయన యాదృచ్ఛికంగా తాలూత్ యొక్క సైన్యంలో చేరిపోయారు. పాలస్తీనీయుల సైన్యంలో నుంచి ఒక పహిల్వాన్ తనతో బహిరంగంగా తలపడేందుకు ఆహ్వానించగా హజ్రత్ దావూద్ (అ) (దావీదు) అతడితో తలపడేందుకు ముందుకు కదిలారు మరియు అతడిని సంహరించారు. ఆ సంఘటన ఆయనకు ఇశ్రాయేలీయులలో ఎంతగా ప్రసిద్ధిని ప్రసాదించిందంటే సౌలు తర్వాత ఆయనే రాజుగా మారారు. అల్లాహ్ ఒక రాజుకు దైవప్రవక్త పదవిని ప్రసాదించడమనేది అదే మొదటిసారి. హజ్రత్ దావూద్ (అ) (దావీదు) పరిపాలనా కాలంలో పాలస్తీనాపై ఇశ్రాయేలీయుల ఆక్రమణ దాదాపుగా సంపూర్ణమయింది. ఆయన తర్వాత క్రీస్తుపూర్వం 974 లో దైవప్రవక్త హజ్రత్ సులైమాన్ (అ) (సొలొమోను) ఆ రాజ్యాన్ని మరింతగా పటిష్ఠపరచి దానిని మహోన్నత స్థాయికి చేర్చారు. ఆయనే అల్లాహ్ ఆదేశంతో బైతుల్ ముఖద్దిస్‌ను నిర్మించారు. అలాగే రాజ్యానికి తమ పూర్వీకుల పితామహుని పేరును, అనగా ' యహూదా' అని పెట్టారు. కానీ క్రీ.పూ. 937 లో దైవప్రవక్త హజ్రత్ సులైమాన్ (అ) (సొలొమోను) మరణం తర్వాత ఆయన



కుమారుడయిన రజ్ఆమ్ అధికారాన్ని అధిష్టించడం జరిగింది. అయితే అతడు తన అయోగ్యత కారణంగా రాజ్యం యొక్క ధార్మిక వాతావరణాన్ని అంతరింపజేయడం మాత్రమే కాకుండా దాని రాజకీయ పటిష్ఠతకు సైతం ఎంతగానో నష్టం కలుగజేశాడు. అతడి కాలంలోనే దైవప్రవక్త హజ్రత్ సులైమాన్ (అ) (సొలొమోను) యొక్క ఒక మాజీ సేవకుడయిన యొరబాము విద్రోహానికి పాల్పడి మరొక ప్రత్యేక రాజ్యాన్ని ' ఇశ్రాయేలు' పేరుతో స్థాపించాడు. ఆ విధంగా ఇశ్రాయేలీయులు రెండు దేశాలుగా విడిపోయారు. ఉత్తరాన ఇశ్రాయేలు రాజ్యం ఉండినది. దాని రాజధాని సామిరహ్ (Somaria) . ఇక దక్షిణాన యహూదియహ్ రాజ్యం ఉండినది. దాని కేంద్రం యెరూషలేము. ఆ రెండు దేశాల మధ్య పరస్పరం రాజకీయ మరియు మతపరమైన వైరుధ్యాలతో కూడిన ఒక సుదీర్ఘ పరంపర కొనసాగింది. అది నెబుకద్నెజరు దాడి వరకు కొనసాగింది. ఆ రెండు దేశాలలో క్రమక్రమంగా విగ్రహారాధన ప్రబలసాగింది. దానితో దానిని అంతమొందించేందుకై దైవప్రవక్తలు ప్రభవింపజేయబడసాగారు. ఇశ్రాయేలీయుల దుర్మార్గాలు మితిమీరిపోవడంతో అల్లాహ్ వారిపై బాబిలోనియా రాజయిన నెబుకద్నజరును దాపురింపజేశాడు. అతడు క్రీస్తుపూర్వం 586 లో యెరూషలేము మీదికి పెద్ద ఎత్తున దండయాత్రలు చేశాడు. ఆఖరి దాడిలో అతడు యెరూషలేమును పూర్తిగా నశింపజేశాడు. అలాగే దాని రాజు అయిన సదఖియాహ్ ను ఖైదుచేసి తీసుకెళ్ళాడు. యూదుడయిన బఖియతుస్పైఫ్ సైతం బంధించబడి బాబిలోనియాకు తీసుకెళ్ళబడ్డాడు మరియు సుదీర్ఘకాలం పాటు బానిస జీవితాన్ని గడిపాడు.

చివరకు క్రీస్తుపూర్వం 836 లో ఇరాన్ రాజయిన ఖుస్రూ బాబిలోనియాను జయించినప్పుడు అతడు యూదులకు తిరిగి యెరూషలేముకు చేరుకొని తమ బైతుల్ ముఖద్దిస్ ను నిర్మించుకునేందుకు అనుమతించాడు. దానితో క్రీ.పూ. 515 లో బైతుల్ ముఖద్దిస్ రెండవమారు నిర్మించబడింది. ఆ విధంగా యూదులు మరొకమారు తిరిగి యెరూషలేములో స్థిరపడ్డారు.

ఇశ్రాయేలీయుల రాజ్యం యహూదా కు ముందే అసూరియన్ల చేతుల్లో నశించియున్నది. ఆ తర్వాత ఇప్పుడు వారికి చెందిన రెండు వర్గాల మధ్య మతపరమైన వైరుధ్యాలు ఎంతోవరకు తగ్గిపోయాయి. కానీ వారికి ఏ రాజ్యమూ దక్కలేదు. క్రీస్తుపూర్వం 400 నుంచి ఇశ్రాయేలీయులు వివిధ రాజుల పాలనలో పాలితులుగా జీవించసాగారు. క్రీస్తుపూర్వం 333 లో వారిపై అలెగ్జాండర్ దాపురించాడు. ఆ కాలంలోనే ఆయన తౌరాతును అనువదించారు. అది 'హఫ్తాదీ అనువాదం' (Septuagint) పేరుతో ప్రసిద్ధమయింది.

క్రీస్తుపూర్వం 165 లో సూరియా రాజు అయిన అంతియోకస్ ఎపీఫేనిస్ వారిని ఊచకోత కోశాడు. అలాగే తౌరాతు ప్రతులన్నింటినీ కాల్చివేశాడు. ( చూడండి 'మెకాబీయుల గ్రంథము', మొదటి అధ్యాయం) ఆ కాలంలోనే ఇశ్రాయేలీయులలో సాహసవంతుడయిన యహూదా మెకాబీ అనే వ్యక్తి ఒక సమూహాన్ని రూపొందించి దాని ద్వారా పాలస్తీనాలోని పెద్ద భూభాగాన్ని ఆక్రమించి అసూరీ పాలకులను తరిమితరిమికొట్టాడు. మెకాబీయుల ఆ పరిపాలన క్రీ.శ. 70 వరకు స్థిరంగా కొనసాగింది.

## ఏసు ( దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) ) ఆగమనం

మెకాబీయులకు చెందిన ఆ చిన్న రాజ్యం విషయం పక్కనబెడితే ఆ కాలంలో సమస్త యూదు జాతి చెల్లాచెదురయిపోయింది. రోమన్ సామ్రాజ్యం చుట్టుపక్కల వారికి చెందిన పలు జనావాసాలు ఉండేవి. బబులోను దేశబహిష్కరణ ముగిసిన తర్వాత యూదులకు చెందిన పెద్ద సమూహం పాలస్తీనాలో స్థిరపడింది. కానీ వారిలో ఎక్కువమంది బాబిలోనియాలోనే నివసించేవారు. పాలస్తీనాలోని ఒక భాగంపై అదొమీయుల పాలన కొనసాగేది. కానీ ఆ రాజ్యం రోమా సామ్రాజ్యం అధీనంలో ఉండేది. యెరూషలేము రోమన్ సామ్రాజ్యంలో ఒక చిన్న ప్రాంతంగా ఉండేది. దానిని రోమన్లు 'యహూదియహ్' అని పిలిచేవారు. అక్కడ రోమన్ల తరఫున ఒక అధికారి నియుక్తుడయ్యాడు. ఆర్థిక వనరుల రీత్యా యూదులకు తిరిగి స్వేచ్ఛాస్వాతంత్ర్యాల వాతావరణంలో ఊపిరి పీల్చుకునే అవకాశమేదీ లేకుండాపోయింది. అందుకే సహజంగానే వారు భవిష్యత్తు వైపుకు దృష్టిని నిలిపియుంచేవారు. వారిలో ఎంతోమంది తమకు బానిసత్వపు జీవితం నుంచి విముక్తిని ప్రసాదించి తిరిగి ప్రభుత్వాధికారాన్ని ప్రసాదించే వ్యక్తి దేవుని తరపు నుంచి విచ్చేస్తాడని భావించి ఎదురుచూస్తూ ఉండేవారు.

రోమన్ సామ్రాజ్యాన్ని అగస్టస్ పరిపాలిస్తున్న మరియు యహూదియహ్ పాలకుడయిన హేరోదు పాలన కొనసాగుతున్న కాలంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ప్రభవించారు. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు చెందిన ప్రామాణికమైన వివరాలేవీ ప్రస్తుతం మన వద్ద లేవు. ప్రస్తుతం వాడుకలో ఉన్న బైబిల్ లోని నాలుగు సువార్తలే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పవిత్ర జీవిత చరిత్రను తెలుసుకునేందుకు దోహదపడే ఏకైక మాధ్యమం అని చెప్పవచ్చు. కానీ మా దృష్టిలో వాటి స్థాయి విశ్వసించదగినది కాదు.



## క్రైస్తవం యొక్క చరిత్ర [77]

ప్రస్తుతం ప్రపంచంలో ' క్రైస్తవం ' పేరుతో ప్రసిద్ధమయి ఉన్న క్రైస్తవం ఎలా రూపుదిద్దుకున్నది? దాని ప్రారంభం ఎటువంటిది? ఈ ప్రశ్నకు గాను వివరణాత్మక సమాధానం చాలావరకు లేదు. అయినప్పటికీ ఏ వివరాలయితే మనకు లభ్యమయ్యాయో వాటి వెలుగులో మనం కనీసం తెలిసే విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆకాశాల పైకి దివ్యారోహణం గావించిన తర్వాత ఆయన శిష్యులు పలు వ్యతిరేకతల తుపానులను ఎదుర్కొంటూనే శాయశక్తులా క్రైస్తవ మత ప్రచారంలో నిమగ్నులయ్యారు. వెంటవెంటనే ఎన్నో ఆటంకాలు ఎదురవుతున్నప్పటికీ వారికి ఎంతో విజయం లభ్యమవసాగింది.

కానీ ఆ కాలంలోనే ఒక సంఘటన వారికి ఎదురయింది. అది పరిస్థితులను ఒక్కసారిగా మార్చివేసింది. ఆ సంఘటన ఏమిటంటే ఒక ప్రసిద్ధ యూదు పండితుడయిన సౌలు అప్పటివరకు క్రైస్తవ మతానుయాయులపై దౌర్జన్యానికి, హింసకు పాల్పడుతూ కొనసాగినప్పటికీ అకస్మాత్తుగా ఒకరోజు క్రైస్తవాన్ని విశ్వసించాడు. అలాగే అతడు ఈ విధంగా ప్రకటించాడు : " దమాస్కస్ మార్గంలో నా మీద ఒక కాంతి ప్రసరించింది మరియు ఆకాశం నుంచి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క స్వరం ' నీవు నన్ను ఎందుకు వేధిస్తున్నావు? ' అని వినబడింది. ఆ సంఘటనతో నా హృదయం క్రైస్తవ ధర్మం పట్ల సంతృప్తి చెందింది"

సౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల వద్దకు చేరుకొని తన ఆకస్మిక మార్పు గురించి ప్రకటించినప్పుడు వారిలో అత్యధికులు అతడి విషయాన్ని ధృవీకరించేందుకు సిద్ధపడలేదు. కానీ అందరికంటే ముందు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యులలో ఒకరయిన బర్నాబాస్ సౌలును ధృవీకరించారు. ఆయన ధృవీకరణతో సంతృప్తి చెంది ఇతర శిష్యులు సౌలును తమలో ఒకడిగా చేర్చుకున్నారు. సౌలు తన పేరును ' పౌలు ' గా

**అధః సూచికలు**

**77.** ఈ చరిత్రలో ప్రాథమికంగా ఎన్‌సైక్లోపేడియా ఆఫ్ రిలీజియన్ అండ్ ఎథిక్స్ లోని 'క్రిస్టియానిటీ' ( క్రైస్తవం ) అనే వ్యాసం, సి.పి. ఎస్ క్లార్క్ వ్రాసిన సంక్షిప్త 'చర్చి చరిత్ర ', పాస్టర్ ఖుర్షీద్ ఆలమ్ రచించిన ' తవారీఖె కలీసాయె రూమతుల్ కుబ్‌రా ' మరియు బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా లోని వివిధ వ్యాసాల ద్వారా సహాయం తీసుకోబడింది.

మార్చుకున్నాడు. ఆ సంఘటన తర్వాత అతడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులతో కలిసి క్రైస్తవ మత ప్రచారంలో నిమగ్నుడయ్యాడు. చివరకు అతడి తీవ్రస్థాయి ప్రయత్నాల వల్ల యూదులు కానివారిలోనూ అత్యధికులు క్రైస్తవ ధర్మాన్ని స్వీకరించారు. ఆ సేవల కారణంగా క్రైస్తవ మతానుయాయులలో పౌలు యొక్క ప్రభావం అధికమవసాగింది. చివరకు అతడు క్రమక్రమంగా క్రైస్తవులలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క దైవత్వం, పాపపరిహారం మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంలో దైవత్వం మిళితమవడానికి సంబంధించిన విశ్వాసాలను కల్పించి బహిరంగంగా ప్రచారం చేయడం మొదలుపెట్టాడు. చరిత్ర గ్రంథాల ద్వారా విదితమయ్యే విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యులు ఆ సమయంలో పౌలను బహిరంగంగా వ్యతిరేకించారు. అయితే ఆ తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుల జీవిత చరిత్రలు పూర్తిగా కనుమరుగయిపోయాయి. [78] ఆ తర్వాత పౌలు యొక్క ప్రభావమే క్రైస్తవ ధర్మంపై అధికమవుతూపోసాగిందనే విషయం మాత్రమే మనకు తెలుస్తుంది.

## పరీక్షాకాలం

క్రీస్తుశకం నాల్గవ శతాబ్దారంభం వరకు క్రైస్తవ మతం ఒక అణచివేయబడుతున్న, ఇతరుల ప్రాబల్యంలో కొనసాగుతున్న మతంగా ప్రపంచంలో ఉనికిలో ఉన్నది. ఆ కాలాన్ని క్రైస్తవ చరిత్రకారులు ‘ పరీక్షాకాలం ’ అని పేర్కొంటారు. ఆ కాలంలో క్రైస్తవులపై రాజకీయంగా రోమన్లు దాపురించి పాలిస్తున్నారు. ఇక మతపరంగా యూదులు వారిపై ప్రాబల్యం వహించియున్నారు.

---

అధః సూచికలు

**78.** ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల జీవితచరిత్రలు తెలుసుకునేందుకై దోహదపడే ఏకైక సాధనమయిన లూకా వ్రాసిన అపొస్తలుల కార్యములు అనే పుస్తకం ఆ వైరుధ్యం తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల గురించి ఎంతమాత్రం ప్రస్తావించకుండా మౌనం వహించింది. పాఠకులచే చదవబడుతున్న ఈ పీఠిక యొక్క రెండవ అధ్యాయంలో పౌలు క్రైస్తవ ధర్మం విషయంలో పాల్పడిన ప్రక్షిప్తాలకు సంబంధించిన వివరణాత్మక ప్రసంగం పేర్కొనబడింది.



రోమన్లు మరియు యూదులు వారిని రకరకాలుగా వేధించడంలో ఏకీభవించియున్నారు. ఆ కాలపు ప్రత్యేకత ఏమిటంటే అప్పటివరకు క్రైస్తవ మతానికి చెందిన విశ్వాసాలు మరియు ఆరాధనల వ్యవస్థ క్రోడీకరించబడలేదు. అందుకే ఆ కాలంలో లెక్కలేనన్ని వర్గాలు క్రైస్తవ ప్రపంచంలో వ్యాపించియుండేవారు. కేమంట్ ( క్రీ.శ. 100 లో మరణం ), గనాషిష్ ( సుమారు క్రీ.శ. 117 లో మరణం ), పేప్యాస్ ( క్రీ.శ. 120 లో మరణం ), పోలీకార్ప్ ( క్రీ.శ. 155 లో మరణం ), ఆర్యానిస్ ( క్రీ.శ. 177 లో మరణం ) మొదలయినవారు ఆ కాలానికి చెందిన ప్రసిద్ధ క్రైస్త పండితులు. వారి రచనలు మరియు లేఖలే క్రైస్తవ మతానికి ప్రాతిపదికలయ్యాయి.

## కాన్స్టంటైన్ రాజు

క్రీ.శ. 306 క్రైస్తవ చరిత్రలో ఎంతో సంతోషకరమైన సంవత్సరం. ఎందుకంటే ఆ సంవత్సరంలోనే కాన్స్టంటైన్ రాజు - 1 రోమన్ సామ్రాజ్యానికి రాజయ్యాడు. అతడు క్రైస్తవ మతాన్ని స్వీకరించి దానిని శాశ్వతంగా పటిష్ఠపరిచాడు. ఒక రాజ్య పరిపాలకుడు క్రైస్తవులను హింసకు గురిచేయడానికి బదులు వారి మతాన్ని ప్రచారం చేయడమనేది చరిత్రలో అదే మొదటిసారి. అతడు కాన్స్టంటన్, సూర్, యెరూషలేము మరియు రోములో ఎన్నో చర్చిలను నిర్మించాడు మరియు క్రైస్తవ పండితులను ఎంతగానో గౌరవించి, పదవులను ఇచ్చి వారిని మతపరమైన పరిశోధనలలో నిమగ్నులయ్యేందుకై అంకితం గావించాడు. ఆ కారణంగానే అతడి పరిపాలనా కాలంలో అన్నిచోట్లా క్రైస్తవ పండితులకు చెందిన పెద్ద పెద్ద సభలు నిర్వహించబడ్డాయి. వాటిలో క్రైస్తవ విశ్వాస వ్యవస్థను పటిష్ఠవంతమైన రీతిలో క్రోడీకరించడం జరిగింది. ఆ క్రమంలో నేకియన్ కౌన్సిల్ మౌలిక ప్రాధాన్యతను కలిగియున్నది. అది క్రీ.శ. 325 లో నేకియ (Nicaea) . అనే ప్రాంతంలో ఏర్పాటయింది. ఆ కౌన్సిల్ లో మొదటిసారి త్రిత్వపు విశ్వాసం క్రైస్తవ మతం యొక్క మౌలిక విశ్వాసంగా అంగీకరించబడింది. అలాగే దానిని తిరస్కరించినవారిని ( ఉదాహరణకు ఆర్యాస్ మొదలయినవారిని) మతం నుంచి బహిష్కరించడం జరిగింది. ఆ సందర్భంలోనే మొట్టమొదటిసారి క్రైస్తవ విశ్వాసాలు క్రోడీకరించబడ్డాయి. ఆ క్రోడీకరణ ‘ అత్‌హనాసియన్ విశ్వాసం’ (Athanasian Creed ) అనే పేరుతో ప్రసిద్ధమయింది.[79]

నేకియన్ కౌన్సిల్ క్రైస్తవ మతానికి చెందిన మౌలిక విశ్వాసాలను క్రోడీకరించినప్పటికీ ఆ విశ్వాసాలు ఎంతగానో సంక్లిష్టంగా ఉన్న కారణంగా వాటి వివరణల విషయంలో సుదీర్ఘకాలం

పాటు తీవ్రస్థాయి వైరుధ్యం కొనసాగింది. అలాగే ఆ వైరుధ్యం విషయంలో తీర్పును వెలువరించేందుకై వివిధ ప్రాంతాలలో క్రైస్తవ పండితులతో కూడిన పెద్ద పెద్ద కౌన్సిళ్ళు ఏర్పాటవుతూ ఉండేవి. క్రీస్తుశకం నాల్గవ మరియు ఐదవ శతాబ్దాలలో ఈ చర్చలు ఎంతో ఉత్కృష్ట స్థాయిలో కొనసాగాయి. అందుకే ఆ కాలాన్ని క్రైస్తవ చరిత్రకారులు “ సభల యుగం ” (Age of Counsils ) లేదా ‘ చర్చల కాలం ’ (Controversy Period ) అని పిలిచేవారు.

## కాన్స్టంటన్ నుంచి గరీగోరీ వరకు

క్రీ.శ. 313 నుంచి క్రీ.శ. 529 వరకు గల కాలంలో క్రైస్తవ మతం రోమన్ సామ్రాజ్యంపై ప్రాబల్యం వహించియున్నది. విగ్రహాధనను కలిగియున్న మతాలు చుట్టుపక్కల ఎన్ని ఉన్నప్పటికీ రాజ్యంలో క్రైస్తవ మతానికే సర్వజనామోదం మరియు ప్రసిద్ధి లభించింది. అలాగే ఆ కాలంలో రోమన్ ప్రభుత్వం యొక్క విధాన సభ (Legislature ) సైతం క్రైస్తవ మతంచే ఎంతగానో ప్రభావితమయింది.

ఆ కాలానికి చెందిన ముఖ్య ప్రత్యేకత ఏమిటంటే ఆ కాలంలో క్రైస్తవ మతం రెండు రాజ్యాలలో విభజితమయింది. ఒక రాజ్యం తూర్పు దిశగా ఉంది. దాని రాజధాని కాన్స్టంటన్. అందులో బలఖాన్, గ్రీస్, ఆసియా శాఖ, ఈజిప్టు, దక్షిణాఫ్రికా మొదలయినవాటి ప్రాంతాలు చేరియున్నాయి. అలాగే అక్కడ అందరికంటే గొప్ప మత నాయకుడు పెట్రియాక్ (Patriaich ) గా పిలువబడేవాడు. ఇక రెండవ రాజ్యం పడమటి దిక్కున ఉండినది. దాని రాజధాని ఎప్పటివలె రోము. యూరప్‌కు చెందిన ఎక్కువ భాగం దాని అధీనంలోనే ఉండేది. అక్కడ అందరికంటే పెద్ద మత నాయకుడు ‘ పోప్ ’ గా లేదా ‘ పాపా ’ గా పిలువబడేవాడు. ఈ రెండు రాజ్యాలు మరియు మతపరమైన శక్తుల మధ్య ప్రారంభం నుంచే పరస్పర వైరుధ్యం ఉండినది. వాటిలో ప్రతి ఒక్కటీ

**అధః సూచికలు**

**79.** ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే ఏ వ్యవస్థ అయితే ‘ అత్‌హనాసియన్ విశ్వాసం’ (Athanasian Creed ) పేరుతో ప్రసిద్ధమయినదో అది వాస్తవానికి అత్‌హానీషీస్ ది కాదు. అతడి తర్వాతి కాలంలో ఎవరో ఈ విశ్వాసాల వ్యవస్థను ఆ పేరుతో క్రోడీకరించడం జరిగింది.



తన మతపరమైన ఆధిక్యతను చాటుకోవాలని కోరుకునేది.

ఆ కాలానికి చెందిన రెండవ ప్రత్యేకత ఏమిటంటే అందులో వైరాగ్య భావన ఉనికిలోకి వచ్చింది. ‘ వైరాగ్యం ’ అనగా ‘ దైవప్రీతి కేవలం ప్రపంచ కార్యకలాపాలన్నింటినీ విడనాడడం ద్వారా మాత్రమే సాధించబడుతుంది. మానవుడు తనను తాను ఎంతగా కష్టపెట్టుకుంటాడో అంతగానే అతడు దేవునికి దగ్గరవుతాడు’ అనే విశ్వాసం. ఈ వైరాగ్య భావనకు సంబంధించిన సూచనలు క్రీస్తుశకం నాల్గవ శతాబ్దంలోనే పొడసూపసాగాయి. ఇక ఐదవ శతాబ్దంలోనయితే బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాలలో పలు క్రైస్తవ మఠాలు వైరాగ్యసాధన కొరకు నెలకొన్నాయి కూడా. అయితే వైరాగ్యాన్ని ఒక పటిష్ఠ వ్యవస్థగా రూపుదిద్దినది క్రీస్తుశకం ఆరవ శతాబ్దానికి చెందిన పాకమ్ మిస్రీ. పాకమ్ తర్వాత బాసీలియూస్ మరియు జేరూమ్ ఈ వ్యవస్థకు చెందిన ప్రసిద్ధ నాయకులయ్యారు.

## అంధకార యుగం

క్రీ.శ. 590 లో గరీగోరీ మొదటి పోప్ అయ్యాడు. ఆయన కాలం నుంచి మొదలుకొని షారిలేమీన్ ( క్రీ.శ. 800, హిజ్రీశకం. 184 ) వరకు గల కాలం క్రైస్తవ చరిత్రకారులు ‘ అంధకార యుగం ’ ( Dark Ages ) గా పిలిచే సుదీర్ఘకాలానికి చెందిన మొదటి భాగం. ఎందుకంటే క్రైస్తవ చరిత్రలో ఆ కాలం రాజకీయ మరియు వైజ్ఞానిక పతనావస్థకు చెందిన కాలం. దానికి ప్రధాన కారణమేమిటంటే ఆ కాలంలో ఇస్లాం ఉత్థానదశకు చేరుకోసాగింది. క్రైస్తవులలో వైరుధ్యాలు మరియు అలజడులు తుపాను కొనసాగుతూ ఉన్నది.

ఆ కాలానికి చెందిన రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. ఒకటి ఏమిటంటే ఆ కాలంలో పాశ్చాత్య క్రైస్తవులు యూరప్‌కు చెందిన వివిధ ప్రాంతాలలో క్రైస్తవ మత ప్రచారాన్ని ప్రారంభించారు. బ్రిటన్ మరియు జర్మనీ మొదలయిన ప్రాంతాలలో మొట్టమొదటిసారిగా రోమన్ క్రైస్తవులకు మతపరమైన విజయం ప్రాప్తమయింది. తత్ఫలితంగా నాలుగు శతాబ్దాల తరబడి నిరంతరాయంగా కొనసాగిన ప్రయత్నాల తర్వాత సమస్త యూరప్ క్రైస్తవంగా మారిపోయింది.

రెండవ ప్రత్యేకత ఏమిటంటే ఆ కాలంలోనే ఇస్లాం సూర్యుడు ఫారాన్ శిఖరాల నుంచి ఉదయించడం జరిగింది. అలాగే చూస్తుండగానే ప్రపంచంలో సగభాగం వరకు ఇస్లాం వ్యాపించింది. పాశ్చాత్య ప్రపంచంలో ఈజిప్టు, ఆఫ్రికా, స్పెయిన్ మరియు సఖలియహ్ లలో మరియు ప్రాచ్య ప్రపంచంలో సిరియా మరియు ఇరాన్‌కు చెందిన బ్రహ్మాండమైన రాజ్యాలు ముస్లింల అధీనంలోకి

వచ్చాయి. ఆ కారణంగా ముఖ్యంగా ప్రాచ్య ప్రాంతాలలో క్రైస్తవ ప్రాబల్యం క్షీణించసాగింది.

## మధ్యయుగం

క్రీ.శ. 800, హిజ్రీశకం. 184 నుంచి క్రీ.శ. 1521, హిజ్రీశకం. 928 ) వరకు గల కాలం ' మధ్యయుగం ' (Mediaeval Era ) అని పిలువబడుతుంది. ఆ కాలపు మౌలిక ప్రత్యేకత పోప్ మరియు ఆ కాలపు రాజుకు మధ్య సుదీర్ఘకాలం పాటు కొనసాగిన అంతర్యుద్ధమే. అల్‌ఫ్రెడ్ ఈ. గార్వే ఆ కాలాన్ని మూడు భాగాలుగా విభజించారు :

**1.** షార్‌లీమన్ నుంచి మొదలుకొని గరీగోరీ - 7 వరకు గల కాలం ( క్రీ.శ. 800 ( హిజ్రీశకం 184 ) నుంచి క్రీ.శ. 1073 ( హిజ్రీశకం 466 ) వరకు ). ఈ కాలంలో పోప్ పాలన ప్రాబల్యం వహించసాగింది.

**2.** గరీగోరీ - 7 నుంచి బోనీఫేస్ - 7 వరకు గల కాలం ( క్రీ.శ. 1073 ( హిజ్రీశకం 466 ) నుంచి క్రీ.శ. 1294 ( హిజ్రీశకం 693 ) వరకు ). ఈ కాలంలో పోప్ కు పాశ్చాత్య యూరప్‌లో పరిపూర్ణ అధికారం ప్రాప్తమయింది.

**3.** బోనీఫేస్ - 7 నుంచి సంస్కరణా యుగం వరకు గల కాలం ( క్రీ.శ. 1294 ( హిజ్రీశకం 693 ) నుంచి క్రీ.శ. 1517 ( హిజ్రీశకం 923 ) వరకు ). ఈ కాలంలో పోప్ పాలన పతనదశను చవిచూసింది మరియు సంస్కరణోద్యమాలు వెలుగులోకి రావడం మొదలయింది.[80]

మధ్యయుగంలో ఏయే ముఖ్యమైన సంఘటనలు చోటుచేసుకున్నాయో వాటికి సంబంధించిన సంక్షిప్త సమాచారం క్రింద పేర్కొనబడుతోంది :

**అథః సూచికలు**

**80.** ఇది మరియు ఇకముందు పేర్కొనబడే క్రైస్తవ చరిత్రకు సంబంధించిన అంశం మొత్తం ఎన్‌సైక్లోపేడియా ఆఫ్ రిలీజియన్ అండ్ ఎథిక్స్, పేజీ : 589 నుంచి 596 వరకు, సంపుటి : 3, ' క్రిస్టియానిటీ ' ( క్రైస్తవం ) అనే వ్యాసం నుంచి స్వీకరించబడింది.

( మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ, అథః సూచికల కూర్పుకర్త )



## మహా కాపట్యం

మహా కాపట్యం (Great schism ) అనేది క్రైస్తవ చరిత్రకు చెందిన ఒక పారిభాషిక పదం. దీనికి అర్థం ప్రాచ్య మరియు పశ్చిమ చర్చిల మధ్య నెలకొన్న గొప్ప వైరుధ్యం. ఆ వైరుధ్యం కారణంగా ప్రాచ్య చర్చి శాశ్వతంగా రోమన్ కేథొలిక్ చర్చి నుంచి వేరయిపోయింది. అలాగే అది తన పేరును సైతం మార్చుకొని ' ది హోలీ ఆర్థడాక్స్ చర్చ్ ' (The Holy Orthodox Church ) అని పెట్టుకున్నది. మహా కాపట్యానికి దారితీసిన కారణాలు ఎన్నో ఉన్నాయి. కానీ వాటిలో కొన్ని ముఖ్యమైన కారణాలు క్రింద పేర్కొనబడుతున్నాయి :

( 1 ) ఆ విధంగా వేరయిపోవడానికి మొదటి కారణం ప్రాచ్య మరియు పాశ్చాత్య చర్చిల మధ్య నెలకొన్న సైద్ధాంతిక వైరుధ్యం. ప్రాచ్య చర్చి యొక్క విశ్వాసమేమిటంటే ' పరిశుద్ధాత్మ ' ( దేవుని అస్తిత్వపు అంశ ) అనేది కేవలం ' తండ్రి ' అనే అస్తిత్వాంశ నుంచి మాత్రమే వెలువడింది. ' కుమారుడు' అనే అస్తిత్వం దాని కొరకు కేవలం ఒక మాధ్యమం స్థాయిని మాత్రమే కలిగియుంటుంది. అయితే పాశ్చాత్య చర్చి ఇలా పేర్కొంటుంది: ' పరిశుద్ధాత్మ ' అనే అస్తిత్వాంశ ' తండ్రి ' మరియు ' కుమారుడు ' అనే రెండింటి ద్వారా వెలువడింది. అలాగే ప్రాచ్య చర్చి అభిప్రాయమేమిటంటే 'కుమారుని ' యొక్క స్థాయి ' తండ్రి ' యొక్క స్థాయి కంటే తక్కువ. అయితే పాశ్చాత్య చర్చి విశ్వాసమేమిటంటే ఇద్దరూ పూర్తిగా సమానులు. ప్రాచ్య చర్చి పాశ్చాత్యులపై చేసే ఆరోపణ ఏమిటంటే వారు తమ విశ్వాసాన్ని నిరూపించేందుకై నేకియన్ కౌన్సిల్ యొక్క తీర్పులో లేని కొన్ని పదాలను తన తరఫున స్వయంగా జోడించారు.

( 2 ) రెండవ కారణమేమిటంటే ప్రాచ్య మరియు పాశ్చాత్య చర్చిలలో సంతతిపరమైన వ్యత్యాసాలు ఎంతగానో వేళ్ళూనుకొనియున్నాయి. పాశ్చాత్య ప్రపంచంలో ఇటలీ మరియు జర్మనీ సంతతులు ఉన్నాయి. ప్రాచ్య ప్రపంచంలో గ్రీకు మరియు ఆసియా సంతతులు ఉన్నాయి.

( 3 ) ఇంతకుముందే పేర్కొనబడినట్లుగా రోమన్ సామ్రాజ్యం రెండు ముక్కలుగా విభజితమయింది. అందుకే కాన్‌స్టంటైన్ యొక్క నగరం రోముకు చెందిన ప్రాచీన నగరానికి పూర్తిగా ప్రత్యర్థిగా మారిపోయింది.

( 4 ) అయినప్పటికీ రోము యొక్క పోప్ తన అధికారమంతటినీ కాన్‌స్టంటైన్ యొక్క ప్యాట్రిక్ కు

ధారాదత్తం చేసేందుకు లేదా ఆయనను తన భాగస్వామిగా చేసుకునేందుకు ఎంతమాత్రం సిద్ధపడలేదు.

( 5 ) ఆ పరిస్థితుల కారణంగా విభేదం తారాస్థాయికి చేరుకోసాగింది. ఆ కాలంలోనే పోప్ లియోనిహిమ్ క్రీ.శ. **1054** ( హిజ్రీశకం **446** ) లో పాశ్చాత్య విశ్వాసాలు మరియు సిద్ధాంతాలను ప్రాచ్య ప్రపంచం మీదికి రుద్దేందుకు ప్రయత్నించారు. కాన్స్టంటైన్ కు చెందిన ప్యాట్రిక్ మైకేల్ దానిని నిరాకరించారు. పోప్ కు చెందిన ప్రతినిధులు సెయింట్ సూఫియా చర్చిలో బలిపీఠం మీద శాప సంబంధిత వాక్యాలను వ్రాశారు. అంతే ! ఆ సంఘటన అగ్నికి ఆజ్యం పోసింది. ఆ విధంగా మహా కాపట్యం పూర్తయిపోయింది.[81]

## శిలువ యుద్ధాలు

ఆ కాలానికి చెందిన రెండవ ప్రత్యేక శిలువ యుద్ధాలు ( క్రూసేడులు ). వాటిని క్రైస్తవ చరిత్రకారులు ‘ క్రూసేడులు ’ ( Crusade ) అనే పేరుతో స్మరిస్తారు. హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో బైతుల్ ముఖద్దిస్, సిరియా మరియు పాలస్తీనా ప్రాంతాన్ని ముస్లింలు జయించారు. ఆ సమయంలోనయితే క్రైస్తవ ప్రపంచం కొరకు ఆత్మరక్షణే పెద్ద సమస్యగా ఉండినది. అందుకే క్రైస్తవులు ముందడుగు వేసి ఆ పవిత్ర ప్రాంతాలను తిరిగి ఆక్రమించడానికి సంబంధించి కనీసం ఊహించలేకపోయేవారు. అయితే ముస్లింల యొక్క పురోగమిస్తున్న శక్తి ఎప్పుడయితే నిలిచిపోయిందో, ముస్లింలు ఎప్పుడయితే కొంచెం బలహీనపడ్డారో అప్పుడు క్రైస్తవ రాజులు తమ మతాచార్యుల సూచన మేరకు బైతుల్ ముఖద్దిస్ ను తిరిగి స్వాధీనం చేసుకునే బాధ్యతను తీసుకున్నారు. ఆ యుద్ధాలు సల్జౌఖీ తుర్కులు మరియు అయ్యూబీ రాజులకు వ్యతిరేకంగా కొనసాగాయి. ఆ యుద్ధాలకు ముందు మతపరమైన యుద్ధం లేదా ‘క్రూసేడుల’ కు సంబంధించిన భావననే క్రైస్తవ మతం కలిగియుండేది కాదు. కానీ క్రీ.శ. **1095** ( హిజ్రీశకం **488** ) లో పోప్

**అథః సూచికలు**

**81.** Adency The Greek and Eastern Churches P. 241 as quoted by the Enoy of Religion and Ethics P. 590 V. 3



అర్బన్ - **2** కలీర్ మౌంట్ కౌన్సిల్ లో ఈ విధంగా ప్రకటించాడు : ‘క్రూసేడు మతపరమైన యుద్ధం.’ సీ. పీ. ఎస్. క్లార్క్ తన ‘ చర్చి చరిత్ర ’ అనే గ్రంథంలో ఆ ప్రకటన గురించి ప్రస్తావిస్తూ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ప్రజలను ప్రోత్సహించేందుకై అర్బన్ ‘ ఏ వ్యక్తయితే ఈ యుద్ధంలో పాలుపంచుకుంటాడో ఆ వ్యక్తికి మన్నింపు ప్రసాదించబడుతుందనే విషయం నిశ్చితం.’ అని బహిరంగంగా ప్రకటించాడు. అలాగే ముహమ్మద్ (స) వలె ఆయన కూడా ‘ ఎవరయితే ఈ యుద్ధంలో మరణిస్తారో వారు నేరుగా స్వర్గంలోకి ప్రవేశిస్తారు [82] ’ అని వాగ్దానం చేయడం జరిగింది”

ఆ విధంగా ఏడు శిలువ యుద్ధాలు ( క్రూసేడులు ) చేయబడ్డాయి. వాటిలో చివరకు క్రైస్తవులు సుల్తాన్ సలాహుద్దీన్ అయ్యూబీ చేతిలో ఘోరమైన రీతిలో ఓడిపోయారు.[83]

## పోప్ గారి దుర్మార్గాలు

శిలువ యుద్ధాల తర్వాత పోప్ యొక్క అధికారం మరియు ఆధిపత్యం చాలావరకు తగ్గిపోసాగింది. కానీ పోప్ అన్నూ సెయింట్ - **4** ( క్రీ.శ. **1243** / హిజ్రీ శకం **641** ) కాలం నుంచి ఆయన ప్రభావం మరియు పటిష్ఠత బాగా క్షీణించసాగింది. దానికి కారణమేమిటంటే అన్నూ సెయింట్ - **4** తన పదవిని దుర్వినియోగం చేస్తూ ఆ పదవిని రాజకీయ మరియు ప్రాపంచిక ప్రయోజనాల కొరకు ఉపయోగించనారంభించాడు. అతడి కాలంలో మన్నింపు పత్రాల వాణిజ్యం సర్వవ్యాప్తమయింది. ప్రత్యర్థి వర్గాలకు చెందినవారిని సజీవంగా దహించడం జరిగింది. తర్వాతి పోప్లు ఆ దుర్మార్గాలను పరాకాష్ఠ స్థాయికి తీసుకెళ్ళారు. ఆ కాలంలోనే పోప్ బోనీఫేస్ - **7** ఎడ్వర్డ్ -**1** రాజు పట్ల మరియు ఫిలిప్ - **4** రాజు పట్ల గొప్ప శత్రుత్వం కొనసాగించాలని

**అథః సూచికలు**

**82.** Clarke, Short History of the Church P. 204

**83.** ఈ యుద్ధాల చరిత్ర మరియు వాటి రాజకీయ మరియు మతపరమైన నేపథ్యం కొరకు చూడండి : క్రీ.శ. **1961** లో సింధ్ సాగర్ అకాడమీ లాహోర్ ’ ద్వారా ప్రచురించబడిన మేజర్ జనరల్ ముహమ్మద్ అక్బర్ ఖాన్ గారు రచించిన గొప్ప వైజ్ఞానిక గ్రంథమయిన “ క్రూసేడ్ ఔర్ జిహాద్ ”

నిర్ణయించుకున్నాడు. తత్ఫలితంగా రోమన్ సామ్రాజ్యంతో 71 సంవత్సరాల వరకు ( క్రీ.శ. 1305 / హిజ్రీశకం 704 నుంచి క్రీ.శ. 1376 / హిజ్రీశకం. 779 వరకు ) పోప్ ఆధిపత్యం పూర్తిగా అంతరించింది. ఆ కాలంలో పోప్ ఫ్రాన్స్‌లో ఉండేవారు. అందుకే ఆ కాలాన్ని ' అసీరీ బాబిల్ ' ( Babylonish Captivity ) అనే పేరుతో స్మరించడం జరుగుతుంది. ఆ తర్వాత క్రీ.శ.1378 / హిజ్రీశకం. 780 నుంచి క్రీ.శ. 1413 / హిజ్రీశకం 816 వరకు ఎదురయిన క్రొత్త కష్టం ఏమిటంటే క్రైస్తవ ప్రపంచంలో ఒక పోప్ కు బదులు ఇద్దరు పోప్‌లు ఎంపిక అవడం మొదలయింది. వారిలో ప్రతి ఒక్కరూ తన అధికారం సర్వోత్తమమైనదని ప్రకటించుకునేవారు. పోప్ కార్డినల్స్ ద్వారా ఎంపిక చేసుకోబడేవారు. ఒక పోప్ ఫ్రాన్స్, స్పెయిన్ మరియు నేపల్స్ ప్రాంతాల కొరకు ఎంపికయ్యేవారు. ఆ పోప్ ను ఏవినన్ పోప్ ( Avignon Pope ) అని పిలిచేవారు. ఇక రెండవ పోప్ ఇటలీ, ఇంగ్లాండ్ మరియు జర్మనీ ప్రాంతాల కొరకు ఎంపికయ్యేవారు. ఆ పోప్ ను రోమన్ పోప్ ( Roman Pope ) అని పిలిచేవారు. ఆ ఉపద్రవాన్ని సైతం పలువురు చరిత్రకారులు ' మహా కాపట్యం ' అని పిలుస్తారు.

## సంస్కరణ కొరకు వ్యర్థ ప్రయత్నాలు

ఏ కాలంలోనయితే పోప్ గారి దుర్మార్గాలు ఉచ్ఛదశలో కొనసాగుతూ ఉండేవో ఆ కాలంలో ఎంతోమంది సంస్కర్తలు పరిస్థితులను సంస్కరించేందుకు ప్రయత్నించారు. వారిలో వైక్లిఫ్ ( Wycklift ) ( క్రీ.శ. 1384 / హిజ్రీశకం 786 లో మరణం ) పేరు ప్రథమంగా వినిపిస్తుంది. ఆయన చర్చి కల్పించిన దురాచారాలను తీవ్రంగా ద్వేషించేవారు. అలాగే ఆయన సత్యసంధులయిన మరియు ధర్మనిష్ఠాపరులయిన పోప్‌లు ఎంపిక కాబడాలనే సందేశాన్ని వ్యాపింపజేసేవారు. ఆయనే అందరికంటే ముందు బైబిల్ ను ఇంగ్లీష్ భాషలోకి అనువదించారు. అది క్రీ.శ. 1385 / హిజ్రీశకం.787 లో ప్రచురించబడింది. వాస్తవానికి అంతకు ముందే బైబిల్ ను ఏదయినా ఇతర భాషలో అనువదించడమనేది తీవ్రమైన నేరంగా పరిగణించబడేది. ఆయన బోధనలచే ప్రభావితులయి ఆ తర్వాత జాన్ హస్ ( John Huss ) మరియు జేరోమ్ ( Jerome ) లు సంస్కరణ కొరకు ఉద్యుక్తులయ్యారు. కానీ అప్పటికీ ఆ సంస్కరణల కొరకు వాతావరణం అనుకూలంగా లేదు.

పోప్‌ల మధ్య వైరుధ్యం మరియు ' మహా కాపట్యాన్ని ' అంతమొందించేందుకై క్రీ.శ.1409 / హిజ్రీశకం. 812 లో పీసా కౌన్సిల్ ( Counsil of Pisa ) పిలువబడింది. అందులో 80



మంది బిషప్పులు పాల్గొన్నారు. వారు పరస్పరం అసూయ చెందే ఇద్దరు పోప్‌లను పదవీచ్యుతులను గావించి అలెగ్జాండర్ - 5 ను పోప్ గా ఎంచుకున్నారు. కానీ అతడు వెనువెంటనే మరణించాడు. ఆ తర్వాత జాన్ బస్ట్‌డ్ - 2 ను పోప్ గా ఎంపిక చేయడం జరిగింది. కానీ అతడు సైతం తన సమకాలికులయిన పోప్‌లను అణచివేయలేకపోయాడు. తత్ఫలితంగా చర్చిలో ఇద్దరు పోప్‌లకు బదులు ముగ్గురు పోప్‌లు ఉనికిలోకి వచ్చారు. ఆ విధంగా చర్చి యొక్క వైరుధ్యం మరింత పెరిగింది.

చివరకు నవంబర్ క్రీ.శ. 1414 / హిజ్రీశకం 1817 లో కాన్స్టంటస్ ప్రాంతంలో ఒక కౌన్సిల్ ఏర్పాటు చేయబడింది. అందులో ' మహా కాపట్యం ' అయితే అంతరింపజేయబడింది. కానీ అదే కౌన్సిల్ లో జాన్ హస్ యొక్క సంస్కరణాత్మక బోధనలు ధర్మంలో కల్పించబడిన విషయాలుగా ఏకగ్రీవంగా తీర్మానించబడ్డాయి. తత్ఫలితంగా జాన్ హస్ మరియు ఆయన శిష్యుడయిన జేరోమ్ ను సజీవంగా దహించివేయడం జరిగింది. పర్యవసానంగా పోప్‌ల అనైతిక మరియు మతపరమైన దుర్మార్గాలు ఎప్పటివలె కొనసాగుతూనేపోసాగాయి.

కానీ జాన్ హస్ యొక్క ఉద్యమం జాగృతమొనరించే ఉద్యమం. కనుక అది దౌర్జన్యం మరియు హింస ద్వారా అణచివేయబడలేదు. దాని బోధనల ద్వారా ప్రభావితులయ్యేవారి సంఖ్య అధికమవసాగింది. చివరకు పోప్ కు తన అధికారం పతనమవడాన్ని గమనించి క్రీ.శ. 1431 / హిజ్రీశకం 834 లో బాసిల్ లో ఒక కౌన్సిల్ ను సమావేశపరచాడు. అందులో సంస్కరణాత్మక ఉద్యమాన్ని ఆధారాల ద్వారా అణచివేసేందుకై ప్రయత్నం జరిగింది. కానీ దానికి చెందిన ప్రత్యేక పర్యవసానమేదీ వెలువడలేదు.

## సంస్కరణాయుగం మరియు ప్రొటెస్టెంట్ వర్గం

చివరకు క్రీ.శ. 1483 / హిజ్రీశకం 888 లో ప్రొటెస్టెంట్ వర్గ స్థాపకుడయిన మార్టిన్ లూథర్ జన్మించారు. ఆయన పోప్ ఆధిపత్యానికి గండికొట్టారు. ఆయన తన జీవితంలో అన్నింటికంటే మొదట 'మన్నింపు పత్రాల ' వ్యాపారానికి వ్యతిరేకంగా గళమెత్తారు. దానికి ప్రసిద్ధి లభించిన తర్వాత ఆయన పోప్ యొక్క అసాధారణ అధికారాలకు వ్యతిరేకంగా విద్రోహ గళం విప్పారు. అలాగే బాప్తీస్మము మరియు ప్రభువు భోజనం తప్ప రోమన్ కేథొలిక్ చర్చి ఆవిష్కరించిన ఆచారాలన్నింటినీ కల్పిత ఆచారాలుగా పేర్కొన్నారు. స్విట్జర్లాండ్ లో జ్వింగ్లీ ( Zwingli )

అదేవిధంగా గళమెత్తడం జరిగింది. ఆ తర్వాత పదహారవ శతాబ్దం ప్రారంభంలో జాన్ కాల్విన్ ఆ ఉద్యమంతోటే జెనీవాలో ముందడుగు వేయడం జరిగింది. చివరకు ఆ వాణి ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ మరియు యూరప్ కు చెందిన ప్రతి భూభాగంలోనూ వినిపించనారంభించింది. చివరకు ఇంగ్లాండ్ రాజు అయిన హెన్రీ - 7 మరియు ఎడ్వర్డ్ - 4 లు సైతం ఆ ఉద్యమం ద్వారా ప్రభావితులయ్యారు. ఆ విధంగా ప్రొటెస్టెంట్ వర్గం కేథొలిక్ చర్చికి పటిష్ఠమైన ప్రత్యర్థిగా మారిపోయింది.

## బౌద్ధిక యుగం

ఆ తర్వాత యూరప్ శాస్త్రీయ మరియు సాంకేతిక అభివృద్ధిలో ప్రపంచంలోని ప్రతి భూభాగాన్నీ వెనక్కినెట్టివేసిన స్వర్ణయుగం మొదలయింది. అప్పటివరకు లోయలలో పడి నిదురిస్తున్న యూరప్‌కు చెందిన జాతులు మేల్కొన్నాయి. పాస్టర్లు మరియు పోప్ ల యొక్క విజ్ఞానం పట్ల ద్వేషం మరియు దుర్మార్గాలు వాటి హృదయాలలో మతం పట్ల తీవ్రస్థాయి ద్వేషాన్ని జనింపజేశాయి. మార్టిన్ లూథర్ మొట్టమొదటిసారి చర్చికి వ్యతిరేకంగా పోరాడేందుకు మరియు బైబిల్ కు వ్యాఖ్యానం మరియు వివరణలను అందజేసే విషయంలో తన పూర్వీకులతో విభేదించే సాహసానికి పూనుకోవడం జరిగింది. అయితే ఆ ద్వారం ఒక పర్యాయం తెరచుకున్న తర్వాత ఇక తెరచుకుంటూనేపోయింది. లూథర్ కేవలం బైబిల్ కు వ్యాఖ్యానాన్ని మరియు వివరణలను అందజేసే విషయంలో స్వీయాధికారాన్ని ఉపయోగించడం జరిగిందే గానీ బైబిల్ ను విమర్శించే సాహసానికి ఆయన సైతం పూనుకోలేకపోయాడు. కానీ ఆయన తర్వాత ఏ చింతనాపరులయితే బుద్ధివాదాన్ని ( Rationalism ) లేవనెత్తి ముందుకువచ్చారో వారు తమ విమర్శలో బైబిల్ ను సైతం వదలిపెట్టలేదు. వారు క్రైస్తవ మతానికి చెందిన ఒక్కొక్క విశ్వాసాన్ని తమ విమర్శకు, నిందలకు, ఆరోపణలకు మరియు హేళనకు గురిచేయనారభించారు.

వారి నినాదమేమిటంటే మతానికి చెందిన ఒక్కొక్క విషయాన్ని, విశ్వాసాన్ని బుద్ధి అనే గీటురాయితో వివేచించాలి. అలాగే బుద్ధి పరిధిలోకి రాని ప్రతి విషయాన్నీ పూర్తిగా విడచిపెట్టేయాలి. అందుకొరకు సుదీర్ఘకాలంగా చర్చి పవిత్రమైన వస్త్రాలను తొడిగించి హృదయానికి హత్తుకుంటూ వస్తున్న విశ్వాసాలను మరియు సిద్ధాంతాలను సైతం విడనాడవలసివచ్చినా వెనుకాడరాదు. వారు తమను తాము బుద్ధివాదులు ( Rationalist ) గా మరియు తమ కాలాన్ని ‘ బౌద్ధిక యుగం ’ గా పేర్కొంటారు.



విలియమ్ షలింగ్‌వర్త్ ( క్రి.శ. 1602 / హిజ్రీశకం. 1012, క్రీ.శ. 1644 /హిజ్రీశకం 1054) ఈ వర్గానికి చెందిన మహా నాయకుడు. ఈయన మొట్టమొదటిసారి బుద్ధివాదాన్ని వినిపించారు.[84] లార్డ్ హర్బట్ ( క్రీ.శ. 1583 / హిజ్రీశకం. 991, క్రీ.శ. 1684 / హిజ్రీశకం.1058) మరియు థామస్ హోబస్ ( క్రీ.శ. 1588 / హిజ్రీశకం 996 , క్రీ.శ. 1671 / హిజ్రీశకం. 1082) మొదలయినవారు కూడా ఈ వర్గానికి చెందిన నాయకులుగా పరిగణించబడ్డారు.

బుద్ధివాదానికి సంబంధించిన ఆ మత్తు ఆవహించనారంభించినప్పుడు ఏ విశ్వాసమూ దాని కబంధహస్తాల నుంచి తప్పించుకోలేకపోయింది. చివరకు వోల్టేర్ ( క్రీ.శ. 1694 / హిజ్రీశకం.1105, క్రీ.శ. 1788 / హిజ్రీశకం. 1202 ) మొదలయిన నాస్తికులు ( Sceptics ) సైతం ప్రభవించారు. వారు ఏకంగా దేవుని ఉనికి విషయంలో సందేహ బీజాలను నాటారు. ఆ తర్వాత బహిరంగంగా దేవుని నిరాకరించడం మొదలయింది. మన కాలానికి చెందిన ప్రసిద్ధ తత్త్వవేత్త అయిన బెర్ట్రాండ్ రస్సెల్ ఈ వర్గానికి చెందిన ఆఖరి ప్రతినిధి. ఆయన ఇప్పటికీ సజీవులుగా ఉన్నారు.[85] ( పాఠకులచే చదవబడుతున్న ‘ సత్య ప్రకటన ’ అనే ఈ గ్రంథానికి మాతృక అయిన ‘ఇజ్‌హారుల్ హఖ్ ’ గ్రంథ మూలరచయిత ఆ గ్రంథాన్ని వ్రాస్తున్న కాలంలో బెర్ట్రాండ్ రస్సెల్ సజీవులుగా ఉన్నారు -- తెలుగు అనువాదకుడు )

## ఆధునికోద్యమం

మతాన్ని విశ్వసించేవారికి వ్యతిరేకంగా బుద్ధివాదం యొక్క ప్రతిచర్య రెండు రకాలుగా ఉనికిలోకి వచ్చింది. కొంతమంది బుద్ధివాదం యొక్క ఉద్యమం ద్వారా ప్రేరేపితులయి, ప్రభావితులయి మతంలో కొన్ని మార్పులు చేయనారంభించారు. ఆ ఉద్యమాన్ని ‘ఆధునికోద్యమం’ ( Modernism ) అంటారు. వారి అభిప్రాయం ఈ విధంగా ఉంది : “ ‘మతం’ అనేది

**అథః సూచికలు**

**84.** Clarke, Short History of the Church P. 394

**85.** క్రైస్తవం మరియు మతానికి సంబంధించి ఈయన యొక్క విద్రోహపూరిత సిద్ధాంతాల గురించి తెలుసుకునేందుకై ఆయన వ్రాసిన ప్రసిద్ధ వ్యాసం ‘ నేను ఎందుకు క్రైస్తవుడను కాను?’ ను చదవగలరు.

ప్రాథమికంగా సరియైనదే. కానీ దాని విషయంలో వ్యాఖ్యానం మరియు వివరణలు తప్పుడు రీతిలో అందజేయబడుతూవచ్చాయి. బైబిల్ లో ఎంతటి ఆకర్షణ ఉందంటే దానిని ప్రతి కాలానికి చెందిన ఆవిష్కరణలకు మరియు సాంకేతిక పరిశోధనలకు అనుగుణంగా మలచవచ్చు. ఆ లక్ష్యసాధన కొరకు బైబిల్ కు చెందిన కొన్ని అనావశ్యక భాగాలు విశ్వసనీయం కావు. అలాగే దానికి చెందిన పరంపరానుగతంగా ఉల్లేఖించబడుతూవచ్చిన కొన్ని పదాలను మరియు అర్థాలను సైతం త్యాగం చేయవచ్చు.

డాక్టర్ ఫుల్ లీన్ వివరణ ప్రకారం ఈ వర్గానికి చెందిన మహాగురువు ప్రసిద్ధ తత్త్వవేత్త అయిన రూసో ( Roussean ) మన సమీపకాలంలో ప్రొఫెసర్ హార్న్యాక్ [86]( Harnack ) మరియు రీనాన్ ( Renan ) లు ఈ వర్గానికి చెందిన ప్రసిద్ధులయిన మరియు యోగ్యులయిన ప్రతినిధులు.

## పునరుజ్జీవనోద్యమం

మతాన్ని విశ్వసించేవారికి వ్యతిరేకంగా బుద్ధివాదం యొక్క రెండవ ప్రతిచర్య అందుకు పూర్తి విరుద్ధంగా ఈ విధంగా ఉనికిలోకి వచ్చింది : కొన్ని మతపరమైన వర్గాలలో కేవలం రోమన్ కేథొలిక్ మతాన్ని తిరిగి పూర్తిగా పునరుజ్జీవింపజేయాలనే ఉద్యమం మొదలయింది. ఆ ఉద్యమం ' ప్రాచీన మత పునరుజ్జీవనోద్యమం' ( Catholic Revival Movement ) అని పిలువబడుతుంది.

ఈ ఉద్యమ ధ్వజవాహకులు బుద్ధివాదులకు వ్యతిరేకంగా యుద్ధం చేయనారంభించారు. వారు ఈ విధంగా పలికారు: " ' క్రైస్తవమనగా మన పూర్వీకులు అర్థం చేసుకున్నట్టిదే. దాని

---

**అథః సూచికలు**

**86.** హార్నాక్ రచించిన ' క్రైస్తవం అంటే ఏమిటి? ' అనే వివాదాస్పద గ్రంథం ఈ అంశం గురించి వ్రాయబడిన పుస్తకాలన్నింటిలో ఎంతగానో ఆలోచింపజేసే గ్రంథం. అది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] మానవుడు అనే విషయాన్ని ఆధారాల ద్వారా ఆయన పేర్కొన్నారు. దాని ఇంగ్లిష్ అనువాదం " What is Christianity ? " అనే పేరుతో పలుమార్లు ప్రచురించబడింది.



ప్రస్తావన వారి కౌన్సిళ్ళ నిర్ణయాలలో వెలువడుతూ వస్తోంది. చర్చి తిరిగి అన్నింటికంటే ఎక్కువ అధికారాలను కలిగియున్న సంస్థగా రూపుదిద్దుకోవాలి. అలాగే కేథొలిక్ విశ్వాసాలలో ఎటువంటి మార్పులూ చేయవలసిన అవసరం లేదు. '' ఈ ఉద్యమం క్రీస్తుశకం 19 వ శతాబ్దంలో ప్రారంభమయింది. అది పాశ్చాత్యులు భౌతికవాదాన్ని పూర్తిగా అనుభవపూర్వకంగా తెలుసుకొని దాని ద్వారా ఎన్నోరకాలుగా గాయపడి వెనుదిరుగుతున్న కాలం. భౌతిక సంస్కృతి పాశ్చాత్యుల జీవితంలో గొప్ప అశాంతిని రగిలించింది. ఆ కారణంగా వారిలో మరొకమారు తిరిగి ఆధ్యాత్మికత వైపుకు దృష్టిని సారించే కాంక్ష జనించింది. పునరుజ్జీవనోద్యమం అటువంటి వ్యక్తులను అక్కునజేర్చుకున్నది. దానితో వారు మరొకమారు క్రైస్తవానికి చెందిన ఏయ సిద్ధాంతాలయితే క్రైస్తవ ప్రపంచాన్ని పదమూడవ మరియు పదునాల్గవ శతాబ్దంలో వినాశనపు అంచుకు చేర్చాయో ఆ ప్రాచీన సిద్ధాంతాల ఒడిలో కూర్చున్నారు. ఈ ఉద్యమ ధ్వజవాహకులలో అలెగ్జాండర్ నాకస్ క్రీ.శ. 1757 / హిజ్రీశకం 1169, క్రీ.శ. 1831 / హిజ్రీశకం 1247 ), జాన్ హెన్రీ న్యూమిన్ (క్రీ.శ. 1801 / హిజ్రీశకం 1216, క్రీ.శ. 1890 / హిజ్రీశకం 1308 ), హ్యారీల్ ఫ్రాయిడ్ ( క్రీ.శ.1803 / హిజ్రీశకం 1218, క్రీ.శ. 1836 / హిజ్రీశకం 1252 ) మరియు రిచర్డ్ విలియమ్ చర్చ్ ( క్రీ.శ. 1815 / హిజ్రీశకం 1230 , క్రీ.శ. 1890 / హిజ్రీశకం. 1308 ) ముఖ్యంగా ప్రస్తావించదగినవారు.

క్రైస్తవ ప్రపంచంలో మన కాలం వరకు ఈ మూడు ఉద్యమాలు ( బుద్ధివాదం, ఆధునిక ఉద్యమం మరియు పునరుజ్జీవనోద్యమం ) పరస్పరం కలహించుకున్నాయి. ఈ మూడింటి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో మనకు కనిపిస్తారు.

" మీరు హెచ్చుతగ్గులకు చెందిన ఏ బురదలోనయితే చిక్కుకున్నారో దాని నుంచి విముక్తిని పొందేందుకై ఏకైక మార్గం అరేబియాలోని ఎడారులలో తప్ప మరెక్కడా కానరాదు. జీవితంలో దారితప్పిన బృందాలెన్నో నిత్యం అక్కడి నుంచే తమ గమ్యాన్ని పొందారు. మీరు పోప్ దాస్యం నుంచి దేవుని నిరాకరించడం వరకు ప్రతి దశనూ పరీక్షించారు. కానీ వాటిలో ఏ ఉద్యమమయినా మీకు మండుతున్న గాయాలను తప్ప మరి వేటినీ ప్రసాదించలేకపోయాయి. ఒకవేళ మీరు శాంతీసౌఖ్యాలను అన్వేషిస్తున్నట్లయితే దైవం కొరకు ఒక్కమారు పదునాలుగు వందల సంవత్సరాల క్రితం ' ఫారాన్ ' శిఖరాల [87] నుంచి ఉదయించిన ' ఫార్ఖలీత్ ' [88] (సల్లల్లాహు అలైహి వసల్లమ్) మీకు అందజేసి వెళ్ళిన మందును సైతం పరీక్షించి చూడండి. ఆయనను దర్శించినప్పుడు 'సల"

అనే ప్రాంతంలో నివసించేవారు గీతాలు ఆలపించారు, ఖైదారు బస్తీవాసులు స్తుతించారు.[89] ఆయన పాదాలపై ‘ రాతి విగ్రహాలు ’ వెల్లకిలా పడిపోయాయి.[90] ఆయన తన తరపు నుంచి ఏదీ పలకలేదు. తాను ‘ ఏదయితే విన్నారో’ దానినే మీ వరకు చేర్చారు.[91] ఆయన తెలియజేసిన మార్గం వైపుకు మీరు రానంతవరకు అంతరాత్మకు శాంతి మరియు ఆత్మకు సంతోషం మరియు మనసుకు స్థిమితం ఏర్పడదు. ”

**అథః సూచికలు**

**87.** ‘ద్వితీయోపదేశకాండము’ , 33 : 2

**88.** ‘యోహాను సువార్త’ , 14 : 17

**89.** ‘యెషయా గ్రంథము’ , 42 : 11

**90.** ‘యెషయా గ్రంథము’ , 42 : 17

**91.** ‘యోహాను సువార్త ’ , 16 : 13



# రెండవ అధ్యాయం

# క్రైస్తవమత స్థాపకుడు ఎవరు ?

“ క్రైస్తవమత స్థాపకులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యేనని, ఆయన బోధనల మీదే నేటి క్రైస్తవమతం నిలచియున్నది” అని క్రైస్తవులు పేర్కొంటారు. కానీ మా పరిశోధన యొక్క ఫలితం దానికి పూర్తిగా విరుద్ధంగా ఉంది. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఇశ్రాయేలీయులలో జన్మించి వారికి ఒక క్రొత్త మతానికి సంబంధించిన బోధనలను అందజేశారనే విషయం సత్యమే. కానీ పరిశోధించిన తర్వాత వెలుగులోకి వచ్చిన వాస్తవమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఏ మతానికి సంబంధించి అయితే బోధనలను అందజేశారో అది ఆయన నిష్క్రమించిన తర్వాత కొద్దికాలానికే అంతరించిపోయింది. ఆ తర్వాత దాని స్థానాన్ని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క వాక్కులు మరియు ఆదేశాలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉండే బోధనలను కలిగియున్న మతం ఆక్రమించింది. ఆ క్రొత్త మతమే అభివృద్ధికి సంబంధించి పలు దశలను అధిగమిస్తూ నేడు ‘ క్రైస్తవం ’ యొక్క నేటి రూపాన్ని సంతరించుకొని మన ముందు ఉనికిలో ఉంది.

మేము పూర్తి నిజాయితీతో మరియు సత్సంకల్పంతో పరిశోధించిన తర్వాత అర్థం చేసుకున్న విషయమేమిటంటే ప్రస్తుతం ఉనికిలో ఉన్న క్రైస్తవమతం యొక్క అసలు స్థాపకులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కారు, పౌలు మాత్రమే. పౌలు వ్రాసిన 14 పత్రికలు బైబిల్ లో చేరియున్నాయి.

## పౌలు పరిచయం

మేము మా వాదానికి సంబంధించిన ఆధారాలను మరియు మా పరిశోధనకు సంబంధించిన అంశాలను పేర్కొనడానికి ముందు పౌలు గురించి పరిచయం చేయడాన్ని ఆవశ్యకంగా భావిస్తున్నాము.

పౌలు యొక్క ప్రారంభ జీవితానికి సంబంధించిన వివరాలు మనకు చరిత్రలో కానరావు.

అయితే బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని ' అపొస్తలుల కార్యములు ' మరియు పౌలు వ్రాసిన పత్రికల ద్వారా విదితమయ్యే విషయమేమిటంటే ఆయన ప్రారంభంలో బెన్యామీను గోత్రానికి చెందిన పరిసయ్యుడయిన యూదునిగా ఉండేవారు. ఆయన అసలు పేరు 'సౌలు'. ' ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక' లో ఆయన తన గురించి స్వయంగా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" ఎనిమిదవ దినమున సున్నతి పొందితిని, ఇశ్రాయేలు వంశపువాడనై, బెన్యామీను గోత్రములో పుట్టి హెబ్రీయుల సంతానమైన హెబ్రీయుడనై, ధర్మశాస్త్ర విషయము పరిసయ్యుడనై,"**

( అపొస్తలుడైన పౌలు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక , 3 : 5 )

పౌలు రోము యొక్క 'తురస్ ' అనే పట్టణానికి చెందిన పౌరుడు. ( ఈ విషయం మనకు 'అపొస్తలుల కార్యములు', 22 : 28 ద్వారా విదితమవుతుంది ). ఆయన యొక్క ప్రారంభ జీవితానికి సంబంధించిన ఈ సంక్షిప్త సూచనల తర్వాత ఆయనకు సంబంధించిన మొట్టమొదటి ప్రస్తావన మనకు ' అపొస్తలుల కార్యములు' యొక్క 7 వ అధ్యాయపు 58 వ వాక్యంలో కనిపిస్తుంది. అక్కడ ఆయన పేరు ' సౌలు ' గా పేర్కొనబడియున్నది. ఆ తర్వాత 'అపొస్తలుల కార్యములు' యొక్క మూడు అధ్యాయాలలో ఆయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులను మరియు వారిని విశ్వసించేవారిని తీవ్రంగా ద్వేషించే శత్రువుగా ఉన్నట్లుగా, రాత్రింబవళ్ళు వారికి కష్టాలు కలుగజేయడంలో మరియు వారిని అంతమొందించడంలో నిమగ్నుడయినట్లుగా పేర్కొనబడియున్నది. అయితే అకస్మాత్తుగా ఒకరోజు ఆయన ఈ క్రిందివిధంగా ప్రకటించారు:

**" నజరేయుడైన యేసు నామమునకు విరోధముగా అనేక కార్యములు చేయవలెనని నేను [92] అనుకొంటిని. యెరూషలేములో నేనాలాగు చేసితిని. నేను ప్రధాన యాజకుల వలన అధికారము పొంది, పరిశుద్ధులను అనేకులను చెరసాలలలో**

అథః సూచికలు

**92.** ఇది పౌలు అగ్రిపా రాజు ముందు వెలువరించిన ప్రసంగం యొక్క భాగం.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



**వేసి, వారిని చంపినప్పుడు సమ్మతించితిని; అనేక పర్యాయములు సమాజ మందిరములన్నిటిలో వారిని దండించి వారు దేవదూషణ చేయునట్లు బలవంతపెట్టి చూచితిని. మరియు వారిమీద మిక్కిలి క్రోధము గలవాడనై యితర పట్టణములకును వెళ్ళి వారిని హింసించుచుంటిని. అందు నిమిత్తము నేను ప్రధానయాజకుల చేత అధికారమును ఆజ్ఞయు పొంది దమస్కునకు పోవుచుండగా రాజా, మధ్యాహ్నమందు నా చుట్టును నాతో కూడ వచ్చినవారి చుట్టును ఆకాశము నుండి సూర్య తేజస్సు కంటె మిక్కిలి ప్రకాశమానమైన యొక వెలుగు త్రోవలో ప్రకాశించుట చూచితిని. మేమందరమును నేలపడినప్పుడు - సౌలా సౌలా, నన్నెందుకు హింసించుచున్నావు? మునికోలలకు ఎదురు తన్నుట నీకు కష్టమని హెబ్రీభాషలో ఒక స్వరము నాతో పలుకుట వింటిని. అప్పుడు నేను - ప్రభువా, నీవు ఎవడవని అడుగగా ప్రభువు నేను - నీవు హింసించుచున్న యేసును. నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు నిన్ను పరిచారకునిగాను సాక్షిని గాను నియమించుటకై కనబడియున్నాను. నీవు లేచి నీ పాదములు మోపి నిలువుము; నేను ఈ ప్రజల వలనను అన్యజనుల వలనను హాని కలుగకుండ నిన్ను కాపాడెదను; వారు చీకటిలోనుండి వెలుగులోనికిని సాతాను అధికారము నుండి దేవుని వైపుకును తిరిగి, నా యందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను. "**

**( అపొస్తలుల కార్యములు, 26 : 9 వ వాక్యం నుంచి 19 వ వాక్యం వరకు )**

పౌలు ఆ సంఘటన జరిగిన తర్వాత తాను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను విశ్వసించినట్లుగా ప్రకటించుకున్నాడు. ఆ తర్వాత అతడు తన పేరును ' పౌలు ' గా మార్చుకున్నాడు. ప్రారంభంలో పౌలు ఆ విధంగా ప్రకటించినప్పుడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యులలో ఏ ఒక్కరూ అతడి విషయాన్ని ధృవీకరించేందుకు సిద్ధపడలేదు. ఎందుకంటే ఏ వ్యక్తయితే నిన్నటివరకు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుల యొక్క పరమ శత్రువుగా ఉన్నాడో అతడు ఈరోజు

అకస్మాత్తుగా హృదయపూర్వకంగా ఆయనను విశ్వసించడం ఎలా సంభవం? అని వారు భావించారు. కానీ వారిలో గొప్ప శిష్యుడయిన బర్నబా అందరికంటే ముందు పౌలును ధృవీకరించారు. బర్నబా ధృవీకరించిన తర్వాత ఇతర శిష్యులు సైతం సంతృప్తి చెందారు. బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని 'అపొస్తలుల కార్యములు' లో ఒకచోట క్రిందివిధంగా పేర్కొనబడి ఉంది :

**" అతడు యెరూషలేములోనికి వచ్చి శిష్యులతో కలిసికొనుటకు యత్నము చేసెను గాని, అతడు శిష్యుడని నమ్మక అందరును అతనికి భయపడిరి. అయితే బర్నబా అతనిని దగ్గరతీసి అపొస్తలుల యొద్దకు తోడుకొని వచిచ - అతడు త్రోవలో ప్రభువును చూచెననియు, ప్రభువు అతనితో మాటలాడెననియు, అతడు దమస్కులో యేసు నామమును బట్టి ధైర్యముగా బోధించెననియు, వారికి వివరముగా తెలియపరచెను. అతడు యెరూషలేములో వారితో కూడ వచ్చుచు పోవుచు, ప్రభువు నామమును బట్టి ధైర్యముగా బోధించుచు, గ్రీకు భాషను మాట్లాడు యూదులతో మాటలాడుచు తర్కించుచుండెను. వారు అతనిని చంప ప్రయత్నము చేసిరి గాని సహోదరులు దీనిని తెలిసికొని అతనిని కైసరయకు తోడుకొనివచ్చి తార్సునకు పంపిరి."**

( అపొస్తలుల కార్యములు , 9 : 26 వ వాక్యం నుంచి 30 వ వాక్యం వరకు )

ఆ తర్వాత పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యులతో కలిసి క్రైస్తవ మతాన్ని ప్రచారం చేయసాగాడు. అతడిని క్రైస్తవ మతానికి సంబంధించి అందరికంటే గొప్ప నాయకునిగా భావించడం జరిగింది.

మా పరిశోదన యొక్క సారాంశమేమిటంటే ప్రస్తుతం ఉనికిలో ఉన్న క్రైస్తవ మతం యొక్క మౌలిక విశ్వాసాలు మరియు సిద్ధాంతాల స్థాపకుడు పౌలుయే. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఈ విశ్వాసాలను ఎంతమాత్రమూ బోధించలేదు.



# 1 - ఏసు ( దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) ) మరియు పౌలు

మా యొక్క ఈ పరిశోధన ఎన్నో ఆధారాలు మరియు సాక్ష్యాల మీద ఆధారపడినట్టిది. మేము ఇక్కడ అన్నింటికంటే ముందు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] మరియు పౌలు యొక్క బోధనల మధ్య ఎంతగా వైరుధ్యమున్నదో, ఎంతగా స్పష్టమైన వ్యతిరేకత ఉన్నదో తెలియజేస్తాము.

వెనుకటి అధ్యాయంలో మేము క్రైస్తవ పండితులకు చెందిన ప్రామాణిక ఆధారాల ద్వారా క్రైస్తవ మతానికి త్రిత్వపు విశ్వాసం, ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంలో దైవత్వం మిళితమవడానికి సంబంధించిన విశ్వాసం మరియు పాపపరిహారం అనే విశ్వాసం అనేవి ప్రాతిపదికలు అనే విషయాన్ని నిరూపించియున్నాము. ఈ విశ్వాసాల విషయంలో విభేదించేవారిని క్రైస్తవ పండితులు నాస్తికులుగా ప్రకటించి తమ నుంచి బహిష్కరిస్తూ వచ్చారు. వాస్తవానికి ఈ విశ్వాసాల ప్రాతిపదికనే ప్రస్తుత క్రైస్తవ మతం ఇతర మతాలకు భిన్నంగా ఉన్నది. కానీ గమ్మత్తయిన విషయమేమిటంటే ఈ మూడు విశ్వాసాలలో ఏ ఒక్క విశ్వాసమూ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఏ వాక్కు ద్వారానూ నిరూపితం కాజాలదు. ప్రస్తుత సువార్తలలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఏయే వాక్కులయితే ఉల్లేఖించబడియున్నాయో వాటిలో ఏ ఒక్కదాని వల్లనయినా ఈ విశ్వాసాలు స్పష్టమైన రీతిలో నిరూపితం కాజాలవు. అయితే అందుకు విరుద్ధంగా ఈ విశ్వాసాలకు వ్యతిరేకమైన విషయాలను పేర్కొనే వాక్యాలు ఎన్నో సువార్తలలో మనకు కనిపిస్తాయి.

## త్రిత్వం మరియు విలీనానికి సంబంధించిన విశ్వాసం

అన్నింటికంటే ముందు త్రిత్వపు విశ్వాసాన్ని తీసుకుందాము. " మూడు ఒకటే మరియు ఒకటి మూడు '' అనే ఈ పొడుపు కథను ఒకవేళ సరియైనదిగా, ముక్తికి దోహదకారిగా అంగీకరించినట్లయితే ఈ విశ్వాసం ఎంతో సంక్లిష్టమైనదిగా, నిగూఢంగా, అర్థం కాజాలనదిగా, దివ్యవాణి ద్వారా దానికి సంబంధించిన వివరణను అందజేయనంతవరకు మానవుని బుద్ధికి

దురవగాహ్యంగా ఉన్న విషయాన్నమయితే ఏ ఒక్కరూ తిరస్కరించలేరు. ఈ సంక్లిష్టమైన విశ్వాసం ఏసు [ద్త్వెవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దానిని క్షుణ్ణంగా అర్థమయ్యేలా ప్రజలకు వివరించాలని, విస్పష్టమైన, సందేహానికి తావివ్వని పదాలలో దానిని ప్రకటించాలని కోరదా? ఒకవేళ ఈ విశ్వాసం మానవుని బుద్ధికి అందే స్థాయిలో ఉన్న పక్షంలో ఏసు [ద్త్వెవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దానికి సంబంధించిన సంతృప్తికరమైన ఆధారాలను ప్రజలు ఎటువంటి అపార్థాలకూ లోనవకుండా ఉండేందుకై వారి ముందు పేర్కొనవలసిన బాధ్యతను కలిగిలేరా? ఒకవేళ ఈ విశ్వాసం యొక్క వాస్తవికతను మానవుడు అర్థం చేసుకోజాలని పక్షంలో కనీసం ఆయన ' ఈ విశ్వాసం మీరు అర్థం చేసుకోజాలని స్థాయిలో ఉంది. కనుక మీరు దాని ఆధారాలను పరిశీలించకుండానే దానిని అంగీకరించండి ' అని పేర్కొని ఉండవలసినది.

ప్రొఫెసర్ మార్స్ రేల్టన్ ( క్రైస్తవ మతానికి చెందిన మౌలికవాది అయిన పండితులలో ఒకరు) " దేవుడు " అనే అంశానికి సంబంధించి ఎంతో చక్కటి విషయాన్ని క్రిందివిధంగా పేర్కొన్నారు:

" దేవుని వాస్తవికత యొక్క సరియైన విశ్లేషణ మన మానసిక శక్తికి అతీతమైనది. ఆయన అసలు ఏమిటి? అనే విషయం మాకు తెలియదు. ఆయన స్వయంగా మానవ సంతతికి తన దివ్యవాణి ద్వారా తెలియజేసిన [93] విషయాల గురించే మాకు తెలుసు. "

దీనిద్వారా స్పష్టంగా విదితమయిన విషయమేమిటంటే దేవుని ఉనికికి సంబంధించి ఏయే వివరాల విషయంలోనయితే మానవుడు విశ్వసించడం ఆవశ్యకమో వాటిని దేవుడు తన దివ్యవాణి ద్వారా మానవ సంతతి వరకు తప్పకుండా చేరవేస్తాడు. ఒకవేళ " త్రిత్వపు విశ్వాసం " అనే సిద్ధాంతం సైతం ఆ వివరాలలోనే చేరియున్న పక్షంలో దాని గురించి ప్రజల ముందు వివరించవలసిన బాధ్యత ఏసు [ద్త్వెవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ది కాదా?

కానీ మనం ఏసు [ద్త్వెవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క వాక్కులను పరిశీలించినప్పుడు ఈ విశ్వాసం గురించి ఆయన తన జీవితంలో ఒక్కసారి సైతం పేర్కొనలేదనే విషయం మనకు

**అథః సూచికలు**

**93.** H. Maurice Relton, Studies in Christian Doctrine P.



బోధపడుతుంది. అందుకు విరుద్ధంగా ఆయన నిత్యం దేవుని ఏకత్వానికి సంబంధించిన విశ్వాసం గురించే బోధిస్తూ ఉండేవారు. ఆయన ఏనాడూ " దేవుడు మూడు వ్యక్తిత్వాల సమ్మేళనం మరియు ఆ మూడూ కలిసి ఒక్కటియే [94] " అని పేర్కొనలేదు. దేవుని విషయంలో ఏసు [ద్త్వెవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఎన్నో వాక్కులలో రెండు వాక్కులను మేము ఇక్కడ ఉల్లేఖిస్తున్నాము. మార్కు సువార్త మరియు మత్తయి సువార్తలో ఆయన ఈ క్రిందివిధంగా పలికినట్లుగా పేర్కొనబడి ఉంది:

**" ఓ ఇశ్రాయేలూ, వినుము; మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ"**

( మార్కు సువార్త, 12 : 29, మత్తయి సువార్త, 22 : 36 )

యోహాను సువార్తలో ఈ విధంగా పేర్కొనబడినది : ఏసు [ద్త్వెవప్రవక్త హజ్రత్ ఈసా

**అథః సూచికలు**

**94.** ఏసు [ద్త్వెవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఏయే వాక్కులలోనయితే ఆయన అల్లాహ్ (దేవుడు) ను ' తండ్రి ' అని, తనను తాను ' కుమారుడు ' అని పేర్కొన్నారో ఆ వాక్కుల ద్వారా క్రైస్తవులు త్రిత్వపు విశ్వాసాన్ని నిరూపించేందుకు ప్రయత్నిస్తారు. కానీ వాస్తవానికి దేవుడిని 'తండ్రి' గా మరియు దాసుడిని ' కుమారుని' గా పేర్కొనడమనేది ఇశ్రాయేలీయుల జాతీయం. బైబిల్ లో ఎన్నోచోట్ల ఏసు [ద్త్వెవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను మాత్రమే కాకుండా ఇతర మానవుల కొరకు సైతం ' దేవుని కుమారుడు' అని పేర్కొనడం జరిగింది. ( ఉదాహరణకు చూడండి, లూకా సువార్త, 3 వ అధ్యాయం, కీర్తనల గ్రంథం, 89 / 27, యిర్మీయా గ్రంథము, 31 : 9, యెషయా గ్రంథము, 63 : 16, యోబు గ్రంథము, 38 : 7, ఆదికాండము, 6 : 2 మొదలయినవి ) కనుక కేవలం 'తండ్రి' మరియు ' కుమారుడు' అనే పదాల ద్వారా త్రిత్వపు విశ్వాసాన్ని నిరూపించేందుకు ప్రయత్నించడం ఎంతమాత్రం సముచితం కాదు. ( వివరాల కొరకు చూడండి : పాఠకులచే చదవబడుతున్న ' సత్య ప్రకటన ' అనే ఈ గ్రంథం యొక్క 'మూడవ అధ్యాయం', ' మూడవ ప్రకరణము' )

(అ)] అల్లాహ్‌ను ( దేవుడిని ) ప్రార్థిస్తూ ఈ విధంగా పేర్కొన్నారు :

**" అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము. "**

( యోహాను సువార్త, 17 : 3 )

అంతేగాకుండా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ఏచోటా " నేను వాస్తవానికి దేవుడను. అలాగే నేను మీ పాపాలను క్షమించేందుకై మానవ రూపంలో విలీనమయి వచ్చేశాను" అని పేర్కొనలేదు. అందుకు బదులుగా ఆయన నిత్య తనను తాను ' మనుష్య కుమారుడు' అనే బిరుదుతో స్మరించుకునేవారు. బైబిల్ లో అరవై చోట్ల ఆయన తనను తాను ' మనుష్య కుమారుడు' అని పేర్కొన్నారు.

ఇప్పుడు గత కొంతకాలంగా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] తనను తాను దేవునిగా పేర్కొనలేదని, ఆ విశ్వాసం తర్వాతి కాలంలో జనించిందనే విషయం పట్ల క్రైస్తవ ప్రపంచంలో ఎరుక తీవ్రస్థాయికి చేరుకుంటోంది. ఈ విషయానికి సంబంధించి వందలాది క్రైస్తవ పండితుల ఆధారాలను పేర్కొనవచ్చు. కానీ మేము ఇక్కడ కేవలం వాటిలో ఒకదానిని మాత్రమే ప్రస్తావిస్తున్నాము. దాని ద్వారా మీరు సత్యమయిన విషయాన్ని ' పవిత్ర సిద్ధాంతాలు' అనే పరదాలో ఎంతగా దాచివేసినప్పటికీ అది ఎప్పుడో ఒకప్పుడు బహిర్గతమయి తీరుతుందనే విషయాన్ని అంచనా వేయగలరు. ప్రొఫెసర్ హార్నాక్ ( Harnack ) ఇరవయ్యవ శతాబ్దారంభంలో బెర్లిన్ (జర్మనీ) కు చెందిన ప్రసిద్ధ చింతనాపరులు. క్రైస్తవం అనే అంశం మీద ఆయన రచించిన ఎన్నో పుస్తకాలు యూరప్ మరియు అమెరికా లో ఎంతో ఇష్టపూర్వకంగా చదవబడ్డాయి. ఆయన బుద్ధివాదుల ( Rationalist ) వర్గంతో సంబంధాన్ని కలిగియుండేవారు కాదు. ఆయన ఆధునికవాదుల ( Modernist ) వర్గంతో సంబంధాన్ని కలిగియుండేవారు. క్రైస్తవ మతానికి సంబంధించి ఏ వివరణ అయితే ఆయన దృష్టిలో సరియైనదో దాని పట్ల ఆయన విశ్వాసం పటిష్టంగా ఉండేది. ఆయన క్రీ.శ. 1899 మరియు క్రీ.శ. 1900 లో క్రైస్తవం అనే అంశం మీద కొన్ని ప్రసంగాలను వెలువరించారుఉ. ఆ ప్రసంగాలు జర్మనీ భాషలో Das Wesen des Christentums అనే పేరుతో ప్రచురించబడ్డాయి. ఆ తర్వాత దాని ఇంగ్లీష్ అనువాదం " What is Christianity" పేరుతో ప్రచురించబడింది. ఆ ప్రసంగాలు జర్మనీ, ఇంగ్లాండ్ మరియు అమెరికాలలో



అసాధారణ రీతిలో ప్రసిద్ధి చెందాయి. ఇప్పుడు ఆ ప్రసంగాలు ఎంతగా చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకున్నాయంటే ప్రస్తుత యుగానికి చెందిన ఏ క్రైస్తవ చరిత్రకారుడూ వాటిని ప్రస్తావించకుండా ఉండలేడు.

ఆయన ఆ ప్రసంగాలలో ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] గురించి ఏ సిద్ధాంతాన్నయితే పేర్కొన్నారో మేము దానిని ఆయన మాటల్లోనే క్రింద పేర్కొంటున్నాము:

" స్వయంగా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] కు తన గురించి ఏం అభిప్రాయముంది? అనే విషయాన్ని పరిశీలించడానికి ముందు మనం రెండు మౌలిక అంశాలను దృష్టిలో ఉంచుకోవడం ఆవశ్యకం. మొదటి విషయమేమిటంటే ఆయన తన ఆదేశాల ప్రకారం ఆచరించడం ఆవశ్యకమనే విషయం పట్ల తన అనుయాయులు విశ్వాసాన్ని కలిగియుండాలనే దానికి మించి తన వ్యక్తిత్వం విషయంలో మరి దేనినీ ఆయన కోరుకోలేదు. చివరకు నాల్గవ సువార్తీకుని ( ఈయన ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] కు అసలు సువార్త కోరేదాని కంటే ఎక్కువ స్థాయిని ఆపాదించాలనే పట్టుదలను కలిగియున్నట్లుగా ద్యోతకమవుతుంది) యొక్క సువార్తలో సైతం మనకు ఈ సిద్ధాంతం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క ఈ క్రింది వాక్యాన్ని ఉల్లేఖించారు:

**" ఒకవేళ మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆదేశాల ప్రకారం ఆచరించండి "** [95]

బహుశా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] కొంతమంది తనను గౌరవించడాన్ని, ఇంకా చెప్పాలంటే తన పట్ల నమ్మకాన్ని కలిగియుండడాన్ని చూసియుంటారు. కానీ ఎన్నడూ ఆయన తన సందేశం ప్రకారం ఆచరించే విషయంలో ఏ కష్టాన్నయినా సహించడాన్ని ఇష్టపడలేదు. అటువంటి ప్రజలనే సంబోధిస్తూ ఆయన ఒక సందర్భంలో క్రిందివిధంగా పేర్కొన్నారు:

**అథః సూచికలు**

**95.** బహుశా ఇది యోహాను సువార్త యొక్క ఈ క్రింది విషయం వైపుకు సూచన కావచ్చు:

**" నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; "**

( యోహాను సువార్త, 14 : 21 )

**“ ప్రభువా, ప్రభువా , అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును.**[96]

దీనినిబట్టి విదితమవుతున్న విషయమేమిటంటే బైబిల్ లో పేర్కొనబడిన విషయాల నుంచి వేరుపడి ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] విషయంలో ఏదయినా విశ్వాసాన్ని ఏర్పరచుకోవడమనేది స్వయంగా ఆయన యొక్క సిద్ధాంతాల పరిధికి పూర్తిగా వెలుపలగా ఉన్న విషయం.

రెండవ విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] భూమ్యాకాశాలకు ప్రభువయిన దేవుడిని తన దేవునిగా, తండ్రిగా పేర్కొన్నారు. అలాగే ఆయన ఇలా పేర్కొన్నారు: ‘ ఆయనే సృష్టికర్త. ఆయన మాత్రమే పరమ పరిశుద్ధుడు.’ ఆయన తన వద్ద ఏ వస్తువయితే ఉన్నదో, ఏ విషయాన్నయితే ఆయన పూర్తి చేస్తున్నారో అదంతా తండ్రి తరపు నుంచి వస్తున్నదనే విషయాన్ని నిశ్చితంగా విశ్వసించేవారు ఆ కారణంగానే ఆయన దేవుడిని ప్రార్థించేవారు. అలాగే ఆయన తనను తాను దేవుని అభీష్టానికి బద్ధులుగా చేసేవారు. ఆయన దేవుని అభీష్టాన్ని తెలుసుకొని దాని ప్రకారం ఆచరించేందుకై తీవ్రస్థాయి కష్టాలను సహించేవారు. లక్ష్యం, శక్తి, అవగాహన, తీర్పు మరియు తీవ్రతలు అన్నీ ఆయన దృష్టిలో దేవుని తరఫునే వస్తాయి.

ఈ వాస్తవాలనే సువార్తలను మనకు అందజేస్తాయి. ఆ వాస్తవాలను వక్రీకరించలేము. ఏ వ్యక్తయితే తన హృదయంలో భావనలను కలిగియున్నారో, ప్రార్థిస్తున్నారో, తీవ్రకృషి మరియు ఆచరణా మార్గంలో పయనిస్తూ కష్టాలను అనుభవిస్తున్నారో, ఆపదలను సహిస్తున్నారో నిశ్చయంగా ఆయన ఒక మానవుడే. ఆయన తనను తను దేవుని ముందు కూడా ఇతర మానవులతో కలిపి ఉంచుతారు. [97]

**అధః సూచికలు**

**96.** ఇది మత్తయి సువార్త 7 : 21 లో పేర్కొనబడిన విషయం.

(హజ్‌రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అధఃసూచికల కూర్పుకర్త)



“ ఈ రెండు వాస్తవాలు తన విషయంలో స్వయంగా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] పట్ల సాక్ష్యంతో కప్పబడియున్న భూభాగం యొక్క హద్దులను వ్యక్తం చేస్తాయి. ఈ వాస్తవాల ద్వారా మనకు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ఏమని పేర్కొన్నారనే విషయానికి సంబంధించి ఏ సకారాత్మక సమాచారమూ మనకు లభ్యం కాదు. కానీ ఆయన తన గురించి స్వయంగా రెండు పదాలను ఉపయోగించారు: ఒకటి ‘ దేవుని కుమారుడు’, మరొకటి ‘ క్రీస్తు ’ ( అనగా దావీదు కుమారుడు, ఆదాము కుమారుడు). ఒకవేళ మనం ఈ రెండు పదాలను దగ్గరినుంచి పరిశీలించినట్లయితే మనకు ఈ పదాల ద్వారా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] వ్యక్తం చేయదలుచుకున్న విషయమేమిటంటే తెలుస్తుంది.

రండి. ఇప్పుడు మనం అసలు ‘ దేవుని కుమారుడు’ అనే పదవి యొక్క నిజమైన అర్థమేమిటో పరిశీలిద్దాము. ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] తన యొక్క ఒకానొక వాక్కు ద్వారా తనకు తాను ఆ బిరుదును ఎందుకు ఆపాదించుకున్నారనే విషయాన్ని వెల్లడించారు. ఈ వాక్కు మత్తయి సువార్తలో ఉన్నది. ( అయితే యోహాను సువార్తలో ఈ విషయం ఊహించినట్లుగానే లేదు) అది ఏమిటంటే “ తండ్రిగాక యెవడును కుమారుని ఎరుగడు; కుమారుడు గాకను, కుమారుడెవనికి ఆయనను బయలుపరచనుద్దేశించునో వాడు గాకను మరి ఎవడును తండ్రిని ఎరుగడు [98] ,,

**అధః సూచికలు**

**97.** అసలు ఇంగ్లిష్ పదాలు క్రింద పేర్కొనబడుతున్నాయి:

" This is what Gospels say, and it cannot be turned and twisted. This feeling, praying, working, struggling and suffering individual is a man who in the face of God also associates himself with other men "

( " What is Christianity ", PP 129, 130 )

**98.** ఇది మత్తయి సువార్త 11 : 27 లో పేర్కొనబడిన విషయం.

(హజ్‌రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అధఃసూచికల కూర్పుకర్త)

................. దీనినిబట్టి విదితమవుతున్న విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు తాను ‘ దేవుని కుమారుడు’ అనే విషయం పట్ల ఏ ఎరుక ఉన్నదో అది ఆయన దేవుడిని ‘ తండ్రి ’ గా మరియు ‘ తన తండ్రి ’ గా ఎరుగుదురనే విషయం యొక్క ఆచరణాత్మక పర్యవసానమే తప్ప మరేమీ కాదు. కనుక ఒకవేళ ‘ కుమారుడు’ అనే పదాన్ని సరియైన రీతిలో అర్థం చేసుకున్న పక్షంలో దాని అర్థం దేవుని గురించిన ఎరుక తప్ప మరేమీ కాదు. అయితే ఇక్కడ రెండు విషయాలను పరిశీలించడం ఆవశ్యకం. మొదటిది ఏమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తాను  దేవుడిని అంతకుముందు ఎవరూ ఎరిగియుండని స్థాయిలో ఎరిగియున్నాననే విషయాన్ని ప్రకటించారు...... ఈ అర్థంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దు తనను తాను ‘ దేవుని కుమారుడు’ అని నిర్ధారిస్తూ ప్రకటించేవారు.[99]

కొన్ని పేజీల తర్వాత డాక్టర్ హార్నాక్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు :

“ ఏ సువార్తనయితే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ప్రచారం చేశారో అది కేవలం తండ్రితో మాత్రమే సంబంధాన్ని కలిగియున్నది, కుమారునితో కాదు. ఇదేమీ వ్యతిరేకతను కలిగియున్న విషయం కాదు. అలాగే ఇది బుద్ధివాదమూ ( Rationalism ) కాదు. ఇది వాస్తవానికి సువార్తల రచయితలు పేర్కొన్నటువంటి [100] వాస్తవాల సులభగ్రాహ్యమైన వ్యక్తీకరణ మాత్రమే.”

నాలుగు పేజీల తర్వాత ఆయన క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ సువార్త (ఇంజీల్) మన ముందు నిత్య సజీవుడయిన ఆ దేవునికి సంబంధించిన భావనను మన ముందు సమర్పిస్తుంది. ఇక్కడ కూడా కేవలం ఆ దేవుడిని మాత్రమే విశ్వసించాలని, కేవలం ఆయన అభీష్టం మేరకే నడుచుకోవాలనే విషయానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడింది.

---

**అథః సూచికలు**

**99.** Harnack, What is Christianity PP. 128, 131 translated by Thomas Bailey Sounder, New York 1912

**100.** Ibid P. 147



ఈ విషయమే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క భావం మరియు లక్ష్యం. [101] ”

డాక్టర్ హార్నాక్ యొక్క ఈ సుదీర్ఘమైన విషయాన్ని ఇక్కడ పేర్కొనడం వెనుక మా ఉద్దేశ్యమేమిటంటే ఎప్పుడయినా నిష్పక్షపాతంగా, నిజాయితీగా సువార్తలను సమీక్షించినట్లయితే నిజాయితీ ఈ విధంగా తీర్పును వెలువరించింది : ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తన గురించి ‘ దేవుని దాసుడు మరియు ప్రవక్త ’ అని ప్రకటించుకోవడం తప్ప మరే ఇతర విషయాన్నీ పేర్కొనలేదు. నేడు ఉనికిలో ఉన్న సువార్తలలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దేవుడు అని గానీ లేదా దేవుని యొక్క అస్తిత్వాంశ అనే విషయాన్ని గానీ నిరూపించే ఒక్క వాక్యూ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తరపున వెలువడినట్లుగా పేర్కొనబడి లేదు.

## ఏసు ( దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) ) యొక్క అస్తిత్వం ఆయన శిష్యుల దృష్టిలో...

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తర్వాతి స్థానం ఆయన శిష్యులదే. మనం వారి వాక్కులలో ఈ విశ్వాసాన్ని అన్వేషించినప్పుడు మనకు అక్కడ కూడా “ త్రిత్వపు విశ్వాసం” లేదా “ దేవుని అస్తిత్వాంశ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో మిళితమవడానికి సంబంధించిన విశ్వాసం ” అనే వాటికి సంబంధించిన భావన ఎక్కడా కానరాదు. బైబిల్ లో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కొరకు ‘ ప్రభువు’ అనే పదం ఆయనకు ఆపాదించబడిన మాట వాస్తవమే. కానీ ఆ పదం ‘ యజమాని’ మరియు ‘ గురువు’ అనే అర్థంలో ఎక్కువగా ఉపయోగించబడింది. బైబిల్ లోని ఎన్నో వాక్యాలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు ఆయనను ‘ గురువు ’ అనే అర్థంలో ‘ ప్రభువు’ మరియు ‘రబ్బీ’ అని పిలిచేవారనే విషయానికి ఆధారంగా నిలుస్తాయి. మత్తయి సువార్తలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఈ క్రిందివిధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించబడింది:

---

**అథః సూచికలు**

**101.** Ibid P. 151

**“ మీరయితే బోధకులని పిలువబడవద్దు. ఒక్కడే మీ బోధకుడు, మీరందరు సహోదరులు. మరియు భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరు పెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రి; ఆయన పరలోకమందున్నాడు.[102] మరియు మీరు గురువులని పిలువబడవ**

( మత్తయి సువార్త, 23 వ అధ్యాయము : 8 వ వాక్యం నుంచి 10 వ వాక్యం వరకు )

దీనిద్వారా స్పష్టంగా విదితమవుతున్న విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యులు ఆయనను ‘ రబ్బీ ’ అని లేదా ‘ ప్రభువా’ అని ‘గురువు’ లేదా ‘ మార్గదర్శి’ అనే అర్థంలో మాత్రమే పిలిచేవారు. అంతేగానీ వారు ఆయనను దేవునిగా భావిస్తూ ఆ విధంగా పిలిచేవారు కాదు. కనుక ఈ పదం ద్వారా వారు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను దేవునిగా భావించేవారని, విశ్వసించేవారని వాదించడం లేదా నిరూపించడం సమంజసం కాదు. అలాగే ఈ ఒక్క పదం తప్ప త్రిత్వపు విశ్వాసాన్ని లేదా దేవుని అస్తిత్వ అంశ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శరీరంలో మిళితమయినదనే విషయాన్ని సూచించే ఒక్క అక్షరం సైతం బైబిల్ లో లేదు. అయితే అందుకు విరుద్ధంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల దృష్టిలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కేవలం ఒక దైవప్రవక్త మాత్రమేననే విషయాన్ని నిరూపించే వాఖ్యలు మనకు బైబిల్లో ఎన్నోచోట్ల కనిపిస్తాయి. పేతురు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో అందరికంటే గొప్ప స్థాయిని కలిగినవారు. ఆయన ఒకమారు యూదుల ముందు ప్రసంగిస్తూ ఈ క్రిందివిధంగా పలికారు:

**“ ఓ ఇశ్రాయేలువారలారా, యీ మాటలు వినుడి. దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను సూచకక్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తన వలన మెప్పు పొందినవానిగా మీకు కనబరచెను; ఇది మీరే యెరుగుదురు ”**

( అపొస్తలుల కార్యములు, 2 : 22 )

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే యూదులను క్రైస్తవ మతం వైపుకు

**అథః సూచికలు**

**102.** అయినప్పటికీ క్రైస్తవులు తమ పాస్టర్లను మరియు పోప్‌లను ‘ తండ్రి ’ అని ఎందుకు పిలుస్తారో వారినే అడగవలసియుంటుంది. ‘రుమూజె మమ్‌లికతె ఖవీష్ ఖుస్‌రువాం వానింద్



ఆహ్వానిస్తూ పేతురు పలికిన మాటలు ఇవి. ఒకవేళ త్రిత్వపు విశ్వాసం మరియు దేవుని అస్తిత్వాంశ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలోకి విలీనమవడానికి సంబంధించిన విశ్వాసం అనేవి క్రైస్తవ మతానికి చెందిన మౌలిక విశ్వాసాలు అయిన పక్షంలో పేతురు నజరేయుడయిన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను ‘ మానవుడు ’ అని కాకుండా ‘దేవుని అస్తిత్వపు అంశ’ అని పేర్కొనియుండవలసినది. అలాగే ‘ దేవుని తరపున ’ అని పేర్కొనబడినచోట దానికి బదులు కేవలం ‘దేవుడు’ అని పేర్కొనియుండవలసినది. అలాగే వారి ముందు త్రిత్వపు విశ్వాసం మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో దేవుని అస్తిత్వ అంశ (కుమారుడు) విలీనమవడానికి సంబంధించిన విశ్వాసాల గురించి విపులంగా పేర్కొనియుండవలసినది.

అలాగే మరొక సందర్భంలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**“ అబ్రాహాము ఇస్సాకు యాకోబు అనువారి దేవుడు, అనగా మన పితరుల దేవుడు తన సేవకుడైన యేసును మహిమపరచియున్నాడు; ”**

( అపొస్తలుల కార్యములు, 3 : 13)

అలాగే బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని ‘అపొస్తలుల కార్యములు’ లోనే ఒకచోట ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులందరూ సామూహికంగా దేవుని ప్రార్థిస్తూ ఈ క్రిందివిధంగా పలికినట్లుగా పేర్కొనబడినది :

**“ ఏవి జరుగవలెనని నీ హస్తమును నీ సంకల్పమును ముందు నిర్ణయించెనో, వాటినన్నిటిని చేయుటకై నీవు అభిషేకించిన నీ పరిశుద్ధ సేవకుడైన యేసునకు విరోధముగా హేరోదును పొంతి పిలాతును అన్యజనులతోను ఇశ్రాయేలు ప్రజల తోను ఈ పట్టణమందు నిజముగా కూడుకొనిరి”**

( అపొస్తలుల కార్యములు, 4 : 27, 28 )

అంతేగాకుండా ఒకానొక సందర్భంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన బర్నబా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**“ అతడు వచ్చి దేవుని కృపను చూచి సంతోషించి, ప్రభువును స్థిరహృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను. అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన**

**సత్పురుషుడు; బహు జనులు ప్రభువు పక్షమున చేరిరి ”**

( అపొస్తలుల కార్యములు, 11 : 23, 24 )

ఇక్కడ కూడా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను ‘ సత్పురుషుడు’ అని, ‘విశ్వాసి’ అని మాత్రమే పేర్కొనడం జరిగింది.

పైన పేర్కొనబడిన వాక్యాలన్నీ ఎంతో స్పష్టమైన రీతిలో నిరూపిస్తున్న విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను ‘ ఒక మానవుడు’, ‘ దేవుని తరఫున పంపబడినవారు’, ‘ దైవప్రవక్త ’ ‘ దాసుడు’ మరియు ‘క్రీస్తు’ అని మాత్రమే భావించేవారు. అంతకుమించి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] గురించి వారు మరేమీ భావించేవారు కాదు, విశ్వసించేవారు కాదు.

పాఠకులారా ! ఇప్పటివరకు మీరు స్వయంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] నుంచి మొదలుకొని ఆయన శిష్యుల వరకు ఎవరి ద్వారానూ త్రిత్వపు విశ్వాసం గానీ, దేవుని అస్తిత్వ అంశ ( కుమారుడు) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడానికి సంబంధించిన విశ్వాసం గానీ ఎంతమాత్రం నిరూపితం కాని విషయాన్ని గమనించారు. పైగా అందుకు వ్యతిరేకమైన విషయాన్ని నిరూపించే స్పష్టమైన వాక్యాలు వారిచే పేర్కొనబడియున్నాయి.

కనుక త్రిత్వపు విశ్వాసం లేదా దేవుని అస్తిత్వ అంశ ( కుమారుడు) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడానికి సంబంధించిన విశ్వాసం మొట్టమొదటిసారిగా పౌలు యొక్క వాక్యాలలోనే ద్యోతకమవుతుంది. పౌలు తాను ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో**



**గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతి వాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునుకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను”**

( అపొస్తలులుడైన పౌలు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక : 2 : 6 వ వాక్యము నుంచి 11 వ వాక్యము వరకు )

అలాగే పౌలు తాను కొలొస్సయులకు వ్రాసిన పత్రికలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడైయున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవి గాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను ”**

( అపొస్తలులుడైన పౌలు కొలొస్సయులకు వ్రాసిన పత్రిక : 1 : 15, 16 )

ఆ తర్వాత పౌలు ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది; ”** ( అపొస్తలులుడైన పౌలు కొలొస్సయులకు వ్రాసిన పత్రిక : 2 : 9 )

పాఠకులారా ! ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కొరకు ‘ ప్రభువు’, ‘ రబ్బీ ’ అనే పదాలను ఉపయోగించారు. కానీ ఆ పదాలను వారు పైన పేర్కొనబడిన ఆధారాల వెలుగులో కేవలం ‘ గురువు’ అనే అర్థంలో మాత్రమే ఉపయోగించారనే విషయం మీరు గ్రహించారు. కానీ వారు ఎక్కడా ‘ దైవత్వము’, ‘ శరీరధారి కావడం’ అనే పదాలను ఉపయోగించలేదు. ఈ విశ్వాసం ( అనగా ‘ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ‘ దేవుడు’ అనే విశ్వాసం, అలాగే ‘ దేవుడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] రూపంలో శరీరధారి అయ్యెను’ అనే విశ్వాసం అన్నింటికంటే ముందు పౌలు వాక్యాలలోనే మనకు కనిపిస్తాయి.

# యోహాను సువార్త వాస్తవికత

ఇక్కడ ఒక అభ్యంతరం జనిస్తుంది. అదేమిటంటే దేవుడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం, శరీరధారి కావడం అనే విశ్వాసం బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని 'యోహాను సువార్త' యొక్క ప్రారంభంలోనే మనకు కనిపిస్తుంది. అందులోని వాక్యం క్రింద పేర్కొనబడుతోంది:

" **ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండునె, వాక్యము దేవుడై యుండెను** " ( యోహాను సువార్త, 1 : 1 )

యోహాను సువార్త యొక్క మొదటి అధ్యాయంలోనే కొన్ని వాక్యాల తర్వాత క్రిందివిధంగా పేర్కొనబడినది:

" **ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణుడుగా మన మధ్య నివసించెను; తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి.** "

( యోహాను సువార్త, 1 : 14, 15 )

పైన పేర్కొనబడిన వాక్యాలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుడయిన యోహాను వ్రాసినట్టివి. యోహాను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన కారణంగా దేవుడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం, శరీరధారి కావడం అనే విశ్వాసం యొక్క స్థాపకుడు పౌలు కాడని, ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో యోహాను సైతం ఈ విశ్వాసాన్ని కలిగియుండేవారని విదితమవుతోంది.

ఒకవేళ ఇతర మూడు సువార్తలు ఎంతగా ప్రామాణికమైనవో అంతగా యోహాను సువార్త ప్రామాణికమయియున్న పక్షంలో ఈ అభ్యంతరం విలువను కలిగియుండేది. కానీ యాదృచ్ఛికంగా నాలుగు సువార్తలలో కేవలం యోహాను సువార్త యొక్క ప్రామాణికత విషయంలో మాత్రమే స్వయంగా క్రైస్తవులు నిత్యం సందేహాన్ని కలిగియున్నారు. క్రీస్తుశకం రెండవ శతాబ్దం నుంచే క్రైస్తవులలో ఒక పెద్ద వర్గం ' యోహాను సువార్త ' పేరుతో ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న సువార్త ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుడయిన యోహానుచే రచించబడినదనే విషయాన్ని నిరాకరిస్తూ వచ్చింది. ఇక ఆఖరి కాలంలోనయితే ఈ సువార్త యొక్క వాస్తవికత అనే అంశం ఒక పెద్ద



తలనొప్పిగా పరిణమించింది. ఎన్నో పుస్తకాలు ఈ సువార్త యొక్క వాస్తవికత విషయంలో పరిశోధిస్తూ వ్రాయబడ్డాయి. అలాగే వేలాది పేజీలు ఈ అంశానికి సంబంధించిన చర్చలో వ్రాయబడ్డాయి. ఇక్కడ ఆ చర్చలన్నింటి సారాంశాన్ని సైతం పేర్కొనడం సాధ్యం కాదు. కానీ ఈ విషయానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాల వైపుకు సూచించడం ఆవశ్యకం.

ఈ సువార్త గురించి అన్నింటికంటే ముందు ఆరీనూస్ ( క్రీ.శ. 177 లో మరణం), ఆర్నీజన్ ( క్రీ.శ. 254 లో మరణం ), రోమీయుడయిన క్లైమింట్ ( క్రీ.శ. 200 లో మరణం ) మరియు చరిత్రకారుడయిన యూసీబీస్ ( క్రీ.శ. 314 లో మరణం ) లు అది యోహాను వ్రాసినదేనని వాదిస్తూ ప్రకటించారు. కానీ అదేకాలంలో ( క్రీ.శ. 165 కు సమీపకాలంలో ) క్రైస్తవులకు చెందిన ఒక వర్గం ఈ సువార్తను యోహాను వ్రాసిన సువార్తగా అంగీకరించలేదు. ఎన్సైక్లోపేడియా బ్రిటానికా లో ఆ వర్గానికి చెందిన స్థితిగతులు క్రింది పదాలలో పేర్కొనబడ్డాయి :

" ఎవరయితే యోహాను సువార్తను విమర్శిస్తారో వారి విషయంలో ఒక సకారాత్మక సాక్ష్యం ఏమిటంటే ఆసియా శాఖలో సుమారు క్రీ.శ. 165 లో ఒక క్రైస్తవ వర్గం ఉండేది. అది నాల్గవ సువార్త యోహాను రచించినది అనే విషయాన్ని నిరాకరిస్తూ ఉండేది. అది దానిని సరంథిస్ వైపుకు ఆపాదిస్తూ ఉండేది. ఆ వర్గం ఆ విధంగా ఆపాదించడమనేది నిస్సందేహంగా తప్పే. కానీ ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే క్రైస్తవులకు చెందిన ఒక పెద్ద వర్గం, అనగా సంఖ్య రీత్యా ఎంతో పెద్ద వర్గం, దేనినయితే సెయింట్ ఎపిఫీనిస్ క్రీ.శ. 374, క్రీ.శ. 377 లో ఒక పెద్ద వర్గంగా పేర్కొంటూ సుదీర్ఘంగా ప్రస్తావించాలని భావించాడో, అది మిగిలిన మూడు సువార్తలనయితే విశ్వసిస్తుంది గానీ, గనాసటీ మరియు మూనిటీనసట్ వర్గాలకు వ్యతిరేకంగా ఉన్నది, తన కొరకు ప్రత్యేకమైన పేరును ఉంచుకునేందుకు ఇష్టపడలేదు. చివరకు ' అలూగీ ' ( అనగా దివ్యవాణి అయిన సువార్తను వ్యతిరేకించేది ) అని బిషప్ దానికి పేరు పెట్టడమూ జరిగింది. మరి యోహాను సువార్త యొక్క వాస్తవికత సందేహాస్పదమయి ఉన్న పక్షంలో అటువంటి వర్గం అటువంటి కాలంలో మరియు అటువంటి దేశంలో యోహాను సువార్త విషయంలో అటువంటి భావనలను, సిద్ధాంతాలను కలిగియుండడం సాధ్యమేనా ? నిశ్చయంగా కాదు.[103]

అలాగే స్వయంగా యోహాను సువార్తలో పేర్కొనబడిన కొన్ని అంతర్గత సాక్ష్యాలు ఎలా

**అథః సూచికలు**

**103.** ఎన్సైక్లోపేడియా బ్రిటానికా, పేజీ : 98, సంపుటి : 13, ' జాన్ గాస్పెల్ ఆఫ్ ' అనే వ్యాసం

ఉన్నాయంటే వాటి ద్వారా ఈ సువార్త ఏసు [ధైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుడయిన యోహాను వ్రాసినట్టిది కాదనే విషయం విదితమవుతుంది. ఉదాహరణకు ఈ పుస్తకాన్ని వ్రాసిన రచయిత నిశ్చయంగా ఎవరో యూదు పండితుడయి, యూదుల భావనల పట్ల అవగాహనను కలిగియుండినవాడు [104] అయి ఉంటాడు. కానీ ఏసు [ధైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుడయిన జెబదయి కుమారుడయిన యోహాను నిరక్షరాస్యుడు మరియు అవగాహన లేనివారు ( ఈ విషయం అపొస్తలుల కార్యములు, 13 : 4 ద్వారా విదితమవుతుంది ). అలాగే యోహాను సువార్త ద్వారా దానిని రచించిన వ్యక్తి గొప్ప అధికారం కలిగియున్న వంశానికి చెందిన వ్యక్తి అని విదితమవుతుంది. [105] వాస్తవానికి ఏసు [ధైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుడయిన జెబదయి కుమారుడయిన యోహాను ప్రాపంచిక రీత్యా తక్కువ స్థాయిని కలిగినట్టివారు. [106] అంతేగాకుండా నాల్గవ సువార్త తనలోని అంశాల రీత్యానూ మొదటి సువార్తలతో ఎంతో విభేదాన్ని, వైరుధ్యాన్ని కలిగియుంటుంది. అలాగే దాని శైలి సైతం ఎంతో విభిన్నంగా ఉంటుంది.

ఈ సువార్తను యోహాను రచించిన సువార్తగా నిర్ధారిస్తూ ప్రకటించిన మొట్టమొదటి వ్యక్తి ఆరీనూస్. ఆయన విషయంలో క్రైస్తవ పండితుల అభిప్రాయమేమిటంటే ఆయన సునిశిత పరిశీలన మరియు విమర్శ విషయంలో ఎక్కువగా విశ్వసనీయుడు కాడు.

ఇటువంటి ఎన్నో కారణాల రీత్యా ఆఖరి యుగంలో క్రైస్తవ పండితులలో ఒక పెద్ద వర్గం 'యోహాను సువార్త ఒక కల్పిత రచన. దానిని దివ్యమైన గ్రంథాలలో ఒకటిగా పరిగణించడం సముచితం కాదు' అని ప్రకటించింది.

**అధః సూచికలు**

**104.** చూడండి : 4 : 27, 7 : 15, 9 : 2, 4 : 9, 7 : 49, 1 : 21, 4 : 25, 6 : 14, 7 : 40, 12 : 34, 7 : 22, 18 : 28, 7 : 37 మొదలయినవి.

**105.** చూడండి : 18 : 15, 16 , 3 : 1 , 7 : 50, 19 : 38, 7 : 45, 11 : 47, 12 : 10 మొదలయినవి.

**106**. బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 83, సంపుటి : 13, " జాన్ " అనే వ్యాసము.



అయితే ఏ క్రైస్తవ పండితులయితే ఈ సువార్తను ( యోహాను సువార్తను ) సరియైనదిగా విశ్వసిస్తారో, దానిని ' అది కల్పిత గ్రంథం' అనే ఆరోపణ నుంచి రక్షించాలని కోరుకుంటారో మా కాలంలో వారందరి ఏకాభిప్రాయం దాదాపుగా ' ఈ సువార్త యొక్క రచయిత జెబదయి కుమారుడయిన, ఏసు [ధైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను కాదు, జ్యేష్ఠుడయిన యోహాను ' ( John the Elder ) అయి ఉంటుంది.

జేమ్స్ మ్యాక్ కనన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" అంచనా ద్వారా విదితమయ్యే విషయమేమిటంటే సత్యప్రియత్వం మరియు విమర్శనాత్మక దృష్టి విషయంలో విశ్వసనీయునిగా పరిగణించబడని ఆరీనూస్ ఏసు [ధైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను ను ' జ్యేష్ఠుడయిన యోహాను' తో మిళితం గావించివేయడం జరిగింది. [107] „

ఇక మన దేశానికి చెందిన ప్రసిద్ధ పాస్టర్, ఎన్నో గ్రంథాల రచయిత మరియు క్రైస్తవ పండితుడయిన ఆర్చ్ డేకన్ బర్కతుల్లాహ్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ' నాల్గవ సువార్త ( యోహాను సువార్త గా పిలువబడే సువార్త ) జెబదయి కుమారుడయిన, ఏసు [ధైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను యొక్క రచన' అనే విషయం సత్యం కాజాలదు. [108] ' అని మేము నిర్ధారణకు వచ్చాము. "

ఆ తర్వాత ఒకచోట ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" సత్యమేమిటంటే ఇప్పుడు పండితులు ' నాల్గవ సువార్త ( యోహాను సువార్త గా పిలువబడే సువార్త ) జెబదయి కుమారుడయిన, ఏసు [ధైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను యొక్క రచన' అనే విషయాన్ని నిస్సంకోచంగా అంగీకరించేందుకు సిద్ధంగా లేరు.

**అధః సూచికలు**

**107.** From Clu to Constantine P. 119, London 1936

**108**. ' ఖదామత్ ఒ అస్‌లియ్యతె అనాజీలె అర్‌బఅహ్, పేజీ : 131, సంపుటి : 2, పంజాబ్ రిలీజియస్ బుక్ సొసైటీ, క్రీ.శ. 1960.

సర్వసాధారణంగా సమీక్షకులు ఈ సిద్ధాంతానికి వ్యతిరేకులుగా మనకు కనిపిస్తారు. [109] "

ఆయన తన గ్రంథంలో ఎంతో విపులంగా ' నాల్గవ సువార్త ( యోహాను సువార్త గా పిలువబడే సువార్త ) జెబదయి కుమారుడయిన, ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను యొక్క రచన కాదు, ' జ్యేష్ఠుడయిన యోహాను' యొక్క రచన' అనే వాదాన్ని నిరూపించేందుకు ప్రయత్నించారు. ఆయనకు ఈ విషయం నిరూపించవలసిన అవసరమెందుకు ఏర్పడింది? అనే ప్రశ్నకు సమాధానాన్ని సైతం ఆయన మాటల్లోనే వినండి :

" ఏ పండితులయితే ఈ సువార్తను జెబదయి కుమారుడయిన, ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను యొక్క రచనగా విశ్వసిస్తారో వారు సర్వసాధారణంగా ఈ సువార్త యొక్క చారిత్రక ప్రాధ్యానతను విడచిపెడతారు. వారి సిద్ధాంతమేమిటంటే నాల్గవ సువార్త చారిత్రక సంఘటనలను కలిగిలేదు. అందులో పేర్కొనబడిన మాటలు స్వయంగా రచయితవి. వాటిని ఆయన దేవుని వాక్కు (ఏసు) యొక్క నోట ఉంచుతారు[110]"

ఈవిధంగా నాల్గవ సువార్త జెబదయి కుమారుడయిన, ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను యొక్క రచనగా నిర్ధారించిన పక్షంలో దాని వాస్తవికత ఎంతో ప్రమాదంలో పడుతుంది. ఎందుకంటే పాస్టర్ గారు అది " జ్యేష్ఠుడయిన యోహాను " యొక్క రచనగా నిరూపించేందుకు ప్రయత్నించారు. ఆయన పరిశోధన ప్రకారం ' జ్యేష్ఠుడయిన యోహాను' సైతం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడే. కానీ 12 మంది శిష్యులలో ఒకరిగా ఆయన పరిగణించబడరు. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] చిట్టచివరగా

అథః సూచికలు

**109**. ' ఖదామత్ ఒ అస్‌లియ్యాతె అనాజీలె అర్‌బఅహ్, పేజీ : 141, సంపుటి : 2, పంజాబ్ రిలీజియస్ బుక్ సొసైటీ, క్రీ.శ. 1960.

**110**. ' ఖదామత్ ఒ అస్‌లియ్యాతె అనాజీలె అర్‌బఅహ్, పేజీ : 140, సంపుటి : 2, పంజాబ్ రిలీజియస్ బుక్ సొసైటీ, క్రీ.శ. 1960.



ఆయనను తన శిష్యునిగా చేసుకున్నారు. [111] 'జ్యేష్ఠుడయిన యోహాను' ఒక యువకుడు, విద్యావంతుడు, తౌరాతు గ్రంథ పండితుడు మరియు గౌరవనీయ సద్దూకయ్యుల కుటుంబానికి చెందినవారు. ఈ విషయాలనే ఆయన తన సువార్తలో పేర్కొన్నారు:

నేటి క్రైస్తవ ప్రపంచంలో సర్వజనామోదం పొందిన పరిశోధన ఇదే. ఈ పరిశోధన కారణంగానే వారు ' నాల్గవ సువార్త ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను యొక్క రచన ' అనే విషయాన్ని పూర్తిగా నిరాకరించారు.

కానీ మా దృష్టిలో ఈ పరిశోధన కూడా ఎంతో బలహీనమైనది. యోహాను సువార్త యొక్క వాస్తవికతను పరిరక్షించడం తప్ప దీని వెనుక మరే ఇతర ప్రేరేపణా కానరాదు. ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే ఒకవేళ ' జ్యేష్ఠుడయిన యోహాను' ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క 12 శిష్యులు కాకుండా మరొక శిష్యుడే అయిన పక్షంలో ఆయన గురించిన ప్రస్తావన ఏదీ మనకు మొదటి మూడు సువార్తలలో ఎందుకు కానరాదు? నాల్గవ సువార్తను చదివినప్పుడు విదితమయ్యే విషయమేమిటంటే దాని రచయిత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు ఎంతో దగ్గరి సంబంధాన్ని కలిగియుండడం మాత్రమే కాకుండా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆయనను ఎంతగానో ప్రేమించేవారు. నాల్గవ సువార్త యొక్క రచయిత ఎన్నోచోట్ల తన పేరును ప్రస్తావించడానికి బదులు " ఏసు ప్రేమించే శిష్యుడు " అని పేర్కొనడం జరిగింది. చివరగా " దానికి అర్థం స్వయంగా నాల్గవ సువార్త యొక్క రచయిత" అని పేర్కొనడం జరిగింది. ( 21 : 24 )

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తో ఆయన ఎంత చనువుగా ఉంటారో తెలియజేస్తూ యోహాను ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" ఆయన శిష్యులలో యేసు ప్రేమించిన యొకడు యేసు రొమ్మున ఆనుకొనుచుండెను "** ( యోహాను సువార్త, 13 : 23 )

అథః సూచికలు

**111**. ' ఖదామత్ ఒ అస్‌లియ్యాతె అనాజీలె అర్‌బఅహ్, పేజీ : 137, సంపుటి : 2, పంజాబ్ రిలీజియస్ బుక్ సొసైటీ, క్రీ.శ. 1960.

ఆ తర్వాత ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" అతడు యేసు రొమ్మున ఆనుకొనుచు - ప్రభువా, వాడెవడని ఆయనను అడిగెను.**[112] " ( యోహాను సువార్త, 13 : 25 )

ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులలో ఏ ఒక్కరూ ఆయన రొమ్మున ఆనుకొని తినే సాహసం చేయలేకపోయారు. కానీ ఆ శిష్యుడు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] కు ఎంతగా ప్రియమైనవారంటే ఆ విధంగా వ్యవహరించడం ఎంతమాత్రం తప్పుగా ఆయనకు అనిపించలేదు. ......................ఆ శిష్యుడు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] కు అంత దగ్గరి సంబంధాన్ని కలిగియున్నప్పుడు ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే మరి ఆయనను ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] తన శిష్యునిగా ఎందుకు చేర్చుకోలేదు? ఇస్కరియోతు యూదా వంటి వ్యక్తి, అనగా సువార్తల ప్రకారం దొంగ గా పరిగణించబడిన, ( యోహాను సువార్త, 12 : 6 ), ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ను బంధింపజేసినటువంటి ( లూకా సువార్త, 22 : 3 మొదలయిన ) వ్యక్తి ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది ప్రధాన శిష్యులలో చేరియున్నాడు గానీ ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] కు ఎంతగానో ప్రియమైన, ఆయనతో ఎంతో చనువుగా వ్యవహరించగల, అనగా ఆయన వక్షస్థలం మీద తలను ఉంచి భుజించేంత చనువును కలిగియున్న శిష్యుడు, ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క దివ్యారోహణం సమయంలో ' ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] వియోగంలో ఈ శిష్యుని పరిస్థితి ఏమవుతుందో' అని పేతురు ఏ శిష్యుని విషయంలోనయితే ఆందోళన చెందడం జరిగిందో ( యోహాను సువార్త, 21 : 21 ) ఆ శిష్యుడు మాత్రం ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క ప్రధాన శిష్యులలో ఒకనిగా చేర్చుకోబడకపోవడమనేది ఎంతవరకు ఆమోదయోగ్యం కాగలదు ?

**అథః సూచికలు**

**112**. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే నాల్గవ సువార్తలో తప్ప మరే ఇతర సువార్తలోనూ ఆ శిష్యుడు ఆ విధంగా భుజించడం మరియు ప్రశ్నించడానికి సంబంధించిన ప్రస్తావన లేదు. ( చూడండి : మత్తయి సువార్త, 26 : 21, మార్కు సువార్త, 14 : 18, లూకా సువార్త, 22 : 21 )



రెండవ విషయమేమిటంటే మొదటి మూడు సువార్తలు క్రైస్తవుల దృష్టిలో ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క సంపూర్ణ జీవిత చరిత్రలుగా పరిగణించబడతాయి. అలాగే వాటిలో ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] తో సంబంధాన్ని కలిగియున్న మామూలు వ్యక్తుల గురించి సైతం విపులమైన ప్రస్తావన ఉన్నది. వారిలో మర్యమ్, మార్తా, లాజరు మరియు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క గాడిద వరకు ఎంతోమందికి సంబంధించిన ప్రస్తావన ఉన్నది. కానీ ఆ సువార్తలలో ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] కు ఎంతో ప్రీతిపాత్రుడయిన ఆ శిష్యునికి సంబంధించిన ప్రస్తావన ఎంతమాత్రం లేకపోవడానికి కారణమేమిటి ?

ఒకవేళ ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను కాకుండా మరొక శిష్యుడు ' జ్యేష్ఠుడయిన యోహాను' అనే పేరుతో ఉనికిలో ఉండిన పక్షంలో నాలుగు సువార్తల రచయితలు 'జెబదయి కుమారుడయిన యోహాను' మరియు ' జ్యేష్ఠుడయిన యోహాను' ల మధ్య గల వ్యత్యాసాన్ని స్పష్టమైన రీతిలో తెలియజేయవలసిన ఆవశ్యకత ఉంది కదా ! తద్వారా ఈ విషయంలో ఎవరికీ సందేహం తలెత్తేందుకు అవకాశముండదు. ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్కశిష్యులలో 'యాకోబు' (య'ఖూబ్) పేరుతో ఇద్దరు వ్యక్తులు ఉండేవారనే విషయం మనకు తెలుసు. వారిలో ఒకరు జెబదయి కుమారుడయిన యాకోబు, మరొకరు హల్ఫయి కుమారుడయిన యాకోబు. అదేవిధంగా యూదా పేరుతో ఇద్దరు వ్యక్తులుఉన్నారు. వారిలో ఒకరు యాకోబు కుమారుడయిన యూదా అయితే మరొకరు ఇస్కరియోతు యూదా. ఈ ఇద్దరి విషయంలో సందేహం తలెత్తకుండా ఉండేందుకై సువార్తల రచయితలు ప్రత్యేక రీతిలో శ్రద్ధ వహించి వారిని విడివిడిగా ప్రస్తావించారు, తద్వారా ఎవరూ వారిద్దరినీ కలగలిపివేయకుండా ఉండేందుకు. ( చూడండి : మత్తయి సువార్త, 10 : 2, మార్కు సువార్త, 3 : 16, 19, లూకా సువార్త, 6 : 14, 16, అపొస్తలుల కార్యములు, 1 : 13 ) ఒకవేళ 'యోహాను' పేరుతో సైతం ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో ఇద్దరు వ్యక్తులు ఉండిన పక్షంలో సువార్తల రచయితలు యాకోబు మరియు యూదా ల విషయంలో సందేహాలు తలెత్తకుండా శ్రద్ధ వహించినట్లుగా ఈ 'యోహాను' అనే పేరుతో ఉన్న ఇద్దరు వ్యక్తుల విషయంలోనూ సందేహాలు తలెత్తకుండా ఎందుకు శ్రద్ధ వహించలేదు?

అంతేగాకుండా ఒకవేళ ' జ్యేష్ఠుడయిన యోహాను' పేరుతో ఏ వ్యక్తయినా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క ప్రియశిష్యునిగా ఉన్న పక్షంలో ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా

(అ)] ఆకాశాల పైకి దివ్యారోహణం గావించిన తర్వాత ఆయన ఏమయ్యారు? ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దివ్యారోహణం గావించిన తర్వాత ఆయన శిష్యులు క్రైస్తవ ప్రచారంలో ఎన్నో ఘనకార్యాలను నిర్వహించారు. వాటికి సంబంధించిన విపులమైన సమాచారం మనకు బైబిల్ క్రొత్త నిబంధన గ్రంథం లోని ‘ అపోస్తలుల కార్యములు’ లో లభిస్తుంది. అందులో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ప్రసిద్ధ శిష్యుల స్థితిగతులు, కార్యాలు పేర్కొనబడ్డాయి. కానీ ఆ గ్రంథంలో కూడా ‘ జ్యేష్ఠుడయిన యోహాను’ పేరుతో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడొకరు ఉండేవారనే విషయం మనకు ఎక్కడా కానరాదు. అలాగే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క దివ్యారోహణం తర్వాత వెనువెంటనే జ్యేష్ఠుడయిన యోహాను మరణం సంభవించిందని కూడా మనం పేర్కొనజాలము. ఎందుకంటే యోహాను సువార్త ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క దివ్యారోహణం తర్వాత ఎంతో కాలానికి వ్రాయబడింది. అలాగే అందులో “ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో ‘ నాల్గవ సువార్త యొక్క రచయిత అయిన యోహాను ప్రళయదినము వరకు మరణించడు’ అనే విషయం ప్రసిద్ధమయినది” అనే విషయానికి సంబంధించిన వివరణ పేర్కొనబడియున్నది. ( యోహాను, 21 : 23 ) కనుక ఏయే క్రైస్తవ పండితులయితే ‘ జ్యేష్ఠుడయిన యోహాను’ ను ‘ జెబదయి కుమారుడయిన యోహాను’ కు భిన్నమైన మరొక వ్యక్తి అని విశ్వాసిస్తారో వారు జ్యేష్ఠుడయిన యోహాను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క దివ్యారోహణం తర్వాత ఎంతోకాలం వరకు జీవించియున్నాడని , చివరకు పోలీకార్ప్ ఆయన శిష్యుడుగా మారాడని పేర్కొంటారు.

ఇవే నిరాకరించలేని ఆధారాలు మరియు సాక్ష్యాలు. వీటి వెలుగులో జ్యేష్ఠుడయిన యోహాను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఒకానొక శిష్యుడనే వాదం పూర్తిగా నిరాధారమైనదని విదితమవుతుంది.

ఇక యోహాను సువార్తలో చిట్టచివరిగా పేర్కొనబడిన వాక్యం విషయానికొస్తే, అనగా:

**“ ఈ సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చుచు ఇవి వ్రాసిన శిష్యుడు ఇతడే; ఇతని సాక్ష్యము సత్యమని యెరుగుదుము. ”** ( యోహాను సువార్త, 21 : 24 )

ఈ వాక్యం విషయంలో క్రైస్తవ పరిశోధకులలో ఎక్కువమంది అభిప్రాయమేమిటంటే ఈ వాక్యం యోహాను సువార్త యొక్క రచయిత వ్రాసినట్టిది కాదు, తర్వాత మరెవరో చేర్చినట్టిది.



బైబిల్ యొక్క ప్రసిద్ధ వ్యాఖ్యాత అయిన వేస్ట్‌కాట్ ( Westcott ) బైబిల్ ను విమర్శించే విషయంలో ఎంతో జాగరూకునిగా, సంప్రదాయవాద దృక్కోణానికి మద్దతుపలికేవానిగా ప్రసిద్ధులు. కానీ ఈ విషయంలో ఆయన సైతం ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఈ రెండు వాక్యాల విషయంలో ఏమనిపిస్తుందంటే వాస్తవానికి ఇవి బైబిల్ ప్రచురణకు ముందు అందులో చేర్చబడినట్టివి. ఒకవేళ 24 వ వాక్యాన్ని 19 వ అధ్యాయపు 35 వ వాక్యంతో పోల్చి చూసినట్లయితే ఫలితాత్మకంగా మనకు ఈ సాక్ష్యం సువార్త యొక్క రచయితది కాదని, బహుశా ఈ పదాలను ఎఫెసుకు చెందిన పెద్దలు అధికంగా చేర్చినట్టివని మనకు విదితమవుతుంది.[113] ”

ప్రస్తుత యుగానికి చెందిన ప్రసిద్ధ రచయిత బిషప్ గోర్ ( Bishop Gore ) సైతం ఈ విషయానికి మద్దతు పలుకుతారు.[114] ఈ కారణంగానే ఈ రెండు వాక్యాలు ‘ సీనైటికస్’ ( Codex Sinaiticus ) ప్రతిలో లేవు.[115]

కనుక ఈ వాక్యం ఆధారంగా ఈ సువార్తను (యోహాను సువార్తను) వ్రాసిన వ్యక్తి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఒకానొక శిష్యుడని పేర్కొనడం సముచితం కాదు.

పైన పేర్కొనబడిన సూచనల ద్వారా పటిష్ఠమైన రీతిలో నిరూపితమయ్యే విషయమేమిటంటే నాల్గవ సువార్తను వ్రాసినది జెబదయి కుమారుడయిన యోహాను కాదు, అలాగే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ప్రస్తావించదగిన మరొక ముఖ్య శిష్యుడూ కాదు. మా అభిప్రాయమేమిటంటే నాల్గవ సువార్త యొక్క రచయిత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు గతించిన ఎంతో కాలం తర్వాత ఉనికిలో ఉన్న మరొక వ్యక్తి. ఆయన పౌలు లేదా

**అధః సూచికలు**

**113**. Quoted by B. II Strecter,The Four Gospels P. 430, MacMillan, New York 1961

**114**. See Belief in Christ P. 106

**115**. The Four Gospels P. 491

ఆయన యొక్క ఒకానొక శిష్యుని ద్వారా జ్ఞానాన్ని ఆర్జించాడు. [116] బైబిల్ యొక్క ప్రసిద్ధ వ్యాఖ్యాత అయిన వేస్ట్‌కాట్ ( Westcott ) ఉవాచ ప్రకారం ఎఫెసుకు చెందిన పెద్దలు దానిని ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను వైపుకు ఆపాదించేందుకై దాని రచయిత ప్రత్యక్ష సాక్షి అనే విషయాన్ని వెల్లడించే కొన్ని వాక్యాలను జోడించడం జరిగింది, తద్వారా తమ కాలానికి చెందిన ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క దైవత్వాన్ని అంగీకరించని వర్గాలకు వ్యతిరేకంగా వాద పరిపూర్తి జరగాలని. ఇప్పుడు వైజ్ఞానిక ప్రపంచంలో నిరాకరించలేని వాస్తవంగా వెలుగులోకి వచ్చిన విషయమేమిటంటేఆ కాలంలో వ్యతిరేక వర్గాలతో సంవాదాలు కొనసాగుతున్నప్పుడు పవిత్ర సమావేశాలలో ఇటువంటి మార్పులుచేర్పులు నిరంతరాయంగా జరుగుతూనే ఉండేవి. ప్రస్తుత కాలానికి చెందిన ప్రసిద్ధ క్రైస్తవ పరిశోధకుడయిన ప్రొఫెసర్ బరంట్ హెల్‌మిన్ స్ట్రీటర్ తన వైజ్ఞానిక రచన అయిన ‘ నాలుగు సువార్తలు ’ ( The Four Gospels) అనే గ్రంథంలో ఒకచోట ఎంతో స్పష్టమైన రీతిలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ కనుక ఒకవేళ మనకు నాల్గవ సువార్త యొక్క మూలంలో మనకు ఎక్కడయినా దాని రచయితకు సంబంధించిన స్పష్టమైన సూచనను వ్యక్తీకరించే ఏదయినా జోడింపు మనకు కనబడినట్లయితే, కానీ దాని విషయంలో అది అసలయిన రచయితది కాదనే విషయం అంగీకరించబడినప్పుడు, ఆ జోడింపు సువార్త రచించబడిన కొంతకాలం తర్వాత సంభవించినదనే విషయం మనకు స్ఫురించదా? బహుశా ఇతర చోట్ల కూడా అటువంటి జోడింపులు జరిగియుండవచ్చు. ఆ విధంగా జోడించబడడానికి వెనుక లక్ష్యం ఈ సువార్త యొక్క రచయిత విషయంలో ఆ కాలంలో కొంతమంది నిరాకరిస్తున్న దృక్కోణాన్ని అంగీకరింపజేయడమే. అలాగే క్రీస్తుశకం రెండవ శతాబ్దంలో ఆ వైరుధ్యం చోటుచేసుకోవడం గురించి మేము ముమ్మందు క్లుప్తంగా పేర్కొంటాము.’’

---

**అథః సూచికలు**

**116**. ఇంకా చెప్పాలంటే ఫ్రెంచ్ ఎన్‌సైక్లోపేడియాలోనయితే ‘ యోహాను సువార్త ’ పూర్తిగా పౌలుచే రచించబడిందని, ఆయన దానిని యోహానుకు ఆపాదించాడని పేర్కొనబడింది. ( చూడండి: ‘ ముఖద్దిమ-ఎ-ఇంజీలె బర్నబాస్ ’ ( బర్నబా సువార్త యొక్క పీఠిక ), రచన : సయ్యద్ రషీద్ రజా మిస్రీ (ర), ఖాహిరహ్ ప్రచురణ



పైన పేర్కొనబడిన వివరణ వెలుగులో యోహాను సువార్తలోని “ **ఈ సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చుచు ఇవి వ్రాసిన శిష్యుడు ఇతడే”** అనే వాక్యాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలంటే అది ఒక వివాదాస్పదమైన సమస్యను పరిష్కరించే ఒక ప్రయత్నం. అలాగే దీనిద్వారా ఆ కాలంలోనూ ఈ సువార్త యొక్క రచయిత విషయంలో సందేహాలు మరియు వైరుధ్యాలు ఉండేవనే [117] విషయానికి సంబంధించి పటిష్ఠమైన ఋజువు లభిస్తుంది.

ఆ కాలానికి చెందిన సర్వసాధారణ వైఖరి దృష్ట్యా మాకు ఈ విషయమే సముచితమని అనిపిస్తోంది. కానీ కేవలం కేవల తిరోగమన క్రైస్తవ దృక్కోణాన్ని అవలంబిస్తూ ఈ సువార్త గురించి సదభిప్రాయంతో ఏమయినా పేర్కొనవలసి వస్తే డాక్టర్ బేకన్ యొక్క క్రింది అభిప్రాయాన్ని మాత్రమే పేర్కొనగలము:

‘ నాల్గవ సువార్త జ్యేష్ఠుడయిన యోహాను వ్రాసినట్టిదే. కానీ ఆయన నేరుగా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడు కారు, ఆయన శిష్యుల యొక్క శిష్యుడు. [118] ’

ఒకవేళ మరింత సదభిప్రాయంతో పేర్కొనవలసి వస్తే ప్రొఫెసర్ స్ట్రీటర్ యొక్క దృక్కోణాన్ని స్వీకరించవలసియుంటుంది. అదేమిటనగా యోహాను సువార్త యొక్క రచయిత జ్యేష్ఠుడయిన యోహానే కానీ :

“ పేపియాస్ ( Papias ) జ్యేష్ఠుడయిన యోహానును ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యునిగా నిర్ధారించారు. అలాగే పోలీకార్ప్ ఆయన గురించి ఈ విధంగా పేర్కొన్నారు : ‘ ఆయన ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ను చూసిన వ్యక్తి. ఆయనకు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] తో యెరూషలేములో పరిచయ భాగ్యం కలిగియుండవచ్చు. (యోహాను వ్రాసిన మొదటి పత్రిక , 1 : 2 ). కానీ ఆయన ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ను కేవలం ‘ చూడడం ’ తప్ప మరేమీ ఆర్జించియుండకపోవచ్చు. ఎందుకంటే ఆయన ఆ సమయంలో

---

**అథః సూచికలు**

**117**. B. H. Sueeter The Four Gospels. P. 431

**118**. Quoted by Sueeter The Four Gospels P. 443

పన్నెండు సంవత్సరాల బాలుడయి ఉండవచ్చు. ఆయనను ఆయన తల్లిదండ్రులు పస్కా పండుగ సందర్భంగా యెరూషలేముకు తీసుకువచ్చారు. అలాగే ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] శిలువ పైకి ఎక్కించబడుతూ ఉండగా ఆయనను చూసియుండిన సమూహంలో ఆ బాలుడూ చేరియుండేందుకు అవకాశముంది. ఎందుకంటే ఆ కాలంలో ప్రజలు అటువంటి దృశ్యాలను పిల్లలకు చూపించకుండా ఉండే విషయంలో శ్రద్ధ తీసుకునేవారు కాదు. పరిస్థితి ఇదయినప్పుడు ఆయన క్రీ.శ. 95 లోగా 77 సంవత్సరాల వయస్సుకు చేరుకొనియుండవచ్చు. ' యోహాను వ్రాసిన మొదటి పత్రిక ' నిశ్చయంగా ఒక వృద్ధుడయిన వ్యక్తి వ్రాసినదే. ఆ కారణంగా ఆయన ఒకే పేరాగ్రాఫ్ లో ' సోదరులారా ! ' అనే పదం నుంచి కొనసాగి ' నా పిల్లల్లారా ! ' అనే పదాన్ని సైతం ఉపయోగించడం జరిగింది. ( యోహాను వ్రాసిన మొదటి పత్రిక, 3 : 13, 18 ). ఈ ఆఖరి పదాలను, అనగా ' నా పిల్లల్లారా ! ' అనే పదాలను 70 సంవత్సరాల కంటే తక్కువ వయస్సును కలిగిన వ్యక్తి వ్రాయడానికి అవకాశం చాలా తక్కు......................... కనుక ' జ్యేష్ఠుడయిన యోహాను ఈ సువార్తను క్రీ.శ. 90 మరియు క్రీ.శ. 95 మధ్యకాలంలో ఏదో ఒక సమయంలో వ్రాసియుండవచ్చు. ఆ సమయంలో ఆయన వయస్సు 70 సంవత్సరాలు లేదా అంతకంటే కొంచెం ఎక్కువ అయి ఉండవచ్చు' [119] అనే విషయాన్ని అంగీకరించడం ఎంతమాత్రం కష్టం కాదు "

## పర్యవసానాలు

ఇదీ కేవల తిరోగమన మౌలికవాదులయిన క్రైస్తవులకు చెందిన దృక్కోణం. దీనిని 'యోహాను సువార్త కల్పించబడిన గ్రంథం' అనే ఆరోపణ నుంచి యోహాను సువార్తను రక్షించేందుకై చేయబడిన ఆఖరి ప్రయత్నంగా పేర్కొనవచ్చు. ఈ దృక్కోణంలో వ్యక్తమయిన పెనుగులాటను పక్కనబెట్టి దానిని మనం ఉన్నదున్నట్లుగా అంగీకరించినప్పటికీ దాని ద్వారా క్రింద పేర్కొనబడిన పర్యవసానాలు వెలుగులోకి వస్తాయి :

( 1 ) యోహాను సువార్త యొక్క రచయిత జెబదయి కుమారుడయిన, ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను కాదు, జ్యేష్ఠుడయిన యోహాను.

అథః సూచికలు

**119**. Ibid P. 456



( 2 ) జ్యేష్ఠుడయిన యోహాను ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో ఒకరు కాదు.

( 3 ) జ్యేష్ఠుడయిన యోహాను కేవలం ఒక్క పర్యాయం మాత్రమే పన్నెండు సంవత్సరాల వయస్సులో ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ను చూడడం జరిగింది. ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] కు సేవ చేసే మరియు ఆయన బోధనలు వినే భాగ్యం ఆయనకు దక్కలేదు.

( 4 ) జ్యేష్ఠుడయిన యోహాను చివరిసారిగా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ను శిలువపైకి ఎక్కించబడుతున్నప్పుడు చూశారు.

( 5 ) జ్యేష్ఠుడయిన యోహాను యెరూషలేము నివాసి కారు. ( కనానుకు దక్షిణాన ఉన్న ప్రాంత నివాసి [120] )

( 6 ) ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] నిష్క్రమణ తర్వాత క్రీ.శ. 95 వరకు జ్యేష్ఠుడయిన యోహాను ఎక్కడున్నారో, ఎవరి ద్వారా ఆయన జ్ఞానాన్ని ఆర్జించారో, ఎవరి సహచర్యంలో గడిపారో, ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యులతో ఆయన ఎటువంటి సంబంధాన్ని కలిగియున్నారో ఎంతమాత్రం తెలియబడదు.

( 7 ) క్రీ.శ. 95 లో దాదాపు 77 సంవత్సరాల వయస్సులో జ్యేష్ఠుడయిన యోహాను 'యోహాను సువార్త' ను రచించారు. అందులో మొట్టమొదటిసారిగా దేవుని అస్తిత్వపు అంశ ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం, ' కుమారుడు' అనే త్రిత్వంలోని అంశ శరీరధారి కావడానికి సంబంధించిన విశ్వాసం పేర్కొనబడింది.

( 8 ) తర్వాత ఎఫెసుకు చెందిన పెద్దలు యోహాను సువార్త చివర ఒక వాక్యాన్ని జోడించారు. ఆ వాక్యం ద్వారా దానిని రచించినది జెబెదయి కుమారుడయిన, ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన యోహాను లేదా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క మరే ఇతర ప్రియశిష్యుడు అనే విషయం వెల్లడవుతుంది.

అథః సూచికలు

**120**. పాస్టర్ బర్కతుల్లాహ్, ఎమ్. ఏ : ' ఖదామత్ ఒ అస్లియ్యతె అనాజీలె అర్‌బఅహ్, పేజీ : 124, సంపుటి : 2, లాహోర్. క్రీ.శ. 1960

ఇవే ఆ పర్యవసానాలు. వీటి విషయంలో మా అంచనా ప్రమేయమేమీ లేదు. ఇంకాచెప్పాలంటే స్వయంగా క్రైస్తవ పండితులు యోహాను సువార్తను అది కల్పించబడిన గ్రంథమనే ఆరోపణ నుంచి రక్షించేందుకై వీటిని నిరూపించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ పర్యవసానాల వెలుగులో క్రింద పేర్కొనబడిన విషయాలు నిరాకరించలేని రీతిలో పటిష్ఠమైన రీతిలో ఋజువవుతున్నాయి :

( 1 ) దేవుని అస్తిత్వపు అంశ ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం, ' కుమారుడు' అనే త్రిత్వంలోని అంశ శరీరధారి కావడానికి సంబంధించిన విశ్వాసాన్ని ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] స్వయంగా లేదా ఆయన శిష్యులలో ఎవరయినా పేర్కొనడం ఎంతమాత్రం జరగలేదు.

( 2 ) ఈ విశ్వాసాన్ని ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను పన్నెండు సంవత్సరాల వయస్సులో కేవలం చూసియుండిన, ఆయనను కలిసి ఏ విద్యనూ ఆర్జించని వ్యక్తి అందరికంటే ముందు ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క జీవితచరిత్రలో భాగంగా పేర్కొనడం జరిగింది.

( 3 ) ఏ వ్యక్తయితే ఈ విశ్వాసాన్ని సమర్పిస్తున్నాడో ఆయన స్థితిగతులకు సంబంధించిన సమాచారమేదీ లేదు. అనగా ఆయనకు చెందిన ఈ రచనలు తప్ప ఆయన జీవన స్థితిగతులకు సంబంధించిన విషయాలేమీ, అనగా ఆయన వైఖరి ఎటువంటిది? ఆయన ఎటువంటి సిద్ధాంతాలను కలిగియుండేవారు? ఈ విశ్వాసాన్ని ఆయన స్వయంగా కల్పించారా? లేక మరెవరి నుంచయినా విన్నారా? ఆయన తన జీవితాన్ని ఎక్కడ గడిపారు? ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులతో ఆయన ఎటువంటి సంబంధాన్ని కలిగియుండేవారు? మొదలయిన విషయాలకు సంబంధించిన సమాచారమేదీ మనకు లభ్యం కాదు.

( 4 ) ఈ విశ్వాసాన్ని ఆయన క్రీ.శ. 95 లో బైబిల్ లోకి జొప్పించారు. అప్పుడు ఆయన వయస్సు 77 సంవత్సరాలు. అలాగే ఆ సమయంలో పౌలు మరణించి 28 సంవత్సరాలు గడిచాయి.[121]

అథః సూచికలు

**121**. ఎందుకంటే చరిత్రకారులు అంచనాపూర్వకంగా పౌలు మరణించిన సంవత్సరాన్ని క్రీ.శ.67 అని నిర్ధారిస్తారు.



( 5 ) ఆయనకు ముందే పౌలు మరణం సంభవించింది గనుక, ఆయన ( అనగా పౌలు ) దేవుని అస్తిత్వపు అంశ ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం, ' కుమారుడు' అనే త్రిత్వంలోని అంశ శరీరధారి కావడానికి సంబంధించిన విశ్వాసాన్ని తన పత్రికలలో స్పష్టమైన రీతిలో పేర్కొనియున్న కారణంగా ఈ విశ్వాసాన్ని అందరికంటే ముందు పేర్కొన్నది జ్యేష్ఠుడయిన యోహాను కాదు, పౌలు మాత్రమే.

## పాపపరిహారపు విశ్వాసం

పైన పేర్కొనబడిన చర్చ ద్వారా ' దేవుని అస్తిత్వపు అంశ ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం, ' కుమారుడు' అనే త్రిత్వంలోని అంశ శరీరధారి కావడానికి సంబంధించిన విశ్వాసం ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఏ వాక్కు ద్వారానూ నిరూపితం కాదు, అలాగే ఆయన యొక్క ఏ శిష్యుడూ దానిని పేర్కొనలేదు. దానిని అందరికంటే ముందు పౌలు పేర్కొనడం జరిగింది' అనే విషయం పటిష్ఠమైన ఆధారాల ద్వారా వెల్లడయిపోతుంది. రండి ! ఇప్పుడు క్రైస్తవ మతానికి చెందిన రెండవ విశ్వాసం, అనగా ' పాపపరిహారం' అనే విశ్వాసం గురించి అసలు దాని స్థాపకుడెవరు? అనే విషయాన్ని మరియు దానికి మూలం ఏమిటి? అనే విషయాన్ని పరిశోధిద్దాము.

ఈ విశ్వాసం మిస్టర్ డానియల్ విల్సన్ ఉవాచ ప్రకారం క్రైస్తవ మతానికి ప్రాణం[122] వంటిది. పాఠకులారా ! మీరు మొదటి అధ్యాయంలో ' ఒకవైపు క్రైస్తవ మతం ప్రకారం మానవుని ముక్తి ఈ విశ్వాసంపై ఆధారపడియున్నది. బాప్తిస్మము మరియు ప్రభువు భోజనము అనే ఆచారాలు సైతం ఈ విశ్వాసం ప్రాతిపదికనే రూపుదిద్దుకున్నాయి. మరొకవైపు ఈ విశ్వాసానికి మూలస్తంభంగా ఉన్న తత్త్వం ఎంతో సంక్లిష్టమైనది మరియు దురవగాహ్యమైనది.' అనే విషయాన్ని చదివియున్నారు. కనుక బహుశా మీరు " నాలుగు సువార్తలలో ఏసు [ద్వైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఎన్నో వాక్కుల ద్వారా ఈ విశ్వాసం స్పష్టీకరించబడియుండవచ్చు. అలాగే ఆయన యొక్క శిష్యులు దానికి సంబంధించిన విపులమైన వివరణను అందజేసియుండవచ్చు " అని భావిస్తూ ఉండవచ్చు.

అథః సూచికలు

**122**. Danial Wilson, Evidence of Christianity P. 53, V II London, 1830

మీరు ఆ విధంగా భావించడం సముచితమే. ఎందుకంటే ఏయే విశ్వాసాలు మరియు సిద్ధాంతాలపైనయితే ఏదయినా మతం లేదా వ్యవస్థ యొక్క చింతన ఆధారపడియుంటుందో అవి ఆ మతానికి చెందిన ప్రాథమిక పుస్తకాలలో మరియు ఆ వ్యవస్థ యొక్క స్థాపకుల రచనలలో ఎన్నోచోట్ల కనిపిస్తూ ఉంటాయి. అలాగే మతం యొక్క ప్రాథమిక పుస్తకాలు ఎక్కువగా ఆ విశ్వాసాలను నిరూపించేందుకే ఉద్దేశించబడియుంటాయి. ఉదాహరణకు ఇస్లాం యొక్క ప్రాతిపదికలు తౌహీద్ ( దేవుని ఏకత్వపు విశ్వాసం ), రిసాలత్ ( దైవదౌత్యం ) మరియు ఆఖిరత్ (పరలోకం ) అనే విశ్వాసాలు. కనుక సమస్త ఖుర్ఆన్ ఈ విశ్వాసాలకు సంబంధించిన వివరణలతో మరియు వాటికి సంబంధించిన ఆధారాలతో నిండియున్నది లేదా ఉదాహరణకు కమ్యూనిజం కు ప్రాతిపదిక కారల్ మార్క్స్ రచించిన ' చరిత్ర తత్త్వం ', ' అధిక విలువ సిద్ధాంతం' మరియు 'ఉమ్మడి భాగస్వామ్య సిద్ధాంతం' అనే రచనలే. కనుక కారల్ మార్క్స్ రచించిన ' పెట్టుబడి ' అనే గ్రంథంలో ఈ సిద్ధాంతాలే విపులంగా వివరించబడ్డాయి.

కానీ క్రైస్తవ మతం యొక్క స్థితి దీనికి పూర్తి భిన్నంగా ఉంది. ఏ సిద్ధాంతాలు లేదా విశ్వాసాలయితే ఈ మతానికి మౌలికమైనవిగా పరిగణించబడతాయో, ఇంకాచెప్పాలంటే వేటి కారణంగానయితే ఈ మతం ఇతర మతాలకు భిన్నంగా నిలుస్తుందో ఆ సిద్ధాంతాలు మరియు విశ్వాసాలే సువార్తలలో పేర్కొనబడలేదు. వాటికి సంబంధించిన ఏ వివరణ కూడా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ద్వారా లేదా ఆయన యొక్క ఏ శిష్యుని ద్వారానూ మనకు లభ్యం కాదు. త్రిత్వపు విశ్వాసం మరియు దేవుని అస్తిత్వపు అంశ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం, ' కుమారుడు' అనే త్రిత్వంలోని అంశ శరీరధారి కావడానికి సంబంధించిన విశ్వాసం గురించి మీరు ఇప్పటికే చదివారు. ' పాపపరిహారం ' అనే విశ్వాసం స్థితి కూడా ఇదే. అది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఏ వాక్కు ద్వారానూ నిరూపితం కాదు.

ఈ విషయాన్ని అంచనా వేసేందుకై క్రైస్తవుల సువార్తలలోని ఏయే వాక్యాల ద్వారానయితే ' పాపపరిహారం' అనే విశ్వాసం క్రోడీకరించబడుతుందని భావిస్తారో ఆ వాక్యాలను ఒకసారి పరిశీలించండి. ఆ వాక్యాలు క్రింద పేర్కొనబడుతున్నాయి :

( 1 ) **" ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను "**

( మత్తయి సువార్త, 1 : 21 )



( 2 ) **" అయితే ఆ దూత - భయపడకుడి; ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను; దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు "**

( లూకా సువార్త, 2 : 11 )

( 3 ) **" నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని "**

( లూకా సువార్త, 2 : 30 )

( 4 ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఈ విధంగా పేర్కొనెను : **" నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను "**

( లూకా సువార్త, 19 : 10 )

( 5 ) **" అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమునిచ్చుటకును వచ్చెనని చెప్పెను. "** ( మత్తయి సువార్త, 20 : 28, మార్కు సువార్త, 10 : 45 )

( 6 ) **" ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము. "** ( మత్తయి సువార్త, 26 : 28 )

ఏ వాక్యాల ద్వారానయితే ' పాపపరిహారము' అనే విశ్వాసాన్ని నిరూపించేందుకు ప్రయత్నించడం జరుగుతుందో [123] అవి ఇవే.

ఈ వాక్యాల కంటే ఎక్కువగా మరే వాక్యాలూ ' పాపపరిహారము' అనే విశ్వాసం విషయంలో సువార్తలలో పేర్కొనబడి లేవు. ఇక్కడ ఇబ్బందికరమైన విషయమేమిటంటే నేడు ' పాప పరిహారము' అనే విశ్వాసం తన అభివృద్ధి చెందిన రూపంలో ఎంతగా ప్రసిద్ధి చెందియున్నదంటే ఈ వాక్యాలను చదవగానే మానవుని మస్తిష్కం నేరుగా ' పాప పరిహారము' అనే విశ్వాసం వైపుకే మళ్ళుతుంది.

---

**అధః సూచికలు**

**123.** చూడండి : ఎన్‌సైక్లోపెడియా బ్రిటానికా, పేజీ : 651, సంపుటి : 2, ' ATONE-MENT ' అనే వ్యాసము.

కానీ ఒకవేళ మీరు న్యాయవంతంగా ఈ అంశాన్ని పరిశీలించదలుచుకున్నట్లయితే కాసేపటి కొరకు మేము మొదటి అధ్యాయంలో ' పాప పరిహారం ' అనే విశ్వాసానికి సంబంధించి పేర్కొన్న వివరాలన్నింటినీ మస్తిష్కం నుంచి తొలగించివేయండి. ఆ తర్వాత ఖాళీ మస్తిష్కంతో ఈ వాక్యాలను మరొకమారు చదవండి. ఈ వాక్యాలకు " ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] మార్గభ్రష్టత్వపు అంధకారంలో పడి కొట్టుకుపోతున్నవారికి విముక్తిని ప్రసాదించేందుకు మరియు సన్మార్గాన్ని చూపించేందుకు విచ్చేసారు. ఎవరయితే అవిశ్వాసం, బహుదైవారాధన మరియు దుర్మార్గాల కారణంగా తమను తాము శాశ్వత శిక్షకు అర్హులుగా చేసుకున్నారో వారికి సన్మార్గం చూపి వారిని నరక శిక్ష నుంచి విముక్తిని కలిగించాలని ఆయన కోరుకుంటున్నారు, ఆ ధర్మప్రచార సేవల నేరానికి గాను ఎన్ని కష్టాలను భరించవలసివచ్చినా సరే " అనే సాదాసీదా అర్థం మాత్రమే స్ఫురిస్తుంది కదూ !

**"అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమునిచ్చుటకును"** మరియు **"ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము."** అనే వాక్యాలను పరిశీలించినట్లయితే, ఒకవేళ ముందు నుంచే మస్తిష్కంలో ప్రస్తుతం ప్రసిద్ధిచెందియున్న ' పాపపరిహారము' అనే విశ్వాసానికి సంబంధించిన భావన లేని పక్షంలో ఈ వాక్యాలకు సైతం " ప్రజలను మార్గభ్రష్టత్వం నుంచి వెలికితీసేందుకు మరియు వారిని పూర్వపాపాల నుంచి క్షమింపజేసేందుకై ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తన ప్రాణాలను సైతం ధారపోసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆ సన్నద్ధతనే ఆయన వ్యక్తం చేస్తున్నారు. [124] " అనేదే స్పష్టమైన అర్థం కాగలదు.

అయితే ఈ వాక్యాల ద్వారా " దైవప్రవక్త హజ్రత్ ఆదమ్ (అ) (ఆదాము) యొక్క పాపం కారణంగా ఆయన సంకల్పశక్తి వెనక్కు తీసుకోబడింది. ఆ కారణంగా ఆయనలో మరియు

**అథః సూచికలు**

**124.** ఇక ' యెషయా గ్రంథము ' యొక్క 53 వ అధ్యాయపు 1 వ వాక్యం విషయానికొస్తే ఈ అంశానికి సంబంధించి అది ఎక్కువగా ప్రస్తావించబడుతూ ఉంటుంది. అయితే అది పైన పేర్కొనబడిన వాక్యాలన్నింటికంటే ఎక్కువగా క్లుప్తమైనది మరియు నిగూఢమైనది. దాని ప్రమాణమేమిటో తెలియదు. అలాగే ఆ ఉపమానం ద్వారా చెప్పదలుచుకున్న విషయమేమిటో బోధపడదు.



ఆయన సంతతిలో మూలపాపం చేరిపోయింది. దానికారణంగా ప్రతి పసిపిల్లవాడు సైతం శాశ్వత శిక్షకు యోగ్యునిగా మారిపోవడం జరిగింది. ఆ తర్వాత మానవులందరిలో చేరిన ఆ మూలపాపాన్ని దేవుని అస్తిత్వం యొక్క అంశ (త్రిత్వంలో భాగమయిన ) 'కుమారుడు' శిలువపైకి ఎక్కి తన మీద వేసుకోవడం జరిగింది. దానితో మానవులందరి మూలపాపాలు క్షమించివేయబడ్డాయి [125]" అనే తత్త్వం ఎలా క్రోడీకరించబడుతుంది???

ఒకవేళ పైన పేర్కొనబడిన వాక్యాల ద్వారా పాపపరిహారము అనే విశ్వాసాన్ని స్పష్టీకరించడమే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఉద్దేశ్యమయిన పక్షంలో, అది ధర్మం యొక్క మౌలిక విశ్వాసాలలో ఒకటి అయినప్పుడు, దానిని విశ్వసించనంతవరకు, అంగీకరించనంతవరకు మానవుని ముక్తి సాధ్యపడనప్పుడు మరి ఆయన దానిని దానికి సంబంధించిన వివరాలన్నింటితో సహా ఎందుకు బోధించలేదు?

మీరు రాత్రింబవళ్ళు దైవప్రవక్తల కొరకు, ఇంకాచెప్పాలంటే జాతి నాయకుల కొరకు 'ఫలానా వ్యక్తి తన జాతికి విముక్తిని ప్రసాదించేందుకై తన ప్రాణాలను అర్పించాడు' వంటి వాక్యాలను ఉపయోగిస్తూ ఉంటారు. అయితే అటువంటి వాక్యాల ద్వారా ' దైవప్రవక్త హజ్రత్ ఆదమ్ (అ) (ఆదాము) యొక్క మూలపాపం జాతి ప్రజలకు సంక్రమించియున్నది. ఆ నాయకుడు తన జాతికి బదులు ఆ శిక్షను స్వయంగా అనుభవించాడు' అనే అర్థాన్ని ఏ వ్యక్తీ గ్రహించడు.

ఒకవేళ ఈ వాక్యాల ద్వారా ఇటువంటి అర్థాన్ని గ్రహించేందుకు అవకాశమున్న పక్షంలో " ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తన జాతి ప్రజలకు చెందిన పాపాలన్నింటినీ తన మీద

**అథః సూచికలు**

**125.** ముఖ్యంగా ఈ తత్త్వం బుద్ధికి మాత్రమే కాకుండా బైబిల్ లోని క్రింద పేర్కొనబడిన వివరణకు సైతం వ్యతిరేకమైనది :

**" పాపము చేయువాడే మరణము నొందును; తండ్రి యొక్క దోష శిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోష శిక్షను తండ్రి మోయడు. నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును "**

( బైబిల్ పాతనిబంధన గ్రంథము, యెహెజ్కేలు గ్రంథము, 18 : 20 )

వేసుకొన్నారు. కనుక ప్రళయదినం వరకు ప్రజలు ఎన్ని పాపాలు చేసినా వారు శిక్షించబడరు.'' అనే అర్థాన్ని సైతం ఆ వాక్యాల ద్వారా గ్రహించేందుకు అవకాశముంటుంది......... వాస్తవానికి ప్రారంభం నుంచి చర్చీలన్నీ తిరస్కరిస్తూ వస్తున్న విషయమిది.

ఈ కారణంగానే ఏ క్రైస్తవ పండితులయితే ఈ వాక్యాలను న్యాయవంతమైన దృష్టితో అధ్యయనం చేశారో వారు వాటి ద్వారా ఈ సంక్లిష్ట తత్వాన్ని గ్రహించడానికి బదులు మేము ఏ సాదాసీదా అర్థాన్నయితే పేర్కొన్నామో దానినే గ్రహించారు. క్రైస్తవ చరిత్ర ప్రారంభంలో కొలెస్‌షిష్ (Coelestius ) పేర్కొన్నది ఇదే. [126] ఆ తర్వాత సోసీనియన్ (Socinians ) వర్గానికి చెందినవారు కూడా ఈ వాక్యాలకు ఈ విధంగానే వివరణను పేర్కొంటారు. ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా లో వీరి గురించి ప్రస్తావిస్తూ ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది :

“ వీరు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క జీవన్మరణాలలో ముక్తికి దోహదపడే గొప్ప మార్గమున్నట్లుగా భావించేవారు. ”

( బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 652, సంపుటి : 2, ‘ Atonement ’
( పాపపరిహారము) అనే వ్యాసము )

ఎబ్‌లార్డ్ (Abelard ) కూడా “ పాపపరిహారము అనగా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క జీవన్మరణాలు సానుభూతి మరియు కరుణకు సంబంధించిన ఒక సంపూర్ణ పాఠము'' అని పేర్కొన్నారు. ( పైన పేర్కొనబడిన ఆధారం ద్వారా )

వీరు లిబరలిజమ్ కాలానికి ముందే ‘పాప పరిహారము’ అనే విశ్వాసాన్ని తిరస్కరించినవారు. ఇక లిబరలిజమ్ కాలంలో మరియు ఆ తర్వాత మోడరనిజమ్ కాలంలో ప్రజల సర్వసామాన్య వైఖరి ఏమిటి? అనే విషయం గురించి చెప్పవలసిన అవసరమే లేదు. అది ప్రతి వ్యక్తికీ తెలుసు.

పైన పేర్కొబడిన చర్చ ద్వారా స్పష్టమవుతున్న విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క ఏ వాక్కు ద్వారానూ నేడు ప్రచారంలో ఉన్న ‘ పాప పరిహారము ’ యొక్క అర్థం నిరూపితం కాజాలదు. ఇక ఏ వాక్యాల ద్వారానయితే ‘ పాప పరిహారము’ అనే విశ్వాసాన్ని నిరూపించే ప్రయత్నం జరిగిందో వాటి సాదాసీదా అర్థం వేరేగా ఉంది.

అథః సూచికలు

**126.** Augustine, On Original Sin Ch. II P.621 V. I



ఇక ఇప్పుడు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల విషయానికొస్తే వారి యొక్క ఏ వాక్కు ద్వారానూ ‘పాప పరిహారము’ అనే విశ్వాసం నిరూపితం కాజాలదు. కనుక ‘పాప పరిహారము’ అనే విశ్వాసాన్ని దాని సమస్త తత్వంతో సహా మొట్టమొదటిసారి పేర్కొన్నది పౌలు. పౌలు రోమీయులకు వ్రాసిన పత్రికలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక పాపము లోకములో ఉండెను గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు. అయినను ఆదాము చేసిన అతిక్రమమును బోలి పాపము చేయనివారి మీద కూడ, ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమేలెను; ఆదాము రాబోవువానికి గురుతైయుండెను, అయితే అపరాధము కలిగినట్టు కృపావరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధము వలన అనేకులు చనిపోయినయెడల మరి యెక్కువగా దేవుని కృపయు, యేసుక్రీస్తను ఒక మనుష్యుని కృప చేతనైన దానమును, అనేకులకు విస్తరించెను. మరియు పాపము చేసిన యొకని వలన శిక్షా విధి కలిగినట్టు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధ మూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను; కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను. మరణము ఒకని అపరాధ మూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు. కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షా విధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, అలాగే ఒక్క పుణ్య కార్యము వలన కృపాదానము మనుష్యులకందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను. ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, అలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు. ”**

( పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక, 5 : 12 - 19 )

ఆ తర్వాత మరింత వివరణను అందజేస్తూ పౌలు ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**" క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గల వారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యము గల వారమైయుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడెనని యెరుగుదుము. "**

( పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక, 6 : 3 - 6 )

ఇదే ' పాప పరిహారము' అనే విశ్వాసానికి సంబంధించిన తత్త్వము. దీనికి సంబంధించిన పూర్తి వివరణను మేము మొదటి అధ్యాయంలో విపులంగా పేర్కొనియుంటిమి. ఈ విశ్వాసాన్ని పౌలు కు ముందు మరెవరూ పేర్కొనలేదు. కనుక ఆయనే ఈ విశ్వాసానికి స్థాపకునిగా పరిగణించబడతాడు.

## తౌరాతు గ్రంథం ప్రకారం ఆచరించడానికి సంబంధించిన ఆదేశము

క్రైస్తవ మతానికి చెందిన మౌలిక విశ్వాసాల తర్వాత దానికి చెందిన కొన్ని ప్రత్యేక ఆదేశాల విషయంలోనూ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఉపదేశాలేమిటి? పౌలు అందులో చేసిన మార్పులేమిటి? అనే విషయాన్ని పరిశోధించాలి.

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తన యొక్క పలు ఆదేశాలలో విస్పష్టమైన రీతిలో ఈ విధంగా పేర్కొన్నారు: " నా లక్ష్యం తౌరాతు గ్రంథాన్ని వ్యతిరేకించడం కాదు. ఇంకాచెప్పాలంటే నేను దానిని ధృవీకరిస్తున్నాను'' ఇంకాచెప్పాలంటే సువార్తలలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] " నేను తౌరాతును కొట్టివేయుటకు రాలేదు'' అని పలికినట్లుగా



పేర్కొనబడియున్నది. మత్తయి సువార్తలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది :

**" ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. "**

( మత్తయి సువార్త, 5 : 17, 18 )

అలాగే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఒక సందర్భంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునైయున్నది "**

( మత్తయి సువార్త, 7 : 12 )

దీనినిబట్టి కూడా తెలుస్తున్న విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ప్రాథమికంగా తౌరాతు గ్రంథాన్ని తప్పనిసరిగా ఆచరింపదగిన మరియు గౌరవింపదగిన గ్రంథంగా విశ్వసించేవారు.

అయితే పౌలు తౌరాతు గ్రంథం యొక్క ఆదేశాల విషయంలో ఎటువంటి దృక్పథాన్ని కలిగియున్నాడు? అనే విషయాన్ని పరిశీలించినట్లయితే క్రింద పేర్కొనబడిన పౌలు యొక్క వాక్కుల ద్వారా ఈ విషయం విదితమవుతుంది. అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**" క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రము [127] యొక్క శాపము నుండి విమోచించెను "**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 3 : 14 )

**అథః సూచికలు**

**127.** గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే బైబిల్ లో ప్రతిచోట ధర్మశాస్త్రము (The Law ) అనగా ' తౌరాతు గ్రంథము' అని అర్థం చేసుకోవాలి.

పౌలు ఆ తర్వాత ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ విశ్వాసము వెల్లడికాకమునుపు, ఇక ముందుకు బయలుపరచబడబోవు విశ్వాసమవలంబింపవలసినవారముగా చెరలో ఉంచబడినట్టు మనము ధర్మశాస్త్రమునకు లోనైనవారమైతిమి. కాబట్టి మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము. ”**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 3 : 23 - 25 )

ఆ తర్వాత అపొస్తలుడైన పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ”**

( అపొస్తలుడైన పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక, 2 : 15 )

ఆ తర్వాత అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ ఇదియు గాక యాజకులు మార్చబడినయెడల అవశ్యకముగా యాజకధర్మము సహా మార్చబడును ”** ( అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, 7 : 12 )

ఆ తర్వాత పౌలు ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ ఏలయనగా ఆ మొదటి నిబంధన లోపము లేనిదైతే రెండవ దానికి అవకాశముండనేరదు”**

( అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, 8 : 7 )

ఆ తర్వాత పౌలు 13 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**“ ఆయన క్రొత్తనిబంధన అని చెప్పుట చేత మొదటిది పాతదిగా చేసియున్నాడు. ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నది ”**

( అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, 8 : 13 )



పైన పేర్కొనబడిన వాక్కులన్నింటి ద్వారా పౌలు తౌరాతు గ్రంథం ప్రకారం ఆచరించడానికి సంబంధించిన ప్రాముఖ్యతను పూర్తిగా అంతరింపజేశాడు. అలాగే దానికి చెందిన ప్రతి ఆదేశాన్నీ రద్దుచేశాడు.

## ప్రభువు భోజనము

‘ప్రభువు భోజనము’ అనే క్రైస్తవ ఆచారానికి సంబంధించిన వివరణ మొదటి అధ్యాయంలో పేర్కొనబడినది. ఈ ఆరాధన క్రైస్తవ మతానికి చెందిన అతి ప్రధాన ఆచారాలలో ఒకటి. కానీ ఈ సంఘటన ప్రస్తావించబడియున్న మత్తయి సువార్త మరియు మార్కు సువార్తలలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఈ ఆచరణను ఒక శాశ్వత ఆచారంగా చేసుకోవలసిందిగా ఆదేశమేమీ ఇవ్వలేదు. ఈ ఆదేశాన్ని సైతం అందరికంటే ముందు పౌలుయే కల్పించారు. ( చూడండి: అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రిక, 11 : 24 ) లూకా పౌలు యొక్క శిష్యుడయిన కారణంగా ఆయన సైతం పౌలునే అనుసరించారు.

ఈ విషయాన్ని స్వయంగా క్రైస్తవ పండితులు సైతం అంగీకరిస్తారు. ఈ విషయానికి సంబంధించి ఎఫ్. సీ. బర్కిట్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఒకవేళ మీరు ప్రభువు భోజనము కు సంబంధించి మార్కు సువార్తను అధ్యయనం చేసిన పక్షంలో అందులో ఈ ఆచరణను మున్ముందు కొనసాగించవలసిందిగా ఆదేశమేమీ మీకు లభించదు. కానీ పౌలు ఎక్కడయితే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఈ ఆచరణ గురించి ప్రస్తావించారో అక్కడే ఆయన వైపుకు ఆపాదిస్తూ ‘ నా జ్ఞాపకముగా ఇదేవిధంగా ఆచరించండి’ [128] అనే వాక్యాన్ని జోడించారు.

## సున్నతి కి సంబంధించిన ఆదేశం

సున్నతికి సంబంధించిన ఆదేశం దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) నుంచి కొనసాగుతూ

**అథః సూచికలు**

**128.** P. C. Burkitt, The Christian Religion, P. 148, V. 3

వస్తోంది. తౌరాతు గ్రంథంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడి ఉంది :

**“ అబ్రాము తొంబది తొమ్మిది యేండ్లవాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై - నేను సర్వశక్తి గల దేవుడను; నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవైయుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను. అబ్రాము సాగిలపడియుండగా దేవుడతనితో మాటలాడి - ఇదిగో నేను నియమించిన నా నిబంధన నీతో చేసియున్నాను; నీవు అనేక జనములకు తండ్రివగుదువు. మరియు ఇకమీదట నీ పేరు అబ్రాము అనబడదు; నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని గనుక నీ పేరు అబ్రాహాము అనబడును. నీకు అత్యధికముగా సంతానవృద్ధి కలుగజేసి నీలోనుండి జనములు వచ్చునట్లు నియమించుదును, రాజులును నీలోనుండి వచ్చెదరు. నేను నీకును నీ తరువాత నీ సంతానమునకును దేవుడనై యుండునట్లు, నాకును నీకును, నీ తరువాత వారి తరములలో నీ సంతతికిని మధ్య నా నిబంధనను నిత్యనిబంధనగా స్థిరపరచెదను. నీకును నీ తరువాత నీ సంతతికిని నీవు పరదేశివైయున్న దేశమును, అనగా కనానను దేశమంతటిని నిత్యస్వాస్థ్యముగా ఇచ్చి వారికి దేవుడనై యుందునని అతనితో చెప్పెను. మరియు దేవుడు - నీవును, నీవు మాత్రమే గాక నీ తరువాత వారి తరములలో నీ సంతతియు నా నిబంధనను గైకొనవలెను. నాకును నీకును నీ తరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా - మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను. మీరు మీ గోప్యాంగ చర్మమున సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్యనున్న నిబంధనకు సూచనగా ఉండును. ఎనిమిది దినముల వయస్సు గలవాడు, అనగా నీ యింట పుట్టినవాడైనను, నీ సంతానము కాని అన్యునియొద్ద వెండితో కొనబడినవాడైనను, మీ తరములలో ప్రతి మగవాడు మీలో సున్నతి పొందవలెను. నీ యింట పుట్టినవాడును నీ వెండితో కొనబడినవాడును, తప్పక సున్నతి పొందవలెను. అప్పుడు నా నిబంధన మీ శరీరమందు నిత్య నిబంధనగా ఉండును. సున్నతి పొందని మగవాడు, అనగా ఎవని గోప్యాంగచర్మమున సున్నతి చేయబడదో అట్టివాడు తన జనులలో నుండి కొట్టివేయబడును. వాడు నా నిబంధనను మీరియున్నాడని అబ్రాహాముతో చెప్పెను. ”**

( బైబిల్ పాతనిబంధన గ్రంథము, ఆదికాండము, 17 : 1 వ వాక్యం నుంచి 14 వ వాక్యం వరకు)



దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) (మోషే) ను సంబోధిస్తూ దేవుడు ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు :

**“ ఎనిమిదవ దినమున బిడ్డకు సున్నతి చేయింపవలెను. ”**

( బైబిల్ పాతనిబంధన గ్రంథము, లేవీయకాండము, 12 : 3 )

స్వయంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు సైతం సున్నతి చేయబడింది. ఈ విషయానికి సంబంధించిన వివరణ లూకా సువార్త యొక్క 2 వ అధ్యాయపు 21 వ వాక్యంలో పేర్కొనబడియున్నది. ఆ తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఏ వాక్కు ద్వారానూ సున్నతికి సంబంధించిన దైవాదేశము రద్దుపరచబడినదనే విషయం నిరూపితం కాజాలదు.

కానీ ఈ విషయానికి సంబంధించి పౌలు యొక్క దృక్పథం గురించి తెలుసుకునేందుకై ఆయన వ్రాసిన లేఖలను పరిశీలించండి.

అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**“ చూడుడి; మీరు సున్నతి పొందినయెడల క్రీస్తు వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను. ”**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 5 : 2 )

అలాగే ఆ తర్వాత ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**“ క్రొత్తసృష్టి పొందుటయే గాని సున్నతి పొందుటయందేమియు లేదు, పొందక పోవుట యందేమియు లేదు. ”**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 6 : 15 )

# 2 - చారిత్రక ఋజువులు

పైన పేర్కొనబడిన చర్చ ద్వారా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] మరియు పౌలు యొక్క సిద్ధాంతాల మధ్య ఎంతగా వైరుధ్యమున్నదో తేటతెల్లమయింది. అలాగే ప్రస్తుత క్రైస్తవ మతానికి చెందిన మౌలిక విశ్వాసాలు మరియు ఆదేశాలు సైతం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క బోధనలు కావని, అవి పౌలుచే కల్పించబడినవని, త్రిత్వపు విశ్వాసం, దేవుని అస్తిత్వ అంశ ( కుమారుడు ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం మరియు శరీరధారి కావడమనే విశ్వాసం, పాపపరిహారపు విశ్వాసం, తౌరాతు గ్రంథానుసరణం, ప్రభువు భోజనము మరియు సున్నతి ఆచరణ రద్దుపరచబడడం మొదలయిన సిద్ధాంతాలన్నింటి స్థాపకుడు పౌలు అనే విషయమూ స్పష్టమయిపోయింది.

ఒకవేళ ‘ కేవలం ఈ ఆధారాల ద్వారానే ప్రస్తుత క్రైస్తవ మతస్థాపకుడు పౌలు ’ అని పేర్కొన్నప్పటికీ అది మా దృష్టిలో న్యాయవంతమైన ప్రకటనే. కానీ మా ఈ వాదాన్ని మరింతగా స్పష్టపరచే చారిత్రక ఆధారాలను సైతం ఇక్కడ పేర్కొనడం సముచితమని మేము భావిస్తున్నాము. దీనికొరకు మనం పౌలు యొక్క జీవితచరిత్రను అధ్యయనం చేయవలసియుంటుంది. పౌలు యొక్క జీవితచరిత్రపై ప్రామాణిక సమాచారం పరిమితంగానే ఉన్నప్పటికీ బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని ‘ అపొస్తలుల కార్యములు ’, స్వయంగా పౌలు వ్రాసిన లేఖలు (పత్రికలు), అలాగే వాటిపై ఆధారపడినట్టి క్రైస్తవ పండితులు వ్రాసిన గ్రంథాలు మా ఈ వాదం సత్యమైనదనే విషయానికి గాను ఎన్నో ఆధారాలను అందజేస్తాయి. వాటిని మేము క్రింద పేర్కొంటున్నాము:

## 1. అరేబియాకు పయనం

ఇంతకుముందే పౌలు ప్రారంభంలో యూదుడనే విషయం పేర్కొనబడింది. అయితే తర్వాత ఆయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను విశ్వసించినట్లుగా ప్రకటించుకున్నారు. ఒకవేళ ఆయన నిజంగానే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క బోధనలను విశ్వసించిన పక్షంలో ఆ విశ్వాసం కోరేదేమిటంటే ఆయన తన సైద్ధాంతిక విప్లవం తర్వాత వీలయినంత ఎక్కువగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ద్వారా నేరుగా ప్రయోజనం పొందినటువంటి మరియు ఆ కాలంలో క్రైస్తవ మతానికి చెందిన గొప్ప పండితులయిన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)]



యొక్క శిష్యుల వద్ద గడపాలి.

కానీ పౌలు జీవితచరిత్రను అధ్యయనం చేసినప్పుడు విదితమయ్యే విషయమేమిటంటే ఆయన తన సైద్ధాంతిక మార్పు తర్వాత వెనువెంటనే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల వద్దకు, అనగా యెరూషలేముకు వెళ్ళలేదు. ఆయన దానికి బదులుగా దమస్కు కు దక్షిణాన ఉన్న ప్రాంతానికి వెళ్ళిపోయారు. ఆయన గలతీయులకు వ్రాసిన పత్రికలో స్వయంగా క్రిందివిధంగా పేర్కొన్నారు:

**“ అయినను తల్లి గర్భమునందు పడినది మొదలుకొని నన్ను ప్రత్యేకపరచి, తన కృప చేత నన్ను పిలిచిన దేవుడు నేను అన్యజనులలో తన కుమారుని ప్రకటింపవలెనని ఆయనను నాయందు బయలుపరపననుగ్రహించినప్పుడు మనుష్యమాత్రులతో నేను సంప్రతింపలేదు. నాకంటె ముందుగా అపొస్తలులైన వారి యొద్దకు యెరూషలేమునకైనను వెళ్ళనులేదు గాని వెంటనే అరేబియా దేశములోనికి [129] వెళ్ళితిని; పిమ్మట దమస్కు పట్టణమునకు తిరిగి వచ్చితిని ”**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 1 : 15 - 17 )

ఆయన అరేయాకు వెళ్ళవలసిన అవసరమేమయి ఉంటుంది? అనే విషయం గురించి ఎన్సైక్లోపేడియా బ్రిటానికా లోని వ్యాసరచయిత యొక్క మాటల్లో వినండి :

“ త్వరలోనే ఆయనకు ( అనగా పౌలుకు) తన యొక్క క్రొత్త స్థాయి గురించి చింతించేందుకు దోహదపడే నిశ్శబ్దంతో కూడిన ప్రశాంతమైన ప్రదేశం యొక్క ఆవశ్యకత స్ఫురించింది. కనుక ఆయన దమాస్కుకు దక్షిణాన ఒకానొక ప్రదేశానికి వెళ్ళిపోయారు..............

---

**అథః సూచికలు**

**129.** గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే ఇక్కడ ‘ అరేబియా ’ అనగా దమస్కు యొక్క దక్షిణ ప్రాంతమని అర్థం చేసుకోవాలి. దానిని ఆ కాలంలో అరేబియా అని పిలిచేవారు. ( ఎన్సైక్లోపేడియా బ్రిటానికా, పేజీ : 389, సంపుటి : 17, ‘ పౌలు ’ అనే వ్యాసము.

ఆయన తన క్రొత్త అనుభవం వెలుగులో ధర్మశాస్త్ర స్థాయికి సరిక్రొత్త భాష్యం చెప్పడమే [130] అన్నింటికంటే పెద్ద సమస్యగా మారింది. ”

అలాగే ప్రసిద్ధ క్రైస్తవ చరిత్రకారుడయిన జేమ్స్ మ్యాక్ కనన్ తన వైజ్ఞానిక గ్రంథమయిన ‘ క్రీస్తు నుంచి కానస్టంటైన్ వరకు ’ అనే గ్రంథంలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ తన సైద్ధాంతిక విప్లవం తర్వాత......... ఆయన (పౌలు) అరేబియా కు (నబతీరియహ్) కు వెళ్ళిపోయారు. ఆయన యొక్క లక్ష్యం ధర్మప్రచారం కంటే ఎక్కువగా తన క్రొత్త విశ్వాసంతో ముడిపడియున్న అంశాలను పరిశీలించడమే. మూడు సంవత్సరాలు గడచిన తర్వాత ఆయన యెరూషలేముకు చేరుకున్నారు, తద్వారా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు సంబంధించిన ఉల్లేఖనం విషయంలో సలహాసంప్రదింపులు జరిపేందుకై పేతురు మరియు ప్రభువు సోదరుడయిన యాకోబును కలుసుకునేందుకు [131] ”

ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ధర్మాన్ని విశ్వసించిన తర్వాత మూడు సంవత్సరాల సుదీర్ఘకాలం అందరికీ దూరంగా, వేరుగా ఎందుకు గడిపారు? అలాగే ఎవరయితే నేరుగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ద్వారా బోధనల ప్రయోజనాన్ని పొందారో వారి నుంచి ధర్మానికి సంబంధించిన జ్ఞానాన్ని పొందేందుకు ఆయన ఎందుకు ప్రయత్నించలేదు? ఈ ప్రశ్నలకు సమాధానం పైన పేర్కొనబడిన బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా లోని వ్యాసం మరియు జేమ్స్ మ్యాక్ కనన్ యొక్క పలుకుల ద్వారా వెల్లడవలేదా? అనగా వాస్తవానికి పౌలు తన సైద్ధాంతిక విప్లవం మరియు విశ్వాసపరమైన మార్పు తర్వాత అప్పటివరకు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు ఏ ధర్మాన్ని మరియు బోధనలనయితే క్రైస్తవ ధర్మంగా నిర్ధారిస్తూవచ్చారో వాటిని స్వీకరించడానికి ఇష్టపడలేదు. పౌలు

**అధః సూచికలు**

**130.** బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 389, సంపుటి : 17, ‘ పాల్ ’ అనే వ్యాసం.

**131.** Mackinon, James, From Christ to Constantine, London, Longmans green 1936 P. 91



ధర్మశాస్త్రం మరియు క్రైస్తవ ధర్మానికి గాను ( బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా లోని వ్యాస కథనం ప్రకారం ) “ సరిక్రొత్త భాష్యం ” చెప్పాలని అభిలషించారు. అలాగే ఆ లక్ష్యం కొరకు ఆయన నిశ్శబ్దంగా ఉండే ప్రశాంత వాతావరణంతో కూడిన ప్రదేశంలో చింతించే ఆవశ్యకత ఏర్పడింది. ఆయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క నిజమైన ధర్మానికి బదులు ఒక సరిక్రొత్త ధర్మానికి బీజం వేయాలని కోరుకున్నారు. దానికొరకు ఆయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పవిత్ర నామాన్ని ఉపయోగించుకోవాలని భావించారు. పౌలు జీవితచరిత్రను గ్రంథస్థం గావించిన ఒక ప్రసిద్ధ క్రైస్తవ జీవితచరిత్రకారుడయిన ఎఫ్. జే. ఫోకస్ జాక్సన్ [132] పౌలు యొక్క ఆ ఆచరణకు వివరణను క్రిందివిధంగా అందజేశారు:

“ దేవుడు తన కార్యం కొరకు ఒక ప్రత్యేకమైన క్షేత్రాన్ని అందజేశాడని, దేవుని ఆత్మ తనకు స్వయంగా మార్గనిర్దేశకత్వం వహించేంతవరకు నశ్వరమైన ఏ వ్యక్తీ తన వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదనే విషయం పట్ల పౌలుకు నమ్మకముండేది. ఒకవేళ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్నట్లయితే పౌలు సజీవుడయిన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను అర్థం చేసుకునేందుకై తన ముందున్న ఆయన యొక్క శిష్యుల నుంచి జ్ఞానాన్ని ఆర్జించకుండా, ఆ విషయంలో వారి పట్ల కృతజ్ఞుడయి ఉండడానికి బదులు నేరుగా ప్రభువు ( ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ) తో సంబంధాన్ని ఏర్పరచుకొన్న [133] ప్రత్యేక ఆచరణాశైలిని అర్థం

**అధః సూచికలు**

**132.** F.J. Foakes Jackson, Life of St. Paul, London 1933, P. 129

**133.** ఇక్కడ మిస్టర్ జాక్సన్ పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో ఒకచోట పేర్కొన్న క్రింది విషయాన్ని సూచిస్తున్నారు:

**“ సహోదరులారా, నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచన ప్రకారమైనది కాదని మీకు తెలియజెప్పుచున్నాను. మనుష్యుని వలన దానిని నేను పొందలేదు, నాకెవడును దాని బోధింపలేదు గాని యేసుక్రీస్తు బయలుపరచుట వలననే అది నాకు లభించినది ”**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 1 : 11, 12 )

చేసుకోవడంలో మనకు సహాయం లభిస్తుంది. ”

కానీ ఇక్కడ పరిశీలించినట్లయితే ఇది ఎంతటి అసమంజసమైన విషయమో తెలుస్తుంది. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క బోధనలను అర్థం చేసుకునేందుకై ఆయన యొక్క ఏ శిష్యుని వద్దా ఆధారపడని అత్యున్నత స్థాయికి మరియు పవిత్ర స్థాయికి పౌలు ఉన్నపళంగా ఎలా చేరుకోగలగడానికి సంబంధించిన ఆధారమేమిటి? ఒకవేళ పౌలు ఆ అసాధారణ విధానం ద్వారా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ద్వారా మరియు ఆయన శిష్యుల ద్వారా మరియు వారి సువార్తల ద్వారా నిరూపితమయిన బోధనలను నేరుగా ప్రకటించినా అది బుద్ధికి కొంచెం ఆమోదయోగ్యంగా ఉండేది. పాఠకులారా ! మీరు ఇంతకుముందే పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తెలియజేసిన విశ్వాసాలకు మరియు భావనలకు పూర్తి విరుద్ధంగా ఉన్న సిద్ధాంతాలను ప్రకటించిన విషయాన్ని పఠించియున్నారు. మరి అటువంటి స్థితిలో పౌలుకు నేరుగా దేవుని తరపు నుంచి ఆ విశ్వాసాలకు సంబంధించిన బోధన అందజేయబడినదనే విషయానికి గాను మరియు ఆ బోధన తర్వాత క్రైస్తవ ధర్మానికి సంబంధించిన పూర్వపు వివరణ రద్దయిపోయినదనే విషయానికి గాను ఏదయినా ఆధారముండాలి. మరి అటువంటి ఆధారాన్ని నేటివరకూ ఎవరూ అందజేయలేకపోయినప్పుడు మరి కేవలం పౌలు యొక్క స్వీయ ప్రకటన క్రైస్తవ ధర్మపు స్వరూపమే సమూలంగా మార్పుకు గురయ్యేందుకు అర్హమయినదిగా పరిగణించబడగలదా?

అలాగే ఒకవేళ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] నిష్క్రమించిన వెంటనే ఆయన అభీష్టం ద్వారా అటువంటి “ విప్లవాత్మక అపోస్తులుడు” రాబోతున్న పక్షంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆ అపోస్తులుని రాకడకు సంబంధించి ఏమీ ఎందుకు ఉపదేశించలేదు? ఇంకాచెప్పాలంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ( క్రైస్తవుల ఉవాచ ప్రకారం ) పెంతెకోస్తు పండుగ సందర్భంలో పరిశుద్ధాత్మ అవతరణ [134] కు సంబంధించిన సమాచారాన్ని అందజేశారు. వాస్తవానికి అదేమీ విప్లవాత్మక సంఘటన కాదు. కానీ పౌలు అపోస్తులునిగా ఉనికిలోకి రావడానికి సంబంధించిన సమాచారమేదీ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తరపున అందజేయబడలేదు.

అథః సూచికలు

**134.** ‘అపోస్తలుల కార్యములు’ యొక్క రెండవ అధ్యాయంతో మరియు ‘అపోస్తలుల కార్యములు’, 1 : 8 తో పోల్చి అధ్యయనం చేయగలరు.



## పౌలు తో అపోస్తలుల ( ఏసు (దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) యొక్క శిష్యుల) వ్యవహార సరళి

ఇక్కడ ఒక అభ్యంతరం ఈ విధంగా వ్యక్తమయ్యేందుకు అవకాశముంది: “ ఒకవేళ పౌలు యొక్క ఈ ప్రకటన తప్పయిన పక్షంలో, ఆయన క్రైస్తవ ధర్మాన్ని అనుసరించడానికి బదులు దాని విషయంలో ప్రక్షిప్తానికి పాల్పడుతున్న పక్షంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు మరి ఆయనకు ఎందుకు సహకరించారు?

ఈ ప్రశ్నకు సమాధానాన్ని విపులంగా ఇవ్వవలసియుంటుంది. మా పరిశోధన ఏమిటంటే పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల ముందుకు రాగానే తన విప్లవాత్మక సిద్ధాంతాలను వెల్లడించలేదు. ఆయన ప్రారంభంలో క్రైస్తవ ధర్మాన్ని అనుసరించే ఒక నిజమైన అనుయాయిగా వారి ముందుకు వచ్చారు. అందుకే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యులు ఆయనకు పూర్తిగా సహకరించారు. అయితే ఎప్పుడయితే ఆయన క్రమక్రమంగా క్రైస్తవ విశ్వాసాలలో మార్పులూచేర్పులకు, ప్రక్షిప్తానికి పాల్పడనారంభించారో, దాని మౌలిక భావనలపై దాడి చేయనారంభించారో అప్పుడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు ఆయనతో విభేదించి ఖచ్చితమైన రీతిలో ఆయనకు వేరయిపోయారు.

శోచనీయమైన విషయమేమిటంటే ప్రస్తుతం మన వద్ద ఆ కాలాపు స్థితిగతుల గురించి తెలుసుకునేందుకై కేవలం రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. ఒకటి స్వయంగా పౌలు వ్రాసిన పత్రికలు (లేఖలు), రెండు ఆయన శిష్యుడయిన లూకా వ్రాసిన ‘ అపోస్తలుల కార్యములు’. విస్పష్టమైన విషయమేమిటంటే ఈ రెండూ పౌలు యొక్క ప్రభావాలను కలిగియున్న కారణంగా వాస్తవిక స్థితిగతుల పరిశోధనలో ప్రామాణికమైనవిగా పరిగణించబడజాలవు. అయినప్పటికీ ఈ రెండు మార్గాల ద్వారా మరియు పలు ఇతర చారిత్రక ఋజువుల ద్వారా చివరి దశలో పౌలుకు మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులకు మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు చెలరేగాయనే విషయాన్ని తెలుసుకోవడం కష్టమేమీ కాదు.

ఈ కోణంలో ఇంతకుముందు ఎంతో తక్కువగా పరిశీలించడం జరిగింది. కనుక మేము ఇక్కడ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పలువురు శిష్యులతో పౌలు యొక్క సంబంధాల గురించి ఎంతో విపులంగా సమీక్షిస్తాము, తద్వారా వాస్తవం వెల్లడయ్యేందుకు

అవకాశముంది.

## పౌలు మరియు బర్నబా

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులలో పౌలు యొక్క సైద్ధాంతిక విప్లవం తర్వాత అందరికంటే ముందు ఆయనను కలిసిన, సుదీర్ఘకాలం పాటు ఆయనతో కలిసి ఉన్నది 'బర్నబా' అనే శిష్యుడు. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండుమంది శిష్యులలో బర్నబా యొక్క స్థాయి ఏమిటి? ఈ విషయాన్ని 'అపొస్తలుల కార్యములు' లోని క్రింద పేర్కొనబడిన విషయం ద్వారా విదితమవుతుంది :

**" కుప్రలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకడుండెను. ఇతనికి అపొస్తలులు, హెచ్చరిక పుత్రుడు అని అర్థమిచ్చు బర్నబా అను పేరు పెట్టియుండిరి. ఇతడు భూమిగలవాడై యుండి దానిని అమ్మి దాని వెల తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను "**

( అపొస్తలుల కార్యములు, 4 : 36, 37 )

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో అందరి ముందు పౌలును ధృవీకరించినది మరియు ' ఇతడు మీ మతానుయాయిగా మారిపోయెను' అని తెలిపినది బర్నబాయే. లేకుంటే అప్పటివరకు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులకు ఆ విషయం పట్ల నమ్మకమే లేదు. లూకా ఈ విషయం గురించి క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" అతడు యెరూషలేములోనికి వచ్చి శిష్యులతో కలిసికొనుటకు యత్నము చేసెను గాని, అతడు శిష్యుడని నమ్మక అందరును అతనికి భయపడిరి. అయితే బర్నబా అతనిని దగ్గరతీసి అపొస్తలుల యొద్దకు తోడుకొని వచ్చి - అతడు త్రోవలో ప్రభువును చూచెననియు, ప్రభువు అతనితో మాటలాడెననియు, అతడు దమస్కులో యేసు నామమును బట్టి ధైర్యముగా బోధించెననియు, వారికి వివరముగా తెలియపరచెను "**

( అపొస్తలుల కార్యములు, 9 : 26, 27 )

ఆ తర్వాత మనకు ' అపొస్తలుల కార్యములు' ద్వారానే విదితమయ్యే విషయమేమిటంటే పౌలు మరియు బర్నబా సుదీర్ఘకాలం పాటు పరస్పరం సహవాసులుగా గడిపారు. వారిద్దరూ కలిసి



క్రైస్తవ ధర్మప్రచార బాధ్యతలను నిర్వర్తించారు. ( చూడండి : అపొస్తలుల కార్యములు, 11 : 30, 12 : 25, 13 వ, 14 వ మరియు 15 వ అధ్యాయాలు ) చివరకు వారిరువురి విషయంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఇతర శిష్యులు క్రిందివిధంగా సాక్ష్యం పలికారు:

**" గనుక మనుష్యులను ఏర్పరచి, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరు కొరకు తమ్మును తాము అప్పగించుకొనిన బర్నబా పౌలు అను మన ప్రియులతో కూడ మీ యొద్దకు పంపుట యుక్తమని మాకందరికి ఏకాభిప్రాయము కలిగెను "**

( అపొస్తలుల కార్యములు, 15 : 25, 26 )

బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథములోని ' అపొస్తలుల కార్యములు' యొక్క 15వ అధ్యాయం వరకు బర్నబా మరియు పౌలు పాలు మరియు చక్కెర వలె కలిసిమెలిసియున్నట్లుగా గోచరిస్తారు. కానీ ఆ తర్వాత అకస్మాత్తుగా ప్రత్యేకమైన రీతిలో గుర్తించదగిన సంఘటన ఒకటి వారి మధ్య చోటుచేసుకుంది. అంతకాలం పాటు సుదీర్ఘంగా కలిసిమెలిసి ధర్మప్రచార కార్యంలో నిమగ్నమయిన తర్వాత అకస్మాత్తుగా వారిరువురి మధ్య ఎంతటి తీవ్రస్థాయిలో విభేదం ఏర్పడిందంటే వారు పరస్పరం కలిసియుండేందుకు ఎంతమాత్రం ఇష్టపడలేదు. ఈ సంఘటన 'అపొస్తలుల కార్యములు' లో అయిష్టపూర్వకంగా ఏ రీతిలో పేర్కొనబడినదంటే పాఠకుడికి అంతకుముందు వరకు ఆ విషయం గురించి ఎంతమాత్రం ఊహించియుండడు. లూకా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" అయితే పౌలును బర్నబాయు అంతియొకలో నిలిచి, యింక అనేకులతో కూడ ప్రభువు వాక్యము బోధించుచు ప్రకటించుచునుండిరి.**

**కొన్ని దినములైన తరువాత - ఏయే పట్టణములలో ప్రభువు వాక్యము ప్రచురపరచితిమో ఆ యా ప్రతి పట్టణములో ఉన్న సహోదరులయొద్దకు తిరిగి వెళ్ళి, వారేలాగున్నారో మనము చూతమని పౌలు బర్నబాతో అనెను. అప్పుడు మార్కు అను మారు పేరు గల యోహానును వెంటబెట్టుకొని పోవుటకు బర్నబా యిష్టపడెను. అయితే పౌలు, పంఫూలియలో పని కొరకు తమతో కూడ రాక తమ్మును విడిచిన వానిని వెంటబెట్టుకొని పోవుట యుక్తము కాదని తలంచెను. వారిలో తీవ్రమైన వాదము కలిగినందున వారు ఒకనిని ఒకడు విడిచి వేరైపోయిరి. బర్నబా మార్కును వెంటబెట్టుకొని ఓడ ఎక్కి కుప్రకు వెళ్ళెను; పౌలు సీలను ఏర్పరచుకొని, సహోదరుల చేత ప్రభువు**

**కృపకు అప్పగింపబడినవాడై బయలుదేరి, సంఘములను స్థిరపరచుచు సిరియ కిలికియ దేశముల ద్వారా సంచారము చేయుచుండెను.**

( అపొస్తులుల కార్యములు, 15 : 35 - 41 )

'అపొస్తులుల కార్యములు' లో పౌలు మరియు బర్నబా ల మధ్య ఏర్పడిన తీవ్రస్థాయి విభేదానికి కారణం బాహిరంగా ఈ విధంగా పేర్కొనబడినది : ' బర్నబా మార్కు అను మారుపేరు గల యోహానును వెంటబెట్టుకొని పోవాలని కోరుకోగా పౌలు అందుకు నిరాకరించడం జరిగింది'. కానీ మా అభిప్రాయం ప్రకారం వారిరువురి మధ్య అంతటి తీవ్రస్థాయిలో విభేదం ఏర్పడడానికి కారణం అంతటి సాధారణ విషయమయి ఉండదు. వాస్తవానికి వారిరువురి మధ్య ఆ శాశ్వత వియోగానికి కారణం ధర్మానికి సంబంధించిన మౌలిక విషయాలలో ఏర్పడిన వైరుధ్యాలే అయి ఉంటాయి. ఈ విషయానికి గాను ఋజువులు క్రింద పేర్కొనబడుతున్నాయి:

( 1 ) లూకా ' అపొస్తులుల కార్యములు' లో వారిరువురి మధ్య ఏర్పడి ' విభేదం ' మరియు 'వియోగం' ను వ్యక్తీకరించేందుకు ఏయే గ్రీకు పదాలనయితే వినియోగించారో అవి అసాధారణ రీతిలో తీవ్రమైనవి. మిస్టర్ ఈ. ఎమ్. బ్లాక్ లాక్ ' అపొస్తులుల కార్యములు' గ్రంథానికి గాను తాను వ్రాసిన వ్యాఖ్యాన గ్రంథంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇప్పుడు లూకా నిజాయితీతో ఇద్దరి ( పౌలు మరియు బర్నబా ) మధ్య చోటుచేసుకున్న విభేదానికి సంబంధించిన బాధాకరమైన గాథను వ్రాస్తున్నారు. దాని కొరకు ఆయన ఉపయోగించిన పదం Parexusmus ఈ పదం ఎంతో తీవ్రమైనది. బైబిల్ ఆంగ్ల అనువాదకుడు ( కింగ్ జేమ్స్ వర్షన్ ) ఈ పదాన్ని అనువదిస్తూ ' తీవ్రమైన ' అని సముచితమైన రీతిలోనే జోడించారు. "పౌలు మరియు బర్నబా పరస్పరం విడిపోయారు" ........... ఇక్కడ మళ్ళీ ' వియోగం' కొరకు గ్రీకు భాషకు చెందిన ఎంతో తీవ్రమైన పదాన్ని ఉపయోగించడం జరిగింది. ఆ పదం సర్వసాధారణంగా ఉపయోగించబడదు. ఈ పదం బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలో ఇక్కడ కాకుండా కేవలం 'ప్రకటన గ్రంథం' యొక్క 6 వ అధ్యాయపు 14 వ వాక్యంలోనే మనకు కనిపిస్తుంది. అక్కడ ఆకాశాలు నశించిపోయి విడిపోవడానికి సంబంధించిన ప్రస్తావన ఉన్నది. [135] "

అథః సూచికలు

**135.** Blaiklock, Commentary on Acts, edited by R.V.G Tasker PP. I IS, 119



పౌలు మరియు బర్నబా ల మధ్య అసాధారణ పదాలచే వ్యక్తీకరించబడిన తీవ్రస్థాయి విభేదం కేవలం వారిలో ఒకరు మార్కు అను మారుపేరు గల యోహానును ప్రయాణంలో వెంటబెట్టుకొని పోవాలని కోరుకోగా, మరొకరు సీలను వెంటబెట్టుకొని పోవాలని కోరుకోవడం వల్ల మాత్రమే ఏర్పడగలదా? అటువంటి విభేదాలు ఏర్పడడం అసాధ్యమేమీ కాదు. కానీ అటువంటి చిన్నస్థాయి విభేదం కొరకు శాశ్వతంగా సుదీర్ఘకాలపు సహచర్యాన్ని విడనాడి శత్రువులుగా మారిపోవడం జరగదు. మరీ ముఖ్యంగా దేని పవిత్రత విషయంలోనయితే ఇరువురూ ఏకీభవించడం జరిగిందో అటువంటి లక్ష్యాన్ని కలిగియున్న సహచర్యాన్ని వారు అంతటి చిన్నస్థాయి వైరుధ్యం కారణంగా ఎలా విడచిపెట్టగలరు? ఈ సందర్భంగా పౌలు యొక్క కొంతమంది విశ్వసనీయులు బర్నబాను కారణభూతునిగా నిందిస్తారు. అనగా ' బర్నబా తన బంధువులలో ఒకడయిన మార్కు అనే మారుపేరు గల యోహానును ప్రయాణంలో వెంటబెట్టుకొని పోయే కోరికను తీర్చుకునేందుకు ధర్మప్రచార సంబంధిత లక్ష్యాలను మరియు పౌలు యొక్క సహచర్యాన్ని విడనాడారు' [136] అని వారు విమర్శిస్తారు. కానీ వారు పౌలు పట్ల ప్రేమలో విస్మరించే విషయమేమిటంటే పౌలు మరియు బర్నబా ల వియోగం గురించి పేర్కొన్నది పౌలు యొక్క శిష్యుడయిన లూకా. కానీ ఆలోచించదగిన విషయమేమిటంటే స్వయంగా వారి ఉవాచ ప్రకారం ' చర్చి యొక్క ప్రారంభయుగంలో అతి ముఖ్యమైన వ్యక్తులలో ఒకరు [137], అయిన, ధర్మప్రచార లక్ష్యాల కొరకు తన సర్వస్వాన్ని ధారపోసిన ( అపొస్తులుల కార్యములు, 4 : 36, 37 ) బర్నబా కేవలం తన ఒకానొక బంధువు కారణంగా ధర్మప్రచారానికి సంబంధించిన ముఖ్యమైన లక్ష్యాలను ఎలా విడనాడగలరు? బర్నబా మరియు పౌలు ల మధ్య ఏర్పడిన వివాదం లేదా విభేదం సైద్ధాంతికమైనదని నేరుగా ఎందుకు ప్రస్తావించరు? పౌలు క్రైస్తవ ధర్మం యొక్క మౌలిక విశ్వాసాలలో మార్పులూచేర్పులు చేస్తున్న విషయాన్ని బర్నబా గమనించినప్పుడు ఆయన పౌలు యొక్క సహచర్యం నుంచి వేరుపడిపోయారు. అయితే పౌలు శిష్యుడయిన లూకా ఆ విభేదం గురించి ఎటువంటి వివరణను అందజేశారంటే దాని దృష్ట్యా

అథః సూచికలు

**136.** Gewenich Paul, His life And Work, Translated by J.E.Harris, London, 1960 P. 74

**137.** Ibid . 50

ఏదయినా ఆరోపణ మోపబడితే కేవలం బర్నబా పైనే మోపడేందుకు అవకాశముంది, పౌలు ఆ ఆరోపణ నుంచి రక్షించబడతారు.

( 2 ) ఆసక్తికరమైన విషయమేమిటంటే ఆ తర్వాత పౌలు మార్కు అనే మారుపేరు గల యోహాను యొక్క సహవాసాన్ని అంగీకరించారు. పౌలు తిమోతికి వ్రాసిన రెండవ పత్రికలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" లూకా మాత్రమే నా యొద్ద ఉన్నాడు. మార్కును వెంటబెట్టుకొని రమ్ము, అతడు పరిచారము నిమిత్తము నాకు ప్రయోజనకరమైనవాడు "**

( అపోస్తలులుడైన పౌలు తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక, **4 : 11** )

అదేవిధంగా ' అపోస్తలుడైన పౌలు కొలొస్సయులకు వ్రాసిన పత్రిక ' లో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

**" నాతో కూడ చెరలో ఉన్న అరిస్తార్కును, బర్నబాకు సమీపజ్ఞాతియైన మార్కును మీకు వందనములు చెప్పుచున్నారు; ఈ మార్కును గూర్చి మీరు ఆజ్ఞలు పొందితిరి, ఇతడు మీ యొద్దకు వచ్చిన యెడల ఇతని చేర్చుకొనుడి "**

( అపోస్తలులుడైన పౌలు కొలొస్సయులకు వ్రాసిన పత్రిక, **4 : 10** )

దీనినిబట్టి విదితమయిన విషయమేమిటంటే మార్కు మరియు పౌలు యొక్క విభేదం ఎక్కువ ప్రాధాన్యతను కలిగినది కాదు. అందుకే పౌలు ఆ తర్వాత అతడి సహవాసాన్ని అంగీకరించడం జరిగింది. కానీ సమస్త బైబిల్ క్రొత్తనిబంధనగ్రంథంలోనూ లేదా మరేదయినా చరిత్ర గ్రంథంలోనూ ఎక్కడా ఆ తర్వాత బర్నబాతో సైతం పౌలు సంబంధాలు మెరుగుపడినట్లుగా [138] ఎక్కడా

---

అథః సూచికలు

**138.** ఆ తర్వాత కేవలం ఒకచోట మాత్రమే ( అపోస్తలుడైన పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక, 9 : 6 ) పౌలు బర్నబా గురించి ఎటువంటి చెడునూ పేర్కొనకుండా ప్రస్తావించడం జరిగింది. అయితే దానినిబట్టి కూడా విదితమయ్యే విషయమేమిటంటే వారిరువురూ పరస్పరం తిరిగి కలుసుకోలేదు.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



ప్రస్తావించబడలేదు. ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే ఒకవేళ పౌలు మరియు బర్నబాల వివాదానికి మూలకారణం మార్కు మాత్రమే అయినప్పుడు అతడితో పౌలు సయోధ్య కుదుర్చుకున్న తర్వాత బర్నబా మరియు పౌలు ల మధ్య తిరిగి స్నేహం ఎందుకు ఏర్పడలేదు?

( 3 ) మనం స్వయంగా పౌలు యొక్క పత్రికల ద్వారా ఆయన బర్నబా పట్ల కలిగియున్న నిరసనకు గల కారణాలను అన్వేషించినప్పుడు అందుకు కారణం మార్కు అనే మారుపేరును కలిగియున్న యోహాను అనే విషయం ఎక్కడా గోచరించదు. అందుకు విరుద్ధంగా వారిరువురి మధ్య రాజుకున్న వివాదానికి గల అసలు కారణాన్ని ఏదో ఒక స్థాయిలో ద్యోతకపరచే ఒక వాక్యం మనకు లభ్యమవుతుంది. అపోస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని; ఏలయనగా యాకోబు నొద్దనుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను గాని వారు రాగానే సున్నతి పొందినవారికి భయపడి వెనుకతీసి వేరైపోయెను. తక్కిన యూదులును అతనితో కలిసి మాయవేషము వేసికొనిరి గనుక బర్నబా కూడ వారి వేషధారణముచేత మోసపోయెను "**

( అపోస్తలులుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, **2 : 11 - 13** )

ఇక్కడ వాస్తవానికి పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆకాశాల పైకి దివ్యారోహణము గావించిన కొంతకాలానికి యెరూషలేము మరియు అంతియొక కు చెందిన క్రైస్తవుల మధ్య రాజుకున్న వివాదం గురించి ప్రస్తావిస్తున్నారు. యెరూషలేముకు చెందినవారిలో ఎక్కువ ముందు పూర్వం యూదులుగా ఉండిరి. వారు తర్వాత క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. ఇక అంతియొక కు చెందినవారిలో ఎక్కువమంది పూర్వం విగ్రహారాధకులుగా లేదా అగ్ని ఆరాధకులుగా ఉండిరి. అయితే వారు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల బోధనలు మరియు ప్రచారం ద్వారా ప్రభావితులయి క్రైస్తవులుగా మారారు. మొదటి రకానికి చెందినవారిని బైబిల్ లో ' యూద క్రైస్తవులు ' ( Jewish Christians ) అని పేర్కొంటారు. రెండవ రకానికి చెందినవారిని బైబిల్ లో ' అన్యజాతి ప్రజలు' ( Contile Christians ) అని పేర్కొంటారు. యూద క్రైస్తవులు ఈ విధంగా పేర్కొంటారు: " సున్నతి చేయించుకోవడం మరియు మోషే ధర్మశాస్త్రానికి చెందిన ఆజ్ఞలన్నింటి ప్రకారం ఆచరించడం తప్పనిసరి" అందుకే వారిని ' మఖ్తూన్ ' (సున్నతి

చేయించుకునేవారు) అని పిలుస్తారు. అయితే అన్యజాతి ప్రజలు ఈ విధంగా పేర్కొంటారు: " 'సున్నతి' మొదలయినవి ఆవశ్యకం కావు." అంతేగాకుండా యూద క్రైస్తవులు విగ్రహారాధకులు మరియు అగ్ని ఆరాధకులు బలి ఇచ్చిన జంతువును హలాల్ ( ధర్మసమ్మతమైనది ) గా భావించేవారు కాదు. అందుకే యూద క్రైస్తవులు వారితో కలిసి తినడం, కూర్చోవడం మొదలయిన చర్యలను ఇష్టపడేవారు కాదు. పౌలు ఈ వ్యవహారంలో అన్యజాతి ప్రజలకు 100 శాతం మద్దతుదారునిగా, ఇంకాచెప్పాలంటే వారికి చెందిన ఈ సిద్ధాంతానికి స్థాపకునిగా కూడా నిలుస్తారు. పౌలు అన్యజాతి ప్రజలను తనతో భావసారూప్యత కలిగినవారిగా మలచుకునేందుకై ఈ విధంగా ప్రయత్నించడం జరిగింది.

పైన మేము 'అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక' నుంచి ఏ విషయాన్నయితే పేర్కొన్నామో అందులో పౌలు పేతురు మరియు బర్నబాను వారు అంతియొక లో ఉంటూ సున్నతిపొందినవారికి సహకరించిన కారణంగా మరియు 'సున్నతి పొందడం' మరియు మోషే ధర్మశాస్త్రానికి వ్యతిరేకులయినవారి నుంచి వేరుపడిన కారణంగానే విమర్శించడం జరిగింది. ఈ సంఘటన గురించి పేర్కొంటూ పాస్టర్ జే. పీటర్సన్ స్మిత్ ఈ క్రిందివిధంగా వ్రాశారు:

" పేతురు ఆ అపరిచిత పట్టణంలో ( అంతియొక లో ) యెరూషలేము నుంచి వచ్చినవారితోనే, అనగా తనకు పూర్వం పరిచయమున్నవారితోనే ఎక్కువగా గడిపారు. కనుక ఆయన త్వరగా వారితో ఏకీభవించసాగారు. ఇతర యూదు క్రైస్తవులు పేరుతుచే ప్రభావితులయ్యేవారు. చివరకు బర్నబా సైతం అన్యజనులయిన శిష్యులకు వేరుపడసాగారు. అటువంటి వ్యవహారసరళిని చూసి ఆ విధంగా క్రొత్తగా శిష్యులయినవారు నొచ్చుకునేవారు. ఆ విషయం పట్ల పౌలు వీలయినంతవరకు సహనం వహించేవారు. అయితే త్వరలోనే దానిని ఆయన ఎదుర్కొనేవారు. ఆ విధంగా వ్యవహరించడంలో ఆయన తన సహచరులను సైతం వ్యతిరేకించవలసి వచ్చేది.[139]

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే ఈ సంఘటన బర్నబా మరియు పౌలు

**అథః సూచికలు**

**139.** 'హయాత్ ఒ ఖుతూతె పౌల్స్ ' ( పౌలు జీవితచరిత్ర మరియు లేఖలు ), పేజీలు: 88,89, పంజాబ్ రిలీజియస్ బుక్ సొసైటీ లాహోర్ తరఫున క్రీ.శ. 1952 లో ప్రచురితం



పరస్పరం విభేదించి విడిపోయిన కొన్ని రోజుల తర్వాతే సంభవించింది. ఎందుకంటే అంతియొక లో పేతురు రాకడ యెరూషలేములో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు సమావేశమయిన కొన్ని రోజుల తర్వాతే సంభవించింది. అలాగే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల సమావేశము మరియు బర్నబాతో పౌలు వియోగానికి మధ్య ఎక్కువ కాలం లేదు. లూకా రెండు సంఘటనలనూ ' అపొస్తలుల కార్యములు' యొక్క 15 వ అధ్యాయంలో పేర్కొన్నారు.

కనుక ఎంతో స్పష్టమైన రీతిలో అంచనా వేయదగిన విషయమేమిటంటే పౌలు మరియు బర్నబా యొక్క ఏ వియోగం గురించయితే లూకా అసాధారణమైన మరియు తీవ్రమైన పదాలతో పేర్కొనడం జరిగిందో ఆ వియోగానికి, విభేదానికి కారణం మార్కు అనే మారుపేరు గల యోహానును ప్రయాణంలో వెంటతీసుకుపోవడమనే విషయం కంటే ధర్మానికి చెందిన మౌలిక విషయాలలో సైద్ధాంతిక విభేదం యొక్క ఫలితమే. పౌలు తన శిష్యుల కొరకు ' సున్నతి పొందడం' మరియు మోషే ధర్మశాస్త్రానికి చెందిన ఆదేశాల ప్రకారం నడచుకోవడాన్ని తప్పనిసరిగా భావించేవారు కాదు. అయితే బర్నబా బైబిల్ లో ఎంతగానో తాకీదుతో సహా పేర్కొనబడిన మరియు ప్రక్షిప్తానికి గురయినట్లుగా ఎంతమాత్రమూ సందేహానికి ఆస్కారం కల్పించని ఆదేశాలను విస్మరించేందుకు సిద్ధంగా లేరు.

కనుక పాస్టర్ జే. పీటర్సన్ స్మిత్ పౌలు మరియు బర్నబా ల మధ్య వియోగానికి కారణం మార్కు కారని, దానికి వెనుక సైద్ధాంతిక విభేదమూ మూలకారణంగా ఉండినదనే విషయాన్ని గ్రహించారు. అందుకే ఆయన క్రిందివిధంగా పేర్కొన్నారు:

" అత్యున్నత ధైర్యాన్ని కలిగినట్టి బర్నబా మరియు పేతురు తప్పకుండా తమ తప్పును అంగీకరించియుంటారు. ఆ విధంగా ఆ బాధ తొలగిపోతుంది. అయినప్పటికీ వారి మధ్య తరువాత వ్యక్తమవబోయే చింత ఎంతో కొంత చింత మిగిలియుంటుంది. "

( హయాత్ ఒ ఖుతూతె పౌల్స్, పేజీలు : 89, 90 )

ఈ విధంగా తర్వాత పౌలు మరియు బర్నబాల మధ్య సంభవించిన వియోగం మరియు విభేదానికి సైద్ధాంతిక విభేదం పాత్ర కూడా ఉన్నదనే విషయాన్ని మిస్టర్ జే. పీటర్సన్ స్మిత్ అంగీకరించారు.

# యెరూషలేము కౌన్సిల్

అయితే ఇక్కడ ఒక అభ్యంతరం వ్యక్తమయ్యేందుకు అవకాశముంది. అదేమిటంటే బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని ' అపోస్తులుల కార్యములు' యొక్క పదిహేనవ (15) అధ్యాయంలో ఈ విధంగా పేర్కొనబడియున్నది: " అధికారాన్ని కలిగియున్న ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులందరూ యెరూషలేములో సమావేశమయి పరస్పర సంప్రదింపుల తర్వాత అన్యజనులకు కేవలం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను విశ్వసించవలసిందిగా మాత్రమే పిలుపునివ్వాలని, వారి కొరకు మోషే ధర్మశాస్త్ర ఆదేశాలను పాటించడాన్ని తప్పనిసరి గావించరాదనే నిర్ణయాన్ని గైకొన్నారు. ఆ నిర్ణయం తీసుకోబడుతున్న సమయంలో అక్కడ పౌలు మాత్రమే కాకుండా పేతురు, బర్నబా మరియు యాకోబు లు సైతం హాజరయి ఉన్నారు.

మరి పౌలు అన్యజనుల కొరకు తౌరాతు గ్రంథంలోని ఆజ్ఞలను పాటించడాన్ని మరియు సున్నతిని తప్పనిసరి ఆచరణలుగా పేర్కొనకపోవడం పట్ల పేతురు మరియు బర్నబా అతడితో విభేదించడం ఎలా సాధ్యం? ఒకవేళ పేతురు మరియు బర్నబా పౌలు యొక్క వాదానికి మరియు విధానానికి వ్యతిరేకమైన వాదాన్ని కలిగియున్న పక్షంలో, అనగా ' అన్యజనుల కొరకు సైతం తౌరాతు గ్రంథంలోని ఆదేశాలను పాటించడం తప్పనిసరి ' అనే వాదాన్ని కలిగియున్న పక్షంలో వారు యెరూషలేము సమావేశంలో ' అన్యజనుల కొరకు తౌరాతు గ్రంథంలోని ఆదేశాల పాలనం నుంచి మినహాయింపును ప్రసాదించడం జరిగింది' అనే ధార్మిక ప్రకటనను వెలువరించేవారు కాదు.

ఈ అభ్యంతరం చూసేందుకు ఎంతో సముచితమైనదిగా కనిపిస్తుంది. కానీ నిష్పక్షపాతంగా విపులంగా ఆనాటి వాతావరణాన్ని, అనగా యెరూషలేము కౌన్సిల్ నిర్వహించబడిన సమయాన్ని, పౌలు మరియు బర్నబాల వియోగం సంభవించిన సమయాన్ని సమీక్షించినట్లయితే ఈ అభ్యంతరం స్వయంగా మటుమాయమయిపోతుంది.

ఈ విషయంలో మా పరిశోధన ఇది : యెరూషలేము ప్రాంతంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు సమావేశమయి అన్యజనులకు తౌరాతు గ్రంథంలోని ఎన్నో ఆజ్ఞల నుంచి మినహాయింపును ప్రసాదించడమంటే వారికి శాశ్వతంగా ఆ ఆజ్ఞల నుంచి మినహాయింపు ప్రసాదించబడినదని, ఆ ఆజ్ఞలు వారి కొరకు ఎంతమాత్రం తప్పనిసరి కాదని అర్థం చేసుకోరాదు. ఆనాటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్నప్పుడు విదితమయ్యే విషయమేమిటంటే



అన్యజనుల కొరకు తౌరాతు గ్రంథంలోని కొన్ని పాక్షిక, శాఖీయ ఆదేశాలు, ఉదాహరణకు 'సున్నతి చేయించుకోవడం' మొదలయినవి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ధర్మాన్ని విశ్వసించడంలో అడ్డంకిగా పరిణమించసాగాయి. అనగా ధర్మానికి చెందిన ఆ పాక్షిక ఆదేశాల ప్రకారం ఆచరించవలసివస్తుందని భయపడుతూ వారు క్రైస్తవ ధర్మాన్ని విశ్వసించేందుకు వెనుకాడేవారు. కొంతమంది అల్పజ్ఞానులు వారికి ' పరలోక సాఫల్యం కొరకు ఏవిధంగానయితే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను విశ్వసించడం ఏవిధంగానయితే తప్పనిసరో అదేవిధంగా 'సున్నతి చేయించుకోవడం' మరియు తౌరాతు గ్రంథంలోని మోషే ధర్మశాస్త్ర ఆజ్ఞలన్నింటి ప్రకారం ఆచరించడమూ తప్పనిసరి. ఒకవేళ వారు వాటి ప్రకారం ఆచరించని పక్షంలో వారు ముక్తిని పొందలేరు' అని కూడా తెలియజేయడం జరిగింది. ఈ విషయం గురించి లూకా క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" కొందరు యూదయ నుండి వచ్చి - మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి.**

( అపోస్తలుల కార్యములు, 15 : 1 )

ఈ బోధన తప్పు అనేది సుస్పష్టం. 'సున్నతి పొందడం' వంటి పాక్షిక ఆచరణలు మోషే ధర్మంలో మరియు క్రైస్తవ ధర్మంలో తప్పనిసరి అయినప్పటికీ అవి అవిశ్వాసం మరియు విశ్వాసానికి ఆధారభూతం కావు. అలాగే ముక్తికి అవి ఆవశ్యకమని కూడా నిర్ధారించలేము. మీరు పరిశీలించండి: ఒకవేళ ఏ ముస్లిమేతరుడయినా కేవలం సున్నతి చేయించుకోవలసియుంటుందనే కారణంగా ఇస్లాంను స్వీకరించకుండా నిరాకరించే పక్షంలో ఇస్లామీయ పండితుల వైఖరి ఎలా ఉంటుంది? కేవలం సున్నతి చేయించుకోని కారణంగా ఆ వ్యక్తి ఇస్లాం ధర్మానికి దూరమయిపోవడాన్ని వారు భరించగలరా? విస్పష్టమైన రీతిలో వారు దానిని భరించలేరు. అటువంటి సందర్భంలో ఆ ముస్లిమేతరునితో ఈ విధంగా చెప్పడం జరుగుతుంది: ' సున్నతి చేయించుకోవడం తప్పనిసరే అయినప్పటికీ అది ముక్తికి ఆధారభూతం కాజాలదు. కనుక మీరు ఇస్లాం యొక్క మౌలిక విశ్వాసాలను మరియు ఆదేశాలను స్వీకరించండి. అందుకొరకు మేము మీరు సున్నతి చేయించుకోవలసిందేననే షరతును విధించము. అయితే దీనికి అర్థం సున్నతికి సంబంధించిన ఆదేశం ముస్లిమేతరుల కొరకు రద్దు కావించబడిందని కాదు. అసలు లక్ష్యం చిన్న తప్పును ( Minor evil ) స్వీకరిస్తూ ముస్లిమేతరులను అవిశ్వాసం నుంచి రక్షించడమే.

సరిగ్గా ఈ వైఖరినే ఆనాడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు అవలంబించారు. ఈ సమస్యకు సంబంధించి పరిష్కారం కొరకు యెరూషలేములో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుల సమావేశం నిర్వహించబడినప్పుడు ' ఒకవేళ అన్యజాతి ప్రజలు 'సున్నతి పొందడం' వంటి ఆదేశాలను అసహనీయమైనవిగా భావించిన పక్షంలో వారు ఆ ఆదేశాల ప్రకారం ఆచరించకుండానే క్రైస్తవ ధర్మానికి చెందిన మౌలిక విశ్వాసాలను అంగీకరించి ధర్మంలో ప్రవేశించవచ్చు' అనే నిర్ణయం గైకొనబడింది.

మేము ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల వైఖరికి సంబంధించి ఏ వివరణనయితే పేర్కొన్నామో అది పేతురు యెరూషలేము సమావేశంలో వెలువరించిన ప్రసంగం ద్వారా సైతం ఎంతో చక్కని రీతిలో వెల్లడవుతుంది. పేతురు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" గనుక మన పితరులైనను మనమైనను మోయలేని కాడిని శిష్యుల మెడమీద పెట్టి మీరెందుకు దేవుని శోధించుచున్నారు? ప్రభువైన యేసు కృప చేత మనము రక్షణ పొందుదుమని నమ్ముచున్నాము గదా ? అలాగే వారును రక్షణ పొందుదురు అనెను. "**

( అపొస్తలుల కార్యములు, 15 : 10, 11 )

దీనికి స్పష్టమైన అర్థం " తౌరాతుకు చెందిన కొన్ని శాఖీయ ఆదేశాలు ఎంత కఠినంగా ఉన్నాయంటే వాటి ప్రకారం స్వయంగా మనం మరియు మన పూర్వీకులు సైతం పూర్తిస్థాయిలో ఆచరించలేకపోయాము. అయినప్పటికీ మనం విశ్వాసులుగా పరిగణించబడుతూ ముక్తిని ఆశిస్తున్నప్పుడు అన్యజాతి ప్రజలు కొన్ని శాఖీయ ఆదేశాలను విడచి విశ్వాసులుగా ఎందుకు పరిగణించబడరు? మరియు ముక్తిని ఆశించేవారుగా ఎందుకు రూపొందలేరు? [140] "

అధః సూచికలు

**140.** లేకుంటే ఒకవేళ పేతురు ఉద్దేశ్యం అన్యజాతి ప్రజల కొరకు తౌరాతు గ్రంథ ఆదేశాలను పూర్తిగా రద్దుపరచడమే అయిన పక్షంలో అవి యూదు క్రైస్తవుల కొరకు సైతం రద్దుపరచబడాలి. ఎందుకంటే పేతురు ఏవిధంగానయితే ఆ ఆదేశాలను అన్యజాతి ప్రజల కొరకు అసహనీయమైనవిగా పేర్కొన్నారో అదేవిధంగా తన కొరకు సైతం అసహనీయమైనవిగా పేర్కొన్నారు.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అధఃసూచికల కూర్పుకర్త)



ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమిటంటే యెరూషలేము సమావేశం యొక్క ప్రధాన చర్చనీయాంశం ' తౌరాతు గ్రంథ ఆదేశాలు అన్యజాతి ప్రజల కొరకు తప్పనిసరా? కాదా?' అనేది కాదు. వాస్తవానికి దాని ప్రధాన చర్చనీయాంశం ' తౌరాతు గ్రంథ ఆదేశాలను పాటించవలసినదిగా అన్యజాతి ప్రజలను ఆదేశించాలా? లేదా? ' అనే విషయమే. మా పరిశోధన ఏమిటంటే తౌరాతు గ్రంథ ఆదేశాలు అందరికొరకు తప్పనిసరి అనే విషయంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యులలో ఎటువంటి భేదాభిప్రాయమూ లేదు, వైరుధ్యమూ లేదు. 'అవి అందరి కొరకు తప్పనిసరి' అనే విషయాన్ని అందరూ విశ్వసించేవారు. 'అన్యజాతి ప్రజలు ధర్మానికి చెందిన శాఖీయ మరియు పాక్షిక ఆదేశాల ఆచరణ విషయంలో భయపడుతున్నట్లుగా అనుభవపూర్వకంగా విదితమయినప్పుడు వారిని ప్రారంభ దశలో కేవలం ధర్మానికి చెందిన మౌలిక విశ్వాసాల వైపుకు ఆహ్వానించడంతో ఎందుకు సరిపుచ్చుకూడదు?' అనే విషయం గురించి మాత్రమే వారు చర్చించారు. ఈ కారణంగానే ఎవరయితే అన్యజాతి ప్రజలకు సైతం తౌరాతు గ్రంథ ఆదేశాల ప్రకారం ఆచరించే విషయంలో మినహాయింపునివ్వరాదని అభిప్రాయపడ్డారో వారి పరిస్థితి గురించి తెలియజేస్తూ లూకా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" పరిసయ్యుల తెగలో విశ్వాసులైన కొందరు లేచి, అన్యజనులకు సున్నతి చేయింపవలెననియు, మోషే ధర్మశాస్త్రమును గైకొనుడని వారికి ఆజ్ఞాపింపవలెననియు చెప్పిరి.**

( అపొస్తలుల కార్యములు, 15 : 5 )

అలాగే ఇందుకు సమాధానంగా యాకోబు.......... తన నిర్ణయాన్ని వెలువరించినప్పుడు ఆయన ఈ క్రిందివిధంగా పలికారు:

**" కాబట్టి అన్యజనులలో నుండి దేవుని వైపు తిరుగుచున్నవారిని మనము కష్టపెట్టక విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతు పిసికి చంపినదానిని, రక్తమును, విసర్జించుటకు వారికి పత్రిక వ్రాసి పంపవలెనని నా అభిప్రాయము. ఏలయనగా, సమాజమందిరములలో ప్రతి విశ్రాంతి దినమున మోషే లేఖనములు చదువుట వలన మునుపటి తరముల నుండి అతని నియమమును ప్రకటించువారు ప్రతి పట్టణములో ఉన్నారని చెప్పెను."**

( అపొస్తలుల కార్యములు, 15 : 5 )

అలాగే ఆ యెరూషలేము కౌన్సిల్ సామూహికంగా అన్యజనుల పేర వ్రాసిన లేఖలో

ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

**" విగ్రహములకు అర్పించిన వాటిని, రక్తమును, గొంతు పిసికి చంపినదానిని, జారత్వమును విసర్జించవలెను. ఈ అవశ్యమైన వాటి కంటె ఎక్కువైన యే భారమును మీమీద మోపకూడదని, పరిశుద్ధాత్మకును మాకును తోచెను. వీటికి దూరముగా ఉండుటకు జాగ్రత్తపడితిరా అది మీకు మేలు. మీకు క్షేమము కలుగును గాక "**

( అపొస్తలుల కార్యములు, 15 : 28, 29 )

పైన పేర్కొనబడిన అంశాలన్నింటి ద్వారా వెల్లడవుతున్న విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తౌరాతు గ్రంథ ఆదేశాలను ఖచ్చితంగా రద్దుపరచలేదు. వారు ఒకానొక ఔచిత్యాన్ని దృష్టిలో ఉంచుకొని అన్యజాతి ప్రజలకు వాటిని పాటించకుండానే క్రైస్తవ ధర్మంలోకి ప్రవేశించేందుకు అనుమతిని ప్రసాదించారు. పాస్టర్ జే. టీ. మేస్లీ విస్పష్టమైన రీతిలో ఈ విషయం గురించి ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" వెనుకకు తిరిగి వచ్చినప్పుడు వారికి ( బర్నబాకు మరియు పౌలుకు) విదితమయిన విషయమేమిటంటే నేడు ' అన్య యూదులను ఏ షరతుల మేరకు చర్చిలోకి పూర్తిగా చేర్చుకోవచ్చు?' అనే ప్రశ్న విషయంలో ఎక్కువగా చర్చ కొనసాగుతోంది " ( 15 : 1 )

అంతియొక లో ఆ రివాజు ఉండేది. పౌలు మరియు బర్నబా తమ శుభవార్తల ప్రయాణాలలో ఈ సూత్రాన్నే అనుసరించారు మరియు అన్య యూదులను సైతం యూదుల వలె చర్చిలోకి ప్రవేశించేందుకు మరియు తమ సహచర్యాన్ని పొందేందుకు అనుమతించేవారు. అలాగే వారి కొరకు 'సున్నతి పొందడం' అనేది తప్పనిసరి కావించబడలేదు. ( యూదు శిష్యుల విషయంలో జరిగే రీతిలో ). అలాగే మోషే ధర్మశాస్త్రంలో పేర్కొనబడిన ఆచారాలను పాటించడమూ వారి కొరకు తప్పనిసరి కావించబడలేదు. కానీ యెరూషలేము చర్చికి చెందిన ధర్మం విషయంలో ఖచ్చితంగా వ్యవహరించే యూదు క్రైస్తవులు ఆ షరతులు వారిపై సైతం తప్పకుండా విధించబడాలని పట్టుబట్టేవారు. దానితో యెరూషలేము కౌన్సిల్ లో అంతియొక కు చెందిన ప్రతినిధులు పంపబడ్డారు. పౌలు మరియు బర్నబా లు వారికి నాయకులుగా ఉన్నారు. ఆ కౌన్సిల్ లో అటువంటి ఏ షరతునూ



క్రొత్తగా శిష్యులయిన యూదేతరుల కొరకు విధించబడరాదనే నిర్ణయం గైకొనబడింది. కానీ యూదులు మరియు హెబ్రీయులయిన క్రైస్తవుల మధ్య సంబంధాలను ఏర్పరచేందుకు మరియు కలిసిమెలిసి తినేందుకై యూదేతరులయిన క్రైస్తవులు విగ్రహాలకు బలి ఇవ్వబడిన జంతువుల మాంసానికి, రక్తానికి, గొంతు పిసకబడిన జంతువులకు మరియు నిషిద్ధ కార్యాలకు దూరంగా ఉండడం ఆవశ్యకమని, అలాగే వారు మోషే ధర్మశాస్త్రానికి చెందిన అత్యున్నత నైతిక ప్రమాణాలను పాటించాలని [141] నిర్ధారించబడింది.

పైన పేర్కొనబడిన విషయం మరియు మరీ ముఖ్యంగా క్రింద గీత గీయబడిన వాక్యాల ద్వారా సైతం చక్కగా విదితమయ్యే విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల ఉద్దేశ్యం తౌరాతు గ్రంథ ఆదేశాలను యూదేతర క్రైస్తవుల కొరకు పూర్తిగా రద్దుపరచడం కాదు. వారు క్రైస్తవ ధర్మంలోకి ప్రవేశించేందుకై అటువంటి ఏ షరతునూ వారి కొరకు విధించరాదనేదే వారి ఉద్దేశ్యం.

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల అసలయిన దృక్పథం ఇదే. ఈ విషయమే యెరూషలేము కౌన్సిల్ లో ప్రకటించబడింది. కానీ ఆ తర్వాత బర్నబా మరియు పౌలు అంతియొక కు చేరుకున్నప్పుడు పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యుల యొక్క ఆ ప్రకటన ద్వారా తప్పుడు రీతిలో ప్రయోజనం పొందారు. పౌలు " తౌరాతు గ్రంథంలో పేర్కొనబడిన ఆదేశాలన్నీ ఖచ్చితమైన రీతిలో రద్దుపరచబడ్డాయి. దాని ఆదేశాలు ఒక శాపం. దాని నుంచి మనం ఇప్పుడు విముక్తిని పొందాము.[142] ఇక ఇప్పుడు వాటి ప్రకారం ఆచరించే అవసరమేమీ లేదు " అని ప్రకటించనారంభించారు.

విస్పష్టమైన విషయమేమిటంటే పౌలు యొక్క ఆ వాదాన్ని స్వీకరించడమంటే క్రైస్తవ

**అధః సూచికలు**

**141.** జీ.టీ. మేస్లీ : ' హమారీ కుతుబె ముఖద్దసహ్, అనువాదం : ఎస్. ఇమాముద్దీన్ మరియు మిసెజ్. కే. ఎస్. నాసిర్, పేజీ : 357, ' మసీహీ ఇషాఅత్ ఖానహ్ ఫేరోజ్‌పూర్ రోడ్, లాహోర్.

**142.** ' అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక ', 3 : 13

ధర్మాన్ని సమూలంగా మార్చివేయడమే అవుతుంది. అందుకే ఆ సందర్భంలో పేతురు మరియు బర్నబా పౌలును వ్యతిరేకించారు. ఆ విషయాన్ని పౌలు స్వయంగా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**“ అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని; ఏలయనగా యాకోబు నొద్దనుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను గాని వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుకతీసి వేరైపోయెను. తక్కిన యూదులును అతనితో కలిసి మాయవేషము వేసికొనిరి గనుక బర్నబా కూడ వారి వేషధారణము చేత మోసపోయెను. ”**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 2 : 11 వ వాక్యం నుంచి 13 వ వాక్యం వరకు )

ఈ సంఘటన జరిగిన వెంటనే బర్నబా పౌలును నిరసించి ఆయన నుంచి వేరైపోయారు.

( అపొస్తలుల కార్యములు, 15 : 35 వ వాక్యం నుంచి 41 వ వాక్యం వరకు[143] )

## గలతీయులకు పౌలు వ్రాసిన పత్రిక

బోధపడే విషయమేమిటంటే ఆ దశలో పేతురు మరియు బర్నబా లు పౌలును వ్యతిరేకించిన కారణంగా నిజమైన క్రైస్తవులకు చెందిన ఒక పెద్ద వర్గం పౌలు నుంచి మరలిపోయింది. చివరకు పూర్తిగా అన్యజాతి ప్రజలతో కూడిన గలతియలో కూడా ఆ కారణంగా అలజడి రేగింది. ఆ కారణంగా గలతీయులు పౌలు విషయంలో పూర్తిగా దురభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారు. అందుకే పౌలు అంతియొక లో కూర్చొని గలతీయుల పేర ఒక లేఖను వ్రాశారు. అందులో అన్యజాతి ప్రజల కొరకు ధర్మశాస్త్ర అనుసరణాన్ని ఏదో ఒక స్థాయిలో తప్పనిసరి అని భావించేవారిని తీవ్రస్థాయిలో ఆయన విమర్శించారు. ఈ పత్రిక పౌలు వ్రాసిన ఇతర పత్రికలతో పోలిస్తే వివిధ కారణాల రీత్యా విశిష్టమైన స్థాయిని కలిగియున్నది. ఒక కారణమేమిటంటే ఇది పౌలు యొక్క పదునాలుగు పత్రికలలో

**అథః సూచికలు**

**143.** పూర్తి వాక్యాల కొరకు చూడండి: పాఠకులచే చదవబడుతున్న ఈ పీఠిక యొక్క 166 వ పేజీని అధ్యయనం చేయగలరు.



చారిత్రక స్థాయి దృష్ట్యా మొట్టమొదటి పత్రిక. రెండవ కారణమేమిటంటే పౌలు పూర్తి స్పష్టతతో తన సిద్ధాంతాలను వెల్లడించిన మొదటి సందర్భమది. అంతకుముందు వరకు ఆయన తన సిద్ధాంతాలను అంతటి స్పష్టతతో వెల్లడించలేదు. మూడవ కారణమేమిటంటే ఆ పత్రికలో పౌలు గొప్ప వైభవంతో దర్శనమిస్తారు. అలాగే ఆయన అందులో మాటిమాటికీ తన వ్యతిరేకులను శాపగ్రస్తులుగా పేర్కొన్నారు. నాల్గవ కారణమేమిటంటే ఆ పత్రికలోనే ఆయన మొట్టమొదటిసారిగా ‘ నాకు క్రైస్తవ ధర్మానికి చెందిన జ్ఞానాన్ని ఆర్జించేందుకై ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో ఏ ఒక్కరిపైనా ఆధారపడవలసిన అవసరం ఏర్పడలేదు. నాకు నేరుగా దివ్యవాణి ద్వారా జ్ఞానం ప్రాప్తమయింది’ అంటూ ప్రకటించారు.

పౌలు యొక్క వాస్తవికతను అర్థం చేసుకునేందుకై ఈ పత్రికను ( గలతీయులకు వ్రాసిన పత్రిక ) అధ్యయనం చేయడం ఎంతో అవసరం. అందుకే మేము క్రింద ఆ పత్రికకు సంబంధించి కొన్ని ముఖ్యమైన విషయాలను పొందుపరుస్తున్నాము.

ఆ పత్రిక యొక్క నేపథ్యాన్ని జీ.టీ. మేన్లీ ఈ క్రిందిపదాల ద్వారా వ్యక్తీకరించారు:

“ ఆ గొప్ప పత్రికను వ్రాయడానికి గల కారణం కొందరు యూదు క్రైస్తవులు పౌలు గలతియకు చెందిన చర్చిలకు పంపిన సువార్త[144] పై దాడి చేయడమే. ఆ అబద్ధ గురువుల బోధన ఏమిటంటే ఏ సువార్తనయితే పౌలు ప్రకటిస్తున్నారో అది క్రైస్తవ జీవితానికి సంబంధించి మొదటి అడుగు మాత్రమే. క్రొత్తగా క్రైస్తవాన్ని స్వీకరించినవారు పూర్తి శుభాన్ని పొందేందుకై వారు మోషే ధర్మశాస్త్రం ప్రకారం ఆచరించడం తప్పనిసరి. ( 3 : 3 ) ......................................................

............ వారు పౌలు నియమం తప్పినవాడని, ధర్మం విషయంలో ఊసరవెల్లి వంటివాడని, స్వయంగా ధర్మశాస్త్రం ప్రకారం ఆచరిస్తాడని, కానీ క్రొత్తగా ధర్మాన్ని స్వీకరించేవారిని మాత్రం వారు కూడా ధర్మశాస్త్రం ప్రకారం ఆచరించవలసిందిగా కోరడని ఆరోపించేవారు. వారు దాడి చేసే విధానం ఈ విధంగా ఉండేది: పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులతో

**అథః సూచికలు**

**144.** క్రైస్తవుల రచనలలో ‘సువార్త’ అనగా ‘ధర్మప్రచారం’ లేదా ‘మత వ్యవస్థ’ అని దృష్టిలో ఉంచుకోవాలి.

విభేదించిన కారణంగా వారు పౌలు యొక్క సువార్తను పసలేనిదిగా, అసత్యమైనదిగా పేర్కొనేవారు. ఎందుకంటే అగ్రగణ్యులు ( ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులు) ఎప్పటికీ అన్నిరకాలుగానూ పౌలుపై ఆధిక్యతను, ప్రాబల్యాన్ని కలిగియుంటారు. విస్పష్టమైన విషయమేమిటంటే ఇటువంటి తర్కం మరియు ఆధారాల కారణంగా గలతియకు చెందిన క్రొత్తగా క్రైస్తవ ధర్మాన్ని స్వీకరించినవారిలో అత్యధికులు పౌలు విషయంలో దురభిప్రాయాన్ని ఏర్పరచుకొని మరలిపోయారు మరియు పౌలు వ్యతిరేకులు ఆ విధంగా తమ లక్ష్యాన్ని సాధించారు.[145] "

ఎన్సైక్లోపేడియా బ్రిటానికా లో ఈ పత్రిక యొక్క నేపథ్యం క్రిందివిధంగా పేర్కొనబడింది:

" (గలతియ కు చెందిన ప్రజలలో) తిరుగుబాటు ప్రమాదం ఏర్పడినదనే విషయం పౌలుకు తర్వాత తెలిసింది. గలతీయులకు ' పౌలు యొక్క సువార్త యూదుల నియమాలతో ఏకీభవించాలి. ఏవిధంగానయితే ప్రాచీన మరియు అసలయిన అపొస్తలుల ( Apostles ) (ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు) బోధన ఉన్నదో, ఒక సంపూర్ణ స్థాయి క్రైస్తవ జీవితం కొరకు ' సున్నతి పొందడం' మరియు మోషే ధర్మశాస్త్రానికి చెందిన ఆచారాలను పాటించడమూ ఆవశ్యకమే. ' అని పేర్కొంటూ నమ్మకం కలిగించిన నిరసనకారులు అటువంటి ప్రమాదానికి కారణభూతులయ్యారు. మరొకవిధంగా చెప్పాలంటే గలతీయులకు ' క్రీస్తు యొక్క క్రైస్తవ వ్యవస్థకు సంబంధించిన హక్కును పొందేందుకై ఏకైక ధర్మసమ్మతమైన మార్గం తౌరాతు గ్రంథం ప్రకారం ఆచరించడమే. అది క్రొత్తగా క్రైస్తవ ధర్మం వైపుకు మరలివచ్చినవారందరి ( Converts ) కొరకు ఆవశ్యకం. చివరకు విగ్రహారాధన నుంచి క్రైస్తవం వైపుకు మరలివచ్చినవారి కొరకు సైతం ఆవశ్యకమే. ' అని పేర్కొంటూ నమ్మకం కలిగించడం జరిగింది.

ఆవిధంగా జోక్యం చేసుకునేవారు ప్రాచీన చర్చికి చెందిన ' యూదు క్రైస్తవుల సంఘం' తో సంబంధాన్ని కలిగియున్నవారు. ఒకవేళ తౌరాతును పూర్తిగా విసర్జించిన పక్షంలో చర్చికి చెందిన నైతిక ప్రయోజనాలన్నీ బలయిపోతాయనే భయం వారికి ఉండేది. వారి సానుభూతి యాకోబు పార్టీ

**అథః సూచికలు**

**145.** " హమారీ కుతుబె ముఖద్దసహ్ ", పేజీ : 373



పట్ల ఉండేది. ఈ విషయం 'అపొస్తలుల కార్యములు' యొక్క 15 వ అధ్యాయంలో ప్రతిఫలిస్తుంది.

బాహిరంగా వారికి కొంతమంది ప్రసిద్ధ వ్యక్తులు నేతృత్వం వహించసాగారు.[146]

పైన పేర్కొనబడిన విషయాలలో క్రింద గీత గీయబడిన వాక్యాల ద్వారా క్రింద పేర్కొనబడిన ఫలితాలు వెలువడతాయి :

( 1 ) గలతీయులలో పౌలును వ్యతిరేకించేవారు ప్రాచీన చర్చికి చెందిన ప్రసిద్ధ వ్యక్తులు

( 2 ) వారు ఈ విధంగా పేర్కొన్నారు: " అన్యజాతి ప్రజలలో ఎవరయితే సున్నతి చేయించుకోకుండానే క్రైస్తవ ధర్మంలోకి ప్రవేశిస్తారో అది వారి యొక్క మొదటి అడుగు మాత్రమే. అయితే సంపూర్ణ క్రైస్తవ జీవితం కొరకు సున్నతిని పొందడం మరియు ధర్మశాస్త్రానికి చెందిన ఆదేశాలన్నింటి ప్రకారం ఆచరించడం ఆవశ్యకం. "

( 3 ) వారు ఈ విధంగా పేర్కొనేవారు: " క్రైస్తవ ధర్మం గురించి వ్యాఖ్యానించే మరియు వివరణను అందజేసే హక్కును కేవలం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు (అపొస్తలులు) మాత్రమే కలిగియున్నారు గానీ పౌలు కాదు.

( 4 ) వారి అభిప్రాయం ప్రకారం ' ప్రాచీన మరియు అసలయిన అపొస్తలుల (ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు) బోధన సారాంశం ఇది : " సంపూర్ణ క్రైస్తవ జీవితం కొరకు సున్నతి పొందడం మరియు మోషే ధర్మశాస్త్రానికి చెందిన ఆదేశాలన్నింటి ప్రకారం ఆచరించడం ఆవశ్యకం "

దీనినిబట్టి విస్పష్టమైన రీతిలో విదితమయ్యే విషయమేమిటంటే పౌలు పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేసినవారి అభ్యంతరం ఈ విధంగా ఉంది: " పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులను వ్యతిరేకిస్తున్నారు. ఆ విధంగా వ్యవహరించే హక్కు ఆయనకు లేదు. కనుక ఒకవేళ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు ఈ విషయంలో

**అథః సూచికలు**

**146.** ఎన్సైక్లోపేడియా బ్రిటానికా, పేజీ : 971, సంపుటి : 9, " Galatians, Epistel to the " అనే వ్యాసంలో.

పౌలుతో ఏకీభవించే పక్షంలో పౌలు అందుకు సంజాయిషీ ఇచ్చుకునేందుకై సవ్యమైన మార్గమేమిటనగా ఆయన స్వయంగా ఏదయినా పత్రికను (లేఖను) వ్రాయడానికి బదులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులచే వ్రాయించియుండాలి. ఆ పత్రికలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు పౌలుకు మద్దతు తెలుపుతున్నట్లుగా ప్రకటన ఉండాలి, లేదా ఒకవేళ పౌలు స్వయంగా పత్రికను వ్రాయదలుచుకున్నా అందులో ' ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులందరూ నాతో ఏకీభవిస్తున్నారు మరియు వారు యెరూషలేము కౌన్సిల్ లో అన్యజాతి ప్రజల కొరకు సున్నతి మొదలయినవి ఆవశ్యకం కావంటూ నిర్ణయాన్ని ప్రకటించియున్నారంటూ స్పష్టంగా ప్రకటించియుండాలి."

కానీ పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో ' నాతో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క అసలయిన శిష్యులు ఏకీభవించారు' అనే విషయాన్ని ద్యోతకపరచే ఒక్క వాక్యాన్ని సైతం వ్రాయలేదు. అందుకు విరుద్ధంగా ఆయన అందులో ఈ విధంగా ప్రకటించారు: " నాకు క్రైస్తవ ధర్మానికి గాను వ్యాఖ్యానాన్ని లేదా వివరణను అందజేసేందుకై ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల నుంచి జ్ఞానాన్ని ఆర్జించే లేదా వారి మద్దతును పొందే అవసరం ఎంతమాత్రం లేదు. ఇంకాచెప్పాలంటే నాకు నేరుగా దివ్యవాణి ద్వారా జ్ఞానం అందజేయబడుతుంది. " పౌలు ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" సహోదరులారా , నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచనప్రకారమైనది కాదని మీకు తెలియజెప్పుచున్నాను. మనుష్యుని వలన దానిని నేను పొందలేదు, నాకెవడును దాని బోధింపను లేదు గాని యేసుక్రీస్తు బయలుపరచుట వలననే అది నాకు లభించినది "**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 1 : 11 - 12 )

ఆ తర్వాత పౌలు పేతురును ' నిందించబడేందుకు యోగ్యుడు' మరియు బర్నబా ను ' కపటి ' గా సైతం నిర్ధారించేందుకు సైతం వెనుకాడలేదు. ( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 2 : 11 - 13 ) అలాగే ఆయన తనకు నేరుగా దేవుని తరపున దివ్యవాణి అందుతుందనే విషయాన్ని నిరూపించే విషయంపైనే తన దృష్టినంతటినీ కేంద్రీకరించారు.

దీనినిబట్టి స్పష్టంగా విదితమయిన విషయమేమిటంటే ఏ దశలోనయితే పౌలు గలతీయులకు పత్రికను వ్రాయసాగారో ఆ దశలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క



శిష్యులు ఆయనతో ఏకీభవించియుండలేదు. లేకుంటే ఆయన మొట్టమొదటే ' ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులందరూ నాతో ఏకీభవించియున్నారు' అని పేర్కొని సమస్త చర్చనూ ముగించియుండేవారు.

ఇక్కడ ఒక అభ్యంతరం ఈ విధంగా వ్యక్తమయ్యేందుకు అవకాశముంది: " చివరి కాలానికి చెందిన క్రైస్తవ పండితుల దృష్టిలో పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యెరూషలేము కౌన్సిల్ నిర్వహించబడడానికి ముందరి కాలానికి చెందినది.[147] ఆ కౌన్సిల్ కు ముందు ఈ విషయంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల దృక్పథం స్పష్టమవలేదు గనుక పౌలు తన పత్రికలో వారికి సంబంధించిన ఆధారాన్ని పేర్కొనలేదు "

కానీ మా దృష్టిలో ఈ అభిప్రాయం, అనగా ' పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యెరూషలేము కౌన్సిల్ కు ముందు వ్రాయబడినది' అనే అభిప్రాయం సరియైనది కాదు. ఎందుకంటే ఆ పత్రికలో ఒకచోట పౌలు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" అయితే కేఫా అంతియొకయ కు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని; "**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 2 : 11 )

ఇక్కడ పౌలు పేతురు అంతియొకయకు రావడం గురించి పేర్కొంటున్నారు. ఆ సంఘటన తప్పనిసరిగా యెరూషలేము కౌన్సిల్ నిర్వహించబడిన తర్వాత సంభవించినట్టిది. ఈ విషయం గురించి ఎన్సైక్లోపేడియా బ్రిటానికా లో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

" అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క 2 వ అధ్యాయపు 11 వ వాక్యంలో యెరూషలేము కౌన్సిల్ ఒడంబడిక తర్వాత కూడా పేతురు అన్యజనుల విషయంలో తన పాలసీ విషయంలో సందిగ్ధతను వ్యక్తపరిచారనే [148] వాస్తవాన్ని పౌలు స్పష్టపరిచారు "

దీనినిబట్టి విస్పష్టమైన రీతిలో విదితమవుతున్న విషయమేమిటంటే ఈ సంఘటన

**అథః సూచికలు**

**147.** ' హమారీ కుతుబె ముఖద్దసహ్ ', పేజీ : 373

యెరూషలేము కౌన్సిల్ నిర్వహించబడిన తర్వాత సంభవించింది. అలాగే పౌలు యొక్క జీవితచరిత్రను వ్రాసిన రచయితలుసైతం ఈ సంఘటన యెరూషలేము కౌన్సిల్ తర్వాతే సంభవించినదని నిర్ధారించారు. లూయీ వేంక్ మరియు జే. పీటర్సన్ స్మిత్ ఈ సంఘటనలను ఈ విధంగానే పేర్కొన్నారు. [149] అలాగే ఈ వాక్యం యొక్క వైఖరి స్పష్టమైన రీతిలో తెలియజేస్తున్నదేమిటంటే ఈ సంఘటన యెరూషలేము కౌన్సిల్ తర్వాత సంభవించింది. ఎందుకంటే పౌలు పేతురును నిందించబడేందుకు అర్హునిగా ఆయన పూర్వం తన ప్రస్తుత ఆచరణాశైలికి విరుద్ధమైన ప్రకటనను వెలువరించియున్న పక్షంలోనే గదా పేర్కొనగలిగేది. ఒకవేళ పేతురు పూర్వం అన్యజనులకు మోషే ధర్మశాస్త్ర ఆదేశాలను విడనాడేందుకు అనుమతి ఉందనే విషయాన్ని ఆమోదిస్తూ ప్రకటించియుండని పక్షంలో పౌలు ఆయనను అంత సులభంగా నిందించబడేందుకు అర్హునిగా ఎలా తీర్మానించగలరు? ఈ వాక్యానికి విస్పష్టమైన అర్థం ఇది : " పేతురు యెరూషలేము కౌన్సిల్ లో పౌలుకు మద్దతు పలకడం జరిగింది. కానీ ఇప్పుడు ఆయన పౌలును వ్యతిరేకిస్తున్నారు. అందుకే పౌలు ఆయనను నిందించదగిన వ్యక్తిగా నిర్ధారించారు. " కనుక తప్పనిసరిగా యెరూషలేము కౌన్సిల్ అంతియొకయ లో పేతురు రాకడకు ముందు సంభవించింది. పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో పేతురు అంతియొకయ లో అడుగుపెట్టడానికి సంబంధించి ప్రస్తావించడం జరిగింది. కనుక పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక కూడా యెరూషలేము కౌన్సిల్ తర్వాతే వ్రాయబడింది.

కనుక మా దృష్టిలో ప్రాచీన క్రైస్తవ పండితుల అభిప్రాయమే సరియైనది. దానిని జీ.టీ.

**అథః సూచికలు**

**148.** బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 642, సంపుటి : 17, ' పీటర్ ' ( Peter ) అనే వ్యాసం. గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా లోని వ్యాస రచయిత తర్వాత ' పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక ' యెరూషలేము కౌన్సిల్ తర్వాత వ్రాయబడింది' అనే విషయాన్ని ఖండించడం జరిగింది. ( పైన పేర్కొనబడిన ఆధారం )

**149.** ' హయాత్ ఒ ఖుతూతె పౌల్స్ ' , పేజీ : 88, లాహోర్ ప్రచురణ క్రీ.శ. 1952 మరియు Paul, His Life and Work by Waiter Won Loewcnich, Translated by Cordan E. Harris, London, 1960. P. 72



మేన్లీ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" పౌలు తన మూడవ సువార్త ప్రయాణం సందర్భంలో ఆ ప్రాంతానికి ( గలతియ ) చెందిన చర్చిలకు పత్రికను రోమాకు చెందిన ప్రజలకు 'రోమీయులకు వ్రాసిన పత్రిక' పేరుతో ఏ పత్రికనయితే వ్రాయడం జరిగిందో దాదాపుగా అదే సమయంలో వ్రాసినట్లుగా ముందుగా భావించబడేది. ఈ సంఘటన 'అపోస్తలుల కార్యములు' యొక్క 15 వ అధ్యాయంలో పేర్కొనబడిన సమావేశం తర్వాతి కాలానికి చెందినది. [150] "

## ఫలితాలు

పైన పేర్కొనబడిన చర్చ ద్వారా క్రింద పేర్కొనబడిన విషయాలు ఋజువవుతున్నాయి:

( 1 ) పౌలు నిజమైన రీతిలో క్రైస్తవ ధర్మాన్ని విశ్వసించారేమోనని భావించి ప్రారంభంలో బర్నబా మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఇతర శిష్యులు ధృవీకరించడం జరిగింది.

( 2 ) ఈ కారణంగానే సుదీర్ఘకాలం పాటు బర్నబా పౌలు కు సన్నిహితంగా మెలిగారు.

( 3 ) బర్నబా పౌలు నుంచి విడిపోవడానికి కారణం సైద్ధాంతిక విభేదమే.

( 4 ) యెరూషలేము కౌన్సిల్ లో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు అన్యజనుల కొరకు 'సున్నతి పొందడం' మొదలయిన ఆదేశాలను ఖచ్చితమైన రీతిలో రద్దుపరచలేదు. కేవలం అన్యజాతి ప్రజలు ఆ ఆదేశాల ప్రకారం ఆచరించకుండా సైతం క్రైస్తవ ధర్మంలోకి ప్రవేశించవచ్చునని వారు అనుమతించడం జరిగింది. అలాగే అది సంపూర్ణ క్రైస్తవ జీవితం వైపుకు మొదటి అడుగుగా పరిగణించబడింది.

( 5 ) కానీ పౌలు "తౌరాతుకు చెందిన ఆదేశాలన్నీ రద్దుపరచబడ్డాయి. అవి మన కొరకు శాపం వంటివి. వాటి నుంచి మనకు విముక్తి ప్రసాదించబడింది" అంటూ ( పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 3 : 13 ) " ఒకవేళ మీరు సున్నతి చేయించుకున్న పక్షంలో క్రీస్తు వల్ల మీకు ప్రయోజనమేమీ

**అథః సూచికలు**

**150.** ' హమారీ కుతుబె ముఖద్దసహ్ ', పేజీ : 373

కలుగదు ” ( పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 5 : 1 ) అంటూ, “ పేతురు మరియు బర్నబా లు అంతియొకయ లో ఆయనను వ్యతిరేకించారు ” ( పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 2 : 11 ) అంటూ ప్రచారం చేయనారంభించారు.

( 6 ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు ఆ విధంగా పౌలును వ్యతిరేకించడం వల్ల ఆయన అసలయిన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] శిష్యులను వ్యతిరేకిస్తున్నాడంటూ గొప్ప అలజడి చెలరేగింది. అందుకు సమాధానంగా పౌలు గలతీయుల పేర పత్రికను వ్రాయడం జరిగింది.

( 7 ) పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు తనతో ఏకీభవించారని పేర్కొనడానికి బదులు వారు తనను వ్యతిరేకించారని పేర్కొనడం జరిగింది. అలాగే క్రైస్తవ ధర్మానికి గారు వివరణను అందజేసేందుకై తనకు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల ద్వారా జ్ఞానాన్ని ఆర్జించవలసిన అవసరం ఏర్పడలేదని, తనకు నేరుగా దివ్యవాణి ద్వారా దేవుని తరఫున జ్ఞానం ప్రాప్తమవుతుందని నిరూపించడం పైనే పౌలు తన దృష్టిని కేంద్రీకరించడం జరిగింది. ( పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 1 : 11, 12)

( 8 ) ఈ పత్రిక ( పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక) యెరూషలేము కౌన్సిల్ తర్వాత వ్రాయబడింది. దీనినిబట్టి వెల్లడవుతున్న విషయమేమిటంటే యెరూషలేము కౌన్సిల్ సమయంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు పౌలుకు మద్దతు తెలిపినప్పటికీ ఇప్పుడు అది అంతరించింది. ఇప్పుడు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు పౌలుకు వ్యతిరేకులుగా మారిపోయారు. అందుకే పౌలు తనను వ్యతిరేకించేవారికి సమాధానం వ్రాస్తూ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు పూర్వం తనకు మద్దతు తెలిపిన విషయాన్ని తెలియజేయలేదు.

( 9 ) పౌలు వ్రాసిన పత్రికలన్నీ ఆ సంఘటన తర్వాతే వ్రాయబడ్డాయి. ( ఎందుకంటే జే.టీ. మేస్లీ అందజేసిన వివరణ ప్రకారం 'గలతీయులకు వ్రాసిన పత్రిక' చారిత్రక దృక్కోణం రీత్యా పౌలు వ్రాసిన మొట్టమొదటి పత్రిక ) అందుకే త్రిత్వం, దేవుని అస్తిత్వపు అంశ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మానవ శరీరంలో విలీనమవడం, దేవుని వాక్కు శరీరధారి కావడం, పాపపరిహారం మరియు తౌరాతు గ్రంథ ఆదేశాలు రద్దుపరచబడడం మొదలయిన ఏ విశ్వాసాలయితే ఆ పత్రికలలో



పేర్కొనబడ్డాయో అవన్నీ కేవలం పౌలు యొక్క వ్యక్తిగత సిద్ధాంతాలు మాత్రమే. వాటికి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల మద్దతు ప్రాప్తం కాలేదు.

## వియోగం తర్వాత

రండి. ఇప్పుడు మనం బర్నబా పౌలుతో అంతటి తీవ్రస్థాయిలో విభేదించి విడిపోయిన తర్వాత ఎక్కడికి వెళ్ళారో చూద్దాము. బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని ‘ అపొస్తలుల కార్యములు’ ద్వారా బర్నబా పౌలు నుంచి వేరయిపోయిన తర్వాత మార్కు అను మారుపేరు గల యోహానును వెంటబెట్టుకొని కుప్ర కు వెళ్ళినట్లుగా మాత్రమే తెలుస్తుంది. అయితే ఆ వాక్యం తర్వాత ‘అపొస్తలుల కార్యములు’ గ్రంథం ఆయనకు సంబంధించిన సమాచారమేదీ అందించదు. ఇతర క్రైస్తవ చరిత్ర గ్రంథాలు సైతం బర్నబా యొక్క తదుపరి జీవిత స్థితిగతుల గురించి ఏమీ తెలియజేవు. ఎన్‌సైక్లోపేడియా బ్రిటానికా యొక్క వ్యాసరచయిత ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ బర్నబా మార్కును వెంటబెట్టుకొని ఓడ ద్వారా కుప్రకు వెళ్ళిపోయారు, తద్వారా అక్కడ తన కార్యాన్ని కొనసాగించేందుకు. ఆ తర్వాత ఆయనకు సంబంధించిన సమాచారం విషయంలో చరిత్ర మబ్బుపట్టిన ఆకాశం వలె అస్పష్టమయిపోతుంది.[151] ”

ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే క్రైస్తవం యొక్క ప్రారంభ దశలో ఎంతో ముఖ్యుడయిన వ్యక్తిగా పరిగణించబడిన, తన జీవితమంతటినీ ధర్మప్రచారం కొరకు అంకితమొనరించిన బర్నబా కనీసం పౌలుతో విభేదించి విడిపోయిన తర్వాత పౌలు యొక్క శిష్యులచే ( లూకా మొదలయినవారిచే ) కొన్ని పంక్తులలోనయినా ప్రస్తావించబడేంత యోగ్యతను కూడా కలిగిలేరా?

దీనినిబట్టి బర్నబా పౌలు యొక్క వాస్తవికతను గుర్తించినట్లుగా తప్ప మరేమి ఫలితం వెలువడగలదు? పౌలు యొక్క వాస్తవికతను గుర్తించిన తర్వాత బర్నబా పౌలు క్రైస్తవ ధర్మం విషయంలో పాల్పడిన ప్రక్షిప్తాల గురించి ప్రజలకు తెలియజేసేందుకే శాయశక్తులా

---

**అథః సూచికలు**

**151.** ‘బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా’, పేజీ : 118, సంపుటి : 3, వ్యాసం : ‘ బర్నబా ’

కృషిచేసియుంటారు. ఆ కార్యకలాపాలు పౌలు యొక్క శిష్యులు తమ గ్రంథాలలో ప్రస్తావించదగినవిగా ఉండవనే విషయం సుస్పష్టం.

# బర్నబా సువార్త

బుద్ధిపరమైన ఈ ఫలితం మనం పదహారవ శతాబ్దంలో పోప్ స్కాటస్ - 5 కు చెందిన రహస్య గ్రంథాలయం నుంచి 'బర్నబా' చే వ్రాయబడిన సువార్త వెలువడడాన్ని గమనించినప్పుడు ఒక వాస్తవంగా రూపుదిద్దుకుంటుంది. ఆ సువార్త యొక్క మొదటి పేజీలోనే ఈ క్రిందివిధంగా వ్రాయబడియున్నది :

" ప్రియులారా ! మహోన్నతుడయిన మరియు విచిత్రుడయిన అల్లాహ్ ఈ ఆఖరి యుగంలో మనల్ని తన ప్రవక్త అయిన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ద్వారా ఒక మహోన్నత కారుణ్యంచే పరీక్షించాడు. ఏ బోధన మరియు వాక్యాలనయితే షైతాన్ ఎంతోమందిని మార్గభ్రష్టులను గావించేందుకై సాధనంగా చేసుకున్నాడో వాటి ద్వారా, దైవభీతిపరులమని తమ గురించి తాము ప్రకటించుకునేవారు తీవ్రస్థాయిలో అవిశ్వాసాన్ని ప్రచారం చేస్తున్నారు, ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను దేవుని కుమారునిగా పేర్కొంటున్నారు, దేని విషయంలోనయితే అల్లాహ్ శాశ్వతంగా ఆదేశించాడో ఆ 'సున్నతి' ని పొందడాన్ని నిరాకరిస్తున్నారు, ప్రతి అపవిత్ర మాంసాన్నీ ధర్మసమ్మతమయినదిగా పేర్కొంటున్నారు. వారిలోనే పౌలు సైతం చేరిపోయాడు. ఆయన గురించి నేను ఏమీ చెప్పజాలను. కానీ శోచనీయమైన విషయమేమిటంటే ఆయన కారణంగానే నేను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] సహచర్యంలో గడిపినప్పుడు విన్నటువంటి మరియు చూసినటువంటి సత్య విషయం గురించి వ్రాస్తున్నాను, తద్వారా మీరు ముక్తిని పొందాలని మరియు షైతాన్ మిమ్మల్ని మార్గభ్రష్టులుగా చేయరాదని........ మరియు మీరు అల్లాహ్ దృష్టిలో నశించిపోరాదని.... ఈ కారణంగా మీరు ఏ వ్యక్తయితే మీకు ఏదయినా క్రొత్త బోధనకు, నేను వ్రాసిన విషయాలకు విరుద్ధమైన విషయాలను ప్రచారం చేస్తాడో, వాని నుంచి రక్షించబడండి, తద్వారా మీరు శాశ్వత ముక్తిని పొందేందుకు "

( బర్నబా సువార్త, 1 : 2 వ వాక్యం నుంచి 9 వ వాక్యం వరకు )

సుదీర్ఘకాలం పాటు ఏ సువార్తనయితే దాచేందుకు మరియు మటుమాయం చేసేందుకై ప్రయత్నాలు జరిగాయో ఆ 'బర్నబా సువార్త ' ఇదే. ఈ సువార్త విషయంలో క్రీస్తుశకం ఐదవ



శతాబ్దంలో ( అనగా ఆఖరి దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) రాకడకు కొన్ని వందల సంవత్సరాల క్రితం ) పోప్ జీలాషియుస్ - 1 ' బర్నబా సువార్త ' ను అధ్యయనం చేసే వ్యక్తి నేరస్తునిగా పరిగణించబడతాడు' [152] అనే ఆదేశాన్ని జారీ చేశాడు. అయితే నేడు ' బర్నబా సువార్తను ఎవరో ముస్లిం వ్రాసియుంటారు [153] ' అని పేర్కొనడం జరుగుతోంది !!!

దాని తర్వాత కూడా ఎటువంటి సందేహానికీ ఆస్కారం లేని విషయమేమిటంటే ప్రస్తుతం ఉనికిలో ఉన్న క్రైస్తవ మతం పూర్తిగా పౌలు యొక్క సిద్ధాంతాల సముచ్ఛయమే తప్ప మరేమీ కాదు. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు మరియు ఆయన శిష్యులకు దానితో ఎటువంటి సంబంధమూ లేదు. ఫబిఅయ్యి హదీసింబ'దహూ యు'మినూన్ ?

# పౌలు మరియు పేతురు

బర్నబా తో పౌలు కలిగియుండిన సంబంధాల గురించి తెలుసుకున్న తర్వాత ఇప్పుడు మనం పేతురుతో పౌలు ఎటువంటి సంబంధాన్ని కలిగియున్నారో మరియు పేతురు పౌలు యొక్క సిద్ధాంతాలకు మద్దతు తెలిపారా? లేక వ్యతిరేకించారా? అనే విషయాలను పరిశీలిద్దాము.

పేతురు ఎంతో గొప్ప ప్రాముఖ్యతను ఎందుకు కలిగియుంటారంటే ఆయనను కేథొలిక్ చర్చి నిత్యం చర్చి నాయకునిగా అంగీకరిస్తుంది. ఆయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)]

**అథః సూచికలు**

**152.** చూడండి : 'బ్రిటానికా ఎన్సైక్లోపేడియా', పేజీ : 262, సంపుటి : 3, వ్యాసం : ' బర్నబా ', ' ఛాంబర్స్ ఎన్సైక్లోపేడియా ', పేజీ : 197, సంపుటి : 6, డాక్టర్ ఖలీల్ సఆదత్ మిస్రీ మసీహీ చే రచించబడిన 'జీలాషియుస్ మరియు బర్నబా సువార్త యొక్క పీఠిక ' అనే వ్యాసం.

**153.** పాఠకులచే చదవబడుతున్న ' సత్య ప్రకటన ' యొక్క మూడవ సంపుటిలో ఒకచోట పేర్కొనబడిన సుదీర్ఘమైన అథఃసూచికలో మేము బర్నబా సువార్త గురించి విపులమయిన పరిచయాన్ని అందజేశాము. అలాగే దాని వాస్తవికత విషయంలో పరిశోధన సైతం అందజేయబడింది. అవసరమేర్పడితే దానిని సైతం అధ్యయనం చేయగలరు.

యొక్క శిష్యులందరిలోకెల్లా అత్యున్నత స్థాయిని కలిగియున్నారు.

( 1 ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల ( అపొస్తలుల ) ఘనకార్యాలకు సంబంధించిన విపులమయిన వివరాలను అందజేసే ‘ అపొస్తలుల కార్యములు’ పదిహేనవ అధ్యాయం వరకు పేతురు యొక్క కార్యకలాపాలన్నింటి గురించి విపులమయిన వివరణను అందజేస్తుంది. ఆ కాలమంతటిలో పేతురు మరియు పౌలు ఏకాభిప్రాయం గలవారిగా గోచరిస్తారు. కానీ ఎంతో విచిత్రమైన విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల ఘనకార్యాల గురించి తెలియజేయడమే ప్రధాన లక్ష్యంగా వ్రాయబడినటువంటి ‘ అపొస్తలుల కార్యములు’ గ్రంథం పదిహేనవ అధ్యాయం తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల నాయకుడయిన పేతురు యొక్క స్థితిగతుల గురించి మరింతగా ప్రస్తావించకుండా ఒక్కసారిగా మౌనం వహిస్తుంది. అందులో ఆఖరి అధ్యాయం ( 28 వ అధ్యాయం ) వరకు పేతురు యొక్క పేరు ఎక్కడా కనిపించదు. జేమ్స్ మెక్‌కనన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ యెరూషలేము సమావేశం తర్వాత పేతురు ‘ అపొస్తలుల కార్యములు’ లో పేర్కొనబడిన సంఘటనల నుంచి మాయమయిపోతారు. [154] ”

బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా లో ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

“ ‘అపొస్తలుల కార్యములు’ లో పేతురుకు సంబంధించిన ఆఖరి ప్రస్తావన యెరూషలేము కౌన్సిల్ కు సంబంధించినట్టిదే. అందులో ఆయన అన్యజనుల విషయంలో ఎంతో విశాల దృక్పథంతో కూడిన పాలసీని స్వీకరించారు.[155] ”

స్వాభావికంగా ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులందరిలోకెల్లా ఉత్తమునిగా పరిగణించబడిన పేతురు వంటి వ్యక్తి, ‘అపొస్తలుల

అథః సూచికలు

**154.** From Christ to Constantine, P . 116

**155.** బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 642, సంపుటి : 17, ‘ పీటర్ ’ ( Peter ) అనే వ్యాసం.



కార్యములు’ గ్రంథంలో పదిహేనవ అధ్యాయం ముందు వరకు ఎవరి ప్రస్తావన అయితే లేకుండా ఏ పేజీ వ్రాయబడలేదో ఆ వ్యక్తి, అనగా పేతురు ఆ తర్వాత ఎక్కడా ప్రస్తావించబడనంతగా అకస్మాత్తుగా ప్రాముఖ్యత లేని వ్యక్తిగా ఎలా మారిపోతారు?

ఈ ప్రశ్నకు సమాధానం సైతం మనకు ‘ అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక ’ యొక్క క్రింద పేర్కొనబడిన, ఇంతకుముందే మాటిమాటికీ పేర్కొనబడిన విషయం ద్వారా లభిస్తుంది. పౌలు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**“ అయితే కేఫా ( ఇది పేతురు యొక్క మరియొక పేరు ) అంతియొకయ కు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని; ”**

( అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక, 2 : 11 )

ఇంతకుముందే పేర్కొనబడినవిధంగా ఈ సంఘటన యెరూషలేము కౌన్సిల్ నిర్వహించబడిన వెనువెంటనే సంభవించినది. ( పాఠకులచే చదవబడుతున్న ఈ పీఠిక యొక్క 180 వ పేజీ మరియు 181 వ పేజీలను అధ్యయనం చేయగలరు ) దీనినిబట్టి “ యెరూషలేము కౌన్సిల్ వరకు పేతురు పౌలును ఎంతమాత్రం వ్యతిరేకించని కారణంగా పౌలు యొక్క శిష్యుడయిన లూకా తన ‘ అపొస్తలుల కార్యములు’ గ్రంథంలో ఆయనకు సంబంధించిన నాటి స్థితిగతుల గురించి విపులంగా పేర్కొనసాగారు. కానీ ఆ కౌన్సిల్ తర్వాత పేతురు అంతియొకయ కు వెళ్ళి అక్కడ పౌలు యొక్క స్వయంకల్పిత సిద్ధాంతాల కారణంగా ఆయనతో విభేదించిన కారణంగా లూకా ఇక పేతురుకు సంబంధించిన స్థితిగతుల గురించి ‘ అపొస్తలుల కార్యములు’ లో వ్రాయడాన్ని నిలిపివేయడం జరిగింది ” అనే విషయం స్పష్టమైన రీతిలో నిరూపితమవడం లేదా?

( 2 ) ఈ ఋజువుల వెలుగులో విశ్వసనీయంగా అనిపించే విషయమేమిటంటే అంతియొకయ లో పౌలుతో విభేదించిన తర్వాత పేతురు కూడా బర్నబా వలెనె పౌలు నుంచి వేరయిపోయారు. ఆయన కూడా పౌలు కు వేరుగా ఒక సంఘాన్ని స్థాపించడం జరిగింది, తద్వారా క్రైస్తవ ధర్మానికి చెందిన సరియైన విశ్వాసాల ప్రచారం చేసేందుకు. ఈ విషయానికి పౌలు వ్రాసిన మరొక విషయం ద్వారా మద్దతు లభిస్తుంది. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో ఒకచోట పౌలు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె యింటివారి వలన నాకు తెలియవచ్చెను. మీలో ఒకడు - నేను పౌలువాడను, ఒకడు - నేను అపొల్లో వాడను, మరియొకడు - నేను కాఫావాడను, ఇంకొకడు - నేను క్రీస్తువాడనని చెప్పుకొనిచున్నారని నా తాత్పర్యము "**

( అపోస్తలుడైన పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక, 1 : 12 )

దీనినిబట్టి స్పష్టమైన రీతిలో విదితమవుతున్న విషయమేమిటంటే ఆ సమయంలో కేఫా (పేతురు) తన ప్రత్యేక సంఘాన్ని స్థాపించడం జరిగింది. అది పౌలు యొక్క సంఘానికి భిన్నంగా ఉండినది. అలాగే ఆ రెండు సంఘాల మధ్య కలహాలు కొనసాగుతుండేవి. బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా యొకశ్కీ వ్యాస రచయిత సైతం పైన పేర్కొనబడిన వాక్యాల పర్యవసానాన్ని ఇదేవిధంగా గ్రహిస్తూ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" 'అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక ' యొక్క 1 వ అధ్యాయపు 12 వ వాక్యం కొరింథులో కేఫా ( పేతురు ) కు చెందిన ఒక సంఘం ఏర్పడిన [156] విషయాన్ని వెల్లడిస్తుంది. "

యెరూషలేము కౌన్సిల్ తర్వాత పేతురుకు సంబంధించి కేవలం ఈ ప్రస్తావన మాత్రమే లభిస్తుంది. విస్పష్టమైన విషయమేమిటంటే దీని వెలుగులో పేతురు అసలయిన క్రైస్తవ ధర్మాన్ని పౌలు యొక్క ప్రక్షిప్తాల నుంచి రక్షించేందుకై ఎంతగా ప్రయత్నించారనే విషయాన్ని అంచనా వేయడం కష్టమేమీ కాదు. కానీ శోచనీయమైన విషయమేమిటంటే ప్రస్తుతం మన వద్ద ఆ కాలానికి సంబంధించిన చరిత్ర యొక్క సమాచారం ఎంతగా ఉన్నదో అదంతా పౌలు యొక్క విశ్వసనీయులచే వ్రాయబడినట్టిది. కనుక ఆ తర్వాత పేతురు ఎక్కడికి వెళ్ళిపోయారో, ఎటువంటి ఘనకార్యాలను నిర్వహించారో మనకు తెలియబడదు.

---

అథః సూచికలు

**156.** బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 642, సంపుటి : 17, ' పీటర్ ' ( Peter ) అనే వ్యాసం.



కొంతమంది ఈ విధంగా పేర్కొంటారు : " ఆయన ఆసియా ఉపఖండానికి చెందిన ప్రాంతాలలో నివశించారు. ఆయన ఎక్కువగా బబులోను ప్రాంతాలలో నివసించారు. " ఇక ఆర్యానూస్, క్లెమంట్ అస్కందరీ మరియు టర్టూలీన్ మొదలయినవారు ఆయన రోములో గడిపారని పేర్కొంటారు. ఆరిజన్, యూసీబీస్ మరియు జేరూమ్ లు ఆయన అంతియొకయ లోనే గడిపారని అభిప్రాయపడ్డారు. పేతురు మరణానికి సంబంధించిన సమాచారం సైతం మనకు విశ్వసనీయమైన రీతిలో తెలియబడదు. ఆయనను నీరో రాజు హతమార్చివేశాడని టర్టూలిన్ పేర్కొంటారు. ఆరిజన్ ఆయనను వెల్లకిలా తిప్పి శిలువ వేయడం జరిగిందని పేర్కొంటారు.

( బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 642, 643, సంపుటి : 17,

' పీటర్ ' (పేతురు) అనే వ్యాసం)

# పేతురు వ్రాసిన పత్రికలు

ఇక్కడ ఒక సందేహం తలెత్తేందుకు అవకాశముంది. అదేమిటనగా బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలో పేతురు వ్రాసిన రెండు పత్రికలు ఉన్నాయి. ఆ పత్రికలలో పేతురు దాదాపుగా పౌలు యొక్క సిద్ధాంతాలనే పేర్కొన్నారు. ఇంకాచెప్పాలంటే రెండవ పత్రికలోనయితే క్రింద పేర్కొనబడిన విధంగా సైతం ఆయన పేర్కొన్నారు:

**" ఆలాగు మన ప్రియ సహోదరుడైన పౌలు కూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు "**

( పేతురు వ్రాసిన రెండవ పత్రిక, 3 : 152 )

దీనినిబట్టి పౌలు మరియు పేతురు మధ్య ఎటువంటి విభేదమూ లేదని తెలుస్తుంది.

ఈ సందేహానికి సమాధానమేమిటంటే ఈ రెండు పత్రికలు పేతురు వైపుకు ఆపాదించబడడం సరికాదని స్వయంగా క్రైస్తవ పరిశోధకులే అభిప్రాయపడియున్నారు. అవి 'పేతురు' అనే పేరును కలిగియున్న మరొక వ్యక్తిచే వ్రాయబడిన పత్రికలు అయి ఉండవచ్చు లేదా ఏ వ్యక్తయినా మోసానికి పాల్పడుతూ ఆ పత్రికలను పేతురు వైపుకు ఆపాదించియుండవచ్చు. ' పేతురు వ్రాసిన మొదటి పత్రిక' విషయానికొస్తే దాని గురించి బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా యొక్క వ్యాస రచయిత

క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఈ పత్రికలో పేర్కొనబడిన ఎన్నో అంశాలు పేతురు మరణం తర్వాతి చరిత్రకు సంబంధించినవనే విషయాన్ని ఎందరో విమర్శకులు నిరూపించియున్నారు. ఉదాహరణకు (అ) ఈ పత్రిక యొక్క 1 : 6, 2 : 12, 14 : 12 వ వాక్యం నుంచి 19 వ వాక్యం వరకు మరియు 5 : 9 లో కష్టాలు మరియు పరీక్షలకు సంబంధించిన ప్రస్తావన ఉన్నది. దానినిబట్టి ఆ కాలంలో క్రైస్తవులు ఒక భయంకరమైన పరీక్షను ఎదుర్కొంటున్నారని, వారు నిందలను, అప్రతిష్ఠను సహించవలసి వస్తున్నదనే విషయం విదితమవుతుంది............ ఈ పరిస్థితులన్నీ పలీనీ టరాజాన్ పేర వ్రాసిన లేఖలో పేర్కొన్న పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయి. కనుక ఈ ఆధారం వెలుగులో 'పేతురు వ్రాసిన మొదటి పత్రిక ఆ కాలానికే చెందినదిగా మరియు పేతురు మరణించిన ఎంతో కాలం తర్వాత వ్రాయబడినదిగా పేర్కొనబడినది. "

ఆ తర్వాత బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా యొక్క వ్యాసరచయిత ఈ పత్రిక పేతురు వ్రాసినది కాదనే [157] విషయానికి గాను మరిన్ని ఆధారాలను పేర్కొన్నారు.

ఇక రెండవ 'పేతురు వ్రాసిన రెండవ పత్రిక' గా పిలువబడే రెండవ పత్రిక విషయానికొస్తే దాని పరిస్థితి మొదటి పత్రిక కంటే సున్నితమైనది. దాని స్థితి గురించి తెలియజేస్తూ బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా యొక్క వ్యాస రచయిత ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఏవిధంగానయితే పేతురు వ్రాసిన మొదటి పత్రికకు కేథొలిక్ పత్రికలలో అన్నింటికంటే మొదటి బైబిల్ యొక్క జాబితాలో స్థానం కల్పించబడిందో అదేవిధంగా ఈ రెండవ పత్రికకు అన్నింటికంటే ఆఖరున స్థానం కల్పించబడింది. అలెగ్జాండ్రియా లో అది మూడవ శతాబ్దంలోగా అంగీకరించబడింది. అక్కడి నుంచి కాన్‌స్టంటైన్ కు చెందిన చర్చి యొక్క ఆమోదిత జాబితాలో అది చేర్చబడింది. కానీ రోములో అది నాల్గవ శతాబ్దానికి ముందు ఆమోదించబడలేదు. అలాగే

అధః సూచికలు

**157.** బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 646, సంపుటి : 17, " Peter First Epistle of " అనే వ్యాసం.



సూరియా కు చెందిన చర్చి అయితే దానిని ఆరవ శతాబ్దంలో స్వీకరించింది "

'పేతురు వ్రాసిన రెండవ పత్రిక' గా పేర్కొనబడే పత్రిక యొక్క వాస్తవికత విషయంలో క్రింద పేర్కొనబడిన అభ్యంతరాల కారణంగా సర్వసాధారణంగా..... 'ఈ పత్రికను రచించినది పేతురు' అనే ప్రకటన అసత్యమయినదిగా భావించబడింది.

( 1 ) ఈ పత్రికను పేతురు యొక్క రచనగా పేర్కొన్న మొదటి వ్యక్తి 'ఆరిజన్'. అయితే ఆయనే స్వయంగా దాని వాస్తవికత విషయం వివాదాస్పదమయినదని అంగీకరించారు.

( 2 ) ఈ పత్రిక యొక్క శైలి, భాష మరియు భావన పేతురు వ్రాసిన మొదటి పత్రికకు మాత్రమే కాకుండా సమస్త క్రొత్తనిబంధన గ్రంథానికీ భిన్నంగా ఉన్నాయి.

( 3 ) " అనైతికత " మరియు " అసత్య బోధన " కు సంబంధించి ఏయే ఆధారాలయితే ఈ పత్రికలో పేర్కొనబడ్డాయో అపొస్తలుడైన పేతురు తర్వాతి కాలానికి చెందిన చరిత్రకు సంబంధించినవిగా అనిపిస్తున్నాయి.

( 4 ) యూదా యొక్క చేరిక ఈ పత్రిక పేతురు యొక్క రచన అనే విషయాన్ని మరింత సందేహాస్పదమైనదిగా మార్చివేస్తున్నది.

( 5 ) ఈ పత్రిక యొక్క 16 : 3 లో పౌలు యొక్క పత్రికలను దివ్యమైనవిగా ఆమోదయోగ్యమైనవిగా పేర్కొనబడ్డాయి. దీనినిబట్టి కూడా ఈ పత్రిక క్రీస్తుశకం రెండవ శతాబ్దానికి ముందు వ్రాయబడినది కాదనే విషయం విదితమవుతున్నది............ బహుశ్యా ఈ పత్రిక ఈజిప్టులో వ్రాయబడి అక్కడే మొట్టమొదటిసారి వెలుగులోకి వచ్చియుండవచ్చు. డేన్‌మీన్ అభిప్రాయం ప్రకారం బహుశా ఇది ఆసియా ఉపఖండంలో వ్రాయబడియుండవచ్చు. [158]

అధః సూచికలు

**158.** బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 647, సంపుటి : 17, " Peter First Epistle of " అనే వ్యాసం. మెక్ కనన్ కూడా ఈ పత్రికలు సందేహాస్పదమైనవని పేర్కొన్నారు.

From Christ to Constantine, P. 116

ఈ విషయం ద్వారా స్పష్టంగా బోధపడుతున్నదేమిటంటే స్వయంగా క్రైస్తవ పరిశోధకులు 'ఈ పత్రిక పేతురు యొక్క రచన ' అనే విషయాన్ని అంగీకరించలేదు. కనుక ఈ పత్రికల ఆధారంగా ' పేతురు పౌలుతో ఏకీభవించారు మరియు వారిరువురి మధ్య ఎటువంటి సైద్ధాంతిక విభేదమూ ఏర్పడలేదు ' అని పేర్కొనడం సముచితం కాదు.

## యాకోబు మరియు పౌలు

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కాలంలో ముగ్గురు వ్యక్తులు ' పేతురు' అనే పేరును కలిగియుండేవారు :

( 1 ) అల్ఫయి కుమారుడయిన యాకోబు. ఈయనను ' చిన్న యాకోబు' అని కూడా పిలుస్తారు. ఆయన గురించిన ప్రస్తావన కేవలం శిష్యుల జాబితాలో ఉన్నది. ( మత్తయి సువార్త, 10 : 4 ) లేదా శిలువ చుట్టూ చేరిన స్త్రీలతో పాటు ప్రస్తావించబడింది. అక్కడ కేవలం ఆయన పేరు మాత్రమే ప్రస్తావించబడింది. ( మార్కు సువార్త, 15 : 40 ) ఇవి తప్ప బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలో మరెక్కడా ఆయనకు సంబంధించిన స్థితిగతుల ప్రస్తావన లేదు.

( 2 ) జెబెదయి కుమారుడయిన యాకోబు. ఈయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్కశిష్యుడయిన యోహాను సోదరుడు. ( మత్తయి సువార్త, 10 : 2 ) అయితే ఆయనను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆకాశాలపైకి దివ్యారోహణం గావించిన కొన్నాళ్ళకే హేరోదు రాజు కత్తితో హతమార్చాడు. ( అపొస్తలుల కార్యములు, 12 : 2 ). కనుక ఆయనకు తన జీవితకాలంలో పౌలుతో ఎక్కువగా గడిపే అవకాశం ఏర్పడలేదు. ఈయన యెరూషలేము కౌన్సిల్ కు ముందే పరమపదించారు.

( 3 ) వడ్రంగి అయిన యోసేపు కుమారుడయిన యాకోబు. బైబిల్ లో ఈయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క సోదరునిగా పేర్కొనబడ్డారు. ( మత్తయి సువార్త, 13 : 55 ) సువార్తల ద్వారానే విదితమయ్యే విషయమేమిటంటే ఈయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క జీవితకాలంలో ఆయనను విశ్వసించలేదు. ( చూడండి : మార్కు సువార్త, 3 : 21, యోహాను సువార్త, 7 : 5 ) ఆయన చివరి సమయంలో విశ్వసించారు లేదా పౌలు ఉవాచ ప్రకారం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క రెండవ జీవితం ( Resurrection ) సందర్భంలో



ఆయనకు కనిపించారు. ( 1 - కొరింథీయులకు, 15 : 7 ) మరియు ' అపొస్తలుల కార్యములు' యొక్క శైలి ద్వారా విదితమయ్యే విషయమేమిటంటే ఆయనను యెరూషలేము చర్చి అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఆ కారణంగానే యెరూషలేము కౌన్సిల్‌కు ఆయనే అధ్యక్షత వహించారు. ( అపొస్తలుల కార్యములు, 15 : 19 ). యెరూషలేము కౌన్సిల్ లో ఆయనే “ అన్యజనుల కొరకు క్రైస్తవ ధర్మంలోకి ప్రవేశించేందుకై 'సున్నతిని పొందడం' మొదలయినవాటిని షరతులుగా విధించరాదు'' అనే నిర్ణయాన్ని వెలువరించినప్పటికీ ఆయన యొక్క ఆ ప్రకటన కేవలం తాత్కాలికమైనదేననే విషయంలో దాదాపుగా క్రైస్తవ పండితులందరూ ఏకీభవించారు. ఎందుకంటే వాస్తవానికి ఆయన తౌరాతు గ్రంథ ఆదేశాల ప్రకారం తప్పనిసరిగా ఆచరించవలసిందేననే అభిప్రాయాన్ని ఖచ్చితంగా కలిగియుండేవారు. మిస్టర్ జేమ్స్ మెక్ కనన్ యెరూషలేము కౌన్సిల్ స్థితిగతుల గురించి తెలియజేస్తూ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ధర్మానికి చెందిన మౌలికవాదులు ఆ సమయంలో విశాల దృక్పథంతో గైకొనబడిన ఆ పాలసీకి మద్దతు పలికినప్పటికీ దాని పట్ల వారు ఎంతమాత్రం సంతృప్తి చెందలేదు. చివరకు 'సున్నతి పొందడం' అనే ఆచరణకు సంబంధించి డిమాండ్ చేయలేకపోయినప్పటికీ యూదు క్రైస్తవులు మరియు అన్యజనుల స్వేచ్ఛాయుత కలయికల మార్గంలో ఆంక్షలను కొనసాగించాలని యాకోబు కోరుకునేవారు........... దాని ప్రభావాలు ఎంతగా ఏర్పడ్డాయంటే పేతురు, చివరకు బర్నబా కూడా.... ' అన్యజనులతో కలిసి భుజించే ” ఆచరణకు దూరంగా ఉన్నారు. [159] ”

అలాగే మరొక సందర్భంలో యాకోబు గురించి ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ యూసీఫస్ యొక్క సంక్షిప్త నోట్ మరియు హీజేసీస్ యొక్క సుదీర్ఘ ప్రస్తావన ద్వారా స్పష్టమవుతున్న విషయమేమిటంటే యాకోబు యొక్క పటిష్ఠమైన మరియు స్థిరమైన నడవడిక మరియు తౌరాతు విషయంలో ఆంక్షలు యూదుల హృదయాలను గెలుచుకున్నాయి. [160] ”

**అథః సూచికలు**

**159**. From Christ to Constantine, P. 95

**160**. Ibid P. 119

అయితే ఆసక్తికరమైన విషయమేమిటంటే యెరూషలేము కౌన్సిల్ తర్వాత ‘ అపోస్తలుల కార్యములు’ గ్రంథంలో యాకోబుకు సంబంధించిన ప్రస్తావన కేవలం ఒక్కచోట మాత్రమే ఉన్నది. అక్కడ కూడా యాకోబు పౌలుకు తౌరాతు గ్రంథానికి వ్యతిరేకంగా వ్యవహరించినందుకు పరిహారం చెల్లించవలసిందిగా మరియు తౌరాతు ప్రకారం ఆచరించవలసిందిగా ఉపదేశించడం జరిగింది.

( ‘అపోస్తలుల కార్యములు’, 21 : 17 వ వాక్యం నుంచి 26 వ వాక్యం వరకు )

దీనినిబట్టి కనీసం స్పష్టంగా నిరూపితమవుతున్న విషయమేమిటంటే పౌలు ఆ తర్వాత స్వీకరించిన సిద్ధాంతాలతో యాకోబు ఏకీభవించలేదు. ఇక యాకోబు వైపుకు ఆపాదించబడిన పత్రిక విషయానికొస్తే దాని గురించి జేమ్స్ మెక్ కనన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఆ పత్రికకు సంబంధించిన ఆధారాల బరువు దాని రచయిత యాకోబు [161] అనే విషయానికి మద్దతు పలకడం లేదు. ”

## యోహాను మరియు పౌలు

పేతురు మరియు బర్నబా ల తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో అత్యున్నత స్థాయిని జెబెదయి కుమారుడయిన యోహాను. మెక్ కనన్ ఉవాచ ప్రకారం ఆయన చర్చి యొక్క మూడు మూలస్తంభాలలో ఒకటిగా పరిగణించబడేవారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే పేతురు మరియు బర్నబా వలె యోహాను సైతం యెరూషలేము కౌన్సిల్ తర్వాత ‘అపోస్తలుల కార్యములు’ గ్రంథం లో నుంచి అకస్మాత్తుగా మాయమయిపోతారు. ఆ తర్వాత ఆయనకు సంబంధించిన స్థితిగతులు సైతం ఏమీ తెలియవు. జేమ్స్ మెక్కనన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ పేతురు వలె యోహాను సైతం యెరూషలేము కౌన్సిల్ తర్వాత ‘ అపోస్తలుల కార్యములు’ లోని సంఘటనల నుంచి మాయమయిపోతారు. వాస్తవానికి ఆయన ఆ కౌన్సిల్ నిర్వహించబడుతున్న సమయంలో చర్చి యొక్క మూడు మూలస్తంభాలలో ఒకటిగా పరిగణించబడ్డారు.......

అథః సూచికలు

**161**. Ibid, P. 120



యెరూషలేమును విడచిపెట్టి ఆయన తన ధర్మప్రచార కార్యాన్ని ఎక్కడ నిర్వహించారనే విషయం మనకు తెలియదు. [162] ”

దీనినిబట్టి కూడా విస్పష్టమైన రీతిలో అంచనా వేయదగిన విషయమేమిటంటే యెరూషలేము కౌన్సిల్ తర్వాత పేతురు మరియు బర్నబా లు పౌలు పట్ల నిరసన కలిగి ఆయన నుంచి వేరయిపోయినప్పుడు, అదే సమయంలో యోహాను సైతం పౌలు నుంచి వేరయిపోవడం జరిగింది. యోహాను సైతం క్రైస్తవ ధర్మం యొక్క నిజమైన బోధనలను ప్రచారం చేయాలని ప్రయత్నించియుండవచ్చు. అందుకే పౌలు యొక్క శిష్యులు యెరూషలేము కౌన్సిల్ తర్వాత ఆయనను తమ పుస్తకాలలో ప్రస్తావించదగినవారుగా ఎంచలేదు.

ఇక యోహాను సువార్త మరియు బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలో ‘యోహాను వ్రాసిన పత్రిక’ పేరుతో ఉన్న మూడు పత్రికల విషయానికొస్తే ఇంతకుముందే వాటిని రచించినది జెబెదయి కుమారుడయిన యోహాను కాదని, జ్యేష్ఠుడయిన యోహాను [163] అనే విషయంలో స్వయంగా ఆఖరి కాలానికి చెందిన క్రైస్తవ పండితులందరూ దాదాపుగా ఏకీభవించియున్నారనే విషయాన్ని విపులంగా నిరూపించియున్నాము.

## ఏసు ( దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) ) యొక్క ఇతర శిష్యులు

ఇప్పటివరకూ పేర్కొన్నది ‘అపోస్తలుల కార్యములు’ లో లేదా బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని ఇతర పుస్తకాలలో పేర్కొనబడిన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల గురించి. వారు కాకుండా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఇతర శిష్యుల

అథః సూచికలు

**162**. Ibid, P. 118

**163.** వివరాల కొరకు పాఠకులచే చదవబడుతున్న ఈ పీఠిక యొక్క 127 వ పేజీని అధ్యయనం చేయగలరు.

విషయానికొస్తే వారి స్థితిగతులు వారి కంటే గుప్తంగా ఉన్నాయి. అసలు వారు పౌలును కలుసుకున్నారో లేదో కూడా తెలియబడదు, నిరూపించబడదు. జేమ్స్ మెక్ కనన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులలో ఇతర శిష్యులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] నిష్క్రమణ తర్వాత ఏం చేశారనే విషయానికి సంబంధించి విశ్వసనీయమైన ఏ విషయాన్నీ మనం పేర్కొనజాలము........ వారికి సంబంధించిన ఉల్లేఖనాలు పలువురి విషయంలో గాల్ నుంచి ఇండియా వరకు పలు ప్రాంతాలను సూచిస్తాయి...... యూసీబీస్ ( 3 / 1 ) ఈ విధంగా పేర్కొన్నారు: ‘ తోమా పర్షియాకు వెళ్ళిపోయారు. ఆ కాలంలో పర్షియాలో భారతదేశానికి చెందిన కొంచెం ఉత్తర భాగం సైతం చేరియున్నది. కానీ తోమా కార్యములకు సంబంధించిన ఉల్లేఖనం ప్రకారం చెప్పవలసివస్తే ఆయన ఈజిప్టు మరియు హిందూమహాసముద్ర మార్గం ద్వారా నేరుగా భారతదేశానికి వెళ్ళారు. ( 365 ఫ ), అదేవిధంగా బర్తొలొమయి కూడా భారతదేశానికి వెళ్ళిపోయారు ( బర్తొలొమయి కార్యములు). ఇక అంద్రెయ స్కాయిషియా కు వెళ్ళిపోయారు. అది నల్లసముద్రానికి ఉత్తరభాగాన ఉన్నది. తద్దయియను మారుపేరు గల లెబ్బయి ఒడిషాలో నివాసమేర్పరచుకున్నారు. అక్కడి రాజు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు లేఖలు వ్రాయడమూ జరిగింది. అక్కడ ఆయన ఆ రాజుచే పరిపాలించబడే ప్రజలలో ఎంతోమందిని క్రైస్తవ మతానుయాయులుగా మార్చారు ”

ఆ తర్వాత ఫిలిప్పు మొదలయినవారి గురించి సైతం ఇదేవిధంగా ఉల్లేఖనాలను పొందుపరచిన తర్వాత పండితుడయిన రచయిత ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఇవన్నీ కేవలం కట్టుకథలేనని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తోమా మరియు బర్తొలొమయి కు భారతదేశానికి వెళ్ళే అవకాశం లభించియుండవచ్చు. కానీ భారతదేశంలోని ఏదయినా ప్రత్యేక ప్రాంతాన్ని ఈ విషయంలో నిర్ణయించడమనేది సందేహాస్పదమైనది. [164] ,,

**అథః సూచికలు**

**164**. From Christ to Constantine, P. 121



# ఫలితాలు

ఇప్పటివరకు మేము ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యుల స్థితిగతులకు సంబంధించి ఏ పరిశోధననయితే పొందుపరిచామో దాని ద్వారా విస్పష్టమైన రీతిలో విదితమయ్యే విషయం క్రింద పేర్కొనబడింది :

( 1 ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులలో ఇద్దరయితే యెరూషలేము కౌన్సిల్ నిర్వహించబడడానికి ముందే మరణించారు. అనగా వారిలో ఒకరు జెబెదయి కుమారుడయిన యాకోబు ( అపొస్తలుల కార్యములు, 12 : 2 ), మరొకరు ఇస్కరియోతు యూదా (అపొస్తలుల కార్యములు, 1 : 18 )

( 2 ) ఇక ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆకాశాలపైకి దివ్యారోహణం గావించిన తర్వాత ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులలో ఏడుగురికి సంబంధించిన స్థితిగతుల గురించి ఏమీ తెలియదు. వారు (3) అల్ఫయి కుమారుడగు యాకోబు, (4) తోమా (5) బర్తొలొమయి, (6) తద్దయియను మారుపేరు గల లెబ్బయి, (7) అంద్రెయ, (8) ఫిలిప్పు మరియు (9) మత్తయి

( 3 ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులలో మిగిలిన ముగ్గురి విషయానికొస్తే బర్నబా మరియు పేతురు లు యెరూషలేము కౌన్సిల్ నిర్వహించబడిన తర్వాత పౌలుతో తీవ్రస్థాయిలో సైద్ధాంతిక విభేదాల కారణంగా వేరయిపోయారనే విషయాన్ని మేము విపులంగా వివరిస్తూ నిరూపించియున్నాము. ఇక ఇప్పుడు కేవలం జెబెదయి కుమారుడయిన యోహాను (12) మాత్రమే మిగిలియుంటారు. ఈయన సైతం పేతురు మరియు బర్నబా వలె యెరూషలేము కౌన్సిల్ తర్వాత అకస్మాత్తుగా మాయమయిపోయారని, ఆయనకు సంబంధించిన ప్రస్తావన మనకు మరెక్కడా కనిపించదనే విషయాన్ని మేము ఇంతకుముందే వ్రాసియున్నాము.

ఈ వివరణ మరియు విశ్లేషణ ద్వారా తేటతెల్లమయ్యే విషయమేమిటంటే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు పౌలు క్రైస్తవ ధర్మంలో ప్రక్షిప్తాలకు పాల్పడడానికి సంబంధించి ఏ చర్యనూ గైకొననంతవరకు మాత్రమే పౌలును ధృవీకరించారు. కానీ యెరూషలేము కౌన్సిల్ తర్వాత ఎప్పుడయితే పౌలు తన విప్లవాత్మక సిద్ధాంతాలను ప్రకటించారో మరియు గలతీయులకు

వ్రాసిన పత్రికలో ( ఇది పౌలు వ్రాసిన మొదటి పత్రిక ) ఆ సిద్ధాంతాలకు తాను స్థిరంగా కట్టుబడియున్నట్లుగా ప్రకటించించారో అప్పుడు ఉనికిలో ఉన్న ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్కశిష్యులందరూ ఆయనతో విభేదించి ఆయనకు దూరమయిపోయారు.

కనుక ' అపోస్తలుల కార్యములు' గ్రంథంలో యెరూషలేము కౌన్సిల్ నిర్వహించబడినప్పటి కాలం వరకు పౌలు మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు అన్యోన్యంగా, ప్రతి విషయంలోనూ ఏకీభవించియున్న స్థితిలో ఉన్నట్లుగా పేర్కొనబడిన కారణంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు పౌలు యొక్క ' త్రిత్వం ', ' దేవుని అస్తిత్వం శరీరధారి కావడం' మరియు ' పాపపరిహారం ' మొదలయిన సిద్ధాంతాలతో ఏకీభవించారనే ఫలితాన్ని వెలికితీయడం పూర్తిగా తప్పు. వాస్తవమేమిటంటే ఆ సిద్ధాంతాల ప్రథమ స్థాపకుడు పౌలుయే. ఆ సిద్ధాంతాలతో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు గానీ ఆయన శిష్యులకు గానీ ఎటువంటి సంబంధమూ లేదు.

## పౌలు వ్యతిరేకులు

ఇక్కడ స్వాభావికంగా ఒక ప్రశ్న ఉత్పన్నమయ్యేందుకు అవకాశముంది. అదేమిటంటే ఒకవేళ నిజంగానే పౌలు క్రైస్తవ ధర్మంలో ప్రక్షిప్తాలకు పాల్పడి ఒక క్రొత్త మతానికి, అనగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క బోధనలకు పూర్తిగా భిన్నమయిన మతానికి బీజం వేసియున్న పక్షంలో పౌలును ప్రభావవంతమైన రీతిలో ఎవరూ వ్యతిరేకించకపోవడానికి కారణమేమిటి? పౌలు పేర్కొన్న సిద్ధాంతాలు క్రైస్తవ ప్రపంచమంతటా వ్యాపించి అసలయిన క్రైస్తవ ధర్మం పూర్తిగా నశించిపోవడానికి గల కారణమేమిటి?

ఈ ప్రశ్నకు సమాధానాన్ని మనం చరిత్ర పుటలలో అన్వేషించినప్పుడు మనకు విస్పష్టమైన రీతిలో గోచరించే విషయమేమిటంటే క్రైస్తవ చరిత్రకు చెందిన ప్రారంభ మూడు శతాబ్దాలలో పౌలు మరియు ఆయన సిద్ధాంతాలు తీవ్రస్థాయిలో వ్యతిరేకించబడ్డాయి. అలాగే ఆ కాలంలో పౌలును వ్యతిరేకించినవారి సంఖ్య మరియు వారి ప్రభావ స్థాయి పౌలు యొక్క ప్రభావాల కంటే ఏవిధంగానూ తక్కువ కాదు. అయితే యాధృచ్ఛికంగా క్రీస్తుశకం మూడవ శతాబ్దంలో క్రైస్తవం బైజంటైన్ ప్రభుత్వం యొక్క అధికారిక మతంగా మారిందో అప్పుడు పౌలుకు మద్దతు పలికే వర్గం ప్రభుత్వంపై ప్రాబల్యం వహించింది. అప్పుడు ఆ వర్గానికి చెందినవారు తమను



వ్యతిరేకించేవారిని బలవంతంగా అణచివేయడం మాత్రమే కాకుండా వేటి ద్వారానయితే పౌలు యొక్క వ్యతిరేకులు పౌలు యొక్క సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వాదించేవారో ఆ సమాచారాన్నంతటినీ నశింపజేసేందుకు కృషిచేశారు. దాని పర్యవసానంగా ప్రపంచవ్యాప్తంగా పౌలు యొక్క మతం వ్యాపిస్తూపోయింది. ఆ విధంగా క్రమక్రమంగా అసలయిన క్రైస్తవ ధర్మం ఆనవాలు లేకుండా మటుమాయమయిపోయింది.

క్రైస్తవ చరిత్రకు చెందిన ప్రారంభపు మూడు శతాబ్దాలలో ఎంతటి తీవ్రస్థాయిలో పౌలు విషయంలో క్రైస్తవ ప్రపంచంలో వ్యతిరేకత జనించిందో దానికి సంబంధించిన కొన్ని ఉదాహరణలను మేము ఇక్కడ క్లుప్తంగా పొందుపరుస్తున్నాము:

( 1 ) ఎప్పుడయితే పౌలు యెరూషలేము కౌన్సిల్ యొక్క నిర్ణయం ద్వారా తప్పుడు రీతిలో ప్రయోజనం పొందుతూ తౌరాతును పూర్తిగా రద్దుపరుస్తున్నట్లుగా ప్రకటించారో అప్పటి నుంచే పౌలు పట్ల వ్యతిరేకత మొదలయింది. ఆ వ్యతిరేకులకు సమాధానంగానే పౌలు గలతీయుల పేర తన వివాదాస్పదమైన పత్రికను రచించడం జరిగింది. బ్రిటానికా ఎన్సైక్లోపేడియా యొక్క ఆధారం ద్వారా పౌలు యొక్క వ్యతిరేకులు ' ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క అసలయిన శిష్యుల బోధనల నుంచి ప్రజలను మరలించేందుకు పౌలు ప్రయత్నిస్తున్నారు' అని పలికేవారనే విషయాన్ని మేము నిరూపించియున్నాము. ఆ విధంగా పౌలును వ్యతిరేకించేవారు ప్రాచీన చర్చికి చెందిన యూదు క్రైస్తవ వర్గానికి చెందినవారు. ఆ వర్గానికి కొంతమంది లబ్ధప్రతిష్ఠులయిన వ్యక్తులు నేతృత్వం వహించసాగారు.[165]

( 2 ) ఆ వ్యతిరేకత పౌలు పత్రికలను వ్రాసిన తర్వాత సైతం తగ్గుముఖం పట్టలేదు. ఇంకాచెప్పాలంటే అది మరింతగా పెరుగుతూపోయింది. మిస్టర్ జేమ్స్ మెక్ కనన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**అథః సూచికలు**

**165.** వివరాల కొరకు పాఠకులచే చదవబడుతున్న ఈ పీఠిక యొక్క 177 వ మరియు 178 వ పేజీలను అధ్యయనం చేయగలరు. 'బ్రిటానికా ఎన్సైక్లోపేడియా', పేజీ : 971, సంపుటి : 9 ఆధారంగా

" 'పౌలు యొక్క లేదా యోహాను సువార్త యొక్క రచయిత [166] యొక్క అభిప్రాయాలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల తరువాతి సమీపకాలంలో మతవిశ్వాసాల విషయంలో అన్నిటింకంటే ప్రస్ఫుటమయిన మరియు ప్రభావవంతమైన ప్రమాణాలుగా రూపొందాయని భావించడం ఎంతమాత్రం సరికాదు. పౌలు ఆ కాలానికి చెందిన ప్రజల మస్తిష్కాలను నిరంతరాయంగా ప్రభావితం చేయడంలో నిమగ్నమయి ఉన్నారనే విషయం మాత్రం నిజమే. చివరకు నాల్గవ సువార్త యొక్క విశ్వాసాలు తర్వాతి చర్చిలను పటిష్ఠమైన రీతిలో ప్రభావితం చేసాయి. కానీ ప్రారంభపు కేథొలిక్ చర్చి యొక్క నైతిక మతం ఎంతో త్వరగా పౌలు యొక్క భావనలను తొలగించివేసిందనే విషయం కూడా నిజమే. క్రీస్తుశకం రెండవ శతాబ్దంలో యోహాను సువార్త యొక్క విశ్వాసాలను అంగీకరించేవారితో పాటు వాటిని వ్యతిరేకరించేవారూ ఉండేవారు. పౌలు క్రైస్తవానికి సంబంధించి ఏ భావననయితే సమర్పించారో అది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల కాలంలోనూ ఏవిధంగానూ ప్రామాణిక భావనగా పరిగణించబడేది కాదు.[167] "

( 3 ) క్రీస్తుశకం రెండవ శతాబ్దపు ప్రారంభంలో ఆరీనూస్, హెపూలీతుస్, ఎపీఫేనిస్ మరియు ఆరీజన్ లు ఒక వర్గం గురించి ప్రస్తావించారు. ఆ వర్గం ' నజరేతు వర్గం ' ( Nazarene) మరియు.......... ' ఎబియూనీ వర్గం ' ( Ebionites) గా పిలువబడుతుంది. మిస్టర్ జే.ఎమ్. రాబర్ట్సన్ ఈ వర్గానికి చెందినవారి గురించి తెలియజేస్తూ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" వీరు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దైవత్వాన్ని కలిగియుండేవారనే విషయాన్ని నిరాకరించేవారు మరియు పౌలును 'అపొస్తలుని' గా అంగీకరించేవారు కాదు. [168] "

అధః సూచికలు

**166.** యోహాను సువార్త యొక్క రచయిత పూర్తిగా పౌలు యొక్క సిద్ధాంతాలు మరియు అభిప్రాయాలతో ఏకీభవించియుండేవారనే విషయం ఇంతకు ముందే పేర్కొనబడింది.

**167**. From Christ to Constantine, Ch. VII

**168**. J. M. Robertson, History of Christianity, London, 1913, P. 5



అలాగే బ్రిటానికా ఎన్సైక్లోపేడియా యొక్క వ్యాస రచయిత ఆరీనూస్ ద్వారా ఉల్లేఖిస్తూ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" వారి విశ్వాసం ఈ విధంగా ఉంది : 'ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కేవలం ఒక మానవుడు మాత్రమే. ఆయనకు అద్భుత కార్యాలు చేసే మహిమలు ప్రసాదించబడ్డాయి.' వారు పౌలు మోషే యొక్క ధర్మం నుంచి మరలిపోయి క్రైస్తవునిగా మారిపోయాడనే విషయాన్ని అంగీకరించేవారు కాదు. వారు స్వయంగా మోషే ధర్మశాస్త్రానికి చెందిన ఆదేశాలు మరియు ఆచారాల ప్రకారం ఆచరించడంలో, చివరకు 'సున్నతిని పొందే' విషయంలోనూ పటిష్ఠంగా వ్యవహరించేవారు[169] "

( 4 ) ఆ తర్వాత క్రీస్తుశకం మూడవ శతాబ్దంలో క్రీ.శ. 260 నుంచి క్రీ.శ. 272 వరకు అంతియొకయ యొక్క ప్యాట్రిక్ గా [170] ఉన్నటువంటి పాల్ ఆఫ్ సమోటా యొక్క సిద్ధాంతాలు సైతం దాదాపుగా ఇదేవిధంగా ఉన్నాయి. కనుక ఆయన ప్రభావాలు ఏ స్థాయిలో ఏర్పడియుంటాయో అంచనా వేయగలము. ఈ కారణంగానే క్రీస్తుశకం నాల్గవ శతాబ్దంలో లూసీన్ మరియు ఆరియుస్ లు స్థిరమైన చింతనాధారగా ఆయనకు మద్దతు పలుకుతూ మనకు దర్శనమిస్తారు.

( 5 ) ఆ తర్వాత క్రీస్తుశకం నాల్గవ శతాబ్దంలో ఆరియుస్ ( Arius ) వర్గానికి చెందినవారు త్రిత్వపు విశ్వాసానికి వ్యతిరేకంగా సమస్త క్రైస్తవ ప్రపంచంలో ఒక భూకంపాన్ని సృష్టించారు. ఆ కాలంలో ఆ చర్చ ఎంత వేడిగా కొనసాగేది? అనే విషయాన్ని ప్రాచీన చరిత్రను అధ్యయనం చేయడం ద్వారా అంచనా వేయవచ్చు. ప్రసిద్ధ క్రైస్తవ పండితుడయిన థజయోడోరట్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ప్రతి పట్టణంలోనూ మరియు గ్రామాలలోనూ పూర్తిగా మతపరమైన విశ్వాసాలతో ముడిపడియున్న వివాదాలు మరియు విభేదాలు తలెత్తాయి. అది ఎంతో బాధాకరమైన దశ. దాని

అధః సూచికలు

**169.** బ్రిటానికా ఎన్సైక్లోపేడియా, పేజీ : 881, సంపుటి : 7, ' Ebionites ' అనే వ్యాసం

**170.** వివరాల కొరకు పాఠకులచే చదవబడుతున్న ఈ పీఠిక యొక్క 54 వ మరియు 55 వ పేజీలను అధ్యయనం చేయగలరు.

విషయంలో అశ్రువులు చిందించాలి. ఎందుకంటే ఆ కాలంలో చర్చి మీద పూర్వకాలంలో వలె బహిర్గత శత్రువుల తరఫున దాడులు జరగలేదు. ఒకే దేశానికి చెందిన, ఒకే కప్పు క్రింద నివసించే, ఒకే బల్లమీద కూర్చునేవారే పరస్పరం దాడి చేసుకోనారంభించారు, బల్లెములతో కాదు గానీ నాలుకలతో [171] ,,

సెయింట్ ఆగస్టైన్ తన ' On the Trinity ' అనే గ్రంథంలో ఆరియూస్ ను ఎంతటి తీవ్రమైన స్థాయిలో వివరణాత్మకంగా ఖండించారో గమనించినట్లయితే ఆ కాలంలో ఆరియూస్ వర్గం ఎంతటి ప్రాముఖ్యతను కలిగియుండేదో మరియు వారి అనుయాయులు ఎంత ఎక్కువ సంఖ్యలో ఉండేవారో అంచనా వేయగలము.

( 6 ) ఆ తర్వాత క్రీ.శ. 325 లో కాన్స్టంటైన్ రాజు నేకియహ్ ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ కౌన్సిల్ లో ఆరియూస్ సిద్ధాంతాలు ఖండించబడ్డాయి. అయితే మొదట జేమ్స్ మెక్ కనన్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఆ కౌన్సిల్ లో సమస్త క్రైస్తవ ప్రపంచానికి చెందిన ప్రతినిధులందరూ హాజరయ్యారా? లేదా? అనే విషయాన్ని చెప్పడం ఎంతో కష్టం. అందులో పశ్చిమ ప్రాంతానికి చెందినవారు చాలా తక్కువమంది మాత్రమే హాజరయ్యారు. మొత్తం మూడు వందలమంది బిషప్పులు హాజరయ్యారు. వారిలో ఎక్కువమంది గ్రీసుకు చెందినవారు. [172] ,,

ఆ కౌన్సిల్ లో ఆరియూస్ యొక్క సిద్ధాంతాలను కనీసం ఒక్క నిమిషమయినా ప్రశాంతచిత్తంతో గంభీరంగా పరిశీలించడం జరగలేదు. థియోడోరట్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఆరియూస్ యొక్క ఫార్ములా కౌన్సిల్ ముందు పఠించబడిన వెంటనే దానిని ముక్కలు ముక్కలుగా చింపివేయడం జరిగింది. అలాగే అదే క్షణం దానిని తప్పయినదిగా, అసత్యమయినదిగా

అధః సూచికలు

**171**. Theodoret, quoted by James Mackinon, From Christ to Constantine. Ch. IV

**172**. From Christ to Constantine P.



తీర్మానించడం జరిగింది [173]. ,,

దాని పర్యవసానం ఏమయినదో జేమ్స్ మెక్ కనన్ మాటల్లో వినండి :

" అత్హనీషీస్ కు చెందిన పార్టీ ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం ఉన్న కారణంగా అది విజయం సాధించింది. దానితోపాటు మతపరమైన చర్చలలో ప్రభుత్వం యొక్క హింస, కష్టాలు కలిగించడం, దౌర్జన్యం, మతపరమైన విషయాలలో అభిప్రాయ ప్రకటనపై శిక్షలు జారీ చేయడం వంటి భావనలకు సైతం విజయం లభించింది. "

జేమ్స్ మెక్ కనన్ ఆ తర్వాత విపులంగా ఈ విధంగా కూడా పేర్కొన్నారు: ఆ నిర్ణయం తర్వాత కూడా సుదీర్ఘకాలం పాటు సామాన్య ప్రజలలో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా ప్రాచ్య క్రైస్తవులయితే ఎట్టిపరిస్థితుల్లోనూ నేకియహ్ కౌన్సిల్ యొక్క నిర్ణయాన్ని అంగీకరించేందుకు సిద్ధపడలేదు. కానీ క్రమక్రమంగా ప్రభుత్వం దౌర్జన్యపూరితంగా వారిని శాంతపరచింది. ఆ విధంగా ఆ వ్యతిరేకతలు తగ్గిపోయాయి.

ఈ వివరణ ద్వారా స్పష్టమయ్యే విషయమేమిటంటే క్రైస్తవానికి చెందిన ప్రారంభపు మూడు శతాబ్దాలలో పౌలు యొక్క సిద్ధాంతాలను వ్యతిరేకించేవారు పెద్ద సంఖ్యలో ఉండేవారు. ప్రభుత్వం దౌర్జన్యపూరితంగా వారిని అణచివేసేంతవరకు వారు పెద్దసంఖ్యలో ఉండేవారు.

# ఆఖరి యుగంలో

ఇక ఇప్పుడు మేము మన సమీప కాలానికి చెందిన స్వయంగా క్రైస్తవ పండితుల యొక్క కొన్ని వ్యాఖ్యలను ఇక్కడ పేర్కొంటాము. వాటిద్వారా మీరు ' క్రైస్తవ మత స్థాపకుడు పౌలు' అని తీర్మానించే సిద్ధాంతం కేవలం మాది కాదని బైబిల్ ను నిష్పక్షపాతంగా అధ్యయనం చేసిన క్రైస్తవ పండితులు సైతం దానికి మద్దతు పలికే విషయంలో వివశులయి ఉన్నారనే విషయాన్ని అంచనా వేయగలుగుతారు.

( 1 ) బ్రిటానికా ఎన్సైక్లోపేడియా లో పౌలు యొక్క స్థితిగతుల గురించి తెలియజేస్తూ ఈ

అధః సూచికలు

**173**. From Christ to Constantine P.

క్రిందివిధంగా పేర్కొనబడింది :

" ఎందులోనయితే డబ్ల్యూ. రీడ్ ( W. Wrede) ను ఒక ఉదాహరణగా పేర్కొనడం జరుగుతుందో ఆ రచయితలకు చెందిన ఒక చింతనాధోరణి ఏవిధంగానూ పౌలుకు వ్యతిరేకం కానప్పటికీ ' పౌలు క్రైస్తవాన్ని ఏవిధంగా మార్చివేశారంటే ఆయన దాని రెండవ స్థాపకునిగా మారిపోయారు. ' అనే ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విధంగా పేర్కొంటుంది: ' ఆయన (పౌలు) వాస్తవానికి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తెచ్చిన క్రైస్తవానికి పూర్తిగా భిన్నంగా ఉండే ' చర్చి యొక్క క్రైస్తవానికి' స్థాపకుడు '. వీరు ఈ విధంగా పేర్కొంటారు: ' ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] నయినా అనుసరించండి లేదా పౌలునయినా అనుసరించండి. వారిరువురినీ ఒకే సమయంలో అనుసరించడం సాధ్యం కాదు'

వీరు ఈ క్రింది విషయాన్ని ఎక్కువగా నొక్కి వక్కాణిస్తారు:

" పౌలు యొక్క మతం కేవలం 'పాపము', ' పరిహారము' మరియు 'ముక్తి ప్రదాత యొక్క శాశ్వత ఉనికికి సంబంధించిన మూఢనమ్మకాలతో కూడిన భావనల సముచ్ఛయం మాత్రమే కాదు, ఇంకా చెప్పాలంటే....... ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కు సంబంధించి పౌలు యొక్క సమస్త ఆధ్యాత్మిక వైఖరి, దేనిద్వారానయితే ఆయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను ముక్తికి మరియు పాపపరిహారానికి మార్గంగా పేర్కొంటుందో, స్వయంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దేవుడు మరియు మానవుని మధ్య గల నిజమైన సంబంధం విషయంలో అందజేసిన బోధనలకు వ్యతిరేకమైనది. [174] "

( 2 ) పౌలు జీవితచరిత్రను వ్రాసిన ఒక ప్రసిద్ధ చరిత్రకారుడయిన వాల్టర్ వోన్ లోవెనిక్ ( Walter Von Loewenich ) ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" పాల్ డీ లా గార్డే ఈ విధంగా పేర్కొంటారు: నిజంగానే ఇబ్రాహీమ్ (అ) (అబ్రాహాము) సంతతికి చెందిన పౌలు తన సైద్ధాంతిక విప్లవం తర్వాత కూడా ' పరిసయ్యులకు చెందిన

**అథః సూచికలు**

**174**. బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీ : 395, సంపుటి : 17, ' Paul ' అనే వ్యాసం



పరిసయ్యుడు' గా ఉన్నారు. ఆయనకు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] మరియు ఆయన యొక్క సువార్త విషయంలో విశ్వసనీయమైన ఖచ్చితమైన జ్ఞానమేదీ ప్రాప్తం కాలేదు. కనుక ' ఎవరయితే చారిత్రకంగా విద్యావంతులో వారు 'పౌలు ' అని పిలువబడే ఈ వ్యక్తికి ప్రాధాన్యతనివ్వవలసియుంటుంది' అనే విషయం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు."

నేటికీ చర్చి తన ' పౌలు వారసత్వం ' కారణంగా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటోంది. పౌలు చర్చిలో పాతనిబంధనగ్రంథాన్ని చేర్చారు. దాని ప్రభావాలు వీలయినంతగా బైబిల్‌ను నశింపజేశాయి, ............................. ఈ పౌలుయే యూదుల బలి ఇవ్వడానికి సంబంధించిన సిద్ధాంతాన్ని దాని ఆవశ్యక అంశాలన్నింటితో సహా దిగుమతి చేసినది. ఆయనే యూదులకు చెందిన సమస్త చారిత్రక సిద్ధాంతాన్ని మనపై రుద్దారు.

ఈ కార్యాలన్నింటినీ పౌలు ప్రాచీన చర్చికి చెందిన ప్రజల యొక్క, వారిలో ఎక్కువగా యూదులే ఉండేవారు, తీవ్రస్థాయి వ్యతిరేకత మధ్య నిర్వహించారు. మొదటి విషయమేమిటంటే యూదులు పౌలుతో పోలిస్తే తక్కువగా ఆలోచించేవారు. రెండవ విషయమేమిటంటే వారు కనీసం ఒక ' మార్పుకు గురిచేయబడిన ఇశ్రాయేలీయుల మతాన్ని' దేవుని తరఫున పంపబడిన బైబిల్ (సువార్త) గా నిర్ధారించేవారు కాదు. "

( 3 ) లీ గార్డే వ్రాసిన ఈ విషయాన్ని ఉల్లేఖించిన తర్వాత వాల్టర్ వోన్ లోవెనిక్ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ప్రస్తుత యుగంలో పౌలును వ్యతిరేకించేవారిలో ఎక్కువమంది లీగార్డే పేర్కొన్న లేఖల ప్రకారమే ఆలోచిస్తారు. ఇప్పటికీ ప్రజలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] మరియు పౌలు మధ్య ఏర్పడిన వివాదం మరియు వైరుధ్యానికి ఎక్కువగా ప్రాధాన్యతనిస్తారు.............. అలాగే ఆ వ్యక్తిని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క స్వచ్ఛమైన మరియు అసలయిన బోధనలను సంపూర్ణ స్థాయిలో మార్చివేయడానికి [175] బాధ్యునిగా తీర్మానిస్తారు. "

**అథః సూచికలు**

**175**. Loewenich. Paul, His Life and WOrk, Translated by G.E.Harris, London. P. 5

( 4 ) వాల్టర్ వోన్ లోవెనిక్ స్వయంగా పౌలుకు ఎంతగానో మద్దతు తెలిపే వ్యక్తి అయినప్పటికీ ఆయన హోస్టన్ స్ట్యూరట్ చమేర్‌లీన్ యొక్క క్రింద పేర్కొనబడిన వ్యాఖ్యకు మద్దతు తెలుపుతారు:

" ఆయన ( అనగా పౌలు ) క్రైస్తవాన్ని ముక్కలు చేసి దానికి యూదమతానికి భిన్నంగా ఒక ప్రత్యేకమైన రూపాన్ని కల్పించారు. అందుకే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] పేరుతో నిర్మించబడిన చర్చిలకు [176] ఆయన కర్తగా మారిపోయారు. "

ఆ తర్వాత వాల్టర్ వోన్ లోవెనిక్ ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఒకవేళ పౌలు లేకున్నట్లయితే క్రైస్తవం యూదు మతానికి చెందిన ఒక వర్గంగా మారిపోయేది మరియు విశ్వజనీన మతంగా రూపొందేది కాదు. [177] "

పైన పేర్కొనబడిన వాక్యాలు క్రైస్తవాన్ని ఒక విశ్వజనీన మతంగా రూపొందించే ఆసక్తితో పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తెచ్చిన ధర్మాన్ని మార్చివేశారనే విషయాన్ని బహిరంగంగా అంగీకరించినట్లుగా వ్యక్తీకరించడం లేదా? వాల్టర్ వోన్ లోవెనిక్ దృష్టిలోనయితే అది పౌలు యొక్క ప్రశంసనీయమైన ఘనకార్యం. కానీ మా దృష్టిలో ఆ కార్యాన్నే 'ప్రక్షిప్తం ' ( మార్పుచేర్పులకు పాల్పడడం) అని పేర్కొంటారు.

( 5 ) జేమ్స్ మెక్ కనన్ ఒక గొప్ప పండితుడయిన క్రైస్తవ చరిత్రకారుడు. ఆయనకు చెందిన ఆధారాలు విరివిగా మాటిమాటికీ ఈ గ్రంథంలో పేర్కొనబడ్డాయి. ఆయనను ఏవిధంగానూ పౌలుకు వ్యతిరేకంగా పేర్కొనడం జరగదు. అయినప్పటికీ ఆయన బహిరంగంగా ఆమోదిస్తూ పేర్కొన్న విషయం క్రింద పేర్కొనబడుతోంది :

" పౌలు యొక్క చింతనాధోరణి కేవలం ఆయనకు చెందినట్టిది. ఆయన యొక్క చింతనాధోరణి పూర్తిగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క చింతనాధోరణితో ఏకీభవిస్తుందనే విషయం ఆధారాల ద్వారా నిరూపితం కాదు........ తౌరాతు గ్రంథం విషయంలో

అథః సూచికలు

**176**. Ibid, P - 6

**177**. Ibid, P - 71



ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కలిగియుండిన భావన పౌలు కలిగియుండిన భావనతో ఏకీభవించదు............ ఈ రకంగా పౌలు యొక్క 'నేను జ్ఞానాన్ని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] నుంచి నేరుగా దివ్యవాణి ద్వారా ఆర్జించాను' అనే ప్రకటన ఒక క్లిష్టమైన సమస్య[178]. "

( 6 ) పౌలు జీవితచరిత్రను వ్రాసిన మరియు పౌలుకు మద్దతుదారుడయిన మరొక చరిత్రకారుడు జాక్సన్ పౌలును వ్యతిరేకించేవారికి చెందిన సిద్దాంతాలను ఉల్లేఖించిన తర్వాత చివరగా ఈ క్రిందివిధంగా అంగీకరించారు:

" ఒకవేళ పౌలు లేకున్న పక్షంలో క్రైస్తవ మతం భిన్నంగా ఉండేది. అలాగే ఒకవేళ ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] లేని పక్షంలో క్రైస్తవం అసాధ్యం. [179]"

( 7 ) క్రీ.శ. 1953 లో అమెరికా నుంచి The Nazarene Gospel Restored పేరుతో ఒక పుస్తకం ముద్రించబడింది. అది రాబర్ట్ గ్రేవ్స్ ( Robert Graves ) మరియు జోస్నువా పొడ్రో ( Josnua Podro ) ల ఉమ్మడి రచన. రెండవ రచయిత ఒక ప్రసిద్ధ క్రైస్తవ బిషప్ కుమారుడు. ఈ పుస్తకం యొక్క పీఠికలో పౌలు గురించి విపులమైన చారిత్రక సమీక్ష జరుపబడింది మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క మతాన్ని పౌలు ఎంతో చెడ్డ రీతిలో మార్చివేశారని, ఆ కారణంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క అసలయిన శిష్యులు ఆయన పట్ల నిరసన చెందారని[180] నిరూపించబడింది.

మేము పైన వివిధ క్రైస్తవ పండితులకు చెందిన ఏయే ఆధారాలనయితే పేర్కొన్నామో

అథః సూచికలు

**178**. Mackinon James, From Christ to Constantine, PP. 91, 92

**179**. Foakes Jackson, The life of St. Paul, London, 1933 P -18

వాటి స్థాయి చంద్రునికో నూలుపోగు వంటిది. లేకుంటే ఒకవేళ పౌలు యొక్క వ్యతిరేకులు మరియు విమర్శకులకు చెందిన వ్యాఖ్యలన్నింటినీ శ్రద్ధగా కోడీకరించిన పక్షంలో నిస్సందేహంగా ఒక పెద్ద గ్రంథం రూపొందగలదు. ఇప్పటివరకూ పేర్కొనబడిన అంశాలను పొందుపరచడం వెనుక లక్ష్యం స్వయంగా క్రైస్తవ పండితులలోనూ ఎంతోమంది ప్రస్తుతం ఉనికిలో ఉన్న క్రైస్తవ మత స్థాపకులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కారని, పౌలు అనే విషయాన్ని అంగీకరించే విషయంలో వివశులయి ఉన్నారని తెలియజేయడమే.

పైన పేర్కొనబడిన ఆధారాలు మరియు ఋజువులు సత్యశోధకుడయిన వ్యక్తికి ‘ ప్రస్తుతం ఉనికిలో ఉన్న క్రైస్తవ మతం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క నిజమైన బోధనలతో ఎట్టి సంబంధమూ కలిగి లేదు. అదంతా కేవలం పౌలు యొక్క ఆవిష్కరణ మాత్రమే. ’ అనే విషయాన్ని వెల్లడించేందుకు సరిపోతాయని భావించబడుతోంది. ఈ కారణంగా ఈ మతం యొక్క నిజమైన పేరు “ క్రైస్తవం ” కాదు, “ పౌలుత్వం ”..................

**“ వ ఆఖిరు ద‘వానా అనిల్ హమ్దులిల్లాహి రబ్బిల్ ఆలమీన్ ”**

అధః సూచికలు

180. The Nazarene Gospel Restored, Cassell 1953 PP. 19, 21



# మూడవ అధ్యాయం

# హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ)

## ‘సత్య ప్రకటన’ అనే ఈ గ్రంథ మూల రచయిత

జీవితపు ప్రతి శ్వాసనూ ఇస్లాం ధర్మం కొరకు అంకితమొనరించిన, అల్లాహ్‌కు ప్రీతిపాత్రులయిన మహా యోధులలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) ఒకరు. సత్యసంధుల కొరకు అడుగడుగునా ఉరికొయ్యలు వేలాడదీయబడియున్న కాలంలో ఆయన సత్య శంఖారావాన్ని పూరించారు. ఎవరయితే వైజ్ఞానికంగా సత్యాన్ని వ్యాపింపజేసేందుకు మరియు చేరవేసేందుకై ప్రభావవంతమైన సేవలను అందజేసారో మరియు తమ నాలుక మరియు కలం ద్వారా ఇస్లాం ధర్మపరిరక్షణ కొరకు పాటుపడ్డారో వారి ప్రస్తావనలతో ఇస్లాం చరిత్ర నిండియున్నది. అయితే వారితోపాటు మరొకవైపు ధర్మ పరిరక్షణ కొరకు కరవాలమెత్తిన మరియు దానిని పరిపుష్టం గావించేందుకై తమ రక్తాన్ని సమర్పించిన వీరయోధులకూ కొదువ లేదు. అయితే కలం మరియు కరవాలం రెండింటి ద్వారా ఇస్లాం కొరకు పాటుపడిన, పోరాడిన వీరయోధుల సంఖ్య నిస్సందేహంగా చాలా తక్కువ.

చరిత్రలో వేళ్ళమీద లెక్కించదగిన అటువంటి పవిత్రమైన మహానుభావులలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) ఒకరు. ఆయన ఒకవైపు క్రైస్తవ దాడుల నుంచి ఇస్లాంను రక్షించేందుకై తమ నాలుక మరియు కలం యొక్క శక్తులన్నింటినీ ధారపోయడంతో పాటు మరొకవైపు భారతదేశానికి బ్రిటీషువారి కబంధ హస్తాల నుంచి విముక్తిని ప్రసాదించేందుకై కరవాలమెత్తి సైతం ముందడుగు వేసారు. ఈ విధంగా రెండు క్షేత్రాలలోనూ తీవ్రస్థాయి కృషి మరియు ఆచరణకు సంబంధించి ప్రపంచమున్నంతవరకు చిరస్మరణీయమైన, చైతన్యపరిచే దృష్టాంతాలను విడచివెళ్ళారు.

# మౌలానా పూర్వీకులు

హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) 'కైరానహ్' కు చెందిన ప్రసిద్ధ ఉస్మానీ వంశానికి చెందినవారు. [181] ఆయన పూర్వీకులలో మూలపురుషుడు షేఖ్ అబ్దుర్రహ్మాన్ గాజరూనీ (ర.అ) సుల్తాన్ మహ్మూద్ గజనవ్వీ (ర.అ) యొక్క సైన్యంలో ధర్మశాస్త్రీయ అధికారి. ఆ పదవి ' ఖాజీ అస్కర్ ' పేరుతో టర్కీ పరిపాలనా కాలంలోనూ నిత్యం కొనసాగేది. అలాగే ఆఖరి ఖలీఫహ్ అయిన సుల్తాన్ ముహమ్మద్ రషాద్ ఖాన్ ఖామిస్ కాలం వరకు ఆ పదవిలో లబ్దప్రతిష్ఠులయిన ఇస్లామీయ పండితులు నియుక్తులయ్యేవారు. ఆ పదవిలో ఉండేవారు సైనికుల యొక్క ధర్మశాస్త్ర సంబంధిత వ్యవహారాలు మరియు వ్యాజ్యాల విషయంలో తీర్పులను వెలువరించేవారు. షేఖ్ అబ్దుర్రహ్మాన్ గాజరూనీ (ర.అ) సుల్తాన్ మహ్మూద్ గజనవీ యొక్క సైన్యంతో కలిసి ' ఖాజీ అస్కర్ ' స్థాయిలో భారతదేశానికి విచ్చేశారు. సుల్తాన్ (ర.అ) సోమనాథ్ మీద దాడి చేసినప్పుడు ఆయన సైన్యంతో పాటు జిహాద్ (ధర్మయుద్ధం) లో పాల్గొన్నారు. అలాగే పానీపట్ విజయం తర్వాత ఆయన ఇక్కడే స్థిరనివాసమేర్పరచుకున్నారు. పానీపట్ కోట క్రింద ఆయన సమాధి ఉన్నది.

షేఖ్ అబ్దుర్రహ్మాన్ గాజరూనీ (ర.అ) సంతతిలో హకీమ్ అబ్దుల్ కరీమ్ (ర.అ) అనే పేరు గల ఒక మహానుభావుడు గతించారు. ఆయన మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర.అ) గారి ఎనిమిదవ మూలపురుషులు. ఆయన అక్బర్ దర్బారులో ప్రసిద్ధ వైద్యునిగా కొనసాగారు. ఆయన 'హకీమ్ బీనా ' పేరుతో ప్రసిద్ధి చెందారు. ఒక పర్యాయం అక్బర్ మహారాజు లాహోర్ సమీపంలో వెన్నెల రాత్రిలో జింకల యుద్ధాన్ని తిలకించసాగారు. అప్పుడు యాదృచ్ఛికంగా ఒక జింక ఒక్క ఉదుటున అక్బర్ తొడల మధ్య కొమ్ములతో కొట్టి గాయపరిచింది. అక్బర్ కు చికిత్స చేయడం జరిగింది. అయినప్పటికీ ఆయనకు నయం కాలేదు. అప్పుడు అబూ అఫ్జల్ సలహా మేరకు ' హకీమ్ బీనా ' ను పానీపట్ నుంచి పిలిపించడం జరిగింది. ఒక నెల ఏడు రోజుల తర్వాత అక్బర్

అధః సూచికలు

**181**. పూర్తి వంశవృక్షం కొరకు మౌలానా ముహమ్మద్ సలీమ్ గారు రచించిన, ' మద్రస-ఎ-సౌల్తియహ్ మక్కహ్ ముఅజ్జమహ్ ' చే ముద్రించబడిన " ఏక్ ముజాహిద్ మ'మార్ " యొక్క 8 వ పేజీని అధ్యయనం చేయగలరు.



ఆరోగ్యవంతులవడం జరిగింది. అప్పుడు అక్బర్ చక్రవర్తి ' హకీమ్ బీనా ' ను ' షేఖుజ్జమాన్ ' (యుగానికి చెందిన గొప్ప పురుషుడు) అనే బిరుదుతో సత్కరించారు. హకీమ్ బీనా కుమారుడయిన హకీమ్ ముహమ్మద్ అహ్సన్ గారు సైతం తన తండ్రితో కలిసి అక్బర్ చక్రవర్తి చికిత్సలో నిత్యం నిమగ్నులయి గడిపేవారు. అందుకే ఆయనకు క్రీ.శ. 915 లో 'కైరానహ్' అనే పట్టణం జాగీరుగా అందజేయబడింది. యువరాజు అయిన సలీమ్ ఆయనకు ' నవాబ్ ముఖ్రబ్ ఖాన్ ' అనే బిరుదునిచ్చి గౌరవించారు. తర్వాత జహాంగీర్ ఆయనను దక్కన్ ప్రాంతానికి మరియు గుజరాత్ కు గవర్నర్ గా నియమించగా, షాజహాన్ బిహార్ ప్రాంతానికి గవర్నర్‌గా నియమించారు.

హకీమ్ ముహమ్మద్ అహ్సన్ (ర.అ) యొక్క రెండవ సోదరుడయిన హకీమ్ అబ్దుర్రహీమ్ (ర.అ) గారు ( ఆయన యొక్క ఏడవ సంతతిలో మౌలానా రహ్మతుల్లాహ్ కైరానహ్ (ర.అ) ఉన్నారు) కూడా తన సోదరుని వలె గొప్ప పదవులను అధిష్ఠించారు. అలాగే ఆయన జహాంగీర్ పరిపాలనాకాలంలో దర్బారు యొక్క ప్రత్యేక వైద్యునిగా కొనసాగారు.

హకీమ్ ముహమ్మద్ అహ్సన్ (ర.అ) గారికి 'కైరానహ్' అనే పట్టణం జాగీరుగా ప్రసాదించబడినప్పుడు ఉస్మానీ వంశానికి చెందిన పెద్ద భాగం పానీపట్ నుంచి వచ్చి కైరానహ్ లో స్థిరనివాసమేర్పరుచుకున్నారు. హకీమ్ ముహమ్మద్ అహ్సన్ (ర.అ) మరియు హకీమ్ అబ్దుర్రహీమ్ (ర.అ) లు ఇద్దరూ పట్టణం వెలుపల తమ మహాళ్ళను, కచేరీలను మరియు రాజ్య గృహాలు నిర్మించారు. ఒక వంద నలభై బీగాల భూభాగంలో వారు ఒక మామిడితోటను పెంచారు. దానిని చూసేందుకై జహాంగీర్ స్వయంగా కైరానహ్ కు విచ్చేయడం జరిగింది. ఆయన తన యొక్క ఆ ప్రయాణం గురించి తన ' తజకె జహాంగీరీ ' గ్రంథంలో ప్రస్తావించారు మరియు ఆ తోటను ప్రశంసించారు. [182] ఆ తోటలో తొమ్మిది (9) లక్షల వృక్షాలు ఉండేవని చెబుతారు. అందుకే నేటికీ ఆ తోట యొక్క భూభాగం ' నౌ లాఖ్ బాగ్ ' పేరుతో ప్రసిద్ధి గాంచింది.

# ప్రారంభపు స్థితిగతులు

హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) ఆ వంశానికే చెందినవారు. ఆయన తన పూర్వీకులకు చెందిన ఆ గృహాలలోనే హిజ్రీశకం. 1233 లో జమాదియుల్ ఊలా మాసంలో జన్మించారు. మౌలానా 12 సంవత్సరాల వయసులోనే ఖుర్ఆన్ విద్యను ముగించారు. అలాగే దానితోపాటు ఫార్సీ భాషను మరియు ధర్మానికి చెందిన ప్రాథమిక గ్రంథాలను తమ

పెద్దల ద్వారా అధ్యయనం చేశారు. ఆ తర్వాత ఇస్లామీయ విద్యలను అభ్యసించేందుకై ఢిల్లీకి వెళ్ళారు. అక్కడ హజ్రత్ మౌలానా ముహమ్మద్ హయాత్ (ర.అ) గారు ఒక మద్రసహ్‌ను నెలకొల్పియున్నారు. హిజ్రీశకం 1250 లో మౌలానా యొక్క తండ్రిగారయిన మౌల్వీ ఖలీలుల్లాహ్ (ర.అ) గారు ఢిల్లీలో మహారాజా హిందూ రావుబహదూర్ గారి మీర్ మున్షీగా నియుక్తులయ్యారు. ఆయన ధీరజ్ కొండ సమీపంలో నివాసమేర్పరచుకున్నారు. ఆ సమయంలో మౌలానా (ర) మద్రసహ్ నుంచి తన తండ్రిగారి దగ్గరకు చేరుకున్నారు. మౌలానా (ర) పగటి పూట విద్యాభ్యాసం చేసి రాత్రివేళ తండ్రి వద్ద గడిపేవారు. అలాగే రాజాకు 'అక్బర్‌నామహ్' చదివి వినిపించేవారు. కొంతకాలం పాటు మౌలానా (ర) తన తండ్రికి సహకరించేందుకై మీర్ మున్షీ పనిలో కూడా పాల్గొన్నారు. కానీ చివరకు మౌలానా (ర) ఆ పని నుంచి విరమించుకుని లక్నోలో వైజ్ఞానిక ప్రసిద్ధి గురించి విని అక్కడికి వెళ్ళారు. అక్కడ ఆయన హజ్రత్ మౌలానా ముఫ్తీ సఅదుల్లాహ్ (ర) గారి శిష్యునిగా మారి ఆయన నుంచి 'ముసల్లముల్ సుబూత్' మరియు ' మీర్ జాహిద్ ' ల పాఠాలను అధ్యయనం చేశారు.

హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారి ప్రాథమిక విద్యాభ్యాసపు గురువులు మౌలానా

---

అథః సూచికలు

**182**. జహాంగీర్ చక్రవర్తి ఈ విధంగా పేర్కొన్నారు: " ఆజరు మాసపు 21 వ తేదీన శుక్రవారం నాడు ముఖర్రబ్ ఖాన్ యొక్క జాగీరు అయిన కైరానహ్ కు వెళ్ళాను. ఆ భూభాగంలో ముఖర్రబ్ ఖాన్ తోటను మరియు భవనాలను నిర్మింపజేశారు. ఆజరు మాసపు 22 వ తేదీన శనివారం నాడు మహలులోని వారితో కలిసి ఆ తోటను మరియు భవనాలను సందర్శించేందుకై వెళ్ళాను. ఆ తోటలో అన్నిరకాల పండ్ల వృక్షాల మొక్కలు నాటబడియున్నాయి. ఆ తోటను సందర్శించి నేను ఎంతగానో ఆనందించాను మరియు ఎంతగానో ప్రశంసించాను. "

( 'తజకె జహాంగీరి ', అనువాదం : మౌల్వీ అహ్మద్ అలీ రామ్‌పూరీ, పేజీ : 372, క్రీ.శ. 1967 లో లాహోర్ నుంచి ఈ గ్రంథం ప్రచురించబడినది )

**183**. సర్ సయ్యిద్ అహ్మద్‌ఖాన్ గారు ఈయన గురించి ప్రస్తావిస్తూ ఈ విధంగా పేర్కొన్నారు: " ఆయన యొక్క జ్ఞానం మరియు ప్రతిభ ఆదర్శనీయమైనది మరియు అసూయపడదగినది"

( 'ఆసారుస్సనాదీద్ ' , పేజీ : 41 నుంచి 42, సంపుటి : 2 )



ముహమ్మద్ హయాత్ (ర) గారు[183] మరియు మౌలానా ముఫ్తీ సఅదుల్లాహ్ (ర) గారు. కానీ క్రింద పేర్కొనబడినవారి వద్ద కూడా మౌలానా (ర) శిష్యరికం చేసే భాగ్యాన్ని పొందారు.

( 1 ) మౌలానా అహ్మద్ అలీ (ర) బడోలీ గారు, ముజఫ్ఫర్ నగర్ జిల్లా, ఆయన ఆఖరికాలంలో పట్యాలహ్ రాష్ట్రానికి మంత్రి అయ్యారు.

( 2 ) ఆరిఫ్‌బిల్లాహ్ మౌలానా హాఫిజ్ అబ్దుర్రహ్మాన్ చిష్తీ (ర) గారు. ఈయన తన కాలపు రాజు యొక్క గురువుగా కొనసాగారు. ఈయన సమస్త విద్యలలో పరిపూర్ణతను కలిగియుండేవారు. నిజాముద్దీన్ ఔలియా (ర) బస్తీలో ఆయన సమాధి ఉన్నది.

( 3 ) మౌలానా ఇమామ్ బఖ్ష్ (ర) సహ్‌బాయీ గారు. మౌలానా (ర) ఈయన నుంచి పార్శీ భాషను అభ్యసించారు.

( 4 ) హకీమ్ ఫైజ్ ముహమ్మద్ (ర) గారు. మౌలానా (ర) ఈయన నుంచి వైద్యవిద్యాభ్యాసాన్ని ముగించారు.

( 5 ) లూకార్విష్ అనే రచయిత ద్వారా మౌలానా (ర) గణితవిద్యను అభ్యసించారు.

## విద్యాబోధన

భారతదేశంలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారికి బోధించే అవకాశం చాలా తక్కువగా లభించింది. ఆ కాలంలో భారతదేశంలో క్రైస్తవం యొక్క ఉపద్రవం ఉచ్ఛస్థాయిలో కొనసాగుతూ ఉండేది. దానిని అడ్డుకునేందుకై కృషి జరిపే కారణంగా మౌలానా (ర) కు ప్రశాంతంగా బోధనాఫలాలను అందజేసేందుకై సమయం లభించలేదు. మౌలానా (ర) తన విద్యాభ్యాసాన్ని ముగించిన తర్వాత హిజ్రీశకం 1270 కు ముందు కైరానహ్ పట్టణంలో ఒక మద్రసహ్‌ను నెలకొల్పారు. ఆ మద్రసహ్‌కు చెందిన వందలాది శిష్యులలో మక్కాలోని 'మద్రస-ఎ-సౌల్తియహ్' నిర్వాహకులయిన హజ్రత్ మౌలానా ముహమ్మద్ సలీమ్ గారు క్రింద పేర్కొనబడిన పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించారు:

( 1 ) మౌలానా అబ్దుస్సమీ' గారు రాంపూరీ ( 'హమ్దె బారీ' గ్రంథ రచయిత )

( 2 ) మౌలానా అహ్మదుద్దీన్ చక్‌వాలీ గారు

( 3 ) మౌలానా నూర్ అహ్మద్ అమృత్‌సరీ గారు

( 4 ) మౌలానా షాహ్ అబుల్ ఖైర్ గారు

( 5 ) మౌలానా షాహ్ షర్ఫుల్ హఖ్ సిద్దీఖీ గారు ( ప్రసిద్ధ క్రైస్తవ సంవాదకులు మరియు 'దాఫిఉల్ బుహ్తాన్ ఒ ఇస్తిహ్సాలె దీనె ఈసవీ ' గ్రంథ రచయిత )

( 6 ) మౌలానా ఖారీ షహాబుద్దీన్ ఉస్మానీ కైరాన్వీ గారు

( 7 ) మౌలానా హాఫిజుద్దీన్ దజాన్వీ గారు

( 8 ) మౌలానా ఇమామ్ అలీ ఉస్మానీ కైరాన్వీ గారు

( 9 ) మౌలానా అబ్దుల్ వహ్హాబ్ వేలూరీ గారు, 'మద్రసతుల్ బాఖియాతుస్సాలిహాత్ మదారిస్' వ్యవస్థాపకులు

( 10 ) మౌలానా బద్రుల్ ఇస్లామ్ ఉస్మానీ కైరాన్వీ గారు, ' హమీదియహ్ కుతుబ్ఖానహ్ షాహీ ఖస్తంతనియహ్ [184] నిర్వాహకులు.

మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు హిజ్రత్ చేసి మక్కాకు వెళ్ళినప్పుడు ఆయన బోధన ద్వారా వందలాది మంది విద్యార్థులు మరియు ఆ కాలానికి చెందిన పండితులు ప్రయోజనం పొందుతూ ఉండేవారు. మక్కాలో ఆయన శిష్యుల సంఖ్య ఎంతో ఎక్కువగా ఉంది. వారిలో కొంతమంది ప్రత్యేకమైన శిష్యుల పేర్లు క్రింద పేర్కొనబడుతున్నాయి:

( 1 ) షరీఫ్ హుసైన్ బిన్ అలీ, హిజాజ్ యొక్క మాజీ అమీర్ మరియు హాషిమియహ్ ప్రభుత్వ స్థాపకులు

( 2 ) షేఖ్ అహ్మద్ అన్నజ్జార్ (ర), తాయిఫ్ యొక్క మాజీ ఖాజీ

( 3 ) షేఖుల్ ఖుర్రా హజ్రత్ మౌలానా ఖారీ అబ్దుర్రహ్మాన్ ఇలాహాబాదీ గారు.

( 4 ) షేఖ్ ముహమ్మద్ హుసైన్ అల్ ఖయ్యాత్ (ర), ' మద్రస-ఎ-ఖైరియహ్ మక్కహ్ ముఅజ్జమహ్ ' వ్యవస్థాపకులు

అధః సూచికలు

**184**. ' ఏక్ ముజాహిద్ మ'మార్ ', పేజీలు : 18, 19, 'మద్రస-ఎ-సౌల్తియహ్ మక్కహ్ ముఅజ్జమహ్ ' ప్రచురణ



( 5 ) షేఖ్ అహ్మద్ అబుల్ ఖైర్ (ర), మక్కా ముకర్రమహ్‌కు చెందిన హనఫీ శాఖీయుల ముఫ్తీ

( 6 ) షేఖ్ అస్అదుద్దహాన్ (ర), మక్కహ్ యొక్క ఖాజీ మరియు 'మస్జిదె హరామ్ ' అధ్యాపకులు.

( 7 ) షేఖ్ అబ్దుర్రహ్మాన్ సిరాజ్ (ర), ఇమాముల నాయకులు, ( మక్కాలోని హనఫీ శాఖీయుల ముఫ్తీ )

( 8 ) షేఖ్ ముహమ్మద్ హామిదుల్ జద్దాదీ (ర), జిద్దహ్ యొక్క ఖాజీ

( 9 ) షేఖ్ ముహమ్మద్ ఆబిదుల్ మాలికీ (ర), మక్కాలోని మాలికీ శాఖీయుల ముఫ్తీ మరియు 'మస్జిదె హరామ్' అధ్యాపకులు

( 10 ) షేఖ్ అబ్దుల్లాహ్ వహ్లాన్ (ర), మస్జిదె హరామ్ పండితుల మండలి [185] సభ్యులు.

## ఇంటి స్థితిగతులు

హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ సాహెబ్ కైరాన్వీ (ర.అ) కు హిజ్రీశకం 1256 లో తన పినతల్లి కుమార్తెతో వివాహం జరిగింది. వివాహం జరిగిన మరుసటి సంవత్సరం ఆయనను మరియు ఆయన తండ్రి గారిని మరల మహారాజా హిందూరావ్ తన వద్దకు ఢిల్లీకి పిలిపించుకున్నాడు. హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ను ఆయన తన ప్రధాన లేఖకునిగా ( మీర్ మున్షీ ) గా నియమించుకున్నారు. అలాగే ఆయన తండ్రిగారిని ఆస్తుల సంరక్షణాధికారిగా, పరిశీలకునిగా నియమించారు. ఆ కాలంలోనే హిజ్రీశకం 1270 లో మౌలానా (ర) యొక్క ఒక సంవత్సరం బాలుడు మరణించడం జరిగింది. ఆ తర్వాత కొంతకాలానికే ఆయన సతీమణి క్షయ వ్యాధి బారినపడి మరణించారు. బంధుమిత్రులు ఆయనను రెండవ వివాహం చేసుకోవలసిందిగా ఒత్తిడి చేశారు. కానీ ఎంతోకాలం వరకు ఆయన రెండవ వివాహం చేసుకోలేదు. ఆ బాధ మొదలయి ఎక్కువకాలం గడవకుండానే ఆయన తండ్రి సైతం మరణించారు. దానితో ఆయన తన స్థానంలో తన చిన్నసోదరుడయిన మౌల్వీ ముహమ్మద్ జలీల్ గారిని ఉంచి ఆ ఉద్యోగాన్ని

అధః సూచికలు

**185**. జనాబ్ ఇమ్దాద్ సాబిరీ రచించిన ' ఫరంగియోం కా జాల్ ', పేజీలు : 221, 230 క్రీ.శ.1949 లో ఢిల్లీ నుంచి ఈ పుస్తకం ప్రచురించబడింది.

కొనసాగించవలసిందిగా పేర్కొని మహారాజా తనకు ఇచ్చిన ఉద్యోగం నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఆయన కైరానహ్ కు చేరుకొని విద్యాబోధనలో నిమగ్నమవడంతో పాటు క్రైస్తవ ఖండనకు సంబంధించిన సేవలనందజేయడంలో నిమగ్నులయిపోయారు.

## క్రైస్తవ ఖండనకు సంబంధించిన సేవలు

గులామ్ అలీ షాహ్ ఖాన్‌ఖాహ్ వద్దనున్న అబ్దుల్ గనీ రాజు కోరిక మేరకు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) క్రైస్తవం మీద తన మొదటి రచన అయిన ' ఇజాలతుల్ ఔహామ్ ' అనే గ్రంథాన్ని ఫార్సీ భాషలో వ్రాయనారంభించారు. 'మద్‌రస-ఎ-సౌల్తియహ్ మక్కహ్ ముకర్రమహ్ ' నిర్వాహకులయిన హజ్రత్ మౌలానా ముహమ్మద్ సలీమ్ గారు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" 'ఇజాలతుల్ ఔహామ్ ' రచించబడుతున్న కాలంలోనే హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారు తీవ్రస్థాయిలో వ్యాధిగ్రస్తులయ్యారు. చివరకు లేచి నిలబడలేని, కూర్చోలేని మరియు నడవలేని స్థితికి ఆయన చేరుకున్నారు. కేవలం సైగల ద్వారా నమాజ్ ఆచరించేవారు.

బంధుమిత్రులు, శిష్యులు, పరామర్శించేవారు ఆయనలో పెరుగుతున్న బలహీనతను, వ్యాధితీవ్రతను చూసి ఆందోళన చెందారు. ఒకరోజు ఫజ్ర్ నమాజ్ తర్వాత ఆయన రోదించసాగారు. పరామర్శించేవారు జీవితం పట్ల నిరాశ చెంది ఆయన ఆ విధంగా రోదిస్తున్నారని భావించారు. బంధుమిత్రులు ఆయనకు సాంత్వన కలిగించాలని అభిలషించారు. అప్పుడు ఆయన ఈ విధంగా పేర్కొన్నారు: " దైవసాక్షిగా ! ఆరోగ్యానికి సంబంధించిన చిహ్నాలేవీ గోచరించడం లేదు. కానీ ఇన్‌షాఅల్లాహ్ ఆరోగ్యం చేకూరుతుంది. నేను రోదించడానికి గల కారణమేమిటంటే నా స్వప్నంలో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) విచ్చేశారు. ఆయనతో పాటు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) కూడా ఉన్నారు. హజ్రత్ అబూబకర్ (రజి) ఈ విధంగా పేర్కొన్నారు: " ఓ యువకుడా! నీ కొరకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క శుభవార్త ఏమిటంటే ఒకవేళ 'ఇజాలతుల్ ఔహామ్' గ్రంథ రచనే వ్యాధికి కారణభూతమయినట్లయితే అదే ఆరోగ్యానికీ కారణభూతమవుతుంది" ఆ శుభవార్తను విన్న తర్వాత నాలో ఎటువంటి ఆందోళనా లేదు. పైగా ఎంతో సంతోషిస్తున్నాను. ఆ ఆనందాతిశయం కారణంగానే ఈ కన్నీళ్ళు ఉబికివచ్చాయి. [186],,

అది భారతదేశంలో క్రైస్తవ మిషనరీలు తమ ఇస్లాం పట్ల శత్రుత్వానికి సంబంధించిన కార్యకలాపాలను విస్తృతస్థాయిలో కొనసాగిస్తున్న కాలం. పాస్టర్ ఫాండర్ ( Rev. C.C.P.



Fonder ) క్రైస్తవుల ప్రధాన నాయకునిగా ఉన్నారు. ఆయన ప్రతిచోటా ఇస్లాంకు వ్యతిరేకంగా విద్వేషపూరిత ప్రసంగాలను వెలువరించసాగారు. అలాగే ఆయన తన ' మీజానుల్ హఖ్ ' అనే పేరు గల పుస్తకంలో ఇస్లాం విషయంలో ఎన్నో సందేహాలను వెలువరించారు. వాటి కారణంగా ముస్లింలలో భయాందోళనలు మొదలవసాగాయి. క్రైస్తవ మతబోధకులు ఇస్లామీయ పండితుల మౌనం ద్వారా తప్పుడు రీతిలో ప్రయోజనం పొందసాగారు.

అప్పుడు పాస్టర్ ఫాండర్ తో ప్రజాబాహుళ్యం ముందు ఏదయినా బహిరంగ సభలో నిర్ణయాత్మక సంవాదాన్ని కొనసాగించి క్రైస్తవానికి సరయిన సమాధానమివ్వనంతవరకు ఆ తుపానును ప్రభావవంతమైన రీతిలో ఎదుర్కొనడం సాధ్యపడదని, అప్పుడే సామాన్య ప్రజలలో క్రైస్తవానికి సంబంధించి నెలకొన్న భయాందోళనలు పూర్తిగా దూరం కాగలవని, ఆధారాలు మరియు సంవాదానికి సంబంధించిన మైదానంలో క్రైస్తవం ఎంతటి శక్తిని కలిగియున్నదో వారు గ్రహించగలుగుతారని హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారు భావించారు.

## ఫాండర్ తో సంవాదం

హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) తన మిత్రుడయిన, బనారస్ రాజా వద్ద మీర్ ముఖ్‌తార్ గా సేవలందిస్తున్న మౌల్వీ ముహమ్మద్ అమీరుల్లాహ్ గారి ద్వారా పాస్టర్ ఫాండర్‌ను కలుసుకునేందుకై, తద్వారా సంవాదం కొరకు సంభాషించాలనే ఉద్దేశ్యంతో వెళ్ళారు. కానీ పాస్టర్ ఫాండర్ ఇంటిలో లేరు. దానితో 23, మార్చి, క్రీ.శ. 1854 నుంచి హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) పాస్టర్ ఫాండర్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపనారంభించారు. ఫాండర్ ప్రారంభంలో తప్పించుకునేందుకు ప్రయత్నించారు. చివరకు 7, ఏప్రిల్, క్రీ.శ. 1854 లో వ్రాయబడిన ఆఖరి లేఖలో సంవాదం నిర్ణయించబడింది.[187] ఇరువర్గాలకు చెందినవారి ఏకాభిప్రాయం మేరకు ప్రారంభ

**అధః సూచికలు**

**186**. ' ఏక్ ముజాహిద్ మ'మార్ ' , పేజీలు : 19, 20,

**187**. మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ఫాండర్‌తో జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలన్నీ వారి మధ్య జరిగిన సంవాదం యొక్క నివేదిక ప్రచురించబడినప్పుడు అందులో పేర్కొనబడ్డాయి.

( మిగిలినభాగం తరువాతి పేజీలో )

దశలను అధిగమించిన తర్వాత సోమవారం నాడు హిజ్రీశకం 1270 రజబ్ నెల 11 వ తేదీన, అనగా 10, ఏప్రిల్, క్రీ.శ. 1854 లో ఉదయం ఆగ్రాలోని కటడహ్ అబ్దుల్ మసీహ్ అక్బరాబాద్ లో సంవాదానికి సంబంధించిన మొట్టమొదటి సభ నిర్వహించబడింది. హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) తో పాటు డాక్టర్ ముహమ్మద్ వజీర్ఖాన్ గారు సహాయకులుగా ఉన్నారు. అలాగే ఫాండర్ తో పాటు పాస్టర్ ఫ్రెంచ్ సహాయకులుగా ఉన్నారు. సంవాద సభలో మొదటిరోజు హాజరయినవారిలో హాకిమ్ సద్ర్ దీవానీ మిస్టర్ స్మిత్, సూబహ్ బోర్డ్ అధ్యక్షుడయిన మిస్టర్ క్రిస్పన్ సేకండ్, ఆ ప్రాంత సైనిక మెజిస్ట్రేట్ మిస్టర్ విలియమ్, ప్రభుత్వ అనువాదకులయిన మిస్టర్ లీడర్ లీ, పాస్టర్ విలియమ్ గాల్బన్, ముఫ్తీ రియాజుద్దీన్ గారు, 'ముత్లఉల్ అఖ్బార్' నిర్వాహకులయిన మున్షీ ఖాదిమ్ అలీ గారు మొదలయినవారు ప్రత్యేకంగా ప్రస్తావించదగినవారు.

వారు కాకుండా దాదాపు ఆరువందల మంది ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు మరియు సిక్కులు ఆ సభకు హాజరయ్యారు. ఆ సంవాదం కొరకు ఐదు అంశాలు నిర్ణయించబడ్డాయి:

(1) బైబిల్ లో ప్రక్షిప్తాలు (2) కొట్టివేత ఉనికి (3) త్రిత్వం (4) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క దైవదౌత్యం (5) ఖుర్ఆన్ వాస్తవికత. ఆ సంవాదం కొరకు షరతు ఏమని విధించబడినదంటే ఒకవేళ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు అందులో ప్రాబల్యం వహించిన పక్షంలో ఫాండ్ ముస్లింగా మారిపోవాలి. ఒకవేళ ఫాండర్ ప్రాబల్యం వహించినట్లయితే మౌలానా (ర) క్రైస్తవులుగా మారిపోవాలి.

## సంవాదం యొక్క మొదటి రోజు

సంవాదానికి చెందిన మొదటి మూడు అంశాల విషయంలో మొదట మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారు అభ్యంతరాలను లేవనెత్తితే ఫాండర్ వాటికి సమాధానాలు ఇవ్వవలసియుంటుందని నిర్ణయించబడింది. అయితే ఆఖరి రెండు అంశాల విషయంలో అందుకు

అధః సూచికలు

( 187 వ అధఃసూచిక తరువాయి భాగం )

దానిని అరబీ భాషలో షేఖ్ రఫాఈ ఖౌలీ (ర) ' అల్ బహ్సుష్షరీఫ్ ' పేరుతో అనువదించారు. అది 'అమలియహ్ ఇస్తంబోల్ ప్రచురణాలయం' ద్వారా హిజ్రీశకం 1315 లో ప్రచురించబడిన ' ఇజ్హారుల్ హఖ్ ' గ్రంథం యొక్క అధఃసూచికలలో పేర్కొనబడింది.



విరుద్ధంగా జరుగుతుంది.[188] అన్నింటికంటే ముందు 'బైబిల్ లో కొట్టివేత (తొలగింపులు)' కు సంబంధించిన చర్చ మొదలయింది. మౌలానా మొదట ' కొట్టివేత ' యొక్క వాస్తవికతను వెల్లడించారు. ఆ తర్వాత ముస్లింల దృష్టిలో దాని అర్థమేమిటో తెలియజేశారు. ఆ తర్వాత ' బైబిల్ లోని కొన్ని ఆదేశాలు రద్దుపరచబడ్డాయి మరియు కొన్ని రద్దుపరచబడలేదు' అనే ముస్లింల యొక్క వాదాన్ని వినిపించారు. ఫాండర్ రెండింటికి సంబంధించిన ఉదాహరణలను అడిగారు. అప్పుడు మౌలానా (ర) ఈ విధంగా పేర్కొన్నారు: " ఉదాహరణకు బైబిల్ లో విడాకుల నిషేధానికి సంబంధించి ఏ ఆదేశమయితే ఉన్నదో అది రద్దుపరచబడింది. కానీ బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని మార్కు సువార్త యొక్క 12 వ అధ్యాయంలో దేవుని ఏకత్వానికి సంబంధించి ఏ ఆదేశమయితే ఇవ్వబడినదో అది రద్దుపరచబడలేదు " అప్పుడు ఫాండర్ ఈ విధంగా పలికారు: " బైబిల్ యొక్క ఏ ఆదేశమూ రద్దుపరచబడజాలదు. ఎందుకంటే బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని లూకా సువార్త యొక్క 21 వ అధ్యాయపు 33 వ వాక్యంలో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క వాక్కు ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

**" ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలేమాత్రమును గతింపవు "**

( లూకా సువార్త, 21 : 33 )

మౌలానా రహ్మతుల్లాహ్ (ర) అందుకు ఈ విధంగా సమాధానమిచ్చారు: " ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఈ వాక్కు ఆయన యొక్క అన్ని మాటలకు కాదు, కేవలం 21 వ అధ్యాయంలో పేర్కొనబడిన మాటలకు మాత్రమే వర్తిస్తుంది. "

ఫాండర్ ఈ విధంగా పలికారు : " కానీ పదాలు మాత్రం సర్వసామాన్యమైనవి "

అప్పుడు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) డీ. ఐలీ మరియు రిచర్డ్ మేంట్ ల బైబిల్ వ్యాఖ్యాన గ్రంథాల నుంచి ఆధారాన్ని పేర్కొన్నారు. అందులో స్వయంగా క్రైస్తవ పండితులు ఈ వాక్కులో ' నా మాటలు ' అనగా పైన పేర్కొనబడిన మాటలనే విషయాన్ని అంగీకరించినట్లుగా పేర్కొనబడియున్నది.

అధః సూచికలు

**188**. 'అల్ బహ్సుష్షరీఫ్ ఫీ మస్అలతున్నస్ఖ్ వత్తహ్రీఫ్ అలా బామష్ ఇజ్హారుల్ హఖ్, పేజీ : 46, సంపుటి : 1

ఆ విధంగా కొంతసేపు సంభాషణ జరిగిన తర్వాత ఫాండర్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) యొక్క ఆ అభ్యంతరానికి సమాధానమివ్వలేకపోయారు. ఆయన 'పేతురు వ్రాసిన మొదటి పత్రిక' యొక్క మొదటి అధ్యాయపు 23 వ వాక్యానికి చెందిన క్రింద పేర్కొనబడిన భాగాన్ని పఠించారు :

**" మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారు గనుక... "**

( పేతురు వ్రాసిన మొదటి పత్రిక, 1 : 23 )

ఫాండర్ ఈ విధంగా పేర్కొన్నారు: " దీనినిబట్టి దేవుని వాక్కు నిత్యం స్థిరంగా ఉంటుందని మరియు రద్దుపరచబడజాలదని నిరూపితమయింది. "

అప్పుడు హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పలికారు: " సరిగ్గా ఇటువంటి వాక్యమే తౌరాతు లోని పుస్తకమయిన ' యెషయా ' లో కూడా ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

**" గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును [189]"**

కనుక ఒకవేళ " వాక్కు సజీవంగా నిత్యముగా ఉండును" అనే వాక్యానికి భావం తప్పనిసరిగా 'అది ఎన్నటికీ రద్దుపరచబడజాలదు' అని గ్రహించవలసియున్న పక్షంలో మీరు తౌరాతు గ్రంథం విషయంలోనూ ' అది ఎన్నటికీ రద్దుపరచబడజాలదు, కొట్టివేయబడజాలదు' అని పేర్కొనవలసియుంటుంది. కానీ వాస్తవానికి దానికి చెందిన వందలాది ఆదేశాలను మీరు స్వయంగా 'రద్దుపరచబడినట్టివి' గా పేర్కొంటారు.

ఫాండర్ నిరుత్తరుడయి ఈ విధంగా పలికారు: " నేను ప్రస్తుతం కేవలం బైబిల్ లోని విషయాల రద్దు గురించి చర్చిస్తున్నాను "................. అప్పుడు డాక్టర్ వజీర్‌ఖాన్ గారు ఈ

**అథః సూచికలు**

**189**. ఇది బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథము లోని 'యెషయా' యొక్క 40 వ అధ్యాయపు 8 వ వాక్యము.



విధంగా పలికారు: " ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు (అపొస్తలులు) తమ కాలంలో విగ్రహములకు అర్పించినవాటిని, రక్తమును, గొంతు పిసికి చంపబడిన జంతువును మరియు జారత్వమును (వ్యభిచారమును) తప్ప మిగిలినవాటన్నింటినీ ధర్మసమ్మతం గావించారు. [190] దీనినిబట్టి విదితమవుతున్న విషయమేమిటంటే వారు బైబిల్ లోని ఇతర ఆదేశాలను సైతం రద్దుపరిచారు. అయితే ఇప్పుడు మీ దృష్టిలో వాటిలో సైతం కేవలం జారత్వము (వ్యభిచారము) మాత్రమే ధర్మసమ్మతం కానిదిగా నిలిచిపోయింది.

ఫాండర్ ఈ విధంగా పలికారు: " వాస్తవానికి ఈ విషయాల నిషేధం విషయంలో మా పండితుల మధ్య వైరుధ్యమున్నది. మేము ఇప్పటికీ విగ్రహములకు అర్పించబడినవాటిని నిషిద్ధమైనదిగానే పరిగణిస్తాము "

అప్పుడు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: " మీ పవిత్రుడయిన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక యొక్క 14 వ అధ్యాయపు 14 వ వాక్యంలో ఈ విధంగా పేర్కొన్నారు:

**" సహజముగా ఏదియు నిషిద్ధము కాదని నేను ప్రభువైన యేసునందు ఎరిగి రూఢిగా నమ్ముచున్నాను. అయితే ఏదైనను నిషిద్ధమని యెంచుకొనువానికి అది నిషిద్ధమే. "**

( అపొస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక, 14 : 14 )

అలాగే పౌలు తీతుకు వ్రాసిన పత్రిక యొక్క మొదటి అధ్యాయపు 15 వ వాక్యంలోనూ ఇటువంటి విషయమే పేర్కొనబడియున్నది. దీనినిబట్టి విదితమవుతున్న విషయమేమిటంటే ఈ విషయములన్నీ ధర్మసమ్మతములే. మరి మీరు వాటిని నిషిద్ధములని ఎందుకు పేర్కొంటారు?

**అథః సూచికలు**

**190**. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల (అపొస్తలులు) యొక్క ఈ ఫత్వా (ధార్మిక ప్రకటన ) బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని 'అపొస్తలుల కార్యములు' యొక్క 15 వ అధ్యాయపు 29 వ వాక్యంలో పేర్కొనబడియున్నది.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

ఫాండర్ నిరుపాయుడై ఈ విధంగా పలికారు : “ ఈ వాక్యాల కారణంగానే మా యొక్క పలువురు పండితులు ఈ విషయాలను ధర్మసమ్మతమైనవిగా పేర్కొన్నారు ”

ఆ తర్వాత మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) మరియు డాక్టర్ వజీర్‌ఖాన్ గారు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క వాక్కు విషయంలో కొట్టివేత మరియు రద్దుపరచబడడానికి సంబంధించిన మరికొన్ని ఉదాహరణలను సమర్పించారు. చివరకు బైబిల్ లోని ఆదేశాలు కొట్టివేయబడేందుకు అవకాశముందనే విషయాన్ని ఫాండర్ అంగీకరించారు. అయితే బైబిల్ లో ‘కొట్టివేత’ (లేదా రద్దుపరచబడడం) చోటుచేసుకుందనే విషయాన్ని అంగీకరించలేదు. అప్పుడు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: “ ప్రస్తుతానికి మేము మీ నుంచి ‘కొట్టివేత లేదా రద్దుపరచబడడం’ అనేది సంభవమనే విషయాన్ని అంగీకరించడాన్నే కోరుకుంటున్నాము. ఇక అది ఎప్పుడు సంభవించిందనే విషయానికొస్తే ఇన్‌షాఅల్లాహ్ దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) యొక్క దైవదౌత్యానికి సంబంధించి చర్చ జరిగినప్పుడు దానినీ మీరు ఆమోదిస్తారు. ”

అప్పుడు ఫాండర్ ఈ విధంగా పలికారు: “ సరే. ఇక ఇప్పుడు మీరు రెండవ చర్చనీయాంశమయిన ‘ ప్రక్షిప్తం ’ గురించి చర్చించండి ”

ఆ తర్వాత ‘ ప్రక్షిప్తం ’ గురించి చర్చ మొదలయినప్పుడు అన్నింటికంటే ముందు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఫాండర్ ను ఈ విధంగా ప్రశ్నించారు: “ మీరు అంగీకరించగలిగేందుకై నేను ఏ రకానికి చెందిన ప్రక్షిప్తాలకు సంబంధించిన ఋజువులను పేర్కొనమంటారో మీరు సెలవియ్యండి ”

అయితే ఫాండర్ దానికి విస్పష్టమైన సమాధానమేదీ ఇవ్వలేదు. అప్పుడు మౌలానా (ర) ఈ విధంగా ప్రశ్నించారు:

“ బైబిల్ లోని పుస్తకాల విషయంలో మీ విశ్వాసమేమిటో తెలియజేయండి. ‘ఆదికాండము’ నుంచి మొదలుకొని ‘ ప్రకటనల గ్రంథము’ వరకు వాటిలో పేర్కొనబడిన ప్రతి వాక్యం మరియు ప్రతి పదం దివ్యమైనదని, దేవుని (అల్లాహ్) యొక్క వాక్యమని మీరు పేర్కొంటారా? ”

ఫాండర్ ఈ విధంగా పేర్కొన్నారు : “ లేదు. మేము ప్రతి పదం గురించి ఏమీ చెప్పలేము. ఎందుకంటే మేము కొన్నిచోట్ల లేఖకుని తప్పు చోటుచేసుకుందనే విషయాన్ని అంగీకరిస్తాము”

మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: “ నేను ప్రస్తుతం లేఖకుని



తప్పిదాలను ప్రక్కనబెట్టి అవి కాకుండా ఇతర వాక్యాలు మరియు పదాల గురించి ప్రశ్నించాలనుకుంటున్నాను. ”

ఫాండర్ ఈ విధంగా పలికారు: “ నేను ఒక్కొక్క పదం గురించి ఏమీ చెప్పలేను ”

అప్పుడు మౌలానా (ర) ఈ విధంగా పేర్కొన్నారు: “ చరిత్రకారుడయిన యూసీబీస్ తన చరిత్రకు సంబంధించిన నాల్గవ గ్రంథం యొక్క పద్దెనిమిదవ అధ్యాయంలో ఈ విధంగా పేర్కొన్నారు: “ జస్టిన్ షహీద్ తరీఫూన్ యూదులకు ప్రతిగా కొన్ని శుభవార్తలకు సంబంధించిన విషయాలను ఉల్లేఖించి ‘యూదులు బైబిల్ క్రొత్తనిబంధనగ్రంథంలో నుంచి ఈ శుభవార్తలను తొలగించివేశారు’ అని ప్రకటించారు. ”

ఆ విధంగా పలికి మౌలానా రహ్మతుల్లాహ్ (ర) వాట్సన్ సంపుటి : 3, పేజీ : 32 మరియు ‘హోరన్ వ్యాఖ్యాన గ్రంథము’, సంపుటి : 4, పేజీ : 62 నుంచి వాటిలో సైతం జస్టిన్ యొక్క ప్రకటన పేర్కొనబడియున్నదని మరియు ఆరీనూస్, క్రీబ్, స్లిపర్‌జీస్, వై టేకర్ మరియు క్లార్క్ లు సైతం జస్టిన్ ను ధృవీకరించారనే విషయం పేర్కొనబడియున్నదనే విషయానికి సంబంధించిన ఆధారాలను చూపించారు.

ఆ తర్వాత మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: “ ఇప్పుడు చెప్పండి. జస్టిన్ ఈ శుభవార్తల గురించి ప్రస్తావించిన తర్వాత అవి దేవుని తరఫున అవతరించినట్లుగా ప్రకటించి యూదులపై వాటిని తొలగించడానికి సంబంధించి ఆరోపించారు గదా! ఈ విషయంలో ఆయన సత్యవంతుడా ? లేక అసత్యవాదియా? ఒకవేళ ఆయన సత్యవంతుడయిన పక్షంలో ‘యూదులు ప్రక్షిప్తానికి పాల్పడ్డారు’ అనే మా వాదం నిరూపితమవుతుంది. ఒకవేళ ఆయన అసత్యవాది అయిన పక్షంలో దాని అర్థం ఇది : ‘మీ దృష్టిలో గొప్ప పండితుడిగా పరిగణించబడే జస్టిన్ తన తరఫు నుంచి కొన్ని వాక్యాలను కల్పించి వాటిని దేవుని వాక్కుగా నిరూపించేందుకు ప్రయత్నిస్తున్నాడు”

అప్పుడు ఫాండర్ ఈ విధంగా పలికారు : “ జస్టిన్ ఒక మానవుడు మాత్రమే. ఆయన ద్వారా తప్పు జరిగిపోయింది ”

మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: “ హెన్రీ వాస్కాట్ యొక్క వ్యాఖ్యాన గ్రంథం యొక్క మొదటి సంపుటిలో ఈ విధంగా వివరణ పేర్కొనబడినది: ఆగస్టైన్

సైతం 'యూదులు పూర్వీకులయిన పెద్దల వయస్సుల విషయంలో ప్రక్షిప్తానికి పాల్పడ్డారు. ఆ విధంగా వారు హిబ్రూ ప్రతిని మార్చివేశారు. ' అని యూదులను ఆరోపిస్తారు. అంతేగాకుండా ప్రాచీన కాలానికి చెందిన క్రైస్తవ పండితులు సైతం ఈ విషయంలో ఆగస్టైన్ తో ఏకీభవిస్తారు మరియు ఆ ప్రక్షిప్తం హిజ్రీశకం 103 లో చోటుచేసుకుందనే విషయాన్ని అంగీకరిస్తారు. "

ఫాండర్ ఈ విధంగా సమాధానమిచ్చారు: " హెన్రీ మరియు వాస్కాట్ ఆ విధంగా వ్రాయడం వల్ల ఏమవుతుంది? వారిద్దరూ వ్యాఖ్యాతలు. వారు కాకుండా ఇంకా వందలాది మంది బైబిల్ కు వ్యాఖ్యానాలు వ్రాసియున్నారు "

అప్పుడు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: " అయితే ఆ ఇద్దరూ కేవలం తమ అభిప్రాయాలను వెల్లడించడం లేదు, ప్రాచీన కాలానికి చెందిన క్రైస్తవ పండితులందరి ఏకాభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు "

ఫాండర్ ఈ విధంగా పలికారు: " ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యోహాను సువార్త 5 : 46 మరియు లూకా సువార్త 24 : 27, 16 : 31 వాక్యాలలో పాతనిబంధన గ్రంథం యొక్క యాదార్థ్యం విషయంలో సాక్ష్యమిచ్చారు. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క సాక్ష్యానికి మించిన సాక్ష్యం మరెవరిది కాగలదు? "

డాక్టర్ వజీర్ఖాన్ ఈ విధంగా పలికారు: " విచిత్రమైన విషయమేమిటంటే ఏ గ్రంథం యొక్క వాస్తవికత మరియు యాదార్థ్యం విషయంలోనయితే సమస్త వివాదమున్నదో ఆ గ్రంథం నుంచే మీరు ఆధారాలను పేర్కొంటూ వాదిస్తున్నారు. బైబిల్ వాస్తవికత నిరూపించబడనంతవరకు మీరు అందులోని ఏ వాక్యాల ద్వారానయినా దాని వాస్తవికత మరియు యాదార్థ్యాన్ని ఎలా నిరూపించగలరు? ఒకవేళ మేము ఈ దృక్కోణాన్ని సైతం ప్రస్తుతం ప్రక్కనబెట్టినప్పటికీ సువార్తల యొక్క ఏ వాక్యాలనయితే మీరు ఆధారాలుగా పేర్కొన్నారో వాటి విషయంలోనూ సత్యశోధకుడయిన పేలీ క్రీ.శ. 1850 లో లండన్ నుంచి ప్రచురించబడిన తన గ్రంథం యొక్క మూడవ సంపుటి యొక్క మూడవ అధ్యాయంలో ' ఈ వాక్యాల ద్వారా పాతనిబంధనకు చెందిన ఈ పుస్తకాలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క కాలంలోనూ ఉండేవి. ' అనే విషయం తప్ప మరేమీ నిరూపితమవదు. కనుక ఆ పుస్తకాల ద్వారా పాతనిబంధన గ్రంథానికి చెందిన ఒక్కొక్క అక్షరం యొక్క యాదార్థ్యం నిరూపించబడజాలదు "

అప్పుడు ఫాండర్ ఈ విధంగా పేర్కొన్నారు: " ఈ విషయంలో మేము పేలీ మాటలను



అంగీకరించము "

మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: " ఒకవేళ మీరు పేలీ మాటను అంగీకరించని పక్షంలో మేము మీ మాటను అంగీకరించము. మా దృష్టిలో పేలీ పలికిన మాట సరియైనది "

కొంతసేపు చర్చలు, వాదాలు కొనసాగిన తర్వాత ఫాండర్ ఈ విధంగా పలికారు:

" నేను తౌరాతు యొక్క యథార్థతను నిరూపించేందుకై బైబిల్ నుంచి ఆధారాలను పేర్కొన్నాను. ఒకవేళ మీరు బైబిల్ ను సరియైనదిగా భావించని పక్షంలో బైబిల్ లో ప్రక్షిప్తాలు చోటుచేసుకున్నాయనే విషయాన్ని నిరూపించండి. "

డాక్టర్ వజీర్ఖాన్ ఈ విధంగా పలికారు:

" మీరు బైబిల్ నుంచి ఆధారాలను పేర్కొనడమనేది నిర్ణయించబడిన సూత్రాలకు విరుద్ధమే అయినప్పటికీ ఒకవేళ మీరు బైబిల్ లో చోటుచేసుకున్న ప్రక్షిప్తాల గురించి వినాలని కోరుకుంటున్నట్లయితే వినండి "

ఆ విధంగా పలికి డాక్టర్ వజీర్ఖాన్ గారు బైబిల్ ను చేతిలోకి తీసుకొని మత్తయి సువార్త యొక్క 1 వ అధ్యాయపు 17 వ వాక్యాన్ని పఠించనారంభించారు. అందులో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క వంశావళి విషయంలో ఎన్నో భారీ తప్పులు ఉన్నాయి.

ఫాండర్ అది విని ఈ విధంగా పలికారు: " తప్పు అనేది వేరే విషయం. ప్రక్షిప్తం (మూలంలో మార్పులూచేర్పులకు పాల్పడడం) అనేది వేరే విషయం. "

అప్పుడు డాక్టర్ వజీర్ఖాన్ గారు ఈ విధంగా పలికారు: " ఒకవేళ బైబిల్ పూర్తిగా దేవుని తరఫు నుంచి అవతరించినదే అయిన పక్షంలో అందులో తప్పుకు ఎంతమాత్రం ఆస్కారముండకూడదు. కనుక ఒకవేళ అందులో ఏదయినా తప్పు చోటుచేసుకున్న పక్షంలో తప్పనిసరిగా అది ప్రక్షిప్తం యొక్క పర్యవసానమే అయి ఉంటుంది. "

ఫాండర్ ఈ విధంగా పలికారు: " ఒక విషయం బైబిల్ యొక్క ప్రస్తుత ప్రతులలో పేర్కొనబడి ప్రాచీన ప్రతులలో అవి పేర్కొనబడకపోవడానికి సంబంధించిన ఉదాహరణను మీరు పేర్కొన్నప్పుడు మాత్రమే ప్రక్షిప్తం అనేది నిరూపితమవుతుంది. "

అప్పుడు డాక్టర్ వజీర్ఖాన్ గారు ' యోహాను వ్రాసిన మొదటి పత్రిక ' యొక్క 5 వ

అధ్యాయపు 7 వ మరియు 8 వ వాక్యాలను ఆధారాలుగా పేర్కొన్నారు.[191]

అప్పుడు ఫాండర్ ఈ విధంగా పలికారు: " అవును. ఈ చోట ప్రక్షిప్తం చోటుచేసుకుంది. అదేవిధంగా రెండు మూడు ఇతర చోట్ల కూడా ప్రక్షిప్తం చోటుచేసుకుంది. "

దివాణము యొక్క న్యాయమూర్తి అయిన, పాస్టర్ ఫ్రెంచ్ ప్రక్కన కూర్చొనియున్న స్మిత్ అది విని ఇంగ్లీష్ లో ఫ్రెంచ్ ను ఈ విధంగా ప్రశ్నించారు: " ఈ విషయమేమిటి? "

---

**అథః సూచికలు**

**191**. ఈ వాక్యాలు కేంబ్రిడ్జి యూనివర్శిటీ ప్రెస్ ద్వారా క్రీ.శ. 1956 లో అరబీ భాషలో అనువదించబడిన బైబిల్ లో, మెక్మిలన్, లండన్ ద్వారా క్రీ.శ. 1963 లో ఆంగ్లంలో ప్రచురించబడిన కేథొలిక్ బైబిల్ నాక్స్ వర్షన్, బైబిల్ సొసైటీ న్యూయార్క్ ద్వారా క్రీ.శ. 1958 లో ప్రచురించబడిన బైబిల్ కింగ్ జేమ్స్ వర్షన్ లో ఈ క్రిందివిధంగా పేర్కొనబడ్డాయి :

**" ఆకాశంలో సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా తండ్రి, వాక్కు మరియు పరిశుద్ధాత్మ మరియు ఈ ముగ్గురూ ఏకీభవించియున్నారు. ఇక భూమికి చెందిన సాక్ష్యమిచ్చునవి మూడు ఉన్నాయి, ఆత్మయు, నీళ్ళును, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించియున్నారు "**

ఇందులో గీత గీయబడిన భాగం ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితులందరి దృష్టిలో చేర్చబడినట్టిది. అనగా ఎవరో తన తరఫు నుంచి దానిని మూలంతో పాటు చేర్చివేయడం జరిగింది. క్రీస్‌బాఖ్ మరియు షోలజ్ ఇక్కడ ప్రక్షిప్తం చోటుచేసుకుందనే విషయంలో ఏకీభవించారు. ఇక హోరన్ అయితే ఈ భాగాన్ని తొలగించివేయవలసిందిగా సలహా ఇచ్చారు. కనుక బైబిల్ సొసైటీ లాహోర్ ప్రచురణాలయం ద్వారా క్రీ.శ. 1959 లో ప్రచురించబడిన బైబిల్ ఉర్దూ అనువాద ప్రతి నుంచి మరియు ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ ద్వారా క్రీ.శ. 1961 లో ప్రచురించబడిన బైబిల్ ఆధునిక ఆంగ్ల అనువాద ప్రతి నుంచి ఈ వాక్యం తొలగించివేయబడింది.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



ఫ్రెంచ్ ఈ విధంగా సమాధానమిచ్చారు: " వీరు హోరన్ మొదలయినవారి గ్రంథాల నుంచి ఆరేడు ప్రదేశాలను వెలికితీశారు. అక్కడ ప్రక్షిప్తానికి సంబంధించి అంగీకారం పేర్కొనబడియున్నది "

ఆ తర్వాత ఫ్రెంచ్ డాక్టర్ వజీర్‌ఖాన్ గారితో ఈ క్రిందివిధంగా పలికారు:

" పాస్టర్ ఫాండర్ కూడా బైబిల్ లో ఏడెనిమిది చోట్ల ప్రక్షిప్తం చోటుచేసుకున్న విషయాన్ని అంగీకరిస్తున్నారు. "

అప్పుడు కొంతమంది ముస్లింలు ' ముత్‌లఉల్ అఖ్‌బార్ ' పత్రిక నిర్వాహకునితో ఈ విధంగా పలికారు: " మీరు రేపటి సంచికలో పాస్టర్ ఫాండర్ గారి ఈ ఒప్పుకోలు విషయాన్ని ప్రచురించండి. " అప్పుడు ఫాండర్ ఈ క్రిందివిధంగా పలికారు :

" అవును. ప్రచురించండి. కానీ ఇటువంటి మామూలు స్థాయి ప్రక్షిప్తాల వల్ల బైబిల్ కు ఎంతమాత్రం నష్టం వాటిల్లదు. స్వయంగా ముస్లింలు న్యాయవంతంగా ఈ విషయం గురించి నిర్ణయించుకోవాలి "

ఆ విధంగా పలికి ఫాండర్ ముఫ్తీ రియాజుద్దీన్ వైపుకు చూడసాగారు. అప్పుడు ముఫ్తీ గారు ఈ క్రిందివిధంగా పలికారు:

" ఒకవేళ ఏదయినా మూలప్రతిలో ఒకచోట కల్పించబడిన విషయమున్నట్లుగా నిరూపితమయిన పక్షంలో అది విశ్వసనీయమైనదిగా పరిగణించబడజాలదు. మీరయితే బైబిల్ లో ఏడెనిమిది చోట్ల ప్రక్షిప్తాలు చోటుచేసుకున్నట్లుగా అంగీకరిస్తున్నారు. ఈ విషయాన్ని న్యాయమూర్తులు చక్కగా అర్థం చేసుకోగలరు "

ఆ విధంగా పలికి ముఫ్తీ గారు సివిల్ జడ్జి అయిన స్మిత్ వైపుకు చూశారు. కానీ స్మిత్ మౌనం వహించారు. అప్పుడు ముఫ్తీ గారు ఈ క్రిందివిధంగా పలికారు:

" చూడండి. బైబిల్ నిశ్చితంగా దేవుని వాక్కు కాజాలదనేదే కదా ముస్లింల వాదం. మీ యొక్క ఒప్పుకోలు ద్వారా కూడా ఈ విషయమే నిరూపితమవుతోంది "

అప్పుడు ఫాండర్ ఈ విధంగా పలికారు: " సభా సమయం నిర్ణయించబడినదానికంటే అరగంట మించిపోయింది. మిగిలిన చర్చను రేపు కొనసాగిద్దాము. "

అప్పుడు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారు ఈ విధంగా పలికారు:

" మీరు బైబిల్ లో ఎనిమిది చోట్ల ప్రక్షిప్తాలు చోటుచేసుకున్నాయనే విషయాన్ని అంగీకరించారు. మేము ఇన్షా అల్లాహ్ రేపు బైబిల్ లో యాభై లేదా అరవై చోట్ల ప్రక్షిప్తం చోటుచేసుకున్న విషయాన్ని నిరూపిస్తాము. కానీ మీరు మూడు విషయాలను దృష్టిలో ఉంచుకోవలసియుంటుంది. ఒకటి ఏమిటంటే మీ నుంచి మేము బైబిల్ లోని కొన్ని పుస్తకాల విషయంలో మూలానికి సమీప ఆధారాన్ని కోరతాము. దానిని మీరు పేర్కొనవలసియుంటుంది. రెండవది ఏమిటంటే మేము బైబిల్ లో యాభై లేదా అరవై చోట్ల ప్రక్షిప్తం చోటుచేసుకున్నట్లుగా నిరూపించినప్పుడు మీరు ఆ ప్రక్షిప్తాన్ని అంగీకరించవలసియుంటుంది లేదా వాటి విషయంలో వివరణను అందజేయవలసియుంటుంది. మూడవ విషయమేమిటంటే బైబిల్ లో ఏయేచోట్ల అయితే ప్రక్షిప్తాలు చోటుచేసుకున్నాయో వాటి గురించి చర్చను ముగించనంతవరకు మీరు బైబిల్ లో పేర్కొనబడిన ఏ విషయాన్నీ మీ వాదం కొరకు ఆధారంగా పేర్కొనకూడదు. "

ఫాండర్ ఈ విధంగా పలికారు: " మేము ఈ షరతులను అంగీకరిస్తున్నాము. కానీ ఒక షరతు ఏమిటంటే మీ ప్రవక్త (స) యొక్క కాలంలో ఏ బైబిల్ వాడుకలో ఉండేదనే విషయాన్ని సైతం మీరు తెలియజేయవలసియుంటుంది. "

మౌలానా రహ్మాతుల్లాహ్ (ర) ఈ విధంగా పలికారుం " ఈ షరతు మాకు అంగీకారమే. మేము ఇన్షాఅల్లాహ్ రేపు ఆ విషయాన్ని తెలియజేస్తాము. "

డాక్టర్ వజీర్ఖాన్ ఈ విధంగా పలికారు: " ఒకవేళ మీరు కోరినట్లయితే మౌలానా ఆ విషయాన్ని ఇప్పుడే తెలియజేయగలరు. "

ఫాండర్ ఈ విధంగా పేర్కొన్నారు: " లేదు. ఇప్పుడు ఆలస్యమయిపోయింది. రేపే విందాము. "

ఆ విధంగా మొదటి రోజు సభ ముగిసింది.

## సంవాదం యొక్క రెండవ రోజు

మొదటిరోజు సంవాదం యొక్క ప్రసిద్ధి దూరదూరాల వరకు వ్యాపించింది. అందుకే రెండవరోజు హాజరయినవారి సంఖ్య వెయ్యికి మించిపోయింది. బ్రిటీషు అధికారులు, క్రైస్తవులు, హిందువులు, సిక్కులు మరియు ముస్లిం ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఆ రోజు జరిగిన చర్చలో మొట్టమొదట ఫాండర్ ఒక సుదీర్ఘ ప్రసంగాన్ని వెలువరిస్తూ



ఖుర్ఆన్ లోని కొన్ని వాక్యాల ద్వారా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కాలం వరకు బైబిల్ తన నిజమైన స్థితిలో సురక్షితంగా ఉన్నదనే విషయాన్ని మరియు ఖుర్ఆన్ ఆ విషయాన్నే విశ్వసించవలసిందిగా పిలుపునిచ్చిందని నిరూపించేందుకు ప్రయత్నించారు. కానీ మౌలానా రహ్మాతుల్లాహ్ కైరాన్వీ (ర) మరియు డాక్టర్ వజీర్ఖాన్ గారు ఎంతో సముచితమైన మరియు ఆధారసహిత సమాధానాలనిచ్చి ఆయన యొక్క ఆధారాలన్నింటినీ నీరుగార్చివేశారు. ఆ తర్వాత మొదటి రోజు వలె బైబిల్ లో ఎన్నోచోట్ల ప్రక్షిప్తాలు చోటుచేసుకున్న విషయాన్ని నిరూపించారు. చివరకు ఫాండర్ మరియు ఫ్రెంచ్ లు ఈ విధంగా పలికారు: " ఈ తప్పులన్నీ లేఖకుని తప్పిదాలే. వీటిని మేము అంగీకరిస్తున్నాము. కానీ ఈ తప్పుల వల్ల ' మూలం ' యొక్క స్వచ్ఛత ఎంతమాత్రం ప్రభావితం కాదు "

హాజరయినవారు ఈ విధంగా ప్రశ్నించారు: " 'మూలం' అంటే మీ ఉద్దేశ్యంలో ఏమిటి?"

ఫాండర్ ఈ విధంగా పలికారు: " ఏ వాక్యాలలోనయితే త్రిత్వం, ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క దైవత్వం, పాపపరిహారం మరియు సిఫారసు మొదలయిన విషయాలు పేర్కొనబడ్డాయో అవి 'మూలం' గా పరిగణించబడతాయి "

మౌలానా రహ్మాతుల్లాహ్ (ర) ఈ విధంగా పలికారు: " ఎంతమాత్రం బోధపడని విషయమేమిటంటే బైబిల్ లో ఇన్నిచోట్ల ప్రక్షిప్తాలు చోటుచేసుకున్నాయనే విషయాన్ని మీరు అంగీకరించారు. మరి ( మీ ఉవాచ ప్రకారం) 'మూలం' అటువంటి ప్రక్షిప్తాల బారినపడకుండా సురక్షితంగా ఉందనేందుకు మీ వద్ద ఉన్న ఆధారమేమిటి? "

ఫాండర్ ఈ విధంగా పేర్కొన్నారు: " ఎందుకంటే ప్రత్యేకంగా అటువంటి విషయాలకు సంబంధించిన వాక్యాలు ప్రక్షిప్తాలకు గురయ్యాయనే విషయానికి గాను ఏదయినా ఆధారముండాలి. మీరు ఏదయినా ప్రాచీన బైబిల్ ప్రతిలో త్రిత్వం మొదలయినవాటికి సంబంధించిన విశ్వాసం పేర్కొనబడకుండా ఉండడాన్ని చూపించినప్పుడు మాత్రమే ఈ విషయం నిరూపితమవుతుంది"

మౌలానా రహ్మాతుల్లాహ్ (ర) ఈ విధంగా పలికారు: " మీరు ఏయే ప్రక్షిప్తాలనయితే అంగీకరించారో వాటి కారణంగా ఈ సమస్త గ్రంథం (బైబిల్) సందేహాస్పదమయిపోయింది. కనుక ఒకవేళ ఏదయినా అంశానికి సంబంధించి అది నిశ్చయంగా అల్లాహ్ యొక్క వాక్కు అని మీరు వాదించే పక్షంలో దానిని దేవుని వాక్కుగా నిరూపించేందుకై తగిన ఆధారాన్ని పొందుపరచవలసిన బాధ్యత మీదే అవుతుంది. "

అప్పుడు ఫ్రెంచ్ ఈ విధంగా పలికారు: " మీరు బైబిల్ యొక్క ఏ వ్యాఖ్యాతల ద్వారానయితే బైబిల్ లో ప్రక్షిప్తాన్ని నిరూపించారో ఆ వ్యాఖ్యాతలే త్రిత్వం మొదలయిన విశ్వాసాలు ప్రక్షిప్తానికి గురికాకుండా సురక్షితంగా ఉన్నాయని కూడా పేర్కొన్నారు. "

మౌలానా (ర) ఫాండర్ ను సంబోధించి ఈ విధంగా పలికారు:

" మీరు ఇప్పుడిప్పుడే 'కష్షాఫ్ ' మరియు ' బైజావీ ' అనే ఖుర్ఆన్ వ్యాఖ్యాన గ్రంథాల ద్వారా ఆధారాలను పేర్కొన్నారు గదా ? "

ఫాండర్ " అవును " అని సమాధానమిచ్చారు.

మౌలానా (ర) ఈ విధంగా పలికారు: " ఆ వ్యాఖ్యాతలే బైబిల్ లో ప్రక్షిప్తాలు చోటుచేసుకున్నాయని, హజ్రత్ ముహమ్మద్ (స) దైవప్రవక్త అని, ఆయనను తిరస్కరించేవారు అవిశ్వాసులుగా పరిగణించబడతారని కూడా పేర్కొనియున్నారు. మరి వారి యొక్క ఈ మాటలను సైతం మీరు అంగీకరిస్తారా ? "

ఫాండర్ " లేదు " అని సమాధానమిచ్చారు.

" ఇదేవిధంగా ' బైబిల్ లో ఇన్ని ప్రక్షిప్తాలు చోటుచేసుకున్నప్పటికీ త్రిత్వం మొదలయిన విశ్వాసాలు మాత్రం నిశ్చయంగా ప్రక్షిప్తానికి గురికాకుండా సురక్షితంగా ఉన్నాయి' అని పేర్కొనే మీ పండితుల విషయాన్ని మేము సైతం అంగీకరించము. అసలు విషయమేమిటంటే మేము మీ పండితుల వ్యాఖ్యలను 'నిందాపూర్వకంగా ' [192] ఉల్లేఖించాము. దాని అర్థం మేము వారి యొక్క ప్రతి మాటనూ అంగీకరిస్తామని ఎంతమాత్రం కాదు. "

అథః సూచికలు

**192**. అనగా మేము వారు వ్యక్తం చేసిన అభ్యంతరాలను ఆధారాలుగా పేర్కొంటూ మా వాదాన్ని నిరూపించేందుకు ప్రయత్నించడం ఎందుకు సరియైనదంటే ఒకవేళ నిజంగానే బైబిల్ లో ఆ ప్రదేశాలలో ప్రక్షిప్తాలు జరగని పక్షంలో ఆ క్రైస్తవ వ్యాఖ్యాతలు ఎంతమాత్రం ప్రక్షిప్తాన్ని అంగీకరించేవారు కాదు. వారి ఒప్పుకోలు ఆ ప్రదేశాలలో ప్రక్షిప్తం చోటుచేసుకుందనే విషయం నిరాకరించలేని రీతిలో నిరూపితమయిందనేందుకు ఆధారంగా నిలుస్తుంది.



ఫాండర్ ఈ విధంగా పలికారు: " ఏదిఏమయినప్పటికీ త్రిత్వం మొదలయిన విశ్వాసాల విషయంలో ప్రక్షిప్తం చోటుచేసుకోలేదు. అలాగే అందులో ఎటువంటి దోషమూ ఏర్పడలేదు. కనుక ఈ విషయాన్ని మీరు అంగీకరించనంతవరకు నేను చర్చను కొనసాగించను. ఎందుకంటే మేము త్రిత్వపు విశ్వాసం విషయంలో మేము బైబిల్ లో నుంచే ఆధారాలను పేర్కొంటాము "

అక్కడ హాజరయినవారిలో మౌలానా ఫైజ్ అహ్మద్ ఈ విధంగా పలికారు: " విచిత్రమైన విషయమేమిటంటే మీరు ఒక గ్రంథంలోని ఇంత పెద్ద భాగం విషయంలో ప్రక్షిప్తం చోటుచేసుకుందనే విషయాన్ని అంగీకరిస్తారు. అయినప్పటికీ దానిని దోషరహితమైనదిగా అంగీకరించాలనే విషయంలో మీరు పట్టుబడతారు. "

అక్కడితో చర్చ ముగిసిపోయింది. [193] ఫాండర్ మూడవ రోజున సంవాదంలో పాల్గొనేందుకు రాలేదు. ఆ తర్వాత మొదట డాక్టర్ వజీర్ఖాన్ గారితో మరియు ఆ తర్వాత హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారితో ఏప్రిల్, క్రీ.శ. 1854 వరకు ఫాండర్ సుదీర్ఘంగా ఉత్తరప్రత్యుత్తరాలు జరిపారు. కానీ మౌఖిక సంవాదంలో వలె కలం ద్వారా కొనసాగిన సంవాదంలోనూ ఆయన తన మొండిపట్టును విడనాడలేదు. డాక్టర్ గారు మరియు మౌలానా (ర) గారు సత్యవాదాన్ని పూర్తిగావించినప్పటికీ ఫాండర్ తన మొండివైఖరినే అంటిపెట్టుకొని ఉండిపోయారు. ఆ వ్రాతపూర్వక చర్చ సైతం ' సంవాదం యొక్క నివేదిక ' లో చేర్చబడియున్నది. దానిని ' మబాహిసహ్ మజ్హబీ' మరియు ' మురాసిలాతె మజ్హబీ ' పేరుతో సయ్యద్ అబ్దుల్లాహ్ అక్బరాబాదీ గారు మున్షీ ముహమ్మద్ అమీర్ గారి నిర్వహణలో 'మున్ఇమియ్యహ్ అక్బరాబాద్' ప్రచురణాలయం ద్వారా హిజ్రీశకం 1271 లో ప్రచురింపజేశారు. మొదటి భాగం ఫార్శీ భాషలో ' ప్రసంగ రూపంలో మౌఖికంగా కొనసాగిన సంవాదం యొక్క నివేదిక ' రూపంలో ప్రచురించబడింది. రెండవ భాగంలో డాక్టర్ ముహమ్మద్ వజీర్ ఖాన్ గారు మరియు పాస్టర్ ఫాండర్ ల మధ్య వ్రాతపూర్వకంగా కొనసాగిన సంవాదం ఉర్దూ భాషలో పేర్కొనబడింది. దాని అరబీ అనువాదం ' ఇజ్హారుల్ హఖ్ ' ( పాఠకులచే

అథః సూచికలు

**193**. మేము ఈ చర్చకు సంబంధించిన ఎంతో సంక్షిప్త సారాంశాన్ని మాత్రమే ఇక్కడ పొందుపరిచాము. ఇది ' అల్ బహ్సుష్షరీఫ్ ' గ్రంథం నుంచి గ్రహించబడింది. అయితే సంవాదానికి సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ఆ గ్రంథాన్నే పాఠకులు అధ్యయనం చేయగలరు.

ప్రస్తుతం చదవబడుతున్న ఈ ' సత్య ప్రకటన' అనే గ్రంథానికి మాతృక అయిన గ్రంథం) యొక్క ఎన్నో ప్రతులలో అథఃసూచికల వద్ద ప్రచురించబడింది.

మక్కాకు చెందిన షేఖ్ రఫాఈ ఖౌలీ (ర) వ్రాసిన క్రింద పేర్కొనబడిన విషయాన్ని బట్టి ఆ సంవాదం ఎంతగా అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందినదో అంచనా వేయవచ్చు :

" నేను ఆ సంవాదం జరిగిన తర్వాత హజ్ కొరకు మక్కాకు విచ్చేసిన ఎంతోమంది ద్వారా మక్కాలో ఆ సంవాదానికి సంబంధించిన స్థితిగతుల గురించి తెలుసుకున్నాను. పాస్టర్ ఫాండర్ ఆ సంవాదంలో లొంగిపోయిన విషయం [194] యథార్థమైన ఎడతెగమి స్థాయి వరకు చేరుకున్నది. "

## క్రీ.శ. 1857 లో జిహాద్ (ధర్మయుద్ధం)

సంవాదం జరిగిన తర్వాత మూడు సంవత్సరాల వరకు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారు గ్రంథరచనలో నిమగ్నులయ్యారు. చివరకు క్రీ.శ. 1857 లో మిణుకుమిణుకుమంటున్న మొగల్ సామ్రాజ్య దీపం ఆరిపోయింది మరియు భారతదేశంలో బ్రిటీషువారి ఆధిపత్యం పూర్తిగా వేళ్ళూనుకుంది. ఆ కాలానికి చెందిన అల్లాహ్‌కు ప్రీతిపాత్రులయిన ఇస్లామీయ పండితులతో కూడిన ఒక వర్గం తమ బాధ్యతను విస్మరించలేదు. అల్లాహ్ మార్గంలో పోరాడేందుకై ఆ వర్గం మైదానంలోకి వచ్చింది మరియు తమ శక్తియుక్తులు మరియు ధైర్యం మేరకు ధార్మిక సేవలను అందజేసింది.

క్రీ.శ. 1857 లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్యోద్యమ పోరాటం వాస్తవానికి ఏదో ఒక పటిష్టమైన ప్రణాళిక ద్వారా జరగలేదు.[195] అసలు జరిగిన విషయమేమిటంటే క్రీ.శ. 1757 లో ప్లాసీ యుద్ధం జరిగిన తర్వాత ఆంగ్లేయులు భారతదేశాన్ని పరిపాలించాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత వంద సంవత్సరాల వరకు భారతీయులలో ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్వేషాగ్ని జ్వాలలు

**అథః సూచికలు**

**194**. ' అల్ బహ్సుష్షరీఫ్ అలా బామష్ ఇజ్‌హారుల్ హఖ్, పేజీ : 5, సంపుటి : ఒకటి, ఇస్తంబోల్ ప్రచురణ



రగులుకున్నాయి మరియు అసాధారణ భావనలు వృద్ధి చెందసాగాయి. మరొకవైపు భారతీయులలోని ధైర్యసాహసాలను గమనించి వారిని ఆంగ్లేయులు తమ సైన్యంలో చేర్చుకున్నారు. అయితే భారతీయుల విద్వేషం మరియు నిరసన సైనికుల విద్రోహం ద్వారా వ్యక్తమయింది. ఆ విధంగా భారతీయ సైనికులు ఆంగ్లేయుల పట్ల విద్రోహానికి పాల్పడడంతోటే వంద సంవత్సరాలుగా బ్రిటీషువారి ప్రభుత్వంతో విసిగిపోయి ఉన్న సామాన్య ప్రజలకు విముక్తికి సంబంధించిన మార్గం గోచరించింది. దానితో దేశంలో పలు ప్రాంతాల్లో వివిధ సంఘాలు, వర్గాలు ఏర్పడ్డాయి. అలాగే ప్రతి ప్రాంతంలోనూ ఆ జిహాద్ (ధర్మయుద్ధం) కు సంబంధించి ఒక నాయకుడు ఎంచుకోబడ్డాడు. అయితే ఆ నాయకులు పరస్పరం సంబంధాలను కొనసాగించారా ? లేదా? అనే విషయం మనకు చరిత్ర గ్రంథాల ద్వారా తెలియబడదు.

ఆ తర్వాత థానభోన్ లో మరియు కైరానహ్ లో ఒక శ్రేణి ఏర్పాటు చేయబడింది. యోధుల బృందం ఆంగ్లేయులతో పోరాడసాగింది మరియు తనను తాను రక్షించుకోసాగింది. థానభోన్ లో హజ్రత్ హాజీ ఇమ్‌దాదుల్లాహ్ ముహాజిర్ మక్కీ (ర) నాయకునిగా, హజ్రత్ హాఫిజ్ జామిన్ షహీద్ (ర) జిహాద్ యొక్క అమీర్ గా, హజ్రత్ మౌలానా ఖాసిమ్ నానూత్‌వీ (ర) సైన్యాధ్యక్షునిగా, హజ్రత్ మౌలానా ముహమ్మద్ మునీర్ అహ్మద్ (ర) మౌలానా నానూత్‌వీ (ర) సహాయకునిగా , హజ్రత్ మౌలానా రషీద్ అహ్మద్ గంగూహీ (ర) సేనా సమూహాల రూపకర్తగా నిర్ణయించబడ్డారు. [196] వారే షామిలీ యుద్ధమైదానంలో బ్రిటీషు సేనలపై ఒక గడి

**అథః సూచికలు**

**195**. క్రీ.శ. 1857 లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన ఆ దృక్కోణం గురించి హజ్రత్ మౌలానా మనాజిర్ అహ్సన్ గీలానీ (ర.అ) తమ వైజ్ఞానిక రచన అయిన ' సవానిహ్ ఖాసిమీ ' లో విపులంగా పేర్కొన్నారు. ' దారుల్ ఉలూమ్ దేవ్‌బంద్ ' ఇస్లామీయ విశ్వవిద్యాలయానికి చెందిన ఏయే పెద్దలయితే ఆ జిహాద్ లో పాల్గొన్నారో వివరాల కొరకు ' సవానిహ్ ఖాసిమీ ' పుస్తకం యొక్క రెండవ సంపుటిలో 79 వ పేజీ నుంచి 208 వ పేజీ వరకు అధ్యయనం చేయగలరు.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

**196**. 'సవానిహ్ ఖాసిమీ', పేజీ : 127, సంపుటి : 2, హిజ్రీశకం 1373 లో దేవ్‌బంద్ ప్రచురణ

మీద దాడి చేసి షామిలీ ప్రాంతాన్ని జయించారు.

మరొకవైపు కైరానహ్ మరియు దానికి చుట్టుపక్కలి ప్రాంతాల కొరకు హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) నాయకునిగా మరియు చౌధరీ అజీముద్దీన్ గారు [197] సైన్యాధ్యక్షునిగా ఎంచుకోబడ్డారు. ఆ కాలంలో అస్ర్ నమాజ్ తర్వాత యోధుల బృందం శిక్షణ కొరకు కైరానహ్ కు చెందిన జామి' మస్జిద్ యొక్క మెట్ల మీద నగారా మోగించబడేది. అలాగే ఈ క్రిందివిధంగా ప్రకటించబడేది :

" దేశం దేవునిది మరియు ఆదేశం మౌల్వీ రహ్మతుల్లాహ్ గారిది "

ఆ కాలానికి చెందిన చారిత్రక ఉల్లేఖనాలు మరియు గ్రంథాల ద్వారా షామిలీ యుద్ధంలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు నిజంగానే పాల్గొన్నారా? లేదా? అనే విషయం మాకు తెలియలేదు. కానీ ఆంగ్లేయులు ఆయన మీద కూడా షామిలీ పై దాడి చేయడంలో పాత్రధారునిగా నింద మోపారనే విషయాన్ని ఆయన జీవితచరిత్రను వ్రాసిన రచయితలు తప్పనిసరిగా పేర్కొన్నారు. దానికి కారణం ఆ కాలానికి చెందిన కొంతమంది వ్యక్తులు రహస్య సమాచారాన్ని ఆంగ్లేయులకు అందజేయడమే. దాని పర్యవసానంగానే ఆంగ్లేయులు ఆయనకు వ్యతిరేకంగా అరెస్టు వారెంటును జారీ చేశారు. రహస్య సమాచారమందించిన వ్యక్తి మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) కైరానహ్ లోని దర్‌బార్ వాడలో ఉన్నట్లుగా ఆంగ్లేయులకు సమాచారమందించాడు. దానితో బ్రిటీషు సైన్యం కైరానహ్ లోని దర్‌బార్ వాడను మోహరించింది. ఆ వాడకు చెందిన ప్రధానద్వారం వద్ద సైనికులు ఫిరంగులను మోహరించారు. వారు వాడనంతటినీ తనిఖీ చేయనారంభించారు. స్త్రీలను మరియు పిల్లలను ఒక్కొక్కరిగా దర్బార్ వాడ నుంచి బయటికి పంపివేయడం జరిగింది. మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు గొప్ప యోధునిగా, దృఢసంకల్పంతో అరెస్టయ్యేందుకు సిద్ధంగానే ఉన్నారు. కానీ ఆయనకు సన్నిహితులయిన కొందరు పెద్దలు కనిపించకుండా ఎక్కడికయినా వెళ్ళిపోవలసిందిగా ఒత్తిడి చేశారు. కైరానహ్ కు సమీపంలో పంజేఠ్ అనే పేరు గల

అథః సూచికలు

**197**. చౌధరీ గారు విప్లవం తర్వాత హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారి వద్దకు మక్కాకు వచ్చేశారు. ఆయన అక్కడే పరమపదించారు. ( ' ఏక్ ముజాహిద్ మ'మార్, పేజీ : 29)



ఒక గ్రామం ఉంది. అందులో గొల్లవారయిన ముస్లింలు పెద్దసంఖ్యలో నివసించేవారు. అక్కడి ముస్లింలలో ఎక్కువమంది మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారి యోధుల బృందంలో చేరియున్నారు. వారు మౌలానా (ర) ను పంజేఠ్ కు విచ్చేయవలసిందిగా కోరారు.

దానితో వారి ఒత్తిడి మేరకు మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు అక్కడికి వెళ్ళిపోయారు. ఆ గ్రామ పెద్ద సత్సంకల్పం కలిగిన ఒక ముస్లిం. ఆ కాలంలో ఏ 'విద్రోహి' కయినా శరణు ఇవ్వడమంటే ప్రాణాలతో చెలగాటమాడటమే. అటువంటి సమయంలో ఆయన మౌలానా (ర) కు రక్షణ కల్పించారు. ఆయన త్యాగనిరతిని ఎంత ప్రశంసించినా తక్కువే.

మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) పంజేఠ్ లో ఉంటూనే కైరానహ్ కు చెందిన స్థితిగతులను తెలుసుకునేందుకై మరియు ప్రజలకు సాంత్వన కలిగించేందుకై మేకలను కాసేవారి వేషంలో స్వయంగా కైరానహ్ కు వచ్చిపోతుండేవారు. అలాగే ఇతర ప్రజలు సైతం ఆయనకు ముఖ్య సంఘటనలకు సంబంధించిన సమాచారాన్ని అందజేసేవారు.

# హిజ్రత్

ఒకరోజు బ్రిటీషు సైన్యానికి ఏదో ఒక రీతిలో మౌలానా (ర) పంజేఠ్ గ్రామంలో ఉన్నట్లుగా సమాచారమందింది. దానితో బ్రిటీషు సేనకు చెందిన ఒక ప్రసిద్ధ దళం మౌలానా (ర) ను అరెస్టు చేసేందుకై పంజేఠ్ కు బయలుదేరింది. ఆ గ్రామపెద్దకు ఆ విషయం తెలియగానే ఆయన ప్రజాసమూహాన్ని చెల్లాచెదురు గావించారు. ఆయన మౌలానా (ర) ను దోకుడు పారను తీసుకొని పొలంలో గడ్డి కోసేందుకు వెళ్ళిపోవలసిందిగా కోరారు. మౌలానా (ర) పొలానికి వెళ్ళి గడ్డి కోయనారంభించారు. బ్రిటీషు సైనికులు ఆ పొలానికి చెందిన కాలిబాట మీదుగా కొనసాగారు. మౌలానా (ర) ఆ స్థితి గురించి స్వయంగా ఈ క్రిందివిధంగా తెలియజేశారు:

" నేను గడ్డి కోయసాగాను. గుఱ్ఱపు గిట్టల ద్వారా ఎగిరే కంకరరాళ్ళు నా శరీరానికి తగలసాగాయి. నేను వారిని నాకు సమీపం నుంచి కొనసాగడాన్ని చూడసాగాను "

సైనికులు గ్రామాన్ని మోహరించారు. గ్రామపెద్ద బంధించబడ్డాడు. గ్రామమంతటినీ వారు తనిఖీ చేశారు. కానీ మౌలానా (ర) ఎక్కడున్నారో వారు తెలుసుకోలేకపోయారు. దానితో వివశులయి వారు కైరానహ్ కు వెనుదిరిగి వెళ్ళారు. మౌలానా (ర) అజ్ఞాతంలోకి వెళ్ళిపోయిన కారణంగా బ్రిటీషువారు స్థితిగతులపై అదుపును సాధించారు. మౌలానా (ర) పై అభియోగ వ్యాజ్యము

మోపబడింది. అలాగే వారెంటు సైతం జారీ చేయబడింది. అలాగే ఆయనను ' పరారయిన విద్రోహి' గా నిర్ధారిస్తూ ఆయనను పట్టి ఇచ్చినవారికి వెయ్యి రూపాయలు బహుమతిగా బ్రిటీషువారు ప్రకటించడం జరిగింది.

హిజ్రత్ అనే సున్నత్ ( ప్రవక్త సంప్రదాయం ) ప్రకారం ఆచరించే సౌభాగ్యం మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారి విధిరాతలో వ్రాయబడియున్నది. మౌలానా (ర) ఆ స్థితిగతులను పరిశీలించి హిజాజ్ కు హిజ్రత్ చేయాలని సంకల్పించుకున్నారు. ఆ కాలంలో హిజాజ్ కు చేరుకోవడం ఆషామాషీ క్రీడ కాదు. కానీ మౌలానా (ర) దృఢసంకల్పం మరియు ధైర్యసాహసాలతో అన్ని దశలనూ అధిగమించారు. మౌలానా (ర) తన పేరును ' ముస్లిహుద్దీన్ ' గా మార్చుకున్నారు. ఆయన కాలినడకన ఢిల్లీకు చేరుకున్నారు. మామూలు స్థాయి సందేహం కారణంగానే ముస్లింలను ఉరికొయ్యలకు వేలాడదీసే కాలంలో ఆయన అటువంటి సాహసానికి పూనుకున్నారు. అగ్ని మరియు రక్తంతో కూడిన ఆ సముద్రాన్ని అధిగమించడం సులభతరమేమీ కాదు. కానీ మౌలానా (ర) ఢిల్లీ నుంచి సూరత్ వరకు సైతం కాలినడకనే ప్రయాణించాలని సంకల్పించుకున్నారు. ఏ మౌలానా రహ్మతుల్లాహ్ అయితే నిత్యం గారాబంతో సుఖాలలో పెంచబడ్డారో ఆయన జైపూర్ మరియు జోధ్‌పూర్ కు చెందిన భయంకరమైన ఎడారుల గుండా మరియు ప్రమాదకరమైన మార్గాల గుండా శౌర్యవంతమైన సంకల్పంతో, స్థిరచిత్తంతో మరియు సహన స్థయిర్యాలతో పయనిస్తూ సూరత్‌కు చేరుకున్నారు.

కానీ సూరత్ ఓడరేవు నుంచి ఓడ ప్రయాణం సులభతరమేమీ కాదు. ఆ కాలంలో తెరచాప ఓడలు నడిచేవి. సంవత్సరంలో కేవలం ఒక ఓడ గాలి అనుకూలత ఉన్న సమయంలో సూరత్ నుంచి జిద్దహ్ కు పయనించేది. ఒక ఉత్తరం ఖరీదు నాలుగు రూపాయలుగా ఉండేది. ఎవరయితే హిజ్రత్ సంకల్పంతో స్వదేశాన్ని వీడతారో వారు దానితోపాటే ప్రాపంచిక సంబంధాలను మరియు పరస్పర సంబంధాలను జీవితకాలంలోనే అంతరింపజేసేవారు. ఆ విధంగా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, సహిస్తూ అల్లాహ్ మార్గంలో పోరాడే ఆ యోధుడు తన ప్రాణాలకు తెగించి ప్రకృతి తరపు నుంచి ' మన్ దఖలహూ కాన ఆమినా ' అనే బిరుదును పొందిన 'హిజాజ్' అనే పవిత్ర భూభాగానికి చేరుకున్నారు.

# ఆస్తి జప్తు చేయబడడం

ఇటు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) హిజాజ్ కు పయనమయ్యారో లేదో అటు ఆయనకు



వ్యతిరేకంగా పరోక్షంలో అపరాధ వ్యాజ్యాన్ని బ్రిటీషు ప్రభుత్వం కొనసాగించి మౌలానా (ర) కు చెందిన మరియు ఆయన కుటుంబానికి చెందిన ఆస్తులన్నింటినీ జప్తు చేసి వాటిని వేలం వేసేసారు. ఆ తీర్పు డిప్యూటీ కమీషనర్ కర్నాల్ తరపు నుంచి 30, జనవరి, క్రీ.శ. 1862 న వెలువడింది. ప్రభుత్వ దస్తావేజులలో ఆ వేలానికి సంబంధించిన అంశం ఈ క్రిందివిధంగా నమోదుచేయబడింది:

" కమాలుద్దీన్ అర్జీ మేరకు అపరాధ వ్యాజ్యం పానీపట్ కైరానహ్ నివాసి అయిన మౌల్వీ రహ్మతుల్లాహ్ అనే విద్రోహి [198] విషయం ఇండెక్స్‌లో నమోదు చేయబడింది. "

ఆ విధంగా క్రింద పేర్కొనబడిన ఆస్తులు వేలం వేయబడ్డాయి :

( 1 ) సరాయె ఖజూర్, దాని ఖరీదు ప్రభుత్వపరంగా ఐదువందల రూపాయలు

( 2 ) సరాయె చోడ్వే " " " " " "

( 3 ) సరాయె మారూఫ్ షేఖ్ ఫజ్‌లె ఇలాహీ

( 4 ) సరాయె ఖస్సాబాం

( 5 ) సరాయె లూ ఆబాద్

( 6 ) సరాయె మాలియాన్

'సరాయె' అనగా 'సత్రము' అని అర్థం. ఈ సత్రాలన్నీ మరియు విస్తృతమైన భూభాగాలు మరియు గృహాలు 1420 రూపాయలకు వేలంలో అమ్మివేయబడ్డాయి. వాటి అసలు ఖరీదు లక్షల రూపాయలు ఉంటుంది. ప్రభుత్వం తరపున జప్తు చేయబడిన సేద్యపు భూములు ఇవి కాకుండా విడిగా ఉన్నాయి.

# కారాగృహంలో

హజ్‌రత్ హాజీ ఇమ్‌దాదుల్లాహ్ ముహాజిర్ మక్కీ (ర) మౌలానా రహ్మతుల్లాహ్ (ర) కంటే ముందుగానే హిజ్రత్ చేసి మక్కాకు చేరుకొనియున్నారు. ఆయన 'బాబుల్ ఉమ్రహ్' కు

అథః సూచికలు

**198**. ' తారీఖె ఉరూజ్ అహదె సల్తనతె ఇంగ్లిషియహ్ హింద్, పేజీ : 675

ప్రక్కనే ఉన్న రబాతె దావూదియహ్ కు చెందిన ఒక గదిలో బసచేసియున్నారు. దాదాపుగా ప్రాతః కాలంలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) మక్కాకు చేరుకున్నారు. మతాఫ్ లో హజ్రత్ హాజీ ఇమ్దాదుల్లాహ్ (ర) ను ఆయన కలుసుకున్నారు. తవాఫె ఖుదూమ్ మరియు సఈ సందర్భంలో ఆయనకు హాజీ ఇమ్దాదుల్లాహ్ (ర) వెంట ఉన్నారు. ఆ తర్వాత ఇద్దరూ రబాతె దావూదియహ్ కు వచ్చేశారు. ఆ కాలంలో సుల్తాన్ అబ్దుల్ అజీజ్ఖాన్ ఉస్మానీ ఖిలాఫత్‌కు చెందిన ఖలీఫహ్ గా కొనసాగుతూ ఉండేవారు. షరీఫె మక్కహ్ అయిన అబ్దుల్లాహ్ బిన్ ఊన్ బిన్ ముహమ్మద్ , షేఖుల్ ఉలమా సయ్యద్ అహ్మద్ దహ్లాన్ (ర) మస్జిదె హరామ్ లో బోధించేవారు. షరీఫె మక్కహ్ ఆయనను ఎంతగానో గౌరవించేవారు. మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) తరచుగా షేఖుల్ ఉలమా (ర) గారి బోధన తరగతిలో కూర్చుండిపోయేవారు. షేఖుల్ ఉలమా షాఫిఈ ధర్మశాఖకు చెందినవారు. అందుకే ఆయన ఒకరోజు ప్రసంగిస్తూ ఒకానొక అంశం గురించి చర్చిస్తూ తన శాఖకు అధిక ప్రాధాన్యతనివ్వడంతో పాటు హనఫీ శాఖీయులకు చెందిన ఆధారాలను బలహీనమయినవిగా పేర్కొన్నారు. ఆనాటి బోధన ముగిసిన తర్వాత హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) షేఖ్ సయ్యద్ అహ్మద్ దహ్లాన్ (ర) ను మొట్టమొదటిసారి కలుసుకున్నారు. మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఆ అంశానికి సంబంధించి సంతృప్తికరమైన సమాధానాన్ని ఒక విద్యార్థిగా కోరారు. కాసేపు ప్రశ్నోత్తరాలు మరియు సంభాషన కొనసాగిన తర్వాత షేఖుల్ ఉలమా (ర) ఆ వ్యక్తి విద్యార్థి కారనే విషయాన్ని గ్రహించారు. అప్పుడు ఆయన మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ను వాస్తవిక స్థితిగతుల గురించి వాకబు చేశారు. అప్పుడు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) సంక్షిప్తంగా కొన్ని పరిస్థితుల గురించి తెలియజేశారు. రెండవరోజు షేఖుల్ ఉలమా (ర) మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ను తన ఇంటికి ఆహ్వానించారు. మౌలానా రహ్మతుల్లాహ్ (ర) తన ప్రియతమ సహచరులయిన హజ్రత్ హాజీ ఇమ్దాదుల్లాహ్ (ర) గారితో కలిసి షేఖుల్ ఉలమా (ర) ఇచ్చిన విందులో పాల్గొనేందుకు వెళ్ళారు. ఆ సమావేశంలో క్రీ.శ. 1857 విప్లవానికి సంబంధించిన స్థితిగతులన్నీ, ముఖ్యంగా క్రైస్తవుల ప్రచార కార్యకలాపాలు మరియు వాటి ఖండనలో ముస్లింల మహోన్నత విజయాలు ప్రస్తావనకు వచ్చాయి. షేఖుల్ ఉలమా (ర) వాటి గురించి విని ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఆయన హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) సుదీర్ఘంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ సమావేశంలోనే ఆయన మౌలానా రహ్మతుల్లాహ్ (ర) కు మస్జిదె హరామ్ లో బోధించేందుకై స్పష్టమైన అనుమతిని ప్రసాదించారు మరియు పండితులు మస్జిదె హరామ్ కార్యాలయంలో ఆయన పేరును నమోదుచేయించారు. మౌలానా రహ్మతుల్లాహ్ (ర) షేఖ్ దహ్లాన్ (ర) ద్వారా ఎంతగానో ప్రభావితులయ్యారు. ' ఇజ్హారుల్ హఖ్ ' ( పాఠకులచే చదవబడుతున్న 'సత్య ప్రకటన' అనే ఈ



గ్రంథానికి మాతృక ) యొక్క పీఠికలో మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఆయన గురించి ఎంతో ప్రేమతో, ప్రీతితో ప్రస్తావించారు.

## కాన్స్టంటైన్ కు మొదటి ప్రయాణం

క్రీ.శ. 1857 తర్వాత పాస్టర్ ఫాండర్ జర్మనీ, స్విట్జర్లాండ్ మరియు ఇంగ్లాండ్ లలో నివసించారు. ఆ తర్వాత లండన్ కు చెందిన చర్చి మిషనరీ సొసైటీ ఆయనను కాన్స్టంటైన్ కు సేవలందజేసేందుకై పంపించింది. అక్కడ ఆయన సుల్తాన్ అబ్దుల్ అజీజ్ ఖాన్ తో ఈ విధంగా పేర్కొన్నారు: 'నేను భారతదేశంలో ఒక ముస్లిం పండితునితో మతపరమైన సంవాదంలో పాల్గొన్నాను. అందులో క్రైస్తవానికి విజయం మరియు ఇస్లాంకు అపజయం దక్కాయి' సుల్తాన్ అబ్దుల్ అజీజ్ఖాన్ కు ధార్మిక విషయాల పట్ల ఎంతో ఆసక్తి ఉండేది. ఆయన వాస్తవం గురించి తెలుసుకునేందుకై షరీఫె మక్కహ్ అయిన అబ్దుల్లాహ్ పాషా పేర ఈ విధంగా ఫర్మానాను జారీ చేశారు: " హజ్ కాలంలో భారతదేశం నుంచి ఎవరయితే వస్తారో వారి నుంచి పాస్టర్ ఫాండర్ యొక్క సంవాదం మరియు క్రీ.శ. 1857 నాటి తిరుగుబాటుకు సంబంధించిన ప్రత్యేక స్థితిగతుల గురించి తెలుసుకొని బాబె ఖిలాఫత్‌కు తెలియజేయవలెను. "

షరీఫె మక్కహ్ కు ఆ సంవాదానికి సంబంధించి పూర్తి సమాచారం షేఖుల్ ఉలమా సయ్యద్ అహ్మద్ దహ్లాన్ (ర) ద్వారా తెలిసింది. దానితో ఆయన వెంటనే ఖలీఫహ్ కు సమాధానంగా ఆ సంవాదానికి సంబంధించిన సంక్షిప్త సమాచారంతో పాటు ఎవరితోనయితే ఫాండర్ భారతదేశంలో సంవాదం జరిపారో ఆ ఇస్లామీయ పండితుడు ప్రస్తుతం మక్కాలోనే ఉన్నారని తెలియజేశారు. సుల్తాన్ (ర) ఆ సమాచారాన్ని గ్రహించిన వెంటనే ఆయన హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ను కాన్స్టంటైన్ కు రావలసిందిగా ఆహ్వానించారు. దానితో హిజ్రీశకం. 1280 లో, అనగా క్రీ.శ. 1864 లో మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ప్రత్యేక రాజ అతిథి స్థాయిలో కానస్టంటైన్ కు చేరుకున్నారు.

పాస్టర్ ఫాండర్ కు మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) కాన్స్టంటైన్ కు వస్తున్నారనే విషయం తెలియగానే ఆయన కాన్స్టంటైన్ ను విడచి వెళ్ళిపోయారు. సుల్తాన్ (ర) మౌలానా (ర) రాకడ సందర్భంలో ఇస్లామీయ పండితుల సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశానికి ప్రభుత్వ మంత్రిత్వశాఖకు చెందినవారితో పాటు పండితులందరూ ఆహ్వానించబడ్డారు. వారందరూ హజ్రత్

మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ద్వారా భారతదేశంలో క్రైస్తవ మత ఓటమి మరియు క్రీ.శ. 1857 నాటి స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. ఉస్మానియ రాజ్యంలో ఆ ఉపద్రవాన్ని అడ్డుకునేందుకై ప్రభుత్వం క్రైస్తవ మిషనరీలపై వివిధ రకాల ఆంక్షలను విధించింది మరియు కఠినమైన ఆదేశాలను జారీ చేసింది.

తరచుగా ఇషా నమాజ్ తర్వాత సుల్తాన్ (ర) ఎంతో శ్రద్ధతో మరియు ఆసక్తితో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారిని పిలిచేవారు. ఆ సమావేశంలో ఖైరుద్దీన్ పాషా తూనీసీ సద్రె ఆజమ్ మరియు షేఖుల్ ఇస్లామ్ మొదలయినవారు సైతం హాజరయ్యేవారు. సుల్తాన్ (ర) హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) యొక్క మహోన్నత ధార్మిక సేవలను ఎంతగానో కొనియాడారు మరియు ఎంతగానో గౌరవించి సత్కరించారు. అలాగే మౌలానా (ర) కొరకు ఎంతో విలువయిన నెలసరి పింఛనను నిర్ణయించారు.

## ‘ ఇజ్హారుల్ హఖ్ ’ రచన

సుల్తాన్ అబ్దుల్ అజీజ్ ఖాన్ (ర) మరియు ఉన్నత అధ్యక్షులయిన ఖైరుద్దీన్ పాషా లు అక్బరాబాద్ లో నిర్వహించబడిన సంవాదంలో చర్చనీయాంశాలుగా ఉన్న ఐదు అంశాలపై అరబీ భాషలో ఒక గ్రంథాన్ని మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) రచించాలని కోరుకున్నారు. దానితో హిజ్రీశకం 1280 లో రజబ్ మాసంలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ‘ ఇజ్హారుల్ హఖ్ ’ ( పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ఈ ‘ సత్య ప్రకటన ’ అనే గ్రంథానికి మాతృక అయిన గ్రంథం ) అనే మహత్తర గ్రంథాన్ని రచించనారంభించారు. హిజ్రీశకం 1280 లో జిల్హజ్జహ్ మాసంలో ఆరునెలల వ్యవధిలోనే ఆయన ఆ గ్రంథరచనను ముగించి సుల్తాన్ (ర) సేవలో సమర్పించారు.

మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ‘ఇజ్హారుల్ హఖ్’ గ్రంథానికి గాను వ్రాసిన పీఠికలో ఈ గ్రంథ రచనకు ప్రేరణ షేఖుల్ ఉలమా సయ్యద్ అహ్మద్ దహ్లాన్ (ర) యొక్క ఆదేశమని పేర్కొన్నారు. ఖైరుద్దీన్ పాషా ఆ విషయాన్ని చదివినప్పుడు మౌలానా (ర) తో ఈ విధంగా పేర్కొన్నారు: “ మీరు ఈ గ్రంథాన్ని అమీరుల్ మోమినీన్ (విశ్వాసుల నాయకులయిన ఖలీఫహ్) (ర) గారి కోరిక మేరకు వ్రాశారు గదా ! కనుక ఇందులో అమీరుల్ మోమినీన్ ప్రస్తావన ఉండాలి గదా! కానీ మీరు ఆయనకు బదులు మక్కాకు చెందిన షేఖుల్ ఉలమా గురించి ప్రస్తావించారేమిటి?”



అప్పుడు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా సమాధానమిచ్చారు:

“ ఈ కేవల ధార్మిక సేవలో ఏ ప్రాపంచిక లక్ష్యానికీ చెందిన వాసన సోకకూడదు. అంతేగాకుండా మక్కాలో స్వయంగా షేఖుల్ ఉలమా నన్ను ఆ స్థితిగతులను ఒక రచన రూపంలో గ్రంథస్థం గావించవలసిందిగా కోరడం జరిగింది. అప్పుడే నేను దాని ప్రాథమిక సమాచారాన్ని క్రోడీకరించే కార్యాన్ని ఆరంభించియున్నాను. రెండవ కారణమేమిటంటే ఈ గ్రంథ రచన యొక్క అసలు కారణం షేఖుల్ ఉలమాయే. ఏ కారణం చేతనయినా ఆయన ఒకవేళ నన్ను మక్కా నాయకుని వరకు చేర్చియుండని పక్షంలో నేను ఇక్కడి వరకు చేరుకొనియుండేవాడిని కాను మరియు ఈ సేవకు సంబంధించిన అవకాశం నాకు లభించియుండేది కాదు ”

మౌలానా రహ్మతుల్లాహ్ (ర) పేర్కొన్న ఈ కారణాలను ప్రశంసాపూర్వకంగా చూడడం జరిగింది.

కాన్స్టంటైన్ లో బస చేసినప్పుడు వివిధ చింతనాధోరణులకు చెందిన పండితులతో మౌలానా (ర) సంభాషిస్తూ ఉండేవారు. పాశ్చాత్య విద్య యొక్క ప్రభావాలు అక్కడ సైతం క్రమక్రమంగా ప్రజల మనోమస్తిష్కాలను భౌతికవాదం వైపుకు మరలించసాగాయి. అందుకే మౌలానా (ర) అక్కడే ఉంటూ ‘ తంబీహాత్ ’ (హెచ్చరికలు) పేరుతో ఒక పుస్తకాన్ని రచించారు. అందులో ఇస్లాం యొక్క మౌలిక విశ్వాసాలు పూర్తిగా బుద్ధిపరమైన ఆధారాలతో ఆయన నిరూపించారు. ఆ పుస్తకం ‘ ఇజ్హారుల్ హఖ్ ’ కు చెందిన పలు ప్రతులలో అథః సూచికల వద్ద ప్రచురించబడింది.

## ‘ మద్రస-ఎ-సౌల్తియహ్ ’ స్థాపన

కాన్స్టంటైన్ నుంచి వెనుదిరిగి వచ్చిన తర్వాత మౌలానా రహ్మతుల్లాహ్ (ర) మక్కాలో ఒక మద్రసహ్ (ధార్మిక విద్యాలయం) యొక్క ఆవశ్యకత ఎంతగానో ఉన్నట్లుగా గ్రహించారు. అలాగే ఆ మద్రసహ్ ధార్మిక విషయాలలో లోతయిన అవగాహనను కలిగియుండే ఇస్లామీయ పండితులను వెలువరించాలని ఆయన అభిలషించారు. ఆ కాలంలో మస్జిదె హరామ్ లో వివిధ ఇస్లామీయ పండితులు బోధించేవారు. వాటిని ఉస్మానియహ్ ఖలీఫహ్ యొక్క యంత్రాంగం పూర్తి శ్రద్ధతో పర్యవేక్షించేది. కానీ మొదటి విషయమేమిటంటే ఆ బోధన ఒకానొక పటిష్ఠమైన వ్యవస్థ మరియు విధానం ప్రకారం కొనసాగేది కాదు. చివరకు ఒక విద్య ప్రణాళిక సైతం నిర్ణయించబడలేదు. రెండవ విషయమేమిటంటే బోధనావిధానం ఎలా ఉండేదంటే ఆ బోధనను

వినేందుకై హాజరయ్యేవారు ఒక ప్రసంగాన్ని విన్నట్లుగా ప్రయోజనం పొందుతూ ఉండేవారు. అయితే విద్యార్థులలో అధ్యయన సామర్థ్యాన్ని మరియు వ్యక్తిగత సామర్థ్యాన్ని జనింపజేసేందుకై ఎటువంటి బోధనాశైలి ఆవశ్యకమో అది ఉండేది కాదు. తమ జీవితకాలంలో విద్యార్థులు అరబీ వ్యాకరణాన్ని, ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ని, ఖుర్‌ఆన్ వ్యాఖ్యాన విద్యను మరియు హదీసులను అధ్యయనం చేసేవారు, అది కూడా అసంపూర్ణ విధానంలో. అందుకే మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) మక్కాలోని భారతీయ ముహాజిర్లు మరియు శ్రేయోభిలాషులను ఈ విషయంపై దృష్టిని సారించవలసిందిగా కోరారు. అలాగే హిజ్రీశ. 1290 లో రమజాన్ నెలలో అలీగఢ్ జిల్లా నవాబ్ ఫైజ్ అహ్మద్ ఖాన్ గారి నివాసగృహంలోని ఒక భాగంలో మద్‌రసహ్ ను ప్రారంభించారు. ఆ తర్వాత హిజ్రీశకం. 1290 లో హజ్ కాలంలో కలకత్తాకు చెందిన గొప్ప దాతృత్వం గల ‘ సౌల్తున్నిసా’ అనే మహిళ హజ్ కొరకు మక్కాకు విచ్చేశారు. హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారి సలహా మేరకు ఆమె ఖందర్‌లియహ్ లో ఒక స్థలాన్ని కొనుగోలు చేశారు. ఆ స్థలంలో ఆవిడ స్వయంగా తన పర్యవేక్షణలో మద్‌రసహ్ భవనాన్ని నిర్మింపజేశారు. ఆ సద్గుణ సంపన్నురాలయిన మహిళ పేరుతోనే ఆ మద్‌రసహ్‌కు ‘మద్‌రస-ఎ-సౌల్తున్నిసా’ అని నామకరణం చేయడం జరిగింది.

ఆ మద్‌రసహ్ లో ఇస్లామీయ ధార్మిక విద్యల బోధనతో పాటు హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఒక పారిశ్రామిక పాఠశాలను సైతం నెలకొల్పారు. అందులో ముహాజిర్లు ( హిజ్రత్ చేసి మక్కాకు వచ్చి నివాసమేర్పరచుకున్నవారు) మరియు అరబ్బుల పిల్లలకు విద్యాశిక్షణలను అందజేయడంతో పాటు వారికి చేతిపనులు మరియు పారిశ్రామిక విద్యలను సైతం బోధించడం జరిగేది, తద్వారా హిజాజ్‌కు చెందినవారు మరియు ముహాజిర్ల పిల్లలకు ఆవశ్యక ప్రాథమిక విద్యను ముగించిన తర్వాత ఉన్నత విద్యలను అభ్యసించే అవకాశం లభించని పక్షంలో వారు గౌరవపూర్వకంగా తాము నేర్చుకున్న చేతిపనులు మరియు పారిశ్రామిక విద్యల ద్వారా భుక్తిని ఆర్జించుకోగలగాలని ఆశించబడింది.

ఈ మద్‌రసహ్ నేటివరకు అల్లాహ్ దయవలన మక్కాలో ‘ హారతుల్ బాబ్’ లో స్థిరంగా కొనసాగుతోంది. అది విద్యాబోధనకు సంబంధించిన సేవలతో పాటు ఇస్లామీయ ధర్మప్రచారం కొరకు విచ్చేసే సమూహాలకు, హజ్ యాత్ర కొరకు విచ్చేసే యాత్రికులకు మరియు సందర్శకులకు సేవలందించే బాధ్యతలను నిర్వర్తిస్తోంది. హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారి తర్వాత ఆయన సోదరుని కుమారుడయిన ముహమ్మద్ సిద్దీఖ్ గారి కుమారుడయిన హజ్‌రత్ మౌలానా



ముహమ్మద్ సఈద్ (ర) గారు [199] దాని నిర్వాహకులయ్యారు. యాభై సంవత్సరాల తర్వాత ఆయన తన జీవితపు చివరి దినాలలో ఆ బాధ్యతను తన యోగ్యుడయిన కుమారుడు హజ్‌రత్ మౌలానా ముహమ్మద్ సలీమ్ (ర) [200] గారికి అప్పగించారు. ఆయన అల్‌హమ్‌దులిల్లాహ్ నేటివరకు ఆ బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తున్నారు. అల్లాహ్ ఆయనకు సముచిత ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక!.

## కాన్‌స్టంటైన్ కు రెండవ ప్రయాణం

హిజ్రీశకం. 1299 లో ఉస్మానియహ్ ప్రభుత్వం ఉస్మాన్ నూరీ పాషా ను హిజాజ్ యొక్క గవర్నర్ గా నామినేట్ చేసింది. ఆయన ఎందుకో తెలియదు గానీ ‘మద్‌రస-ఎ-సౌల్తియహ్’ ను ఒక

---

**అథః సూచికలు**

**199**. మౌలానా ముహమ్మద్ సఈద్ (ర) గారి తండ్రి ముహమ్మద్ సిద్దీఖ్ (ర) అంబాలహ్ లో హెడ్ క్లర్క్ గా పనిచేసేవారు. ఆయన ఇంటికి సమీపంలో ఒక మిషన్ స్కూల్ ఉండేది. ముహమ్మద్ సిద్దీఖ్ (ర) గారు తన ఒకానొక స్నేహితుని సలహా మేరకు తమ కుమారుడయిన మౌలానా ముహమ్మద్ సఈద్ (ర) గారి ఆ స్కూల్‌లో చేర్పించారు. అప్పుడు ఆయన వయస్సు పది సంవత్సరాలు. ఆ సమయంలో హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) మక్కాకు హిజ్రత్ చేసియున్నారు. ఆయనకు ఈ విషయం తెలిసినప్పుడు ఎంతో విచారాన్ని వ్యక్తపరిచారు. అనగా ‘ ఇస్లాంకు శత్రువులయినవారికి వ్యతిరేకంగా పోరాడడంలోనే నా జీవితమంతా గడిచింది. కానీ నేడు నా వంశానికే చెందిన ఒక పిల్లవాడు వారితోనే సంబంధాలను కలిగియుండడం విచారకరం’ అని ఆయన విచారం వెలిబుచ్చారు. దానితో ఆయన తన వంశానికి చెందిన ప్రతి పెద్దకూ లేఖలు వ్రాశారు మరియు తాకీదు చేస్తూ ‘ ముహమ్మద్ సఈద్ ను మిషన్ స్కూల్ నుంచి తొలగించి వెనువెంటనే నా వద్దకు పంపివేయండి’ అని వ్రాశారు. మౌలానా ముహమ్మద్ సఈద్ (ర) గారి మాతృమూర్తి ఎంతో సజ్జనురాలు మరియు ధైర్యసాహసాలు గల మహిళ. ఆవిడ తన కుమారుడిని పన్నెండు సంవత్సరాల వయసులో మక్కాకు పంపివేశారు. హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఆయనకు విద్యాశిక్షణలను ఎంతో శ్రద్ధగా అందజేశారు. అలాగే తన మనవరాలితో ఆయన వివాహాన్ని

( మిగిలినభాగం తరువాతి పేజీలో )

అపరిచిత దేశానికి చెందిన ఉద్యమంగా అపార్థం చేసుకుని దాని పట్ల దురభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారు. చివరకు విషయం కాన్‌స్టంటైన్ వరకు చేరింది. ఆ సమయంలో సుల్తాన్ అబ్దుల్ మజీద్ ఖాన్ (ర) గారి ఖిలాఫత్ కొనసాగుతూ ఉండేది. ఆయన మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారిని పిలిపించారు. దానితో మౌలానా రహ్మతుల్లాహ్ (ర) రెండవ పర్యాయం కాన్‌స్టంటైన్ కు వెళ్ళారు. ఆ ప్రయాణంలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారి సోదరుని కుమారుడయిన మౌలానా బద్రుల్ ఇస్లామ్ (ర) గారు కూడా వెంట ఉన్నారు. హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) తన ఆ ప్రయాణానికి సంబంధించిన నివేదికను స్వయంగా ఈ క్రిందివిధంగా

---

**అథః సూచికలు**

( 199 వ అథఃసూచిక తరువాయి భాగం )

జరిపించారు. వివాహ సభలో హజ్రత్ హాజీ ఇమ్‌దాదుల్లాహ్ ముహాజిర్ మక్కీ (ర) సైతం హాజరయ్యారు. ఆయనతో మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: " ఏవిధంగానయితే ఒక స్వర్ణకారుడు బంగారాన్ని బట్టీలో వేసి కాల్చి వేడిచేస్తాడో అదేవిధంగా నేను ఈ పిల్లవాడికి తర్ఫీదునిచ్చి తీర్చిదిద్దాను " హజ్రత్ మౌలానా సఈద్ (ర) గారు హిజ్రీశకం. **1357** లో కైరానహ్ లో మరణించారు. ఆయన యాభై సంవత్సరాల పాటు 'మద్‌రస-ఎ-సౌల్తియహ్' నిర్వాహకునిగా కొనసాగారు.

( కరాచీ నుంచి వెలువడే 'ఖౌమీ జబాన్' మాసపత్రిక, క్రీ.శ. **1966** సెప్టెంబర్ సంచిక,

అంశం: 'మౌలానా ముహమ్మద్ సఈద్ (ర) ' రచన : ఇమ్‌దాద్ సాబిరీ )

**200**. మౌలానా ముహమ్మద్ సలీమ్ గారు మక్కాలో జన్మించారు. ఆయన అక్కడే విద్యనభ్యసించారు. ఆయన పదిహేను లేదా ఇరవై సంవత్సరాల పాటు 'మద్‌రస-ఎ-సౌల్తియహ్' లో బోధించారు. హిజ్రీశకం **1346** నుంచి మద్‌రసహ్ యొక్క ఉప నిర్వాహకులయ్యారు మరియు హిజ్రీశకం **1357** తర్వాతి నుంచి దాని నిర్వాహకులయ్యారు. మేము హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారి గురించి ప్రస్తావించే సమయంలో ఎక్కువగా మౌలానా ముహమ్మద్ సలీమ్ (ర) గారు రచించిన ' ఏక్ ముజాహిద్ మ'మార్ ' అనే సంక్షిప్తమైన, కానీ సమగ్రమైన పుస్తకం నుంచే విషయాలను గ్రహించి పొందుపరిచాము.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



పేర్కొన్నారు :

" హిజ్రీశకం. **1301** వ సంవత్సరంలో రబీఉల్ అవ్వల్ **20** వ తేదీన శనివారం నాడు మగ్‌రిబ్ సమయంలో మక్కా నుంచి జిద్దహ్ కు బయలుదేరాము. ఎనిమిదవ ఆగబోట్ లో ప్రయాణించాలనే ఆలోచనను విరమించుకున్నాము. ఆ తర్వాత బాబూర్ (ఓడ) మిస్రీ లో **15**, రబీఉస్సానీ, హిజ్రీశకం **1301** న బుధవారం నాడు మా ప్రయాణాన్ని ఆరంభించాము. ఆ ఓడ గురువారం నాడు ఉదయం వేళ ఓడ బయలుదేరింది. సోమవారం నాటి రాత్రి (అనగా ఆదివారం నాడు సాయంత్రం) ఐదుగంటల వేళ సూయజ్ కు చేరుకున్నాము. ఉదయం పూట సోమవారం నాడు, అనగా **20**, రబీఉస్సానీ తేదీన బాబూర్ నుంచి దిగాము, ........... అక్కడి నుంచి మంగళవారం నాడు **21** వ తేదీన అలెగ్జాండ్రియా కు రైలులో ప్రయాణిస్తూ వెళ్ళాము. మూడు గంటలు మేము అలెగ్జాండ్రియాకు చేరుకున్నాము. మేము సఅదుల్లాహ్ బే గారి ఇంటిలో దిగాము..... ఆ తర్వాత ఎనిమిదవ రోజు............. బాబూర్ మిస్రీ ఓడలోకి ఎక్కి ప్రయాణాన్ని కొనసాగించాము......... జిమాదియుల్ ఊలా మాసపు ఐదవ తేదీన సోమవారం నాడు ఇస్తాంబోల్ కు చేరుకున్నాము. ఎప్పుడయితే మా ఓడ చేరుకున్నదో అదే సమయానికి తక్షణమే ముస్తఫా వహబీ బే యాదిర్ (ఏ.డీ.సీ) మరియు హజ్రత్ సుల్తాన్ కే ఓడలోకి ఎక్కారు. వారిరువురూ కలిసి ఈవిధంగా పలికారు: " హజ్రత్ సుల్తాన్ మీకు ఎంతగానో సలామ్ చెప్పారు. అలాగే ఆయన తన ప్రత్యేక ఓడను మీ కొరకు పంపారు. పదండి " మేము అక్కడినుంచి బయలుదేరి సుల్తాన్ గారి రాజమహలు వరకు , అనగా సుల్తాన్ మర్‌హూమ్ అబ్దుల్ మజీద్ ఖాన్ గాజీ గారి కుమారులకు చెందిన మహలు వరకు చేరుకున్నాము. అక్కడ ఓడ నుంచి దిగి రెండు గుఱ్ఱాల బగ్గీలో కూర్చొని సుల్తాన్ గారి రాజమహలులోకి ప్రవేశించాము. రాజమహలులోని ఒక గదిలో మేము దిగాము. ఆ రోజు మమ్మల్ని కలుసుకునేందుకు కమాల్ పాషా గారు మరియు ఉస్మాన్ బే గారు మరియు అలీ బే మరియు నసీమ్ బే హజ్రత్ సుల్తాన్ గారి ముగ్గురు మంత్రులూ వచ్చారు. అలాగే హజ్రత్ సుల్తాన్ గారి సహవాసి అయిన సయ్యిద్ అహ్మద్ సఅద్ మదనీ గారు ఉదయం పూట మరియు రాత్రివేళ నుస్రత్ పాషా గారు విచ్చేశారు. ఆ తర్వాతి రోజు మంగళవారం నాడు ఉస్మాన్ పాషా గాజీ గారు మరియు బుధవారం నాడు ఏడవ తేదీన షేఖ్ హమ్‌జహ్ జాఫిర్ గారు మరియు సయ్యిద్ అహ్మద్ అస్‌అద్ మదనీ గారు మరియు కమాల్ పాషా గారు విచ్చేశారు మరియు రాత్రివేళ రెండవ స్థాయి మంత్రి అయిన అలీ బే గారు హజ్రత్ సుల్తాన్ గారి తరపున మమ్మల్ని సందర్శించి, యోగక్షేమాలు విచారించి రాజఠీవి గల గౌరవపూర్వక మర్యాద వచనాలను చేరవేశారు. ఎనిమిదవ తేదీన గురువారం నాడు షేఖ్ ముహమ్మద్ జాఫిర్ గారు విచ్చేశారు మరియు శుక్రవారం నాడు సుల్తాన్ అబ్దుల్

మజీద్ మర్‌హూమ్ గారి అల్లుడయిన హుస్నీ పాషా గారు మరియు సఫూత్ పాషా గారు మరియు ఇస్మాయిల్ హఖీ గారు మరియు సయ్యద్ ఫజల్ పాషా గారు విచ్చేశారు. అదేరోజు మగ్‌రిబ్ వేళ సుల్తాన్ గారి తరఫున నజరానాలు నా కొరకు, బద్రుల్ ఇస్లామ్ గారి కొరకు మరియు మౌల్వీ హజ్‌రత్ నూర్ (' మద్‌రస-ఎ-సౌల్తియహ్' యొక్క ప్రధానోపాధ్యాయులు) ) గారి కొరకు అందజేయబడ్డాయి, ................ 17 వ తేదీన శనివారం నాడు వహబీ బే గారు హజ్‌రత్ సుల్తాన్ తరఫున ' సుల్తాన్ గారి అభీష్టం ఏమిటనగా మీరు మీ భార్యాబిడ్డలను పిలిపించుకోండి. రబీ ఋతువు వచ్చేసింది. ఇప్పుడు చాలాకాలం వరకు ఇస్తంబోల్ యొక్క వాతావరణం ఎంతో చక్కగా ఉంటుంది ' అనే ఫర్మానాను వినిపించారు. అయితే ఆ ఆదేశాన్ని మృదువుగా తిరస్కరించడం జరిగింది.... మంగళవారం నాడు 'కేసయె మిఫ్‌తాహె కాబా' మరియు 'అఖీఖుల్ బహ్ర్' కు చెందిన ఒక తస్బీహ్ (జపమాల) మరియు సంగె మఖ్‌సూద్ తో తయారుచేయబడిన ఒక తస్బీహ్ పంపబడ్డాయి. ఆ తర్వాత మాకు ఈ విధంగా సెలవియ్యబడింది: " ఇందుకు కృతజ్ఞతగా నేను మీకు ' పాయ-ఎ-హరమైన్ షరీఫైన్ ' అనే బిరుదును ప్రసాదిస్తున్నాను. దానికి సంబంధించిన వస్త్రాలు సైతం పంపబడతాయి. " రజబ్ మాసపు ఆరవ తేదీన గురువారం నాడు అస్ర్ నమాజ్ తర్వాత సుల్తాన్ యొక్క రాజమహలులోకి మేము ప్రవేశించాము. మగ్‌రిబ్ తర్వాత మేము సుల్తాన్ గారిని కలుసుకున్నాము. ఆయన ఎంతో రాచమర్యాదలతో మా పట్ల వ్యవహరించారు. ఆయన తన సింహాసనం మీది నుంచి లేని రెండు అడుగులు ముందుకు వేసి నా చేతిని గట్టిగా తన చేతితో పట్టుకొని ఈ విధంగా పలికారు: ' పలు కార్యాలలో నిమగ్నమయిన కారణంగా నేను ఇంతవరకు మిమ్మల్ని కలుసుకోలేకపోయాను. ఆలస్యానికి ఇంతకు మించి వేరే కారణమేమీ లేదు. '.... నేను కూడా ఆయన కొరకు ప్రార్థించడంతో పాటు సముచిత కృతజ్ఞతాపూర్వక వచనాలను పలికాను"

ఆ తర్వాత సుల్తాన్ గారిని పలుమార్లు కలుసుకోవడం జరిగింది. వివిధ అంశాలు, సమస్యలు మరియు వ్యవహారల విషయంలో సంభాషణ జరిగింది. సుల్తాన్ గారు 'మద్‌రస-ఎ-సౌల్తియహ్' కొరకు సముచిత నెలసరి సహాయాన్ని నిర్ణయించడానికి సంబంధించిన భావనను సుల్తాన్ గారు వ్యక్తపరచగా అందుకు సమాధానంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రార్థించిన తర్వాత హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఈ విధంగా పేర్కొన్నారు:

" హరమైన్ షరీఫైన్ ( పవిత్ర మక్కా మరియు మదీనా పట్టణాలు ) లలో తమరు అమీరుల్ మోమినీన్ జారీ చేసిన సత్కార్యాలు ఎన్నో ఉన్నాయి. అలాగే ఇంకా ఎన్నో సత్కార్యాలు పూర్తిగావించబడవలసియున్నాయి. 'మద్‌రస-ఎ-సౌల్తియహ్' అనేది భారతదేశానికి చెందిన



ధర్మపరాయణులయిన మరియు సజ్జనులయిన ముస్లింల సహాయంతో నడుస్తోంది మరియు స్థిరంగా ఉన్నది. వారిని ఆ సత్కార్యంలో పాలుపంచుకొంటూ దానిని పర్యవేక్షించే భాగ్యానికి దూరం చేయడం సముచితం కాదు. ఆ విధంగా చేయడం నిశ్చయంగా అమీరుల్ మోమినీన్ గారి రాజఠీవి గల అనుగ్రహాలకు అతీతమేమీ కాదు. [201] "

ఆ కాలంలోనే సుల్తాన్ హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారి సోదరుని కుమారుడయిన మౌలానా బద్రుల్ ఇస్లామ్ గారిని తన అంతర్జాతీయంగా ప్రఖ్యాతి గాంచిన ' హమీదియహ్' గ్రంథాలయానికి నిర్వాహకులుగా చేశారు. ఆయన చివరి వరకు సుల్తాన్ గారి ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. సుల్తాన్ అబ్దుల్ హమీద్ గారు పదవీచ్యుతుడయ్యే ప్రమాదకర సమయంలో కేవలం ముగ్గురు వ్యక్తులు మాత్రమే సుల్తాన్ సేవలో మిగిలియున్నారు. వారిలో మౌలానా బద్రుల్ ఇస్లామ్ గారు కూడా చేరియున్నారు. కొంతకాలం పాటు అజ్ఞాతంలో గడిపిన తర్వాత ఆయన తన స్వస్థలమయిన కైరానహ్ కు తిరిగి వచ్చేశారు. [202]

చివరకు సుల్తాన్ గారితో వియోగానికి ముందు ఆఖరిసారిగా కలుసుకున్న తర్వాత మరుసటిరోజు ముస్తఫా వహబీ బేయావర్ మరియు ఖైరుద్దీన్ మొదలయినవారు విచ్చేశారు. సుల్తాన్ గారి తరఫున వ్యక్తిగత కానుకగా రత్నఖచిత కరవాలం హజ్‌రత్ మౌలానా (ర) కు అందజేయబడింది. అలాగే సుల్తాన్ గారి ఈ క్రింది పలుకులు ఉల్లేఖించబడ్డాయి:

" ఆయుధమనేది అల్లాహ్ మార్గంలో పోరాడే ప్రతి యోధుని కొరకు ఒక అలంకరణ "

మౌలానా రహ్మతుల్లాహ్ (ర) మక్కాకు చేరుకున్నప్పుడు ఆయనను స్వాగతించినవారిలో

---

**అథః సూచికలు**

**201**. ' ఏక్ ముజాహిద్ మ'మార్, 48 వ పేజీ నుంచి 52 వ పేజీ వరకు

**202**. క్రీ.శ. 1914 నాటి ప్రపంచయుద్ధంలో ఆంగ్లేయులు ఆయనను ఎంతగానో అనుమానించేవారు. అందుకే ఆయన లక్నోకు వెళ్ళిపోయారు. అక్కడ ఆయన 'నద్వతుల్ ఉలమా' ఇస్లామీయ విశ్వవిద్యాలయంలో అరబీ వ్యాకరణ అధ్యాపకునిగా నియుక్తులయ్యారు. మౌలానా హాలీ మర్‌హూమ్ గారితో ఆయన ఎంతో మంచి సంబంధాలను కలిగియుండేవారు.

( 'ఖౌమీ జబాన్ ', సెప్టెంబర్, క్రీ.శ. 1966 సంచిక, పేజీ : 58 )

హిజాజ్ గవర్నర్ అయిన ఉస్మాన్ నూరీ పాషా కూడా చేరియున్నారు. ఆయన అందరికంటే ముందు హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ను ఆలింగనం చేసుకున్నప్పుడు తాను ఆయనను అపార్థం చేసుకున్నందుకు గాను క్షమాపణ వేడుకున్నారు.

## కాన్స్టంటైన్ కు మూడవ ప్రయాణం

రెండవ ప్రయాణం నుంచి వెనుదిరిగి వచ్చిన తర్వాత కూడా మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) సుల్తాన్ గారితో మరియు వివిధ మంత్రులతో ఉత్తరప్రత్యుత్తరాలను జరుపుతూనే ఉన్నారు. ఆయన ఆఖరి దశలో వృద్ధాప్యం కారణంగా మరియు విస్తృతంగా పలు కార్యకలాపాలలో నిమగ్నమయిన కారణంగా ఆయన కంటిచూపు దెబ్బతిన్నది. హిజ్రీశకం **1303** లో మౌలానా కంటిచూపును పూర్తిగా కోల్పోయిన కారణంగా వ్రాసే, చదివే సామర్థ్యాన్ని కోల్పోయారు. సుల్తాన్ గారికి ఆ సమాచారం అందినప్పుడు ఆయన వెంటనే మౌలానా (ర) ను చికిత్స కొరకు కాన్స్టంటైన్ కు రావలసిందిగా ఆహ్వానించారు. ఆ ప్రయాణంలో మౌలానా (ర) యొక్క శిష్యుడు మరియు సేవకులయిన మౌల్వీ అబ్దుల్లాహ్ కూడా వెంట ఉన్నారు.

హిజ్రీశకం **1304** లో రమజాన్ నెలలో మౌలానా (ర) తిరిగి ఇస్తంబోల్ కు చేరుకున్నారు. అదేరోజు రెండు పర్యాయాలు సుల్తాన్ గారిని ఆయన కలుసుకున్నారు. మౌలానా (ర) ఇఫ్తార్ సైతం సుల్తాన్ గారితోనే చేశారు. ఆయన తరావీహ్ నమాజ్ ను సైతం అక్కడే చదివారు. అదే సమయంలో సుల్తాన్ గారు ఈ విధంగా పేర్కొన్నారు: “ మీ కనుల చికిత్స కొరకు నేను రేపు వైద్యులను సమావేశపరుస్తాను”. మరుసటిరోజు ఐదుగురు ప్రసిద్ధ వైద్యులు మౌలానా (ర) గారి కనులను పరీక్షించారు. ‘ కంటిపువ్వులు పూర్తిగా పోని కారణంగా రెండు నెలల తర్వాత మాత్రమే చికిత్స చేయడానికి వీలవుతుంది’ అని వైద్యులు పేర్కొన్నారు. దానితో మౌలానా (ర) కాన్స్టంటైన్ లోనే రెండు మూడు నెలలు ఉండిపోయారు. చివరకు వైద్యులు ఆపరేషన్ అవసరమని సూచించారు. ఆ కాలంలో ఆపరేషన్ అంటే ఎంతో ఆందోళన చెందే విషయంగా భావించబడేది. అందుకే మౌలానా (ర) ఆపరేషన్ కొరకు సంసిద్ధులు కాలేదు. మౌలానా (ర) పట ఎంతగానో ప్రేమానురాగాలతో వ్యవహరించడమే సుల్తాన్ గారి లక్ష్యం. కనుక మౌలానా (ర) గారి అభీష్టానికి వ్యతిరేకంగా ఆయన ఒత్తిడి చేయలేదు. సుల్తాన్ గారు మౌలానా (ర) కాన్స్టంటైన్ లోనే తన వద్ద ఉండాలని అభిలషించారు. ఒకానొక కలయిక సందర్భంలో ఆయన తన అభిలాషను వ్యక్తం చేశారు కూడా. కానీ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:



“ నేను బంధుమిత్రులందరినీ విడచిపెట్టి, స్వదేశాన్ని వీడి దేవుని శరణు వేడి ఆయన ద్వారం వద్దకు చేరుకొని అక్కడ పడియున్నాను. ఆయనే నన్ను కాపాడుకుంటాడు. నా ఆఖరి దశలో ఖలీఫహ్ ద్వారం వద్ద చనిపోయినట్లయితే ప్రళయదినాన నేను అల్లాహ్కు ముఖం ఎలా చూపను? ”

జీఖ‘దహ్ నెలలో మౌలానా రహ్మతుల్లాహ్ (ర) తిరిగి మక్కాకు వెళ్ళిపోయారు.

## సామాజిక సేవలు

మక్కాలో మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారు గడిపిన సమయంలో అక్కడికి చెందిన ఎన్నో సామాజిక మరియు సంస్కరణాత్మక కార్యకలాపాలలో పాలుపంచుకున్నారు. వాటిలో ముఖ్యమైనవి క్రింద పేర్కొనబడుతున్నాయి:

( 1 ) హిజాజ్ కు చెందిన ‘జుబేదహ్ కాలువ’ అనేది హారూన్ రషీద్ సతీమణి అయిన జుబేదహ్ జారీ కావించిన పుణ్యకార్యం. కానీ ఆ కాలువలో ఎన్నో లోపాలు ఏర్పడ్డాయి. నీటిని పొందే విషయంలో మక్కావాసులు ఎంతగానో కష్టపడవలసివచ్చేది. ఎంతోకాలంగా దానిని మరమ్మతు చేయవలసిన ఆవశ్యకత గుర్తించబడేది. ఆ కాలంలోనే ‘ వాహిదినా సేఠ్ ’ గా ప్రఖ్యాతిగాంచిన సేఠ్ అబ్దుల్ వాహిద్ గారు మక్కాకు విచ్చేశారు. ఆ అంశానికి సంబంధించి ‘మద్రస-ఎ-సౌల్తియహ్’ లో ఒక సలహామండలి సమావేశం నిర్వహించబడింది. అప్పుడు హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) జుబేదహ్ కాలువకు మరమ్మతు చేయించే బాధ్యతను తీసుకున్నారు. ప్రభుత్వం అనుమతితో ఆ కార్యం కొరకు ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. అందులో ముహాజిర్లకు చెందిన ప్రతి వర్గం నుంచి లబ్ధప్రతిష్ఠులయిన వ్యక్తులు ఎంపిక చేయబడ్డారు. ఆ కమిటీకి అధ్యక్షత వహించేందుకై మౌలానా రహ్మతుల్లాహ్ (ర) గారిని ఎంపిక చేయడం జరిగింది. కానీ మౌలానా (ర) ఆ కార్యం కొరకు తన శిష్యుడయిన, హనఫీయుల ముఫ్తీ అయిన షేఖ్ అబ్దుర్రహ్మాన్ సిరాజ్ గారిని మరియు మక్కాకు చెందిన షేఖుల్ ఉలమా ( ఇస్లామీయ పండితుల నాయకులు) ను యోగ్యులుగా భావించారు. అందుకే ఆయన స్వయంగా ఉపాధ్యక్షుని పదవిని స్వీకరించారు. సేఠ్ అబ్దుల్ వాహిద్ గారు జుబేదహ్ కాలువ యొక్క కోశాధికారిగా మరియు భౌరికునిగా నియమితులయ్యారు. ఆ విధంగా జుబేదహ్ కాలువ అనే నిత్యం కొనసాగే పుణ్యకార్యం వారి సాహసోపేత ముందడుగు కారణంగా మరల జీవం పోసుకుంది.[203]

( 2 ) ఏ సమయంలోనయితే హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) మక్కాకు చేరుకున్నారో అక్కడ తపాలాను పంపిణీచేసే ఏర్పాటు ఏదీ లేదు. అక్కడ పోస్టాఫీసు కూడా లేదు. ఆ కాలంలో వచ్చే పోస్టులు మస్జిదె హరామ్ యొక్క ద్వారం వద్ద ఉంచబడేవి. ఆ పోస్టు ఎవరికి చెందినదో ఆ వ్యక్తి దానిని వెదికి తీసుకెళ్ళేవాడు. హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ (ర) తపాలా కార్యాలయం ఏర్పాటు కొరకు కృషిచేశారు. ఆయన జీవితకాలంలో ఆ విషయంలో విజయం లభించలేదు. కానీ ఆయన తర్వాత మౌలానా ముహమ్మద్ సఈద్ (ర) గారు ఆ కృషిని కొనసాగించారు. ఆయన సుల్తాన్ అబ్దుల్ హమీద్ ను ఆ విషయం పట్ల దృష్టి సారించేలా చేసి ' బాబుల్ విదా' ' లో తపాలా కార్యాలయాన్ని (పోస్టాఫీసును) నిర్మింపజేశారు.[204]

( 3 ) మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఇస్లామీయ ధార్మిక విద్యాబోధనకు సంబంధించి ఒక ప్రత్యేక విధానాన్ని మరియు వ్యవస్థను రూపొందించారు. అలాగే మక్కాలో వ్యవస్థీకృత విధానంలో విద్యావ్యవస్థను నెలకొల్పారు

( 4 ) మౌలానా రహ్మతుల్లాహ్ (ర) మక్కాలో ఒక పారిశ్రామిక స్కూలును నెలకొల్పారు. అందులో ముహాజిర్లు మరియు స్థానికుల పిల్లలు ప్రాథమిక విద్యాశిక్షణలను పొందిన తర్వాత పారిశ్రామిక విద్యనూ అభ్యసించి దాని ద్వారా తమ కాళ్ళపై స్వయంగా నిలబడగలుగుతారు.

( 5 ) ఉస్మానీ నూరీ పాషా సుల్తాన్ అబ్దుల్ హమీద్ గారి అనుమతితో మస్జిదె హరామ్ ఆవరణలో రూపొందించబడియున్న ప్రభుత్వ గ్రంథాలయాన్ని హజ్ యాత్రికుల సౌకర్యార్థం పడగొట్టించినప్పుడు మౌలానా రహ్మతుల్లాహ్ (ర) ఆ రాళ్ళు మరియు నిర్మాణ వస్తువులతో 'మద్రస-ఎ-సౌల్తియహ్' కు సమీపంలో ఒక మస్జిద్ ను నిర్మింపజేశారు. దానికి చెందిన మూడు గోపురాలను పానీపట్ జిల్లా కర్నాల్ కు చెందిన నిర్మాణకారులు నిర్మించారు. ఆ మస్జిద్ యొక్క చారిత్రక నామం................ "ఖానయె రహ్మత్ " ( హిజ్రీ. 1304 ). ఈ మస్జిద్ నేటివరకూ అక్కడ స్థిరంగా ఉన్నది.

( 6 ) ' మద్రస-ఎ-సౌల్తియహ్' మరియు దాని శైలిలో హిజాజ్ లో నెలకొల్పబడిన ఇతర ఇస్లామీయ విద్యాలయాల ప్రయోజకత్వాన్ని హజ్రత్ ఇమ్దాదుల్లాహ్ ముహాజిర్ మక్కీ (ర) తన ప్రత్యేక

అథః సూచికలు

**203.** ' ఏక్ ముజాహిద్ మ'మార్ ', పేజీ : 53

**204.** ' ఖౌమీ జబాన్ ' మాసపత్రిక, కరాచీ, క్రీ.శ. 1966, " మౌలానా ముహమ్మద్ సఈద్ సాహెబ్" అనే వ్యాసం, రచన : జనాబ్ ఇమ్దాద్ సాబిరీ, పేజీ : 62



వారసులయిన హజ్రత్ మౌలానా అష్రఫ్ అలీ థానవీ (ర) పేర వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్న క్రింది పలుకుల ద్వారా అంచనా వేయవచ్చు :

" ఈ మద్రసహ్ మౌలానా ఖారీ అహ్మద్ మక్కీ (ర) కు చెందిన మద్రసహ్. ఇది మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారి మద్రసహ్ యొక్క శాఖ. మౌలానా (ర) గారి ధైర్యం మరియు శ్రద్ధ కారణంగా ఈ మద్రసహ్ నెలకొల్పబడింది. దీని పర్యవేక్షణ బాధ్యత ఖారీ హాఫిజ్ అహ్మద్ మక్కీ గారిపై మోపబడింది............. మాషాఅల్లాహ్ ఈ ఇస్లామీయ విద్యాలయాల ద్వారా మహోన్నత ప్రయోజనం చేకూరింది. [205] "

# మరణం

ఇస్లాం మరియు ముస్లింలకు వివిధ రకాలుగా వైజ్ఞానిక మరియు ఆచరణాత్మక సేవలను అందజేసిన తర్వాత అల్లాహ్ మార్గంలో పోరాడిన ఈ మహా యోధుడు ( మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ) డెబ్భై ఐదు (75) సంవత్సరాల వయస్సులో శుక్రవారం నాడు 22, రమజాన్, హిజ్రీశకం. 1308 న పరమపదించారు. గౌరవనీయ హరామ్ యొక్క భూభాగంలో ఖననం చేయబడే మహాభాగ్యం ఆయనకు ప్రాప్తమయింది. ' జన్నతుల్ ముఅల్లా ' అనే శ్మశానంలో హజ్రత్ ఖదీజతుల్ కుబ్రా సమాధి ప్రక్కన సత్యసంధులు మరియు అల్లాహ్ మార్గంలో వీరమరణం పొందినవారి సమాధుల సమీపంలో ఆయన సమాధి ఉంది. ఆ చిన్న పరిధిలో ఐదు సమాధులు ఉన్నాయి. వాటిలో హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారి సమాధి కాకుండా హజ్రత్ హాజీ ఇమ్దాదుల్లాహ్ ముహాజిర్ మక్కీ (ర) మరియు ' ఇక్మీన్ షరహ్ మదారికుత్తన్జీల్ ' గ్రంథ రచయిత మరియు 'షేఖుద్దలాయిల్ ' గా ప్రఖ్యాతి గాంచిన మౌలానా అబ్దుల్ హఖ్ గారి సమాధులు ప్రత్యేకంగా ప్రస్తావించదగినవి.

హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు తమ కాలానికి చెందిన లబ్దప్రతిష్ఠులయిన ఇస్లామీయ పండితులు మరియు అల్లాహ్‌కు ప్రీతిపాత్రులయిన (ఔలియా అల్లాహ్) వ్యక్తుల దృష్టిలో ఎంతగా ప్రియమైనవారో ఏ కాలంలోనయితే మౌలానా (ర) ఇస్తంబోల్

అథః సూచికలు

**205.** ' మక్తూబాతె ఇమ్దాదియహ్ ', కూర్పు : హజ్రత్ మౌలానా అష్రఫ్ అలీ థానవీ (ర), పేజీ : 6

కు వెళ్ళియున్నారో ఆ సమయంలో హజ్రత్ హాజీ ఇమ్దాదుల్లాహ్ ముహాజిర్ మక్కీ (ర) గారు మక్కా నుంచి హజ్రత్ మౌలానా రషీద్ అహ్మద్ గంగూహీ (ర), హజ్రత్ మౌలానా ముహమ్మద్ ఖాసిమ్ నానూత్వీ (ర), హజ్రత్ మౌలానా ముహమ్మద్ యాఖూబ్ నానూత్వీ (ర) మొదలయినవారి పేర తాను వ్రాసిన ఒక లేఖలో వ్రాసిన క్రింది పలుకుల ద్వారా అంచనా వేయవచ్చు:

" వ మౌల్వీ రహ్మతుల్లాహ్ హన్నూజ్ తష్రీఫ్ బఇస్తంబోల్ మైదారంద్, ఖుదాయె తఆలా మౌల్వీ సాహెబ్ రా జల్ద్ ఆరద్ [206] "

తర్జుమా : " వ మౌల్వీ రహ్మతుల్లాహ్ హన్నూజ్ తష్రీఫ్ బఇస్తంబోల్ మైదారంద్, ఖుదాయె తఆలా మౌల్వీ సాహెబ్ రా జల్ద్ ఆర "

# రచనలు

హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) యొక్క ఎన్నో రచనలు 'క్రైస్తవ మతఖండన' పై వ్రాయబడినవి ఉనికిలో ఉన్నాయి. ఆ రచనలకు సంబంధించిన సంక్షిప్త పరిచయం క్రింద పేర్కొనబడుతోంది:

## ( 1 ) ఇజాలతుల్ ఔహామ్

ఈ పుస్తకం పెద్ద గుణితము యొక్క 564 పేజీలలో హిజ్రీశకం. 1269 లో షాజహానాబాద్ లోని 'సయ్యదుల్ మతాబ' ' అనే ప్రచురణాలయం ద్వారా ప్రచురించబడింది. ఇది ఫార్సీ భాషలో వ్రాయబడింది. ఇందులో క్రైస్తవులకు చెందిన ఎన్నో చర్చలకు సమాధానాలు ఇవ్వబడ్డాయి. పాస్టర్ ఫాండర్ తన ' మీజానుల్ హఖ్ ' లో ఏయే అభ్యంతరాలనయితే వ్యక్తం చేయడం జరిగిందో వాటికి పటిష్ఠమైన రీతిలో సమాధానాలు ఇందులో పేర్కొనబడ్డాయి. త్రిత్వపు విశ్వాసం అనే అంశం మరియు 'శుభవార్త' అనే అంశం ఈ పుస్తకం యొక్క ప్రత్యేకతలు. ' ఇజాలతుల్ ఔహామ్ ' యొక్క ఈ ప్రతి యొక్క అధఃసూచికలో మౌలానా ఆలె హసన్ గారి ' ఇస్తిఫ్సార్ ' (పృచ్ఛ (అడుగుట) ) కూడా

అధః సూచికలు

**206**. ' ఇమ్దాదుల్ ముష్తాఖ్', పేజీ : 241, అష్రఫుల్ ముతాబ' థానభోన్, క్రీ.శ. 1929



ప్రచురించబడియున్నది. నేను (హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అధః సూచికల కూర్పుకర్త) నా కార్యంలో భాగంగా ఈ పుస్తకం ద్వారా ఎంతగానో సహాయం తీసుకున్నాను.

## ( 2 ) ఇజాలతుష్షుకూక్

ఈ పుస్తకం ఉర్దూ భాషలో ప్రచురించబడింది. ఇందులో క్రైస్తవుల యొక్క 39 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వబడ్డాయి. ఈ పుస్తకం రెండు సంపుటాలలో ఉన్నది. మొత్తం రెండు సంపుటాలలో కలిపి ఈ పుస్తకంలోని పేజీలు 1116 . ఇందులో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) గారి దైవదౌత్య ధృవీకరణ మరియు బైబిల్ లో చోటుచేసుకున్న ప్రక్షిప్తం అనే అంశాలు ఈ పుస్తకంలో ప్రధాన చర్చనీయాంశాలు. ఈ పుస్తకం యొక్క మొదటి సంపుటిని ' మద్రసతుల్ బాఖియాతుస్సాలిహాత్ మదారిస్ ' స్థాపకులు మరియు హజ్రత్ మౌలారా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారి ప్రత్యేక శిష్యులయిన మౌలానా అబ్దుల్ వహ్హాబ్ వేలూరీ గారు మద్రాసులో ప్రచురింపజేశారు. ఆ తర్వాత రెండవ సంపుటిని మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారి కుమారుడయిన మౌలానా జియాఉద్దీన్ గారు తన పర్యవేక్షణలో ప్రచురింపజేశారు.

## ( 3 ) ఇ'జాజె ఈసవీ

ఈ పుస్తకం కూడా ఉర్దూ భాషలోనే వ్రాయబడింది. ఈ పుస్తకం యొక్క అంశం ' బైబిల్ లో ప్రక్షిప్తం '. ఇది తన అంశం రీత్యా సాటిలేని గ్రంథరాజం. ఇది మధ్యస్థ గుణితము తో 600 పేజీలలో వ్రాయబడింది. ఇది మొట్టమొదటిసారి ఆగ్రా లోని రిజ్వీ ప్రచురణాలయం ద్వారా ప్రచురించబడింది. ఇది ప్రచురించబడిన సంవత్సరం హిజ్రీశకం. 1271. " జాలిక హదల్లాహి యహ్దీ బిహీ మంయ్యషాఉ ". ఇది చరిత్రను కలిగియున్నది.

## ( 4 ) ఔజహుల్ అహాదీస్

ఈ పుస్తకం యొక్క పూర్తి పేరు ' ఔజహుల్ అహాదీస్ ఫిల్ బతాలుత్తస్లీస్ '. ఇది 64 పేజీలలో వ్రాయబడిన చిన్న పుస్తకం. ఇందులో త్రిత్వపు విశ్వాసాన్ని బుద్ధిపరమైన మరియు ఉల్లేఖనాపూర్వకమైన ఆధారాల ద్వారా తప్పుడు విశ్వాసంగా నిరూపించడం జరిగింది. హిజ్రీశకం. 1292 లో ఢిల్లీలో ఈ పుస్తకం ప్రచురించబడింది. ( అయితే ఈ పుస్తకాన్ని ఈ పంక్తులను వ్రాస్తున్న నేను (హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అధఃసూచికల కూర్పుకర్త)

చూడలేదు. )

## ( 5 ) బరూఖుల్ అమ్అహ్

ఈ పుస్తకం ప్రచురణకు నోచుకోలేదు. ఇందులో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క దైవదౌత్యాన్ని ఆధారాలతో సహా నిరూపించడం జరిగింది. అలాగే దైవప్రవక్త పదవి పరిసమాప్తికి సంబంధించిన విశ్వాసం విషయంలో పాండిత్యంతో కూడిన చర్చ ఇందులో ఉన్నది.

## ( 6 ) ము‘దల్ అఊజాజుల్ మీజాన్

ఈ పుస్తకం పాస్టర్ ఫాండర్ వ్రాసిన ‘ మీజానుల్ హఖ్ ’ అనే పుస్తకానికి సమాధానంగా వ్రాయబడింది. పాస్టర్ సఫ్దర్ అలీ ‘ నూర్ అఫ్షాఁ ’ అనే క్రీ.శ. 1884 లో జూలై 24 వ తేదీన ప్రచురించబడిన పుస్తకం యొక్క 12 వ సంపుటిలో, 30 వ సంచికలో ఈ పుస్తకం గురించి ప్రస్తావించారు. దీనినిబట్టి ఈ పుస్తకం యొక్క వ్రాతప్రతి ఆయన వద్ద ఉన్నదని విదితమవుతోంది.

## ( 7 ) తఖ్లీబుల్ మతాఅన్

ఈ పుస్తకం పాస్టర్ లాస్మండ్ వ్రాసిన ‘ తహ్ఖీఖె దీనె హఖ్ ’ అనే గ్రంథానికి వ్రాయబడిన సమాధానం. కానీ శోచనీయమైన విషయమేమిటంటే ఈ పుస్తకం కూడా ప్రచురణకు నోచుకోలేదు.

## ( 8 ) మి‘యారుత్తహ్ఖీఖ్

ఈ పుస్తకం పాస్టర్ సఫ్దర్ అలీ వ్రాసిన ‘ తహ్ఖీఖుల్ ఈమాన్ ’ అనే గ్రంథానికి గాను ఆధారాలతో సహా విపులంగా వ్రాయబడిన సమాధానం.[207]

---

**అథః సూచికలు**

**207**. రచనల యొక్క ఈ జాబితా ‘ ఫరంగియోఁ కా జాల్ ’, రచన : ఇమ్దాదుల్ సాబిరీ, పేజీలు : 237, 238 నుంచి మరియు ‘ ఏక్ ముజాహిద్ మ‘మార్ ’, పేజీలు : 27, 28 నుంచి గ్రహించబడింది.



# “ ఇజ్హారుల్ హఖ్ ”

‘ క్రైస్తవ మత ఖండన ’ అనే అంశంపై మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) వ్రాసిన ఆఖరి సంచలనాత్మక మరియు వివాదాస్పద గ్రంథం ‘ ఇజ్హారుల్ హఖ్ ’. ఆరు అధ్యాయాలతో కూడిన ఈ గ్రంథంలో ఇస్లాం మరియు క్రైస్తవ మతాలకు చెందిన మౌలిక విభేదాలతో కూడిన అంశాలలో ఒక్కొక్క దాని గురించి ఎంత పటిష్ఠమైన రీతిలో, సంతృప్తికరమైన రీతిలో ఆధారాలతో సహా గొప్ప పాండిత్య ప్రకర్షతో వైజ్ఞానిక చర్చలు జరుపబడ్డాయంటే బహుశా ఏ భాషలోనూ ‘ క్రైస్తవ ఖండన’ అనే అంశంపై ఇంత విలువయిన సమాచారం క్రోడీకరించబడియుండదు. ఈ గ్రంథాన్ని మౌలానా (ర) కాన్స్టంటైన్ లో ఉంటూ ఆరు నెలల కాలంలో రచించారు. మూలగ్రంథం అరబీ భాషలో వ్రాయబడింది. దాని మొదటి ఎడిషన్ హిజ్రీశకం. 1281 లో ఇస్తంబోల్ లో ముద్రించబడింది. ఆ తర్వాత టర్కీకి చెందిన ఒక ఇస్లామీయ పండితుడు ‘ అబ్‌రాజుల్ హఖ్ ’ పేరుతో దానిని టర్కీ భాషలో అనువదించారు. ఆ తర్వాత ఉస్మానియహ్ ప్రభుత్వం యూరప్‌కు చెందిన వివిధ భాషల్లో మరియు ఫ్రెంచి భాషలో ఈ గ్రంథాన్ని అనువదింపజేసింది. పాస్టర్లు ప్రత్యేక శ్రద్ధతో ఆ అనువాద గ్రంథాలను విస్తృతంగా కొనుగోలు చేసి కాల్చివేశారు. ఈజిప్టులో ఈ గ్రంథం పలుమార్లు ప్రచురించబడింది. మౌలానా సలీముల్లాహ్ మర్హూమ్ గారు ఈ గ్రంథాన్ని ఉర్దూభాషలో అనువదించారు. కానీ అది ప్రచురించబడలేదు. ఆ తర్వాత మౌలానా గులామ్ అహ్మద్ భాంజారా అందేరీ గారు దానిని గుజరాతీ భాషలో అనువదించారు. అలాగే ఆ గ్రంథంలో పలుచోట్ల ప్రయోజనదాయకమైన అథఃసూచికలను సైతం ఆయన జోడించారు. ఆ గుజరాతీ అనువాద ప్రతి ద్వారానే ఒకానొక వ్యక్తి దానిని ఇంగ్లీషు భాషలో ‘ THE TRUTH REVEALED ’ పేరుతో అనువదించి ప్రచురింపజేశారు. ఈ ఆంగ్ల అనువాద ప్రతి నా వద్ద ఉన్నది. నేను ఈ గ్రంథం ద్వారా నా ఈ కార్యంలో ఎంతగానో ప్రయోజనం పొందాను.

ఈజిప్టు మరియు ఇస్తంబోల్ లో పలుమార్లు ప్రచురించబడినప్పటికీ ఈ గ్రంథం అరబీ భాషలోనూ దాదాపుగా లభ్యం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఇటీవలే మొరాకో కు చెందిన మత వ్యవహారాల మంత్రిత్వ శాఖ హిజ్రీశకం. 1384 లో దీనిని అత్యుత్తమ రీతిలో ప్రచురింపజేసింది. ప్రస్తుతం దానికి చెందిన మొదటి సంపుటిని మాత్రమే నేను చూస్తున్నాను. రెండవ సంపుటి కొరకు ఎదురుచూస్తున్నాను. ఈజిప్టుకు చెందిన ఒక ఇస్లామీయ పండితుడు గురువర్యులయిన ఉమ్రుద్దసూఖీ గారు ఈ పుస్తక పరిష్కరణ మరియు కూర్పుకు సంబంధించిన కార్యాన్ని నిర్వహించారు.

ఉర్దూ భాషలో ఈ గ్రంథం మొట్టమొదటిసారి ప్రజల ముందుకొస్తోంది. అల్లాహ్ దీనిని ప్రయోజనదాయకంగా మలిచి ప్రసిద్ధిమొనరించుగాక ! ఆమీన్ !

## సమీక్షలు

నిస్సందేహంగా ' ఇజ్‌హారుల్ హఖ్ ' ( తెలుగు భాషలో 'సత్య ప్రకటన' ) అనే ఈ గ్రంథం ఏ భాషలో ప్రచురించబడినా వైజ్ఞానిక ప్రపంచంలో భూకంపం సృష్టించింది. అలాగే ప్రతి వర్గానికి చెందినవారు దీనిని ఎంతగానో కొనియాడడం జరిగింది. హిజ్రీశకం. 1281 తర్వాత క్రైస్తవ ఖండన అనే అంశంపై వ్రాయబడిన ప్రతి పుస్తకం కొరకు ' ఇజ్‌హారుల్ హఖ్ ' అనే ఈ గ్రంథం మాతృకగా నిలిచింది. సత్యశోధకులయిన ఇస్లామీయ పండితులు మరియు పాత్రికేయులు ఈ గ్రంథాన్ని ప్రశంసిస్తూ ఏయే విషయాలనయితే వ్రాశారో వాటన్నింటినీ క్రోడీకరించి ఇక్కడ పొందుపరచడం మా కొరకు సాధ్యం కాదు. అయినప్పటికీ సమీప భూతకాలానికి చెందిన కొంతమంది ముఖ్యమైన పండితుల సమీక్షలను మేము క్రింద పేర్కొంటున్నాము :

## లండన్ టైమ్స్

' అఫ్‌జలు మా షహదత్ బిహిల్ అ'దా' ' ను దృష్టిలో ఉంచుకొని మేము అన్నింటికంటే ముందు ఒక ముస్లిమేతరుని సాక్ష్యాన్ని పొందుపరుస్తున్నాము. ' ఇజ్‌హారుల్ హఖ్ ' గ్రంథం ఇంగ్లీషు భాషలో అనువదించబడి ప్రచురించబడి లండన్‌కు చేరుకున్నప్పుడు ' లండన్ టైమ్స్ ' అనే ప్రసిద్ధ ఆంగ్ల పత్రిక దానిని సమీక్షిస్తూ ఈ క్రిందివిధంగా పేర్కొన్నది:

" ప్రజలు ఒకవేళ ఈ గ్రంథాన్ని చదువుతూ ఉన్నట్లయితే ప్రపంచంలో క్రైస్తవమతం యొక్క అభివృద్ధి నిలిచిపోతుంది. "

అలీగఢ్ జిల్లాకు చెందిన ధనవంతులయిన నవాబ్ హాజీ ఇస్మాయీల్ ఖాన్ గారు మక్కాలో హజ్‌రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారికి ' లండన్ టైమ్స్ ' పత్రిక యొక్క ఈ రచనను ప్రత్యేకమైన రీతిలో అందజేశారు.[208]

అథః సూచికలు

**208**. ' ఏక్ ముజాహిద్ మ'మార్ ', పేజీ : 26



## షేఖ్ బాచహ్ జీ జాదహ్ (ర)

ఈజిప్టుకు చెందిన ప్రసిద్ధ ఇస్లామీయ పండితుడయిన షేఖ్ అబ్దుర్రహ్మాన్ బక్ బాచహ్ జీ జాదహ్ (ర) హిజ్రీశకం. 1322 లో ' అల్ ఫారూఖ్ బైనల్ ఖలూఖ్ వల్ ఖలూఖ్ ' అనే పేరుతో క్రైస్తవమత ఖండన అనే అంశంపై ఒక వివాదాస్పదమైన పుస్తకం వ్రాశారు. అది అరేబియాలోని నగరాలలోని వైజ్ఞానిక వర్గాలలో ఎంతగానో ప్రసిద్ధిగాంచింది. కానీ ' ఇజ్‌హారుల్ హఖ్ ' గ్రంథం ఈ పుస్తకం కొరకు ముఖ్యమైన మూలగ్రంథం. ఆయన ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" నిస్సందేహంగా గురువరేణ్యులయిన పండితులు మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు తమ ' ఇజ్‌హారుల్ హఖ్ ' గ్రంథంలో క్రైస్తవుల పుస్తకాలను అప్రతిష్ఠపాలు చేసివేశారు. అలాగే ఆ పుస్తకాలలో ఏయే ప్రక్షిప్తాలు చోటుచేసుకున్నాయో, ఏయే వైరుధ్యాలు, అసత్య విషయాలు వాటిలో ఉన్నాయో, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తల విషయంలో ఎటువంటి అమర్యాదపూర్వక విషయాలు వాటిలో పేర్కొనబడ్డాయో వాటన్నింటి గురించి ఆయన ఈ గ్రంథంలో విపులంగా పేర్కొన్నారు. కనుక మీరు ఒకవేళ ఆ పుస్తకాలలోని లోపాల పట్ల అవగాహనను పొందదలుచుకున్నట్లయితే ఈ గ్రంథాన్ని అధ్యయనం చేయండి. ఇది మిమ్మల్ని నిరపేక్షాపరులుగా చేసివేస్తుంది మరియు సంతృప్తిని కలిగిస్తుంది.[209] "

అలాగే ఇదే గ్రంథం యొక్క పీఠికలో 'శుభవార్త ' అనే అంశం గురించి చర్చిస్తూ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఎవరయితే ఎక్కువ స్పష్టతను మరియు ఎక్కువ సంతృప్తిని కోరుకుంటారో వారు ఇస్లామీయ పండితులు మరియు చింతనాపరులయిన అల్లామహ్ షేఖ్ రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు రచించిన ' ఇజ్‌హారుల్ హఖ్ ' యొక్క రెండవ సంపుటాన్ని అధ్యయనం చేయవలసియుంటుంది. అందులో అవసరార్థిని నిరపేక్షాపరునిగా చేసివేసే సమాచారమున్నది. ఎందుకంటే ఆయన బుద్ధిపరమైన ఆధారాలతో, క్రైస్తవ పండితులు మరియు మతనాయకులకు చెందిన పుస్తకాలకు

అథః సూచికలు

**209**. ' అల్ ఫారూఖ్ బైనల్ మఖ్‌లూఖ్ వల్ ఖాలిఖ్ ', పేజీ : 316, ' మత్‌బఅతుత్తఖద్దుమ్' ఈజిప్టు ప్రచురణ, హిజ్రీశకం. 1322

చెందిన ఉల్లేఖనాపూర్వక ఆధారాలతో ఈ అంశంపై సంతృప్తికరమైన రీతిలో చర్చించడం జరిగింది.[210] ”

## షేఖ్ జజీరీ (ర)

ఈజిప్టు లో హైఅతు కబారుల్ ఉలమా కు చెందిన 'లజ్న-ఎ-ఇల్మియహ్' యొక్క సభ్యుడయిన, మసాజిదుల్ ఔఖాఫ్ యొక్క ' మఖ్‌నషె అవ్వల్ ' అయిన షేఖ్ అబ్దుర్రహ్మాన్ జజీరీ (ర) పాస్టర్ ఫాండర్ రచించిన ' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథానికి సమాధానంగా ఒక పుస్తకాన్ని 'అద్‌లతుల్ యఖీన్ ' పేరుతో రచించారు. దాని పీఠికలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ నిస్సందేహంగా భారతదేశానికి చెందిన గురువరేణ్యులు షేఖ్ రహ్మాతుల్లాహ్ కైరాన్వీ (ర) ఈ పుస్తకం (మీజానుల్ హఖ్) లోని పలు సిద్ధాంతాలను ఖండిస్తూ ఎంతగానో శ్రమించడం జరిగింది. అలాగే ఆయన తమ ' ఇజ్‌హారుల్ హఖ్ ' గ్రంథంలో తౌరాతు మరియు ఇంజీల్ (బైబిల్) లలో చోటుచేసుకున్న ప్రక్షిప్తాల విషయంలో ఖచ్చితమైన ఆధారాలను పొందుపరిచారు [211]”

## రషీద్ రజా మిస్రీ

ఈజిప్టుకు చెందిన ప్రసిద్ధ ఆధునికవాది అయిన ఇస్లామీయ పండితుడు మరియు 'ముజల్లతుల్ మినార్ ' సంపాదకులయిన షేఖ్ రషీద్ రజా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ షేఖ్ హిందీ (ర) ( అనగా మౌలానా రహ్మాతుల్లాహ్ కైరాన్వీ (ర) ) 'ఇజ్‌హారుల్ హఖ్' గ్రంథం యొక్క ఆరవ అధ్యాయంలో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కు సంబంధించిన శుభవార్తలను ఎంతో సంతృప్తికరమైన, సముచితమైన రీతిలో వివరించారు. అలాగే ఖచ్చితమైన ఆధారాలను పేర్కొన్నారు.[212] ”

**అథః సూచికలు**

**210**. ' అల్ ఫారూఖ్ ', పేజీ : 6, పీఠిక

**211**. ' అద్‌లతుల్ యఖీన్ ', పేజీ : 9, మత్‌బఅతుల్ ఇర్‌షాద్, హిజ్రీశకం. 1352

**212**. ' ముఖద్దమహ్ ఇంజీలె బర్నబాస్ ', తర్జుమా : డాక్టర్ ఖలీల్ సఆదత్ అల్ మసీహీ



## ఉమ్రుద్దసూఖీ

ఖాహిరహ్ యూనివర్శిటీ లో అరబీ సాహిత్య విభాగపు అధ్యక్షులయిన ఉమ్రుద్దసూఖీ గారు 'ఇజ్‌హారుల్ హఖ్ ' గ్రంథానికి గాను తాను వ్రాసిన ముందుమాటలో 'ఇజ్‌హారుల్ హఖ్' గ్రంథాన్ని విపులంగా పరిచయం చేసిన తర్వాత మరియు ప్రశంసించిన తర్వాత చివరగా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ ఈ గ్రంథాన్ని అధ్యయనం చేస్తున్న సమయంలో ప్రతి వ్యక్తీ ఈయన ధర్మం పట్ల అచంచల విశ్వాసాన్ని కలిగియున్నట్లుగా, మతం పట్ల పూర్తి అవగాహనను కలిగియున్నవానిగా, తన అంశంపై పూర్తి పట్టును కలిగియున్నవానిగా, ఆధారాలను రూపొందించడంలోనూ, సంవాద విద్యలోనూ గొప్ప సామర్థ్యాన్ని కలిగియున్నవానిగా, తన ప్రత్యర్థికి చెందిన బలహీనతలన్నింటి పట్ల అవగాహనను కలిగియున్నవానిగా, బైబిల్ పాతనిబంధన మరియు క్రొత్తనిబంధనకు చెందిన ఒక్కొక్క పదాన్నీ అధ్యయనం చేసినవానిగా, యూదు మరియు క్రైస్తవ పండితులు బైబిల్ కు సంబంధించి వ్రాసిన రచనలన్నింటినీ అధ్యయనం చేసినవానిగా గ్రహిస్తారు. ఆయన పేర్కొనే ఆధారాలలో అన్నింటికంటే శక్తివంతమైన భాగం ఆయన స్వయంగా క్రైస్తవ వ్యాఖ్యాతలు మరియు చరిత్రకారుల వ్యాఖ్యలనే సాక్ష్యాలుగా పేర్కొంటూ తన సిద్ధాంతాలకు మద్దతు తెలిపిన చోట వ్యక్తమవుతుంది.[213] ”

ఇవి మాత్రమే కాకుండా భారతదేశానికి చెందిన ఇస్లామీయ పండితులలో హకీముల్ ఉమ్మత్ హజ్రత్ మౌలానా అష్‌రఫ్ అలీ థానవీ (ర) తమ ' బయానుల్ ఖుర్‌ఆన్ ' లో మరియు హజ్రత్ మౌలానా హిఫ్జుర్రహ్మాన్ స్యూహారవీ (ర) తమ ' ఖిససుల్ ఖుర్‌ఆన్ ' లో ఈ గ్రంథం (ఇజ్‌హారుల్ హఖ్) గురించి ప్రస్తావించి దానిని ఎంతగానో ప్రశంసించారు. అలాగే దాదాపుగా ప్రసిద్ధ

**అథః సూచికలు**

**213**. ' ముఖద్దమహ్ ఇజ్‌హారుల్ హఖ్ ', పేజీ : .......... సంపుటి : 1, ' మక్‌తబతుల్ వహ్‌దతుల్ అరబియహ్ అద్దారుల్ బైజా అల్ మగ్‌రిబ్

ఇస్లామీయ పండితులందరూ ఈ గ్రంథం పట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ వచ్చారు.

వల్ హమ్దులిల్లాహి అవ్వలహూ వ ఆఖిరహూ

**ముహమ్మద్ తఖీ ఉస్మానీ** **దారుల్ ఉలూమ్**

**15, షాబాన్, హిజ్రీశకం. 1387** **కరాచీ, నవంబర్ 14 వ తేదీ**



**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్**

అమిత దయామయుడు మరియు అమేయ కారుణ్యశీలి
అయిన అల్లాహ్ పేరుతో....

# గ్రంథ ప్రసంగము

ఏ అస్తిత్వమయితే సంతానాన్ని కలిగి లేదో, ఎవరి ప్రభుత్వంలోనయితే ఎన్నటికీ ఎవరూ భాగస్వాములు కాలేరో ఆ అస్తిత్వమే సమస్త స్తోత్రాలకూ యోగ్యమైనది. తన దాసునిపై గ్రంథాన్ని అవతరింపజేసిన, ఆయనను బుద్ధిమంతుల కొరకు అవగాహన మరియు ఉపదేశం కొరకు సాధనంగా మలిచిన, నమ్మకమనే ముఖం ద్వారా తన వాక్యాలకు సంబంధించిన ఆధారాలపై పరదాను తొలగించిన, తన వాక్కు ద్వారా సత్యం సత్యంగా నిరూపితమయ్యేందుకు మరియు దాని ఆధారం తర్వాత కేవలం పై స్థాయి తేలిక విషయాలను అంటిపెట్టుకునే వ్యాఖ్యల మరియు తమ ముఖం ద్వారా అల్లాహ్ యొక్క కాంతిని ఆర్పివేయాలని భావించేవారి, వ్యాఖ్యల ఆధారాలన్నీ నిరుపయోగమయిపోయేందుకు, వాస్తవానికి అవిశ్వాసులకు ఎంతగా అయిష్టమయినప్పటికీ అల్లాహ్ తన కాంతిని పరిపూర్ణం కావించియే తీరుతాడు, నమ్మకమనే సందర్శనశాలలో హితోపదేశపు జెండాలను పాతిన అస్తిత్వం కొరకు మాత్రమే సమస్త పవిత్రతా మరియు పరిశుద్ధతా ప్రత్యేకించబడింది.

అలాగే ఎవరి దైవదౌత్యపు మహిమాన్విత కార్యాలయితే ప్రఫుల్లమయ్యాయో, ఎవరి ధర్మశాస్త్రం యొక్క సూచనలయితే స్పష్టమయ్యాయో, బహిర్గతమయ్యాయో, ఎవరయితే ఇతర ధర్మాలు మరియు మతాల సూచనలను రద్దుపరిచారో, ఎవరికయితే ఆయన ప్రభువు హితోపదేశం మరియు సత్యధర్మాన్ని ఇచ్చి పంపారో, తద్వారా అది సమస్త ధర్మాలపై ప్రాబల్యం వహించేందుకు, అలాగే ఏ గ్రంథమయితే మహా మహా సాహిత్యకారులను సైతం తన వంటి ఒక్క సూరహ్‌ను సైతం రచించి తీసుకువచ్చే విషయంలో వివశులను గావించివేసిందో అటువంటి పటిష్ఠమైన గ్రంథాన్ని మద్దతుగా ఇచ్చి పంపాడో, ఆయన, అనగా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అస్తిత్వంపై అల్లాహ్ యొక్క కారుణ్యం మరియు శాంతిశ్రేయాలు వర్షించుగాక !

ఆయన రాకడకు సంబంధించిన శుభవార్త తౌరాతు మరియు ఇంజీల్ గ్రంథాలు అందజేసియున్నాయి. ఆయన ఉనికి ద్వారా ఆయన తండ్రి ఇబ్రాహీమ్ ఖలీలుల్లాహ్ (అ) గారి ప్రార్థన ఉదయించింది, ఆయనపై మరియు ఆయన (స) యొక్క ధర్మశాస్త్రం ప్రకారం ఆచరించి సాఫల్యం పొందిన మరియు ఋజుమార్గంపై నడిచేవారిపై మరియు ఎవరికయితే అల్లాహ్ ఇస్లాం అనే సౌభాగ్యాన్ని ప్రసాదించాడో, తత్ఫలితంగా వారు అవిశ్వాసుల కొరకు ఎంతో కఠినులుగా మరియు పరస్పరం ఎంతో కరుణామయులుగా రూపొందారో వారిపై, అనగా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క సహచరులపై (రజి) అల్లాహ్ యొక్క కారుణ్యం మరియు శ్రేయస్సు అవతరించుగాక.



# రచయిత ముందుమాట

తన పట్ల మహోపకారి అయిన అల్లాహ్ యొక్క కారుణ్యాన్ని అభిలషించే రహ్మతుల్లాహ్ బిన్ ఖలీలుర్రహ్మాన్ గుఫిరలహూ ఈ విధంగా విజ్ఞప్తి చేస్తున్నాడు: బ్రిటీషు ప్రభుత్వం భారతదేశంపై పూర్తి ఆధిపత్యాన్ని, ప్రాబల్యాన్ని సాధించినప్పుడు అది శాంతిభద్రతలను మరియు అత్యుత్తమ వ్యవస్థాగత ఏర్పాట్లను గావించింది. వారి ప్రభుత్వం నెలకొల్పబడిన తర్వాత ప్రారంభపు 43 సంవత్సరాల వరకు వారి పండితుల తరపు నుంచి తమ మతప్రచారానికి సంబంధించి ఎటువంటి ప్రయత్నాలూ మొదలవలేదు. అయితే తర్వాత క్రమక్రమంగా వారు తమ మతప్రచారాన్ని ఆరంభించారు. వారు ముస్లింలకు వ్యతిరేకంగా పత్రికలను, పుస్తకాలను రచించారు. అలాగే వివిధ పట్టణాలలో వాటిని ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే బజారులలో, కూడళ్ళలో, ప్రజాసభలలో, సమావేశాలలో, రహదారులలో ప్రసంగించనారంభించారు.

కొంతకాలం వరకయితే సాధారణ ముస్లింలు వారి ప్రసంగాలను వినడాన్ని, వారి పుస్తకాలను, పత్రికలను చదవడాన్ని ద్వేషించారు. అందుకే ఏ భారతీయ ఇస్లామీయ పండితుడూ ఆ పుస్తకాలను ఖండించేవైపు దృష్టిని సారించలేదు. కానీ కొంతకాలం గడిచిన తర్వాత కొంతమంది ప్రజల ద్వేషం బలహీనపడసాగింది. కొంతమంది అజ్ఞానుల తప్పుల కారణంగా ప్రమాదం ఏర్పడింది. అప్పుడు ఆ పుస్తకాలను ఖండించవలసిన ఆవశ్యకతను కొంతమంది ఇస్లామీయ పండితులు గుర్తించారు.

నేను అజ్ఞాతంలో అనామకుడిగా పడియున్నాను. నేను గొప్ప గొప్ప ఇస్లామీయ పండితులలో ఒకడిగా కూడా పరిగణించబడను. అలాగే వాస్తవానికి నేను ఈ మహోన్నత కార్యం కొరకు యోగ్యుడిని కూడా కాను. కానీ నాకు క్రైస్తవ పండితుల ప్రసంగాలు మరియు రచనలకు సంబంధించిన జ్ఞానం ప్రాప్తమయినప్పుడు, వారు రచించిన ఎన్నో పుస్తకాలు, పత్రికలు నా వద్దకు చేరినప్పుడు నేను నా శక్తిమేరకు వాటి ఖండన కొరకు కృషి చేయడం సముచితమని భావించాను. అందుకే నేను అన్నింటికంటే ముందు కొన్ని పుస్తకాలను మరియు పత్రికలను రచించాను, తద్వారా బుద్ధిమంతులయిన ప్రజలు వాస్తవికతను గ్రహించాలని. ఆ తర్వాత క్రైస్తవ ప్రపంచంలో గొప్ప క్రైస్తవ పండితులుగా ప్రఖ్యాతి గాంచిన, భారతదేశంలో రచనల ద్వారా మరియు ప్రసంగాల ద్వారా ఇస్లాం ధర్మం పట్ల నిత్యం అభ్యంతరాలను వ్యక్తం చేయడంలో మరియు దోషాలను వెతకడంలో

నిమగ్నమయి ఉండే పాస్టర్ ను, అనగా “ మీజానుల్ హఖ్ ” అనే గ్రంథ రచయిత అయిన పాస్టర్ ఫాండర్‌ను కలుసుకొని ఈ విధంగా అభ్యర్థించాను: “ మీకు నాకు మధ్య ఒక బహిరంగ సభలో సంవాదం జరగాలి. తద్వారా ఇస్లామీయ పండితులు విస్మరించియున్నారంటే దాని అర్థం కొంతమంది క్రైస్తవులు అభిప్రాయపడే విధంగా మరియు ప్రకటించేవిధంగా  వారు క్రైస్తవ పాస్టర్ల పత్రికలు మరియు పుస్తకాలను ఖండించలేని వివశులని కాదు.

దానితో పాస్టర్ ఫాండర్ తో క్రైస్తవులకు మరియు ముస్లింలకు నడుమ పరస్పరం వివాదాస్పదమైన ఐదు అంశాల విషయంలో, అనగా ‘ప్రక్షిప్తం’, ‘ కొట్టివేత’, ‘త్రిత్వం’, ఖుర్‌ఆన్ వాస్తవికత’ మరియు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) గారి దైవదౌత్యం యొక్క యదార్థత, అనే అంశాల విషయంలో సంవాదం జరగాలని నిర్ణయించబడింది. ఆగ్రా నగరంలో హిజ్రీశకం 1270 లో రజబ్ మాసంలో ఒక బహింరగసభ నిర్వహించబడింది. నా యొక్క గౌరవనీయ సన్నిహితులయిన (ఆయనను దైవం దీర్ఘాయుష్షును ప్రసాదించుగాక) ఆ సభలో నాకు సహాయకులుగా ఉన్నారు.[214] అదేవిధంగా కొందరు పాస్టర్లు పాస్టర్ ఫాండర్ గారికి సహాయకులుగా

అథః సూచికలు

**214**. అనగా డాక్టర్ వజీర్‌ఖాన్ గారు క్రీ.శ. 1833 లో ఇంగ్లాండ్‌లో డాక్టర్ డిగ్రీని పొందేందుకు వెళ్ళారు. అక్కడినుంచే ఆయన క్రైస్తవం అనే అంశంపై వ్రాయబడిన పుస్తకాలతో కూడిన ఒక మహా ఖజానాను సమీకరించి భారతదేశానికి తీసుకొచ్చారు. ఆయనకు ఇంగ్లీషు భాషతో పాటు గ్రీకు భాష కూడా తెలుసు. ఆయన యొక్క సత్సంకల్పంతో కూడిన సహాయం మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారికి ఇంగ్లీషు మరియు గ్రీకు భాషల పట్ల అవగాహన కల్పించింది. ఆయన క్రీ.శ. 1857 నాటి భారత ప్రథమస్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధులలో ఒకరు. జనరల్ బఖ్త్ ఖాన్ ఆయనను అవధ్ కు గవర్నర్ గా నియమించారు. ఆ సమయం నుంచి ఆయన నిరంతరాయంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్నారు. ఆ తర్వాత హిజ్రత్ చేసి ఆయన మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) సేవలో మక్కాకు చేరుకున్నారు. అక్కడా ఆయన పరమపదించారు. జన్నతుల్ బఖీ‘ అనే శ్మశానవాటికలో ఆయన ఖననం చేయబడ్డారు.

( ‘ ఫరంగియోఀ కా జాల్ ’ పుస్తకం నుండి )

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



ఉన్నారు. అల్లాహ్ అనుగ్రహం వల్ల ‘ కొట్టివేత ’ మరియు ‘ప్రక్షిప్తం ’ అనే రెండు లోతయిన మరియు పాస్టర్ల దృష్టిలో అన్నింటికంటే ముఖ్యమైనవయిన అంశాలలో ( ఈ విషయానికి సంబంధించి ‘హల్లుల్ ఇష్కాల్ ’ లో పేర్కొనబడిన విషయం సైతం సాక్ష్యంగా నిలుస్తుంది ) మాకు విజయం మరియు ప్రాబల్యం ప్రాప్తమయింది. పాస్టర్ ఫాండర్ గారు దిగమింగలేని ఓటమిని ఎదుర్కొన్నప్పుడు మిగిలిన అంశాలకు సంబంధించి సంవాదంలో పాల్గొనకుండా పారిపోయారు.

ఆ తర్వాత నాకు మక్కాకు వెళ్ళే అవకాశం లభించింది. నేను గురువరేణ్యులయిన అల్లామహ్ సయ్యదీ ఒ సనదీ ఒ మౌలాయీ సయ్యద్ అహ్మద్ బిన్ జైనీ దహ్‌లాన్ గారి సేవలో హాజరయ్యాను. ఆయన నాకు ఆ ఐదు అంశాలకు సంబంధించి నేను వ్రాసియున్న పుస్తకాల ద్వారా అరబీ భాషలో అనువదించవలసిందిగా ఆదేశమిచ్చారు. ఎందుకంటే ఆ పుస్తకాలు ఫార్సీ భాషలో వ్రాయబడియున్నాయి లేదా భారతీయ ముస్లింల భాష (ఉర్దూ) లో వ్రాయబడియున్నాయి. ఆ రెండు భాషలలో నేను ఆ పుస్తకాలను వ్రాయబడానికి కారణమేమిటంటే మొదటి భాషకు, అనగా ఫార్సీ భాషకు భారతీయు ముస్లింలు ఎంతగానో అలవాటుపడియున్నారు. ఇక రెండవ భాష, అనగా ఉర్దూ భాష స్వయంగా వారి మాతృభాష. ఇక భారతదేశంలో స్థిరపడియున్న, ప్రసంగిస్తూ తిరిగే పాస్టర్లు రెండవ భాషపై, అనగా ఉర్దూ భాషపై బాగా పట్టును కలిగియుండేవారు. అలాగే వారు మొదటి భాషను, అనగా ఫార్సీ భాషను సైతం కొంచెం అర్థం చేసుకోగలిగేవారు. ముఖ్యంగా నాతో సంవాదంలో పాల్గొన్న పాస్టర్ ఫాండర్ విషయానికొస్తే ఆయన ఉర్దూ భాషతో పోలిస్తే ఫార్సీ భాషలో గొప్ప పాండిత్యం గలవారు.

ఇటు నా కొరకు నా నాయకుని ఆదేశం ప్రకారం నడుచుకోవడం తప్పనిసరి. చివరకు వివశుడనై నేను ఆయన ఆదేశం ప్రకారం నడుచుకునేందుకు సిద్ధపడ్డాను. ఎవరయితే న్యాయవంతమైన మార్గంలో నడుస్తారో, అన్యాయంతో కూడిన మార్గం పట్ల అభ్యంతరాన్ని కలిగియుంటారో వారు తప్పకుండా నా తప్పులను మరుగుపరుస్తారని మరియు నా చిక్కుపడిన వ్యక్తీకరణను సంస్కరిస్తారని ఆశిస్తున్నాను.

ప్రతి క్లిష్టతరమైన విషయాన్నీ సులభతరం గావించే నా దైవాన్ని సత్యం మరియు పుణ్యం వైపుకు మార్గనిర్దేశకత్వం వహించే పరిజ్ఞానాన్ని మరియు సామర్థ్యాన్ని ప్రసాదించవలసిందిగా మరియు ఈ పుస్తకాన్ని ప్రజలలో ప్రసిద్ధమొనరించవలసిందిగా, సామాన్యుల నుంచి పండితుల వరకు అందరూ దీని ద్వారా ప్రయోజనం పొందేలా చేయవలసిందిగా, అసత్యవాదుల  సందేహాల నుంచి మరియు తిరస్కారుల అపోహల నుంచి ఈ గ్రంథాన్ని సురక్షితం గావించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

ఆయనే సద్బుద్ధిని ప్రసాదించేవాడు. ఆయన చేతిలోనే పరిశోధన యొక్క కళ్ళెమున్నది. అలాగే ఆయన ప్రతి విషయంపై అధికారం గలవాడు మరియు స్వీకరించేందుకు యోగ్యుడు.

నేను ఈ గ్రంథానికి ' ఇజ్‌హారుల్ హఖ్ ' ( సత్య ప్రకటన ) అని పేరు పెట్టాను. ఇది ఒక పీఠిక మరియు ఆరు అధ్యాయాలుగా విభజితమయి ఉన్నది.



# పీఠిక

## పుస్తకానికి సంబంధించి

## కొన్ని ముఖ్యమైన విషయాలు...

# పీఠిక

## పుస్తకానికి సంబంధించి

## కొన్ని ముఖ్యమైన విషయాలు...

### 1

నేను ఈ పుస్తకం యొక్క ఏదయినా భాగంలో ఒకవేళ ఏదయినా విషయాన్ని ఎటువంటి కట్టూ లేకుండా ప్రస్తావించియున్నట్లయితే అది ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితుల పుస్తకాల నుంచి అపవాదపూర్వకంగా ఉల్లేఖించబడినట్లుగా భావించాలి. ఒకవేళ ఎవరికయినా ఆ విషయం ముస్లింల మతానికి విరుద్ధమైనదిగా కనిపించినట్లయితే వారు సందేహానికి, అపార్థానికి లోనుకాకూడదు. ఒకవేళ నేను ఏదయినా విషయాన్ని ఇస్లామీయ గ్రంథాల ద్వారా ఉల్లేఖించియున్న పక్షంలో సర్వసాధారణంగా దాని విషయంలో సూచనను అందజేస్తాను, అది మరీ ఎక్కువగా ప్రసిద్ధ విషయమయితే తప్ప.

### 2

ఈ పుస్తకంలో ఏదయితే ఉల్లేఖించబడిందో అది సర్వసాధారణంగా ప్రొటెస్టెంట్ వర్గానికి[215] చెందిన పుస్తకాల నుంచి గ్రహించబడినది. ఆ పుస్తకాలు అనువాద గ్రంథాలు కావచ్చు లేదా వ్యాఖ్యాన గ్రంథాలు కావచ్చు లేదా చరిత్ర గ్రంథాలు కావచ్చు. ఎందుకంటే భారతదేశంపై ఈ వర్గానికి చెందినవారి ప్రభావమే ఎక్కువగా ఉంది. అలాగే వారికి చెందిన క్రైస్తవ పండితులతోనే సంవాదాలు, చర్చలు జరుగుతుంటాయి. అలాగే వారికి చెందిన పుస్తకాలే నా వరకు చేరాయి.



కేథొలిక్ వర్గానికి[216] చెందిన క్రైస్తవుల పుస్తకాల నుంచి గ్రహించబడిన విషయాలు మీకు ఈ గ్రంథంలో చాలా తక్కువగా మాత్రమే లభిస్తాయి.

మార్పులూచేర్పులు చేయడం, సంస్కరించడం అనే చర్యలు ప్రొటెస్టెంట్ వర్గం యొక్క నైజంగా మారిపోయాయి. అందుకే మీరు వారికి చెందిన ఏ పుస్తకమయినా, ఎప్పుడయినా రెండవ పర్యాయం ముద్రించబడినప్పుడు అందులో మొదటి పర్యాయం ముద్రించబడిన ప్రతితో పోలిస్తే ఎన్నో మార్పులూచేర్పులు కనిపిస్తాయి. కొన్ని అంశాలు మార్చివేయబడతాయి లేదా

---

**అథః సూచికలు**

**215**. ' ప్రొటెస్టెంట్ ' ( Protestant ) అనేది క్రైస్తవులకు చెందిన ప్రసిద్ధ వర్గం. అది క్రీస్తుశకం పదహారవ శతాబ్దంలో ఉనికిలోకి వచ్చింది. ఆ తర్వాత అది క్రమక్రమంగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. ఈ వర్గానికి చెందినవారి వాదన ఈ విధంగా ఉంది : " చర్చికి చెందిన పోప్‌లు క్రైస్తవం యొక్క రూపురేఖలను చాలావరకు మార్చివేసారు. వారు అందులో ఎన్నో ధర్మంలో లేని క్రొత్త విషయాలను చేర్చివేశారు. అలాగే వారు ఎంతో సంకుచిత దృష్టితో వ్యవహరించారు. అందుకే చర్చి యొక్క వ్యవస్థను సమూలంగా సంస్కరించవలసిన ఆవశ్యకత ఉంది." అందుకే ఈ వర్గం ఏయే సిద్ధాంతాలనయితే సమర్పించినదో అవి ఎన్నో విషయాలలో ప్రాచీన రోమన్ కేథొలిక్ వర్గానికి భిన్నంగా ఉన్నాయి. ఈ వర్గం **14** పుస్తకాలను బైబిల్ నుంచి తొలగించింది. అలాగే వీరు బైబిల్ ను ప్రజల యొక్క మాతృభాషలో చేరవేయాలని ఉద్యమించారు. అలాగే వీరు పోప్ నుంచి ఎన్నో అధికారాలను లాగేసుకున్నారు. రోమన్ కేథొలిక్ వర్గం ఎన్నో కల్పిత ఆచారాలను క్రైస్తవంలోకి చొప్పించింది. కనుక ప్రొటెస్టెంట్ వర్గానికి చెందినవారు వాటన్నింటినీ తొలగించి కేవలం బాప్తీస్మము ( Baptism ) మరియు ప్రభువు భోజనము ( Eucharist ) లను మాత్రమే మిగిల్చి ఉంచినది. అలాగే వారు 'ప్రభువు భోజనము' అనే ఆచారానికి సంబంధించిన వివరాలను సైతం మార్చివేశారు. ఈ విభేదాలు మరియు వైరుధ్యాలకు సంబంధించిన వివరాలు ముమ్ముందు ఈ గ్రంథంలో తమ స్థానంలో పాఠకులకు ఎదురవుతాయి. మార్టిన్ లూథర్ 'ప్రొటెస్టెంట్ వర్గం' స్థాపకుడు. 'కాల్విన్ ' మొదలయినవారు ఈ వర్గానికి చెందిన ప్రసిద్ధ నాయకులు. ( వివరాల కొరకు చూడండి: బ్రిటానికా ఎన్‌సైక్లోపేడియా, పేజీలు : **32** వ పేజీ నుంచి **43** వ పేజీ వరకు, సంపుటి : **19**, ' రిఫార్మేషన్ ' అనే వ్యాసం )

తగ్గించివేయబడతాయి లేదా ఏదయినా చర్చనీయాంశాన్ని స్థానభ్రంశం గావించడం జరుగుతుంది, అనగా ముందున్నదానిని వెనుకకు లేదా వెనుక ఉన్నదానిని ముందుకు జరపడం జరుగుతుంది.

ఇప్పుడు ఒకవేళ ఆ పుస్తకాలలో నుంచి ఉల్లేఖించబడిన ఏదయినా విషయాన్ని మూలగ్రంథంలోని పుస్తకాలతో పోల్చి చూసినప్పుడు ఉల్లేఖకుడు ఏ పుస్తకాలనుంచయితే ఉల్లేఖించాడో ఒకవేళ అవి అదేరకానికి చెందినవయిన పక్షంలో అవి ఉల్లేఖనం ప్రకారమే గోచరిస్తాయి, లేకుంటే సర్వసాధారణంగా విరుద్ధమైనవిగా గోచరిస్తాయి. కనుక ఒకవేళ ఏ వ్యక్తయినా వారికి చెందిన ఈ అలవాటు పట్ల అవగాహనను కలిగియుండని పక్షంలో ఉల్లేఖకుడు తప్పుకు పాల్పడినట్లుగా అపార్థానికి గురయ్యే ప్రమాదముంది, వాస్తవానికి ఆయన సరిగానే పేర్కొంటున్నప్పటికీ. ఈ విషయం ఆ పాస్టర్ల అలవాటుగా మారిపోయింది. నేను కూడా స్వయంగా వారికి చెందిన ఈ అలవాటు పట్ల అవగాహనను కలిగియుండని కారణంగా ఇటువంటి అపార్థానికి గురయ్యాను. అందుకే పాఠకులు నిత్యం ఈ సునిశిత విషయాన్ని దృష్టిలో ఉంచుకోవలసియుంటుంది, తద్వారా స్వయంగానూ అపార్థానికి గురికాకుండా ఉండగలరు మరియు ఇతరులను తప్పుడు అవగాహనకు గురిచేయకుండా ఉండగలరు, అలాగే ఉల్లేఖకునిపై అపనింద సైతం మోపబడకుండా ఉంటుంది.

**ఈ గ్రంథానికి ప్రధాన ఆధార గ్రంథాలు :**

ఇప్పుడు మేము ఈ గ్రంథంలో ఏయే గ్రంథాల ద్వారా ఉల్లేఖిస్తామో ఆ ఆధార గ్రంథాలకు సంబంధించిన వివరాలను పేర్కొంటాము :

**అథః సూచికలు**

**216**. ' రోమన్ కేథొలిక్ ' ( Roman Catholic ) అనేది క్రైస్తవులకు చెందిన అతి ప్రాచీన వర్గం. దాని వాదం ఈ విధంగా ఉంది: " స్వయంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యే ఈ వర్గానికి బీజం వేశారు." ఈ వర్గం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన పేతురును ' క్రీస్తు ప్రతినిధి ' గా విశ్వసిస్తుంది. అలాగే అది ఆయనను చర్చి యొక్క నాయకునిగా పేర్కొంటుంది. అలాగే ఎంతమంది పోప్‌లయితే చర్చిలో ఎంపిక చేయబడతారో వారందరూ పేతురు యొక్క ప్రతినిధులుగానే పరిగణించబడతారు. అందుకే వారికి మతవిషయాలలో సంపూర్ణ అధికారాలు హస్తగతమయి ఉంటాయి. రోమన్ కేథొలిక్ వర్గానికి చెందిన విశ్వాసాలు మరియు సిద్ధాంతాలకు సంబంధించిన వివరాల కొరకు ' సత్య ప్రకటన ' అనే ఈ గ్రంథం యొక్క రెండవ సంపుటిని అధ్యయనం చేయగలరు.



( 1 ) దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) (మోషే) కు చెందిన ఐదు పుస్తకాల అరబీ అనువాద గ్రంథం. దీనిని విలియమ్ వాట్సన్ లండన్ నుంచి క్రీ.శ. 1848 లో ప్రచురించారు. ఇది క్రీ.శ.1264 లో రోమన్ ప్రచురణాలయం నుంచి ప్రచురించబడిన ప్రతి తర్వాత ప్రచురించబడింది.

( 2 ) బైబిల్ పాతనిబంధన మరియు క్రొత్తనిబంధనకు చెందిన అన్ని పుస్తకాల అరబీ అనువాద గ్రంథం. దీనిని ఇంతకుముందు ప్రస్తావించినట్లుగానే విలియమ్ వాట్సన్ క్రీ.శ. 1844 లో ప్రచురించారు. అలాగే అనువాదంలో 'కీర్తనలు గ్రంథం' లోని 9 వ మరియు 10 వ కీర్తనలను కలిపి ఒకే కీర్తనగా చేసివేయడం జరిగింది. అలాగే 147 వ కీర్తనను రెండు భాగాలుగా చేసి రెండు కీర్తనలుగా నిర్ధారించడం జరిగింది. ఈ విధంగా మొత్తం కీర్తనల సంఖ్య ఇతర అనువాద గ్రంథాలతో పోలిస్తే 10, 147 ల మధ్య ఒకటి తగ్గిపోయింది.

( 3 ) బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథం యొక్క అనువాదం అరబీ భాషలో బీరూత్ లో క్రీ.శ.1860 లో ప్రచురించబడింది. నేను క్రొత్తనిబంధన గ్రంథానికి చెందిన విషయాలను తరచుగా ఈ అనువాద ప్రతి నుంచే ఉల్లేఖించాను. ఎందుకంటే అందులోని విషయం మొదటి అనువాదం వలె బలహీనంగా లేదు.

( 4 ) బైబిల్ పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన పై ఆడమ్ క్లార్క్ వ్రాసిన వ్యాఖ్యాన గ్రంథము. ఇది లండన్ నుంచి క్రీ.శ. 1801 లో ప్రచురించబడింది.

( 5 ) హోరన్ యొక్క వ్యాఖ్యాన గ్రంథము. ఇది క్రీ.శ. 1822 లో లండన్ లో మూడవ పర్యాయం ముద్రించబడింది.

( 6 ) హెన్రీ వాస్కాట్ గారి వ్యాఖ్యాన గ్రంథము. ఇది లండన్ నుంచి ప్రచురించబడింది.[217]

**అథః సూచికలు**

**217**. వాస్తవానికి హెన్రీ గారి వ్యాఖ్యాన గ్రంథం విడిగా ఉంది మరియు వాస్కాట్ గారి వ్యాఖ్యాన గ్రంథం విడిగా ఉంది. ఆ తర్వాత కొంతమంది క్రైస్తవ పండితులు రెండు గ్రంథాలనూ కలిపి ఒకే గ్రంథంగా ప్రచురించారు. ఆ విధంగా ఆ గ్రంథం పేరు ' హెన్రీ వాస్కాట్ వ్యాఖ్యాన గ్రంథం' గా మారిపోయింది. అందుకే పాఠకులచే చదవబడుతున్న 'సత్య ప్రకటన' అనే ఈ గ్రంథం యొక్క మూల రచయిత అయిన హజ్రత్ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ఎప్పుడయితే ఈ వ్యాఖ్యాన

( మిగిలినభాగం తరువాతి పేజీలో... )

( 7 ) లార్డ్‌నర్ గారి వ్యాఖ్యాన గ్రంథము. ఇది లండన్ నుంచి క్రీ.శ. 1848 లో ప్రచురించబడింది.

( 8 ) హార్స్‌లే గారి వ్యాఖ్యాన గ్రంథము.

( 9 ) వాట్సన్ గారి గ్రంథము

( 10 ) ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ఆంగ్ల అనువాద గ్రంథము. క్రీ.శ. 1819, క్రీ.శ. 1830, క్రీ.శ.1831 మరియు క్రీ.శ. 1836 సంవత్సరాలలో ఈ గ్రంథం ప్రచురించబడింది.

( 11 ) బైబిల్ పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన యొక్క ఆంగ్ల అనువాద గ్రంథము. దీనిని రోమన్ కేథొలిక్ వర్గానికి చెందినవారు అనువదించడం జరిగింది. ఇది డబ్లిన్ నుంచి క్రీ.శ 1940 లో ప్రచురించబడింది.

ఇవి కాకుండా మరికొన్ని ఇతర ఆధార గ్రంథాలు కూడా ఉన్నాయి. వాటికి సంబంధించిన వివరాలు సందర్భాన్ని బట్టి పేర్కొనబడతాయి. ఈ గ్రంథాలు ఆంగ్లేయులచే పరిపాలించబడే దేశాలలో విరివిగా లభిస్తాయి. ఎవరికయినా సందేహమున్న పక్షంలో ఉల్లేఖించబడిన విషయాన్ని మూల విషయం ప్రకారం పోల్చి చూసుకోవచ్చు.

## 4

ఒకవేళ ఎవరికయినా ఎక్కడయినా నా కలం ద్వారా ఏదయినా పదం క్రైస్తవుల యొక్క ఏదయినా ఆమోదిత గ్రంథంతో పోలిస్తే లేదా వారికి చెందిన ఏ ప్రవక్తకు సంబంధించి అగౌరవపూర్వకమైనదిగా గోచరించిన పక్షంలో పాఠకులు దానిని ఆ పుస్తకం విషయంలో లేదా దైవప్రవక్త విషయంలో నా అవిశ్వసనీయతగా ఎంతమాత్రం భావించరాదు. ఎందుకంటే నా దృష్టిలో దైవం తరఫున అవతరించబడిన ఏ పుస్తకం విషయంలోనయినా లేదా ఏ దైవప్రవక్త విషయంలోనయినా

అథః సూచికలు

( 217 వ అథః సూచిక తరువాయి భాగం )

గ్రంథం నుంచి ఆధారాన్ని పేర్కొంటారో అప్పుడు " హెన్రీ వాస్కాట్ వ్యాఖ్యాన గ్రంథం యొక్క కూర్పుకర్తలు ఈ విధంగా పేర్కొన్నారు'' అని పేర్కొనడాన్ని గమనించగలరు.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



అగౌరవపూర్వకంగా వ్యవహరించడమనేది మహాపాపం, దోషం. అల్లాహ్ నన్ను మరియు ముస్లింలందరినీ దీనినుంచి రక్షించుగాక ! అయితే క్రైస్తవులచే ఆమోదించబడిన మరియు దైవప్రవక్తల వైపుకు ఆపాదించబడిన పుస్తకాలు నిజంగానే దైవం తరఫున అవతరించబడినవనే విషయానికి గాను నేటివరకూ ఎటువంటి ఆధారమూ లేదు. ఇంకాచెప్పాలంటే అందుకు విరుద్ధంగా అవి కేవలం కల్పించబడిన కృత్రిమ విషయాలనే విషయం నిరూపితమయింది. అలాగే ఆ పుస్తకాలలోని పలు అంశాలను తీవ్రస్థాయిలో నిరాకరించడం ముస్లిం కొరకు తప్పనిసరి. నిరూపించబడిన మరొక విషయమేమిటంటే ఆ పుస్తకాలలో తప్పులు, వైరుధ్యాలు, పరస్పర వ్యతిరేక విషయాలు మరియు ప్రక్షిప్తాలు నిశ్చయంగా చోటుచేసుకొనియున్నాయి. అందుకే అవి దైవం తరఫున అవతరించబడిన పుస్తకాలు కాజాలవనే విషయాన్ని నేను వెల్లడించక తప్పడం లేదు. ఈ విషయంలో నేను వివశుడిని. అలాగే వాటిలో పేర్కొనబడిన కొన్ని సంఘటనలను ఖచ్చితంగా నిరాకరించే విషయంలో నేను సత్యం పక్షాన ఉన్నాను.

ఉదాహరణకు దైవప్రవక్త హజ్‌రత్ లూత్ (అ) (లోతు)[218] మద్యం సేవించి తన ఇద్దరు కుమార్తెలతో వ్యభిచరించారు మరియు ఆ కారణంగా వారు గర్భవతులయ్యారనే విషయం. అలాగే దైవప్రవక్త హజరత్ దావూద్ (అ) (దావీదు) ఊరియా భార్యతో వ్యభిచరించారు [219] మరియు ఆమె గర్భవతి అయినదనే విషయం. అలాగే దైవప్రవక్త హజరత్ దావూద్ (అ) (దావీదు) సైన్యాధిపతికి ' ఏదయినా యుక్తితో ఊరియా యుద్ధంలో మరణించునట్లుగా చేయుము' అని సూచించి ఉపాయం

అథః సూచికలు

**218.** అవిశ్వాసానికి సంబంధించిన విషయాన్ని ఉల్లేఖించడం అవిశ్వాసంగా పరిగణించబడదు.

**" ఆ రాత్రి వారు ( అనగా దైవప్రవక్త హజ్‌రత్ లూత్ (అ) (లోతు) కుమార్తెలు) తమ తండ్రికి ద్రాక్షారసము త్రాగించిరి "** ( ఆదికాండము, 19 : 33 )

**" ఆలాగున లోతు యొకక యిద్దరు కుమార్తెలు తమ తండ్రి వలన గర్భవతులైరి. "**

( ఆదికాండము, 19 : 36 )

**219.** 'సమూయేలు రెండవ గ్రంథము', 11 వ అధ్యాయము: 2 వ వాక్యం నుంచి 5 వ వాక్యం వరకు

ద్వారా అతడిని చంపించివేసారు [220] మరియు అతడి భార్యతో ఆయన ధర్మసమ్మతం కాని రీతిలో అనుభవించారనే విషయం. అలాగే దైవప్రవక్త హజ్‌రత్ హారూన్ (అ) (అహరోను) ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారుచేసి దాని కొరకు ఒక బలిపీఠాన్ని తయారుచేయించారు [221] మరియు స్వయంగా ఆయన ఇశ్రాయేలీయులతో కలిసి దానిని ఆరాధించారు మరియు దాని ముందు సజ్దహ్ చేశారనే విషయం లేదా దైవప్రవక్త హజ్‌రత్ సులైమాన్ (అ) (సొలొమోను) తమ ఆయుష్షు యొక్క ఆఖరిదశలో ధర్మం నుంచి మరలిపోయారు [222], విగ్రహారాధనకు పాల్పడసాగారు మరియు విగ్రహాలతో కూడిన ఆరాధనాలయాలను నిర్మించారనే విషయం. క్రైస్తవులకు చెందిన పరిశుద్ధ గ్రంథాల ద్వారా దైవప్రవక్త హజ్‌రత్ సులైమాన్ (అ) (సొలొమోను) ఆ ఆచరణల విషయంలో పశ్చాత్తాపం చెంది దైవం వైపుకు మరలారనే విషయమూ నిరూపితం కాదు. పైగా అందుకు విరుద్ధంగా ఆయన మరణం ధర్మం నుంచి మరలిపోయి బహుదైవారాధకునిగా ఉన్న స్థితిలో సంభవించినట్లుగా వారి పుస్తకాలలో పేర్కొనబడియున్నది.

ఇటువంటి సంఘటనలను నిరాకరించడం ముస్లింలమయిన మా కొరకు తప్పనిసరి విధి. మా వాదం ఏమిటంటే ఈ సంఘటనలు నిశ్చయంగా తప్పుడు సంఘటనలే గానీ వాస్తవిక సంఘటనలు కావు. పవిత్రమైన దైవప్రవక్త స్థాయి అటువంటి సిగ్గుమాలిన కార్యాల నుంచి పవిత్రమైనదనేదే మా విశ్వాసం.

కనుక మేము తప్పును తప్పుగా పేర్కొనే విషయంలో వివశులము. అందుకే ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవులకు ఈ విషయంలో మా పట్ల ఫిర్యాదు చేయడం శోభించదు. ఇంకాచెప్పాలంటే వారు స్వయంగా స్థిమితంగా ఆలోచించి తాము ఖుర్ఆన్ మరియు దైవప్రవక్త

---

**అథః సూచికలు**

**220.** 'సమూయేలు రెండవ గ్రంథము', 11 వ అధ్యాయము: 2 వ వాక్యం

**221.** ' నిర్గమకాండము', 32 వ అధ్యాయము: 2 వ వాక్యం నుంచి 6 వ వాక్యం వరకు

**222.** ' రాజులు మొదటి గ్రంథము', 11 వ అధ్యాయము: 2 వ వాక్యం నుంచి 13 వ వాక్యం వరకు

(హజ్‌రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



హజ్‌రత్ ముహమ్మద్ (స) యొక్క ప్రవచనాల (హదీసులు) విషయంలో మరియు దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) యొక్క గౌరవనీయ అస్తిత్వం విషయంలో నిందలు మోపడంలో మరియు ఏవిధంగా హద్దులను అతిక్రమిస్తున్నారో, ఎందుకు తమ కలాల ద్వారా అసమంజసమైన పదాలు వెలువడుతున్నాయో పరిశీలించుకోవాలి, సమీక్షించుకోవాలి. కానీ మానవుడు తన దోషాన్ని, అవి ఎంత పెద్దవయినప్పటికీ, పరిశీలించుకోడు. కానీ ఇతరుల దోషాలను, అవి ఎంత చిన్నవయినప్పటికీ, అన్వేషించడంలో ముందుంటాడు, అయితే ఏ వ్యక్తి యొక్క పరిజ్ఞానపు నయనాలను అల్లాహ్ తెరచివేశాడో ఆ వ్యక్తి తప్పు. ఈ విషయం గురించి దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ) (ఏసు) ఎంత చక్కగా క్రిందివిధంగా పేర్కొన్నారో గదా !

**" నీ కంటిలోనున్న దూలము నెంచక నీ సహోదరుని కంటిలోనున్న నలుసును చూచుట యేల ? నీ కంటిలో దూలముండగా, నీవు నీ సహోదరుని చూచి - నీ కంటిలోనున్న నలుసును తీసివేయనిమ్మని చెప్పనేల ? వేషధరీ, మొదట నీ కంటిలో నున్న దూలమును తీసివేసికొనుము, అప్పుడు నీ సహోదరుని కంటిలోనున్న నలుసును తీసివేయుటకు నీకు తేటగా కనబడును "**

( బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథము, మత్తయి సువార్త, 11 : 3 వ వాక్యం నుంచి 5 వ వాక్యం వరకు మరియు లూకా సువార్త, 6 : 41 వ మరియు 42 వ వాక్యములు )

## 5

## క్రైస్తవ సాహిత్యంలో వ్యతిరేకుల కొరకు అసమంజసమైన పదాలు ఉపయోగించబడడం :

క్రైస్తవ సాహిత్యంలో కొన్నిచోట్ల వ్యతిరేకులకు ఎంతగానో అసహనీయంగా ఉండే అసమంజసమైన పదాలు వెలువడుతూ ఉంటాయి. ఉదాహరణకు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] లేఖకులు (కత్‌బహ్) [223] మరియు పరిసయ్యుల ముందు వారి ముఖం మీదే ఈ క్రింద పేర్కొనబడిన పదాలు పేర్కొనడాన్ని మీరు గమనించియే ఉంటారు :

**" అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, అంధులైన మార్గదర్శకులారా, అవివేకులారా, అంధులారా, అయ్యో ! ఓ అంధులయిన పరిసయ్యులారా ! ఓ సర్పములారా ! సర్ప సంతానమా ! నరకశిక్షను మీరేలాగు తప్పించుకొందురు? "**

అలాగే వారి చెడుగులు మరియు దోషాలు అత్యధిక సంఖ్యలో హాజరయి ఉన్న ప్రజాసమూహంలో పేర్కొనబడ్డాయి. చివరకు వారిలో కొందరు ' తమరు మమ్మల్ని తిడుతున్నారు' అని ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. ఈ విషయానికి సంబంధించిన వివరణ మత్తయి సువార్త యొక్క 23 వ అధ్యాయంలో మరియు లూకా సువార్త యొక్క 11 వ అధ్యాయంలో పేర్కొనబడియున్నది.

అదేవిధంగా కనానుకు చెందిన అవిశ్వాసుల కొరకు ఏవిధంగా ' కుక్కలు ' అనే పదం ఉపయోగించబడినదో కూడా మనం గమనించవచ్చు. ఈ విషయానికి సంబంధించిన వివరణ మత్తయి సువార్త యొక్క 15 వ అధ్యాయంలో [224] ఉన్నది.

అలాగే దైవప్రవక్త హజ్రత్ యహ్యా (అ) (యోహాను) యూదులను క్రింద పేర్కొనబడిన పదాల ద్వారా ఏవిధంగా సంబోధించారో గమనించండి :

**" ఓ సర్పసంతానమా, [225] రాబోవు ప్రచండత నుంచి మీరు తప్పించుకొని మీరు**

---

**అథః సూచికలు**

**223.** పాఠకులచే చదవబడుతున్న ' సత్య ప్రకటన ' అనే ఈ గ్రంథానికి మాతృక అయిన 'ఇజ్హారుల్ హఖ్ ' అనే అరబీ గ్రంథం యొక్క రెండు ప్రతులలోనూ ఈ పదం ఈ విధంగానే పేర్కొనబడియున్నది. 'కత్బహ్' అనేది బహుశా 'కాతిబ్' అనే పదానికి బహువచనము. కానీ మత్తయి సువార్త లో ' పరిసయ్యులు' అనే పదంతో పాటు ' శాస్త్రులు' అనే పదం కూడా ఉన్నది. ( మత్తయి సువార్త, 23 - 1 వ వాక్యం నుంచి 29 వ వాక్యం వరకు ). లూకా సువార్తలో ' ధర్మశాస్త్రోపదేశకులు' అనే పదం పేర్కొనబడియున్నది. ( లూకా సువార్త, 11 : 45 ) అయితే రెండింటి అర్థం దాదాపుగా ఒకటే.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

**224.** 26 వ మరియు 27 వ వాక్యలు.

**225. " రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధి చెప్పినవాడెవడు? "**

( బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథము, మత్తయి సువార్త, 7 : 3 )



**పారిపోగలరని మీకు తెలిపినవాడెవడు ?"**

ఈ విషయానికి సంబంధించిన వివరణ మత్తయి సువార్త యొక్క 3 వ అధ్యాయంలో ఉన్నది.

ముఖ్యంగా బాహిరవాదులయిన క్రైస్తవ పండితులతో జరిగే సంవాదాలలో ఇటువంటి మానవ సంబంధిత పలుకులు అవసరానికనుగుణంగా వెలువడుతూ ఉంటాయి. ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన నాయకుడు మరియు సంస్కర్తల నాయకుడయిన లూథర్ [226] తన కాలానికి చెందిన క్రైస్తవుల నాయకుడు మరియు సమకాలికుడయిన, అనగా రోము పోప్ [227] ను ఉద్దేశించి ఎటువంటి పదాలను ఉపయోగించారో గమనించండి.

---

**అథః సూచికలు**

**226.** మార్టిన్ లూథర్ ( Martin Luther ) జర్మనీ లో ప్రొటెస్టెంట్ వర్గ స్థాపకుడు మరియు దాని ప్రప్రథమ నాయకుడు. ఆయన అన్నింటికంటే ముందు ' సామాన్యుల నుంచి పండితుల వరకు ప్రతి వ్యక్తికీ పరిశుద్ధ గ్రంథాల నుంచి నేరుగా ప్రయోజనం పొందే హక్కు ఉన్నది ' అని నినదించారు. ఆయన రోమన్ చర్చికి చెందిన కల్పిత ఆచారాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అందుకే ఆయన యొక్క వర్గాన్ని ' ప్రొటెస్టెంట్ వర్గం' అని పేర్కొంటారు. ఆయన తౌరాతు గ్రంథాన్ని జర్మనీ భాషలో అనువదించారు. దానిని జర్మనీ గద్య సాహిత్యంలో ఒక మహా ఘనకార్యంగా పేర్కొనవచ్చు. ఈయన క్రీ.శ. 1483 లో జన్మించారు మరియు క్రీ.శ. 1546 లో మరణించారు.

**227.** క్రైస్తవ పరిభాషలో చర్చి యొక్క ప్రధాన నాయకుడిని 'పాపా' లేదా 'పోప్' అని పిలుస్తారు. ఆయనను క్రైస్తవులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ప్రతినిధిగా విశ్వసిస్తారు. తొలుత ఆయనను 'ప్యాట్రిక్ ' అని పిలిచేవారు. అయితే తర్వాత ' పాపా ' లేదా ' పోప్ ' అని ఆయనను పిలవడం మొదలయింది. ఆయన మత సంబంధిత విషయాలలో సంపూర్ణ అధికారాలను కలిగియుంటారు. ( 'ఇబ్నెఖల్దూన్ పీఠిక ', పేజీ : 418 ) మార్టిన్ లూథర్ తన కాలానికి చెందిన పోప్ పట్ల విద్రోహానికి పాల్పడ్డారు.

అదేవిధంగా ఇంగ్లాండ్ మహారాజు అయిన హెన్రీ - 7 [228] చక్రవర్తిని ఉద్దేశించి ఎటువంటి పదాలను ఉపయోగించారో గమనించండి. మేము ఆయనకు చెందిన కొన్ని వ్యాఖ్యలను అనువాదం రూపంలో కేథొలిక్ హెరాల్డ్, 9 వ సంపుటి, 277 వ పేజీ నుంచి ఉల్లేఖిస్తాము. దాని రచయిత యొక్క వాదం ఏమిటంటే ఆయన ఈ వ్యాఖ్యలను ఇంతకుముందు పేర్కొనబడిన సంస్కర్తల నాయకుడయిన లూథర్‌కు చెందిన ఏడు సంపుటాలలో నుంచి 2 వ మరియు 7 వ సంపుటాల నుంచి ఉల్లేఖించారు. లూథర్ గారు క్రీ.శ. 1557 లో ప్రచురించబడిన 7 వ సంపుటి యొకక 274 వ పేజీలో పోప్ ను ఉద్దేశించి ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" దేవుడు మీకు ఉపదేశించబడవలసియున్న మాటలను తెలియజేసేందుకై ఎంపికచేసినవారిలో నేను ప్రథముడిని. మీ వద్ద ఉన్న దేవుని పవిత్ర వాక్కు క్రమక్రమంగా తొలగిపోయిందనే విషయాన్ని నేను బాగా ఎరుగుదును. ఓ నీచుడవయిన పౌలూ ! ఓ గాడిదా ! నిన్ను నీవు పతనమవడం నుంచి రక్షించుకో. ఓ నా గాడిదా పోప్ ! నిన్ను నీవు రక్షించుకో ! ఓ అప్రతిష్ఠపాలయిన గాడిదా ! ముందడుగు వేయకు ! నీవు క్రిందపడే మరియు నీ కాళ్ళు విరిగే ప్రమాదముంది. ఎందుకంటే ఈ సంవత్సరం గాలి కూడా చాలా తక్కువే. చివరకు మంచులో సైతం ఎంతో జిడ్డు కనబడుతోంది. ఇందులో కాళ్ళు జారిపోతాయి. ఒకవేళ నీవు క్రిందపడిపోయినట్లయితే ప్రజలు నిన్ను ' ఇదేమి సాతాను పని ? ' అంటూ హేళన చేస్తారు. నా నుంచి దూరమయిపోండి ఓ దుష్టులారా ! ఓ లక్ష్యపెట్టబడేందుకు యోగ్యులు కాని మూర్ఖులారా! తుచ్ఛులయిన గాడిదలారా ! మిమ్మల్ని మీరు గాడిదల కంటే ఉత్తములుగా భావిస్తున్నారా ? ఓ పోప్! నిస్సందేహంగా నీవు గాడిదవు. ఇంకాచెప్పాలంటే మూర్ఖమయిన గాడిదవు. అలాగే నీవు

**అధః సూచికలు**

**228**. ఇంగ్లాండ్ రాజు అయిన హెన్రీ - 7 ( క్రీ.శ. 1491 - 1509 ) మొదట లూథర్ యొక్క విద్రోహక ఉద్యమాన్ని చర్చి తరపున ఎదుర్కొన్నాడు. ఆ కారణంగా పోప్ ' విశ్వాస పరిరక్షకుడు' అనే బిరుదును ప్రసాదించడం జరిగింది. అయితే తర్వాత ఆయన చర్చికి దూరమయిపోయాడు మరియు ప్రత్యేకమైన మతాన్ని స్థాపించాడు. దాని సిద్ధాంతమేమిటంటే రాజుకు చర్చిపై సంపూర్ణ అధికారాలు ప్రాప్తమయి ఉండాలి.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



నిత్యమూ గాడిదగానే ఉంటావు. "

ఆ తర్వాత అదే సంపుటి యొక్క 474 వ పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఒకవేళ నేను పాలకుడినయిన పక్షంలో ఈ విధంగా ఆదేశాన్ని జారీ చేస్తాను: దుష్టుడయిన పోప్ ను మరియు అతడి సంబంధీకులను కట్టివేసి రోముకు మూడు మైళ్ళ దూరంలో ఉన్న అస్తియా అనే పెద్ద సముద్రంలో ముంచేయాలి. ఎందుకంటే అది పోప్ మరియు అతడికి చెందిన సంబంధీకులకు చెందిన అన్ని వ్యాధులు మరియు బలహీనతల నుంచి చికిత్స పొంది ఆరోగ్యం పొందేందుకై ఒక ఉత్తమమైన స్నానపు గది వంటిది. నేను కేవలం నా వ్యాఖ్యను మాత్రమే సమర్పించడం లేదు. ' ఒకవేళ నేను వారిని అరగంట సేపు ముంచివేసినట్లయితే వారు అన్ని వ్యాధుల నుంచి కోలుకొని ఆరోగ్యవంతులవుతారు' అనే విషయానికి సంబంధించి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను సైతం బాధ్యునిగా చేస్తున్నాను."

ఆ తర్వాత అదే సంపుటి యొక్క 401 వ పేజీలో ఆయ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" పోప్ మరియు అతడి సంబంధీకులు ఒక దుర్మార్గమైన, చెడ్డదయిన, మోసకారి అయిన వర్గం. అది దుష్టులతో కూడిన ఎటువంటి శరణాలయమంటే అది మహా మహా నరకవాసులయిన సాతానులతో నిండియున్నది. దాని ఉమ్మి మరియు ముక్కు యొక్క ఉరుపుకు సైతం సాతానులు వెలువడుతారు "

ఆ తర్వాత క్రీ.శ. 1562 లో ప్రచురించబడిన 2 వ సంపుటి యొక్క 109 వ పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" నేను తొలుత ' జాన్ హస్ [229] యొక్క పలు అంశాలు సువార్తకు చెందినవారి అంశాలు' అని పేర్కొంటూ ఉండేవాడిని. అయితే ఇప్పుడు నేను నా వ్యాఖ్యను ఉపసంహరించుకుంటూ

**అధః సూచికలు**

**229**. జాన్ హస్ ( John Huss ) బోహీమియా కు చెందిన ప్రసిద్ధ చింతనాపరుడు మరియు క్రైస్తవుల సంస్కర్త. ఆయన విక్‌లిఫ్ ( Wickliff ) అనుసరణలో రోమన్ చర్చికి వ్యతిరేకంగా

( మిగిలినభాగం తరువాతి పేజీలో... )

ఈ విధంగా పలుకుతున్నాను : “ కేవలం కొన్ని అంశాల విషయంలో మాత్రమే కాదు, వేటినయితే దజ్జాల్ మరియు అతడి సహచరులు కాన్స్టంటస్ [230] సభలో ఖండించారో అవన్నీ సువార్తకు చెందినవేనని పేర్కొంటున్నాను. ‘ఓ దేవుని పవిత్ర ప్రతినిధీ ! ఇప్పుడు నేను నీ ముఖం మీదే పేర్కొంటున్నాను: జాన్ హస్ కు చెందిన ఏ అంశాలయితే రద్దుపరచబడ్డాయో అవన్నీ తప్పనిసరిగా ఆమోదించదగినవి. అలాగే నీకు చెందిన ప్రతి అంశమూ సాతానుకు చెందినది మరియు అవిశ్వాసంతో కూడుకున్నట్టిది. అందుకే జాన్ హస్‌కు చెందిన రద్దుపరచబడిన అంశాలన్నింటినీ నేను ఆమోదిస్తున్నాను మరియు ఆయనకు మద్దతు పలికేందుకై దేవుని అనుగ్రహంతో సిద్ధంగా ఉన్నాను”

---

**అథః సూచికలు**

**( 229 వ అథః సూచిక తరువాయి భాగం )**

నినదించారు. ఆయన బోధనల ప్రాతిపదికనే లూథర్ తన వర్గాన్ని స్థాపించడం జరిగింది. ఆ కాలానికి చెందిన పోప్ లు ‘విమోచన పత్రాల’ను విక్రయించేవారు. జాన్‌హస్ యొక్క మౌలిక బోధనలలో దానికి వ్యతిరేకంగా నిరసన, మహాపాపాలకు పాల్పడేవారిని పోప్ గా ఎంచుకోరాదనే సూచన మరియు బైబిల్ ను ప్రతి వ్యక్తి యొక్క మాతృభాషలో పఠింపజేయడానికి సంబంధించిన కోరిక మొదలయినవి చేరియున్నాయి. క్రీ.శ. 1412 లో ‘ విమోచన పత్రాలు’ పంపిణీకి సంబంధించిన ప్రకటన వెలువడుతున్న సమయంలో ఈయన యొక్క ప్రభావవంతమైన ప్రచార కార్యక్రమాల కారణంగా అది సంభవించలేదు. దానితో పోప్ ఆయనను చర్చి నుంచి బహిష్కరించారు మరియు వేధించారు. క్రీ.శ. 1414 లో ఆయన బంధించబడ్డారు. ఏడునెలలపాటు నిరంతరాయంగా ఖైదులో ఉంచిన తర్వాత 6, జూలై, క్రీ.శ. 1415 న కాన్స్టంటస్ అనే నగరంలో ఆయనను సజీవదహనం గావించారు. ( ‘తవారీఖె కలీసాయె రూమ్’ పుస్తకం నుంచి... )

**230**. Constance Council ఏ కాలంలోనయితే పోప్‌లు మరియు రాజుల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతున్నదో ఆ కాలంలో, అనగా 1, నవంబర్, క్రీ.శ. 1414 లో కాన్స్టంటస్ నగంరంలో ఒక అంతర్జాతీయ సభ నిర్వహించబడింది. అందులో దాదాపుగా లక్షమంది పాల్గొన్నారు. అందులో పరస్పర సమైక్యతను కొనసాగించడం, చర్చిలో సంస్కరణలు మరియు తప్పుడు బోధనలను

**( మిగిలినభాగం తరువాతి పేజీలో... )**



జాన్ హస్ కు చెందిన అంశాలలో ఒకటి ఈ విధంగా ఉన్నది : “ రాజు లేదా పాస్టర్ ఒకవేళ ఏదయినా మహాపాపానికి పాల్పడినట్లయితే అతడు ఇక రాజుగా లేదా పాస్టర్ గా కొనసాగజాలడు”

ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే సంస్కర్తల నాయకుడయిన మార్టిన్ లూథర్ దృష్టిలో ఆయనకు చెందిన అంశాలన్నీ ఆమోదించదగినవే అయినప్పుడు పైన పేర్కొనబడిన అంశం కూడా తప్పనిసరిగా ఆమోదించబడాలి. ఈ రీత్యా ఆయనను అనుసరించేవారిలో ఒక్క వ్యక్తి సైతం రాజుగా లేదా పాస్టర్ గా కొనసాగేందుకు యోగ్యుడిగా మిగలడు. ఎందుకంటే వారిలో ఏ ఒక్కరూ మహాపాపానికి పాల్పడకుండా లేరు. అలాగే విచిత్రమైన విషయమేమిటంటే సచ్ఛీలత అనేది క్రైస్తవుల దృష్టిలో దైవప్రవక్తల కొరకయితే షరతే కాదు. లూథర్ దృష్టిలో వారు పాపరహితులు కారు. కానీ అది రాజు మరియు పాస్టర్ కొరకు షరతు. బహుశా ఆయన దృష్టిలో దైవప్రవక్త పదవి పాస్టర్ పదవి కంటే తక్కువ స్థాయి గలది కావచ్చు.

లూథర్ గారు హెన్రీ చక్రవర్తిని ఉద్దేశించి ఉపయోగించిన పదాలు క్రింద పేర్కొనబడుతున్నాయి. క్రీ.శ. 1558 లో ప్రచురించబడిన 7 వ సంపుటి యొక్క 277 వ పేజీలో ఈయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

( 1 ) “ నిస్సందేహంగా లూథర్ భయపడుతున్నాడు. ఎందుకంటే రాజు ఆ రీతిలో తన ఉమ్మిని అసత్యం మరియు వ్యర్థ విషయాల కొరకు ఖర్చు చేసాడు ”

---

**అథః సూచికలు**

**( 230 వ అథః సూచిక తరువాయి భాగం )**

ధర్మంలో క్రొత్తగా విషయాలను కల్పించేవారితో సహా అణచివేయడానికి సంబంధించిన చర్యలను పరిశీలించడం జరిగింది. ఆ సభలో జాన్‌హస్ బోధనలు చర్చకు వచ్చినప్పుడు వాటిని ఏకగ్రీవంగా రద్దుచేయడం జరిగింది. అలాగే దాని పర్యవసానంగానే ఆయనను సజీవదహనం గావించడం జరిగింది.

( చూడండి : ‘ షార్ట్ హిస్టరీ ఆఫ్ ది చర్చ్ ’, సీ.పీ. ఎస్ క్లార్క్ రచన, పేజీలు : 239, 240)

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

( 2 ) "నేను అసత్యవాది మరియు రోషం లేనివానితో మాట్లాడుతున్నాను. అతడు తన మూర్ఖత్వంతో తన మహారాజు పదవిని దృష్టిలో ఉంచుకొని వ్యవహరించనప్పుడు నేను అతడి అబద్ధాన్ని అతడి కంఠంలోనే ఎందుకు వేయకూడదు? "

( 3 ) " ఓ క్రతో చేయబడిన తొట్టీ ! అజ్ఞానీ ! నీవు అబద్ధాలకోరువి మరియు అవివేకి అయిన రాజువి. నీవు ఖనన వస్త్రాన్ని దొంగిలించేవాడివి కూడా "

( 4 ) " ఇదేవిధంగా ఈ అవివేకి అయిన రాజు వాగుతూ ఉంటాడు "

వ్యతిరేకులను ఉద్దేశించి ఇటువంటి పదాలను ఉపయోగించడమనేది ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితుల దృష్టిలో ధర్మసమ్మతమయిన చర్యగా గోచరిస్తోంది. అయితే అటువంటి పదాలను ఉపయోగించడమనేది మానవమాత్రులమయిన కారణంగా సంభవించినదని వారు పేర్కొనడమనేది వేరే విషయం. అయితే ఇప్పుడు మేము ఈ విధంగా పేర్కొంటున్నాము: " ఇన్షా అల్లాహ్ ఎటువంటి పదాలనయితే వారి నాయకులు క్రైస్తవ పండితులను ఉద్దేశించి ఉపయోగించారో అటువంటి ఒక్క పదాన్ని మేము ఉద్దేశ్యపూర్వకంగా ఎంతమాత్రమూ ఉపయోగించము. అయితే ఒకవేళ వారి దృష్టిలో తమ ఔన్నత్యానికి భంగకరమైన ఏదయినా పదం అసంకల్పితంగా మా నుంచి వెలువడినట్లయితే అప్పుడు సైతం దానిని చూసీచూడనట్లుగా వదిలివేసి మా కొరకు ప్రార్థించవలసిందిగా అర్థిస్తున్నాము.

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఒక సందర్భంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" మిమ్మల్ని శపించువారికి శుభం కలుగునట్లుగా ప్రార్థించుము, మీ పట్ల స్పర్థను కలిగియుండువారికి మేలు చేయుము, మీ పట్ల చెడ్డగా వ్యవహరించే మరియు మిమ్మల్ని ఛీత్కరించేవారి పట్ల మీరు ఉత్తమ రీతిలో వ్యవహరించుము "

ఈ విషయానికి సంబంధించిన వివరణ మత్తయి సువార్త యొక్క 5 వ అధ్యాయంలో ఉన్నది.

## 6

## మతభ్రష్టులయిన క్రైస్తవులకు చెందిన వ్యాఖ్యలను ఉల్లేఖించడానికి కారణం

యూరోపియన్ దేశాలలో ప్రొటెస్టెంట్ వర్గం ద్వారా మతభ్రష్టులుగా, ధర్మానికి



దూరమయినవారిగా పరిగణించబడేవారు సైతం పెద్దసంఖ్యలో ఉన్నారు. వారు దైవదౌత్యాన్ని మరియు దివ్యవాణిని నిరాకరించడమే గాక మతాలను హేళన చేస్తారు. వారు క్రైస్తవ మతానికి చెందిన ప్రవక్తల పట్ల అగౌరవపూర్వకంగా వ్యవహరిస్తారు, ముఖ్యంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] పట్ల. ఆ దేశాలలో వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూపోతోంది. వారికి చెందిన పుస్తకాలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించియున్నాయి. వాటిలో పేర్కొనబడిన కొన్ని వ్యాఖ్యలు ఈ గ్రంథంలోనూ ఉల్లేఖించబడతాయి. వాటిని ఆ విధంగా ఉల్లేఖించడాన్ని బట్టి మేము వారి వ్యాఖ్యలను మరియు ఆచరణలను మంచివిగా భావిస్తున్నట్లుగా ఎంతమాత్రం అనుకోరాదు. ఎందుకంటే మా దృష్టిలో ఏయే దైవప్రవక్తల దైవదౌత్యమయితే నిరూపితమయి ఉన్నదో వారిని తిరస్కరించే, ముఖ్యంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను తిరస్కరించే వ్యక్తి దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ను తిరస్కరించే వ్యక్తి వంటివాడిగానే పరిగణించబడతాడు. అటువంటి వ్యాఖ్యలను మేము ఈ గ్రంథంలో ఉల్లేఖించడానికి వెనుక గల ఉద్దేశ్యం ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితులకు స్వయంగా వారి దేశానికి చెందిన సాదృశ ప్రజలే క్రైస్తవ మతం పట్ల వ్యక్తం చేసిన అభ్యంతరాలతో పోలిస్తే వారు ఇస్లాం మతం పట్ల వ్యక్తం చేసిన అభ్యంతరాలు ఎంతమాత్రం యదార్థతను కలిగియుండవని తెలియజేయడమే.

## 7

## ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితులు ముస్లింలపై అపనిందలు మోపడం

వ్యతిరేక వర్గానికి సమాధానం వ్రాస్తున్న సమయంలో తరచుగా ప్రొటెస్టెంట్ వర్గీయుల అలవాటు ఎలా ఉంటుందంటే వారు ప్రత్యర్థుల గ్రంథం విషయంలో శత్రుత్వ భావనను మరియు వ్యతిరేకతను కలిగియుంటూ శోధిస్తారు. ఒకవేళ సమస్త గ్రంథంలో వారికి కొన్నయినా బలహీనమైన వాక్కులు వారి కంటబడిన పక్షంలో వాటినే మహాభాగ్యంగా భావించి సామాన్య ప్రజలను అపోహకు గురి చేసేందుకై వారు వాటిని ఉల్లేఖిస్తారు. ఆ తర్వాత వారు ఈ విధంగా వాదిస్తారు: ' సమస్త గ్రంథమూ ఇలాగే ఉన్నది '. వాస్తవానికి వారు తీవ్రస్థాయిలో శ్రమించి, శోధించి కేవలం కొన్ని వాక్కులను మాత్రమే బలహీనమయినవిగా గ్రహించారు. ఆ తర్వాత వారు ప్రత్యర్థులకు చెందిన వాక్కులలో వేటి విషయంలోనయితే వారు ప్రత్యేక వివరణలను అందజేయగలరో లేదా వాటికి సమాధానమివ్వగలరో వాటిని ఎంచుకుంటారు. వారు పటిష్ఠమైన మరియు శక్తివంతమైన వాక్కుల

జోలికి ఎంతమాత్రం వెళ్ళరు. చివరకు వారు వాటి వైపుకు సూచించరు కూడా. అలాగే ఖండన కొరకు ఆ గ్రంథంలో పేర్కొనబడిన సమస్త విషయాన్ని ఉల్లేఖించరు. ఎందుకంటే ఆ విధంగా వారు ఉల్లేఖించిన పక్షంలో పాఠకులు తమ ప్రత్యర్థులకు చెందిన పుస్తకంలోని వాక్కు యొక్క వాస్తవికతను గుర్తిస్తారేమోనని వారు భయపడతారు. ఇంకాచెప్పాలంటే కొన్ని సందర్భాలలో వారు తమ ప్రత్యర్థులకు చెందిన పుస్తకాలలోని విషయాలను ఉల్లేఖించే సమయంలోనూ అవినీతితో వ్యవహరించడమూ జరుగుతూ ఉంటుంది. అనగా పాఠకులను అపోహకు గురిచేసేందుకై వారు అందులోని పదాలను మారుస్తారు మరియు మూలలక్ష్యానికి సంబంధించిన విషయంలో ప్రక్షిప్తానికి పాల్పడతారు, అనగా మార్పులూచేర్పులు చేస్తారు. తద్వారా వాటిని పఠించే వ్యక్తి ఉల్లేఖించబడిన వాక్కులను బట్టి ప్రత్యర్థులకు చెందిన సమస్త గ్రంథమూ వారిచే ఉల్లేఖించబడిన రీతిలోనే ఉంటుందని పొరబడాలని వారు ఆశిస్తారు.

ఈ అలవాటు ఎంతమాత్రమూ అభిలషణీయం కాదు. ఎవరయితే వారికి చెందిన ఈ అలవాటు పట్ల అవగాహనను కలిగియుంటారో వారు ఆ విధంగా అభ్యంతరాలను వ్యక్తం చేసేవారికి ప్రత్యర్థులకు చెందిన గ్రంథంలో అంతకుమించి మరేమీ లభించలేదనే విషయాన్ని గుర్తిస్తారు. మరొక విస్పష్టమైన విషయమేమిటంటే ఒకవేళ వారు ఉల్లేఖించిన విషయం సరియైనదే అయినప్పటికీ కేవలం ఆ విధంగా ఉల్లేఖించబడిన విషయాన్ని బట్టి సమస్త గ్రంథం బలహీనమయినదవడం తప్పనిసరి ఏమీ కాదు గదా, ముఖ్యంగా ఆ గ్రంథమూ బృహత్తరమయినప్పుడు. ఎందుకంటే ఏదయినా గ్రంథం దైవం తరఫున అవతరించినది కానప్పుడు సహజంగానే అందులో తప్పనిసరిగా కొన్ని బలహీన విషయాలూ ఉంటాయి. ఎందుకంటే ఏ మానవుడి వాక్కు అయినా ఈ దోషానికి అతీతంగా ఉండడమనేది ఎంతో కష్టం. " ప్రతి కోసివేసే కత్తియూ మొండిదవవలసినదే మరియు వేగంగా పరుగెత్తగల ప్రతి గుఱ్ఱమూ బోర్లాపడక తప్పదు. అలాగే అందరికంటే మొదటి మనిషియే అందరికంటే ముందుగా మరచిపోయేవాడు" అనేది ప్రసిద్ధ లోకోక్తి [231] ఉండనే ఉంది.

అథః సూచికలు

**231**. ఇది అరబీ భాషలోని లోకోక్తికి అనువాదం. మూల లోకోక్తిలోని పదాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి :

" لکل صارم نبوة ولکل جواد کبوة واول الناس اول ناس "

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



మా దృష్టిలో తప్పు లేదా పొరపాటుకు అతీతంగా ఉండడమనేది కేవలం దేవుని వాక్కు మరియు దైవగ్రంథం కొరకు మాత్రమే ప్రత్యేకమైనది. మరే ఇతర గ్రంథమూ అటువంటి ఔన్నత్యాన్ని కలిగియుండజాలదు. ప్రొటెస్టెంట్ వర్గ నాయకుడయిన లూథర్ కాలం నుంచి ప్రస్తుత కాలం వరకు వారికి చెందిన సత్యశోధకులలో తన రచనలలో ఏదో ఒకచోట ఏదో ఒక తప్పునూ లేదా బలహీనతను కలిగియుండని ఒక్క వ్యక్తి మనకు కనిపించడు. ఒకవేళ అటువంటి వ్యక్తి ఎవరయినా కనిపిస్తే చూపించండి. దానికి సమాధానమిచ్చే బాధ్యత మాది.

అలాగే మేము కూడా వారికి చెందిన ప్రశంసనీయ నాయకునికి లేదా మరొక నాయకుడయిన కాల్విన్ [232] లేదా వారికి చెందిన మరే ఇతర ప్రసిద్ధ పరిశోధకునికి చెందిన బలహీన వ్యాఖ్యలను ఉల్లేఖించి ఆయనకు చెందిన మిగిలిన వ్యాఖ్యలన్నీ ఇదేవిధంగా అసత్యంగా ఉన్నాయని మరియు ఇటువంటి వాగుడేనని, ఆయనకు సునిశిత పరిశీలనాజ్ఞానం ప్రాప్తం కాలేదని పేర్కొనడం ధర్మసమ్మతమవుతుందా? ఎంతమాత్రం కాదు. అసలు మేము ఆ విధంగా పేర్కొననే పేర్కొనము. ఎందుకంటే అలా చేయడం ఖచ్చితంగా న్యాయానికి విరుద్ధమైనది. ఒకవేళ క్రైస్తవుల దృష్టిలో ఇంతటి విషయం సరిపోయిన పక్షంలో మాకు ఎంతో సౌఖ్యం లభిస్తుంది. ఎందుకంటే మేము వారికి చెందిన ఏ నాయకుని లేదా పరిశోధకునికి చెందిన ఏయే వ్యాఖ్యల విషయంలోనయితే

అథః సూచికలు

**232**. కాల్విన్ ( Calvin ) ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ప్రసిద్ధ సంస్కర్త. ( జననం: క్రీ.శ.1509, మరణం క్రీ.శ. 1564 ) . ఈయన ప్రారంభంలో ప్రాచీన కేథొలిక్ విశ్వాసాలను కలిగియుండేవారు. అయితే తర్వాత లూథర్ గారి విశ్వాసాలను మరియు సిద్ధాంతాలను స్వీకరించారు. అలాగే ఆ సిద్ధాంతాల ప్రచారంలో ఎన్నో త్యాగాలు సైతం చేశారు. ఈయన ఫ్రాన్స్‌లో జన్మించారు. ఆ తర్వాత ఆయన ఎన్నో ప్రయాణాలు చేసి జెనీవాలో స్థిరపడ్డారు. జెనీవా మరియు చుట్టుపక్కలి ప్రాంతాలలో ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన సిద్ధాంతాలను వ్యాపింపజేయడంలో ఈయన పాత్ర ఎంతో ముఖ్యమైనది. క్రైస్తవం అనే అంశంపై ఆయన ఎన్నో పుస్తకాలు వ్రాశారు. ఫ్రెంచి భాషలో బైబిల్‌ను మొట్టమొదటిసారిగా ఈయనే అనువదించారు. ప్రస్తుత చర్చి ఈయనకు చెందిన సిద్ధాంతాలన్నింటినీ పూర్తిగా అంగీకరించనప్పటికీ ఈయనను నాయకునిగా అంగీకరిస్తుంది.

( బ్రిటానికా ఎన్‌సైక్లోపీడియా, 4 వ సంపుటి నుంచి.... )

అవి బలహీనమయినవి లేదా తప్పు అని స్వయంగా వారి నాయకులు మరియు మతానికి చెందినవారే అంగీకరించారో వాటిని ఉల్లేఖించిన తర్వాత వారికి చెందిన ఇతర వాక్కులు సైతం ఇదేరీతిలో ఉంటాయని, వారు ఇటువంటి వారని మేము పేర్కొంటాము.

ఎందుకంటే క్రైస్తవ పండితులు ఒకవేళ మా ఈ గ్రంథానికి సమాధానం వ్రాసిన పక్షంలో ఖండించేందుకై నేను వ్రాసిన విషయాన్ని పూర్తిగా ఉల్లేఖిస్తారని నేను ఆశిస్తున్నాను. అలాగే ఈ పీఠికలో ఏయే విషయాలయితే ప్రస్తావించబడ్డాయో వాటిని పూర్తిగా దృష్టిలో ఉంచుకుంటారని ఆశిస్తున్నాను. ఆ విధంగా తీరిక లభించని కారణంగా చేయలేకపోయామని వారు సాకును పేర్కొన్నట్లయితే అది ఎంతమాత్రం ఆమోదించబడదు. ఎందుకంటే ' ముర్షిదుత్తాలిబీన్ ' అనే గ్రంథ రచయిత క్రీ.శ. 1848 లో ప్రచురించబడిన తన గ్రంథం యొక్క 2 వ భాగంలోని 2 వ అధ్యాయపు 310 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" దాదాపు వెయ్యిమంది ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన పర్యటించే క్రైస్తవ పండితులు నిత్యం సువార్తను ప్రచారం చేయడంలో నిమగ్నులయి ఉంటారు. వారికి సహకరించేందుకై వందమంది ప్రసంగీకులు మరియు బోధకులు ఎల్లవేళలా సంసిద్ధులయి ఉంటారు. "

వీరంతా తమ ఇళ్ళ నుంచి ప్రసంగించే మరియు ఉపదేశించే మరియు తమ మతం వైపుకు ప్రజలను ఆహ్వానించే ఆవశ్యక లక్ష్యంతో మాత్రమే బయలుదేరారు. ఇటువంటి పరిస్థితిలో ఇంత పెద్ద వర్గం ఉండి కూడా తీరిక లభించలేదనే సాకును ఎలా అంగీకరించగలము? మా ప్రకటనను మరింత స్పష్టంగా వివరించేందుకై ప్రొటెస్టెంట్ వర్గ నాయకుడయిన లూథర్‌కు చెందిన స్థితిగతులను మరియు ' మీజానుల్ హఖ్ ', ' హల్లుల్ ఇష్కాల్ ' మరియు ' మిఫ్తాహుల్ ఇస్‌రార్ ' గ్రంథాల రచయిత అయిన పాస్టర్ ఫాండర్ గారి స్థితిగతుల గురించి మేము ఇక్కడ ప్రస్తావించదలుచుకున్నాము.

వార్డ్ కేథొలిక్ క్రీ.శ. 1841 లో ప్రచురించబడిన ఇంతకుముందు పేర్కొనబడిన డచ్ భాషలో అనువదించబడిన గ్రంథంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన గొప్ప నాయకుడిగా పరిగణించబడే జూ నక్లెస్ లూథర్‌ను సంబోధిస్తూ ఇలా పేర్కొన్నారు: ' ఓ లూథర్ ! నీవు దేవుని వాక్కును చెడగొడుతున్నావు. నీవు ఎంతగానో చెడగొట్టే వ్యక్తివి. నీవు పరిశుద్ధ గ్రంథాలను చెడగొట్టే వ్యక్తివి. మేము నీ పట్ల ఎంతగానో సిగ్గుపడుతున్నాము. ఎందుకంటే మేము నిన్ను ఎంతగానో గౌరవిస్తాము. అయితే నీవు ఇటువంటి



వ్యక్తివని మాకు ఇప్పుడు అర్థమయింది. ' అయితే అటు లూథర్ జూ నక్లెస్ యొక్క అనువాదాన్ని ఖండించి అతడిని అవివేకి, గాడిద, దజ్జాల్, మోసకారి మొదలయిన బిరుదులతో స్మరించారు. పాస్టర్ కకర్‌మన్ పేర్కొనబడిన అనువాదం విషయంలో ఈ విధంగా పేర్కొన్నారు: ' పాతనిబంధనకు చెందిన పుస్తకాల అనువాదం, ముఖ్యంగా యోబు గ్రంథం మరియు దైవప్రవక్తల పుస్తకాలు దోషాలతో నిండియున్నాయి. అలాగే క్రొత్తనిబంధన యొక్క అనువాదం సైతం దోషపూరితమైనదే. దానికి చెందిన దోషమూ తక్కువేమీ కాదు.

అలాగే బస్రూ ఓసియాండర్ లూథర్ ను ఉద్దేశించి ఈ విధంగా పేర్కొన్నారు: " నీ అనువాదం తప్పయినది." ఇక స్టాఫీలస్ మరియు అమ్‌సీరస్ కేవలం బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథం యొక్క అనువాదంలో పదునాలుగు వందల తప్పులను, అనగా ధర్మంలో క్రొత్తగా కల్పించబడిన విషయాలను కనుగొన్నారు "

ఇక కేవలం క్రొత్తనిబంధన గ్రంథం యొక్క అనువాదంలో గోచరించే తప్పుల సంఖ్య పదునాలుగు వందలు ( 1400 ) అయినప్పుడు బహుశా సమస్త అనువాదంలో తప్పుల సంఖ్య నాలుగువేలకు తక్కువ ఎంతమాత్రం అయి ఉండదు. మరి ఇన్ని తప్పులు ఉన్నప్పటికీ మహా నాయకుని వైపుకు అజ్ఞానం మరియు పరిశోధనారాహిత్యం ఆపాదించబడనప్పుడు ఏ వ్యక్తి యొక్క వాక్కులో ఐదు నుంచి ఏడు చోట్ల తప్పులు ఉన్నప్పుడు, అది కూడా వ్యతిరేకి దృష్టిలో ఆ వ్యక్తి గాయపడియున్నప్పుడు న్యాయవంతుడయిన వ్యక్తి దృష్టిలో ఆ వ్యక్తి అజ్ఞానం మరియు పరిశోధనారాహిత్యమనే నేరానికి పాల్పడిన వ్యక్తిగా ఎలా పరిగణించబడగలడు?

ఇక ఇప్పుడు మహా నాయకునికి సంబంధించిన స్థితిగతుల గురించి విన్న తర్వాత 'మీజానుల్ హఖ్ ' మొదలయిన గ్రంథాల రచయిత యొక్క స్థితిగతుల గురించి కూడా కొంచెం వినండి.

ఈ గ్రంథం యొక్క రెండు ప్రతులు ఉన్నాయి. ఒకటి ప్రాచీన ప్రతి. అది సుదీర్ఘకాలం పాటు సమీక్షాత్మక రచనకు ముందు ప్రసంగీకులయిన పాస్టర్లలో వాడుకలో ఉన్నది. కానీ ఎప్పుడయితే పండితులయిన అల్లామహ్ ఆలె హసన్ దాని సమీక్షను ప్రచురించినప్పుడు మరియు పేర్కొనబడిన ప్రతి యొకక 1 వ మరియు 3 వ అధ్యాయాలకు ఖండన వ్రాసినప్పుడు, ఆ పుస్తకాన్ని చదివిన తర్వాత పాస్టర్ ఫాండర్ కు తన గ్రంథం యొక్క స్థితి పట్ల అవగాహన ఏర్పడినప్పుడు ఆయన తిరిగి దానిని పరిష్కరించి, కొన్ని విషయాలను తొలగించి, కొన్ని విషయాలను చేర్చి తిరిగి ప్రచురించాలని భావించారు. దానితో పాస్టర్ ఫాండర్ ఒక క్రొత్త ప్రతిని పూర్తిగా సంస్కరించిన

తర్వాత రూపొందించి దానిని ఫార్సీ భాషలో క్రీ.శ. 1849 లో ఆగ్రా లో ప్రచురింపజేశారు. ఆ తర్వాత క్రీ.శ. 1850 లో ఉర్దూ భాషలో ప్రచురించారు. ఆ విధంగా ఆ ప్రాచీన ప్రతి ఈ ఆధునిక ప్రతితో పోలిస్తే ' రద్దుపరచడానికి సంబంధించిన నియమం' స్థాయిలో క్రైస్తవుల దృష్టిలో అవిశ్వసనీయమైనదిగా నిర్ధారించబడింది. అందుకే మేము ఆ ప్రాచీన ప్రతి నుంచి కేవలం ఒక్క వ్యాఖ్యను తప్ప మరి దేనినీ ఉల్లేఖించము, ఈ విషయానికి సంబంధించి ఎంతగానో చర్చించేందుకు అవకాశమున్నప్పటికీ.

ఏదిఏమయినప్పటికీ మేము ఆ ఆధునిక ఫార్సీ ప్రతి నుంచి నమూనాగా 24 వాక్కులను ఉల్లేఖిస్తాము. అదేవిధంగా క్రీ.శ. 1857 లో ప్రచురించబడిన ' హల్లుల్ ఇష్కాల్ ' అనే గ్రంథం నుంచి 19 వాక్కులను మరియు రెండు వాక్కులను ' మిఫ్తాహుల్ ఇస్రార్ ' ప్రాచీన మరియు ఆధునిక ప్రతుల నుంచి అరబీ భాషలో అనువాద రూపంలో ఉల్లేఖిస్తాము. అలాగే వాటితో పాటు మేము అధ్యాయం, ప్రకరణం మరియు పేజీలను సైతం పేర్కొంటాము.

# " మీజానుల్ హఖ్ " గ్రంథంలోని వాక్కులు

## మొదటి వాక్కు

' మీజానుల్ హఖ్ ' యొక్క మొదటి అధ్యాయపు 17 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

" ఈ ' రద్దుపరచబడడం' అనే అంశం విషయంలో ఖుర్ఆన్ మరియు ఖుర్ఆన్ వ్యాఖ్యాతల వాదం ఏమిటంటే ఏవిధంగానయితే జబూర్ (కీర్తనల గ్రంథము) గ్రంథం అవతరణ కారణంగా తౌరాతు గ్రంథం మరియు ఇంజీల్ (సువార్త) అవతరణ కారణంగా జబూర్ (కీర్తనల గ్రంథము) గ్రంథం రద్దుపరచబడ్డాయో అదేవిధంగా ఖుర్ఆన్ అవతరించిన కారణంగా ఇంజీల్ (సువార్త) రద్దుపరచబడింది "

చూడండి. జబూర్ గ్రంథం అవతరణ కారణంగా తౌరాతు గ్రంథం మరియు ఇంజీల్ అవతరణ కారణంగా జబూర్ గ్రంథం రద్దుపరచబడడమనే విషయానికొస్తే దానిని ఖుర్ఆన్ వైపుకు ఆపాదించడం స్పష్టమైన రీతిలో అపనింద మోపడమే అవుతుంది. ఖుర్ఆన్ లో ఈ విషయానికి సంబంధించిన ప్రస్తావన ఎక్కడా లేదు. ఇంకాచెప్పాలంటే ముస్లింలకు చెందిన ఏ విశ్వసనీయమైన ప్రామాణికమైన గ్రంథంలోనూ దీని ప్రస్తావన లేదు. మా అభిప్రాయం ప్రకారం జబూర్ గ్రంథం



తౌరాతును రద్దుపరచలేదు, అలాగే అది ఇంజీల్‌నూ రద్దుపరచలేదు. ఇంకాచెప్పాలంటే అందుకు విరుద్ధంగా దైవప్రవక్త హజ్రత్ దావూద్ (అ) (దావీదు) పూర్తిస్థాయిలో దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) (మోషే) యొక్క ధర్మశాస్త్రాన్ని అనుసరించేవారు. ఇక జబూర్ అయితే కేవలం కొన్ని ప్రార్థనల సంకలనం. అది ఏ ఇతర గ్రంథాన్నయినా రద్దుపరచడం గానీ లేదా ఇతర గ్రంథం ద్వారా రద్దుపరచబడడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. బహుశా పాస్టర్ గారు ఎవరో అజ్ఞాని అయిన సామాన్య వ్యక్తి ద్వారా విని బహుశా ఆ విషయం ఖుర్ఆన్ మరియు ఖుర్ఆన్ వ్యాఖ్యాన గ్రంథాలలో ఉన్నదేమోనని భావించియుంటారు. అందుకే ఆయన ఆ విషయాన్ని ఖుర్ఆన్ మరియు ఖుర్ఆన్ వ్యాఖ్యాతల వైపుకు ఆపాదించివేశారు. క్రైస్తవులకు చెందిన ప్రప్రథమ మరియు అతిపెద్ద అభ్యంతరం విషయంలో ఆ సత్యశోధకుల వాదాల ఔన్నత్యం ఈ విధంగా ఉంది.

## రెండవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' యొక్క మొదటి అధ్యాయపు 24 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

" 'జబూర్ గ్రంథం తౌరాతు గ్రంథాన్ని రద్దుపరచింది మరియు ఇంజీల్ ఈ రెండింటినీ రద్దుపరచింది' అనే ముస్లింల యొక్క వాదానికి ఆధారమేమీ లేదు. "

ఈ విషయం కూడా ఇంతకుముందు పేర్కొన్న మొదటి విషయం వలె తప్పయినది. ఎందుకంటే జబూర్ గ్రంథం తౌరాతు గ్రంథాన్నీ రద్దుపరచలేదు మరియు ఇంజీల్ చే అది రద్దుచేయబడలేదనే విషయం మీకు ఇప్పటికే విదితమయింది. నాకు మరియు పాస్టర్ ఫాండర్ కు మధ్య బహిరంగ ప్రజాసమూహంలో నిర్వహించబడిన ప్రసిద్ధ సంవాదంలో ఈ రెండు వాక్కుల ఉల్లేఖనానికి సంబంధించి నేను సంస్కరణను కోరగా తన తప్పును అంగీకరించే విషయంలో వివశులవడం తప్ప పాస్టర్ గారికి వేరే మార్గమేదీ గోచరించలేదు. ఈ విషయానికి సంబంధించిన వివరణ ఆగ్రా మరియు ఢిల్లీలలో ఫార్సీ మరియు ఉర్దూ భాషలలో ఎన్నోసార్లు ప్రచురించబడిన సంవాద సంబంధిత గ్రంథాలలో అందజేయబడియున్నది. వాటిని పరిశీలించదలుచుకున్నవారు పరిశీలించవచ్చు.

## మూడవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' యొక్క మొదటి అధ్యాయపు 25 వ పేజీలో ఈ క్రిందివిధంగా

పేర్కొనబడియున్నది :

" ' రద్దుపరచబడడానికి సంబంధించిన నియమం' ద్వారా వెలికివచ్చే తప్పనిసరి భావన ఏమిటంటే దేవుడు ఉద్దేశ్యపూర్వకంగా కేవలం తన మర్మాలను మరియు సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక లోపభూయిష్టమైన కోరబడినదాని వరకు చేరవేసే వస్తువును ప్రసాదించి ఆ తర్వాత దానిని విశదీకరించాలని కోరుకున్నాడు. కానీ అనాదిగా మరియు పరిపూర్ణంగా ఉన్న గుణాలను కలిగియున్న దేవుని యొక్క పరమ పవిత్రమైన అస్తిత్వం విషయంలో ఏ వ్యక్తీ ఇటువంటి లోపభూయిష్టమైన మరియు అసత్యమైన భావనలను కలిగియుండడు "

ఈ అభ్యంతరం ముస్లింల విషయంలో ' రద్దుపరచబడడానికి' సంబంధించిన వారి పారిభాషిక అర్థం రీత్యా ఎంతమాత్రం వ్యక్తమవజాలదు. ఈ విషయం పాఠకులకు 3 వ అధ్యాయంలో విదితమవుతుంది. అయితే క్రైస్తవుల దృష్టిలో పరిశుద్ధుడయిన పౌలు [233] విషయంలో ఈ అభ్యంతరం తప్పనిసరిగా వ్యక్తమవుతుంది. ఎందుకంటే ఈయన ఇటువంటి లోపభూయిష్టమైన మరియు అసత్యమైన భావనను, అనగా పాస్టర్ ఫాండర్ దృష్టిలో అసాధ్యమయిన భావనను కలిగియున్నట్లుగా కనిపిస్తారు. మేము ఆయన వ్రాసిన విషయాన్ని క్రీ.శ. 1860 లో ప్రచురించబడిన అరబీ అనువాద గ్రంథం నుంచి ఉల్లేఖిస్తాము. అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక యొక్క 7 వ అధ్యాయపు 18 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" ఆ ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణ సిద్ధి కలుగజేయలేదు గనుక ముందియ్యబడిన ఆజ్ఞ**

### అథః సూచికలు

**233**. పౌలు ( Paul ) క్రైస్తవుల దృష్టిలో పరిశుద్ధునిగా పరిగణించబడే నాయకుడు. ఆయన వ్రాసిన 14 పత్రికలు ప్రస్తుతం వాడుకలో ఉన్న బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలో ఉన్నది. క్రైస్తవుల అభిప్రాయం ప్రకారం క్రైస్తవమత ప్రచారంలో ఈయన పాత్ర ఎంతో ముఖ్యమైనది. క్రైస్తవుల విశ్వాసం ప్రకారం ప్రారంభంలో ఆయన పేరు 'సౌలు'. ఈయన ప్రారంభంలో యూదుడు. ఈయన యెరూషలేములో క్రైస్తవులను ఎంతగానో హింసించారు. ఆ తర్వాత దమాస్కుకు ఈయన వెళ్ళిపోయారు. అయితే ఒక అసాధారణ సంఘటన కారణంగా ఈయన క్రైస్తవునిగా మారిపోయారు

**( మిగిలినభాగం తరువాతి పేజీలో... )**



**బలహీనమైనందునను నిష్ప్రయోజనమైనందునను అది నివారణ చేయబడియున్నది "**

( అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, 7 : 18 )

అలాగే అదే పత్రిక యొక్క 8 వ అధ్యాయపు 7 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

**" ఏలయనగా ఆ మొదటి నిబంధన లోపము లేనిదైతే రెండవ దానికి అవకాశముండనేరదు"**

( అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, 8 : 7 )

అలాగే అదే పత్రిక యొక్క 8 వ అధ్యాయపు 13 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

**" ఆయన క్రొత్తనిబంధన అని చెప్పుట చేత మొదటిది పాతదిగా చేసియున్నాడు. ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నది "**

( అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, 8 : 13 )

అలాగే అదే పత్రిక యొక్క 10 వ అధ్యాయపు 9 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

### అథః సూచికలు

**( 233 వ అథఃసూచిక తరువాయి భాగం )**

మరియు క్రైస్తవులకు చెందిన గొప్ప ప్రచారకునిగా రూపొందారు. ( ఈ సంఘటనలు బైబిల్ క్రొత్తనిబంధనగ్రంథంలోని ' అపొస్తలుల కార్యములు' యొక్క 8 వ మరియు 9 వ అధ్యాయాలలో పరిశీలించవచ్చు. ) ఉత్తర అరేబియా ద్వీపంలో మరియు ఆసియా మైనర్ కు చెందిన వివిధ నగరాలు, మఖ్దూనియహ్ మొదలయినవి ఈయన యొక్క ప్రధాన ప్రచార కేంద్రాలుగా ఉండేవి. ఈయన బైతుల్ ముఖద్దిస్ లో రెండు పర్యాయాలు బంధించబడ్డారు. ఆ తర్వాత ఈయన రోమా కు తీసుకెళ్ళబడి క్రీ.శ. 67 లో హతమార్చబడ్డారు. వివరాల కొరకు పాఠకులచే చదవబడుతున్న ఈ పీఠిక యొక్క 2 వ అధ్యాయాన్ని అధ్యయనం చేయగలరు.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

" ఆ రెండవదానిని స్థిరపరచుటకు మొదటి దానిని కొట్టివేయుచున్నాడు. "

( అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, 10 : 9 )

చూడండి! పౌలు తౌరాతు గ్రంథం అసత్యమైనదని మరియు రద్దుపరచబడినదని, కేవలం వ్యర్థమయినదని మరియు బలహీనమయినదని, దేనినీ సంపూర్ణం కావించజాలనిదిగా ఉండినదని, దోషపూరితంగా ఉన్నదని పేర్కొన్నారు మరియు దానిని నశ్వరమైన మరియు తుచ్ఛమయినదిగా పరిగణించారు.

ఇంకాచెప్పాలంటే ఈ పాస్టర్ గారి వాక్కు ప్రకారం (అల్లాహ్ క్షమించుగాక) స్వయంగా అల్లాహ్ ఈ తుచ్ఛమయిన, లోపభూయిష్టమైన భావనకు లోనయ్యాడు. ఎందుకంటే ఆయన యెహెజ్కేలు [234] నోట ఈ క్రింది మాటలు పలికించియున్నాడు:

**" వారిని విస్మయము నొందింపవలెనని అనుకూలము కాని కట్టడలను తాము బ్రదుకుటకు ప్రయోజనకరములు కాని విధులను వారికిచ్చితిని "**

( యెహెజ్కేలు, 20 : 25 )

మాకు ఈ పరిశోధకుని న్యాయం పట్ల ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. ఎందుకంటే ముస్లింల మతానికి కాకుండా స్వయంగా తన మతానికి వర్తించే నిందను ఆయన ముస్లింలపై మోపుతాడు.

అధః సూచికలు

**234**. బోజీ కుమారుడయిన యెహెజ్కేలు ( హజ్ఖియాల్ (అ) ) గొప్ప దైవప్రవక్తలలో ఒకరు. ఆయన పేరు చరిత్రకు సంబంధించి సామాన్య గ్రంథాలలో ' హజ్ఖీల్ (అ)' అని పేర్కొనబడియుంటుంది. అరబీ బైబిల్ లో ' హజ్ఖియాల్ ' అని, ఉర్దూ అనువాద ప్రతిలో ' హజ్ఖీ ఏల్ ' అని పేర్కొనబడియుంటుంది. యాకోబు కుమారుడయిన లావీ ( Levi ) (అ) సంతతికి చెందినవారు. క్రీస్తుపూర్వం 586 లో నెబుకద్నెజరు ( Nabuchodonesor ) యెరూషలేము మీద దాడి చేసినప్పుడు ఈయన పట్టణవాసులతో కలిసి అతడిని తీవ్రస్థాయిలో ఎదుర్కొన్నారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న బైబిల్ పాతనిబంధన సంకలన గ్రంథంలో ' యెహెజ్కేలు ' అనే పేరుతో ఒక పుస్తకం ఈయన వైపుకు ఆపాదించబడియున్నది.



## నాల్గవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' యొక్క మొదటి అధ్యాయపు 26 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

" ఈ వాక్యాలు బైబిల్ మరియు క్రొత్తనిబంధనకు చెందిన పుస్తకాల ఆదశాలు ప్రపంచమున్నంతవరకు స్థిరంగా నిలచియుండాలని కోరతాయి "

వాస్తవానికి ఈ విషయాలు ఎందుకు ఖచ్చితమైన రీతిలో తప్పంటే ఒకవేళ వాక్యాలు... రెండింటి ఆదేశాలు నిత్యం నిలచియుంటాయని కోరే పక్షంలో పాస్టర్లందరూ హతమార్చబడడం తప్పనిసరి అవుతుంది. ఎందుకంటే వారు శనివారాన్ని గౌరవించరు. తౌరాతులోని ఆదేశం ప్రకారం శనివారాన్ని గౌరవించని వ్యక్తి తప్పనిసరిగా హతమార్చబడాలి. అంతేగాకుండా పాస్టర్ గారు అదే అధ్యాయపు 19 వ పేజీలో ఈ క్రిందివిధంగా అంగీకరించారు:

" తౌరాతు యొక్క బాహిర ఆదేశాలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఆవిర్భావం తర్వాత పూర్తయిపోయాయి. వాటిని ఇక పాటించనవసరం లేని రీతిలో అవి రద్దుపరచబడ్డాయి "

అనగా బాహిర ఆదేశాలు పాస్టర్ గారి అంగీకారం ప్రకారం ప్రళయదినం వరకు నిలిచియుండేవి కావన్నమాట. ఇక ఇప్పుడు చెప్పండి. ఈ అర్థం రీత్యా ఈ ఆదేశాల పరిపూర్తి మరియు రద్దుపరచడం అనే విషయానికి మరియు మా యొక్క పారిభాషిక అర్థానికి చెందిన 'రద్దుపరచబడడం' అనే విషయానికి మధ్య ఏమి వ్యత్యాసం మిగిలియుంటుంది?

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తన శిష్యులను సాగనంపుతూ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు [235]:

**" మీరు అన్యజనుల దారిలోనికి వెళ్ళకుడి, సమరయుల యే పట్టణములోనైనను ప్రవేశింపకుడి గాని ఇశ్రాయేలు వంశములోని నశించిన గొఱ్ఱెల యొద్దకే వెళ్ళుడి "**

అధః సూచికలు

**235**. మత్తయి సువార్త, 10 : 6, 7

అనగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తన శిష్యులను అన్యజనులు మరియు సమరేయులకు ధర్మం వైపుకు పిలుపునివ్వరాదని ఆంక్ష విధించారు. ఆయన తన సందేశాన్ని కేవలం ఇశ్రాయేలు వంశం వరకు మాత్రమే పరిమితం మరియు ప్రత్యేకం గావించారు. ఆ తర్వాత ఆయన ఆకాశం పైకి దివ్యారోహణ గావిస్తున్న సమయంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు [236] :

**" మరియు మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. "**

ఇక్కడ సమస్త ప్రపంచానికీ పిలుపునివ్వవలసిందిగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆదేశిస్తున్నారు. అలాగే ఆయన తన సందేశం సర్వసామాన్యమైనదిగా పేర్కొంటున్నారు. దీనికి భావమేమిటంటే ఆయన తన పూర్వపు ఆదేశాన్ని రద్దుగావిస్తున్నారు. అలాగే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు పరస్పర సలహాసంప్రదింపులు జరిపి తౌరాతు గ్రంథంలో చెప్పబడియున్న ఆచరణాత్మక ఆదేశాలన్నింటినీ, నాలుగు ఆదేశాలను తప్ప, రద్దుగావించివేశారు.

(1) విగ్రహాలకు బలి ఇవ్వడానికి సంబంధించిన నిషేధం. (2) రక్తం యొక్క నిషేధం. (3) గొంతు పిసికి చంపబడిన జంతువుకు సంబంధించిన నిషేధం. (4) జారత్వానికి (వ్యభిచారం) సంబంధించిన నిషేధం. ఈ విషయానికి సంబంధించి అన్ని చర్చిల పేర ఉపదేశపూర్వక లేఖలు జారీ చేయబడ్డాయి. ఈ విషయానికి సంబంధించిన వివరణ ' అపొస్తలుల కార్యములు' యొక్క 15 వ అధ్యాయంలో పొందుపరచబడియున్నది. [237]

ఆ తర్వాత పౌలు ఈ నాలుగు మినహాయించబడిన ఆదేశాలలో మొదటి మూడు ఆదేశాలను సర్వసామాన్య ఆదేశపూర్వకంగా ధార్మిక ప్రకటన ద్వారా ( ఇది ఆయన రోమీయులకు

అథః సూచికలు

**236**. మార్కు సువార్త, 16 : 15

**237**. **" విగ్రహములకు అర్పించిన వాటిని, రక్తమును, గొంతు పిసికి చంపినదానిని, జారత్వమును విసర్జింపవలెను. ఈ అవశ్యమైన వాటికంటె ఎక్కువైన యే భారమును మీ మీద మోపకూడదని, పరిశుద్ధాత్మకును మాకును తోచెను. వీటికి దూరముగా ఉండుటకు జాగ్రత్తపడితిరా అది మీకు మేలు. మీకు క్షేమము కలుగును గాక. "**

( అపొస్తలుల కార్యములు, 15 : 28, 29 )



వ్రాసిన పత్రిక యొక్క 14 వ అధ్యాయపు 14 వ వాక్యంలో మరియు తీతుకు వ్రాసిన పత్రిక యొక్క 1 వ అధ్యాయపు 15 వ వాక్యంలో పేర్కొనబడియున్నది. [238] ) రద్దుచేసివేశారు. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు (అపొస్తలులు) తౌరాతు ఆజ్ఞలను రద్దుచేస్తే పౌలు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల ఆదేశాలను రద్దుపరచివేశారు. కనుక మా ప్రకటన ద్వారా నిరూపితమయిన విషయమేమిటంటే ఏవిధంగానయితే 'రద్దుపరచబడడం' అనేది తౌరాతు గ్రంథ ఆదేశాల విషయంలో సంభవించిందో అదేవిధంగా ఇంజీల్ (సువార్త, అనగా బైబిల్) యొక్క ఆదేశాల విషయంలోనూ సంభవించింది. కనుక ఈ రెండింటికి చెందిన రద్దుపరచబడిన ఆదేశాలు ప్రళయదినం వరకు నిలిచియుండేవి కావని నిరూపితమయింది. ఈ విషయాలకు సంబంధించిన వివరాలు ఇన్షా అల్లాహ్ పాఠకులకు వారిచే చదవబడుతున్న ఈ పీఠిక యొక్క 3 వ అధ్యాయంలో లభ్యమవుతాయి.

పైన పేర్కొనబడిన పాస్టర్ ఏయే వాక్యాల ద్వారానయితే తన వాదాన్ని నిరూపించేందుకు ప్రయత్నించారో అవి నాలుగు ఉన్నాయి. వాటిని పైన పేర్కొనబడిన ప్రకరణం యొక్క 26 వ మరియు 27 వ పేజీలలో ఉల్లేఖించడం జరిగింది.

అథః సూచికలు

**238**. **" సహజముగా ఏదియు నిషిద్ధము కాదని నేను ప్రభువైన యేసునందు ఎరిగి రూఢిగా నమ్ముచున్నాను. అయితే ఏదైనను నిషిద్ధమని యెంచుకొనువానికి అది నిషిద్ధమే. "**

( అపొస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక, 14 : 14 )

**" పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు; "**

( అపొస్తలుడైన పౌలు తీతుకు వ్రాసిన పత్రిక, 1 : 15 )

ఈ ధార్మిక ప్రకటనల ద్వారా మొదటి మూడు విషయాలు రద్దుపరచబడతాయి. ఎందుకంటే ఇక్కడ ఆహారపానీయాల ప్రస్తావన ఉంది. వీటిద్వారా వ్యభిచారం యొక్క నిషేధం రద్దుపరచబడజాలదు. అందుకే రచయిత (ర) ఈ విధంగా పేర్కొన్నారు: " నాలుగు మినహాయించబడిన ఆదేశాలలో నుంచి మొదటి మూడు ఆదేశాలు.... చివరివరకు "

( 1 ) లూకా సువార్త యొక్క 21 వ అధ్యాయపు 33 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది :

**" ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలేమాత్రమును గతింపవు "**

( 2 ) మత్తయి సువార్త యొక్క 5 వ అధ్యాయపు 18 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది :

**" ఆకాశమును భూమియును గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను"**

( 3 ) పేతురు[239] వ్రాసిన మొదటి పత్రిక యొక్క మొదటి అధ్యాయపు 23 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది :

**" మీరు క్షయబీజము నుండి కాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారు "**

( 4 ) 'యెషయా గ్రంథము' యొక్క 4 వ అధ్యాయపు 8 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది :

**అథః సూచికలు**

**239**. పేతురు ( Peter ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులలో విశిష్టమయిన స్థాయిని కలిగినట్టివారు. ఆయన అసలు పేరు సమ్ఆన్. ఆయన చేపలను వేటాడి జీవనోపాధిని పొందేవారు. ఆయన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను విశ్వసించినప్పుడు ఆయన యొక్క ధర్మప్రచార కార్యకలాపాలను చూసి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆయనకు ' పేతురు' అని పేరు పెట్టారు. దీనికి అర్థం ' బండరాయి '. ప్రారంభంలో ఈయన అంతియొకయ లో ఉన్నారు. ఆ తర్వాత ఆయనను రోమాకు తీసుకెళ్ళడం జరిగింది. అక్కడే ఆయన మరణశిక్షకు గురయ్యారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న బైబిల్ క్రొత్తనిబంధన సంకలనంలో ఆయన వ్రాసిన రెండు పత్రికలు చేర్చబడియున్నాయి. ఈయన సుమారు క్రీస్తుపూర్వం 10 వ సంవత్సరంలో జన్మించారు మరియు క్రీ.శ. 67 లో మరణించారు.



**" గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును"**

క్రైస్తవులు పైన పేర్కొనబడిన రెండవ మరియు నాల్గవ వాక్యం ద్వారా తౌరాతు గ్రంథానికి చెందిన ఏ ఆదేశమూ రద్దుపరచబడజాలదని వాదించడం ఎంతమాత్రమూ సరియైనది కాజాలదు. ఎందుకంటే దానికి చెందిన అన్ని ఆచరణాత్మక ఆదేశాలూ క్రైస్తవ ధర్మశాస్త్రంలో రద్దుపరచబడ్డాయి. అదేవిధంగా పైన పేర్కొనబడిన ఒకటవ మరియు మూడవ వాక్యం ద్వారా బైబిల్ లోని ఏ ఆదేశమూ రద్దుపరచబడలేదని వాదించడమూ ఎంతమాత్రమూ సరియైనది కాజాలదు. ఎందుకంటే బైబిల్ కు చెందిన ఆదేశాలు సైతం రద్దుపరచబడడానికి సంబంధించి ఋజువులు ఉన్నాయి.

పాఠకులకు ఇప్పటికే ఈ విషయం గురించి బోధపడినది. ఇన్షా అల్లాహ్ 3 వ అధ్యాయం ద్వారా మరింత వివరణతో వారు ఈ విషయాన్ని తెలుసుకోగలుగుతారు. నిజమైన విషయమేమిటంటే మొదటి వాక్యంలో ' నా మాటలు ' అని పేర్కొనబడినది. ఇందులో అనుసంధానిత విషయం కాలం[240]. దీనికి భావం సంభవించబోయే సంఘటనలకు సంబంధించి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] పలికిన భవిష్యవాణులు. వ్యాఖ్యాత అయిన డీ. ఐలీ మరియు రిచర్డ్‌మెంట్ పాస్టర్ పారిస్ మరియు డీన్‌స్టెన్ లు స్వీకరించిన వ్యాఖ్యానం ప్రకారం అర్థాన్ని గైకొన్నారు. ఈ విషయం ఈ అధ్యాయంలో త్వరలోనే మీకు విదితమయిపోతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ సంబంధమనేది ఏవిధంగానూ నిమగ్నత కొరకు కాదు, అనగా ' నా ప్రతి మాటా ప్రళయదినం వరకు మిగిలియుంటుంది, అది ఆదేశమయినా లేక మరేదయినా. అలాగే నా ప్రతి ఆదేశమూ రద్దుపరచబడజాలదు. లేకుంటే ఆదేశాలు రద్దుపరచబడడం రీత్యా వారి సువార్త అసత్యమైనదిగా పరిగణించబడడం తప్పనిసరి అవుతుంది. ' అనే అర్థాన్ని గ్రహించగలిగేందుకు.

అంతేగాకుండా పరిశీలించదగిన మరికొన్ని విషయాలేమిటంటే పైన పేర్కొనబడిన రెండవ వాక్యంలో తప్పిపోకుండా ఉండడమనేది విశేషతను వెల్లడిస్తుంది. పేర్కొనబడిన పాస్టర్ గారి అభిప్రాయం ప్రకారం తౌరాతు గ్రంథ ఆదేశాల పరిపూర్తి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ధర్మశాస్త్రంతో సంభవించింది. దాని తర్వాత ఇక అవి తప్పిపోయేందుకు మరేదీ అడ్డంకి కాలేదు.

**అథః సూచికలు**

**240**. అనగా దీనికి భావం తనకు చెందిన ప్రతి మాటా కాదు, కేవలం కొన్ని ప్రత్యేకమైన మాటలేనని అర్థం చేసుకోవాలి.

అలాగే నాల్గవ వాక్యంలో 'నిత్యము' అనే పదం ప్రక్షిప్తానికి గురయినట్టిది మరియు చేర్చబడినట్టిది. ఇది ఏ ప్రాచీన ప్రతిలోనూ మరియు సరియైన ప్రతిలోనూ లేదు. అందుకే దానికి రెండువైపులా కుండలీకరణాలు ( నిత్యము ) అని వ్రాయబడియున్నాయి. క్రీ.శ. 1860 లో బీరూత్ నుంచి ప్రచురించబడిన అరబీ ప్రతి మరియు దానిని ప్రచురింపజేసినవారు మరియు పరిష్కరించినవారు ముందుమాటలో వ్రాసిన నోట్ లో ఈ విధంగా పేర్కొన్నారు: " ఈ రెండు నెలవంక చిహ్నాలు (కుండలీకరణాలు, అనగా బ్రాకెట్లు) వాటి మధ్య వ్రాయబడిన పదాలు ప్రాచీన మరియు సరియైన ప్రతులలో లేవనే విషయానికి ఆధారంగా నిలుస్తున్నాయి "

ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుడయిన పేతురు యొక్క పదాలు **" శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారు"** యెషయా గ్రంథంలోని పదాల వలె ఉన్నాయి. ఆయన ఈ విధంగా పేర్కొన్నారు: **" మన దేవుని వాక్యము నిత్యము నిలుచును"** కనుక ఏవిధంగానయితే యెషయా గారి వాక్కు తౌరాతు గ్రంథంలోని ఆదేశాలు రద్దుపరచబడలేదనే విషయాన్ని నిరూపించే విషయంలో ప్రయోజనదాయకం కాజాలదో అదేవిధంగా పేతురు యొక్క వాక్కు సైతం బైబిల్ లోని ఆదేశాలు రద్దుపరచబడలేదనే విషయాన్ని నిరూపించే విషయంలో ప్రయోజనదాయకం కాజాలదు. యెషయా (అ) యొక్క వాక్కు విషయంలో ఏ ప్రత్యేక వివరణ అయితే అందజేయబడడం సాధ్యమవుతుందో సరిగ్గా అదే వివరణ పేతురు యొక్క వాక్కు విషయంలోనూ సాధ్యమవుతుంది.

సారాంశమేమిటంటే పైన పేర్కొనబడిన నాలుగు వాక్యాలను ముస్లింలకు ప్రతిగా వారికి చెందిన రద్దుపరచబడడానికి సంబంధించిన ప్రత్యేక పారిభాషిక అర్థం అసత్యమయినదని నిరూపించేందుకై ఆధారాలుగా పేర్కొనబడజాలవు. కనుక పాస్టర్ గారు నాకు మరియు ఆయనకు మధ్య జరిగిన సంవాదంలో ఈ వాక్యాల ద్వారా తన వాదాన్ని నిరూపించే ప్రయత్నంలో ఎన్నో భ్రమింపజేసే మాటలు పలికారు. ఎవరయితే ఢిల్లీ మరియు ఆగ్రా ల నుంచి పలుమార్లు ప్రచురించబడిన ఆ సంవాదానికి సంబంధించిన నివేదిక గ్రంథాన్ని అధ్యయనం చేసినవారికి ఆ మాటలకు సంబంధించిన అవగాహన ఎంతో ఉన్నది.

## ఐదవ వాక్కు

పాస్టర్ గారు ఖుర్ఆన్ విషయంలో షీయ అస్నా అషరియహ్ యొక్క విధానాన్ని వివరిస్తూ ఫానీ యొక్క వ్యాఖ్యను ఆయన యొక్క 'దబిస్తాన్' నుంచి తన 'మీజానుల్ హఖ్' గ్రంథంలోని



ఒకటవ అధ్యాయం, 3 వ ప్రకరణం యొక్క 29 వ పేజీలో ఉల్లేఖించారు. కానీ ఆయన పదాలను వక్రీకరించి మార్చివేశారు. ఎందుకంటే ఆయన పేర్కొన్న విషయం క్రిందివిధంగా ఉంది:

" వారిలో కొంతమంది ఉస్మాన్ (రజి) ఖుర్ఆన్‌ను కాల్చివేశారని పేర్కొంటారు. " కానీ పేర్కొనబడిన పాస్టర్ గారు దీనిని " వారు ఇలా పేర్కొంటారు" అని ఉల్లేఖించారు. అనగా " వారిలో కొంతమంది" అనే పదాన్ని తొలగించివేశారు మరియు ' మయ్ ' [241] అనే పదాన్ని చేర్చారు, తద్వారా ఈ వాక్కు షియా వర్గీయులందరికీ వర్తించాలని ఆశించారు.

అదేవిధంగా పేర్కొనబడిన పాస్టర్ గారు ఇస్తిఫ్సార్ యొక్క 'హల్లుల్ ఇష్కాల్ ' లోని 103 వ పేజీలో ఈ క్రిందివిధంగా ఉల్లేఖించారు:

" పదవిజ్ఞానం, వాక్యవిజ్ఞానం, అర్థతాత్పర్యములు మరియు సమస్త విద్యలకు చెందిన నియమాలు మరియు సూత్రాలు ఇస్లామీయ యుగానికి ముందు ఏ యూదుని వద్ద లేదా క్రైస్తవుని వద్ద గోచరించవు"

వాస్తవానికి ఇస్తిఫ్సార్ యొక్క వాక్యంలో ' సమస్త విద్యలు' అనే పదం లేదు. దానికి బదులుగా ' శబ్దకోశానికి చెందిన ప్రత్యేక అంశాలు' అనే పదం ఉన్నది. ఇస్తిఫ్సార్ యొక్క రచయిత అర్థమేమిటంటే ఏయే విద్యలయితే తౌరాతు మరియు ఇంజీల్ యొక్క మూలభాషతో సంబంధాన్ని కలిగియున్నాయో అవి ఇస్లామీయ యుగానికి ముందు ఏ యూదుని వద్ద లేదా క్రైస్తవుని వద్ద లేవు. అయితే పాస్టర్ గారు ' శబ్దకోశానికి చెందిన ప్రత్యేక అంశాలు' అనే పదాన్ని 'సమస్త విద్యలు' అనే పదంగా మార్చివేసి మరల దాని పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.

కేథొలిక్ వర్గానికి చెందినవారు ఈ విధంగా పేర్కొంటారు: " ఇటువంటి విషయాలలో ప్రక్షిప్తానికి పాల్పడడం మరియు మార్చివేయడమనేది ప్రొటెస్టెంట్ వర్గీయుల నైజంగా మారిపోయింది. వార్డ్ కేథొలిక్ తన పుస్తకంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ఒక నివేదిక మహారాజు జేమ్స్ - 1 వద్ద ఈ విధంగా సమర్పించబడింది: ' ఏ కీర్తనలయితే మా 'సలాత్' ( ప్రార్థనల పుస్తకం ) అనే పుస్తకంలో

---

**అథః సూచికలు**

**241**. ఫార్సీ భాషలో ' మయ్' అనే పదం శాశ్వత అలవాటును సూచిస్తుంది.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

చేరియున్నాయో అవి ఒక అంచనా ప్రకారం రెండు వందల చోట్ల హెచ్చుతగ్గులు మరియు మార్పులూచేర్పుల రీత్యా హిబ్రూ ప్రతికి విరుద్ధంగా ఉన్నాయి. "

థామస్ ఇంగ్లిస్ కేథొలిక్ తన క్రీ.శ. 1851 లో ఉర్దూ భాషలో ప్రచురించబడిన 'ఆమిరతుల్ సదఖ్' అనే పుస్తకంలోని 176 వ మరియు 177 వ పేజీలలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఒకవేళ మీరు కేవలం 'అస్సలవాత్' ( ప్రార్థనల పుస్తకం ) లో ఉన్న పదునాల్గవ కీర్తనను, దేని విషయంలోనయితే ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితుల సమ్మతి ప్రమాణపూర్వకంగా వ్యక్తమవుతుందో, చూసినట్లయితే, ఆ తర్వాత ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితులకు చెందిన పరిశుద్ధ గ్రంథంలో పేర్కొనబడిన అదే కీర్తనను అధ్యయనం చేసినట్లయితే 'ప్రార్థనల పుస్తకం'లో నాలుగు వాక్యాలు పరిశుద్ధ గ్రంథంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. ఒకవేళ ఆ నాలుగు వాక్యాలు దేవుని వాక్యాలే అయిన పక్షంలో వాటిని విడచిపెట్టడానికి గల కారణమేమిటి? ఒకవేళ అవి దేవుని వాక్యాలు కాని పక్షంలో 'ప్రార్థనల పుస్తకం' లో అవి నిజమైనవి కావనే విషయం ఎందుకు పేర్కొనబడలేదు? స్పష్టమైన మరియు సత్యమయిన విషయమేమిటంటే ప్రొటెస్టెంట్ వర్గీయులు దేవుని వాక్కు విషయంలో ప్రక్షిప్తానికి పాల్పడ్డారు. అలాగే రాబోయే సంఘటనలకు సంబంధించిన ఈ భవిష్యద్వాణి విషయంలో తగ్గింపు జరిగింది లేదా హెచ్చింపు సంభవించింది. "

విస్పష్టమైన విషయమేమిటంటే ఫానీ పేర్కొన్న విషయం నుంచి కేవలం ' వారిలో కొంతమంది' అనే పదాన్ని తొలగించడమనేది కీర్తన నుంచి మొత్తం నాలుగు వాక్యాలను తొలగించివేయడంతో పోలిస్తే ఎంతో చిన్నదయిన, మామూలు విషయం. అదేవిధంగా కీర్తనల గ్రంథంలో రెండు వందల చోట్ల ప్రక్షిప్తానికి పాల్పడడంతో పోలిస్తే ' శబ్దకోశానికి చెందిన ప్రత్యేక అంశాలు' అనే పదాన్ని మార్చివేయడమనేది ఎంతో సులభమయిన మరియు చిన్న విషయం.

## ఆరవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథంలో మొదటి అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో 54 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది :

" దైవప్రవక్త విషయంలో మా విశ్వాసమేమిటంటే దైవప్రవక్తలు మరియు వారి శిష్యుల ద్వారా అన్ని కార్యాల విషయంలో పొరపాటు లేదా తప్పు దొర్లేందుకు అవకాశముంది గానీ ధర్మప్రచారం మరియు రచన అనే విషయాలలో వారు పాపరహితులు "



కానీ ఈ విషయం కూడా తప్పే. ఈ విషయం మొదటి అధ్యాయం యొక్క మూడవ ప్రకరణంలో పాఠకులకు విదితమవుతుంది. బైబిల్ పాతనిబంధన గ్రంథంలో ' రాజులు మొదటి గ్రంథము' యొక్క 13 వ అధ్యాయంలో దేవుని ఆదేశం తీసుకొని యూదా [242] నుంచి యొరబాము[243] వద్దకు వచ్చిన దైవప్రవక్తకు సంబంధించిన వృత్తాంతం పేర్కొనబడియున్నది. యొరబాము యొక్క బలిపీఠాన్ని దైవప్రవక్త హజ్రత్ దావూద్ (అ) (దావీదు) సంతతిలో నుంచి యోసీయా రాజు పడగొట్టినట్లుగా ఆయన తెలుసుకున్నప్పుడు యూదాకు తిరిగి వెళ్ళిపోయారు. అందులో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

**" బేతేలులో ప్రవక్తయగు ఒక ముసలివాడు కాపురముండెను. ఇతని కుమారులలో ఒకడు వచ్చి బేతేలులో దైవజనుడు ఆ దినమున చేసిన క్రియలన్నిటినీ, అతడు రాజుతో పలికిన మాటలన్నిటిని తమ తండ్రితో తెలియజెప్పగా వారి తండ్రి - అతడు ఏ మార్గమున వెళ్ళిపోయెనని వారినడిగెను; అంతట అతని కుమారులు యూదా దేశములో నుండి వచ్చిన దైవజనుడు ఏ మార్గమున వెళ్ళిపోయినది తెలిపిరి. పిమ్మట అతడు తన కుమారులను పిలిచి - నా కొరకు గాడిదకు గంత**

**అథః సూచికలు**

**242**. యూదా ( Judah ) మృతసముద్రం మరియు మధ్యధరా సముద్రాలకు నడుమ ఉన్న ఒక రాజ్యం పేరు. అందులో రజీత్ బిన్ సులైమాన్ (అ) దాదాపు క్రీ.పూ. 930 లో తన సామ్రాజ్యాన్ని స్థాపించారు. దాని రాజధాని యెరూషలేము.

**243**. యొరబాము ( Jeroboam ) ప్రారంభంలో దైవప్రవక్త హజ్రత్ సులైమాన్ (అ) (సొలొమోను) యొక్క సేవకుడు. అయితే ఇతడు తర్వాత ఆయన పట్ల విద్రోహానికి పాల్పడ్డాడు. ఆయన పరమపదించిన తర్వాత ఆయన కుమారుడయిన రజీము సింహాసనాన్ని అధిష్టించినప్పుడు అతడు ఎంతోమంది ఇశ్రాయేలీయులను తనతో కలుపుకొని ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నాడు. అలాగే అందులో ఒక బలిపీఠాన్ని నిర్మించాడు. రజీము మరియు యొరబాము ల మధ్య నిత్యం యుద్ధాలు కొనసాగుతూ ఉండేవి. ఇతడు 22 సంవత్సరాల వయసులో ఇశ్రాయేలీయులను పరిపాలించాడు. ఇతడికి సంబంధించిన విపులమయిన స్థితిగతులను 'రాజులు మొదటి గ్రంథము' యొక్క 11 వ అధ్యాయం నుంచి 14 వ అధ్యాయంలో మరియు 'దినవృత్తాంతములు గ్రంథం' యొక్క 12 వ మరియు 13 వ అధ్యాయంలో పరిశీలించవచ్చు.

కట్టుడని చెప్పగా వారు అతని కొరకు గాడిదకు గంత కట్టిరి. అతడు దానిమీద ఎక్కి దైవజనుని కనుగొనవలెనని పోయి మస్తకి వృక్షము క్రింద అతడు కూర్చుండగా చూచి - యూదాదేశములో నుండి వచ్చిన దైవజనుడవు నీవేనా? అని అడుగగా అతడు - నేనే అనెను. అప్పుడు అతడు - నా యింటికి వచ్చి భోజనము చేయుమనగా అతడు - నేను నీతో కూడ మరలి రాజాలను, నీ యింట ప్రవేశింపను, మరియు నీతో కలిసి ఈ స్థలమందు అన్నపానములు పుచ్చుకొనను - నీవు వచ్చిన మార్గమున పోవుటకు తిరుగవద్దనియు యెహోవా వాక్కు చేత నాకు సెలవాయెనని చెప్పెను. అందుకతడు - నేనును నీవంటి ప్రవక్తనే; మరియు దేవదూత యొకడు - యెహోవా చేత సెలవు పొంది అన్నపానములు పుచ్చుకొనుటకై అతని నీ యింటికి తోడుకొని రమ్మని నాతో చెప్పెనని అతనితో అబద్ధమాడగా అతడు తిరిగి అతనితో కూడ మరలిపోయి అతని యింట అన్నపానములు పుచ్చుకొనెను. వారు భోజనము చేయుచుండగా అతనిని వెనుకకు తోడుకొని వచ్చిన ఆ ప్రవక్తకు యెహోవా వాక్కు ప్రత్యక్షమాయెను. అంతట అతడు యూదా దేశములో నుండి వచ్చిన దైవజనుని పిలిచి - యెహోవా ఈలాగున ఆజ్ఞ ఇచ్చుచున్నాడు - నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించినదానిని గైకొనక ఆయన సెలవిచ్చిన నోటిమాట మీద తిరుగబడి నీవు వెనుకకు వచ్చి, నీవు అచ్చట అన్న పానములు పుచ్చుకొనవలదని ఆయన సెలవిచ్చిన స్థలమున భోజనము చేసియున్నావు గనుక, నీ కళేబరము నీ పితరుల సమాధి లోనికి రాకపోవునని యెలుగెత్తి చెప్పెను. అంతట వారు అన్నపానములు పుచ్చుకొనిన తరువాత అచ్చటి ప్రవక్త తాను వెనుకకు తోడుకొని వచ్చిన ఆ ప్రవక్తకు గాడిద మీద గంత కట్టించెను. అతడు బయలుదేరి మార్గమున పోవుచుండగా ఒక సింహము అతనికి ఎదురుపడి అతని చంపెను. అతడి కళేబరము మార్గమందు పడియుండగా గాడిద దాని దగ్గర నిలిచియుండెను, సింహమును శవము దగ్గర నిలిచియుండెను. కొందరు మనుష్యులు ఆ చోటికి వచ్చి శవము మార్గమందు పడియుండుటయు, సింహము శవము దగ్గర నిలిచియుండుటయు చూచి, ఆ ముసలి ప్రవక్త కాపురమున్న పట్టణమునకు వచ్చి ఆ వర్తమానము తెలియజేసిరి. మార్గములో నుండి అతని తోడుకొని వచ్చిన ఆ ప్రవక్త ఆ వర్తమానము వినినప్పుడు - యెహోవా మాటను ఆలకింపక తిరుగబడిన దైవజనుడు ఇతడే ; యెహోవా సింహమునకు అతని అప్పగించియున్నాడు; యెహోవా సెలవిచ్చిన ప్రకారము అది అతని చీల్చి చంపెను అని పలికి తన కుమారులను పిలిచి - గాడిదకు నా కొరకు



గంత కట్టుడని చెప్పెను. వారు అతని కొరకు గంత కట్టినప్పుడు అతడు పోయి అతని శవము మార్గమందు పడియుండుటయు, గాడిదయు సింహమును శవము దగ్గర నిలిచియుండుటయు, సింహము గాడిదను చీల్చివేయక శవమును తినకయుండుటయు చూచి దైవజనుని శవము ఎత్తి గాడిద మీద వేసికొని తిరిగి వచ్చెను. ఈ ప్రకారము ఆ ముసలి ప్రవక్త అంగలార్చుటకును సమాధిలో శవమును పెట్టుటకును పట్టణమునకు వచ్చెను."

( బైబిల్ పాతనిబంధన గ్రంథము, రాజులు మొదటి గ్రంథము, 13 : 11 వ వాక్యం నుంచి 29 వ వాక్యం వరకు )

పైన పేర్కొనబడిన వాక్యాలలో ముసలి ప్రవక్త కొరకు ఐదు చోట్ల 'ప్రవక్త' అనే పదం ఉపయోగించబడినది. అలాగే 18 వ వాక్యంలో ఆయన తరఫు నుంచి నిజమైన దైవదౌత్యానికి సంబంధించిన ప్రకటన ఉల్లేఖించబడింది. అలాగే 20 వ వాక్యంలో ఆయన దైవదౌత్యానికి సంబంధించిన ధృవీకరణ సైతం నిరూపితమయింది. ఇప్పుడు ఆ విధంగా దైవదౌత్యం విషయంలో ధృవీకరించబడిన ఆ ముసలి ప్రకవ్త దేవుని పై సైతం అపనింద మోపాడు మరియు ధర్మప్రచారం సందర్భంగా అబద్ధమాడాడా కూడా. అలాగే ఒక దైవజనుడిని మోసపుచ్చాడు. అలాగే అతడిని దేవుని ఆగ్రహానికి గురిచేశాడు. ఈ వృత్తాంతం ద్వారా ప్రవక్తలు ధర్మప్రచారం విషయంలో సైతం పాపరహితులు కారనే విషయం నిరూపితమయింది.

అయితే ఎవరయినా ఈ అంశానికి సంబంధించిన మరొక సునిశిత విషయాన్ని ఈ విధంగా పేర్కొనగలరు: " ప్రవక్తలు దేవునిపై అపనింద మోపడం మరియు ధర్మప్రచారం సందర్భంగా అబద్ధమాడడం అనేవి ఉద్దేశ్యపూర్వకంగానే జరుగుతాయి తప్ప పొరపాటున జరగవు'' అయితే పాస్టర్ గారు చెప్పేది పొరపాటున జరిగేవాటికి సంబంధించినట్టిది.

సమాధానంగా మేము విజ్ఞప్తి చేసేదేమిటంటే పేర్కొనబడిన పాస్టర్ గారు పేర్కొన్న విషయానికి సంబంధించిన వివరణ విషయానికొస్తే ఆయన వివరణ ఆయన పేర్కొన్న విషయానికి అనుగుణంగానే ఉన్నదనే విషయంలో ఎట్టి సందేహమూ లేదు. కానీ అందులో పొరపాటు కంటే కూడా ఎక్కువగా ఒక తీవ్రస్థాయి చెడుగు తప్పనిసరి అవుతుంది. అంతేగాకుండా అది యదార్థ విరుద్ధం కూడా. ఈ విషయం అతిత్వరలోనే మీకు తెలిసిపోతుంది. ఆ తర్వాత పాస్టర్ గారు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఒకవేళ ఏ వ్యక్తికయినా వారి రచనలలో ఎక్కడయినా ఏదయినా వైరుధ్యం లేదా

బుద్ధిపరంగా అసాధ్యమయిన విషయం గోచరించిన పక్షంలో అది అతడి బుద్ధిరాహిత్యానికి తార్కాణమవుతుంది.

మేము పేర్కొనేదేమిటంటే ఇది కేవలం తప్పు మాత్రమే కాదు, మోసకారితనం మరియు యూదు పండితుల వివరణలకు విరుద్ధమైనట్టిది. కేవలం యూదు పండితులకు మాత్రమే కాదు ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ప్రసిద్ధ వ్యాఖ్యాత అయిన ఆడమ్ క్లార్క్ గారి వివరణకు సైతం విరుద్ధమైనది. అదేవిధంగా ఈ వర్గానికి చెందిన ఇతర తత్వజ్ఞుల వివరణలకూ ఇది విరుద్ధమైనది. ఈ విషయం పాఠకులచే చదవబడుతున్న ' సత్య ప్రకటన ' అనే ఈ గ్రంథం యొక్క మొదటి అధ్యాయం యొక్క 3 వ మరియు 4 వ ప్రకరణాల ద్వారా మరియు రెండవ అధ్యాయంలో లక్ష్యం నెంబర్ - 1 యొక్క ఋజువు నెంబర్ - 16 ద్వారా మీకు త్వరలోనే విదితమవుతుంది.

ఒకవేళ పాస్టర్ గారు తన ప్రకటన సరియైనదేనని గట్టిగా వాదించే పక్షంలో ఆయన మేము 3 వ ప్రకరణంలో పేర్కొన్నటువంటి అన్ని వైరుధ్యాలకు మరియు తప్పులకు గాను సముచిత వివరణలను అందజేయవలసియుంటుంది. తద్వారా నిజమైన విషయం ఆవిష్కృతమవుతుంది. అయితే అన్ని వైరుధ్యాలకు మరియు తప్పులకు గాను వివరణలను ఆయన అందజేయవలసియుంటుంది. కేవలం కొన్నింటికి మాత్రమే వివరణలను అందజేస్తే సరిపోదు. అలాగే దానికి సమాధానాన్ని నేను పేర్కొన్న విషయాన్ని మరియు ప్రసంగాన్ని ఉల్లేఖించిన తర్వాత పేర్కొనవలసియుంటుంది. తద్వారా పాఠకులు ఇరువర్గాల విషయాలనూ దృష్టిలో ఉంచుకునేందుకు అవకాశముంటుంది. ఒకవేళ సాధ్యపడే కారణంగా వివరణలు అందజేయబడినటువంటి కొన్ని విషయాలకు సంబంధించి, అవి ఎంతగా అతీతమయినప్పటికీ, నేను పేర్కొన్న విషయాన్ని మాత్రం పేర్కొనకుండా వదిలివేసిన పక్షంలో వారి వాదం వినబడదు.

## ఏడవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథంలో 2 వ అధ్యాయం యొక్క పీఠికలో 60 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

" దేవుడు యూదులకు వారి పితరులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం డెబ్బై (70) సంవత్సరాలు గడచిన పిమ్మట ఖైదు నుంచి విడుదల ప్రసాదించాడు మరియు వారిని వారి స్వదేశానికి చేరవేశాడు. "



ఈ విషయం కూడా తప్పే. ఎందుకంటే వారు బబులోనులో [244] నిలచియున్న కాలపరిమితి 63 సంవత్సరాలే గానీ 70 సంవత్సరాలు కాదు. ఈ విషయం పాఠకులచే చదవబడుతున్న ' సత్య ప్రకటన' అనే ఈ గ్రంథం యొక్క మొదటి అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో పాఠకులకు విదితమవుతుంది.

## ఎనిమిదవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథంలో 2 వ అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో 105 వ పేజీలో క్రిందివిధంగా పేర్కొనబడింది:

" మరియు డెబ్బై అస్బూ', అనగా 490 సంవత్సరాల కాల పరిమితి. ఈ కాలపరిమితి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ప్రభవించినప్పుడు ముగిసిపోయాయి. 'ఇశ్రాయేలీయులు బబులోను నుంచి వెనుదిరిగి రావడానికి మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] రాకడకు నడుమ పేర్కొనబడిన కాలపరిమితి ముగిసిపోయింది.' అని దానియేలు ప్రవక్త సమాచారమందించియున్నారు. "

---

**అధః సూచికలు**

**244**. బబులోను ( Babylon ) ప్రపంచంలో నశించిపోయిన ప్రాచీన నగరాలలో ఒకటి. ఇది ఫరాత్ సముద్ర తీరాన బాగ్దాద్ నుంచి 160 కిలోమీటర్ల దూరంలో దక్షిణ తూర్పు దిశగా ఉన్నది. ఇక్కడ సమూవాయూమ్ అమ్‌తూరీ క్రీ.పూ. 2105 వ సంవత్సరంలో ఒక సంతతిని వృద్ధిగావించాడు. దానికి చెందిన ఆరవ రాజు ప్రసిద్ధ చారిత్రక పురుషుడయిన హమురాబీ ( చట్టాన్ని రూపొందించిన మొట్టమొదటి వ్యక్తి ) ఈయన క్రీస్తుపూర్వం పందొమ్మిదవ శతాబ్దంలో జీవించారు. నైనవా సామ్రాజ్యం అంతరించిన తర్వాత క్రీస్తుపూర్వం 612 లో నెబుకద్నెజరు ( Nebuchodomsar ) దానిని రాజధానిగా చేసుకొని దానిని ప్రపంచంలోని ప్రధాన నగరాలలో ఒకటిగా చేసివేశాడు. ఆ తర్వాత సికందర్ మఖ్‌దూనీ దానిని ప్రాచ్యానికి చెందిన కేంద్ర నగరంగా మార్చివేశాడు. ఆ కాలంలో ఆ నగరానికి చెందిన సంస్కృతి ప్రపంచంలోనే ఎంతో గొప్పగా అభివృద్ధి చెందిన సంస్కృతిగా విరాజిల్లింది. ఆ తర్వాత సలూఖీన్ కాలంలో ( క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంలో) అది పతనమయిపోయింది.

ఇది కూడా తప్పే. ఈ విషయం ఈ గ్రంథం యొక్క మొదటి అధ్యాయం, 3 వ ప్రకరణంలో మీకు ఈ విషయం తెలుస్తుంది. అలాగే ఈ వాక్కు తన వాస్తవం మరియు ఘటనల రీత్యా సరియైనది కాజాలదు, ఒకవేళ మనం యూదులు బబులోను లో 70 సంవత్సరాలు ఉన్నట్లుగా మరియు వారు విడుదల చేయబడినట్లుగా మనం అంగీకరించినప్పటికీ. ఎందుకంటే 60 వ పేజీలో ఈ క్రిందివిధంగా వివరణ అందజేయబడింది:

" యూదులు ఖైదు చేయబడడమనే సంఘటన ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] పుట్టుకకు 600 సంవత్సరాల ముందు సంభవించింది. "

ఒకవేళ మనం ఇందులో నుంచి డెబ్భై (70) సంవత్సరాలను తగ్గించివేసినప్పటికీ 630 సంవత్సరాలు మిగిలిపోతాయి. కనుక యూదులు విడుదల అవడం దగ్గిరి నుంచి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క జననం వరకు గల కాలపరిమితి 630 సంవత్సరాలవుతుందే గానీ 490 సంవత్సరాలు కాదు.

# తొమ్మిదవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథంలో 2 వ అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో 100 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

" దేవుడు దైవప్రవక్త దావూద్ (అ) (దావీదు) కు ' ఈ స్వచ్ఛమైన వ్యక్తి నీ సంతతిలో జన్మిస్తాడు. అతడి సామ్రాజ్యం నిత్యం నిలచియుంటుంది. ' అని తెలియజేశాడు. "

ఈ వాక్యానికి సంబంధించిన వివరణ ' సమూయేలు రెండవ గ్రంథం'[245] యొక్క 7 వ అధ్యాయపు 12 వ మరియు 13 వ వాక్యంలో ఉన్నది. ఆ రెండు వాక్యాల ద్వారా నిరూపించేందుకు ప్రయత్నించడం తప్పు. పాఠకులకు వారిచే చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క మొదటి అధ్యాయపు 3 వ ప్రకరణంలో ఈ విషయానికి సంబంధించిన వివరం లభ్యమవుతుంది.

# పదవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథంలో 2 వ అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో 101 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది :



" ఆ స్వచ్ఛమైన వ్యక్తి యొక్క జన్మస్థలం 'మీకా' గ్రంథము యొక్క 5 వ అధ్యాయపు 2 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది :

**" బేత్లెహేము [246] ఎఫ్రాతా, యూదా వారి కుటుంబములలో నీవు స్వల్ప గ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను. "**

( బైబిల్ పాతనిబంధన గ్రంథము, మీకా, 5 : 2 )

పైన పేర్కొనబడిన విషయం ప్రక్షిప్తానికి గురయింది. ఈ విషయాన్ని క్రైస్తవులకు చెందిన ప్రసిద్ధ తత్త్వజ్ఞులయిన హోరన్ పరిశోధించి వెల్లడించారు.

ఈ విషయం 2 వ అధ్యాయం, లక్ష్యం నెం (1), ఋజువు నెం. 23 ద్వారా పాఠకులకు విదితమవుతుంది.

---

**అథః సూచికలు**

**245**. **" నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ పితరులతో కూడ నిద్రించిన తరువాత నీ గర్భములో నుండి వచ్చిన నీ సంతతిని హెచ్చించి, రాజ్యమును అతనికి స్థిరపరచెదను. అతడు నా నామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును; అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను; "**

( బైబిల్ పాతనిబంధన గ్రంథము, సమూయేలు రెండవ గ్రంథము, 7 : 12, 13 )

**246**. బెత్లెహేము ( Bethlehem ) పాలస్తీనా దేశానికి చెందిన ఒక ప్రసిద్ధ నగరము. ఇది బైతుల్ ముఖద్దిస్ నుంచి 8 కిలోమీటర్ల దూరంలో దక్షిణ దిశగా ఉంది. ఇక్కడే దైవప్రవక్త హజ్రత్ దావూద్ (అ) (దావీదు) మరియు దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ) (ఏసు) జన్మించారని పేర్కొంటారు. ఇందులో క్రీస్తుశకం నాల్గవ శతాబ్దానికి చెందిన ఒక భవనం ఇప్పటికీ నిలచియున్నది. ( అల్లాహ్ కే సర్వం ఎరుక )

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

అలాగే బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని మత్తయి సువార్త యొక్క 2 వ అధ్యాయపు 6 వ [247] మరియు 7 వ వాక్యానికి పూర్తి విరుద్ధంగా ఉంది. అందుకే పాస్టర్ గారు ప్రతి రెండు విషయాలలో నుంచి ఒక దానిని అంగీకరించివలసియుంటుంది.

మీకా గ్రంథంలో పేర్కొనబడిన విషయం ప్రక్షిప్తానికి గురయినట్లుగా వారికి చెందిన ప్రసిద్ధ తత్త్వజ్ఞుడు అంగీకరించిన రీతిలోనే ఆయన కూడా అంగీకరించవలసియుంటుంది లేదా బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని మత్తయి సువార్తలో పేర్కొనబడిన విషయం ప్రక్షిప్తానికి గురయినట్లుగా ఆయన అంగీకరించవలసియుంటుంది. కానీ ఆయన ప్రజల ముందు దానిని అంగీకరించే విషయంలో శరణు కోరుతున్నారు. ఎందుకంటే ఆయన ఆ విషయాన్ని ఆయన అంగీకరించిన పక్షంలో మొదటి రీతిలో ఆయన తెలిసి కూడా ప్రక్షిప్తానికి గురయిన వాక్యం ద్వారా తన వాదాన్ని నిరూపించేందుకు ఎందుకు ప్రయత్నించే సాహసానికి పూనుకున్నారు? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. రెండు రీతుల్లోనూ ఏ వ్యక్తి, ఎప్పుడు మరియు ఏ లక్ష్యం కొరకు ఈ విధంగా ప్రక్షిప్తానికి పాల్పడడం జరిగింది? అతడికి ఏదయినా ప్రాపంచిక పదవి లభించిందా? లేదా ఏదయినా పరలోక పుణ్యం ప్రాప్తమయిందా? అనే విషయాన్ని తెలపడం ఆయన కొరకు తప్పనిసరి అవుతుంది. ఏవిధంగానయితే ఆయన స్వయంగా ముస్లింలను ఈ విషయానికి సంబంధించిన వివరణను అందజేసే విషయంలో వారు ఋణపడియున్నట్లుగా డిమాండ్ చేస్తారో అదేవిధంగా ఆయన ఈ విషయాలకు సంబంధించిన వివరణను అందజేయవలసియుంటుంది. అల్లాహ్ దయవలన మేము ఆ ఋణం నుంచి విముక్తులమయి ఉన్నాము. 'ఇ'జాజె ఈసవీ ', ' ఇజాలతుష్షుకూక్ ' మరియు

**అథః సూచికలు**

**247.** **" యూదయ దేశపు బేత్లెహేమా నీవు యూదా ప్రధానులలో ఎంతమాత్రమును అల్పమైనదానవు కావు; ఇశ్రాయేలను నా ప్రజలను పరిపాలించు అధిపతి నీలో నుండి వచ్చును అని ప్రవక్త ద్వారా వ్రాయబడియున్నదనిరి.**

( బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథము, మత్తయి సువార్త, 2 : 6 )

'మీకా గ్రంథము' లో బేత్లెహేము చిన్న గ్రామంగా పేర్కొనబడినది. కానీ మత్తయి సువార్తలో అది చిన్న గ్రామం కాదని పేర్కొనబడినది.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



' మ'దల్ అఊజాజుల్ మీజాన్ ' మరియు పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ఈ గ్రంథంలోనూ ఈ వాస్తవం వెల్లడించబడింది.

# పదకొండవ వాక్కు

' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథంలో 2 వ అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో 101 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది :

" ఆ స్వచ్ఛమైన వ్యక్తి ఒక కన్య గర్భాన జన్మించారు. యెషయా [248] 7 వ అధ్యాయపు 14 వ వాక్యంలో ఈ విషయాన్ని పేర్కొనియున్నారు. "

దీనిద్వారా వాదాన్ని నిరూపించడం సైతం నిస్సందేహంగా తప్పే. ఈ విషయం పాఠకులకు వారిచే చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క 1 వ అధ్యాయపు 3 వ ప్రకరణంలో తప్పు నెం. 50 లో అందజేయబడిన వివరణ ద్వారా విదితమవుతుంది. అక్కడ పాస్టర్ గారు తమ ' హల్లుల్ ఇష్కాల్ అనే పుస్తకం యొక్క 130 వ పేజీలో ' ఇల్మా [249] అనే పదానికి అర్థం కేవలం 'కన్య' మాత్రమే' అని ప్రకటించడమూ తప్పే.

# పన్నెండవ వాక్కు

పాస్టర్ గారు కీర్తనల గ్రంథము యొక్క 22 వ కీర్తనలోని [250] ఒక భాగాన్ని 2 వ అధ్యాయంలో 3 వ ప్రకరణం యొక్క 104 వ పేజీలో ఉల్లేఖించారు. ఆయన వ్రాసిన విషయంలో ఈ క్రింద పేర్కొనబడిన వాక్యం కూడా ఉన్నది:

" వారు (కుక్కలు) నా చేతులను మరియు కాళ్ళను పొడుస్తున్నారు. "

ఈ వాక్యం హిబ్రూ ప్రతిలో లేదు. అందులో దీనికి బదులు " నా రెండు చేతులూ

**అథః సూచికలు**

**248.** **" ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును "**

( బైబిల్ పాతనిబంధన గ్రంథము, యెషయా గ్రంథము, 7 : 14 )

సింహం వలె ఉన్నాయి " అనే వాక్యం పేర్కొనబడియున్నది. అయితే క్రైస్తవులకు చెందిన అనువాద ప్రతులలో, అవి ప్రాచీనమైనవయినా లేక ఆధునికమయినవయినా ఈ వాక్యం పేర్కొనబడియున్నది.

ఇప్పుడు పాస్టర్ గారిని ఈవిధంగా ప్రశ్నించవచ్చు : " మీ అభిప్రాయం ప్రకారం హిబ్రూ ప్రతి ఈ చోట ప్రక్షిప్తానికి గురయిందా? లేదా ? ఒకవేళ ప్రక్షిప్తానికి గురికాని పక్షంలో మరి మీరు కేవలం మీ అభిప్రాయం ప్రకారం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] కొరకు వర్తించాలనే ఉద్దేశ్యంతో ఈ విషయంలో ప్రక్షిప్తానికి ఎందుకు పాల్పడ్డారు? ఒకవేళ అది ప్రక్షిప్తానికి గురయిన పక్షంలో అది ప్రక్షిప్తానికి గురయినట్లుగా అంగీకరించడం మరియు వ్యక్తీకరించడం మీ కొరకు తప్పనిసరి అవుతుంది. " అలాగే ఆయనను ఈ విధంగా ప్రశ్నించాలి : " ఏ వ్యక్తి ఎప్పుడు ప్రక్షిప్తానికి పాల్పడడం జరిగింది? ఏ లక్ష్యంతో ప్రక్షిప్తానికి పాల్పడడం జరిగింది? అతడికి ప్రాపంచిక పదవులేమయినా లభించాయా? లేదా పరలోక సంబంధిత పుణ్యం ప్రాప్తమయిందా ? "

## పదమూడవ, పదునాల్గవ మరియు పదిహేనవ వాక్యాలు

రెండవ అధ్యాయం యొక్క 6 వ ప్రకరణంలో 165 వ పేజీలో పాస్టర్ గారు ఏయే లేఖనాల నెరవేర్పు ద్వారానయితే పరిశుద్ధ గ్రంథాలు దేవునిచే అవతరింపజేయబడిన గ్రంథాలని వాదించడం జరుగుతుందో వాటిలో నుంచి 'దానియేలు గ్రంథం' యొక్క 8 వ మరియు 12 వ

అథః సూచికలు

**249**. పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ఈ ' సత్య ప్రకటన' అనే గ్రంథానికి మాతృక అయిన ' ఇజ్‌హారుల్ హఖ్ ' అనే గ్రంథం యొక్క రెండు ప్రతుల్లోనూ ఈ పదం ఈ విధంగానే పేర్కొనబడియున్నది. కానీ ఈ గ్రంథం యొక్క మొదటి అధ్యాయపు 3 వ ప్రకరణంలో తప్పు నెం. 50 ను చూసినప్పుడు ఈ పదం 'ఇల్‌మహ్' అని తెలుస్తుంది. ఇది హిబ్రూ భాషకు చెందిన పదం. ఈ పదం ' కన్య ' అని అనువదించబడింది. అయితే మూలగ్రంథ రచయిత ఈ విషయంలో అభ్యంతరాన్ని కలిగియున్నారు. ఆయన ఈ పదానికి అర్థం ' యువతి ' అని, ఆమె కన్య కావచ్చు లేదా వివాహిత కావచ్చు, నిరూపించియున్నారు. ఈ విషయానికి సంబంధించిన సంపూర్ణ వివరణ తగిన సందర్భంలో అందజేయబడుతుంది.

**250**. కీర్తనల గ్రంథము, 22 : 16



అధ్యాయాలలో పేర్కొనబడిన లేఖనాలను సైతం పరిగణించారు. అలాగే మత్తయి సువార్త యొక్క 22 వ అధ్యాయపు 16 వ వాక్యంలో పేర్కొనబడిన లేఖనాన్ని సైతం పరిగణించారు. వాస్తవానికి ఈ మూడు లేఖనాలూ సరియైనవి కావు. ఈ విషయాన్ని ఇన్‌షా అల్లాహ్ మేము 1 వ అధ్యాయపు 3 వ ప్రకరణంలో తప్పు నెం. 30, 31 మరియు 98 లలో పేర్కొంటాము.[251]

## పదహారవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో 234 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది :

" వారిలో ప్రతి వ్యక్తీ ఈ విధంగా పలుకుతాడు: ' పలు రద్దయిపోయిన వాక్యాలు ఖుర్‌ఆన్ లో ఉన్నాయి.' ఏ వ్యక్తయినా కొంచెం పరిశీలించినట్లయితే మరియు కొంచెం సునిశితంగా వ్యవహరించినట్లయితే ఈ నియమం ఎంతో లోపభూయిష్ఠమైనదిగా, దోషభరితమైనదిగా గ్రహించగలుగుతాడు. "

దీనికి మా సమాధానం ఇది : ఒకవేళ ఈ విషయం దోషపూరితమైనదయిన పక్షంలో తౌరాతు మరియు ఇంజీల్ (బైబిల్) గ్రంథాలు ఇంకా ఎక్కువగా లోపభూయిష్ఠమైనవిగా మరియు దోషపూరితమైనవిగా పరిగణించబడాలి. ఎందుకంటే ఆ రెండింటిలోనూ రద్దుపరచబడిన వాక్యాలు మనకు కనిపిస్తాయి. ఈ విషయం పాఠకులకు ఇంతకు ముందు పేర్కొనబడిన 4 వ వాక్కు ద్వారా విదితమయింది.[252] మరింత వివరంగా వారికి ఇన్‌షా అల్లాహ్ 3 వ అధ్యాయంలో విదితమవుతుంది. ఈ పరిశోధకుని పట్ల ఎంతో విస్మయం కలుగుతుంది. ఎందుకంటే ఆయన ఖుర్‌ఆన్‌ను వ్యతిరేకించే ప్రయత్నంలో ఎటువంటి అపనిందను మోపుతున్నారంటే అది దానిపై కంటే నీచమైన స్థాయిలో తౌరాతు గ్రంథం మరియు ఇంజీల్ ( బైబిల్ ) గ్రంథంపై మోపబడుతుంది.

అథః సూచికలు

**251**. వీటికి చెందిన విషయాలను అవి పేర్కొనబడిన చోటే అధ్యయనం చేయగలరు. పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ' సత్య ప్రకటన ' అనే ఈ గ్రంథం యొక్క మొదటి సంపుటిలో 227 వ పేజీ నుంచి 232 వ పేజీ వరకు మరియు 298 వ పేజీని అధ్యయనం చేయగలరు.

**252**. పాఠకులచే చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క 294 వ పేజీని అధ్యయనం చేయగలరు.

# పదిహేడవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో 246 వ పేజీలో పాస్టర్ గారు ఖుర్‌ఆన్ లో ఒకచోట పేర్కొనబడిన " వమా రమైత ఇజ్ రమైత వలాకిన్నల్లాహ రమా ' [253] అనే వాక్యం ద్వారా వెల్లడయ్యే అద్భుత కార్యాన్ని నిరాకరించారు. ఆయన తన అభిప్రాయం ప్రకారం దాని విషయంలో దోషాన్ని పేర్కొన్న తర్వాత ఈ క్రిందివిధంగా వ్యాఖ్యానించారు:

" ఒకవేళ మేము వ్యాఖ్యాతలు ప్రస్తావించిన హదీసు సరియైనదేనని మరియు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) నిజంగానే గుప్పెడు మట్టిని తీసుకొని శత్రుసైనికుల వైపుకు విసరారని అంగీకరించినప్పటికీ అది అద్భుతకార్యంగా నిరూపించబడజాలదు "

విజ్ఞప్తి ఏమిటంటే ఏ హదీసునయితే వ్యాఖ్యాతలు పేర్కొన్నారో అది క్రింద పేర్కొనబడుతోంది:

" ఈ విధంగా ఉల్లేఖించబడింది: ఖురైషీయులు ఎప్పుడయితే దిబ్బ నుంచి వెలికివచ్చారో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఈ విధంగా పలికారు: ' వీరు ఖురైషీయులు. వీరు తమ ఘనతను మరియు అహంకారాన్ని తీసుకొనివచ్చారు, నీ ప్రవక్తను తిరస్కరిస్తున్నారు. ఓ అల్లాహ్! నీవు నాకు వాగ్దానం చేసియున్నదాని విషయంలో విజ్ఞప్తి చేస్తున్నాను.' ఆ తర్వాత ఆయన (స) వద్దకు దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అ) వచ్చి ఈ విధంగా పలికారు: ' గుప్పెడు మట్టిని తీసుకొని వారిపై చల్లండి.' ఎప్పుడయితే రెండు సేనలూ పరస్పరం ఎదురుపడినప్పుడు ఆయన (స) గుప్పెడు కంకరరాళ్ళను తీసుకొని వారిపైకి విసిరి ఈ విధంగా పలికారు: ' ముఖాలు

**అథః సూచికలు**

**253**. " మీరు అప్పుడు రాళ్ళను విసిరినప్పుడు ( వాస్తవానికి ) వాటిని మీరు విసరలేదు, అల్లాహ్ విసిరాడు " ( ఖుర్‌ఆన్, అన్‌ఫాల్, రుకూ : 2 ) ఈ వాక్యంలో ఒక అద్భుత కార్యం గురించి తెలియజేయబడింది. అది బద్ర్ యుద్ధం సందర్భంలో సంభవించింది. ' బైజావీ ' అనే ఖుర్‌ఆన్ వ్యాఖ్యాన గ్రంథంలో ఈ అద్భుత కార్యం ఏ పదాల ద్వారా వ్యక్తీకరించబడినదో అవి కొన్ని పంక్తుల తర్వాత పేర్కొనబడబోతున్నాయి.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



వికృతమయిపోవుగాక ! " పర్యవసానంగా ముష్రికులలో కళ్ళను నలుముకోని ఏ వ్యక్తీ మిగలలేదు. ఆ విధంగా వారు ఓడిపోయారు. ఆ తర్వాత ముస్లింలు వారిని వెంటాడారు మరియు వారిని హతమార్చారు మరియు బంధించారు. అయితే వెనుదిరిగి వచ్చే సమయంలో వారు గర్వించనారంభించారు. పలికే వ్యక్తి ఈ విధంగా పలికేవాడు : ' నేను హతమార్చాను. నేను ఖైదు చేశాను "

'బైజావీ' అనే ఖుర్‌ఆన్ వ్యాఖ్యాన గ్రంథంలో ఇదేవిధంగా ఉల్లేఖించబడియున్నది. అందులో ' ఆయన (స) వద్దకు దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అ) వచ్చారు మరియు ఆయన (స) తో ఈ విధంగా పలికారు: ' గుప్పెడు మట్టిని తీసుకోండి ' అనే పదాలు స్పష్టమైన రీతిలో ఇదంతా దేవుని తరపు నుంచి జరిగిందనే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ఇక ' ముష్రికులలో కళ్ళను నులుముకోని ఏ వ్యక్తీ మిగలలేదు' అనే పదాలు సైతం ఈ విషయం అసాధారణ రీతిలోనే సంభవించినదనే విషయాన్ని వెల్లడిస్తున్నాయి...... కనుక హదీసును అంగీకరించిన తర్వాత దీనిని అద్భుత కార్యం కాదని పేర్కొంటూ కేవలం ద్వేషం మరియు శత్రుత్వమే లక్ష్యంగా కలిగిన మరియు సత్యమైన విషయాన్ని తిరస్కరించడమనేది తన నైజంగా మారిపోయిన వ్యక్తి మాత్రమే తిరస్కరించగలడు.

# పద్దెనిమిదవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 5 వ ప్రకరణంలో 275 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది :

" అర్థం చేసుకోవలసిన విషయమేమిటంటే దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వసించినవారి మొత్తం సంఖ్య మూడు సంవత్సరాల కాలపరిమితిలో కేవలం పది లేదా పన్నెండు మాత్రమే. హిజ్రత్ యొక్క మొదటి సంవత్సరమయిన 13 వ సంవత్సరంలో మక్కావాసులలో విశ్వసించినవారు కేవలం వందమంది మాత్రమే. ఇక మదీనావాసులలో కేవలం 70 మంది మాత్రమే."

ఈ విషయం కూడా తప్పే. దీనిని ఖండించేందుకై మేము క్రీ.శ. 1850 లో ప్రచురించబడిన ప్రతిలోని పాస్టర్ గారి వ్యాఖ్యను క్రింద పేర్కొంటున్నాము :

" హిజ్రత్ కు ముందు మదీనాలోని ఇళ్ళలో ఒక్క ముస్లిం కూడా లేని ఇల్లు ఒక్కటి కూడా కనిపించదు. ఏ వ్యక్తయితే ఇస్లాం కరవాలం ద్వారా వ్యాపించిందని పేర్కొంటాడో అతడి యొక్క ఈ వాక్కు పూర్తిగా అపనిందే. ఎందుకంటే కరవాలానికి సంబంధించిన ప్రస్తావనే లేని

నగరాలు మరియు దేశాలు ఎన్నో ఉన్నాయి. కానీ వాటిలో ఇస్లాం ఎంతగానో వ్యాపించింది. ”

అలాగే అబూజర్ (రజి), ఆయన సోదరుడయిన అనీస్ (రజి) మరియు వారిద్దరి మాతృమూర్తి ప్రారంభంలో విశ్వసించినవారిలో చేరియున్నారు. వారు వెనుదిరిగినప్పుడు గిఫార్ కు చెందిన సగం తెగ అబూజర్ (రజి) గారి పిలుపు ద్వారా ప్రభావితులయి విశ్వసించింది.

అలాగే దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కు దైవప్రవక్త పదవి లభించిన తర్వాత 7 వ సంవత్సరంలో మక్కా నుంచి అబీసీనియాకు హిజ్రత్ చేసినవారిలో 830 మంది పురుషులున్నారు మరియు 18 మంది స్త్రీలు ఉన్నారు. వారు కాకుండా మక్కాలో ఎంతోమంది ముస్లింలు ఉన్నారు. అలాగే నజ్రాన్ [254] కు చెందిన క్రైస్తవులలో ఇరవై మంది ఇస్లాంను స్వీకరించాఌ. అదేవిధంగా జమా వాజిదీ (రజి) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కు దైవప్రవక్త పదవి లభించిన 10 వ సంవత్సరానికి ముందు ఇస్లాంను స్వీకరించారు. తన జాతికి చెందిన నేత మరియు సజ్జనులయిన తుఫైల్ బిన్ అమ్రుద్దౌసీ (రజి) ఇస్లాంను స్వీకరించారు. ఆయన తన జాతి వద్దకు తిరిగి వెళ్ళిపోయిన తర్వాత ఆయన సందేశాన్ని గ్రహించి ఆయన తల్లిదండ్రులు సైతం ముస్లింలుగా మారిపోయారు. హిజ్రత్ కు ముందు మదీనా మునవ్వరహ్ లో అబ్దుల్ అష్హల్ తెగ పూర్తిగా కేవలం ఒక్క రోజులో హజ్రత్ మస్అబ్ బిన్ అమీర్ (రజి) యొక్క ప్రసంగం యొక్క శుభం కారణంగా ఇస్లాంను స్వీకరించింది. సమస్త తెగలో కేవలం ఒక్క వ్యక్తి అమ్ర్ బిన్ సాబిత్ (రజి) మాత్రమే ఇస్లాంను స్వీకరించడంలో ఆలస్యం చేశారు. ఆయన ఉహద్ యుద్ధం సందర్భంలో ముస్లింగా మారారు. ఆ తెగ ఇస్లాంను స్వీకరించిన తర్వాత హజ్రత్ మస్అబ్ (రజి) తన సందేశ కార్యాన్ని మదీనావాసులలో చురుకుగా కొనసాగించారు. చివరకు అన్సార్ల ( మక్కా నుంచి హిజ్రత్ చేసి మదీనాకు వచ్చినవారికి సహకరించిన మదీనావాసులు) ఇళ్ళలో పలువురు స్త్రీ పురుషులు ముస్లింలుగా మారని ఇల్లు ఒక్కటీ లేదు. అయితే నజద్ వైపు ఉన్న మదీనా పైభాగంలో నివసిస్తున్న ప్రజలు ఇస్లాంను స్వీకరించడంలో

అథః సూచికలు

**254**. ‘ నజ్రాన్ ’ అనేది హిజాజ్ మరియు యమన్ ల మధ్య ఉన్న ఒక పట్టణం పేరు. అజ్ఞానకాలంలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో ఇక్కడ ఉండేవారు. ప్రారంభంలో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) వారితో సంధి చేసుకున్నారు. తర్వాత వారిలో ఎంతోమంది ముస్లింలుగా మారిపోయారు.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



ఆలస్యం చేశారు. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మదీనాకు హిజ్రత్ చేసినప్పుడు మదీనా మార్గంలోనే బరీదహ్ అస్లమీ (రజి) తన జాతికి చెందిన డెబ్భై ( 70 ) మంది వ్యక్తులతో సహా స్వయంగా ఆసక్తిపరులయి ఇస్లాంను స్వీకరించి ముస్లింలుగా మారిపోయారు. అలాగే అబీసీనియా రాజయిన నజాషీ హిజ్రత్ కు పూర్వం ఇస్లాంను స్వీకరించియున్నారు. సిరియా దేశవాసులలో అబూ హింద్ (రజి), నఈమ్ (రజి) మరియు నలుగురు ఇతర వ్యక్తులు హిజ్రత్కు ముందే ఇస్లాంను స్వీకరించియున్నారు. అదేవిధంగా మరికొందరు కూడా ఇస్లాంను స్వీకరించియున్నారు.

# పందొమ్మిదవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 5 వ ప్రకరణంలో 279 వ పేజీలో పేర్కొనబడిన పాస్టర్ గారు మొదట అయితే ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు :

“ అబూబకర్ (రజి) సైన్యం పై 12 మంది అధినేతలను నియమించి ప్రతి ఒక్కరికీ ఆదేశాలకు సంబంధించిన ఒక పుస్తకమిచ్చారు, తద్వారా వారు దానిని అవిశ్వాసుల ముందు చదివి వినిపించేందుకు ”

ఆ తర్వాత పైన పేర్కొనబడిన పుస్తకంలోని ఆదేశాలలో ఈ క్రింది ఆదేశం సైతం ఉల్లేఖించబడియున్నది:

“ సైన్యాధినేతలు యుద్ధం నుంచి వెన్నుచూపి పారిపోయేవారిపై ఎంతమాత్రం కరుణ చూపరాదు. పైగా వారిని అగ్నిలో కాల్చివేయాలి. అలాగే ఎట్టి పరిస్థితుల్లోనూ హతమార్చివేయాలి”

ఇది కూడా తప్పే. ‘ రౌజతుస్సఫా ’ అనే పుస్తకంలో హజ్రత్ అబూబకర్ (రజి) గారి ఉపదేశం ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

“సైన్యాధినేతలకు ఈ విధంగా ఆదేశమిచ్చారు: అవినీతికి పాల్పడరాదు, వాగ్దానభంగానికి పాల్పడరాదు, పిల్లలను, వృద్ధులను మరియు స్త్రీలను హతమార్చరాదు. పండ్ల వృక్షాలను కోయరాదు. అలాగే చర్చిలలో మరియు దేవాలయాలలో దైవారాధనలో నిమగ్నులయి ఉండేవారి పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేయరాదు ”

హజ్రత్ అబూబకర్ (రజి) అవిశ్వాసులను అగ్నిలో కాల్చివేయవలసిందిగా తన సైన్యాధినేతలను ఆదేశించినట్లుగా ముస్లింలకు చెందిన ఏదయినా విశ్వసనీయమైన మరియు ప్రామాణికమైన చరిత్ర ఆధారంగా నిరూపించడం పాస్టర్ గారి కొరకు తప్పనిసరి అవుతుంది.

## ఇరవయ్యవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 5 వ ప్రకరణంలో 280 వ పేజీలో పేర్కొనబడిన పాస్టర్ గారు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు :

" హజ్రత్ ఉమర్ (రజి) ఖలీఫహ్ అయినప్పుడు ఆయన అరబ్బులతో కూడిన ఒక సైన్యాన్ని ఇరాన్ వైపుకు పంపారు మరియు ఈ విధంగా ఆదేశించారు: ' ఒకవేళ ఇరాన్‌వాసులు ముహమ్మద్ (స) ధర్మాన్ని సంతోషపూర్వకంగా స్వీకరిస్తే మంచిది. లేకుంటే వారిని బలవంతంగా ఖుర్‌ఆన్ ను విశ్వసించేవారిగా మరియు ముహమ్మద్ (స) ను అనుసరించేవారిగా చేయాలి "

ఈ అపనింద సైతం తప్పే మరియు అసత్య ప్రమాణమే. హజ్రత్ ఉమర్ (రజి) ఏనాడూ ఇటువంటి ఆదేశాన్ని జారీ చేయలేదు. బైతుల్ ముఖద్దిస్ యుద్ధం సందర్భంలో సైన్యంతో సహా స్వయంగా వెంట ఉన్నారు. కానీ బైతుల్ ముఖద్దిస్‌ను జయించిన తర్వాత ఆయన ఏ క్రైస్తవుడినీ ఇస్లాం ధర్మాన్ని స్వీకరించవలసిందిగా బలవంతపెట్టలేదు. ఇంకాచెప్పాలంటే వారికి గౌరవనీయ షరతులను పేర్కొన్నారు. అలాగే వారికి చెందిన ఏ చర్చినీ పడగొట్టలేదు. అనుపమాన రీతిలో వారితో అత్యుత్తమ రీతిలో ఆయన వ్యవహరించారు. చివరకు వ్యాఖ్యాత అయిన థామస్ న్యూటన్ ఈ సందర్భంగా హజ్రత్ ఉమర్ (రజి) ను ప్రశంసించారు. పాఠకుల ముందు వారిచే చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క ఒకటవ అధ్యాయంలో 3 వ ప్రకరణంలో ఈ విషయానికి సంబంధించి ఆయన పలికిన పలుకులు సమర్పించబడబోతున్నాయి.

## ఇరవై ఒకటవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 3 వ ప్రకరణంలో 210 వ పేజీలో పేర్కొనబడిన పాస్టర్ గారు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు :

" ముహమ్మద్ (స) తనకు దైవప్రవక్త పదవి లభించడానికి ముందు సిరియాకు మొట్టమొదటిసారిగా తన పినతండ్రి అయిన అబూతాలిబ్ వెంట పయనించారు. ఆ తర్వాత ఆయన (స) స్వయంగా ఒంటరిగా పలుమార్లు సిరియాకు వెళ్ళారు "

ఇది కూడా తప్పే. ఎందుకంటే దైవప్రవక్త హజరత్ ముహమ్మద్ (స) సిరియాకు మొట్టమొదటిసారిగా తక్కువ వయస్సులో, అనగా ఆయన (స) తొమ్మిది సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు తన పినతండ్రి వెంట వెళ్ళారు. ఆ తర్వాత రెండవ పర్యాయం ఆయన (స) హజ్రత్



ఖదీజహ్ (రజి) యొక్క బానిస అయిన మైసరహ్ వెంట 25 సంవత్సరాల వయస్సులో వెళ్ళారు. ఆయనకు దైవప్రవక్త పదవి లభించడానికి ముందు ఈ రెండు సార్లు సిరియాకు ప్రయాణించడం తప్ప మరెప్పుడూ ఆయన (స) సిరియాకు ప్రయాణించినట్లుగా ఆధారాలు లేవు. ఆయన (స) సిరియా కు కేవలం ఒక్కసారి ఒంటరిగా ప్రయాణిస్తే ఆయన (స) పలుమార్లు సిరియాకు ప్రయాణించినట్లుగా పాస్టర్ గారు మార్చివేశారు.

## ఇరవై రెండవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 4 వ ప్రకరణంలో 243 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది :

" మరియు ఈ వాక్యం, అనగా దైవప్రవక్త యూనుస్ [255] యొక్క ఏ అద్భుతకార్యం గురించయితే ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] వాగ్దానం చేశారో మరియు మత్తయి సువార్త యొక్క 12 వ అధ్యాయంలో [256] పేర్కొనబడినదో దానిని యూదులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] లేచినప్పుడు పొందారు. "

ఇది కూడా తప్పే. ఎందుకంటే వాగ్దానం చేయబడిన అద్భుతకార్యం ఖచ్చితమైన రీతిలో

---

**అథః సూచికలు**

**255.** ఈయన ప్రసిద్ధ దైవప్రవక్త. ఈయన గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనవసరం లేదు. బైబిల్ యొక్క అరబీ అనువాద గ్రంథంలో ఈయన పేరు 'యూనాన్' గా పేర్కొనబడింది. ఉర్దూ అనువాద గ్రంథంలో 'యోనాహ్' గా పేర్కొనబడింది మరియు ఇంగ్లీష్ అనువాద గ్రంథంలో Jonah గా పేర్కొనబడింది. బైబిల్ పాతనిబంధన గ్రంథంలో ఈయనకు చెందిన ఒక పుస్తకం ఇదే పేరుతో ఉన్నది.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

**256.** **" యోనా మూడు రాత్రింబగళ్ళు తిమింగిలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్య కుమారుడు మూడు రాత్రింబగళ్ళు భూగర్భములో ఉండును "**

( మత్తయి సువార్త, 12 : 40 )

చనిపోయిన తర్వాత తిరిగి లేవడానికి సంబంధించినది కాదు. అది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] మూడు రాత్రింబవళుళ భూగర్భంలో ఉండి తిరిగి లేవడం జరుగుతుందనే విషయానికి సంబంధించినది. ఈ అద్భుతకార్యాన్ని యూదులు ఎంతమాత్రం చూడలేకపోయారు. ఈ విషయం పాఠకులకు వారిచే చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క 1 వ అధ్యాయంలో, 3 వ ప్రకరణంలో, తప్పు నెం. 60 [257] కు అనుబంధంగా పేర్కొనబడిన విషయం ద్వారా విదితమవుతుంది.

# ఇరవై మూడవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 4 వ ప్రకరణంలో 253 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది :

" ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క అద్భుత కార్యముల గురించి ఆయన వెంట ప్రతి సమయం గడుపుతూ ఉండిన మరియు ఆ అద్భుతకార్యములను కళ్ళారా చూసిన ఆయన శిష్యులు పేర్కొన్న విషయం సుస్పష్టం "

ఇది కూడా తప్పే. ఎందుకంటే ఆయన స్వయంగా తన 'హల్లుల్ ఇష్కాల్' గ్రంథంలో ఉల్లేఖించబడిన విషయానికి ఇది విరుద్ధమైనది. ఈ విషయం పాఠకులకు ' హల్లుల్ ఇష్కాల్ ' యొక్క 4 వ మరియు 5 వ వాక్కు ద్వారా విదితమవుతుంది.

# ఇరవై నాల్గవ వాక్కు

మూడవ అధ్యాయం యొక్క 5 వ ప్రకరణంలో 283 వ పేజీలో పేర్కొనబడిన పాస్టర్ గారు ఈ క్రిందివిధంగా ఆరోపించారు:

" ఏ వ్యక్తయితే ఇస్లాం ధర్మం నుంచి మరలిపోయేవాడో అతడిని ముస్లింలు ఖుర్ఆన్ ఆదేశం ప్రకారం హతమార్చేవారు. ఖచ్చితమైన రీతిలో విస్పష్టమైన విషయమేమిటంటే సత్యాన్ని కరవాలం ద్వారా నిరూపించలేము. బలవంతం ద్వారా మానవుడు దేవుడిని హృదయపూర్వకంగా

అథః సూచికలు

**257.** పాఠకులచే చదవబడుతున్న ఈ ' సత్య ప్రకటన' అనే గ్రంథం యొక్క మొదటి సంపుటి యొక్క 272 వ పేజీ నుంచి 274 వ పేజీ వరకు అధ్యయనం చేయగలరు.



విశ్వసించే స్థాయికి చేరుకోవడమనేది మరియు ఆయనను ప్రేమించనారంభించడమనేది మరియు తన చేతులను చెడ్డ కార్యాల నుంచి నిరోధించడమనేది అసాధ్యం. అయితే అందుకు విరుద్ధంగా బలవంతం చేయడమనేది దేవుని విశ్వసించడం నుంచి మరియు ఆయనకు విధేయత పాటించడం నుంచి నిరోధిస్తుంది.

అయితే మేము పేర్కొనేదేమిటంటే ఈ అభ్యంతరం దీనికంటే ఎక్కువగా నీచమైన రీతిలో తౌరాతు గ్రంథానికి వర్తిస్తుంది. బైబిల్ పాతనిబంధన గ్రంథం లోని 'నిర్గమకాండము' యొక్క 22 వ అధ్యాయపు 20 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

**" యెహోవాకు మాత్రమే గాక వేరొక దేవునికి బలి అర్పించువాడు[258] తప్పనిసరిగా సంహరించదగినవాడు "**

అలాగే 'నిర్గమకాండము' యొక్క 32 వ అధ్యాయంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

"మోషే ( దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) ) దేవుని ఆదేశంతో గోదూడను పూజించినవారిని సంహరించవలసిందిగా లేవీయులను ఆదేశించారు. దానితో వారు ఇరవైమూడు వేలమందిని[259] సంహరించారు. "

అథః సూచికలు

**258.** **" యెహోవాకు మాత్రమే గాక వేరొక దేవునికి బలి అర్పించువాడు తప్పనిసరిగా నశింపజేయబడాలి "** ( నిర్గమకాండము, 22 : 20 )

**259.** పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ' సత్య ప్రకటన ' అనే ఈ గ్రంథానికి మాతృక అయిన ' ఇజ్హారుల్ హఖ్ ' అనే గ్రంథం యొక్క మూడు ప్రతుల్లోనూ ' సలాసహ్ వ ఇష్రూన' ( 23 వేలు ) అనే పదం పేర్కొనబడియున్నది. కానీ బైబిల్ పాతనిబంధనగ్రంథం లోని 'నిర్గమకాండము' లో మాత్రం 'మూడువేలు' అని పేర్కొనబడింది.

**" లేవీయులు మోషే మాటచొప్పున చేయగా, ఆ దినమున ప్రజలలో ఇంచుమించు మూడువేలమంది కూలిరి "** ( నిర్గమకాండము, 32 : 28 )

**( మిగిలినభాగం తరువాతి పేజీలో )**

అలాగే 'నిర్గమకాండము' యొక్క 35 వ అధ్యాయపు 2 వ వాక్యంలో సబాతుకు[260] సంబంధించిన ఆదేశం విషయంలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది.

**" దానిలో పనిచేయు ప్రతివాడును మరణశిక్షనొందును "**

ఒకానొక సమయంలో ఒక ఇశ్రాయేలీయుడు శనివారం నాడు కట్టెలు పోగుచేస్తూ పట్టుబడినప్పుడు దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) దేవుని ఆదేశానుసారం ఆ వ్యక్తిని రాళ్ళతో కొట్టి చంపవలసిందిగా ఆదేశించారు. దానితో ఇశ్రేయేలీయులు అతడిని రాళ్ళతో కొట్టి చంపారు. ఈ విషయానికి సంబంధించిన వివరణ 'సంఖ్యాకాండము' యొక్క 15 వ అధ్యాయంలో లభిస్తుంది.[261]

అలాగే 'ద్వితీయోపదేశకాండము' యొక్క 3 వ అధ్యాయంలో ఈ విధంగా పేర్కొనబడియున్నది: ఒకవేళ ఏ దైవప్రవక్త అయినా దైవేతరుని వైపుకు పిలుపునిచ్చిన పక్షంలో అతడిని హతమార్చివేయాలి, అతడు ఎన్ని గొప్ప అద్భుతకార్యాలను చూపించినా సరే.[262] అదేవిధంగా ఒకవేళ ఏ దైవప్రవక్త యొక్క అనుయాయి అయినా దైవేతరుని వైపుకు పిలుపినిచ్చినట్లయితే అతడిని రాళ్ళతో కొట్టి చంపివేయాలి[263] , ఆ విధంగా పిలుపునిచ్చే వ్యక్తి

**అథః సూచికలు**

**( 259 వ అథఃసూచిక తరువాయిభాగం ... )**

ఇంగ్లీష్ అనువాద గ్రంథంలోనూ ( about three thousand men ) అనే పదాలు పేర్కొనబడ్డాయి, అనగా 'మూడువేలు'.

**260.** శనివారాన్ని 'సబాతు' అని పేర్కొంటారు. అల్లాహ్ ఆరు రోజుల్లో విశ్వాన్ని సృజించి శనివారం నాడు విశ్రమించాడని యూదులు విశ్వసిస్తారు. అందుకే మానవుల కొరకు సైతం ఆ రోజున ఏ పని చేయడమయినా ధర్మసమ్మతం కాదు. ( నిర్గమకాండము, 20 : 8 )

**261.** **" సర్వసమాజము పాళెము వెలుపలికి వాని తీసికొనిపోయి రాళ్ళతో వాని చావగొట్టెను "** ( సంఖ్యాకాండము, 15 : 36 )

**262.** 2 వ మరియు 5 వ వాక్యం యొక్క భావం



బంధువయినా సరే లేక మిత్రుడయినా సరే.[264] అటువంటి వ్యక్తిని ఎంతమాత్రం కరుణించరాదు. అదేవిధంగా ఒకవేళ ఏదయినా బస్తీకి చెందిన ప్రజలు ధర్మం నుంచి మరలిపోయినట్లయితే బస్తీ ప్రజలందరినీ హతమార్చివేయడం తప్పనిసరి. వారితో పాటు వారికి చెందిన జంతువులను సైతం హతమార్చివేయాలి. అలాగే బస్తీని మరియు అందులోని ఆస్తులను, వస్తుసామగ్రిని అగ్నికి ఆహుతి చేయాలి. అలాగే దానిని చెత్తచెదారం వలె, ప్రళయదినం వరకు నిర్మానుష్యమైనదిగా మార్చివేయాలి.[265]

అంతేగాకుండా ' ద్వితీయోపదేశకాండము' లోనే 17 వ అధ్యాయంలో ఈ విధంగా పేర్కొనబడియున్నది : ఒకవేళ ఏ వ్యక్తిపైనయినా దైవేతరుని ఆరాధిస్తున్నట్లుగా ఆరోపణ నిరూపితమయిన పక్షంలో అతడిని రాళ్ళతో కొట్టి చంపివేయాలి, ఆ వ్యక్తి పురుషుడయినా లేక స్త్రీ అయినా.[266]

ఇటువంటి తీవ్రమైన ఆదేశాలు ఖుర్ఆన్‌లో లేవు. ఇన్ని తీవ్రస్థాయి ఆదేశాలు తౌరాతు గ్రంథంలో ఉన్నప్పటికీ తౌరాతు గ్రంథంలో ఏ దోషమూ పాస్టర్ గారికి కనబడకపోవడం పట్ల మరియు ఖుర్ఆన్ మాత్రం దోషపూరితమైనదిగా గోచరించడం మాకు ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. ఇది పాస్టర్ గారి పక్షపాత ధోరణికి నిదర్శనం.

బైబిల్ పాతనిబంధన గ్రంథంలోని ' రాజులు మొదటి గ్రంథము' యొక్క 18 వ అధ్యాయంలో ఈ విధంగా పేర్కొనబడియున్నది: దైవప్రవక్తలు ఖైషూన్ లోయలో బయలు[267] తరపున పంపబడిన దైవప్రవక్తలుగా తమను తాము ప్రకటించుకున్న నాలుగు వందల యాభై మంది వ్యక్తులను సంహరించారు.

**అథః సూచికలు**

**263.** 8 వ మరియు 9 వ వాక్యం యొక్క భావం

**264.** 6 వ వాక్యం యొక్క భావం

**265.** 12 వ వాక్యం నుంచి 17 వ వాక్యం వరకు గల భావం

**266.** ' ద్వితీయోపదేశకాండము', 17 వ అధ్యాయంలో 2 వ వాక్యం నుంచి 6 వ వాక్యం వరకు

కనుక పాస్టర్ గారి ఆరోపణ ప్రకారం దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) (మోషే) కు మరియు దైవప్రవక్త ఏలియా (అ) [268] కు, ఇంకాచెప్పాలంటే స్వయంగా అల్లాహ్‌కు................ ఇటువంటి విస్పష్టమైన విషయం గురించి ఖచ్చితంగా తెలియదు. అలాగే (అల్లాహ్ క్షమించుగాక) వారు మూర్ఖులు మరియు తెలివిమాలినవారు. ఎందుకంటే ఏ విషయమయితే పాస్టర్ గారి అభిప్రాయం ప్రకారం విస్పష్టమయినదో, బహిర్గతమయినదో అదే వారి దృష్టిలో మరుగుపరచబడియున్నది. వీరి విశ్వాసం ఇటువంటిదని విదితమవుతోంది. ఎందుకంటే క్రైస్తవుల దృష్టిలో పరిశుద్ధుడయిన పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో [269] ....... 1 వ అధ్యాయపు 25 వ వాక్యంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

**" దేవుని వెఱ్ఱితనము మనుష్య జ్ఞానము కంటె జ్ఞానము గలది, దేవుని బలహీనత మనుష్యుల**

అథః సూచికలు

**267** బయలు ( Baal ) అనే పదానికి శాబ్దిక అర్థం 'భర్త' లేదా 'యజమాని'. ఇశ్రాయేలీయులలో ఖగోళరాసులను మరియు విగ్రహాలను ఆరాధించడం వ్యాపించినప్పుడు వారు సూర్యుడికి లేదా బృహస్పతికి 'బయలు' అని పేరుపెట్టారు. అలాగే వారు దానిని పూజించనారంభించారు. ఆ తర్వాత ప్రజలు విగ్రహాలకు సైతం 'బయలు' అని పేరుపెట్టారు. అయితే ఇక్కడ ఆకాశ దేవత పేరే ఉద్దేశించబడినది. బైబిల్ లోని ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త హజ్రత్ ఇలియాస్ (అ) కాలంలో యూదా రాజ్యానికి చెందిన రాజయిన అహీయబు బయలు దేవత ఆరాధనను వ్యాపింపజేసినప్పుడు ఎందరో వ్యక్తులు తాము బయలు దేవత తరపున పంపబడిన ప్రవక్తలమని ప్రకటించుకున్నారు. అప్పుడు దైవప్రవక్త హజ్రత్ ఇలియాస్ (అ) అద్భుత కార్యాల ద్వారా వారిని తిరస్కరించి వారిని సంహరించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను విపులంగా బైబిల్ పాతనిబంధన గ్రంథంలోని ' ద్వితీయోపదేశకాండము' యొక్క 18 వ అధ్యాయంలో అధ్యయనం చేయవచ్చు.

**268** దైవప్రవక్త ఏలియా (అ) ఖుర్ఆన్ లో ' ఇలియాస్ (అ)' గా పేర్కొనబడ్డారు. అయితే తౌరాతు గ్రంథంలో ఈయన 'ఏలియా' గా పిలువబడ్డారు. ఈయన జననం దాదాపుగా క్రీస్తుపూర్వం 875 లో సంభవించింది మరియు మరణం క్రీస్తుపూర్వం 892 లో సంభవించింది.



**బలము కంటె బలమైనది "**

( అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక, 1 : 25 )

అనగా ఈ పాస్టర్ గారు ఏర్పరచుకున్న అభిప్రాయం [270] కంటే కూడా (అల్లాహ్ క్షమించుగాక) దేవుని అవివేకం పౌలు దృష్టిలో మరింత పటిష్ఠమైనది !!! అందుకే ఆయన అభిప్రాయం దేవుని ఆజ్ఞతో పోలిస్తే ఆమోదయోగ్యం కాదు.

ఈ వాక్కులను నమూనా కొరకు మేము బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథం నుంచి ఉల్లేఖించాము. మిగిలిన వాక్కులను మేము ఈ గ్రంథంలో ప్రతి సముచితమైన సందర్భంలో పేర్కొంటాము.

పాస్టర్ గారు ' మీజానుల్ హఖ్ ' యొక్క ప్రాచీన ప్రతిలో 252 వ పేజీలో ( ఇప్పుడు అది తొలగించివేయబడింది ) ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" కొందరు ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు, ఉదాహరణకు ఖాజీ బైజావీ ఈ విధంగా పేర్కొన్నారు: ' ఇఖ్‌నరబతిస్సఅతు వన్‌షఖ్ఖల్ ఖమరు ' అనే ఖుర్ఆన్ వాక్యంలో [271] 'అన్‌షఖ్ ' అనే పదం ' సయన్‌షఖ్' అనే పదం యొక్క అర్థాన్ని కలిగియున్నది "

ఈ విషయం తప్పు. ఎందుకంటే వాస్తవానికి ఖుర్ఆన్ వ్యాఖ్యాత అయిన ఖాజీ బైజావీ మరియు 'కష్షాఫ్ ' గ్రంథ రచయిత కొంతమందికి చెందిన ఈ వాక్కును ఉల్లేఖించి ఈ విషయాన్ని ఖండించారు. ఈ కారణంగా పండితుడయిన ఆలె హసన్ గారు తమ సమీక్షాత్మక గ్రంథంలో పాస్టర్ గారిపై అభ్యంతరాన్ని వ్యక్తం చేసి ఈ విధంగా పేర్కొన్నారు: ' పాస్టర్ గారు తప్పుగానయినా

అథః సూచికలు

**269**. కొరింథు అనేది గ్రీసు దేశపు దక్షిణ ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. ఇది బైబిల్ ఉర్దూ అనువాద గ్రంథంలో ' కొరింథస్' గా పేర్కొనబడింది. ఇంగ్లిష్ బైబిల్ అనువాద గ్రంథంలో ఇది Corinth గా పేర్కొనబడింది. ఇది ఎంతో ధనవంతమైన పట్టణంగా విరాజిల్లింది. ఇప్పటికీ దానికి చెందిన కొన్ని ఆనవాళ్ళు కనిపిస్తాయి. ప్రస్తుతం వాడుకలో ఉన్న బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని పౌలు యొక్క రెండు పత్రికలు ఈ పట్టణంలోని చర్చిల పేర వ్రాయబడియున్నాయి.

అర్థం చేసుకొనియుండాలి లేదా ప్రజలను మోసపుచ్చాలని కోరుకొనియుండవచ్చు. అందుకే పాస్టర్ గారు తమ క్రొత్త ప్రతిలో ఈ విషయాన్ని మార్చివేశారు.

# " హల్లుల్ ఇష్కాల్ " గ్రంథంలోని వాక్కులు

ఇక ఇప్పుడు మీరు ' హల్లుల్ ఇష్కాల్ ' అనే గ్రంథంలోని కొన్ని విషయాలను పరిశీలించండి. పాఠకులరా ! ఈ గ్రంథంలోని రెండు వాక్కులనయితే మీరు ' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథంలోని 5 వ [272] మరియు 11 వ వాక్కుకు అనుబంధంగా పేర్కొనబడిన విషయం వద్ద అధ్యయనం చేసియున్నారు. ఇక ఇప్పుడు నమూనా కొరకు పేర్కొనదలచిన ఏడు వాక్కులు మిగిలియున్నాయి. అవి క్రింద పేర్కొనబడుతున్నాయి:

## మూడవ వాక్కు

ఈ గ్రంథంలోని 105 వ పేజీలో పేర్కొనబడిన మూడవ వాక్కు ఈ క్రిందివిధంగా ఉన్నది:

" మేము దేవుడు మూడు వ్యక్తుల సమ్మేళనమని మేము పేర్కొనము. మేము చెప్పేదేమిటంటే దేవుడు మూడు సత్తాలు (అఖానీమ్)[273] ఏకత్వంలో ఇమిడియున్నాయి. మూడు

**అథః సూచికలు**

**270** అనగా 'ధర్మం నుంచి మరలిపోయినవానిని హతమార్చడం ధర్మసమ్మతం కాకుండా ఉండాలి.

**271** ఈ ఖుర్‌ఆన్ వాక్యానికి అర్థం ' ప్రళయదినం సమీపించింది మరియు చంద్రుడు రెండు ముక్కలయ్యాడు " ( ఒకవేళ ఈ వాక్యంలో ' అన్‌షఖ ' అనే పదాన్ని ' సయన్‌షఖ్ ' అనే పదం యొక్క అర్థాన్ని కలిగియున్నట్లుగా గ్రహించిన పక్షంలో ఈ వాక్యానికి అర్థం ' ప్రళయదినం సమీపించింది మరియు చంద్రుడు రెండు ముక్కలవబోతున్నాడు'.

**272** పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ఈ గ్రంథంలోని 299, 300, 301 మరియు 310 వ పేజీలను అధ్యయనం చేయగలరు.



సత్తాలు మరియు మూడు వ్యక్తుల మధ్య భూమ్యాకాశాల నడుమ ఉన్నంత వ్యత్యాసమున్నది."

ఇది కేవలం అపార్థం మాత్రమే. ఎందుకంటే 'అస్తిత్వం' అనేది వ్యక్తి లేకుండా ఉండజాలదు. అస్తిత్వపు అంశాలు ఉన్నట్లుగా మరియు ప్రత్యేకంగా ఉన్నట్లుగా, ఆ భిన్నత్వం యదార్థమే అయినప్పుడు, మనం భావించినప్పుడు, ఈ విషయానికి సంబంధించిన వివరణను వారు స్వయంగా తమ పుస్తకాలలో అందజేసియున్నప్పుడు, దేవునికి చెందిన మూడు అస్తిత్వ అంశాలు ఉనికిలో ఉన్నట్లుగా పేర్కొనడమనేది సరిగ్గా దేవుడు ముగ్గురు వ్యక్తుల సమ్మేళనంగా పేర్కొనడమే అవుతుంది.

అంతేగాకుండా ' ప్రార్థనల పుస్తకం ' ( ఇది ఆంగ్ల చర్చిలలో వాడుకలో ఉన్నది. దీనివైపుకు పాస్టర్ లూథరన్ చర్చి విధానంలో సుదీర్ఘకాలం పాటు అభిముఖుడయి ఉన్న తర్వాత చివరి వయస్సులో విరమించుకున్నారు. లండన్‌లో ఉర్దూ భాషలో రిచర్డ్ వాట్సన్ కు చెందిన ప్రచురణాలయంలో క్రీ.శ. 1818 లో ఇది ప్రచురితమయింది ) యొక్క 29 వ మరియు 30 వ వాక్యాలలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడియున్నది:

" ఓ పవిత్రుడా మరియు శుభప్రదుడా ! మూడుగా ఉన్న ఏకత్వమా, అనగా ముగ్గురు వ్యక్తులుగా ఉంటూనే ఒక్క దేవునిగా ఉన్నవాడా ! ఆందోళన చెందియున్న పాపాత్ములమయిన మమ్మల్ని కరుణించు "

ఇందులో ముగ్గురు వ్యక్తులకు సంబంధించిన వివరణ ఉన్నది.

**అథః సూచికలు**

**273.** ' అఖ్నూమ్ ' అనేది హిబ్రూ భాషకు చెందిన పదం. ఇది తర్వాత అరబీ భాషలోనూ ఉపయోగించబడింది. ఈ పదానికి 'సత్తా', 'మూలం', 'యాథార్థ్యం', 'అస్తిత్వ అంశం' అనే అర్థాలున్నాయి. ' దేవుడు మూడు సత్తాల సమ్మేళనం' అనేది క్రైస్తవుల ప్రసిద్ధ విశ్వాసం. అనగా 'అల్లాహ్', ' పరిశుద్ధాత్మ' మరియు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] అనే మూడు సత్తాల సమ్మేళనం అనేది క్రైస్తవుల విశ్వాసం. ' అఖ్నూమ్ ' అనే పదానికి బహువచనం 'అఖానీమ్'. పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క నాల్గవ అధ్యాయంలో ఈ విషయానికి సంబంధించిన పూర్తి వివరాలు విపులంగా పేర్కొనబడతాయి.

# నాల్గవ వాక్కు

ఈ గ్రంథంలోని 121 వ పేజీలో ఈ క్రిందివిధంగా ఉన్నది:

" నిస్సందేహంగా కొంతమంది పండితుల అభిప్రాయం కేవలం మత్తయి సువార్త విషయంలో ఈ విధంగా ఉన్నది : బహుశా అది హిబ్రూ భాషలో[274] లేదా అరామిక్ భాషలో[275] ఉన్నది. అయితే అది తర్వాత గ్రీకు భాషలో అనువదించబడింది. కానీ దాదాపుగా నిజం ఏమిటంటే ఇది ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క సహచరుడయిన మత్తయి[276] దీనిని ( మత్తయి సువార్త) ను సైతం గ్రీకు భాషలోనే వ్రాసియుండవచ్చు "

ఇక్కడ ' కొంతమంది పండితుల అభిప్రాయం ' అని పేర్కొనడం మరియు ' దాదాపుగా

**అథః సూచికలు**

**274** వాస్తవానికి యూదులను ' హెబ్రీయులు' (ఇబ్రానీ ) అని పేర్కొంటారు. వీరు 'ఆబిర్' అనే మూలపురుషునికి సంబంధించినట్టివారు. 'ఆబిర్' అనేది దైవప్రవక్త హజ్రత్ యాఖూబ్ (అ) గారి బిరుదు. ఈ నామకరణం విషయంలో శబ్దకోశ పండితుల మధ్య అభిప్రాయభేదాలున్నాయి. ఇంగ్లీష్ భాషలో వీరిని Hebrews అంటారు.

**275** అరామాయీ లేదా అరామీ (అరామిక్) భాషకు సంబంధించిన ప్రస్తావన 'దానియేలు గ్రంథం' ( 2 : 4 ) లో ఉన్నది. దీనిని సిరియాక్ ( Syriack ) అని పేర్కొనడం జరిగింది.

**276** మత్తయి ( Maththew ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండు మంది శిష్యులలో ఒకరు. ఈయన పాలస్తీనాలోని ఒకానొక పట్టణమయిన కఫర్నాహుమ్ ( Capharnaum ) లో శిస్తును వసూలు చేసేందుకై నియోగించబడ్డారు. ఈయన హతమార్చబడ్డారు. అయితే ఈయనను ఎప్పుడు మరియు ఎక్కడ హతమార్చడం జరిగిందో తెలియదు. ప్రస్తుతం వాడుకలో ఉన్న బైబిల్ లోని క్రొత్తనిబంధన గ్రంథంలోని నాలుగు సువార్తలలో ఒక సువార్త ఈయన వైపుకే ఆపాదించబడియున్నది. ఈ సువార్తను క్రైస్తవులు ఎంతో ప్రాచీనమైన సువార్తగా విశ్వసిస్తారు, వాస్తవానికి అది ఆయనచే వ్రాయబడకపోయినప్పటికీ.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



నిజం ఏమిటంటే ' అని పేర్కొనడం అనే రెండు విషయాలూ తప్పే. ఈ విషయం పాఠకులకు వారిచే చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క రెండవ అధ్యాయంలో లక్ష్యం - 3 యొక్క ఋజువు నెం. 18[277] ద్వారా త్వరలోనే విదితమవుతుంది. పైన పేర్కొనబడిన విషయంలో మూడు పదాలు పరిశీలించదగినవి. మొదటిది ' కొంతమంది పండితుల అభిప్రాయం ' , రెండవది 'బహుశా' అనే పదం, మూడవది ' దాదాపుగా నిజమేమిటంటే ' . ఈ మూడు పదాలూ ఉమ్మడిగా నిరూపిస్తున్న విషయమేమిటంటే ఈ ఆరోపణ విషయంలో వారి వద్ద మూలానికి సమీపమయిన ప్రామాణిక ఆధారమేదీ లేదు, కేవలం వారు పేర్కొనేదంతా కేవలం అంచనాపూర్వకంగానే పేర్కొంటున్నారు.

# ఐదవ వాక్కు

ఈ గ్రంథంలోని 145 వ పేజీలో ఈ క్రిందివిధంగా ఉన్నది:

" ఖచ్చితమైన, నిజమైన విషయమేమిటంటే రెండవ మరియు మూడవ సువార్త ( అనగా మార్కు సువార్త మరియు లూకా సువార్త ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు వ్రాసినట్టివి కావు. "

ఆ తర్వాత 146 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" అన్ని ప్రాచీన క్రైస్తవ గ్రంథాలలో వివిధ సందర్భాలలో పేర్కొనబడిన మరియు ఆధారప్రమాణాలకు సంబంధించిన గ్రంథాలలో ఎన్నో ఆధారప్రమాణాల ద్వారా నిరూపితమయిన విషయమేమిటంటే ప్రస్తుత బైబిల్‌ను, అనగా క్రొత్తనిబంధనను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు వ్రాశారు. అలాగే అది ప్రారంభంలో ఎలా ఉన్నదో ఇప్పుడూ అలానే ఉన్నది. ఇది తప్ప ఏ కాలంలోనూ మరే ఇతర బైబిల్ లేదు "

మేము ఇంతకుముందరి వాక్కులో ఉల్లేఖించిన మూడు వాక్కులూ మరియు పైన పేర్కొనబడిన ఈ వాక్కు పరస్పరం ఎంతగా ఖండించుకుంటున్నాయో పరిశీలించండి. ఎందుకంటే

**అథః సూచికలు**

**277** పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క 2 వ సంపుటి యొక్క 118 వ పేజీని అధ్యయనం చేయగలరు.

ఇంతకుముందరి వాక్కుల ద్వారా ఈ విషయానికి సంబంధించి మూలానికి సమీపమైన ఆధారప్రమాణమేదీ లేదనే విషయం, అనగా 'దీనిని ఫలానా వ్యక్తి వ్రాసాడు', 'ఫలానా భాషలో ఉన్నది' మరియు ' ఫలానా వ్యక్తి దీనిని అనువదించడం జరిగింది' వంటి ఆధారప్రమాణమేదీ లేదనే విషయం విదితమవుతుంది.

ఇక మూడవ వాక్కు బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథాన్ని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు వ్రాసినట్లుగా తెలియజేస్తున్నది. ఈ విషయం ఆధారప్రమాణాలకు సంబంధించిన గ్రంథాలలో ఎన్నో ఆధారప్రమాణాల ద్వారా నిరూపితమయి ఉన్నది మరియు అన్ని ప్రాచీన క్రైస్తవ గ్రంథాలలో ఇది నిరూపితమయి ఉన్నది. అంతేగాకుండా స్వయంగా ఆయనే ఐదవ వాక్కులో రెండవ మరియు మూడవ సువార్తను ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు వ్రాయలేదనే విషయాన్ని అంగీకరించారు. అయితే తర్వాతి వాక్కులో స్వయంగా అందుకు విరుద్ధంగా బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథాన్ని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులే వ్రాసారని వాదించారు.

అలాగే ఆయన ఇంతకుముందరి వాక్కులో 'కొంతమంది పండితుల అభిప్రాయం మత్తయి సువార్త విషయంలో ఏవిధంగా ఉన్నదంటే వారి అభిప్రాయం ప్రకారం బహుశా అది హిబ్రూ భాషలో లేదా అరామిక్ భాషలో ఉండి ఉండవచ్చు ' అని పేర్కొన్నారు. అయితే ఆఖరి వాక్కులో దానికి విరుద్ధంగా ' ఈ బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథం ప్రారంభంలో ఎలా ఉన్నదో నేటికీ ఖచ్చితంగా అలాగే ఉన్నది ' అని ఆయన వాదించారు. అదేవిధంగా పాఠకులకు త్వరలోనే ఒకటవ అధ్యాయం యొక్క 2 వ ప్రకరణంలో యాకోబు వ్రాసిన పత్రిక మరియు యూదా వ్రాసిన పత్రిక, హెబ్రీయులకు వ్రాసిన పత్రిక మరియు పేతురు వ్రాసిన రెండవ పత్రిక, అలాగే యోహాను [278] వ్రాసిన రెండవ మరియు మూడవ పత్రిక అనేవాటిని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల వైపుకు ఆపాదించడం అనేది ఎటువంటి ఆధారప్రమాణమూ లేకుండానే జరిగింది. ఇవి క్రీ.శ. 363 వరకు సందేహాస్పదమైనవిగానే పరిగణించబడేవి. అదేవిధంగా యోహాను ప్రకటనల గ్రంథము క్రీ.శ. 397 వరకు ఆపాదింపు విషయంలో సందేహాస్పదమయిన గ్రంథంగానే పరిగణించబడేది. చివరకు నాయిస్ [279] సభలు మరియు లూడీషియా [280] సభలో సైతం ఇవి సందేహాస్పదమైనవిగానే పరిగణించబడ్డాయి. అలాగే ఇవి తిరస్కరించబడినవిగా పేర్కొనబడ్డాయి. ఇక



సిరియానీ [281] చర్చిలయితే ప్రారంభం నుంచి నేటివరకు పేతురు వ్రాసిన రెండవ పత్రిక, యూదా

**అథః సూచికలు**

**278** జెబెదయి కుమారుడయిన యోహాను ( John ) ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క పన్నెండుమంది శిష్యులలో ప్రత్యేకమైన స్థాయిని కలిగినవారు. బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని నాలుగు సువార్తలలో నాల్గవ సువార్త ఈయన వైపుకే ఆపాదించబడియున్నది. అలాగే బైబిల్ క్రొత్తనిబంధన గ్రంథంలోని మూడు పత్రికలు మరియు ప్రకటనల గ్రంథము సైతం ఈయన వైపుకే ఆపాదించబడియున్నాయి. ఈయన జీవిత పర్యంతం యూదుల హింసలను భరించారు. క్రీస్తుశకం మొదటి శతాబ్దంలో ఈయన మరణించారు. గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే క్రైస్తవులు దైవప్రవక్త హజ్రత్ యహ్యా (అ) ను సైతం 'యోహాను' గా పేర్కొంటారు. కానీ ఆయన పేరుకు ముందు వారు ' విశ్వసనీయుడయిన' అనే పదాన్ని జోడిస్తారు. అయితే ఇక్కడ ఆయన గురించి పేర్కొనబడలేదు.

**279** 'నాయిస్' అనేది రోముకు చెందిన ఒక పట్టణం పేరు. ఇక్కడ క్రీ.శ. 325 లో కాన్స్టంటైన్ రాజు క్రైస్తవ పండితులతో కూడిన ఒక మహాసభను నిర్వహించాడు, తద్వారా సందేహాస్పద గ్రంథాల విషయంలో ఏదయినా సత్యం రూఢి అవాలని. ఆ సభ 'యూదియ' గ్రంథం తప్ప అన్నిటినీ ఎప్పటివలె సందేహాస్పదమయినవిగా తీర్మానించారు.

**280** లూడీషియా సభ సైతం క్రీ.శ. 364 లో ఈ లక్ష్యం కొరకే నిర్వహించబడింది. అందులో 'యూదియ ' గ్రంథమే కాకుండా ఏడు గ్రంథాలు సైతం తప్పనిసరిగా ఆమోదించవలసిందిగా తీర్మానించబడింది.

**281** 'సిరియానీ' అనేది వాస్తవానికి ఒక భాష ఈ భాషను మాట్లాడేవారు సుమారు క్రీస్తుశకం ఐదవ శబాబ్దంలో అంతియొకయ కు చెందిన చర్చి నుంచి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] విషయంలో విభేదించి వేరయిపోయారు. అందుకే వారు నెలకొల్పిన చర్చిలను 'సిరియానీ చర్చీలు' అని పేర్కొంటారు. ఈ వర్గం పేరు ' మోనో ఫిసైట్స్ ' ( Mono physites ). ఈ వర్గానికి చెందినవారి సంఖ్య దాదాపు పదునాలుగు లక్షలు. ఈ వర్గం ఇతర క్రైస్తవులతో పోలిస్తే దేవుని ఏకత్వపు విశ్వాసాన్ని కలిగియున్నది. చూడండి: ' షార్ట్ హిస్టరీ ఆఫ్ ది చర్చ్ ', రచన: క్లార్క్, పేజీ : 121, లండన్ నుంచి క్రీ.శ. 1948 లో ప్రచురితం.

వ్రాసిన పత్రిక మరియు యోహాను వ్రాసిన రెండు పత్రికలను మరియు ప్రకటనల గ్రంథాన్ని తిరస్కరిస్తూనే వచ్చాయి. అలాగే అరేబియాలోని చర్చీలన్నీ వాటిని తిరస్కరించాయి. అలాగే స్వయంగా పేర్కొనబడిన పాస్టర్ గారు సైతం క్రీ.శ. 1855 లో ప్రచురించబడిన ' మబాహిసహ్ ముహర్రఫహ్ ' ( ప్రక్షిప్తానికి గురయిన చర్చలు ) [282] అనే పుస్తకంలో యొక్క 38 వ మరియు 39 వ పేజీలలో పేర్కొనబడిన పుస్తకాల విషయంలో ఈ విధంగా అంగీకరించారు: ' ఈ పుస్తకాలన్నీ పూర్వకాలంలో బైబిల్‌లో చేర్చబడలేదు'. అలాగే పేతురు వ్రాసిన రెండవ పత్రిక మరియు యూదా వ్రాసిన పత్రిక, యోహాను వ్రాసిన రెండు పత్రికలు మరియు ప్రకటనల గ్రంథము కూడా చేర్చబడలేదు. అలాగే యోహాను సువార్త యొక్క 2 వ అధ్యాయంలో 2 వ వాక్యం నుంచి 11 వ వాక్యం వరకు మరియు యోహాను వ్రాసిన మొదటి పత్రిక యొక్క 5 వ అధ్యాయపు 7 వ వాక్యం సైతం చేర్చబడలేదు. అందుకే మా మిత్రులు ' ఇస్తిఫ్‌సార్ ' గ్రంథ రచయిత ఈ వాక్కులను ఉల్లేఖించిన తర్వాత ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఈ పాస్టర్ పిచ్చివానిగా గోచరిస్తున్నాడని తప్ప మరి మేము ఇంకేమి చెప్పగలము?"

## ఆరవ వాక్కు

ఈ గ్రంథంలోని 146 వ పేజీలో ఈ క్రిందివిధంగా ఉన్నది:

" సల్‌సూస్ క్రీస్తువకం రెండవ శతాబ్దానికి చెందిన విగ్రహారాధకులయిన పండితులలో ఒకరు. ఈయన క్రైస్తవ మత ఖండనలో ఒక పుస్తకం వ్రాశారు. అందులోని ఎన్నో వాక్కులు

**అథః సూచికలు**

**282** పాస్టర్ ఫాండర్ కు మరియు మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ( ప్రస్తుతం చదవబడుతున్న ఈ 'సత్య ప్రకటన ' అనే గ్రంథానికి మాతృక అయిన 'ఇజ్‌హారుల్ హఖ్' అనే గ్రంథ రచయిత) నడుమ జరిగిన సంవాదానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ స్వయంగా పాస్టర్ ఫాండర్ ఒక పుస్తకాన్ని రచించి ప్రచురించారు. కానీ అందులో ఆయన ఎంతగానో ప్రక్షిప్తానికి (అనగా మార్పులూచేర్పులకు) పాల్పడడం జరిగింది. అందుకే మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు ఆ గ్రంథాన్ని ' మబాహిసహ్ మహ్‌రూఫహ్ ' ( ప్రక్షిప్తానికి గురయిన చర్చలు ) అనే పేరుతో స్మరిస్తారు.



నేటివరకూ ఉన్నాయి. కానీ ఆయన ఏ చోటా ' బైబిల్ ' ను ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు వ్రాయలేదని పేర్కొనలేదు. "

అయితే ఈ విషయం రెండు రకాలుగా తప్పని మేము పేర్కొంటాము. మొదటిది ఎందుకంటే ఆయన స్వయంగా ఆ పుస్తకం నేడు అందుబాటులో లేదనే విషయాన్ని, కేవలం అందులోని కొన్ని వాక్కులు మాత్రమే మిగిలియున్నాయనే విషయాన్ని అంగీకరిస్తున్నారు. మరి సల్‌సూస్ ఎక్కడా తన గ్రంథంలో ఆ విధంగా పేర్కొనలేదని ఆయన ఎలా విశ్వసిస్తున్నారు? మా అభిప్రాయం ప్రకారం నిశ్చితమయిన విషయమేమిటంటే...

ప్రొటెస్టెంట్ వర్గీయులు ఏవిధంగానయితే ఆ కాలంలో తమ వ్యతిరేకులకు చెందిన వాక్కులను ఉల్లేఖించేవారో, అదేవిధంగా క్రీస్తుశకం మూడవ శతాబ్దం మరియు ఆ తర్వాతి కాలానికి చెందిన క్రైస్తవులు సైతం ఏవిధంగానయితే తమ వ్యతిరేకులకు చెందిన వాక్కులను ఉల్లేఖించేవారో, అదేవిధంగా ఆరీజెన్ [283] తన రచనలలో సల్‌సూస్ కు చెందిన వాక్కులను ఉల్లేఖించారు. ఆయన కాలంలో క్రైస్తవ వర్గంలో అబద్ధమాడడం మరియు మోసానికి పాల్పడడం మతపరంగా సమ్మతమైన చర్యగా భావించబడేది. పాఠకులకు ఈ విషయం త్వరలోనే వారిచే చదవబడుతున్న ఈ 'సత్య ప్రకటన' అనే గ్రంథం యొక్క రెండవ అధ్యాయంలో ఉపదేశం నెం. 3, వాక్కు నెం : 6 ద్వారా విదితమవుతుంది. ఇక ఆరీజన్ గారు అసత్య గ్రంథాలను కల్పించి వాటిని ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల వైపుకు లేదా వారి అనుచరుల వైపుకు లేదా ఏ ప్రసిద్ధ క్రైస్తవ బోధకుని వైపుకయినా ఆపాదించడాన్ని ధర్మసమ్మతమైనదిగా తీర్మానించినవారిలో ఒకరు. ఈ

**అథః సూచికలు**

**283** ఆరీజెన్ ( Origen ) ప్రాచీనకాలానికి చెందిన క్రైస్తవ పండితులలో ప్రత్యేకమైన స్థాయిని కలిగియున్నారు. ( జననం క్రీ.శ. 185, మరణం. క్రీ.శ. 254 ). ఈయన ఆరువేల (6000) గ్రంథాలు రచించారని క్రైస్తవులు పేర్కొంటారు. కానీ పరిశోధకులు ఈ విషయాన్ని నిరాధారమైనదిగా కొట్టిపారేశారు. అయినప్పటికీ ఈయన రచించిన గ్రంథాలెన్నో ఉన్నాయి. వాటిలో అత్యధికం మతం గురించే వ్రాయబడినట్టివి. ఈయన బైబిల్ విద్యలలో ప్రత్యేక పాండిత్యాన్ని కలిగియున్న వ్యక్తిగా పరిగణించబడతారు.

విషయానికి సంబంధించిన వివరణ క్రీ.శ. 1848 లో ప్రచురించబడిన విలియమ్ మ్యూర్ చే ఉర్దూ భాషలో రచించబడిన 'తారీఖె కలీసా ' (చర్చి చరిత్ర) అనే గ్రంథం యొక్క 3 వ అధ్యాయం యొక్క 3 వ భాగంలో అందజేయబడియున్నది. మరి ఇటువంటి పరిస్థితిలో ఈ ముఫ్తీ గారి ఉల్లేఖనాన్ని ఎలా విశ్వసించగలము? నేను స్వయంగా ఆ చర్చల విషయంలో నా వైపుకు ఆపాదించబడిన అబద్ధపు వాక్కులను కళ్ళారా చూశాను. వాటిని పాస్టర్ ఫాండర్ గారు ప్రక్షిప్తానికి గురిచేసి ప్రచురించారు. అందుకే ఆంగ్లేయుల ప్రభుత్వంతో సంబంధాన్ని కలిగియున్న, నాకు మరియు పాస్టర్ ఫాండర్ గారికి మధ్య జరిగిన సంవాదంలో పాల్గొన్నవారిలో చేరియున్న సయ్యద్ అబ్దుల్లాహ్ గారు సమస్త సంవాదాన్ని మొదట ఉర్దూలో, తర్వాత ఫార్సీ భాషలో అనువదించి, రెండింటినీ అక్బరాబాద్ లో ముద్రింపజేశారు. ఆయన సంక్షిప్తంగా ఒక పుస్తకం వ్రాసి దాని మీద విశ్వసనీయ వ్యక్తులకు చెందిన ముద్రలను మరియు సాక్ష్యాలను అందజేయడం ఆవశ్యకమని భావించారు. ఉదాహరణకు నగర నేతలు మరియు ఆంగ్లేయ ప్రభుత్వం యొక్క సభ్యులయిన ఖాజియుల్ ఖజాహ్ ముహమ్మద్ అసదుల్లాహ్, ముఫ్తీ రియాజుద్దీన్ మరియు ఫాజిల్ అమ్జద్ అలీ మొదలయినవారు.

రెండవ కారణమేమిటంటే ఈ విషయం వాస్తవం రీత్యానూ సముచితం కాదు. ఎందుకంటే సల్సూస్ క్రీస్తుశకం రెండవ శతాబ్దంలో ధైర్యంగా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" క్రైస్తవులు సువార్తలను మూడు లేదా నాలుగు పర్యాయాలు మార్చివేశారు. ఇంకాచెప్పాలంటే అంతకంటే ఎక్కువ పర్యాయాలు మార్చివేశారు. వారు ఏవిధంగా మార్చివేశారంటే అందులోని అంశాలు సైతం మారిపోయాయి "

అదేవిధంగా మానీకీజ్ వర్గానికి చెందిన గొప్ప పండితుడయిన ఫాస్టస్ క్రీస్తుశకం నాల్గవ శతాబ్దంలో బహిరంగంగా ఈ క్రిందివిధంగా ప్రకటించారు:

" పరిశోధించబడి నిగ్గుతేల్చబడిన విషయమేమిటంటే ఈ క్రొత్తనిబంధన గ్రంథాన్ని స్వయంగా ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] లేదా ఆయన శిష్యులు రచించలేదు. పేరు తెలియని వ్యక్తి ఎవరో దీనిని రచించడం జరిగింది. అయితే అందులో వ్రాయబడిన స్థితిగతులకు సంబంధించిన సమాచారాన్ని నేరుగా తాను పొందని కారణంగా ప్రజలు తన రచనను విశ్వసించరనే ఉద్దేశ్యంతో దానిని ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు లేదా వారి సహచరుల వైపుకు అతడు ఆపాదించడం జరిగింది. ఆ విధంగా తప్పులు మరియు పరస్పర విరుద్ధమైన



విషయాలతో కూడిన గ్రంథాన్ని అతడు రచించి ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను విశ్వసించేవారికి ఎంతో తీవ్రమైన కష్టాన్ని కలుగజేశారు. "

ఈ విషయం పాఠకులకు వారిచే చదవబడుతున్న ఈ గ్రంథం యొక్క 2 వ అధ్యాయంలో ఉపదేశం నెం. 2 ద్వారా విదితమవుతుంది.

# ఏడవ వాక్కు

ఈ గ్రంథంలోని 105 వ పేజీలో ఈ క్రిందివిధంగా ఉన్నది:

" ఏ దైవప్రవక్తా ఆవుదూడను పూజించలేదు. కేవలం దైవప్రవక్త హజ్రత్ హారూన్ (అ) (అహరోను) మాత్రమే ఒక పర్యాయం యూదుల పట్ల భయపడుతూ పూజించడం జరిగింది. అయితే ఆయన దైవప్రవక్త కారు, కేవలం ఒక యాజకుడు మాత్రమే మరియు దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) (మోషే) యొక్క దూత మాత్రమే. "

పైన పేర్కొనబడిన విషయంలో రెండు రకాల సందేహాలు తలెత్తుతాయి. ఒకటి ఎందుకనగా ఈ సమాధానం సంపూర్ణం కాదు. ఎందుకంటే ' ఇస్తిఫ్సార్ ' గ్రంథ రచయిత ఆవుదూడను పూజించడం మరియు విగ్రహాలను పూజించడం అనే రెండింటిపై ఉమ్మడిగా అభ్యంతరాన్ని వ్యక్తం చేయడం జరిగింది. కానీ పాస్టర్ ఫాండర్ గారు విగ్రహారాధనకు సంబంధించి సమాధానమివ్వకుండా మౌనం వహించారు. ఈ విషయానికి సంబంధించి ఒక్క పదాన్ని సైతం ఆయన పేర్కొనలేదు. ఎందుకంటే ఈ విషయంలో ఆయన నిశ్చయంగా వివశుడు. ఆయన వివశుడు కాకుండా ఎందుకు ఉంటారు? దైవప్రవక్త హజ్రత్ సులైమాన్ (అ) (సొలొమోను) గురించి తౌరాతు గ్రంథంలో ఈ విధంగా పేర్కొనబడియున్నది: ఆయన తన చివరి దశలో ధర్మం నుంచి మరలిపోయి విగ్రహారాధనను స్వీకరించారు. అలాగే ఆయన విగ్రహాలయాలను నిర్మింపజేశారు. ఈ విషయానికి సంబంధించిన వివరణ బైబిల్ పాతనిబంధన గ్రంథంలోని ' రాజులు మొదటి గ్రంథం' యొక్క 1 వ అధ్యాయంలో [284] లభిస్తుంది.

రెండవ కారణమేమిటంటే ఆయన దైవప్రవక్త హజ్రత్ హారూన్ (అ) (అహరోను) అసలు

**అధః సూచికలు**

**284** 2 వ వాక్యం నుంచి 13 వ వాక్యం వరకు

దైవప్రవక్తే కారని ఆరోపించారు. కానీ ఈ ఆరోపణ ఖచ్చితంగా తప్పు. ఇన్షా అల్లాహ్ ఈ విషయం పాఠకులకు 6 వ అధ్యాయంలో ' దైవప్రవక్త హజ్రత్ హారూన్ (అ) (అహరోను) స్థితిగతులకు సంబంధించిన ప్రసంగంలో విదితమవుతుంది.

## ఎనిమిదవ వాక్కు

పాస్టర్ గారు ఈ గ్రంథంలోని 152 వ పేజీలో ఆగస్టైన్ [285] యొక్క వాక్కును ఈ క్రిందివిధంగా ఉల్లేఖించారు:

" పరిశుద్ధ గ్రంథాలను ప్రక్షిప్తానికి గురిచేయడమనేది ఏ కాలంలోనూ సాధ్యపడలేదు. ఎందుకంటే ఒకవేళ ఏ వ్యక్తయినా ఆ విధంగా చేయాలని సంకల్పించినప్పటికీ పరిశుద్ధ గ్రంథాలకు చెందిన ప్రతులు ప్రాచీన కాలం నుంచి ఉనికిలో ఉన్న కారణంగా వెనువెంటనే ఆ విషయం గురించి తెలిసిపోతుంది. "

ఈ విషయానికి సంబంధించి కూడా రెండు రకాల సందేహాలు ఉత్పన్నమవుతాయి. మొదటిది ఏమిటంటే హెన్రీ వాస్కాట్ వ్యాఖ్యాన గ్రంథం యొక్క మొదటి సంపుటి లో ఆగస్టైన్ కు చెందిన వాక్కు ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

" నిజంగానే యూదులు తౌరాతు గ్రంథానికి చెందిన హిబ్రూ ప్రతులను తమ పూర్వీకులయిన పెద్దల కాలానికి చెందిన స్థితిగతుల విషయంలో, అనగా తుపానుకు ముందు గడచిన సంఘటనల విషయంలో లేదా తుపానుకు తర్వాత దైవప్రవక్త హజ్రత్ మూసా (అ)

---

**అధః సూచికలు**

**285** ఆగస్టైన్ ( St. Augustine ) క్రైస్తవులకు చెందిన ప్రసిద్ధ బిషప్ మరియు తత్త్వవేత్త. ఈయన క్రీ.శ. 354 లో ఆఫ్రికాలో జన్మించారు. క్రీ.శ. 396 లో హబతూ యొక్క బిషప్ గా ఈయన నియుక్తులయ్యారు. క్రీ.శ. 430 లో ఈయన మరణించారు. లాటిన్ భాషలో ఈయన వ్రాసిన గ్రంథాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవలే ఈయన వ్రాసిన గ్రంథాలు ఇంగ్లిష్ భాషలో అనువదించబడిన న్యూయార్క్ నుంచి ' బేసిక్ రైటింగ్స్ ఆఫ్ సెయింట్ ఆగస్టైన్ ' పేరుతో ప్రచురించబడింది. ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన నాయకులు ఈయన రచనల ద్వారా ఎంతగానో ప్రయోజనం పొందారు.



(మోషే) కాలం వరకు సంభవించిన సంఘటనల విషయంలో ఖచ్చితంగా ప్రక్షిప్తానికి గురిచేశారు. మతపరమైన విద్వేషం మరియు శత్రుత్వం వారిచే ఈ పని చేయించింది. ప్రాచీన కాలానికి చెందిన క్రైస్తవుల సిద్ధాంతం కూడా ఇదేవిధంగా ఉంది. యూదులు క్రీ.శ. 130 లో తౌరాతు గ్రంథం విషయంలో ప్రక్షిప్తానికి పాల్పడినట్లుగా వారు పేర్కొంటారు "

దీనినిబట్టి విదితమయిన విషయమేమిటంటే ఆగస్టైన్ మరియు ప్రాచీన కాలానికి చెందిన క్రైస్తవులు తౌరాతు గ్రంథం ప్రక్షిప్తానికి గురయిన విషయాన్ని అంగీకరించేవారు. వారి ఆరోపణ ఏమిటంటే ఆ ప్రక్షిప్తం క్రీ.శ. 130 లో సంభవించింది. పేర్కొనబడిన వ్యాఖ్యానం పాస్టర్ ఫాండర్ గారు పేర్కొన్న వివరణకు పూర్తి విరుద్ధంగా ఉంది. కానీ ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన క్రైస్తవ పండితుల దృష్టిలో ఈ వ్యాఖ్యానం ఎంతో విశ్వసనీయమైనది. అందుకే దానితో పోలిస్తే పాస్టర్ ఫాండర్ గారి వివరణే ఖచ్చితంగా తిరస్కరించదగినది. అయితే పేర్కొనబడిన వ్యాఖ్యాన గ్రంథం కంటే కూడా గొప్ప స్థాయిలో విశ్వసనీయమైన గ్రంథం ద్వారా ఒకవేళ పాస్టర్ గారు పేర్కొన్న విషయం ఉల్లేఖించబడినదనే విషయం నిరూపితమయిన పక్షంలో మేము ఆయనచే ఉల్లేఖించబడిన విషయం సరియైనదే అనేందుకు గాను ఆధారాన్ని కోరతాము. ఏ విశ్వసనీయమైన గ్రంథం ద్వారా ఆయన ఆ విషయాన్ని ఉల్లేఖించారో తప్పనిసరిగా చెప్పవలసిన బాధ్యత ఆయనపైనే మోపబడుతుంది.

రెండవది ఏమిటంటే క్రీస్తుశకం రెండవ శతాబ్దం నుంచి అనుకూలురు మరియు వ్యతిరేకులు అందరూ అది ప్రక్షిప్తానికి గురయినదని బహిరంగంగా ప్రకటిస్తూ వచ్చారు. క్రైస్తవ మతానికి చెందిన పరిశోధకులు ప్రక్షిప్తానికి సంబంధించిన మూడు రకాలుగానూ బైబిల్ పాతనిబంధన గ్రంథం మరియు క్రొత్తనిబంధన గ్రంథానికి చెందిన పుస్తకాలలో ఎన్నోచోట్ల ప్రక్షిప్తం చోటుచేసుకుందనే విషయాన్ని అంగీకరిస్తారు. ఈ విషయం పాఠకులకు వారిచే చదవబడుతున్న ఈ ' సత్య ప్రకటన' అనే గ్రంథం యొక్క 2 వ అధ్యాయంలో విదితమవుతుంది. 'ఇస్తిబ్షార్' గ్రంథ రచయిత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ, అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ క్రింద ఉటంకించబడిన విషయాన్ని పేర్కొన్నారు. దానికంటే మించిన విస్పష్టమైన విషయం మరేది కాగలదు?

" పాస్టర్ గారి దృష్టిలో అసలు ప్రక్షిప్తం నిరూపించబడడమంటే ఏమిటో తెలియదు. బహుశా పాస్టర్ గారి దృష్టిలో ప్రక్షిప్తం నిరూపించబడడమంటే 'ప్రక్షిప్తానికి పాల్పడే వ్యక్తి ఆంగ్లేయుల న్యాయస్థానంలో బంధించబడి తీసుకురాబడాలి మరియు మోసకారితనానికి పాల్పడడమనే నేరానికి గాను జీవితఖైదు శిక్షకు గురికావాలి' అనేది కావచ్చు. "

**ఆవశ్యక నోట్ :** పాస్టర్ ఫాండర్ గారు ప్రక్షిప్తం చోటుచేసుకోలేదనే విషయాన్ని నిరూపించేందుకై ఎటువంటి సంభావ్యతలను మరియు శంకలను పేర్కొంటారంటే వాటిని ఒక అజ్ఞాని సైతం హద్దులను అతిక్రమించడంగా భావిస్తాడు. ఉదాహరణకు ఆయన ఒకచోట ఈ క్రిందివిధంగా పేర్కొంటారు:

" ఎవరు ప్రక్షిప్తానికి పాల్పడ్డారు? ఏ కాలంలో పాల్పడ్డారు? ఏ లక్ష్యంతో పాల్పడ్డారు? ప్రక్షిప్తానికి గురయిన పదాలు ఎక్కడున్నాయి? "

అల్హమ్దులిల్లాహ్ ! వారికి చెందిన పెద్దలు ఈ విషయంలో మాకు సంబంధించిన ఈ క్లిష్టతను సైతం సులభతరం గావించారు. వారు ఈ విధంగా తెలియజేశారు: యూదులు తౌరాతు గ్రంథం విషయంలో ప్రక్షిప్తానికి పాల్పడ్డారు. ప్రక్షిప్తానికి వారు పాల్పడిన కాలం క్రీ.శ. 130. వారు ఆ విధంగా ప్రక్షిప్తానికి పాల్పడడానికి కారణం క్రైస్తవ ధర్మం పట్ల విద్వేషం మరియు శత్రుత్వం మరియు గ్రీకు అనువాద గ్రంథాన్ని అవిశ్వసనీయమైనదిగా నిరూపించడం. ఇక ప్రక్షిప్తానికి గురయిన పదాలలో పూర్వీకుల కాలానికి చెందిన సంఘటనలు ఏ పదాల ద్వారా వ్యక్తీకరించబడ్డాయో ఆ పదాలు చేరియున్నాయి. ఏసు [ద్రైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తౌరాతు గ్రంథాన్ని ధృవీకరిస్తూ సాక్ష్యం పలికినట్లుగా క్రైస్తవులు పేర్కొనడమనేది ఈ విషయాన్ని అంగీకరించినప్పటికీ నష్టానికి గురికాదు. ఎందుకంటే క్రైస్తవుల ప్రకటన ఏసు [ద్రైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ఆకాశాల పైకి దివ్యారోహణం గావించిన తర్వాత ఎంతోకాలానికి వెలువరించబడింది. అలాగే ఆ విధంగా ప్రకటించినది ప్రాచీన కాలానికి చెందిన అత్యధిక క్రైస్తవులే గానీ, కేవలం ముగ్గురు లేదా నలుగురు కాదు.

# తొమ్మిదవ వాక్కు

పాస్టర్ గారు ఈ గ్రంథంలోని 121 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" బైబిల్ (సువార్త) ఏసు [ద్రైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యుల ద్వారా దివ్య ప్రేరేపణగా వ్రాయబడింది. ఈ విషయం స్వయంగా బైబిల్ ద్వారా మరియు ప్రాచీన క్రైస్తవ గ్రంథాల ద్వారా నిరూపితమయినది మరియు విస్పష్టమైనది. "

ఆ తర్వాత ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:



" ఏసు [ద్రైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క శిష్యులు ఏసు [ద్రైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క వాక్కులను, ఆయన బోధనలను మరియు స్థితిగతులను దివ్యప్రేరణను పొంది వ్రాయడం జరిగింది. "

ఇది కూడా మేము 'హల్లుల్ ఇష్కాల్ ' గ్రంథంలోని 4 వ మరియు 5 వ వాక్కుల గురించి వ్యాఖ్యానిస్తూ ప్రస్తావించిన కారణాల రీత్యా తప్పు మరియు తిరస్కరించదగినవి. అలాగే మరొక కారణం ఏమిటంటే ఏ వ్యక్తయినా బైబిల్ నుం అధ్యయనం చేసినప్పుడు పాస్టర్ గారి వాదం సరియైనది కాదనే విషయాన్ని నిశ్చయంగా అర్థం చేసుకుంటాడు. దాని ద్వారా ఫలానా సువార్తను ఏసు [ద్రైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క ఫలానా శిష్యుడు దివ్యప్రేరణ ద్వారా గ్రీకు భాషలో వ్రాసారనే విషయం నిరూపితం కాదు.

నిస్సందేహంగా ఇంజీల్ (సువార్త) యొక్క పేరు సువార్తలకు చెందిన ప్రతి పేజీలోనూ ముద్రించినవారి తరఫున మరియు లేఖకుల తరఫున తప్పకుండా వ్రాయబడి గోచరిస్తుంది. కానీ ఇది ఆధారం కాజాలదు. ఎందుకంటే వీరు ఏవిధంగానయితే 'సువార్త' పేరును వ్రాస్తారో అదేవిధంగా ' న్యాయాధిపతులు', 'రూతు', 'ఎస్తేరు' మరియు 'యోబు' అనే పదాలను సైతం ' న్యాయాధిపతులు గ్రంథము', ' రూతు గ్రంథము', 'ఎస్తేరు గ్రంథము' మరియు 'యోబు గ్రంథము' యొక్క ప్రతి పేజీ పైన వ్రాస్తారు.

ఏవిధంగానయితే 'న్యాయాధిపతులు', 'రూతు' 'ఎస్తేరు', 'యోబు' మొదలయిన పదాలను వ్రాసినంత మాత్రాన అవి ఎవరివైపుకు ఆపాదించబడ్డాయో వారి రచనలేననే విషయం నిరూపితమయినట్లు కాదో అదేవిధంగా బైబిల్ ప్రతి పేజీకి పైన 'సువార్త' అని వ్రాసినంత మాత్రాన అది నిజమైన (ప్రక్షిప్తానికి గురికాని) సువార్త అనే విషయం నిరూపించబడినట్లు కాదు. ఇటువంటి విషయాలు పాస్టర్ గారి తరఫున ప్రస్తావించబడడమనేది ఇస్లామీయ పండితుల దృష్టిలో ఆశ్చర్యకరమైనవి. కొన్ని సందర్భాలలో కొంతమంది కలాల నుంచి సంకుచిత ధోరణిని కలిగియున్న కారణంగా పాస్టర్ గారి ఔన్నత్యానికి భంగకరమైన పదం సైతం వెలువడేందుకు అవకాశముంది. ఉదాహరణకు 'ఇస్తిబ్షార్' గ్రంథ రచయిత ఈ సందర్భంగా పాస్టర్ గారి వాక్కును ఖండించిన తర్వాత ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" మేము ఇంతవరకు ఇంత అసత్యవాదిని, ఎంతమాత్రం సంకోచించకుండా అబద్ధమాడే పాస్టర్ను, అనగా పాస్టర్ ఫాండర్ వంటి పాస్టర్ను చూసియుండలేదు. "

ఆయన గారి వాక్కులను ఉల్లేఖించడం వల్ల గ్రంథం సుదీర్ఘమయిపోతుంది. అందుకే ఇక్కడితో ముగించాలని భావిస్తున్నాము.

క్రైస్తవులకు చెందిన ఈ మొదటి అలవాటు గురించి సూచించిన తర్వాత ఇప్పుడు వారికి చెందిన మరి రెండు అలవాట్లను సైతం పేర్కొనడం సముచితమని భావిస్తున్నాము, తద్వారా పాఠకుల పరిజ్ఞానం వృద్ధి చెందేందుకు అవకాశముంటుంది.

# క్రైస్తవ పండితులకు చెందిన రెండవ అలవాటు

పాస్టర్ ఫాండర్ గారి ఒకానొక అలవాటు ఏమిటంటే వ్యతిరేకి కలం నుంచి అతడు మానవమాత్రుడయిన కారణంగా తన విషయంలో లేదా మతానికి చెందినవారి విషయంలో దొర్లిన మరియు యాదృచ్ఛికంగా వారి దృష్టిలో వారి పదవి మరియు ఔన్నత్యానికి తగినవిధంగా లేని పదాలను పట్టుకుంటారు. దానిపట్ల ఆయన కృతజ్ఞత [286] తెలియజేస్తారు మరియు చిన్న విషయాన్ని పదింతలు చేస్తారు. కానీ స్వయంగా తన కలం ద్వారా వ్యతిరేకి విషయంలో దొర్లే పదాలను మాత్రం ఆయన ఎంతమాత్రం పట్టించుకోరు.

అసలు దీనికి కారణమేమిటని నేను అచ్చెరువొందుతాను. ఏ పదమయినా, అది మంచిదయినా లేక చెడ్డదయినా, తన నోటి ద్వారా లేదా కలం ద్వారా వెలువడితే అది మంచిది, శ్రేష్ఠమైనది మరియు సందర్భోచితమైనది గానీ ఒకవేళ అవే పదాలు వ్యతిరేకి తరపు నుంచి వెలువడిన పక్షంలో అవి చెడ్డవి మరియు సందర్భానికి తగినవి కావని ఆయన భావిస్తున్నారా? మేము ఆయనకు చెందిన కొన్ని వాక్కులను క్రింద ఉల్లేఖిస్తున్నాము:

పాస్టర్ గారు ' కష్ఫుల్ అస్తార్' ( ఇది 'మిఫ్తాహుల్ ఇస్రార్' అనే గ్రంథానికి సమాధానం) రచయిత అయిన పండితుడయిన హాదీ అలీ గారి గురించి తన 'హల్లుల్ ఇష్కాల్' అనే గ్రంథంలో 1 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఈ రచయిత విషయంలో పౌలు యొక్క వాక్కు సత్యమైనదిగా నిలుస్తుంది "

**అథః సూచికలు**

**286** అనగా పరిహాసంగా



ఆ తర్వాత పౌలు యొక్క వాక్కును ఆయన ఉల్లేఖిస్తారు. అందులో క్రింద పేర్కొనబడిన వాక్యం కూడా ఉంది:

" ఆ కాలానికి చెందిన దేవుడు అవిశ్వాసుల మస్తిష్కాలను గుడ్డివిగా చేసివేశాడు "

ఈ వాక్యంలో ఆయన తన వ్యతిరేకిని 'అవిశ్వాసి' గా పేర్కొన్నారు. ఆ తర్వాత పాస్టర్ ఫాండర్ గారు తన 'హల్లుల్ ఇష్కాల్' అనే గ్రంథంలో 2 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" రచయిత పక్షపాత ధోరణి కారణంగా ఉద్దేశ్యపూర్వకంగా న్యాయం నుంచి తప్పిపోయారు"

అలాగే 3 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఆయన ఉద్దేశ్యం కేవలం కలహించడం, వాదించడం మరియు కేవల పక్షపాత ధోరణి మాత్రమే "

ఆ తర్వాత 4 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" పూర్తి గ్రంథం అసత్యమైన అభ్యంతరాలు, అర్థం కాని వాదాలు మరియు అసమంజసమైన నిందలతో నిండియున్నది "

ఆ తర్వాత అదే పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" పేర్కొనబడిన గ్రంథం వ్యతిరేకత మరియు అసత్యంతో నిండియున్నది "

ఆ తర్వాత 19 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" రచయిత అహంకారం కారణంగా అనుమానించారు "

ఆ తర్వాత 24 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇది కేవలం అహంకారం మరియు అవిశ్వాసం మాత్రమే. అల్లాహ్ ఇతడిని కరుణించుగాక మరియు ఇతడిని అవగాహనాపరమైన మార్గభ్రష్టత్వపు వల నుంచి రక్షించుగాక "

ఆ తర్వాత 25 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇది కేవలం అతడి అజ్ఞానం మరియు అల్పజ్ఞానానికి నిదర్శనం మాత్రమే కాదు అతడి వక్ర అవగాహనకు మరియు పక్షపాత ధోరణికి సైతం నిదర్శనం "

ఆ తర్వాత అదే పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" బాహిరంగా విదితమవుతున్న విషయమేమిటంటే అహంకారం మరియు అహంకారం అనేవి ఈ రచయితను అవగాహనకు దూరం చేసివేశాయి. అలాగే బుద్ధి మరియు న్యాయానికి సంబంధించిన కంటిని మూసివేసాయి "

ఆ తర్వాత 38 వ పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇతర అసత్యమైన విషయాలను విస్మరిస్తూ ఈ విధంగా కూడా పలికాడు"

ఆ తర్వాత 42 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఈ వాక్కు అసత్యమైనది మరియు వ్యర్థమైనది "

ఆ తర్వాత 50 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇది సరిగ్గా అహంకారం మరియు అవిశ్వాసం "

ఆ తర్వాత అదే పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" రచయిత యొక్క హృదయం అహంకారం మరియు దురభిమానంతో ఈ విధంగా నిండియున్నది "

ఆ తర్వాత అదే పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇది సరిగ్గా అజ్ఞానం మరియు పరాకాష్ఠ స్థాయిలో దురహంకారం "

ఆ తర్వాత 55 వ పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇది ఖచ్చితంగా అతడి అవగాహనారాహిత్యం మరియు పక్షపాత ధోరణికి తార్కాణం"

ఆ తర్వాత 56 వ పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" అతడు పేర్కొనే విషయం విశ్వసించే స్థాయి నుంచి దిగజారియున్నది. అది కేవలం అజ్ఞానం మరియు వ్యర్థమైనది. "

ఆ తర్వాత అదే పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఇది పరాకాష్ఠ స్థాయిలో పక్షపాత ధోరణి మరియు అవిశ్వాసం "

ఆ తర్వాత 87 వ పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:



" కేవలం బుద్ధిని నిర్ణయాత్మకంగా చేసే మాట కేవలం అసమంజసమైనది మరియు వంక మాత్రమే "

ఈ పదాలన్నీ సయ్యద్ హాదీ అలీ గారి విషయంలో పేర్కొనబడ్డాయి. ఆయనను లక్నో రాజు సైతం గౌరవించేవాడు. మిగిలిన ఏ పదాలయిత ' ఇస్తిఫ్సార్' గ్రంథ రచయిత అయిన ఫాజిల్ జకీ ఆలె హసన్ గారి విషయంలో పేర్కొనబడ్డాయో వాటికి చెందిన నమూనాను సైతం అధ్యయనం చేయండి. ' హల్లుల్ ఇష్కాల్ ' గ్రంథం యొక్క 117 వ పేజీలో పాస్టర్ ఫాండర్ గారు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఈ వ్యక్తి అవగాహన విషయంలో విగ్రహారాధకుని కంటే అథముడు. అలాగే అవిశ్వాసం విషయంలో యూదుల కంటే మించినవాడు "

ఆ తర్వాత 118 వ పేజీలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఆ తర్వాత ఫాజిల్ గారు 592 వ పేజీలో ఎంతో అవిశ్వాసపూరిత శైలిలో నిర్లక్ష్యపూరితంగా ఈ విధంగా పేర్కొంటారు "

ఆ తర్వాత 120 వ పేజీలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" న్యాయం మరియు విశ్వాసం అనే రెండు అంశాలూ ఫాజిల్ గారి హృదయం నుంచి తొలగిపోయాయి "

పాస్టర్ గారు తమ ఆఖరి లేఖలో ఫాజిల్ గారి విషయంలో ' ఫరార్ ' అనే పదాన్ని సైతం ఉపయోగించారు. వాస్తవానికి ఈ పదం ఆయన దృష్టిలో ఎంతో చెడ్డది. ఒకవేళ అదే పదం ఆయనకు వ్యతిరేకంగా ఎవరయినా ఉపయోగించిన పక్షంలో ఆయన (పరిహాసంగా) కృతజ్ఞతలు తెలియజేసుకుంటారు. ఒకవేళ పాస్టర్ గారు 'నేను ఈ పదాలను ఫాజిల్ గారి విషయంలో ఎందుకు ఉపయోగించానంటే ఆయన కలం ద్వారా ఇశ్రాయేలీయులకు చెందిన దైవప్రవక్తల విషయంలో అసమంజసమైన పదాలు ఉపయోగించబడ్డాయి. ' అని పేర్కొన్న పక్షంలో అది కేవలం మోసపుచ్చడం మరియు పొరబడడమే తప్ప మరేమీ కాదు. ఎందుకంటే ఫాజిల్ గారు తమ గ్రంథంలో ఎన్నోచోట్ల తాను ఆ పదాలను ఆరోపణాపూర్వకంగా ఆధారాలను పాస్టర్లకు చెందిన ప్రసంగాలకు మరియు వారికి చెందిన ఆరోపణాపూర్వకమైన అభ్యంతరాలకు ప్రతిగా ఉపయోగించానని వివరణను అందజేసియున్నారు. దానికి భావం ఇది: ' మీ కొరకు ఈ విషయం వర్తిస్తుంది. వాస్తవానికి నేను

దైవప్రవక్తల విషయంలో అనుమానించడానికి దూరంగా ఉన్నాను. ఈ విషయాన్ని ఎవరయినా పరిశీలించదలుచుకుంటే క్రీ.శ. **1861** లో ప్రచురించబడిన గ్రంథంలోని **508** వ, **594** వ మరియు **604** వ పేజీలను అధ్యయనం చేయవచ్చు. అప్పుడు వారికి మేము పేర్కొన్న విషయానికి మద్దతు లభిస్తుంది.

' హల్లుల్ ఇష్కాల్ ' అనే గ్రంథం యొక్క **89** వ పేజీలో ముస్లింలందరినీ ఉద్దేశించి పాస్టర్ గారు ఈ క్రిందివిధంగా పేర్కొనడం జరిగింది:

" ముస్లింలు ఎన్నో భ్రాంతులను మరియు ఎన్నో అసత్య విషయాలను విశ్వసిస్తారు"

నేను ( మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ) ఢిల్లీకి తిరిగి చేరుకున్న తర్వాత పాస్టర్ ఫాండర్ గారు మరియు డాక్టర్ వజీర్ ఖాన్ గారి మధ్య ఒక వ్రాతపూర్వక సంవాదం జరిగింది. అది క్రీ.శ. **1854** లో ఆగ్రా లో ముద్రించబడింది. అందులో పాస్టర్ ఫాండర్ గారు క్రీ.శ. **1854**, మార్చి **29** వ తేదీన వ్రాసిన రెండవ లేఖలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఏవిధంగానయితే ముస్లింలలో ఎక్కువమంది బాహిరంగా ముస్లింలుగా ఉంటూ అంతర్గతంగా మతరహితులుగా ఉంటారో వారిలోనే ( అనగా నాస్తికులు మరియు మతరహితులలో) బహుశా ఈయన కూడా చేరియున్నారేమో "

డాక్టర్ వజీర్ఖాన్ గారి ఈ విషయానికి సమాధానంగా కొన్ని విషయాలను వ్రాశారు. వాటిలో క్రింద పేర్కొనబడిన రెండు విషయాలు కూడా చేరియున్నాయి:

" మీరు ప్రజాసమూహం సమక్షంలో తౌరాతు గ్రంథంలోని ఆదేశాలు ప్రక్షిప్తానికి గురయినట్లుగా అంగీకరించారు. అలాగే మీరు అదే ప్రజాసమూహం ముందు ఏడు లేదా ఎనిమిది చోట్ల ప్రక్షిప్తం చోటుచేసుకున్నట్లుగా కూడా అంగీకరించారు. అలాగే పలు ప్రతులకు చెందిన ముప్పై లేదా నలభై వేల చోట్ల లేఖకుని తప్పు కారణంగా అథఃసూచికలలో పేర్కొనబడిన పదాలు మరియు వాక్యాలు మూలంలో చేరిపోవడాన్ని మరియు ఎన్నో వాక్యాలు తొలగించబడడాన్ని మరియు మారిపోవడాన్ని సైతం మీరు అంగీకరించారు. కనుక ' మీరు హృదయంలోనయితే క్రైస్తవ మతం అసత్యమయినదని భావిస్తారు మరియు పరిశుద్ధ గ్రంథాలు రద్దుపరచబడ్డాయని, ప్రక్షిప్తానికి గురయ్యాయని సైతం మీరు విశ్వసిస్తారు మరియు వాటిని మీరు విశ్వసించరు. కానీ మీరు కేవలం ప్రాపంచిక దురాశతో కృత్రిమంగా బాహిరంగా ఈ మతానికి అంటిపెట్టుకొని ఉన్నారు మరియు



ఈ ప్రక్షిప్తానికి గురయిన పుస్తకాలకు అంటిపెట్టుకొని ఉన్నారు లేదా జీవిత పర్యంతం లూథరీన్ చర్చి అనుయాయులుగా మారిపోయారు. అలాగే కొన్ని నెలలుగా ఆంగ్ల చర్చి ముందు మోకరిల్లడాన్ని గమనిస్తే దీనికి కారణం ప్రాపంచిక దురాశే తప్ప మరేమీ కాదని భావించవలసి వస్తుంది. ఎందుకంటే నాకు మీకు చెందిన ఒక సన్నిహిత మిత్రుని (అనగా ఫాదర్ ఫ్రెంచ్ ) ద్వారా మీరు ఇంగ్లాండ్‌లో స్థిరపడాలని సంకల్పిస్తున్నట్లుగా తెలిసింది లేదా దానికి కారణం మరేదయినా ఇంటి వ్యవహారం కావచ్చు' (అనగా పేర్కొనబడిన పాస్టర్ గారి సతీమణి ఇంగ్లీష్ చర్చితో సంబంధాన్ని కలిగియున్నది. అందుకే పాస్టర్ గారు ఆమెను సంతుష్టి కొరకు తన మతాన్ని మార్చుకున్నారు. డాక్టర్ వజీర్ఖాన్ గారి వివరణ ద్వారా 'ఇంటి వ్యవహారం' అనగా ఇదేనని నాకు తెలిసింది ) అని పేర్కొనేందుకై ఎటువంటి ఆటంకమూ మిగలలేదు. "

ఇప్పుడు చూడండి. పాస్టర్ గారు ఒక్క మాటను పలికి పది మాటలు విన్నారు. మతమార్పిడికి సంబంధించి డాక్టర్ గారు పేర్కొన్న రెండు కారణాలకు సమాధానంగా నేను వాటిని నిరాకరించను. ఒకవేళ మతమార్పిడికి కారణం వాటిలో ఏదయినప్పటికీ అది ఎంతో చెడ్డదనే విషయంలో ఎటువంటి సందేహమూ లేదు. రెండవ మాటను వీరిద్దరి నుంచి తప్ప మరెవరి నుంచీ వినలేదు. కానీ ఈ అంశం మా చర్చకు వెలుపలి అంశం. అందుకే దానిని విడచిపెట్టి వారికి చెందిన అలవాటుకు సంబంధించిన చర్చను కొనసాగిస్తాము.

ఈ పదాలను పాస్టర్ ఫాండర్ గారు భారతదేశానికి చెందిన ఇద్దరు గొప్ప ఇస్లామీయ పండితుల విషయంలో ఉపయోగించారు. ఆయన తన ' హల్లుల్ ఇష్కాల్ ' అనే గ్రంథం యొక్క **139** వ పేజీలో మరియు తన ఆఖరి లేఖలలో, అలాగే 'మీజానుల్ హఖ్' గ్రంథంలో, ' తరీఖుల్ హయాత్' గ్రంథంలో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స), ఖుర్ఆన్ మరియు హదీసుల విషయంలో ఏ అపవిత్ర పదాలనయితే ఉపయోగించారో వాటిని ఉల్లేఖించేందుకు నా కలం మరియు హృదయం ఎంతమాత్రం సిద్ధపడవు, అవిశ్వాసాన్ని ఉల్లేఖించడం అవిశ్వాసంగా పరిగణించబడనప్పటికీ.

క్రీ.శ. **1844** లో పాస్టర్ ఫాండర్ గారు మరియు ' ఇస్తిఫ్సార్ ' గ్రంథ రచయిత నడుమ వ్రాతపూర్వక సంవాదం జరిగింది. అప్పుడు ' ఇస్తిఫ్సార్ ' గ్రంథ రచయిత తన రెండవ లేఖలో సంవాదం కొరకు నాలుగు షరతులను అంగీకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వాటిలో మొదటి షరతు క్రింద పేర్కొనబడుతున్నది:

" మా దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) గారి పేరును లేదా బిరుదును గౌరవపూర్వకంగా ప్రస్తావించాలి. ఒకవేళ మీకు ఈ విషయం అంగీకారయోగ్యం కానట్లయితే ' మీ దైవప్రవక్త ' లేదా ' ముస్లింల దైవప్రవక్త ' అనే పదాలను మీరు ఉపయోగించవచ్చు. అలాగే దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) కు వర్తించే క్రియారూపాలు మరియు సర్వనామాలను బహువచన రూపంలో మాత్రమే ఉపయోగించాలి, ఉర్దూ భాషీయుల అలవాటు చొప్పున. లేకుంటే మేము సంభాషించలేము. మాకు ఎంతో దుఃఖం కలుగుతుంది. "

పాస్టర్ ఫాండర్ గారు దీనికి సమాధానంగా క్రీ.శ. 1844 జూలై 29 వ తేదీన వ్రాసిన తన లేఖలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" బాగా అర్థం చేసుకోండి. మేము మీ దైవప్రవక్తను గౌరవపూర్వకంగా ప్రస్తావించే విషయంలో, ఆయనకు వర్తించే క్రియారూపాలను మరియు సర్వనామాలను బహువచన రూపంలో ఉపయోగించే విషయంలో వివశులము. అది మా కొరకు ఖచ్చితంగా అసాధ్యం. అయితే మేము ఆయన పట్ల అగౌరవపూర్వక పదాలను సైతం ఉపయోగించము. మేము ఈ విధంగా పేర్కొంటాము: ' మీ దైవప్రవక్త ' లేదా ' ముస్లింల దైవప్రవక్త' లేదా కేవలం ' ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్'. ఉదాహరణకు నేను ఈ విధంగా పేర్కొంటాను: " ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఈ విధంగా పలికారు. " అయితే ఎక్కడయినా వాక్కు ఆవశ్యకత రీత్యా ' ముహమ్మద్ (స) దైవప్రవక్త కారు' లేదా ' అసత్యవాది' అని కూడా పేర్కొంటాను. కానీ ఈ పదాల ద్వారా మా లక్ష్యం మీకు కష్టం కలిగించాలని మాత్రం మీరు అనుమానించరాదు. అసలు విషయమేమిటంటే మా దృష్టిలో ముహమ్మద్ (స) నిజమైన దైవప్రవక్త కారు. అందుకే ఆ విషయాన్ని వ్యక్తీకరించడం అవసరం. "

ఆ తర్వాత క్రీ.శ. 1844 జూలై 31 వ తేదీన వ్రాసిన లేఖలో ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" మేము ముహమ్మద్ (స) పేరును ప్రస్తావించే సమయంలో క్రియారూపాలను మరియు సర్వనామాలను బహువచన రూపంలో ఉపయోగించడమనేది అసాధ్యం "

స్వయంగా నేను కూడా క్రీ.శ. 1854 ఏప్రిల్ 16 వ తేదీన వ్రాసిన లేఖలో ఆయనను ఈ విషయం గురించే కోరాను. ఆయన అందుకు సమాధానంగా క్రీ.శ. 1854, ఏప్రిల్ 18 వ తేదీన వ్రాసిన లేఖలో 'ఇస్తిఫ్‌సార్' రచయితకు వ్రాసిన విషయాన్నే పేర్కొన్నారు.



ఈ విషయాలను గురించి తెలుసుకున్న తర్వాత మేము పలికేదేమిటంటే ఇస్లామీయ పండితులు ఆయన విషయంలో ఆయన తమ విషయంలో కలిగియున్నట్లుగానే విశ్వాసాన్ని కలిగియున్నారు. ఆయన మా దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) విషయంలో ఎటువంటి విశ్వాసాన్ని కలిగియున్నారో స్వయంగా ఆయన విషయంలో మరియు ఆయన యొక్క మత పండితుల విషయంలో మేము అంతకంటే ఎక్కువగా విశ్వాసాన్ని కలిగియున్నాము. ఒకవేళ ముస్లిం పండితుడు ఆయన విషయంలో స్వయంగా ఆయన మాటలను క్రింద పేర్కొనబడిన రీతిలో ఉల్లేఖించినట్లయితే....

" ఈ రచయిత విషయంలో పౌలు యొక్క వాక్కు సత్యమైనదిగా నిలుస్తుంది "

" ఆ కాలానికి చెందిన దేవుడు అవిశ్వాసుల మస్తిష్కాలను గుడ్డివిగా చేసివేశాడు "

" రచయిత పక్షపాత ధోరణి కారణంగా ఉద్దేశ్యపూర్వకంగా న్యాయం నుంచి తప్పిపోయారు"

" ఆయన ఉద్దేశ్యం కేవలం కలహించడం, వాదించడం మరియు కేవల పక్షపాత ధోరణి మాత్రమే "

"పూర్తి గ్రంథం అసత్యమైన అభ్యంతరాలు, అర్థం కాని వాదాలు మరియు అసమంజసమైన నిందలతో నిండియున్నది "

" పేర్కొనబడిన గ్రంథం వ్యతిరేకత మరియు అసత్యంతో నిండియున్నది "

" రచయిత అహంకారం కారణంగా అనుమానించారు "

" ఇది కేవలం అహంకారం మరియు అవిశ్వాసం మాత్రమే. అల్లాహ్ ఇతడిని కరుణించుగాక మరియు ఇతడిని అవగాహనాపరమైన మార్గభ్రష్టత్వపు వల నుంచి రక్షించుగాక "

" ఇది కేవలం అతడి అజ్ఞానం మరియు అల్పజ్ఞానానికి నిదర్శనం మాత్రమే కాదు అతడి వక్ర అవగాహనకు మరియు పక్షపాత ధోరణికి సైతం నిదర్శనం "

" బాహిరంగా విదితమవుతున్న విషయమేమిటంటే అహంకారం మరియు అహంకారం అనేవి ఈ రచయితను అవగాహనకు దూరం చేసివేశాయి. అలాగే బుద్ధి మరియు న్యాయానికి సంబంధించిన కంటిని మూసివేసాయి "

" ఇతర అసత్యమైన విషయాలను విస్మరిస్తూ ఈ విధంగా కూడా పలికాడు"

“ ఈ వాక్కు అసత్యమైనది మరియు వ్యర్థమైనది ”

“ ఇది సరిగ్గా అహంకారం మరియు అవిశ్వాసం ”

“ రచయిత యొక్క హృదయం అహంకారం మరియు దురభిమానంతో ఈ విధంగా నిండియున్నది ”

“ ఇది సరిగ్గా అజ్ఞానం మరియు పరాకాష్ఠ స్థాయిలో దురహంకారం ”

“ ఇది ఖచ్చితంగా అతడి అవగాహనారాహిత్యం మరియు పక్షపాత ధోరణికి తార్కాణం”

“ అతడు పేర్కొనే విషయం విశ్వసించే స్థాయి నుంచి దిగజారియున్నది. అది కేవలం అజ్ఞానం మరియు వ్యర్థమైనది. ”

“ ఇది పరాకాష్ఠ స్థాయిలో పక్షపాత ధోరణి మరియు అవిశ్వాసం ”

“ కేవలం బుద్ధిని నిర్ణయాత్మకంగా చేసే మాట కేవలం అసమంజసమైనది మరియు వంక మాత్రమే ”

“ ఈ వ్యక్తి అవగాహన విషయంలో విగ్రహారాధకుని కంటే అథముడు. అలాగే అవిశ్వాసం విషయంలో యూదుల కంటే మించినవాడు ”

“ న్యాయం మరియు విశ్వాసం అనే రెండు అంశాలూ ఆయన హృదయం నుంచి తొలగిపోయాయి మరియు ఆయన మతరహితులలో చేరిపోయాడు. ఆయన పిరికివాడు [287] ”

అలాగే పాస్టర్ ఫాండర్ గారి ‘ మీజానుల్ హఖ్ ’ అనే గ్రంథం విషయంలో ‘ అది కేవలం తప్పులతో, మోసకారితనంతో, తప్పుడు ఆరోపణలతో మరియు బలహీనమైన ఆధారాలతో కూడియున్నది’ అని ఒకవేళ ముస్లిం పండితుడు పలికినట్లయితే, అదేవిధంగా ‘ ఈ గ్రంథం పూర్తిగా అసత్యమైన అభ్యంతరాలతో నిండియున్నది. అలాగే వ్యతిరేకమై, అసత్యమైన, అర్థం కాజాలని

**అధః సూచికలు**

**287** ఇవన్నీ పాస్టర్ ఫాండర్ గారు ముస్లిం పండితుల విషయంలో ఉపయోగించిన పదాలు. పాఠకులచే చదవబడుతున్న ‘సత్య ప్రకటన’ అనే ఈ గ్రంథ రచయిత వాటిని ఆరోపణాపూర్వకంగా ఉల్లేఖిస్తున్నారు.



ఆరోపణలతో మరియు అసమంజసమైన నిందలతో కూడియున్నది ” అని పలికినట్లయితే....

అదేవిధంగా పాస్టర్ ఫాండర్ గారు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) గారి విషయంలో, ఖుర్ఆన్ మరియు హదీసుల విషయంలో వ్రాసిన రచన విషయంలో ఒకవేళ ముస్లిం పండితుడు “ ఇది కేవలం అహంకారం తప్ప మరేమీ కాదు”, “ ఇది కేవలం అజ్ఞానం మరియు అవగాహనారాహిత్యానికి నిదర్శనం”, “ ఇంకాచెప్పాలంటే ఇది అతడి చెడ్డ అవగాహనకు మరియు పక్షపాత ధోరణికి నిదర్శనం” , “ ఇవన్నీ అసత్యమైనవి మరియు వ్యర్థమైనవి ”, “ ఇది ఖచ్చితంగా అహంకారం మరియు అవిశ్వాసమే”, “ ఇది పూర్తిగా అజ్ఞానం మరియు పరాకాష్ఠ స్థాయిలో అహంకారమే”, “ ఇది ఖచ్చితంగా అతడి అవగాహనారాహిత్యం మరియు పక్షపాత ధోరణికి నిదర్శనం”, “ ఇది అన్నిరకాలుగా కేవలం అసత్యం మరియు వ్యర్థమైనది. ఇది పరాకాష్ఠ స్థాయిలో పక్షపాత ధోరణియే. అలాగే అవిశ్వాసం మరియు అసమంసజమైన సాకు తప్ప మరేమీ కాదు” అని పలికినట్లయితే......

పాస్టర్ ఫాండర్ గారి దృష్టిలో ఈ పదాలను ఉపయోగించడం ధర్మసమ్మతం అవుతుందా? కాదా? ఒకవేళ ధర్మసమ్మతమయినట్లయితే ఇటువంటి పదాల విషయంలో పాస్టర్ ఫాండర్ గారు ఏవిధంగానూ ఫిర్యాదు చేయరాదు. ఒకవేళ ధర్మసమ్మతం కానట్లయితే మరి పాస్టర్ గారు స్వయంగా ఆ పదాలను ఎందుకు ఉపయోగిస్తున్నారు? వారు అటువంటి పదాలను ఉపయోగించే విషయంలో వివశులయినప్పటికీ అవే పదాలను ముస్లిం పండితులు ఉపయోగించిన పక్షంలో వారు విమర్శించదగినవారు మరియు వివశులు కానట్టివారనే ఆయన యొక్క న్యాయం పట్ల ఆశ్చర్యమేస్తుంది.

కనుక ఏ ఇస్లామీయ పండితుని కలం ద్వారా ఆయన విషయంలో లేదా ఆయనకు చెందిన పండితుల విషయంలో ఏ చోటయినా వాక్కు ఆవశ్యకత రీత్యా ఏదయినా పదం దొర్లిన పక్షంలో ‘ దాని లక్ష్యం పాస్టర్ గారికి లేదా ఆయన మతానికి చెందినవారికి కష్టం కలిగించడం కాదని, కేవలం ఆ ఇస్లామీయ పండితుని దృష్టిలో అదే సత్యమని ప్రకటించడం మాత్రమేనని లేదా ఆయన యొక్క వాక్కు లేదా ఆయనకు చెందిన పండితుల వాక్కుల విషయంలో ప్రతీకారపూర్వకంగా పేర్కొనడమేనని, ‘ప్రతి వ్యక్తీ తాను నాటిన దానినే పొందుతాడు. చేసినదానికి గాను అనుభవిస్తాడు’ అనే లోకోక్తి ఉండనే ఉంది’ అని పాస్టర్ గారు అర్థం చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

# క్రైస్తవ పండితులకు చెందిన మూడవ అలవాటు

పాస్టర్ ఫాండర్ గారు తమ అభిప్రాయం ప్రకారం ఖుర్‌ఆన్ వాక్యాలను అనువదిస్తారు మరియు వ్యాఖ్యానిస్తారు, తద్వారా తమ ఉద్దేశ్యం ప్రకారం దాని పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేసేందుకు. అలాగే ఆయన తన అనువాదం మరియు వ్యాఖ్యానమే సరియైనదని, ఇస్లామీయ పండితులు లేదా ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతల అనువాదం మరియు వ్యాఖ్యానం సరియైనది కాదని వాదిస్తారు. అలాగే సామాన్య ప్రజల ముందు తమ సామర్థ్యాన్ని వెల్లడించేందుకై కొన్ని వ్యాఖ్యాన సంబంధిత నియమాలను సైతం పేర్కొంటారు.

( 1 ) ఉదాహరణకు క్రీ.శ. 1849 లో ఫార్సీ భాషలో ప్రచురించబడిన ' మీజానుల్ హఖ్ ' యొక్క 3 వ అధ్యాయంలో, 3 వ ప్రకరణంలో, 237 వ మరియు 238 వ పేజీలలో మరియు క్రీ.శ. 1847 లో ప్రచురించబడిన ' హల్లుల్ ఇష్కాల్ ' అనే గ్రంథం యొక్క 4 వ అధ్యాయపు 51 వ పేజీలో ఎన్నో వ్యాఖ్యాన సంబంధిత నియమాలు పేర్కొనబడియున్నాయి. ఇక్కడ మేము వాటిలోని రెండు నియమాలను పేర్కొంటున్నాము. పాస్టర్ ఫాండర్ గారు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" వ్యాఖ్యాత కొరకు ఆవశ్యకమైన విషయమేమిటంటే పుస్తకం లోని అర్థాలను రచయిత హృదయంలో ఏవిధంగా ఉన్నాయో ఆ విధంగానే అర్థం చేసుకోవాలి. అందుకే పుస్తకాన్ని అధ్యయనం చేసే ప్రతి వ్యక్తి కొరకు మరియు వ్యాఖ్యాత కొరకు ఆవశ్యక విషయమేమిటంటే అతడు రచయిత కాలానికి చెందిన స్థితిగతులు మరియు ఏ జాతిలోనయితే రచయిత పోషించబడడం జరిగిందో, శిక్షణను పొందడం జరిగిందో ఆ జాతికి చెందిన అలవాట్ల పట్ల పూర్తి అవగాహనను కలిగియుండాలి. అలాగే ఆయనకు మతానికి సంబంధించిన జ్ఞానాన్ని కలిగియుండాలి. అలాగే రచయిత యొక్క గుణగణాలు మరియు స్థితిగతుల పట్ల అవగాహనను కలిగియుండాలి. అంతేగానీ కేవలం భాష పట్ల అవగాహన ఉన్న కారణంగా పుస్తకాన్ని అనువదించేందుకు మరియు వ్యాఖ్యానించే సాహసానికి పూనుకోరాదు. మరొక ఆవశ్యక విషయమేమిటంటే అతడు పుస్తకంలోని అంశాల మధ్య గల పరస్పర సంబంధాన్ని మరియు క్రమాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. పూర్వం పేర్కొనబడిన వాక్కులకు మరియు ఇకముందు పేర్కొనబడబోయే వాక్కుల మధ్య గల సంబంధాన్ని మరియు ప్రదేశాన్ని విరచరాదు"

వాస్తవానికి స్వయంగా పాస్టర్ ఫాండర్ గారికి అరబీ భాష పూర్తిగా తెలియదు, ఆయనచే పేర్కొనబడిన ఇతర షరతులను ఆయన పాటిస్తూ ఉన్నప్పటికీ. పాఠకులకు ఆయన ఒక అంశం యొక్క క్రమాన్ని ఏవిధంగా భంగపరుస్తారో, పరస్ప సంబంధాన్ని కలిగియున్న విషయాలను ఎంతగా



పరస్పం విడదీస్తారో త్వరలోనే విదితమవుతుంది.

ఆ తర్వాత ఆయన యొక్క ఇటువంటి ఆరోపణలను ఏవిధంగా అర్థం చేసుకోవాలి? ఆయన ఫాజిల్ హాదీ అలీ గారి విషయంలో " అహంకారం మరియు అజ్ఞానం మానవుని బుద్ధిని తొలగించివేస్తాయి మరియు అతడి బుద్ధి మరియు న్యాయానికి చెందిన కనులను మూసివేస్తాయి." అని ఏవిధంగా పేర్కొన్నారో అదేవిధంగా ఆయన విషయంలో ఒకవేళ మేము పేర్కొన్నట్లయితే లేదా " ఇది పూర్తిగా అజ్ఞానం మరియు అహంకారమే " అని మేము పేర్కొన్నట్లయితే ఆ విధంగా మేము పేర్కొనడం నిజమైనదే, సరియైనదే మరియు సత్య ప్రకటనే అవుతుంది. కానీ ఇటువంటి పదాలు అమర్యాదపూర్వకమైనవి. అందుకే నేను ఆయన విషయంలో ఎన్నడూ ఉపయోగించను, ఆయన ఇటువంటి పదాలను లేదా ఇటువంటి ఇతర పదాలను ఇస్లామీయ పండితుల విషయంలో ఎన్ని ఉపయోగించినప్పటికీ.

పాస్టర్ ఫాండర్ గారు ' మీజానుల్ హఖ్ ' యొక్క 3 వ అధ్యాయంలో, 3 వ ప్రకరణంలో ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఏ వ్యక్తయితే వక్రధోరణిని విడచిపెట్టి న్యాయవంతమైన మార్గాన్ని అవలంబిస్తాడో, ఖుర్‌ఆన్ వాక్యాల అర్థాలను దృష్టిలో ఉంచుకుంటాడో అతడు నిశ్చయంగా ఖుర్‌ఆన్ వాక్యాల అర్థాలు నిజమైన వ్యాఖ్యానం ప్రకారం మరియు వ్యాఖ్యాన విద్యకు సంబంధించిన నియమాల ప్రకారం నేను పేర్కొన్నవి మాత్రమేననే విషయాన్ని అర్థం చేసుకుంటాడు"

పాఠకులు పాస్టర్ ఫాండర్ గారు ఎలుగెత్తి ప్రకటించిన విషయాన్ని విన్నారు. అయితే మేము ఆయన పాండిత్యానికి సంబంధించిన మూడు నమూనాలను ( త్రిత్వానికి సంబంధించిన సంఖ్యను దృష్టిలో ఉంచుకుంటూ) ఇక్కడ పొందుపరుస్తున్నాము, తద్వారా పాఠకులకు పాస్టర్ ఫాండర్ గారు తమ ఆరోపణల విషయంలో ఎంతవరకు సత్యవంతులో అర్థం చేసుకోగలుగుతారు.

## మొదటి ఋజువు

పాస్టర్ ఫాండర్ గారు నాకు ( మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ) మరియు ఆయనకు మధ్య జరిగిన సంవాదం యొక్క రెండవరోజు లేచి నిలబడి తాను రచించిన ' మీజానుల్ హఖ్ ' అనే గ్రంథాన్ని చేతబూని నేను ఈ 'సత్య ప్రకటన' అనే గ్రంథం యొక్క మొదటి అధ్యాయపు మొదటి ప్రకరణంలో ఉల్లేఖించిన ఖుర్‌ఆన్ వాక్యాలను పఠించనారంభించారు. ఆ వాక్యాలు ఎంతో

అందంగా వ్రాయబడియున్నాయి. అలాగే అక్షరాల మీద ఉచ్చారణాచిహ్నాలు ఉన్నాయి. అయితే పాస్టర్ ఫాండర్ గారు ఆ అరబీ పదాలను తప్పుడు రీతిలో పఠిస్తున్నారు. ఇక ఒత్తులు, పొల్లుల విషయం చెప్పనవసరమే లేదు. ముస్లింల కొరకు ఆ దశ ఎంతో అసహనీయమైనది. చివరకు ఖాజియుల్ ఖుజా ముహమ్మద్ అసదుల్లాహ్ గారు ఉండలేకపోయారు. ఆయన పాస్టర్ గారితో ఈ విధంగా పేర్కొన్నారు: " కేవలం అనువాదాన్ని పఠించండి మరియు పదాలను ఉచ్చరించడాన్ని విడనాడండి. ఎందుకంటే పదాలు మారిపోతే అర్థాలు మారిపోతాయి. " అప్పుడు పాస్టర్ ఫాండర్ గారు ఈ విధంగా పేర్కొన్నారు: " మీరు మమ్మల్ని క్షమించాలి. దీనికి కారణం మా నాలుక యొక్క తప్పే " అరబీ భాష ఉచ్చారణ విషయంలో ఆయన సామర్థ్యాన్ని మీరు గమనించారు. ఇక ఆయన వ్రాతపూర్వక సామర్థ్యం గురించి కూడా ఒక నమూనా క్రింద పేర్కొనబడుతోంది. పరిశీలించండి.

## రెండవ ఋజువు

పాస్టర్ ఫాండర్ గారు కేవలం తమ విశిష్ఠతను మరియు పాండిత్యాన్ని చాటేందుకు మరియు తాను అరబీ భాష పట్ల అవగాహనను కలిగియున్నానని తెలియజేసేందుకై క్రీ.శ. 1849 లో ఫార్సీ భాషలో ప్రచురించబడిన తన ' మీజానుల్ హఖ్ ' గ్రంథం చివర మరియు క్రీ.శ. 1850 లో ఉర్దూ భాషలో ప్రచురించబడిన ' మీజానుల్ హఖ్ ' గ్రంథం చివర ఒక అరబీ వాక్యాన్ని వ్రాశారు. అది క్రింద పేర్కొనబడుతోంది :

تمت هذه الرسالة في سنة ثمانية مائة وثلاثون والثلاث
بعد الالف مسيحي بالمطابق مائتان واربعين ثمانية بعد الالف هجري

అదేవిధంగా క్రీ.శ. 1850 లో ఫార్సీ భాషలో ప్రచురించబడిన తన ' మిఫ్తాహుల్ ఇస్రార్ ' అనే గ్రంథం చివర పాస్టర్ ఫాండర్ గారు క్రిందివిధంగా పేర్కొన్నారు:

تمت هذه الاوراق في سنة ثمانيه مائة وثلاثون السابعة بعد الالف
مسيحي وفي سنة مائتان اثنا وخمسين بعد الالف من هجرة الحمدية -

288



అలాగే ఉర్దూ భాషలో ఉన్న ప్రతిలో ఈ వాక్యాలు సరిగ్గా ఇలాగే పేర్కొనబడియున్నాయి. కేవలం వ్యత్యాసమేమిటంటే ' హిజ్రత్ ' అనే పదం ఫార్సీ ప్రతిలో ' అలిఫ్ లామ్ ' అనే అక్షరాలు లేకుండా పేర్కొనబడితే, ఉర్దూ ప్రతిలో ' అలిఫ్ లామ్ ' అనే అక్షరాలతో సహా పేర్కొనబడింది. బహుశా దీనికి కారణం ఫార్సీ ప్రతి విషయంలో పాస్టర్ ఫాండర్ గారు ఎక్కువ శ్రద్ధ వహించియుండవచ్చు. అందుకే అందులో దానిని పరిష్కరించే ఆవశ్యకతను ఆయన ఎక్కువగా గుర్తించారు. పాస్టర్ గారి పరిశోధనాసామర్థ్యం యొక్క సారాంశమేమనగా ' గుణం మరియు గుణయుక్తం రెండింటి ముందు అలిఫ్ మరియు లామ్ అనే అక్షరాలు ఉండరాదు' . అందుకే పాస్టర్ ఫాండర్ గారు అలిఫ్ లామ్ ను విడచిపెట్టేశారు. ఇది ఆయన గారి రచనాసామర్థ్యానికి నిదర్శనం.

## మూడవ ఋజువు

క్రీ.శ. 1843 లో ప్రచురించబడిన ప్రాచీన 'మిఫ్తాహుల్ ఇస్రార్ ' అనే గ్రంథం యొక్క 4 వ పేజీలో ఆయన మొదట ఖుర్ఆన్ లోని 'తహ్రీమ్' అనే సూరహ్ యొక్క ఈ క్రింది వాక్యాన్ని ఉల్లేఖించారు :

" ومريم ابنة عمران التي احصنت فرجها فنفخنا فيه من روحنا "

ఆ తర్వాత ఆయన ఖుర్ఆన్ లోని ' అన్నిసా' అనే సూరహ్ యొక్క క్రింది వాక్యాన్ని ఉల్లేఖించారు:

---

**అధః సూచికలు**

**288** శోచనీయమైన విషయమేమిటంటే ఇక్కడ పాస్టర్ ఫాండర్ గారిచే పేర్కొనబడిన అరబీ వాక్యాలను చదివి " ఆనందించాలంటే " అరబీ వ్యాకరణం పట్ల అవగాహన ఉండడం తప్పనిసరి. అటువంటి అవగాహనను కలిగియుండకుండా ఈ వాక్యాలలోని ఆసక్తికరమైన తప్పులను అర్థం చేసుకోవడం సాధ్యపడదు. అందుకే మేము ఆ తప్పుల గురించి విశ్లేషించే విషయంలో వివశులము. అరబీ భాషను అర్థం చేసుకోగలవారి వినోదం కొరకు ఈ వాక్యాలను ఉన్నవి ఉన్నట్లుగా, ఏవిధంగానూ సమీక్షించకుండా ఇక్కడ పొందుపరుస్తున్నాము.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అధఃసూచికల కూర్పుకర్త)

"اِنما المسيح عيسى بن مريم رسول الله وكلمته القاها الى مريم
وروح منه"

ఈ రెండు వాక్యాలను ఉల్లేఖించిన తర్వాత ఆయన ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

" ఈ రెండు వాక్యాల తీర్పు ప్రకారం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దేవుని యొక్క ఆత్మ. కనుక ఆయన దైవత్వపు స్థాయిని కలిగియుండడం తప్పనిసరి. ఎందుకంటే దేవుని ఆత్మ దేవుని కంటే తక్కువ కాజాలదు. కానీ ఈ రెండు వాక్యాలలో పేర్కొనబడిన ఆత్మ అనగా దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అ) అని కొంతమంది ముస్లింలు పేర్కొంటారు. వాస్తవానికి ఆ వ్యాఖ్య ఉద్దేశ్యం కేవలం స్పర్థ మరియు ద్వేషం తప్ప మరేమీ కాదు. ఎందుకంటే రెండవ వాక్యంలో ఉన్న ' మిన్హు ' అనే సర్వనామం మరియు మొదటి వాక్యంలో ఉన్న 'రూహినా ' అనే పదంలోని ఉత్తమ పురుష సర్వనామం కేవలం వ్యాకరణ నియమం ప్రకారం దైవదూతకు ఎంతమాత్రం వర్తించదు, కేవలం అల్లాహ్‌కు మాత్రమే వర్తిస్తుంది "

అయితే ఇప్పుడు మేము పేర్కొనేదేమిటంటే ఈ విషయం పట్ల కొన్ని కారణాల రీత్యా సందిగ్ధత ఏర్పడుతుంది. మొదటిది ఏమిటంటే ' ఏ వ్యాకరణ నియమం ప్రకారం ఈ రెండు సర్వనామాలూ దైవదూతకు వర్తించవు, కేవలం అల్లాహ్‌కు మాత్రమే వర్తిస్తుంది' అనే విషయం గురించి వారి ద్వారా తెలుసుకొని వారి జ్ఞానం ద్వారా ప్రయోజనం పొందాలనుకుంటున్నాము. మేమయితే అటువంటి వ్యాకరణ నియమాన్ని చూడనేలేదు. అసలు పదవిజ్ఞాన శాస్త్రం (ఇల్మె సర్ఫ్) అంటే ఏమిటో, అందులో ఏయే విషయాల గురించి చర్చించబడుతుందో పాపం పాస్టర్ గారికి తెలియనట్లుంది. ఆయన కేవలం దాని పేరును విన్నారు. ప్రజలు తనను అరబీ విద్యల పండితుడని భావించాలనే ఉద్దేశ్యంతో దానిని ఇక్కడ ప్రస్తావించేశారు.

రెండవ కారణమేమిటంటే పైన పేర్కొనబడిన ఖుర్ఆన్ వాక్యంలో ' ఆత్మ ' అనే పదం దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అ) కు వర్తిస్తుందని ఏ ఇస్లామీయ పండితుడూ వాదించలేదు. ఇది ఎటువంటి అపనింద అంటే దాని ఉద్దేశ్యం కేవలం స్పర్థ మరియు విద్వేషమే.

మూడవ కారణమేమిటంటే ఖుర్ఆన్ లోని ' అన్నిసా' అనే సూరహ్ యొక్క వాక్యం ఈ క్రిందివిధంగా ఉంది :



يَا أَهْلَ الْكِتَابِ لَا تَغْلُوا فِي دِينِكُمْ وَلَا تَقُولُوا عَلَى اللَّهِ إِلَّا الْحَقَّ
إِنَّمَا الْمَسِيحُ عِيسَى ابْنُ مَرْيَمَ رَسُولُ اللَّهِ وَكَلِمَتُهُ أَلْقَاهَا إِلَى مَرْيَمَ
وَرُوحٌ مِنْهُ فَآمِنُوا بِاللَّهِ وَرَسُولِهِ وَلَا تَقُولُوا ثَلَاثَةٌ انْتَهُوا خَيْرًا
لَكُمْ إِنَّمَا اللَّهُ إِلَهٌ وَاحِدٌ سُبْحَانَهُ أَنْ يَكُونَ لَهُ وَلَدٌ لَهُ مَا فِي
السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ وَكَفَى بِاللَّهِ وَكِيلًا

తర్జుమా : " ఓ గ్రంథవహులారా ! మీరు మీ ధర్మం విషయంలో అతిగా వ్యవహరించకండి. అలాగే అల్లాహ్ విషయంలో సత్యమైన మాటను తప్ప మరి దేనినీ పలకకండి. నిస్సందేహంగా మర్యమ్ కుమారుడయిన ఈసా అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు ఆయన యొక్క ' వాక్కు '[289]. దానిని అల్లాహ్ మర్యమ్ పై అవతరింపజేశారు. మరియు అది ఆయన ఆత్మ. మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించండి. అలాగే '(అల్లాహ్ ) ముగ్గురు' అని పలకకండి. విడనాడండి. మీ కొరకు శ్రేయస్కరమైన మాటను విశ్వసించండి. అల్లాహ్ ఏకైక ఆరాధ్యుడు.

**అథః సూచికలు**

**289** ' వాక్కు ' అవడమంటే ఆయన కేవలం అల్లాహ్ యొక్క ' కున్ ' (అయిపో) అనే పదం ద్వారా జన్మించారు. ఆయన పుట్టుకలో బాహిరమైన సాధనాల జోక్యం ఎంతమాత్రం లేదు. యూదులు ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] యొక్క జననం పట్ల సందేహాన్ని కలిగియుండేవారు. అందుకే ఖుర్ఆన్ ఇక్కడ దానికి వివరణను అందజేసింది. క్రైస్తవులు ఖుర్ఆన్ లో పేర్కొనబడిన ఈ పదం ద్వారా సైతం తమ మతాన్ని నిరూపించేందుకు ప్రయత్నిస్తారు. కానీ పాఠకులచే ప్రస్తుతం చదవబడుతున్న ' సత్య ప్రకటన ' ఈ గ్రంథానికి మాతృక అయిన ' ఇజ్‌హారుల్ హఖ్ ' అనే గ్రంథాన్ని రచించిన మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) తన మరొక

( మిగిలినభాగం తరువాతి పేజీలో )

కుమారుడిని కలిగియుండడమనే విషయానికి ఆయన అతీతుడు. భూమ్యాకాశాలలో ఏదయితే ఉన్నదో అదంతా ఆయనదే కదా. కార్యాన్ని సఫలమొనరించడంలో అల్లాహ్ మాత్రమే చాలు ”

ఈ వాక్యంలో ‘ రూహుమ్మిన్‌హు ’ (ఆయన ఆత్మ ) అనే పదానికి ముందు ‘ యా అహ్‌లల్ కితాబి లా తగ్‌లూ ఫీ దీనికుమ్ వలా తఖూలూ అలల్లాహి ఇల్లల్ హఖ్ఖ్ ’ (మీరు మీ ధర్మం విషయంలో అతిగా వ్యవహరించకండి. అలాగే అల్లాహ్ విషయంలో సత్యమైన మాటను తప్ప మరి దేనినీ పలకకండి. ) అని పేర్కొనబడింది. ఈ పదాలు క్రైస్తవులను ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] విషయంలో విశ్వాసపరంగా అతిగా వ్యవహరించడం నుంచి వారిస్తున్నాయి.

ఆ తర్వాత ఈ విధంగా పేర్కొనబడింది: “అలాగే ‘(అల్లాహ్ ) ముగ్గురు’ అని పలకకండి. విడనాడండి. మీ కొరకు శ్రేయస్కరమైన మాటను విశ్వసించండి. ఈ మాటలు క్రైస్తవులను త్రిత్వపు విశ్వాసాన్ని కలిగియుండడం నుంచి మరియు ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ను దేవుని కుమారునిగా భావించడం నుంచి వారిస్తున్నాయి. పవిత్ర ఖుర్‌ఆన్ ఈ విశ్వాసాన్ని పలుచోట్ల ఖండించింది: ఉదాహరణకు :

**“ లఖద్ కఫరల్లజీ ఖాలూ ఇన్నల్లాహ సాలిసు సలాసహ్ ”**

( ఖుర్‌ఆన్, సూరయె మాయిదహ్, రుకూ : 13 )

తర్జుమా : “ ఎవరయితే అల్లాహ్‌ను ముగ్గురిలో మూడవవానిగా పేర్కొన్నారో వారు అవిశ్వాసులుగా మారిపోయారు ”

**“ మల్ మసీహుబ్‌న మర్యమి ఇల్లా రసూల్ ”**

---

**అథః సూచికలు**

**( 289 వ అథః సూచిక తరువాయి భాగం )**

గ్రంథమయిన ‘ ఇజాలతుష్షుకూక్ ’ యొక్క మొదటి సంపుటిలోని **43** వ పేజీ నుంచి **48** వ పేజీ వరకు ఈ అంశం విషయంలో సమగ్రమైన చర్చను జరిపారు. అందులో ‘ కలిమతుల్లాహ్ ’ (అల్లాహ్ వాక్కు) అనే పదానికి ఖుర్‌ఆన్, అరబీ శబ్దకోశం మరియు పరిశుద్ధ గ్రంథాల రీత్యా స్పష్టీకరించారు.



( ఖుర్‌ఆన్, సూరయె మాయిదహ్ )

తర్జుమా : “ మర్యమ్ కుమారుడయిన ఈసా ఒక దైవప్రవక్త తప్ప మరేమీ కారు ”

ఇప్పుడు పాస్టర్ ఫాండర్ గారు వ్యాఖ్యాన విద్యలో ఎంతటి స్థాయిలో పారంగతులు మరియు ఆయన సునిశిత పరిశీలనాశక్తి ఎంతటి సాటిలేనిది, రచయిత ఉద్దేశ్యాన్ని మరియు లక్ష్యాన్ని ఎంత చక్కని రీతిలో వ్యక్తీకరిస్తారు, అంశాల క్రమాన్ని ఎంతగా దృష్టిలో ఉంచుకుంటారు, పూర్వం పేర్కొనబడిన మరియు ఇకముందు పేర్కొనబడబోయే వాక్కుల మధ్య పరస్పర సంబంధాన్ని ఎంతవరకు దృష్టిలో ఉంచుకుంటారు అనే విషయాలను నిగ్గు తేల్చే బాధ్యతను స్వయంగా పాఠకులపై మోపుతున్నాము. కానీ ఎంతో శోచనీయమైన విషయమేమిటంటే ఇంతటి సునిశిత పరిశీలనాదృష్టిని కలిగిన, సాటిలేని పండితుడు మరియు అనుపమాన వ్యాఖ్యాత అయిన పాస్టర్ గారు బైబిల్ పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన గ్రంథాలకు గాను ఇటువంటి చిత్రవిచిత్రమైన పరిశోధనలతో కూడిన ఏ వ్యాఖ్యాన గ్రంథాన్నీ వ్రాయలేదు. దానివల్ల ఒనగూడే ఒక ప్రయోజనమేమిటంటే అది క్రైస్తవుల దృష్టిలో స్మరణీయమైనది అవుతుంది. రెండవది ఏమిటంటే బైబిల్ పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన గ్రంథాలలోని ఇప్పటివరకూ ప్రజల ముందు వ్యక్తం కాని సునిశిత విషయాలన్నీ వెలుగులోకి వస్తాయి.

నిజమైన విషయమేమిటంటే ఇటువంటి సాటిలేని వ్యాఖ్యాత ఎంతో సునిశితంగా పరిశీలించిన తర్వాత రెండు మరియు రెండు కలిస్తే ఐదు అని తీర్పు ఇచ్చిన పక్షంలో ఆ విధంగా పేర్కొనడం ఆయన సునిశిత పరిశీలనాదృష్టికి మరియు సరియైన అభిప్రాయానికి అతీతమైనదేమీ కాదు. ఇదీ పాస్టర్ ఫాండర్ గారి అవగాహనాసామర్థ్యానికి సంబంధించిన నమూనా ఈ వ్రాతపూర్వక మరియు ప్రసంగపూర్వక సరంజామాను మరియు వక్రావగాహనను కలిగియున్నప్పటికీ ఆయన తన విషయంలో ఎంత గొప్ప అభిప్రాయాన్ని కలిగియుంటాడంటే ఆయన అభిప్రాయం ప్రకారం ఆయన యొక్క చెత్త అనువాదం మరియు తుచ్ఛమైన వ్యాఖ్యానం ఇస్లామీయ పండితుల ఖుర్‌ఆన్ అనువాదం మరియు వ్యాఖ్యాన గ్రంథాల కంటే ప్రాధాన్యత గలదిగా పరిగణించబడుతుంది. ఇవన్నీ అహంకారం మరియు స్వాభిమానం యొక్క పర్యవసానాలే తప్ప మరేమీ కావు.

నాల్గవ కారణమేమిటంటే ‘ దేవుని యొక్క ఆత్మ దేవుని కంటే తక్కువ కాజాలదు’ అనే పాస్టర్ ఫాండర్ గారి వాదం అసత్యమైనది మరియు తిరస్కరించదగినది. ఎందుకంటే అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ‘ సూరయె సజ్దహ్ ’ లో దైవప్రవక్త హజ్‌రత్ ఆదమ్ (అ) గురించి ఈ క్రిందివిధంగా

పేర్కొన్నాడు :

**" సుమ్మ సవ్వాహు వ నఫఖ ఫీహి మిర్రూహిహీ "**

తర్జుమా : " అనగా తర్వాత దానిని సరియైనదిగా, సంపూర్ణమైనదిగా మలిచాడు మరియు తన ఆత్మను అందులో ఊదాడు "

అలాగే అల్లాహ్ ఖుర్ఆన్ లోని ' సూరయె హిజ్ర్ ' మరియు ' సూరయె సాద్ ' లలో కూడా ఆయన గురించి ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**" ఫ ఇజా సవ్వైతుహూ వ నఫఖ్తు ఫీహి మిర్రూహీ ఫఖఊలహూ సాజిదీన్ "**

తర్జుమా : " నేను దానిని సరియైనదిగా మార్చినప్పుడు మరియు అందులో నా ఆత్మను ఊదినప్పుడు మీరు ఆయన కొరకు సజ్దహ్ చేస్తూ పడిపోండి "

ఇందులో అల్లాహ్ తన ప్రవక్త అయిన హజ్రత్ ఆదమ్ (అ) గారి ఆత్మను తన ఆత్మగా పేర్కొన్నాడు. అలాగే అల్లాహ్ ఖుర్ఆన్ లో ' సూరయె మర్యమ్' లో దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అ) గురించి ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

**" ఫ అర్‌సల్‌నా ఇలైహా రూహనా ఫతమస్సల లహా బషరన్ సవియ్యా"**

తర్జుమా : " మేము ఆమె ( అనగా మర్యమ్ (అ) ) వైపుకు మా ఆత్మను పంపాము, అది ఆమె ముందు సంపూర్ణ మానవునిగా రూపొంది వ్యక్తమయ్యేందుకు " ( 19 : 17 )

ఇక్కడ ' మా ఆత్మ ' అనగా దైవప్రవక్త హజ్రత్ జిబ్రయీల్ (అ) అని భావం. బైబిల్ పాతనిబంధన గ్రంథంలోని 'యెహెజ్కేలు గ్రంథము' యొక్క 37 వ అధ్యాయపు 14 వ వాక్యంలో యెహెజ్కేలు యొక్క అద్భుత కార్యం ద్వారా దేవునిచే బ్రతికింపజేయబడిన వేలాదిమందిని సంబోధిస్తూ దేవుడు ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

" మరియు నేను నా ఆత్మను మీలో వేసెదను "

ఇక్కడ కూడా దేవుడు మానవాత్మ ( నఫ్సె నాతిఖహ్ )[290] ' నా ఆత్మ ' అని పేర్కొన్నాడు. దీనిద్వారా పాస్టర్ ఫాండర్ గారి పరిశోధన ప్రకారం యెహెజ్కేలు గ్రంథం యొక్క తీర్పు ప్రకారం



వేలాదిమంది వ్యక్తులు సైతం దేవుళ్ళుగా పరిగణించబడక తప్పదు. అలాగే ఖుర్ఆన్ తీర్పు ప్రకారం దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అ) మరియు దైవప్రవక్త హజరత్ ఆదమ్ (అ) లు సైతం దేవుళ్ళుగా పరిగణించబడాలి.

కనుక నిజమైన విషయమేమిటంటే ' రూహుమ్ మిన్‌హు ' అనే పద ప్రయోగంలో 'రూహ్' అనే పదానికి అర్థం మానవాత్మే. ఇక్కడ సంబంధార్థకం లోపింపజేయబడింది.[291] అనగా ' జా రూహుమ్ మిన్‌హు '. ( 'జలాలైన్' అనే ఖుర్ఆన్ వ్యాఖ్యాన గ్రంథంలో ఈ విధంగానే పేర్కొనబడింది ) అనగా ఇక్కడ సంబంధం గౌరవాత్మకమైనది.[292] ' బైజావీ ' అనే ఖుర్ఆన్ వ్యాఖ్యాన గ్రంథంలో ఈ విధంగా పేర్కొనబడింది : " స్త్రీ పురుష సంబంధం లేకుండానే ఆయన నుంచి వెలువడిన ఆత్మను పొందిన వ్యక్తి "

ఇది పాస్టర్ గారి పనికిమాలిన వ్యాఖ్యానం. కొందరు పండితులు అభ్యంతరాన్ని వ్యక్తం చేసిన తర్వాత పాస్టర్ గారు దాని చెడుగు పట్ల మరియు దోషం పట్ల అవగాహనను పొందారు. అందుకే క్రీ.శ. 1850 లో ప్రచురించబడిన ఆధునిక ప్రతిలో ఆయన దానిని మార్చివేసి మరొక మోసపూరితమైన విషయాన్ని వ్రాసారు. దానిని ఉల్లేఖించి[293] నేను ( మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ) నా ' ఇజాలతుష్షుకూక్ ' గ్రంథంలో దానిని ఖండించాను. పరిశీలించదలచినవారు దానిని అక్కడ పరిశీలించగలరు. పాస్టర్ ఫాండర్ గారి వృత్తాంతానికి అనుగుణమైన రెండు సంఘటనలను ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నాము :

## మొదటి సంఘటన

తైబీ (ర) 'మిష్కాత్ ' గ్రంథానికి గాను వ్రాసిన వ్యాఖ్యాన గ్రంథంలో ఈ విధంగా

---

**అధః సూచికలు**

**290** ' నఫ్సె నాతిఖహ్' అనేది తత్త్వవేత్తల పారిభాషిక పదం. మానవాత్మను 'నఫ్సె నాతిఖహ్' అని పేర్కొంటారు.

**291** అనగా అల్లాహ్ తరపు నుంచి ఆత్మను పొందిన వ్యక్తి.

ఉల్లేఖించారు: ఒక ముస్లిం ఖుర్ఆన్ ను పఠించసాగాడు. ఒక పాస్టర్ అతడి నోట " వ కలిమతు[294] అల్ఖాహ్ ఇలా మర్యమ వ రూహుమ్ మిన్హు " అనే వాక్యాన్ని విని ఈ క్రిందివిధంగా పలికాడు:

" ఈ పదాలు మా ధర్మాన్ని ధృవీకరిస్తున్నాయి మరియు ఇస్లాం ధర్మాన్ని ఖండిస్తున్నాయి. ఎందుకంటే ఇందులో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] దేవునిలో భాగమయినటువంటి ఆత్మ అనే విషయం అంగీకిరంచబడింది. "

యాదృచ్ఛికంగా అదే సమయంలో ' అన్నజీర్ ' గ్రంథ రచయిత అయిన అలీ బిన్ హుసైన్ వాఖిద్ (ర) అక్కడే ఉన్నారు. ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు: " దేవుడు ఇటువంటి పదాలను జీవరాశులన్నింటి కొరకు ఉపయోగించాడు. ఉదాహరణకు '[295] వ సఖ్ఖర లకుమ్ మా ఫిస్సమావాతి వ మా ఫిల్ అర్జి జమీఅమ్ మిన్హు " కనుక ఒకవేళ ' రూహుమ్ మిన్హు ' అనే పదాలకు ' దేవుని భాగం ' గా అర్థాన్ని గ్రహించే పక్షంలో ' జమీఅమ్ మిన్హు ' అనే పదాలకు సైతం మీ వాక్కు ప్రకారం ఇదే అర్థం వర్తిస్తుంది. కనుక తప్పనిసరిగా జీవరాశులన్నీ దేవుళ్ళుగా పరిగణించబడవలసి వస్తుంది. ఆ సమయంలో ఆ పాస్టర్ న్యాయవంతంగా వ్యవహరించి విశ్వసించడం జరిగింది.

**అథః సూచికలు**

**292** అనగా కొన్ని సందర్భాలలో అల్లాహ్ ఏదయినా వస్తువు యొక్క ఔన్నత్యాన్ని వ్యక్తీకరించేందుకై దానిని తన వైపుకు ఆపాదిస్తాడు. ఉదాహరణకు కాబాగృహాన్ని ఆయన తన గృహంగా పేర్కొన్నాడు. ఆయన ఈ విధంగా పేర్కొన్నాడు : ' నా గృహాన్ని శుభ్రపరచండి' ఈ విధంగా ఆయన దానిని తన వైపుకు ఆపాదించడమనేది ఆ గృహం యొక్క ఔన్నత్యాన్ని చాటేందుకే గానీ ( అల్లాహ్ క్షమించుగాక) అల్లాహ్ అందులో నివసిస్తున్నాడని కాదు. ఈ విధంగా సంబంధాన్ని వ్యక్తం చేయడాన్ని ' ఇజాఫతె తష్రీఫీ ' ) ( గౌరవాత్మక సంబంధం ) అని పిలుస్తారు. ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను ' రూహుల్లాహ్ ' ( అల్లాహ్ యొక్క ఆత్మ ) అని పేర్కొనడమనేది కాబాగృహాన్ని ' బైతుల్లాహ్ ' ( అల్లాహ్ యొక్క గృహం ) అని పేర్కొనడం వంటిదే. మరొక విషయమేమిటంటే కొన్ని సందర్భాలలో ఏదయినా వస్తువు జననం ప్రకృతి విరుద్ధంగా విచిత్రమైన రీతిలో సంభవిస్తుంది. అప్పుడు అల్లాహ్ దానిని తన వైపుకు ఆపాదిస్తాడు. ఉదాహరణకు

( మిగిలినభాగం తరువాతి పేజీలో )



# రెండవ సంఘటన

క్రైస్తవ వర్గానికి చెందిన కొంతమంది ఢిల్లీలో ' త్రిత్వపు విశ్వాసాన్ని' ఖుర్ఆన్ లోని ' బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్ ' అనే వాక్యం ద్వారా నిరూపించేందుకు ప్రయత్నించారు. ఈ వాక్యంలో ఉపయోగించబడిన మూడు పదాలు త్రిత్వాన్ని నిరూపిస్తున్నాయని వారు పేర్కొన్నారు. వెంటనే ఒక

**అథః సూచికలు**

**( 292 వ అథః సూచిక తరువాయి భాగం )**

దైవప్రవక్త హజ్రత్ సాలిహ్ (అ) యొక్క ఒంటె ఖుర్ఆన్లోని 'సూరయె షమ్స్ ' లో ' నాఖతుల్లాహ్' ( అల్లాహ్ యొక్క ఒంటె ) అని పేర్కొనబడింది. అనగా ' అల్లాహ్ సహజ విధానానికి విరుద్ధంగా పుట్టించిన ఒంటె ' అని అర్థం. అదేవిధంగా ' రూహుల్లాహ్ ' ( అల్లాహ్ యొక్క ఆత్మ ) అనగా ' అల్లాహ్ విచిత్రమైన రీతిలో స్త్రీ పురుష కలయికతో సంబంధం లేకుండానే పుట్టించిన ఆత్మ ' అని అర్థం. ఈ విషయానికి సంబంధించి పాఠకులచే చదవబడుతున్న ఈ ' సత్య ప్రకటన' అనే గ్రంథానికి మాతృక అయిన ' ఇజ్హారుల్ హఖ్ ' గ్రంథ రచయిత అయిన మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారు తమ ' ఇజాలతుష్షుకూక్ ' అనే గ్రంథంలో 31 వ పేజీ నుంచి 42 వ పేజీ వరకు ఎంతో పటిష్ఠమైన రీతిలో విలువయిన చర్చను జరిపారు. అందులో ' రూహ్ ' (ఆత్మ) అనే పదానికి చెందిన వివిధ అర్థాలను ఖుర్ఆన్ మరియు పరిశుద్ధ గ్రంథాల ద్వారా ఆయన నిరూపించారు.

(హజ్రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)

**293** పాస్టర్ ఫాండర్ గారి మోసపూరితంగా మార్చి పేర్కొన్న విషయం యొక్క సారాంశమేమిటంటే ఖుర్ఆన్ లో ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] తండ్రి లేకుండానే జన్మించడం, ఆయన 'అల్లాహ్ యొక్క ఆత్మ' (రూహుల్లాహ్) గా పరిగణించబడడం మరియు ' అల్లాహ్ యొక్క వాక్కు ' (కలిమతుల్లాహ్) గా పరిగణించబడడం గురించి పేర్కొనబడింది. ఈ మూడు గుణాలూ మరే ఇతర దైవప్రవక్త కొరకూ పేర్కొనబడలేదు. కనుక ఖుర్ఆన్ సైతం ఏసు [దైవప్రవక్త హజ్రత్ ఈసా (అ)] ను మానవులందరిపై మరియు దైవప్రవక్తలందరిపై విశిష్టతను

( మిగిలినభాగం తరువాతి పేజీలో )

తెలివయిన వ్యక్తి ఈ విధంగా పలికాడు : మిమ్మల్ని మీరు ఈ విధంగా ఖుర్‌ఆన్ ద్వారా ఏడుగురు దేవుళ్ళను నిరూపించే బాధ్యతను నెత్తికెత్తుకున్నారు. ఆ ఏడుగురు దేవుళ్ళ ఉనికి ఖుర్‌ఆన్ లోని ‘సూరయె ము‘మిన్ ’ ప్రారంభంలో ఈ క్రిందివిధంగా నిరూపించబడియున్నది:

“ హామీమ్ తన్‌జీలుల్ కితాబి మినల్లాహి అజీజిల్ అలీమ్. గాఫిరిజ్జనుబి వ ఖాబిలిత్తౌబి షదీదిల్ ఇఖాబ్ జిత్తౌల్ ”

ఇంకా చెప్పాలంటే ఖుర్‌ఆన్‌లోని ‘ హష్ర్ ’ అనే సూరహ్ యొక్క ఆఖరి వాక్యాలలో దేవుని యొక్క 17 అస్తిత్వ మరియు గుణనామాలు నిరంతరాయింగా పేర్కొనబడియున్నాయి. కనుక మీరు 17 దేవుళ్ళ ఉనికిని అంగీకరించడమూ ఈ విధంగా మీ కొరకు తప్పనిసరి అయిపోతుంది.

---

**అథః సూచికలు**

**( 293 వ అథః సూచిక తరువాయి భాగం )**

ఆపాదించింది. అలాగే ఆయన దైవత్వపు స్థాయిని కలిగియుండడాన్ని అంగీకరించింది.

కానీ ఈ వాదం ఎంతో బలహీనమైనదనే విషయం సుస్పష్టం. మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) ఈ వాదానికి సంబంధించిన ఒక్కొక్క భాగాన్నీ తుత్తునియలు గావిస్తూ సమాధానమిచ్చారు. దాని సారాంశమేమిటంటే ఈ మూడు గుణాలలో ఏ ఒక్కటీ దైవత్వానికి నిరూపణ కాజాలదు. ఈ చర్చ మౌలానా రహ్మతుల్లాహ్ కైరాన్వీ (ర) గారి ‘ ఇజాలతుష్షుకూక్’ అనే గ్రంథం యొక్క 42 వ పేజీ నుంచి 50 వ పేజీ వరకు పేర్కొనబడియున్నది. అందులోని ఒక్కొక్క పంక్తిలో విలువయిన సమాచారమున్నది.

**294** అనగా ఏసు [దైవప్రవక్త హజ్‌రత్ ఈసా (అ)] ‘ అల్లాహ్ యొక్క కలిమహ్ (వాక్కు) . దానిని ఆయన హజ్‌రత్ మర్యమ్ (అ) పై అవతరింపజేశాడు. అది ఆయన ఆత్మ ”

**295** అనగా “ అల్లాహ్ ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నవాటన్నింటినీ మీ వశం గావించాడు. ఇదంతా ఆయన తరపు నుంచే ”

(హజ్‌రత్ మౌలానా ముహమ్మద్ తఖీ ఉస్మానీ సాహెబ్ - అథఃసూచికల కూర్పుకర్త)



మా యొక్క ఈ ప్రసంగం ద్వారా మీకు పాస్టర్ ఫాండర్ గారి 36 వాక్కులకు సంబంధించిన అవగాహన ఏర్పడియుంటుంది. మేము ఈ గ్రంథంలో ఎన్నోచోట్ల ఆయనకు చెందిన ఇతర వాక్కులను సైతం సందర్భాన్ని బట్టి పేర్కొంటాము.

ఇప్పుడు మేము పాస్టర్ ఫాండర్ గారిని ఈ విధంగా ప్రశ్నిస్తున్నాము : “ మేము మీకు చెందిన ఏ వాక్కులనయితే ఉల్లేఖించామో వాటిని దృష్టిలో ఉంచుకొని నేను స్వయంగా మీ అలవాటు చొప్పున ‘ నిరాధారమైన ఈ సమాచారం పాస్టర్ గారి అవగాహనారాహిత్యానికి, సునిశిత పరిశీలనా శక్తి లేకపోవడానికి నిదర్శనం. ఎందుకంటే ఒకవేళ ఆయనలో ఏమాత్రమయినా సునిశిత పరిశీలనాదృష్టి మరియు జ్ఞానం ఉన్న పక్షంలో ఆయన ఈ విధంగా ఎంతమాత్రమూ పేర్కొనేవారు కాదు’ అని పేర్కొనడం సమ్మతమవుతుందా? లేక ఈ విధంగా పేర్కొనడం నా కొరకు ధర్మసమ్మతం కాదా?”

ఒకవేళ నేను ఆ విధంగా పేర్కొనడం ధర్మసమ్మతం కాని పక్షంలో వ్యత్యాసమేమిటో ఆయన వివరించవలసియుంటుంది. పాస్టర్ గారికి ఒకవేళ తన వ్యతిరేకి యొక్క పుస్తకంలో ఐదారు గాయపరిచే, బలహీనమైన వాక్కులు లభించిన పక్షంలో వ్యతిరేకి విషయంలో ఆయన ఈ విధంగా పేర్కొనవచ్చు. కానీ ఒకవేళ ఆయన వ్యతిరేకి స్వయంగా ఆయన పుస్తకంలో ఖచ్చితంగా అసత్యమయిన అంతకు ఆరు రెట్లు ఎక్కువ వాక్కులను కనుగొన్నప్పటికీ అతడు పాస్టర్ గారి విషయంలో ఆ విధంగా పేర్కొనడం ఎంతమాత్రం ధర్మసమ్మతం కాదనేది పాస్టర్ ఫాండర్ గారి అభిప్రాయం !!!! ఒకవేళ నేను ఆ విధంగా పేర్కొనడం సముచితమయిన పక్షంలో నా ఈ సమాధానం పాస్టర్ ఫాండర్ గారి ‘ మీజానుల్ హఖ్ ’ మరియు ‘ మిఫ్తాహుల్ ఇస్‌రార్ ’ మరియు ‘ హల్లుల్ ఇష్కాల్ ’ మొదలయినవాటి విషయంలో సంతృప్తికరమైన సమాధానంగా పరిగణించబడుతుందని పాస్టర్ గారు తమ స్థితి పట్ల స్వయంగా సమీక్షించుకొని అంగీకరించవలసియుంటుంది. ఎందుకంటే ఆయన వ్రాసిన మిగిలిన విషయాలు పేర్కొనబడినదాని ప్రకారం ఇటువంటిదిగానే భావించబడతాయి. ‘ దేనిని మూసివేయడం వల్లనయితే నీకు దోషం కలుగుతుందో ఆ ద్వారాన్ని తెరువకు. ఏది వెనుదిరిగి తీసుకువచ్చే విషయంలో నీవు వివశుడవో అటువంటి బాణాన్ని సంధించకు [296]’ అని ఏ వ్యక్తి పేర్కొన్నాడో గానీ సరియైన రీతిలో పేర్కొన్నాడు.

ఈ ఏడవ అంశంలో ఏదయితే నేను ప్రస్తావించానో దాని అసలు ఉద్దేశ్యం ఏ వ్యక్తయితే నా ఈ పుస్తకానికి సమాధానం వ్రాయాలని ఉద్దేశిస్తాడో అతడి విషయంలో ఆశించబడవలసిన విషయమేమిటనగా అతడు మొదట నేను వ్రాసిన విషయాన్ని ఉల్లేఖించిన తర్వాత మాత్రమే తన

సమాధానాన్ని వ్రాయవలసియుంటుంది, తద్వారా పాఠకులు నేను మరియు అతడు వ్రాసిన విషయాలను పోల్చి చూసుకునేందుకు అవకాశముంటుంది. ఒకవేళ అతడు గ్రంథవిస్తార భీతిని కలిగియున్న పక్షంలో నేను వ్రాసిన ఆరు అధ్యాయాలలో కేవలం ఒక అధ్యాయానికి మాత్రమే సమాధానం వ్రాయాలి. నేను ఈ లక్ష్యం సందర్భంగా ప్రస్తావించిన విషయాలను సైతం అతడు దృష్టిలో ఉంచుకోవాలి. అలాగే అతడు ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన పండితుల మార్గాన్ని అవలంబించరాదు. ఎందుకంటే ఆ విధానం న్యాయవంతమైన మార్గానికి దూరమయినది మరియు సత్యానికి అతీతమైనది.

ఒకవేళ పాస్టర్ ఫాండర్ గారు నా ఈ గ్రంథానికి సమాధానం వ్రాయాలని సంకల్పించిన పక్షంలో ఆయన నేను 'పీఠిక' లో పేర్కొన్న అంశాలను దృష్టిలో ఉంచుకుంటారని ఇతరుల నుంచి ఎలా ఆశిస్తానో అదేవిధంగా ఆశిస్తున్నాను.

మరొక విషయాన్ని సైతం ఆశిస్తున్నాను. అదేమిటంటే ఆయన మొదట తాను వ్రాసే పుస్తకంలో తన **36** వాక్కులకు గాను వివరణను అందజేయాలి, తద్వారా ఆయన యొక్క వివరణలను నా వివరణల కొరకు ప్రమాణాలుగా ఏర్పడేందుకు అవకాశముంటుంది. అలాగే నేను నా వివరణలను ఆయన సమాధానానికి తిరిగి సమాధానంగా వ్రాసే పుస్తకంలో పేర్కొనేందుకు అవకాశముంటుంది. వారు ఇన్‌షా అల్లాహ్ నా గ్రంథానికి సమాధానం వ్రాయలేరనే నేను భావిస్తున్నాను. ఒకవేళ వారు సమాధానం వ్రాసినప్పటికీ నేను దృష్టిలో ఉంచుకోవలసిందిగా పేర్కొన్న అంశాలను నిశ్చయంగా దృష్టిలో ఉంచుకోరని భావిస్తున్నాను. బలహీనమైన సాకులను వారు చూపుతారని భావిస్తున్నాను. వారు ఇచ్చే సమాధానం ఏవిధంగా ఉంటుందని నేను భావిస్తున్నానంటే వారు బహుశా నా వాక్కులలో వేటి విషయంలోనయితే ఏమయినా పేర్కొనేందుకు అవకాశముంటుందో వాటిని

---

**అధః సూచికలు**

**296** అరబీ వాక్యంలోని పదాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి:

"لا تفتح بابا يعييك سده ، ولا ترم سهما يعجزك رده"



వారు గ్రహిస్తారు. ఇక నా పటిష్ఠమైన వాక్కుల వైపుకు వారు అంగీకారపూర్వకంగానూ సూచించరు, నిరాకరిస్తూ సూచించరు. అయితే సామాన్య ప్రజలను మోసపుచ్చేందుకై ' ఈ రచయిత వ్రాసిన మిగిలిన విషయాలు సైతం ఇదేవిధంగా ఉంటాయి " అని అసత్యమైన రీతిలో తప్పకుండా వారు ఆరోపిస్తారు. బహుశా వారి ఖండన యొక్క పూర్తి పరిమాణం యొక్క బరువు నా గ్రంథం యొక్క ప్రతి భాగాన్నీ ఎదుర్కొనే స్థాయికి చేరుకోదని నేను భావిస్తున్నాను. అందుకే ఒకవేళ వారు ఆ విధంగా చేసినట్లయితే ఇది వారి ఓటమికి నిదర్శనమవుతుందని ముందుగానే చెప్పేస్తున్నాను.

ఈ గ్రంథంలో పేర్కొనబడిన కొన్ని ఆధారాల గురించి....

నేను ఏయే పండితులు మరియు గ్రంథాల ద్వారానయితే ఈ గ్రంథంలో ఉల్లేఖించానో వాటిని నేను నా వరకు చేరిన ఆంగ్ల గ్రంథాల ద్వారా లేదా ప్రొటెస్టెంట్ వర్గీయుల అనువాద గ్రంథాల ద్వారా లేదా వారికి చెందిన ఫార్సీ, ఉర్దూ లేదా అరబీ పుస్తకాల ద్వారా గ్రహించాను. ఇక నామాల విషయంలో గడబిడ విషయానికొస్తే అది ఇతర సమస్యల కంటే పెరిగిపోయింది. వారికి చెందిన పుస్తకాలను చదివిన పాఠకులకు ఈ విషయం విదితమే. కనుక ఎవరయినా ఏ నామాన్నయినా మరొక భాషలోని ప్రసిద్ధ నామానికి విరుద్ధమైనదిగా కనుగొన్నట్లయితే దానిని నా దోషంగా పరిగణించరాదు.

# సమాప్తము